TIGHT BINDING BOOK

UNIVERSAL
LIBRARY
OU_206228
UNIVERSAL
LIBRARY

జగత్ప్రవక్త

హజ్రత్ ముహమ్మద్ పైగంబరులవారి దివ్యచరితము,

రెండు భాగములు.

గ్రంథకర్త:

మౌల్వీ మున్షీ ఫాజిల్

(కర్నూలుజిల్లా కంబమునివాసి)

ముహమ్మద్ అబ్దుల్ గఫూర్

ప్రైవేట్ ప్రిన్సిపాల్ ఇస్లామియా అరబీకాలేజి,

కర్నూలు.

1948.

రిజిష్టర్డు) (కాపీరైటు

మొదటి కూర్పు 2000 ప్రతులు
రెండవ కూర్పు 2000 ప్రతులు

★

శికింద్రాబాదు
శివాజి ముద్రాక్షరశాలయందు
ముద్రింపబడియె.

బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీమ్. హామిదన్ వముసల్లియన్.

మనవి

దేవుఁడు మానవులకు ధర్మమార్గము చూపుటకై యనేక ప్రవక్తలను పంపెను. వారిలో కట్టకడపట హజ్‌రత్ ముహమ్మదువారిని పంపి జగ ల్తునకంతయు వారిమూలమున ధర్మోపదేశము గానించెను. కావున పైగం బరులవారు ప్రపంచమున కంతకును మార్గదర్శకులు. హజ్‌రత్ వారుపదే శించినధర్మములన్నియు ననుసరింపఁదగినవి. హజ్‌రత్‌గారినూలువారి నడవడి కయు గ్రహించి యవలంబింపఁదగినది. పూర్వులకు పెద్దల యుపదేశముకన్న పెద్దలు ఆచరించిన క్రియలు సులభముగా మనసున నాటునుగదా! అందు చే పెద్దల చరిత్రములు వ్రాయఁబడుచున్నవి. చరిత్రములలో హజ్‌రత్ ముహమ్మదు పైగంబరులవారి చరిత్రము మానవకోటికంతయు మార్గదర్శ కమును ఆచరణీయమును. వారి చరిత్ర సంపూర్ణముగా అన్ని భాషలలో వ్రాయఁబడినది. అట్టి సౌభాగ్యము మన తెనుఁగు భాషకు కొంత లభించినది. సంపూర్ణముగాలేదు. ఆ కొఱతను తీర్చుటకై నేను పాటుపడి హజ్ రత్ పైగంబరుల వారి దివ్యచరిత్రమును అరబ్బీ పారసీ ఉర్దూ మొదలైన భాషలగ్రంథములనుండి విషయములు గ్రహించి తెనుఁగులో వ్రాసితిని. నాయత్న మెంతవఱకు సఫలమాయెనో చదువరులే నిశ్చయింపఁగలరు. హిందూక్రైస్తవ ముహమ్మదీయ సహోదరులందఱును సాదరముగ హజ్ రత్ పైగంబరులవారి చరిత్రమును పఠించి యందలి భావములను గ్రహించి యుభయలోకములలోను మేలుపొందుటకు పాటుపడుదురని నాయెన్నిక. ఇందుసెట్టిలోపములు కానిపించిన అవినాయవియని తలఁచి నన్ను చదువ రులు మన్నింతురుగాక! బోర్డు హైస్కూలు ఆంధ్రపండితులును బహు గ్రంథరచయితలును సహజ కవులును అగు పూతలపట్టు శ్రీరాములురెడ్డి గారు గ్రంథసవరణగావించి మహోపకారము మొనర్చినందులకు వారికి కృతజ్ఞతా వందనము లర్పించుచున్నాఁడను. ఈ చరిత్రము ముద్రించుటకు సాహాయ్యమొనర్చిన పెద్దలయెడ సదాకృతజ్ఞుఁడనై వారి పవిత్రనామముల నిందు లిఖించుచున్నాను.

చిత్తూరు.
4—5—1935.

ఇట్లు విన్నవించు,
ముహమ్మద్ అబ్దుల్ గఫూర్.

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్.

రెండవ కూర్పు

పరమ దయాళువగు అల్లాహ్ కృపవలన లోకమంతటికి మార్గదర్శకులగు హజ్రత్ ముహమ్మద్ ప్రైగంబరుల వారి దివ్యచరిత్రము 'జగత్ పావక్' రెండు భాగములు 1935 సంll లో ముద్రించి ఆంధ్రలోకమునకు సేవగావించియుంటిని. ఆంధ్ర లోకముదాని నాదరించినందునకు అచిరకాలములోనే ద్వితీయ ముద్రణము కావలసివచ్చెను. అందులకు పెక్కురు మిత్రులు కూడ ప్రోత్సాహపఱచిరి. కాని కాగితముల కఱవువలన నన్నె హితుల కోరికను నెఱవేర్చలేకపోతిని. కాని పరమదయాళు వగు దేవుని యనుగ్రహమువలన ద్వితీయ ముద్రణముయొక్క అవసరము, ఆలీ జనాబ్ నవాబ్ హకీమ్ ముఖ్‌సూద్ జంగ్ బహదూరు వారికి తెలిసి వారు ఆలీజనాబ్ ఖాన్‌బహదూర్ అహ్మద్ నవాజ్ జంగ్ బహదూరు వారిని ప్రోత్సాహపఱచిరి. దానికి ఖాన్‌బహదూర్ నవాబ్ అహ్మద్ నవాజ్ జంగ్ సాహెబువారు మహాసంతోషముతో సమ్మతించి తామే అన్ని ఖర్చులను భరించి ముద్రించి కృతార్థులైరి. ఇట్లు నవాబ్ సాహెబ్ వారు గావించిన మహోపకారమునకుగాను పరమ దాతయగు దేవుడు వారికి ఉభయలోకముల మేలు దయ చేయుగాత! అని భయభక్తులతో దేవునిప్రార్థించుచున్నాడను.

ఇట్లు,

ముహమ్మద్ అబ్దుల్ గఫూర్.

11—9—48 కర్నూలు.

ప్రైన్ ప్రిన్సిపాల్,
ఇస్లామియా అరబీ కాలేజి.

జగత్ప్రవక్త.

కీ॥ శే॥ అలీజనాబ ఖుసురూ అలీషా సాహెబు, ఎమ్.ఎల్.ఏ.

(డిల్లీ) గారి అభిప్రాయము.

ఆ. గీ. శిక్షితజగత్ప్రవక్త శ్రీ మహమ్మదు చయ
బరుల వారిదివ్య, చరితఁదెలుఁగు
గన్య వారిసి లోక కల్యాణమునకుఁ గో
డ్పడె మొహమ్మదీయులు గఫూరు.

తే. గీ. శ్రీ మహమ్మదు చరిత్ర వారిసినను వినిన
జదివినను సర్వపాపముల్ నమసిపోవు
ఇంక పారాయణము సేయునెల్లి వారి
కీశ్వరుఁడు వచ్చి సాయుత్కరించు సతము.

తే. గీ. ముస్లిఫాజిల్ మహమ్మదులు గఫూరు
సాహెబుగాను శ్రీనగరులో నాన్వయించు
చరిత వ్రాసి తరించె ఆజన్మ కింక
నేరె పుణ్యంబు తపసును కోరుటేల!

పిఠాపురము.
28—7—36.

ఇట్లు,
ఉమర్ అలీషా

విషయ సూచిక

పుట.

1. అరేబియా దేశము
3. అరబ్బులు
8. హజ్రత్ రసూలువారి వంశావళి
11. ఇస్మాయీలు ప్రవక్త
16. అబ్దుల్లాః ఖుర్బానీనుండి రక్షింపఁబడుట
19. జననము
21. హృదయశుద్ధి
23. బాల్యము
23. సిరియా ప్రయాణము
24. వివాహము
25. శాంతిసెలకొల్పుట
26. కాబా పునర్నిర్మాణము
27. ప్రైదును సంరక్షించుట
28. ప్రవక్త పదవి లభించుట
30. ఇస్లామ్ మత ప్రచారము
31. ప్రజలు ఇస్లామ్‌లోఁ చేరుట
32. లోకస్థితి.
35. మతప్రచారమెట్లు చేసిరి
37. ఖురైషుల విరోధము
38. ఖురైషులు హింసించుట
41. ఖురైషులు పెట్టిన కష్టములు
43. ముసల్మానులు వలసపోవుట
47. ఖురైషులు పేరాసచూపుట
50. అబూతాలీబునొద్దకు ఖురైషులుపోవుట
53. హంజా ఇస్లామ్‌లోఁ చేరుట

పుట

54. ఉమరు ఇస్లామ్ స్వీకరణము
56. సంఘబహిష్కారము
58. ప్రవక్తలవారు తాయెఫునకు పోవుట.
61. మేరాజ్
65. బీబీఆయిషా వివాహము
65. మదీనాలో ఇస్లామ్‌వ్యాపించుట
71. ప్రవక్తలవారిని చంపయత్నించుట
72. మక్కాపురమును వీడుట
79. మదినాపురమును చేరుట
81. హిజ్రీశకము
81. హిజ్రీ మొదటిసంవత్సరము
82, అజాను నియమము
84. సోదరత్వము
85. అబ్దుల్లాఃబిన్‌సలాము ఇస్లామ్‌లోఁ చేరుట.
86. సల్మా ఇస్లామ్‌లోఁ చేరుట
86. సల్మాను ఇస్లాములో చేరుట
89. అస్‌హాబెసుప్పా
89. యూదులతో ఒడంబడిక
91. హిజ్రీ రెండవ సంవత్సరము
92. కాబా ఖిబ్లాగా నియమించుట
93. ఖురైషుల కుట్ర
96. ధర్మయుద్ధములకై దేవునాజ్ఞ
97. బదరుయుద్ధము
102. ముసల్మానుల విజయము

పుట

106 ఉమైరు ఇస్లాములోచేరుట
108 ఆబూసుఫ్యాను దండెత్తుట
109 యూదుల కుట్రలు
110 బీబీఫాతిమా వివాహము
111 ఉపవాసధర్మము
111 హిజ్రీ మూడవ సంవత్స॥
113 గతాఫానుగజ్వా
115 ఒహుదు యుద్ధము
118 హసనుగారి జననము
124 హిజ్రీ నాలుగవ యేడు
126 రజీసరియ్యా
123 బీరెమఊనా
129 బనీనజీరుగజ్వా
132 హుసైను జన్మించుట
132 హిబ్రూభాష
133 వ్యభిచారశిక్ష
133 సారాయినిషేధము
133 బీబీజైనబు వివాహము
134 గోపాధర్మము
135 హిజ్రీ అయిదవ యేడు
136 వంచకుల ఆపనింద
138 ఖన్దకు యుద్ధము
145 హిజ్రీ ఆరవ యేడు
146 శత్రువును క్షమించుట
147 హుదైబియా సంధి
156 రాజులకు లేఖలు
166 ఖాలిదు ఇస్లాములో చేరుట
166 హిజ్రీ యేడవ యేడు

పుట

167 ఖైబరు యుద్ధము
171 యూదు స్త్రీ విషముపెట్టుట
172 కాబాదర్శనము
173 బనీసలీము యుద్ధము
174 హిజ్రీ యెనిమిదవయేడు
174 మూతా యుద్ధము
175 మక్కా విజయము
182 ఉపన్యాసము
183 జాతిభేదములుండకూడదు
184 శత్రువులను క్షమించుట
184 ఖురైషులు ఇస్లాములో చేరుట
185 ఖురైషులను క్షమించుట
186 ఖుజైమావారి నోదార్చుట
187 హునైను యుద్ధము
189 తాయెఫుకోట ముట్టడి
192 ఇబ్రాహీము పుట్టుట
193 హిజ్రీ తొమ్మిదవ యేడు
193 స్త్రీలను మందలించుట
195 తబూకు మందలించుట
197 వంచకుల కుట్రమసీదు
197 తబూకు పోనీ ముసల్మానులు
198 అబూబకరుగారి కాబాయాత్ర
199 నిషేధము
200 రాయబారములు వచ్చుట
210 హిజ్రీ పదియవ యేడు
211 కాబాయాత్ర
214 ఉపన్యాసము
219 హిజ్రీపదొకండవయేడు

పుట

219 పరలోకధ్యానము
221 ఉసమాగారి సైన్యము
221 పైగంబరులవారు జబ్బుపడుట
226 పైగంబరులవారు పరలోకము చేరుట
227 పైగంబరులవారి సమాధి
228 పైగంబరులవారి ఆస్తి
231 పైగంబరులవారి రూపవర్ణనము.
235 పైగంబరులవారి ఆచారములును సుగుణములును
296 పైగంబరులవారి ధర్మపత్నులు
208 పైగంబరులవారి సంతానము
313 పైగంబరులవారి అమానుషములు
314 ఖురానెషరీఫు దేవదత్తగ్రంథము
320 చంద్రుడు చీలిపోవుటమున్నగు అమానుషములు.
338 పైగంబరులవారు దేవునిపరిపక్కలని రుజువు పఱచుట
349 పైగంబరులవారిని గూర్చి దేవోక్తులు
269 ఇస్లామ్ మతధర్మములు
370 ఈమాన్
377 షిర్క్, బిద్‌అత్, మహాపాపములు
380 నమాజు, దాని షరతులు
381 వజూ, శౌచము, గుసులు
384 భావిశుద్ధి
385 తయమ్ముమ్

పుట

386 నమాజుచేశలు
387 అజాన్, ఇఖామత్, నూరాలు
392 నమాజు పద్ధతి
396 వితరునమాజ్, నమాజెముసాఫిర్
397 నమాజెజీమాగ్, సిజ్దయేసహూ
399 ముఫ్‌సిదాతెనమాజ్
400 మక్రూహాతెనమాజ్
401 సిజ్దయేతిలావత్, మస్రిక్ మునూబ్‌భ్, లాహిఫ్
402 నమాజె ఖుజా, నమాజె జుమా
405 నమాజె కుసూఫ్, నమాజెఇస్తిస్ఖా
406 నమాజె తరావీహి, ఏతికాఫ్.
406 రమజానుబకరీదుపండుగల నమాజు
403 ఖుర్బానీ, జబా పద్ధతి
411 హరామ్, హలాల్ జంతువులు
411 ఆపసానకాలము గునులె మయ్యిత్
412 కఫన్, నమాజెజనాజాపద్ధతి
416 సమాధి
416 ఫాతిహా, జియారతెఖుబూరు
417 జకాత్
419 సదఖయేఫితర్, నజర్
420 ఉపవాసము
423 హజ్
426 వ్యాపారము
427 పెండ్లి
428 పెండ్లాడతగిన స్త్రీలు

బిస్మిల్లా-హిర్రహ్మా-నిర్రహీమ్.

అమిత దయగలవాడును, ప్రేమించు వాడునగు దేవుని పేర.

జగత్ ప్రవక్త

హజ్‌రత్ ముహమ్మదు రసూలువారి దివ్యచరిత్రము.

అరేబియా దేశము.

హజ్‌రత్ ముహమ్మదు రసూలువారు అరేబియాదేశ మందున్న మక్కా-పురమునందు జనన మొందిరి. కావున అరే బియా దేశమునుగూర్చియు నందు నివసించు అరబ్బులనుగూర్చి యు తెలిసికొనుట చాల ఆవశ్యకమైనది.

అరేబియా దేశమొక ద్వీపకల్పము. దానికిచుట్టు ఎఱ్ఱ సముద్రమును హిందూమహాసముద్రమును యూఫ్రాను ఖాతము సున్నవి. అరేబియాదేశము భూస్వభావమునుబట్టి యైదుభాగ ములుగ విభజింపబడినది.

(1) తెహామా:—ఎఱ్ఱ సముద్రతీరమునుండి సరాతు పర్వ తముల వఱకు.

(2) హిజాజ్:—సరాతు పర్వతముల మధ్య ప్రదేశము. అది యమను దేశమునుండి సిరియా (షామ్) వఱకు వ్యాపించి యున్నది.

(3) నజదు:— సరాతు పర్వతముల వడమటి దిక్కున నున్నభాగము. అదియమను దేశమునుండి ఇరాఖు దేశము వఱకు వ్యాపించియున్నది.

(4) యమను:— నజదు దేశమునకు ఉత్తరదిక్కున హిందూమహాసముద్రతీరమువఱకును, వడమటిదిశను హజర్ మాతు ఉమ్మ్రాను వఱకు వ్యాపించియున్నది.

(5) అమాజు:— యమామా పురములును, బహ్రైను మొదలైన పురములు.

అరేబియా దేశములో వానలు మిక్కిలి తక్కువ. అచ్చట భూమి యెక్కువగా నిసుకతో నిండియున్నది. అందు భయంకరమైన యెడారులు గలవు. నల్లనికొండలు పెక్కులు గలవు. నీళ్ళ వసతిలేదు. అచ్చటచ్చట నీటియూటలుగలవు. అట్టి చోట్ల పచ్చిక కనఁబడును. అట్టి ప్రదేశములందే మనుష్యులు వసింతురు. మిగిలిన ప్రదేశములన్నియు నీళ్ళ వసతి లేనందున మానవులు వసించుటకు తగినవికావు. ఊటనీళ్ళుకూడ కొంతదూరము ప్రవహించి యిసుకలోనే యింకి పోవును. కావున ప్రజలట్టిచోట్ల గుంటలు త్రివ్వుకొనుదురు. అవికూడ కొంతకాలములోనే యెండిపోవును. కావున వర్షము కురియకున్నచో చాల కష్టము గలుగుచుండును.

యమను పాంతములోని భూమి యితర పాంతముల నేలకంటె సేద్యమునకు చాల ననుకూలమైనది. అచ్చట ఖర్జూరపు తోటలును పైరు పొలములును గలవు. అచ్చటి పురములలోగూడ జనసంఖ్య యెక్కువగా నుండును, నీళ్ళవసతి లేనందున అరబ్బుల బిడారములు ఒకచోటినుండి మఱొక చోటునకు ప్రయాణము చేయుచు నీళ్లు పచ్చిక వసతులున్నచోట్ల బసచేయు

చుండును. సరియైన తోడ్పాటులు లేనందున పర్యాయాములందు గలుగు కష్టములు సహించు సామర్థ్యము అరబ్బులకు చాలగలదు.

సేద్యము లేనందున వారి జీవనోపాయమునకు ఒంటెలు, పశువులు, గొఱ్ఱెలు ముఖ్యమైన యాధారములు. వాని పాలు, మాంసము, అరబ్బులకు ముఖ్యమైన యాహారము. వారు వాని రోమములచేత వస్త్రములు నేసికొందురు. గుడారములు వేసికొందురు. ఒంటెలు అరబ్బులకు పర్యాయమందు నెక్కుడు సహకారులు. మేలైన గుఱ్ఱములు కూడ గలవు. అచటి గుఱ్ఱములు చాల ప్రసిద్ధికెక్కినవి. అరబ్బులలో కొందఱు వ్యాపారము కూడ సేయుచుండిరి.

—: అరబ్బులు :—

అరబ్బులు హాజ్రత్ నూహు (నోహు) ప్రవక్తగారి కుమారుడగు సాము (షేము) సంతతివారు. అరబ్బులు 1. అరబె బాయిదా. 2. అరబె ఆరిబా. 3. అరబె ముస్తారిబా అను మూఁడు విధములుగా నున్నారు.

—: అరబె బాయిదా :—

అరబెబాయిదావారు పూర్వమునుండియే అరేబియాదేశములో నివసించు చుండిననారు. కాని వారు ఇస్లామ్‌నకు చాల పూర్వమే నశించిరి. వారికుటుంబములు అనేకశాఖలుగ చీలిపోయినవి. అందు ఆదు, సమూదు, అమాలిఖా, తసము, జుదైసు, అమము, జుర్హుము, హాజర్ మాతు అనునవి చాల ప్రసిద్ధికెక్కినవి. అవి యన్నియు తుదముట్ట నశించినవి. వారు ఇరాఖునుండి సిరియా, ఐగుప్తు (మిసరు) దేశముల వఱకు తమ రాజ్యము స్థాపించిరి. వారే బాబలు అషోరు రాజ్యములను స్థాపించి

నవారు. వారి చరిత్రములు పూర్వమునుండి వివరముగా లేకున్నను ప్రస్తుతము భూగర్భశోధనముచే బయలుపడుచున్న శాసనములవలన వారి చరిత్రములు వ్రాయఁబడుచున్నవి.

—: అరబెలరిబా :—

ఖహతాను సంతతి వారిని అరబె ఆరిబా యందురు. వారి జన్మభూమి యమను దేశము. వారిలో హిమ్యరు, కహలాను ఉజ్జు అను శాఖల వారు ప్రసిద్ధి కెక్కినవారు. హిమ్యరు వంశము అనేక శాఖలు, ఉపశాఖలుగా చీలినది. అందు సకాసికు, జై దెజమ్మూరు అనునవి ముఖ్యమైనవి. కహలాను వంశము పెక్కు శాఖోపశాఖలుగా చీలినది. అందు, హద్రూను, అన్మారు, కిన్దా, లై, ముజ్ హుజ్, లఖము, జుజామ, అనుకుటుంబములు ముఖ్యమైనవి. ఉజ్జు వంశమునొక్క శాఖలు పెక్కులైనవి. ఆ వంశములోనే తబాబియూ రాజులు గడచిరి. ఆ శాఖలోనే జన్మించిన బిల్ఖీసురాణి సబానగరమందు రాజ్యము చేసెను. ఆవంశమువారు దేశాభివృద్ధికై చెఱువులునిర్మించి పైరు చేయుచుండిరి. మారిబు నగరమందు ఒక గొప్ప చెఱువుండెను. ఒకతూరి దాని కట్టతెగి యమనునకు జలోపద్రవము గలిగి యనేకులు నశించిరి. పెక్కు కుటుంబముల వారు యమను దేశమును విడిచి దూరదూర దేశములకుఁబోయి నివసింప సాగిరి. ఉజ్జు వంశము వారిలో సాలబా అను నతఁడు తన కుటుంబమును దీసికొని మదీనాపురమునకుఁ బోయి వసింపసాగెను. వారు అచ్చట పూర్వమునుండి కాపుర మున్న కొన్ని ఇస్రాయీలీయుల కుటుంబముల వారిని లోఁబఱుచుకొని యచట కోటలు గట్టుకొనిరి. వారచట ఖర్జూరపుతోఁటలు నాటిరి. వారి సంతతిలో ఔసు, ఖజ్రజు అను వంశములు

చాల ముఖ్యమైనవి. ఆవంశముల వారే ఇస్లామ్‌లోచేరి అన్సారులు అను బిరుదు పొందినవారు.

ఉజ్జి సంతతివాఁడగు ఖుజాఆ మక్కా-నగరమునుజయించి యచట పూర్వమునుండి కాపురమున్న బనీజుర్హ్‌ము వంశము వారిని వెడలఁగొట్టి మక్కా-పురములో తన నివాసముఏర్పఱుచుకొనెను. ఉజ్జి సంతతివాఁడగు నసరు తెహామా దేశమునకుఁ బోయి యచ్చట తన నివాసము ఏర్పఱుచుకొనెను. అచట నతని సంతతి చాల వృద్ధిపొందెను.

అమరెఉజ్జీయొక్క కుమారులలో ఇమ్మాను అను నతఁడు యమను దేశమునుండి ఉమ్మాను దేశమునకుఁబోయి యచట తన నివాసస్థానము ఏర్పఱుచుకొనెను.

అమరు అజ్జీయొక్క రెండవ కుమారుఁడగు జఫ్నా అను నతఁడు సిరియా (షాము) దేశమునకు వెళ్లి యచటి సరిహద్దులలో తనరాజ్యము స్థాపించుకొనెను. అతని వంశమువారు చాల కాలమువఱకు నచటి రాజ్యమును పాలించుచుండిరి. కహలాను సంతతిలోని లఖ్ముకుటుంబములవారు, ఇరాఖుదేశమునకుఁ బోయి వసింపసాగిరి. ఆవంశమువారే "హీరా" అనురాజులైరి.

తై అనువాని సంతతివారు మదీనా పట్టణమునకు ఈశాన్య దిశకు వచ్చి నివసింపసాగిరి.

కల్బుయొక్క వంశమువారు నజదుదేశమునకుఁబోయి దానికి ఉత్తర దిక్కునందున్న సరిహద్దులలో తమ నివాసము ఏర్పఱుచుకొనిరి.

హిమ్యరు, కిన్దా, మజ్హా అను వంశములవారు యమను దేశమును వీడక యచటనే కాపురముండిరి. వైనుదహరింప

బడిన తీరున యమను దేశములవారు జలోప్లవమునే పలు దేశములలో తమతను నివాసము లేర్పఱచుకొనిరి.

—: అరబె ము స్తా రిబా :—

హజ్రత్ ఇస్మాయీలు ప్రవక్తగారి సంతతివారిని అర బెముస్తారిబా అందురు. హజ్రత్ ఇస్మాయీలు ప్రవక్తగారి పితరుల దేశము సిరియా (షామ్) దేశము. హజ్రత్ ఇస్మా యీలుగారి తండ్రిగారగు హజ్రత్ ఇబ్రాహీముగారు, ఇస్మా యీలును సిరియా దేశమనుండి కొనివచ్చి అరేబియా దేశ ములో నిపుడు మక్కాపురమున్నచోటున వదలిపోయిరి. అచట ఇస్మాయీలుగారి సంతానము చాలవృద్ధిపొందెను. వారిసంతాన మునే అరబెముస్తారిబా (అనగా క్రొత్తగా అరేబియా దేశము లోవచ్చి నివాసము ఏర్పఱచుకొన్నవారు) అనుదురు. ఇస్మా యీలుగారి సంతతిలో కొన్ని తరములపిదప అద్నాను అను నతడు పుట్టెను. అతనివంశము చాల వృద్ధిపొంది గొప్ప ప్ర ఖ్యాతి గాంచినది. ఆయన వంశము శాఖోప శాఖలుగా చీలి పోయి గొప్పజనసంఖ్య గలది యాయెను. ఆయన వంశములోనే జగత్ప్రవక్తయగు హజ్రత్ ముహమ్మదు రసూలువారు పుట్టిరి. కావున అద్నాను వంశశాఖలను గూర్చి కొంతవా యుదుము.

అద్నాను జన్మభూమి మక్కానగరము. అతని కుమా రుడగు ముఅదు యొక్కయు, అద్నాను మనుమడగు నిజారు యొక్కయు సంతతిలో ముజరు, అయాదు, రబీయా అను శాఖవారు ముఖ్యులు. రబీయా శాఖవారు చాల ప్రసిద్ధి కెక్కినవారు. అరేబియా చరిత్రములోవారి విషయమును గూర్చి

చాల చర్చయున్నది. వారి యుపశాఖలలో బకరు తగ్లిబు అను శాఖలవారు చాలప్రముఖులు. ముజరు అను నతనికి ఇల్ యాసు, ఖైసు అను నిద్దఱు కుమారులు. ఖైసు వంశములో హవాజను, గత్ఫాను కుటుంబములు చాల ముఖ్యమైనవి. గత్ఫాను వంశము జుబ్యాను, అయిసు అను శాఖలుగా చీలి గొప్పది యయ్యెను. ముజరు కుమారుడగు ఇల్యాసుయొక్క సంతానములో కినానా, తమము, హుజైలు, అసదు, అను వారి సంతతులు చాలప్రసిద్ధి చెందినవి. కినానా సంతానములో ఫిహరు అను నతడు పుట్టెను. అతనినే ఖురైషు అనుదురు. అతని సంతతినే ఖురైషులు అని పిలుతురు. అతని సంతానము నెక్క శాఖోపశాఖలుగా చీలినది. ఆ శాఖలలో బనీహష్మా, బనీసహము, బనీ మఖ్జూము, బనీ తీము, బనీ అదీ, బనీ జహరా, బనీ అబ్దెదారు, బనీఅబ్దెమనాఫు, అను కుటుంబములు చాల ప్రసిద్ధికెక్క వృద్ధిపొందినవి. అబ్దెమనాఫునకు, అబ్దెషమ్సు, నౌఫిలు, ముత్తలబు, హాషిము, అను నలుగురు కుమారులు. వారిలో హాషిము సంతతిలోనే ముహమ్మదు రసూలు వారు పుట్టినది. అనఁగా హాషిముయొక్క కుమారుఁడు అబ్దుల్ ముత్తలబు. అబ్దుల్ ముత్తలబుయొక్క పుత్రుఁడుఅబ్దుల్లాహ్. అబ్దుల్లాహ్‌యొక్కపుత్రులు ముహమ్మదు రసూలువారు. పై నుదహరింపఁ బడిన ఇస్మాయీలు ప్రవక్తగారి సంతానమునే అరబె మస్తారిబా అందురు. ఇంక హజ్రత్ ముహమ్మదు రసూలువారి వంశమును, మూల పురుషుఁడగు ఆదము ప్రవక్త గారినుండి ముహమ్మదు వారి వఱకు వ్రాయుదుము. మధ్య మధ్య వారి పితరుల విషయమును గూర్చి కూడ కొంత వ్రాయుదుము.

—: హజ్రత్ ముహమ్మదు రసూలువారి వంశావళి :—

మూలపురుషుఁడగు ఆదము ప్రవక్తగారికి బీబీహవ్వా యందు షీసు (షేతు) అను కుమారుఁడు జన్మించెను. ఆదముగారు మొట్టమొదటి దేవుని ప్రవక్త. ఆయనయే మూల పురుషుఁడు. ఆయన సంతానమే లోకమంతయు వ్యాపించినది. ఆదముగారిని గూర్చి ఖురానె షరీఫులోఁ గలదు. దేవుఁడు ఆదామును తన సర్వశక్తిచే సృజించెను. షీసునకు యానిషు (ఎనోషు) అను కుమారుఁడు పుట్టెను. యానిషునకు ఖైనను (కేయినా) అను పుత్రుఁడు గలిగెను. ఖైనను, మహలేలు (మహలలేలు) ను గనియె. మహలేలునకు యెరెదు అను పుత్రుఁడు గలిగెను. యెరెదునకు అఖ్నోకు (హనోకు) అను కుమారుఁడు జన్మించెను. అఖ్నోకు ముత వష్షలఖు (మతూషెలహు) ను గాంచెను. ఆతనికి లామకు (లెమకు) పుట్టెను. లామకునకు నూహు (నోవహు) అను పుత్రుఁడు గలిగెను. నూహు గొప్ప ప్రవక్త. అతని కాలమున గొప్ప జలప్రళయము గలిగెను. దుష్టులు జలములో మునిగి నశించిరి. అతఁడొక యోడచేసి దానివలన జలప్రళయమునుండి దేవుని యనుగ్రహమువలన రక్షింపఁబడియె. అతని సంతానమే లోకమంతటను వ్యాపించెను. నూహు ప్రవక్తనుగూర్చి ఖురానె షరీఫులో నున్నది. నూహుగారి పుత్రులలో సాము, (షేము) హాము, యాఫిసు (యాపెతు) అను ముగ్గురు పుత్రుల సంతానమే లోకమంతటను వ్యాపించినది. నూహు కుమారుఁడైన సాము (షేము) నకు అర్ఫఖ్షదు (అర్పక్షదు) అను పుత్రుఁడు జన్మించెను. అర్ఫఖ్షదునకు షాలహు (షెలహు) అను కుమారుఁడు గలిగెను. షాలహునకు ఏబెరుఅను పుత్రుఁడుపుట్టెను. ఏబెరుకు పా

లకు (పెలుగు)ను కనెను. పాలకునకు రాఊ (రయూ) అను కుమారుడు గలిగెను. రాఊ నకు శారూఖు (శరూగు) అను పుత్రుడు జన్మించెను. శారూఖునకు నాహోరు అను కుమారుడు గలిగెను. నాహోరునకు తారహు (తెరహూ) అను కుమారుడు జన్మించెను. అతనికి ఆజరు అను పేరుకూడ గలదు. తారహునకు ఇబ్రాహీము (అబ్రాము) అను పుత్రుడు జనియించెను. హజరత్ ఇబ్రాహీముగారు గొప్ప ప్రవక్తలు. వారికి ఖలీలుల్లా (దేవుని ప్రియుడు) అను బిరుదు దేవునిచే లభించెను. వారు బీబీసారాను వివాహ మాడిరి. చాల కాలము వఱకు వారికి బీబీసారాయందు బిడ్డలుకలుగలేదు. హజ్రత్ ఇబ్రాహీముగారు ప్రవక్తగానున్న కాలమున బాబలు దేశపురాజు తన రాజ్యగర్వముచే తన విగ్రహములచే పజలచే పూజింపజేయు చుండెను. హజ్రత్ ఇబ్రాహీము పవక్తగారు రాజునకును పజలకును విగ్రహారాధన చేయకూడదని బోధించిరి. అప్పుడు రాజు హజ్రత్ ఇబ్రాహీము గారికి చాల బాధలు కలిగించెను. అందుచే వారు తమ జన్మభూమి ఏదలి కనానునకు వెళ్లిరి. అప్పుడు వారికి 75 సంవత్సరముల వయస్సుండెను. వారి వెంబడి వారి భార్యయగు బీబీసారాయు అన్న కుమారుడగు లూతు (లోతు) నుండిరి. వారు తము జీవనమున్నకై గొఱ్ఱెలు, మేకలు మేపుకొను చుండిరి. కనాను దేశములో వానలేక కఱవు కలిగినందున సమీపములో నున్న ఐగుప్తు (మిసరు) దేశమునకు హజ్రత్ ఇబ్రాహీము గారు బీబీసారాను దీసికొని వెళ్లిరి. ఆ కాలమున ఐగుప్తు దేశమును రఖ్యూను అను రాజు పాలించు చుండెను. ఆ రాజు బీబీసారాగారి సుహృన్నును ఎఱిగి తన కుమార్తెను వారి శుశ్రూష కొఱకు

నొసంగి బీబీసారాగారిని చాల గౌరవించెను. ఆ రాజు కుమార్తె పేరు బీబీహాజరా (హాగరు). వారు మరల కనాను దేశమునకు వచ్చిరి. హజ్రత్ ఇబ్రాహీము గారికి బీబీసారాయందు బిడ్డలు కలుగ కుండుటచే బీబీసారా హజ్రత్ ఇబ్రాహీము గారిని పోత్సాహ పఱచి బీబీ హాజరాను వారికిచ్చి వివాహము గావించిరి. దాని పిదప హజ్రత్ ఇబ్రాహీము గారికి బీబీహాజరా (హాగరు) యందొక కుమారుడు కలిగెను. అపుడు వారికి 86 సంవత్సరముల వయస్సుండెను. ఇబ్రాహీముగారు తమ జ్యేష్ఠ కుమారునికి ఇస్మాయీలు (ఇస్మాయేలు) అను పేరు పెట్టిరి. బీబీహాజరా గారు ఐగుప్త రాజు కుమార్తె. ఆమెలో దేవదూతలు మాటలాడు చుండిరి. ఆమె దేవుని సన్నిధిని చాల గౌరవముగల యామె. అందుచే దేవుడు ఆమెను, ఆమె సంతానమును కష్టకాలమందు రక్షించి విస్తరింపఁ జేసెను. చూడుఁడు (బైబిలు ఆదికాండము 16 వ అధ్యాయము 10 వ వాక్యము)— యెహోవా (దేవుని) దూత నీ సంతానము నిశ్చయముగా విస్తరింప చేసెదను, అది లెక్కింప వీలు లేనంతగా విస్తార మవునని యామె (హాజరా) తో చెప్పెను.

హజ్రత్ ఇబ్రాహీము ప్రవక్తగారికి బీబీ సారాయందు (100) నూఱేండ్ల వయస్సులో రెండవ కుమారుడు పుట్టెను. అతనికి ఇస్‌హాఖ్ (ఇస్సాకు) అని ఇబ్రాహీముగారు పేరుపెట్టిరి. ఇస్సాకుగారికి యాకూబు ప్రవక్తగారు పుట్టిరి. యాకూబు గారి సంతానములో నానేక ప్రవక్తలు గడచిరి. వారి సంతానమునే బనీ ఇస్రాయీలు అని చెప్పుదురు. ఇబ్రాహీము గారి జ్యేష్ఠకుమారుడగు ఇస్మాయీలు సంతతిలోనే హజ్రత్ ముహమ్మదు

రసూలు వారు జన్మించిరి. కావున ఇస్మాయీలుగారిని గూర్చి కొంత వ్రాయుదుము.

—: హజ్‌రత్ ఇస్మాయీలు ప్రవక్త :—

ఇబ్రాహీము ప్రవక్తగారికి బీబీ హాజరా యందు పుత్రుడు గలిగినందున బీబీసారా గారికి నామెపై నసూయ పుట్టెను. అందుచే బీబీ హాజరాను జ్యేష్ఠ కుమారుడగు ఇస్మాయీలును, అరణ్యమున వదలి రమ్మని హజ్‌రత్ ఇబ్రాహీము గారిని బీబీసారా నిర్బంధించెను. అందుచే హజ్‌రత్ ఇబ్రాహీము ప్రవక్తగారు బీబీ హాజరాను తమ జ్యేష్ఠ కుమారుని తీసికొని సిరియా దేశము నుండి పారాను (మక్కా) అరణ్యమునకు వచ్చి యచట వదలి పోయిరి. అట్లు వారు వదలిపోవు నపుడు బీబీ హాజరాగారు ఇబ్రాహీము గారిని వెంబడించి మమ్ము అరణ్యములో వదలి పోవుచున్నా రేమి అని యడుగగా దేవుని యను గ్రహము మీకు కలుగును అని చెప్పిరి. అటులైన చింతలేదు అని బీబీహాజరాగారు పలికిరి. తమతో నున్న యన్నము నీళ్లు ముగిసిపోగా బిడ్డకును ఆమెకును దాహబాధ గలిగెను. బీబీ హాజరా బిడ్డను బకతిప్ప (కాబామసీదుచోటు) యొద్దనుంచి నీళ్లు వెతకుటకు సఫామర్వా కొండలమధ్య యేడుతూర్లు తిరిగెను. కాని నీళ్లుండు చోటుకనబడలేదు. ఇస్మాయీలుగారు దాహ బాధచే నేడ్చుచు నేలపై తమ పాదములను కొట్టుచుండిరి. దేవుని మహిమచే నచట నీళ్లయూట పుట్టెను. దానిగూర్చి దేవుని దూత బీబీ హాజరాగారికి దెలుపగా ఆమె వచ్చి నీళ్లు ఇంకపోవునేమో అనుభీతిచే చుట్టు కట్టకట్టినీళ్లను నిలిపికొనియెను. దానినే జమ్ జమ్ బావి అనుదురు. ఆ విషయమును గూర్చి

ఆదికాండము 21-వ అధ్యాయము 15-21 వాక్యములలోనిట్లున్నది. "ఆతిత్తినీళ్లు అయిపోయిన తరువాత ఆమె ఒకపొదకింద ఆచిన్న వాని (ఇస్మాయీలును) పడవేసి ఈ పిల్లవాని చావు నేను చూడ లేను అని యనుకొని వింటివేత దూరముగ వెళ్లి అతని కెదురుగా కూర్చుండెను. అ ట్లెదురుగా కూర్చుండి యెలుగెత్తి యేడ్చెను. దేవుడు ఆ చిన్నవాని మొఱను వినినపుడు దేవుని దూత ఆకా శమునుండి హాగరును పిలిచి హాగరూ భయపడకుము. ఆ చిన్న వాడున్న చోట దేవుడు వాని స్వరము వినియున్నాడు. నీవు లేచి ఆ చిన్నవాని లేవనెత్తి నీచేత పట్టు కొనుము. వాని వంశము పరి సిద్ధ వంశముగా చేసెదనని ఆమెతో ననెను. మఱియు దేవుడు ఆమె కన్నులు తెఱచినందున ఆమె నీళ్ల ఊటనుచూచి వెళ్లి అతి త్తిని నీళ్లతోనింపి చిన్నవానికి త్రాగనిచ్చెను. దేవుడు ఆ చిన్న వానికి తోడైయుండెను. అతడు పెరిగి పెద్దవాడై ఆ యరణ్యము (అరేబియా) లో కాపురముండి విలుకాడాయెను. అతడు పా రాను (మక్కా-పురములోని కొండలపేరు) అరణ్యములో నుండెను.

బీబీ హాజరాగారును ఇస్మాయీలుగారును ఆ నీళ్ళతో జీవనము గడుపుకొనుచుండిరి. జుర్హుము వంశమువారు అచట నీళ్ళవసతిని చూచి కాపురముండసాగిరి. ఇస్మాయీలుగారు పెద్ద వారైన పిదప జుర్హుము సర్దారు కుమార్తెను వివాహ మాడిరి. హజ్రత్ ఇబ్రాహీముగారు బీబీసారగారి యనుజ్ఞ పడసి యపు డపుడు తమ జ్యేష్ఠకుమారుని బీబీ హాజరాగారిని చూచుటకు వచ్చుచుండిరి.

దేవుడు హజ్రత్ ఇబ్రాహీము గారిని పరిశోధించు టకై వారి ముద్దుల కుమారుడైన ఇస్మాయీలును దేవుని ప్రీతి

కొఱకు ఖుర్బానీ (అర్పణము) చేయునని స్వప్నమూలమున నెల విచ్చెను. అట్లు వారు తమకు నొక్కఁడైయున్న ముద్దుల కుమారుని మోరియా (మర్వా మక్కాపురమునందు కాబా మసీదు చేరువనుండు కొండపేరు) అను ప్రదేశమున దేవునికొఱకు ఖుర్బానీ (అర్పణము) చేయుటకై సిద్ధమైరి. దేవునికి విధేయుఁడైయున్న యిస్మాయీలు కూడ దానికి మహా సంతోషముతో సమ్మతించి సిద్ధమాయెను. అట్లు తండ్రి తనకు నొక్కఁడైయున్న ముద్దుల కుమారుని దేవుని కొఱకు ఖుర్బానీ చేయుటకై పరుండఁబెట్టి సిద్ధము కాఁగానే దేవుఁడు "ఓయిబ్రాహీమ! నీవు స్వప్నమును సత్యపఱచితివి." అని వారిద్దఱి భక్తికి మెచ్చి వారి ననుగ్రహించెను. హజ్రత్ ఇస్మాయీలు గారికి జబీహుల్లాహ్ (దేవునికొఱ కర్పింపఁబడినవాఁడు) అను బిరుదు గలిగెను. వారికి బదులుగ నొక పొట్టేలును దేవుని కొఱకు ఖుర్బానీ చేయఁబడెను. ఆ యాచారము ఇస్మాయీలు గారి సంతతివారనుసరించుచుండిరి. ఇప్పటికిఁ గూడ ముసల్మానులు అట్లుఖుర్బానీ ప్రతిసంవత్సరము చేయుదురు. దాని గూర్చి యాదికాండము 22 వ అధ్యాయములో నిట్లున్నది.

10. "అబ్రహాము తన కుమారుని వధించుటకు తనచెయ్యి చాపి కత్తి పట్టుకొనగా యెహోవాదూత పరలోకమునుండి అబ్రహామూ, అబ్రహామూ అని యతని పిలిచెను. ఆచిన్నవాని మీద చెయ్యి వేయకుము. అతని నేమియు చేయకుము. నీకు ఒక్కడైయున్న నీకుమారుని నాకీయ వెనుదీయ లేదు గనుక నీవు దేవునికి భయపడువాడవని యిందువలన నాకు తెలియుచున్న దనెను. 15. యెహోవాదూత రెండవమారు పరలోకమునుండి అబ్రహా

మును పిలిచి యిట్లనెను. నీవు నీకు ఒక్కడే అయియున్న నీ కుమారుని ఇయ్యవెనుకదీయక యీ కార్యము (ఖుర్బానీ) చేసినందున నేను నిన్నాశీర్వదించి ఆకాశ నక్షత్రములవలెను సముద్ర తీర మందలి యిసుకవలెను నీ సంతానమును నిశ్చయముగా విస్తరింప చేసెదను. నీ సంతతివారు తమ శత్రువుల గవనిస్వాధీన పఱచుకొందురు. మఱియు నీవు నామాట వినినందున భూలోకములోని జనము నీ సంతానము వలన ఆశీర్వదింపబడును. నాతోడు! అని ప్రమాణముచేసి యున్నానని యెహోవా (దేవుడు) సెలవిచ్చెను."

పై వాక్యములను బట్టిచూచిన దేవుడు హజ్రత్ ఇబ్రాహీము గారికినుండు ఒక్క కుమారుని తనకొఱకు ఖుర్బానీ (అర్పణము) చేయుటకై సెలవిచ్చినట్లు నిశ్చయ మగుచున్నది. హజ్రత్ ఇబ్రాహీము గారికి మొట్ట మొదట పుట్టిన కుమారుడు ఇస్మాయీలు. ఇస్మాయీలు పుట్టిన 14 యేండ్ల పిదప ఇస్సాకు (ఇస్‌హాఖు) పుట్టెను. కావున హజ్రత్ ఇబ్రాహీము గారికి "ఒకడైయున్న కుమారుడు" ఇస్మాయిలు కాని ఇస్సాకు కాదు. అదియునుగాక ఖుర్బానీ (అర్పణ) చేయఁబడిన స్థలము మోరియా (మర్వా) దేశమని ఆదికాండములో 22 వ అధ్యాయము 2 వ వాక్యములో చెప్పబడినది. మర్వా మక్కా పురములోనుండు నొకకొండకు పేరు. కావున దేవునికొఱకు ఖుర్బానీ (అర్పణ) చేయఁబడినవారు హజ్రత్ ఇస్మాయీలు గారని నిశ్చయ మగుచున్నది. అట్లు ఇస్మాయీలుగారు పెరిగి పెద్దవారైన పిదప దేవుని సెలవుచే ఇబ్రాహీము ప్రవక్తగారు వచ్చి ఇస్మాయీలుగారు నివసించుచున్న ప్రదేశమున దేవుని ప్రార్థన కొఱకు నొక మసీదు కట్టిరి. ఆ కట్టడములో ఇస్మా

యీలుగారును తమతండ్రిగారికి లోడుపడిరి. ఆ మసీదునకే కాబా మసీదు అనిపేరు. వారిద్దఱి దివ్యహస్తములచే ఆమసీదు కట్టఁబడెను. కొంతకాలములోనే యచట నొకపురము ఏర్పడెను. అదియే మక్కాపురము.

హజ్రత్ ఇస్మాయీలు గారికి పండ్రెండుమంది కుమారులుగలిగిరి. వారిసంతానము చాలవృద్ధిపొందెను. అందుచేవారి సంతానమువారు అరేబియాదేశమును విభజించుకొని నివసింప సాగిరి. హజ్రత్ ఇస్మాయీలుగారి పండ్రెండుగురు కుమారులలో రెండవ కుమారుఁడగు కెదారు (ఖైదారు) అను నతఁడు మక్కాపురములోనే నివసించుచు చాల ప్రసిద్ధికెక్కెను. కెదారు సంతతిలోకొన్ని తరములపిదప "అద్నాను" అను నతఁడు పుట్టెను. అద్నాను తన వంశములో చాల ప్రసిద్ధికెక్కినవాఁడు. అతని తమ్ముఁడగు "అక్" అను నతఁడు యమను దేశములో రాజ్యము స్థాపించెను. అద్నాను తరువాత జుర్హాము వంశము వారు అద్నాను సంతతివారిని లోఁబఱచుకొని వారిని మక్కాపురమునుండి తఱిమివేసిరి. కాని అద్నాను సంతతిలోఁ బుట్టిన ఖుసై అను నతఁడు తిరిగి మక్కాపురమును స్వాధీనపఱచుకొనెను. ఖుసై పిదప నతని కుమారుఁడగు అబ్దమనాఫు మక్కాపురమునకు సర్దారుగానుండెను. అతని తరువాత అతని కుమారుఁడగు హాషిము మక్కాపురమునకు పెద్దగా నుండెను. అతని తరువాత నతని కుమారుఁడగు అబ్దుల్ ముత్తలబు మక్కాపురమునకు సర్దారుగా నుండెను. అబ్దుల్ ముత్తలబునకు పదుగురు కుమారులు. వారిలో అబ్దుల్లాహ్ అనువారిపుత్రులే హజ్రత్ ముహమ్మదు రసూలువారు.

"అద్నాను" నుండి హజ్‌రత్ ముహమ్మదు రసూలువారి వఱకు వంశావళి యిట్లున్నది.

"అద్నాను" నకు 'ముఅద్' అను పుత్రుడు పుట్టెను. ముఅదునకు నిజారు అను కుమారుడు జన్మించెను. నిజారునకు ముజరు అను కొమరుడు గలిగెను. ముజరునకు ఇల్యాసు అను పుత్రుడు జన్మించెను. ఇల్యాసునకు ముద్రికా అను కొడుకు పుట్టెను. ముద్రికా ఖుజైమా అను నతని కనెను. ఖుజైమాకు కినానా అను కుమారుడు గలిగెను. కినానాకు నజ్రు అను పుత్రుడు జన్మించెను. నజ్రునకు మాలికు అను కొడుకు పుట్టెను. మాలికునకు ఫిహరు అను పుత్రుడు జన్మించెను. ఫిహరునకు గాలిబు అను కొమరుడు గలిగెను. గాలిబు "లుఐ" అను పుత్రునికనెను. లుఐ కాబు అనుపుత్రుని గాంచెను. కాబునకు మురాహ్ అను కొడుకు జన్మించెను. మురాహ్‌కు కిలాబు అను కుమారుడు పుట్టెను. కిలాబునకు ఖుసై అను పుత్రుడు గలిగెను. ఖుసై అబ్దెమనాఫు అను పుత్రుని కనెను. అబ్దెమనాఫునకు హాషిము అను పుత్రుడు పుట్టెను. హాషిమునకు అబ్దుల్ ముత్తలబు అను కొమరుడు జన్మించెను. అబ్దుల్ ముత్తలబునకు అబ్దుల్లాహ్ అను పుత్రుడు గలిగెను. అబ్దుల్లాహ్ గారికి బీబీ ఆమినాయందు ముహమ్మదువారు పుట్టిరి.

—: అబ్దుల్లాగారు ఖుర్బానినుండి రక్షింపబడుట :—

అబ్దుల్ ముత్తలబు "దేవుడు తనకు పదుగురు కుమారులనొసగివారందఱి యీవనము చూచునంతటి భాగ్యములభింపఁ జేసినచో నొక కుమారుని దేవుని కొఱకు ఖుర్బానీ (అర్పణము) చేయుదు" నని మొక్కుబడి చేసికొని యుండెను. దేవుడట్లు

యతని ప్రార్థన పూర్తిచేసెను. అతనికి పదుగురు కుమారులు గలిగి యుండిరి. అప్పుడతడు తన మొక్కుబడి చెల్లించుటకై తన పదుగురు కుమారులను దీసికొని కాబా మసీదునకు వచ్చి వారి చేర్లలో ఖురా (చీటి) వేసెను. అపుడు దైవ విధిగా అబ్దుల్లాగారి పేరువచ్చెను. అబ్దుల్లాగారిని ఖుర్బానీ చేయుటకై అబ్దుల్ ముత్తలబు తీసికొని పోవుచుండగా అబ్దుల్లాగారి నెల్లైండ్రుపడ్వసాగిరి. అబ్దుల్లాకు బదులుగ పదిఒంటెలను ఖుర్బానీ చేయుము అని తండ్రితో విన్నవించిరి. దానికి సమ్మతించి అబ్దుల్ ముత్తలబు తిరిగికాబామసీదునకువచ్చి అబ్దుల్లాకు బదులుగ 10 ఒంటెలను ఖుర్బానీ చేయుదునని నిశ్చయించి ఖురా (చీటి) వేయగా తిరిగి అబ్దుల్లాపేరు వచ్చెను. మరల అబ్దుల్లాకు బదులుగ 20 యొంటెలను ఖుర్బానీ చేయుదునని ఖురా వేయగాతిరిగి అబ్దుల్లాపేరే వచ్చెను. అప్పుడు ఒంటెలసంఖ్య హెచ్చించుచు వందయొంటెలవఱకు ఖురా వేసెను. వందయొంటెల ఖురావేసినప్పుడు అబ్దుల్లాకు బదులుగ వందయొంటెల ఖుర్బానీ చేయువచ్చును అని ఖురాలో ఏర్పడెను. అపుడు అబ్దుల్ ముత్తలబు తన కుమారునకి బదులుగ వంద యొంటెలను ఖుర్బానీ చేసెను. అప్పు అబ్దుల్లాగారు ఖుర్బానీనుండి రక్షింపబడిరి.

—: అబ్దుల్లాగారి వివాహము :—

అబ్దుల్ ముత్తలబుగారు అబ్దుల్లాగారికివివాహము చేయదలచి బీబీ ఆమినాగారి తండ్రియగు వహబుగారిదగ్గరకు పోయి పెండ్లి విషయము మాటలాడిరి. అందుకు సమ్మతించి బీబీ ఆమినాగారిని అబ్దుల్లాగారికిచ్చి వివాహమునలిపెను. బీబీఆమినా బాల్య మునుండియు గుణవతియని వన్నెకెక్కినయామె. వివాహమైన

సంవత్సరము భార్యా భర్తలు సుఖముగానుండిరి. తరువాత దేవుని యనుగ్రహమువలన అబ్దుల్లాగారికి బీబీఆమినాయందు పుత్రుడు పుట్టెను. ఆబిడ్డయే ముహమ్మద్ రసూలువారు.

ముహమ్మద్ వారు పుట్టిన సంవత్సరమును ఆమ్మల్ ఫీల్ (ఏనుగుల సైనికులువచ్చిన యేడు) అనుమరు. సైగంబరులవారిజన్మ దినమునకు నలువదియైదు దినములకు ముందు యమను దేశమునకు రాజైన 'అబ్రిహా' కాబామసీదును నాశము చేయవలెనని యుద్దేశించి యేనుగుల సైన్యమును తీసికొని దాడి వెడలెను. ఆ రాజు క్రైస్తవుడు. కాబామసీదు నుద్దేశించి దూర దూర దేశములనుండి యాత్రికులు వచ్చుచుండిరి. ఆ యాత్రికులను కాబామసీదునుండి మరలించుటకుగాను యమనులో నొక గుడికట్టించి ప్రజలందఱు దానిని దర్శించుటకు రావలెను అని అతడు ప్రకటించెను. కాని యెవరును దాని దర్శించుటకుఁ బోలేదు. ఆయనూయచే నతడుగొప్ప సైన్యము తీసికొని దాడి వెడలివచ్చి మక్కాపురమునుసమీపించెను. మక్కాపురవాసులు శత్రువుదనుమాగ్రహానలేకపురమునువదలి దేవుడే తనమసీదును రక్షించుకొనునుగాక! శత్రువులను నాశము చేయునుగాక! అని తలంచి విడిచిపోయిరి. దేవుని శక్తిచే చిన్న చిన్న పక్షులు చిన్న చిన్న రాళ్లను దెచ్చి యాయేనుగులపై వేయసాగెను. ఆ రాళ్లు తుపాకి గుండ్లకన్న ఎక్కువ పని చేసినవి. ఆ సైనికులు తక్షణమే నేలగూలి నశించిరి. దేవుని గృహము రక్షింపబడెను. అట్లు దేవుని శక్తిచే శత్రువులు నాశమొందినందున ఏదోయొక దేవుని మహిమ మక్కాపురములో గలుగుగలదని ప్రజలు నిశ్చయించిరి. ఆ యద్భుతమైన విషయము సంభవించిన 45 దినముల తరువాత హజ్

రత్ ముహమ్మద్ రసూలువారు జన్మించిరి. ఆవిషయము ఖురానె షరీఫులోనున్నది. హజరత్ ముహమ్మద్ పైగంబరువారు సోమవారము 9 వ తారీకు రబీవుల్ అవ్వల్, (క్రీ. శ. 571 ఏప్రిల్ 20 వ తేది విక్రమాదిత్యశకము 628 జ్యేష్ఠశుద్ధ (పథమ) తెల్లవాఱుసపుడు సూర్యోదయమునకు పూర్వము మక్కా-పురము నందు పుట్టిరి.

—: తండ్రి మరణము :—

వారి తండ్రిగారు అబ్దుల్లాగారు అపుడు వ్యాపారము కొఱకు సిరియా (షామ్) దేశమునకు వెడలియుండిరి. తిరిగి వచ్చుసపుడు దారిలోనే వ్యాధిగ్రస్తులై తమయవ్వగారియూరగు మదీనాలో నిలిచిపోయిరి. హైనవిధి యెవ్వరినొదుగుదురు! తనకు పుట్టబోవు లోకోద్ధారకుడగు బాలకునిచూచి సంతోషించు నట్టి భాగ్యము వారికి లభింపక పోయెను. వారు ఆవ్యాధితోనే మదీనాలో 24 సం॥ వయస్సులోనే చనిపోయిరి. వారు మరణించిన రెండునెలలకు తరువాత పైగంబరులవారు జన్మించిరి.

—: ఆస్తి :—

ఏ ఒంటెలును గొన్ని గొఱ్ఱెలును నువై బాయను బానిసయు మాత్రము పైగంబరులవారికి తండ్రి విడిచిన యాస్తి.

—: నామకరణము :—

తాతయగు అబ్దుల్ముత్తలబ్ తనకు మనుమడు పుట్టిన వార్తవినినంతనే మహాసంతోషముతో నింటికివచ్చి యాబిడ్డను కాబామసీదునకు కొనిపోయి దేవుని ప్రార్థించి తిరిగి యింటికి తీసికొనివచ్చెను. ఏడు దినములైన తరువాత ఖురైషులందఱికి విందుచేసి ముహమ్మద్ (పొగడందగినవాడు) అను పేరుపెట్టెను.

ఖురైషులు ఆ పేరు విని యాశ్చర్యముతో ఏమి క్రొత్త పేరు పెట్టితిరి? అని అబ్దుల్ ముత్తలబు నడిగిరి. నాముద్దుల మనుమని ప్రపంచమంతయు స్తుతించునుగాక! యని యిట్టిపేరు పెట్టితినని యతడు బదులు చెప్పెను.

తల్లియగు బీబీ ఆమినా తనకు కలిగిన కుమారునిపేరు "అహమద్" అని పెట్టెను. ఈ పేరుపెట్టునట్లు స్వప్నములో నొకదేవదూత యామెకు చెప్పెను.

—: దాది :—

ఏడు దినములవఱకు ముహమ్మద్ వారు తల్లిపాలు త్రాగిరి. పిదప కొన్నిదినములు వినతండ్రియగు అబూలహబ్ యొక్క బానిసయగు సువైబా పాలుత్రాగిరి. పిదప అరబ్బులు పురాతన పద్ధతి ప్రకారము ముహమ్మద్ వారికి పాలకై 'హలీమాసాదియా' యను దాదినియమింపబడెను. ఆదాది 'తాయెఫు' అను గ్రామనివాసిని. పల్లెటూళ్లలో బిడ్డల దేహారోగ్యము చెంపొందుననియే ముహమ్మదువారికికూడ పల్లెటూరిలో నుండు దాది నియమింపబడెను.

తండ్రిలేని బిడ్డగావున పెక్కుమంది దాదులు వచ్చినూచి పాలు త్రాపించుటకు నొప్పుకొనక పోవుచుండిరి. హలీమా యొక్క సొంతబిడ్డయే పాలులేక ఏడ్చుచుండెను. కావున నామె నెవ్వరును దాదిగా నియమించుకొనకపోయిరి. ఇట్టి స్థితిలో దాది హలీమా తన భర్తతో ఆలోచించి యీరికి బిడ్డలేకుండ మరలి పోవుట మంచిదిగాదు, అని యాతండ్రిలేని బిడ్డనే తీసికొందు మని వచ్చి ముహమ్మద్ వారికి పాలిచ్చుటకై యొప్పుకొనెను. దాది హలీమా కుటుంబమువారు వానలేక కటువువల్ల చాల బాధ

పడుచుండిరి. వారు సవారిచేయు ఒంటెయు గాడిదయు బక్క-చిక్కి నడువలేకుండెను. పాపము! వారట్టి నిజమైన దేదస్థితిలోనుండిరి. ప్రయాణంబులువారి సహనశీలమును తనకును ఆమె కుమారునకును వలసినంతపాలు ఆమెకు కలిగెను. తిరిగి గార్షియనకుపోవునపుడు వారి సవారి వేగముగా నడువసాగెను. ఆ శుభ చిహ్నములు చూచి దాది ఫాలీమా చాల సంతసించి గొప్ప యాదరముతోను చాలప్రేమతోను ముహమ్మద్ వారిని పోషించుచుండెను. ఆఱు నెలల కొకతూరి దాది ఫాలీమా ముహమ్మద్ వారిని మక్కా-పురమునకు తీసికొనివచ్చి తల్లిగారికిని బంధువులకును చూపి మరల తన యూరికిఁ దీసికొనిపోవుచుండెను. దాది ఫాలీమా రెండవయేట ముహమ్మద్ వారికి పాలు ఇపించి తల్లియొద్దకు తీసికొనివచ్చెను. పట్టణంలో దేహారోగ్యము చక్కగా నుండు నని తలంచి తల్లి ఆమినగారు ముహమ్మద్ వారిని దాది ఫాలీమా వెంటనే పంపివేసిరి.

—: హృదయశుద్ధి :—

వారు నాలుగు సంవత్సరముల వయస్సువఱకు దాదిఫాలీమా యూరిలోనేయుండిరి. అనుధ్యానొక గొప్పవిషయము సంభవించెను. అందుచే దాది ఫాలీమా భయపడి ముహమ్మద్ వారిని మక్కా-పురమునకు తీసికొనివచ్చి తల్లిగారికి నొప్పగించుచు ఆవృత్తాంత మిట్లు విన్నవించెను. "నా కుమారుడును మీకొమారుడును మేకలను మేపుచుండిరి. మే మింటిలో నుంటిమి. నా కుమారుడు భయమునొంది మాయొద్దకు పరుగెత్తుకొనివచ్చి ఖురైషు సోదరుని (ముహమ్మద్ వారిని) ఇద్దఱు మనుష్యులు బలవంతముగా వెల్లకిలపరుండఁబెట్టి కడుపుచీల్చినారు అనిచెప్పెను.

మేమదివిని లొందఱపాటులోఁబోయిచూచితిమి మాకుమారుఁడు భయమునొంది నిలువఁబడియుండెను. శీఘ్రముగా కొంగిలించుకొని యేమివృత్తాంతమని యడిగితిమి. ఇద్దఱు తెల్లని దుస్తులు ధరించినవారు వచ్చి 'ఆయన ఈతఁడేనా' అని ఒకఁడు అడిగెను. రెండవవాఁడు 'అవును' అని చెప్పెను. ఆయిద్దఱును నాయొద్దకు వచ్చి నన్ను పరుండఁబెట్టి కడుపును చీల్చి యేవో యొక వస్తువును తీసివేసి మఱల యెప్పటివలె సరిచేసి పోయిరి అని మాకుమారుఁడు పలికెను.'' ఆ యిద్దఱు దేవదూతలు. దేవునాజ్ఞచే వారట్లు ముహమ్మద్ వారి హృదయ శుద్ధిగావించిరి. అందుచేవారు పాపరహితులైరి. అప్పటినుండి ముహమ్మద్‌వారు తమ తల్లియొద్దనే ఆఱు సంవత్సరముల వయసువఱకు నుండిరి.

—: తల్లిమరణము :—

ముహమ్మద్ వారు ఆఱవయేఁట తల్లితోఁగూడి మదీనా పట్టణమునకుఁబోయి యుండిరి. తిరిగి మదీనానుండి మక్కాపుర మునకు వచ్చునపుడు ''అబవా'' అను చోటునందు తల్లిగారగు 'బీబీ ఆమినా' గారు జబ్బుచేమరణించిరి. అట్లుపిన్నతనముననే ప్రేమతో పెంచుచున్న తల్లినికూడ ముహమ్మద్‌వారు గోలు పోయిరి. తల్లిదండ్రులులేని బిడ్డను తాతగారగు అబ్దుల్ ముత్తలబును మేనత్తయగు 'ఉమ్మెఅయిమను'ను సంరక్షించుచుండిరి.

—: తాతమరణము :—

అట్లు ఒకటి రెండు సంవత్సరములు గడచెను. ముహమ్మద్ వారి యెనిమిదవ యేఁట తన్నుప్రేమతో పోషించుచున్న తాత అబ్దుల్ ముత్తలబు మృతినొందెను. అబ్దుల్ ముత్తలబు తన

జీవితకాలములో మక్కా-పురమునకు పెద్దగానుండెను. తాత చని పోయినపిదప ముహమ్మదువారి పినతండ్రియగు 'అబూతాలిబు' వారిని సంరక్షించు చుండెను.

—: ముహమ్మద్ వారి బాల్యము :—

ముహమ్మద్ వారికి విద్య నేర్పుటయందు ఎవ్వరును శ్రద్ధ పుచ్చుకొనలేదు. అదియే దేవుని యిష్టము కాబోలు. కావున వారు చదువను వ్రాయను నేర్వకుండిరి. చదువను వ్రాయను దెలి యనివారిని అరబీభాషలో 'ఉమ్మీ' యందురు. అందుచే ముహ మ్మద్ వారినిఉమ్మీ'యనుదురు. ముహమ్మద్ వారు తమబాల్య మునందు పిల్లలతోగూడి యాడి యెఱుంగరు. ఒకటి రెండు పర్యాయములు రాత్రులందు పుక్కిటి కథలువినుటకై పయనమై పోవుచుండగా మధ్యలో నొక వివాహము జరుగుచుండెను. దా నిని చూచుటకు నిలిచి అచటనే దైవవిధిగా సూర్యోదయమువఱకు నిద్రపోయిరి. మక్కానివాసులు కాబామసీదును మరమ్మతుచేయు చుండిరి. ఆ పనికి బాలురుకూడ రాళ్ళ నెత్తుకొని వచ్చుచుండిరి. ముహమ్మద్ వారుకూడ రాళ్ళనెత్తుకొని వచ్చుచుండగా వారి భుజములు నొప్పియెత్తసాగెను. అదిచూచి వారి పినతండ్రి ముహ మ్మద్ వారు కట్టుకొనియున్న లుంగీనిదీసి భుజముపై వేయగా దిగంబరుడనైతినని సిగ్గుచే సొమ్మసిల్లి పడిపోయిరి. అప్పుడు వారి పినతండ్రి మొలబట్టను తిరిగి కట్టెను. పిదప ముహమ్మద్ వారు తెలివినొందిరి. అప్పుడు తప్పమతెప్పుడును వారు దిగంబరులై యుండి యెఱుఁగరు.

—: సిరియా ప్రయాణము :—

అబూతాలిబు వ్యాపారము కొఱకు సిరియాదేశమునకు

ప్రయాణమాయెను. మహమ్మదువారును వారివెంట ప్రయాణమైరి. అప్పుడు వారికి పండ్రెండు సంవత్సరముల వయస్సు. వారు పర్యాణమార్గమున బుసార్యను గ్రామమున నిలిచిరి. అచట బుహైరా అను క్రైస్తవ విద్వాంసుడు ముహమ్మద్ వారిని చూచెను. తౌరాతు ఇన్జీలు (కొత్తప్రాత నిబంధనలు) అనుగ్రంథములలో రాబోవు ఆఖరుప్రవక్తను గూర్చియుండిన గుర్తులు ముహమ్మద్ వారియందు కనిపెట్టి ఇతడేరాబోవు ప్రవక్తయని నిశ్చయించి అబూతాలిబుతో నిట్లు చెప్పెను. 'మీరీబాలకుని జాగ్రత్తగా కాపాడవలెను. ఈతని వలన లోకమునకు చాల మేలుకలుగ వలసియున్నది.' అచ్చట నుండి మరలి ముహమ్మద్ వారు మక్కాపట్టణమునకు వచ్చిరి.

—: ముహమ్మద్ వారి వివాహము :—

మక్కాపట్టణమున గొప్పవంశస్థురాలును భాగ్యవంతురాలును నగు ఒక వితంతువుండెను. ఆమె పేరు ఖదీజా. ఆమె తన డబ్బుచే వ్యాపారముచేయుచుండెను. ఆమె ముహమ్మద్ వారి మంచినడవడినిగూర్చి విని తన డబ్బుతో వ్యాపారము చేయవలెననియు లాభములో భాగము ఇచ్చెదను అనియు ముహమ్మద్ వారికి తెలిపెను. ముహమ్మద్ వారుకూడ వ్యాపారము చేయవలెనని యాలోచించుచుండిరి. ఆమెమాట కొప్పుకొని వ్యాపారము కొఱకు 25 సం॥ వయస్సులో సిరియా దేశమునకు వెడలిరి. వారివెంట ఖదీజాయొక్క బానిసయైన మైసరా యుండెను. ఆవ్యాపారములో వారికి గొప్పలాభము కలిగెను. వారు సిరియానుండి తిరిగి మక్కాపురమునకు వచ్చిరి. ఆ ప్రయాణములోగూడ నస్తూరా యను ఒక క్రైస్తవ విద్వాంసుడు ముహమ్మద్ వారిని

చూచి గుర్తించి వీరే రాబోవు జగత్ ప్రవక్తలని నిశ్చయించె. మైసరా తన ప్రయాణములో కనిపెట్టిన ముహమ్మద్ వారి సుగుణములను మహిమలను ఖదీజాతో విన్నవించెను. ఆమె ముహమ్మద్ వారి సుగుణములను సత్యప్రవర్తనమును గుర్తెఱింగి ఆయనను పెండ్లి చేసికొనుటకు నిశ్చయించెను. అపుడామెకు 40 సం॥ వయస్సుండెను. ఆమెను పెండ్లియాడ నానేక ధనవంతులు కోరిరి. కాని యామె దాని కొప్పుకొనలేదు. ముహమ్మద్ వారు ధనవంతులు కాకపోయినను వారియందున్న సుగుణములకు మెచ్చుకొని తానే స్వయముగా పెండ్లి సందేశము పంపెను. ముహమ్మద్ వారు తమ పినతండ్రియైన అబూతాలిబుతో నాలోచించి యా సందేశము నంగీకరించిరి. మహా వైభవముతో వివాహమాయెను. పెండ్లిసమయమున అబూతాలిబు వైగంబరులవాని గూర్చియు వారి సుగుణముల గూర్చియు వారి గొప్పతనమును గూర్చియు గొప్ప ఉపన్యాసనిచ్చెను.

—: శాంతి నెలకొల్పుట :—

పెండ్లియైనపిదప ముహమ్మద్ వారు దేశక్షేమమునకై చాలపాటుపడుచుండిరి. దేశములో శాంతిలేక నోపిడులు హత్యలుజరుగుటయు, మానములు పోవుటయు, బలవంతులు బలహీనులపై దౌర్జన్యము చేయుటయు వారుచూచి ప్రజలందఱిలో పెద్దగానున్న వారితో కలిసి దానినిగూర్చి చర్చించిరి. వారు చేసిన పరియాలోచనవలన ఒక సంఘమేర్పడెను. ఆ సంఘములో 'బనూ హాషిమ్' 'బనుల్ముత్తలబ్,' 'బనూ అసద్,' 'బనూజహరా', 'బనూతమీమ్' అనువారు చేరిరి. దేశమున నుండిన యాందోళనమును తొలగగొట్టుదుమనియు పరియాణికులకు నెమ్మది కలి

గింతుమనియు నిటుపేదలకు తోడుపడుదు మనియు బలహీను లపై దౌర్జన్యము చేయువారిని అడ్డగింతుమనియు ఆసంఘములోని ప్రతి సభ్యుడు శపథముచేసెను. ఆ సంఘమువలన మానవకోటికి చాల మేలుకలిగెను. అట్టి ప్రజాసేవ చేయుచుండినందువలననే ప్రజలందఱును ఏకగ్రీవముగా గొప్ప యాదరముతో ముహమ్మద్ వారిని పేరుతో పిలువక అమీన్ (అనూనత్ దారుడు) అని యు సాదిఖ్ (సత్యవాది) యనియు బిరుదు పేరులతో పిల్చు చుండిరి.

—: కాబామసీదు పునర్నిర్మాణము :—

ముహమ్మద్ వారు 35 వ యేట ఒక గొప్ప తీర్మానము చేసి ప్రజలలో యుద్ధముకాకుండ చేసిరి. అదియేమన కాబా మసీదుయొక్క గోడలు నీటి ప్రవాహము వలన శిథిలములయి యుండెను. కావున మక్కా-పుర నివాసులు దానిని తిరిగి కట్టించి 'హజరె అస్వదు' అను రాతిని కాబా గోడలో పెట్టుసమయ మున ఎవరు పెట్టుట యని వారిలో వారికి కలతలు పుట్టెను. ప్రతి వాడును నేను పెట్టుదును నేను పెట్టుదునని కలహింపసాగెను. తుదకు జగడము పెరిగి నాలుగు దినములవఱకు ముగియక పో యెను. అప్పుడు వారిలో 'అబూఉమయ్యా' అను వృద్ధుడు "అంద ఱుచేరి యొకనిని పెద్దగాజేసి అతనిమాట ప్రకారము చేయుద ము" అని యాలోచన చెప్పెను. అటులే రేపు ఎవ్వరు ముందుగా పాతఃకాలమున కాబామసీదులో ప్రవేశించునో అతని మాట ప్రకారము చేయుదమని వారంగీకరించిరి. దైవవిధిచే అందఱికంటె ముందుగా ముహమ్మద్ వారు కాబాలో ప్రవేశించి యుండిరి. అందఱును వారిని చూచి చాల సంతసించి పెద్దగా నొప్పుకొనిరి.

అంత ముహమ్మద్ వారు తమ దుప్పటిపఱచి యూతాతిని తమ తులార దానిలోనుంచి ప్రతిశాఖలలో నుండు పెద్దను పిలిచి దుప్పటి యంచులను పట్టి యెత్తుడీ యని పలికిరి. అప్పుడు అందఱును అటులే తాయి పెట్టు స్థలమువఱకు దుప్పటినెత్తి తెచ్చిరి. ముహమ్మద్ వారు తమ చేతులార నాతాతిని ఆ స్థలములో ప్రతిష్టించిరి. అందుచే నందఱు సంతసించిరి. జగడములు తగ్గెను. అట్టి మహాత్ములు లేనిచో చిన్నచిన్న విషయములను బట్టి ఘోరయుద్ధములుచేయు అరబ్బులు ఇట్టి సమయములందు శాంతిలో నుందురా!

—: జైదును సంరక్షించుట :—

ఆతీర్థాగమనమైన కొన్నిదినములకు పిదప జనులకుమార్గదర్శకమగునట్టి మఱియొక గొప్పకార్యముచేసిరి. హారిసుకుమారుడగు జైదు ఏకాయొక యుద్ధములోపట్టువడెను. అతనివిరోధులు అతనిని బీబీఖదీజాయొక్క అన్నకుమారునికి అమ్మివేసిరి. అతడు జైదును తన మేనత్తకు బహుమానముగా నొసంగెను. ముహమ్మద్ వారు జైదుయొక్క బానిసస్థితినిచూచికనికరించి బీబీఖదీజానుండి యుతసిపుచ్చుకొని విడుదలచేసిరి. కొన్నిదినములపిదప జైదు యొక్క తండ్రి తన కుమారుని విషయము తెలిసికొని కొన్నిరూపాయలు తీసికొని విడిపించుకొని పోవుటకు ముహమ్మద్ వారి సముఖమునకు వచ్చెను. అప్పుడు "మీకుమారుడు స్వేచ్ఛాపరుడుగానున్నాడు. మీరుడబ్బియ్యనక్కఱలేదు. పిలుచుకొని పోవచ్చును." అని ముహమ్మద్ వారు పలికిరి. కాని జైదు ముహమ్మద్ వారి ప్రేమను వారి సంరక్షణమునుచూచి తండ్రివెంటఁబోవుట కిష్టపడక ముహమ్మద్ వారియొద్దనే యుండెను. ముహమ్మద్ రసూలువారు

జైదును దత్తుకుమారునిగాఁ జేసికొనిరి. అందుచే ప్రజలందఱును జైదును, జైదుబిన్ ముహమ్మద్ (ముహమ్మద్ వారి కుమారుఁడు) అని పిలుచుచుండిరి. తుదకు ముహమ్మద్ వారు తమ మేనత్త కుమార్తె యగు బీబీ జైనబునిచ్చి యతనికి పెండ్లిచేయించిరి.

—: ప్రవక్తపదవి లభించుట. :—

ముహమ్మద్ వారు నలువదిసంవత్సరముల వయస్సు రాక మునుపే యేకాంతవాస ప్రియులై కొన్నిమైళ్లదూరములోనున్న హిరాయను కొండగుహలో రాత్రింబవ ళ్లుండసాగిరి. అచ్చటికి రెండు మూఁడు దినముల ఆహారమతీసికొనిపోవుచుండిరి. అచ్చట వారు ప్రపంచసృష్టినిగూర్చి విచారించుచు సృష్టికర్తనుగూర్చి విచారించుచుండిరి. దేశములోనున్న దురాచారములను చూచి వారి మనస్సు చాల కష్టపడుచుండెను. అట్లు విచారించుచున్న కాలమున వారు సత్యస్వప్నమును కాంచుచుండిరి. తేజస్సులు కనఁబడుచుండెను. వారు ఏస్వప్నముమును కాంచుచుండిరో యదే మఱుసటిదినము సంభవించుచుండెను. అట్లు హిరా గుహలో ఏకాంతవాసమున దేవుని ధ్యానించుచు నలువది సంవత్సరముల వయస్సు పూర్తియగునప్పటికి ఒకదినము దేవుని దూతయగు జిబ్రియీలు దేవుని సందేశము(వహీ)ముహమ్మద్ వారియొద్దకు తీసికొనివచ్చి 'ఓముహమ్మద్! సంతసించుము. దేవుఁడు నిన్ను ప్రవక్తగా నియమించినాఁడు. నేను దేవునిదూతను. అతఁడు నన్ను నీయొద్దకు పంపినాఁడు, అని చెప్పి చదువుము' అని పలికెను. అప్పుడు ముహమ్మద్ వారు 'నేను చదివినవాఁడను కాను' అని పలికిరి. అప్పుడు దూత వారిని తన ఱొమ్ములో నదిమికొని విడిచి చదువుమని పలికెను. 'నేను చదువలేను' అని ముహమ్మద్ వారు

చెప్పిరి. మఱల దూత వారిని తన ఱొమ్ముతో నదిమికొని చదువుమని చెప్పెను. 'నేను చదివినవాడనుకాను' అనిముహమ్మద్ రసూలువారు చెప్పిరి. మూడవతూరి ఱొమ్ముతో నదిమి "ఇఖ్రా-బిస్మి-ఱబ్బి-కల్లజీ-ఖలఖ-ఖలఖల్-ఇన్సాన-మిన్-అలఖ్. ఇఖ్రా-వఱబ్బుకల్, అక్రిమ్లజీ అల్లము-బిల్ఖలమ్. అల్లమల్ ఇన్సాన మాలమ్ యఅలమ్" (సృజించిన ప్రభువునామముతో చదువుము. అతడు మానవుని చిక్కని నెత్తురుతో సృజించెను. కలముద్వారా (ఎక్రిసమూలకముగ) నేర్పిన పరమదాతయగు ప్రభువు నామముతో చదువుము. అతడు తెలియనిదానిని మానవునకు నేర్పించెను అని చదువుమని చెప్పిబోయెను. దైవసందేశము (వహీ) వినిపించిన పిదప ముహమ్మద్ వారు భయమునొంది తొందఱపాటుతో నింటికివచ్చి దుప్పటికప్పుకొని శాంతించినపిదప జరిగిన వృత్తాంతమంతయు భార్యయగు బీబీఖదీజాకు తెలిపిరి. బీబీ ఖదీజా యావృత్తాంతమువిని "మీరుభయపడనక్కఱలేదు. మీకు దేవుడు దుఃఖము నొసంగడు. ఎందుకనగా మీరు నిరుపేదలకు, తండ్రిలేని బిడ్డలకు, ఆధారములేని వితంతువులకు తోడుపడుచున్నారు. మీరెల్లప్పుడు సత్యమే పలుకుదురు. అతిథులకు ఆతిథ్యము చేయుచున్నారు. సర్వసుగుణములు మీయందున్నవి. కావున మిమ్మ దేవుడు దుఃఖపెట్టడు. మీరు దేవునిప్రవక్తలని నేను విశ్వసించుచున్నాను." అని ముహమ్మద్ వారిని శాంతపఱచెను. మఱియు బీబీ ఖదీజా తన పిన తండ్రి కుమారుడైన వర్ఖాబిన్ నౌఫిల్ యొద్దకు ముహమ్మద్ వారిని తీసికొని పోయెను. వర్ఖాపూర్వగ్రంథముల విషయము నెఱింగినవాడు.

ముహమ్మద్ వారి వృత్తాంతము విని యాక్షణమే యతడిట్లు చెప్పసాగెను. 'ఆదూత జిబ్రీయీలు. పూర్వము మూస(మోషె) పరివక్తవారి యొద్దకు వచ్చుచుండెడివాడు. మిమ్ము మీకులస్థులు పట్టణమునుండి తఱిమివేయుచుండ, ఆవేళవఱకు నేను బ్రతికియుండిన మీకు తోడుపడుదును' అదివిని 'ఏమి నాకులమువారు నన్ను వెడలఁగొట్టుదురా!' అని ముహమ్మద్ వారు అడిగిరి. 'అవును పూర్వమునుండియే యిట్లు జరుగుచు వచ్చెను. ధర్మపరిచారకులైన ప్రవక్తలతో జనులు విరోధించుచుందురు. మీరు మక్కా పట్టణము విడిచిపోవునప్పుడు నేను బ్రతికియున్నచో మీసేవ చేయుదును.' అని వర్ధా ముహమ్మద్ వారితో చెప్పెను. కాని యతడు దానికి పిదప కొద్ది కాలములోనే మృతినొందెను.

—: ఇస్లామ్ మత ప్రచారముచేయుట :—

పైగంబరువారికి హిరాగుహలో ప్రవక్తపదవి లభించిన పిదప మూఁడు సంవత్సరములవఱకు పైవసందేశము (వహీ) రాలేదు. ఆమధ్య దేవుని సందేశమును సహించుసట్టి బలిమి పైగంబరువారి మనస్సున కలిగెను. ప్రవక్తపదవి లభించిన మూఁడవయేట ఒక దినము ముహమ్మద్ వారు పురమునకు బయట మైదానములో పోవుచుండఁగా 'ఓముహమ్మద్! ఓముహమ్మద్!' అను పిలుపు వినఁబడెను. వారు తలనెత్తి ఆకాశమువైపుచూడఁగా హిరాగుహలో ప్రత్యక్షమైన జిబ్రీలు దూత కనఁబడెను. అతని దర్శించి భయమునొంది తొందఱపాటులో వారింటికివచ్చి దుప్పటికప్పుకొని పరుండిరి. అపుడు పైవదూతయగు జిబ్రీలు పైవసందేశమిట్లు వినిపించెను. 'ఓ దుప్పటి కప్పుకొన్నవాఁడా! లెమ్ము. ప్రజలకు పాపభీతిని కలిగింపుము. నీవు ప్రభువు మహిమ

నుగొనియాడుము. పరిశుద్ధుడవుగమ్ము.అపవిత్రతనువిడనాడుము. లాభముకోరి ప్రజలకు మేలుచేయకుము. మఱియు నీ ప్రభువు కొఱకు ఓర్పు వహింపుము.' ఆదైవ సందేశము వచ్చిన పిదప పైగంబరులవారు ఇస్లాం మతప్రచారము చేయసాగిరి. ముందు ముందు రహస్యముగా ప్రచారము చేయుచుండిరి. పిదప బహిరంగముగా ఇస్లాం బోధచేయుచు 'సృష్టికర్తయగు దేవుని విడిచి జనులు కల్పించిన విగ్రహములను సూర్యచంద్రులను, నక్షత్రములను చెట్లుచేమలను పూజింపకూడదు. అధర్మములను విడనాడవలెను." అని బోధ చేయసాగిరి.

మొట్టమొదట స్త్రీలలో బీబీఖదీజాయును పురుషులలో 'అబూబకరును' బాలురలో 'అలీ'యును ఇస్లాం మతము నవలంబించిరి. బీబీఖదీజా ఇస్లాం అవలంబించిన పిదప స్త్రీలలో 'ఉమ్ముల్ ఫజల్' (అబ్బాస్ యొక్క భార్య) అస్మాబిన్తెఉనైస్, అస్మాబిన్తె అబూబకర్, ఫాతిమా (ఉమర్ యొక్క చెల్లెలు) అనువారు ఇస్లాంను స్వీకరించిరి. హజ్రత్ అబూబకర్ వ్యాపారము చేయువారు. మక్కా పట్టణములో వారి గుడ్డల దుకాణము లుండెను. వారియొద్దకు జనులు ఎక్కువగా వచ్చుచుండిరి. వారు కూడ మతప్రచారము చేయుచుండిరి. వారిప్రచారమువలన'ఉస్మానుగనీ,' 'జుబైరు,' 'అబ్దురహమాన్ బిన్ఔఫ్, 'తలహా,'సాద్ బిన్ అబీవఖాస్' 'అబూఉబైదా', 'అబ్దుల్ అసద్', 'ఉస్మాన్ బిన్మజ్ఊన్', ఆమిరుబిన్ఫుహైరా, అబూసలమా మొదలైనవారు ఇస్లాం మతము నవలంబించిరి.

ఒకదినమున జిబ్రయీలుదూత వచ్చి వజూచేయు పద్ధతిని మహమ్మద్ వారికి నేర్పి నమాజుచేయించెను. మహమ్మద్ రసూ

లువారును వారిశిష్యులును రహస్యముగా సమాజు (ప్రార్థన) చేయుచుండిరి. కొందఱు దుష్టులు ధర్మప్రచారమునకు విరోధులై ముహమ్మద్ వారికిని వారి శిష్యులకును చెప్పుకష్టములు కల్పింప సాగిరి. ఆ విరోధులలో ముఖ్యముగా 'అబూలహబ్' 'అబూజెహల్' మఱియు వారిద్దఱితో గలిసిన వారుకొందఱు.

—: లోకస్థితి :—

ముహమ్మద్ రసూలు వారికి ప్రవక్తపదవి లభించిన కాలములో లోకములోని స్థితిగతులెట్లుండెనో విచారింపవలెను. మఱియు ముహమ్మద్ వారు తమ ప్రచారోద్యమమెట్లు సాగించిరో, మఱియు దానివలన వారికెట్టికష్టములు సంభవించినవో విచారింతము.

ముహమ్మద్ వారికి ప్రవక్తపదవి లభించిన కాలమందు లోకమంతయు అజ్ఞానాంధకారములో మునిగియుండెను. క్రూరమును, మృగత్వమును, పశుత్వమును లోకమంతయు కమ్ముకొనియుండెను. మనుష్యత్వమును, పరిశుద్ధత్వమును, ధర్మములును, గ్రంథములలో మాత్రముండెను. మానవులలో నవిసూన్యమై యుండెను. యూదులు ఏసుక్రీస్తునకు పూర్వమే మత భ్రష్టులై పాములు పాముపిల్లలు అనుబిరుదులకు అర్హులైయుండిరి. ఏసు క్రీస్తు యూదులకిచ్చిన శాపముచే వారు పేరుకుమాత్రము మనుష్యులైయుండిరి. ఇరుగు పొరుగునను౦డివారి స్నేహముచే విగ్రహారాధనము చేయుచుండిరి.

యూరోపుదేశములో మూఢత్వము అతిశయించియుండెను. ఇంగ్లండులో బ్రిటన్ సాక్సన్ అను అనాగరికజనులుండిరి. నాగ్లంబర్లాండు మొదలైన ఆంగ్లేయ జిల్లాలలో నుండువారు

వర్జిను అనువిగ్రహమును ఆరాధించుచుండిరి.

ఫ్రాన్సుదేశములోకూడ అనేక దురాచారములు చెలరేగియుండెను. ఫ్రాన్సు సాక్సన్ అనువారిలో నెల్లప్పుడు యుద్ధములు జరుగుచుండెను. ఆయుద్ధము క్రీ॥శ 782 వఱకు జరుగుచుండెను. అప్పుడు ఫ్రాన్సు 4500 సాక్సన్ ఖైదీలను చాలక్రూరములో వర్డూను పట్టణములో హింసించి చంపెను.

ఆకాలములో హంగ్రీరాజ్యము అనాగరికమై యుండెను. ఈరాన్ దేశములో 'ముష్దకియా' అనువారు పరిబలియుండిరి. వారు స్త్రీని, ధనమును, భూమిని, ఒకని అధికారములోనివి కావని సర్వసాధారణముగా నెవరియిష్టము వచ్చినట్లు వారుపయోగింపసాగిరి. అందుచే సుగుణములు నశించి దురాచారములు ప్రబలి జనులు పశుసమానులై యుండిరి. అచ్చటివారు అగ్నిని పూజించుచుండిరి.

ఆకాలమున రోమనులు, పారసీకులు, మద్యపానము, వ్యభిచారము, విగ్రహారాధన మొదలైన దురాచారములలో మునిగియుండిరి.

ఆకాలమున హిందూదేశములో పురాణకాలము ప్రారంభమైయుండెను. వామమార్గులు పరిబలియుండిరి. వారు అధర్మ ప్రచారము చేయుచుండిరి. మందిరములో స్త్రీ పురుష దిగంబర విగ్రహములుపెట్టి వానిని పూజించుచుండిరి. మందిరముల గోడలపై మానమునుబోగొట్టునట్టి బొమ్మలు చిత్రించుచుండిరి. మనుష్యులను బలిగా నిచ్చుచుండిరి. భర్తచనిపోయిన భార్యకూడ భర్తతో కాలి ప్రాణము విడుచు దురాచారముండెను.

ఆకాలమున నైనాదేశస్థులు పరిత్యాగమనక్ ఒక్కొ-

క్క- విగ్రహమును కల్పించి దానిని పూర్తించుచుండిరి. వాననిచ్చు విగ్రహమని, బిడ్డలనిచ్చు దేవతయని, యుద్ధమునందు విజయమిచ్చు విగ్రహమని శాంతము కలిగించెడు దేవతయని పలువిధములైన దేవతావిగ్రహములను కల్పించి వారు ఆరాధించుచుండిరి.

ఆకాలమున ఈజిప్టు దేశములో క్రైస్తవమతము ప్రబలియుండెను. క్రైస్తవులు ఏసుక్రీస్తు విషయమై పలువిధములుగా నమ్మకముంచి వారిలోనే పలుతెగలైపోయి ఒకరి నొకరు హింసించుకొనుచుండిరి. కొందఱు క్రీస్తుయొక్క- విగ్రహము చేసి పూజించుచుండిరి. మఱికొందఱతనిని దేవుని కుమారుడని విశ్వసించుచుండిరి.

ఆకాలమున అరేబియా దేశములో పలువిధములైన దురాచారములు ప్రబలియుండెను. దానికితోడు దేశము అరాజకముగా నుండెను. విగ్రహారాధన మెండు. కాబామసీదులో 360 విగ్రహములుండెను. మక్కు అరబ్బులకు ఉగ్గుపాలుతో వాడుకయైనది. ఆడుబిడ్డలను కొందఱుపాషాణముతోనే పూడ్చుచుండిరి. చిన్నచిన్న విషయములలో ఘోరయుద్ధములు జరుగుచుండెను. సృష్టికర్తలేడని తిరస్కరించు నాస్తికులుకూడనుండిరి. కొందఱు క్రైస్తవ మతస్థులుండిరి. మూఢత్వము చాలయుండెను. పేరునకు మాత్రము మనుష్యులై యుండిరి. వారు కవిత్వమందు ఒకరినొకరు మించిపోవుటకు యత్నించుచుండిరి. పద్యములలో తమగొప్ప తనము చెప్పుకొనుచు ఇతరులను దూషించుచుండిరి. వారిసాంఘిక స్థితి చాలహీనముగా నుండెను. కావున దేవునిఅనుగ్రహము కలిగి వారినిఇతరదేశములవారిని ఉద్ధరించుటకుగాను ముహమ్మద్ వారికి దేవుడు ఖురానుగ్రంథము నొసంగి ప్రవక్తగా పంపెను.

ముహమ్మద్ రసూలువారు దేవునిఆజ్ఞప్రకారము అందఱికిని బోధించుచుండిరి. ఒకదినము ముహమ్మద్ వారు తమబంధువులకు బోధింపవలెనని తలంచి విందుచేసిరి. నలువది మందికూడిరి. కాని 'అబూలహబ్' ఆసభలో కావించిన గలబవలన ముహమ్మద్ వారు బోధింపలేకపోయిరి. అందుచే మఱుసటిరాత్రి మఱల విందుచేసి అందఱు భుజించినపిదప పైగంబరులవారు ఇట్లు బోధించిరి. 'నేను మీకొఱకు ఇహపర లోకములలో మేలుకలుగు నట్టి విషయము తెచ్చియున్నాను. ఎవ్వడును దీనికంటె మేలైనది తనబంధువులకొఱకు దీసికొని రాలేదు. మిమ్ము ప్రబోధించుటకై దేవుడు నాకు ఆజ్ఞనిచ్చియున్నాడు. ఈ కార్యమందు మీలోనెవ్వడు నాకు తోడుపడును' అని ముహమ్మద్ వారు అడిగిరి. అదివిని అచటనుండిన వారందఱును బదులుపలుకక ఊరకుండిరి. అప్పుడు హజ్రత్ అలీ లేచి 'నేను మీకు తోడుపడుదును' అనిపలికెను. వారు వయస్సులో చిన్నవారైనను అట్టి ధైర్యపు మాట పలికినందుకు అచట నున్నవారు పరిహసించి బాలుడు తోడుపడుట ఏమి? ఈ ప్రచారము నెఱవేఱుట ఏమి? అని చెప్పుచు లేచిపోయిరి.

ఒకదినమున ముహమ్మద్ వారు 'సఫా' అనుకొండతిప్ప పై నిలిచి ప్రజలను పిలువసాగిరి. వారిపిలుపుచే అందఱుకూడిరి. అప్పుడు 'మీరు నావిషయమై ఏమిచెప్పుకొందురు? నేను సత్యము చెప్పువాడనా? లేక అబద్ధములు పలుకువాడనా? అనివారిని ప్రశ్నింపగా నందఱు ఏకగ్రీవముగా నీవు సత్యవాదివి. అబద్ధము చెప్పవు అని నమ్ముచున్నాము అని బదులిచ్చిరి. అప్పుడు ముహమ్మద్ వారు 'వినుడు నేను కొండపై నిలిచియున్నాను. మీరు

వల్లములో నిలిచియున్నారు. నేను కొండఅవతలను ఇవతలను చూచుచున్నాను. కొండ వెనుకటి వైపునుండి ఒక దండు మక్కాపై యుద్ధము చేయుటకై దూరమునుండి వచ్చుచున్నది అని నేనుచెప్పిన మీరు నమ్మగలరా' అనిప్రశ్నించిరి. అపుడు వారు 'నీమాట మేము నమ్ముదుము. నీవుసత్యవాదివి. కావున తిరస్కరించుటకు కారణము అగపడదు. అదియునుగాక నీవు కొండపై నిలిచియున్నావు. కావున కొండయొక్క రెండు వైపులును నీకు కనబడుచున్నవి' అని బదులుచెప్పిరి. అపుడు ముహమ్మద్ వారిట్లుచెప్పిరి 'అది మీకు బోధించుటకై ఉదాహరణముగా గొంటిని. ఎల్లకొకదినము చావవలసియున్నది. అపుడు దేవుని సమ్ముఖమున నిలువవలసియున్నది. మీరు ఇహలోకమును చూచినట్లు నేను పరలోకమును కూడ చూచుచున్నాను. కావున ఇస్లామ్‌ను స్వీకరించుడు'. అదివిని వైగంబరువారి పినతండ్రియైన అబూలహబ్ 'ఇందుకేనా పిలిచినది' అని దూషింసాగెను. దాని పిదప ముహమ్మద్ వారు పరిసభలోను పరితివీధిలోను నలుగురు కూడియున్న చోటులందును నిర్భయముగా దేవుని ఏకత్వము (తౌహీదు)ను గూర్చి బోధించుచు విగ్రహారాధన నిషేధించుచుండిరి. ఆడు బిడ్డలను చంపువారిని అడ్డగించుచుండిరి. వ్యభిచారము చేయకూడదనియు జూదమాడ కూడదనియు ప్రజలకు బోధించుచుండిరి. ప్రజలు త్రికరణశుద్ధి కలిగియుండవలెననియు ఆడినమాటతప్పరాదనియు వ్యాపారములలో మోసగింపరాదనియు బోధించుచుండిరి. సూర్యచంద్రాదులను భూమ్యాకాశములను సర్వజగత్తును దేవుడే సృష్టించెను. సమస్తము దేవునికి లోబడియున్నది. దేవుడు మన ప్రార్థనలను వినుచున్నాడు. అతడే రోగులను

స్వస్థపఱుచుచున్నాడు. దేవుని యాజ్ఞలేనిది ఒకయాకైనను కదలదు. దేవదూతలును, పరివక్తలును, దేవునిఆజ్ఞపరికారమే చేయుదురని విశ్వసింపవలెనని వారు ప్రజలకు బోధించుచుండిరి. ఆకాలమున ఉకాజు, యూనియా, జుల్‌మజాజు అను గొప్ప సంతలు అరేబియాలో జరుగుచుండెను. ఆసంతలకు దూరదూరములనుండి ప్రజలు వచ్చుచుండిరి. అట్టిసమయములలో ముహమ్మద్ రసూలువారు ఆచోటులకుపోయి ఇస్లామ్ మత ధర్మములను బోధించుచుండిరి.

—: ఖురైషుల విరోధమునకు కారణములు :—

అరబ్బులలో తాము శ్రేష్ఠులమని గర్వించుచున్న ఖురైషులకు ముహమ్మద్‌వారి బోధసరిపడలేదు. ఎందుకన ఖురైషులు తమ అజ్ఞానముచే పరివక్తపదవిని గూర్చితెలిసి కొనలేక మానవుడు దేవుని పరివక్తయై ప్రజలకు బోధించుటకు రాగలడా? అనితలంచిరి. పరలోకమునుగూర్చి ముహమ్మద్ రసూలువారు బోధించుచుండిరి. ఖురైషులకు దానియందు నమ్మకములేదు. వారు ఇహలోకజీవనమే జీవనము. పరలోకము వట్టిమాటలని వారియూహ. ఖురైషులు తాము వంశములో శ్రేష్ఠులమనియు అందఱికన్న గొప్పవారమనియు గర్వించి యితరులు తమకు సమానులు కారని తప్ప అభిప్రాయపడి యుండిరి. దానికివిరుద్ధముగా ఇస్లామ్‌లో 'అందఱుమానవులు సమానులు. స్త్రీపురుషుడను జాతి భేదమేగాని ఇతరజాతి భేదములులేవు. అందఱు సోదరభావము కలిగియుండవలెను. గొప్ప వంశములో పుట్టినంత మాత్రమునవాడుగొప్పవాడుకాడు. తక్కువ కులములలో పుట్టినంతమాత్రమునవాడు నీచుడు కాడు. దేవునియొద్ద వంశఘనత పనికి

రాదు. ఎవ్వడు భక్తిలో శ్రేష్ఠుడో వాడే దేవునియొద్ద గొప్ప వాడు. అను ఇస్లాం ధర్మముఖురైషులకు చాలకష్టముగా తోచెను. ఖురైషులకును హాషిమ్ (పైగంబరువారిముత్తాత) సంతతి వారికిని పూర్వమునుండి విరోధముండెను.అట్టివిరోధముచేపైగంబరువారి బోధనకు అంగీకరింపక విరోధులైరి. ఖురైషులు విగ్రహారాధనమును గొప్పయాచారముగా తలంచియుండిరి. దానిని విడనాడుట కిష్టపడక ముహమ్మద్ వారికి విరోధులైరి. ఖురైషులు వ్యభిచారము, జూదము, దోపుడు, ఖూనీ సంధిధర్మములను చెడగొట్టుట, మితములేకుండ స్త్రీలను ఇంటిలో నుంచుకొనుట మొదలైన దురాచారములకు లోబడి యుండిరి. అట్టి అధర్మములను తుదముట్ట విడనాడవలెనని ఇస్లాం బోధించును. కాన ఖురైషులకు కంటకప్రాయముగా తోచి దానిని నాశము చేయవలెనని పూని విరోధులైరి.

—: ఖురైషులు ముసల్మానులను హింసించుట :—

ఖురైషులు ఇస్లాంను నాశము చేయవలెనని పలు విధములైన యత్నములు చేసిరి. మొట్టమొదట ఇస్లాం మతము స్వీకరించినవారు ఆమతము విడనాడవలెనని వారిని హింసించి అనేక కష్టములు పెట్టిరి. ఖురైషులు ముసల్మానులకు పెట్టిన కష్టములు వివరముగా వ్రాయవలెనన్న గ్రంథము పెరుగును. కావున సంగ్రహించి కొందఱి విషయము మాత్రము వ్రాయుదుము.

బిలాల్ అబిసీనియా దేశస్థుడు. అతడు ఉమయ్యాబిన్ ఖలఫ్ యొక్క బానిస. అతడు ఇస్లాం మతముస్వీకరించెను. ఆ విషయము ఆతని యజమానుడు (ఉమయ్యా) విని మతమును విడువుమని యతనితో చెప్పెను. కాని బిలాల్ అట్లుచేయలేదు.

అందుచే వాడు బిలాల్‌యొక్క మెడకు తాడుగట్టి బాలుర చేతి కిచ్చెను. బాలురు అతనిని మక్కావీధులలోను కొండలలోను త్రాడుపట్టి లాగుచు త్రిప్పుచుండిరి. ఆ త్రాడు లాగుటవలన అతనికి చాల కష్టముగా నుండెను. బిలాలును కాలుచున్న ఇసుకలో దుస్తులుతీసి పడుండబెట్టి అతని రొమ్ముపై కాలుచున్న బండను పెట్టి 'ఉమయ్యా' (యజమానుడు) హింసించుచుండెను. అతని కాళ్లుచేతులుకట్టి కఱ్ఱలతో కొట్టుచుండెను. మండుచున్న యెండ లోకూర్చుండబెట్టు చుండెను. అతని యజమానుడు అన్నము పెట్టక ఆకలిబాధ నిచ్చుచుండెను. కాని ఆభక్తుడు ఆకష్టములను సహించుచు అహద్ అహద్ (దేవుడు ఒక్కడే ఒక్కడే) అని పలుకుచుండెను. ఏమి యాభక్తుని స్థిరబుద్ధి! ఏమి యాదు ష్టుల కఠినత్వము! హజ్రత్ అబూబకర్ కష్టములను చూచి కని కరించి బిలాలును అతనియజ మానునినుండి విక్రయించుకొని దేవు నికొఱకు విడుదలచేసెను. (బిలాలు గారిని పైగంబరులవారు చాల ప్రేమించుచుండిరి. వారు సమాజుకొఱకు (అజాన్) పిలుపు నిచ్చు చుండిరి. పిదప వారు 63 సం॥ వయస్సులో 20 సం॥రం (హిజ్రి) దిమష్ఖు పట్టణములో మరణించిరి.)

'అమ్మారును' అతనితల్లిదండ్రులును ముసల్మానులైరి. అది విని అబూజెహల్ వారిని పలువిధములైన కష్టములు పెట్టసా గెను. ఒకదినము పైగంబరులవారు అమ్మారును అతని తల్లిదండ్రు లును పడుచున్న కష్టములు చూచి ఓర్పు కలిగియుండుడీ దే వుడు మీకు స్వర్గమొసంగును అనియూరడించిరి. దుర్మార్గుడైన అబూజెహల్ అమ్మారు తల్లిని బల్లెముతో పొడిచి చంపెను. అభక్తులు అట్టిదుస్సహమైన విపరీత కష్టములను ఓర్చుకొనిరి.

కాని ఇస్లామ్ విడనాడలేదు. దానికి కారణము ఇస్లామ్‌నందున్న ఆకర్షణమహిమయేగదా?

అబూషకీ ముసల్మానుడాయెను. అతని కాళ్లకు త్రాడుకట్టి ఊరిలోపల పడవేసి ఖురైషులు ఈడ్చుచు హింసించుచుండిరి.

'ఖబ్బాబ్ బిన్ ఇర్సు' అను ముసల్మాను భక్తుని తలవెండ్రుకలు పట్టి ఈడ్చుచు మెడపట్టి త్రిప్పుచు తపించుచున్న ఊళ్లపై పరుండబెట్టుచు ఖురైషులు హింసించుండిరి.

'యుయైనా' 'జునైరా' 'నహదియా' అనుబానిసస్త్రీలను ఖురైషులు కూడ పలువిధములైన ఘోరబాధలు పెట్టుచుండిరి. ఖురైషులు ముసల్మానులైన తమబానిసలను బీదలను మాత్రమే కష్టపెట్టక ముసల్మానులైనట్టి తమబంధువులను కూడ బాధించుచుండిరి.

'హజ్రత్ ఉస్మాన్ గనీ ముసల్మాను లైనారని విని వారి పినతండ్రి వారినిఖర్జూరపుచాపలలో చుట్టి పొగబెట్టి బాధించుచుండెను.

'ముస్ఇబ్ బిన్ ఉమైరు' ఇస్లాములో చేరిన విషయము అతని తల్లివిని యతనిని ఇంటినుండి వెడలగొట్టెను.

ఖురైషులు కొందఱు భక్తులను, ఆవు ఒంటెయొక్క పచ్చి చర్మములో చుట్టి మండుచున్న యెండలో వైచుచుండిరి. ఖురైషులు కొందఱికి ఇనుపకవచములు తొడిగించి వారిని కాలుచున్న ఊళ్లపై పడవేయుచుండిరి. ఖురైషులు ముసల్మానుల కీడుచున్న కష్టములు సహించుటకు వారికి ఇస్లామ్ మతమునందున్న మహిమయే తోడుపడు చుండెను. లేనిచో అట్టికష్టములు సహించుటకు నెవరికి సాధ్యము?

పైగంబరులవారు పోవుమార్గములందు రాత్రివేళ ఖుషైషులు ముండ్లకంపలు పఱచుచుండిరి. రాత్రిలలో చీకటి కావున కాళ్లలో కంపలు గుచ్చుకొని చాలబాధ పైగంబరుల వారికిఁ గలుగుచుండెను. కంపుచే బాధకలుగుటకై ఇంటితలుపులయొద్ద ముఱికి పడవేయుచుండిరి. దానికి పైగంబరులవారు ఓర్చుకొని యుండిరి. ముళ్లకంపలు పఱచుటయందు 'అబూలహబ్' యొక్క భార్య ఉమ్మెజమీలు చాల ప్రయత్నించుచుండెను.

ఒకదినము పైగంబరులవారు కాబామసీదులో ప్రార్థన (నమాజు) చేయుచుండిరి. 'ఉఖ్బాబిన్ అబీమయీతు' అనుదుష్టుఁడు వచ్చి తనదుప్పటిని త్రాడువలె వేసి పైగంబరులవారు సిజ్దా (సాష్టాంగనమస్కారము) చేయుచున్నప్పుడు వారిమెడకు వేసి చుట్టసాగెను. పైగంబరులవారి మెడనలిగి చాల బాధకలుగుచుండినను ప్రార్థనలోనే యుండిరి. అంతలో హజ్రత్ అబూబకరు వచ్చి యాదుష్టుని త్రోసివేసి యాదుప్పటిని పైగంబరులవారి మెడనుండి తీసివేసిరి. అప్పుడు కొందఱు దుష్టులు హజ్రత్ అబూబకరును పట్టుకొని కొట్టి చాలబాధించిరి. ఆహా! ఏమి! పైగంబరులవారి ఓర్పు! ఏమి పైగంబరులవారి శిష్యుల భక్తివిశ్వాసములు! ఏమి ఆదుష్టుల నీచత్వము! చదువరులే యోచింపవలెను.

మఱొకదినము పైగంబరులవారు కాబా మసీదులో నమాజు చేయుచుండిరి. అచట ఖుషైషులు కూడియుండిరి. అపుడు 'అబూజెహల్' అను దుష్టుఁడు 'ఈదినము పురములో ఒంటెను కోసియున్నారు. దానిప్రేగులు మొదలైన ముఱికి తీసి కొనివచ్చి యాతని(పైగంబరులవారి)వీపుపై పెట్టుఁడని పలికెను. అంతలో 'ఉఖ్బా' అనుదుష్టుఁడు లేచిపోయి ప్రేగులు తీసికొని

వచ్చిపైగంబరులవారు సిజ్దాచేయుచున్నపుడు వీఁపుపైనుంచెను. పైగంబరులవారు దేవునిధ్యానమందు నిమగ్నులైయుండిరి. అది వారికి తెలియకుండెను. అదిచూచి దుష్టులు పరిహసించుచుండిరి. అంతలో పైగంబరుల వారికుమార్తె 'బీబీఫాతిమా' వచ్చి చాలదుఃఖించివీఁపుమీదిపేగులను తీసివేసెను. అచటనుండిన దుష్టులను శపించెను. తుదకు ఆమె శాపము పరికారము బదరు యుద్ధములో ఆదుష్టులు నశించిరి.

ఖురైషులు పైగంబరులవారికిని వారిశిష్యులకును ఇంత వఱకుచేసిన కష్టములు చాలవని తలఁచి మఱియు బాధపెట్టుటకై ఒకసంఘము ఏర్పఱిచిరి. ఆ సంఘమునకు పెద్ద (అధ్యక్షుఁడు) అబూలహబ్ అనుదుష్టుఁడు. 25 మంది సర్దార్లు అందలిసభ్యులు. దూరదేశమునుండి మక్కాపురమునకు వచ్చువారు మహమ్మద్ వారి మాటవినకుండుటకై వచ్చినప్రజలతో నతనిగూర్చి యేమి పలుకవలె ననువిషయమును గూర్చి ఆసంఘములో చర్చింపఁబడెను. వారిలో ఒకఁడు మహమ్మద్ జ్యోతిష్కుఁడని చెప్పుదమని'పలికెను. అపుడు వారిలోవృద్ధుఁడైన'వలీదుబిన్‌ముగైరా' ఇట్లు చెప్పసాగెను. 'జ్యోతిష్కుల వదరపుమాటలెక్కడ? మహమ్మద్ బోధించుమాటలెక్కడ? అట్లుచెప్పినచో మనము అబద్ధము పలుకుచున్నామని అరబ్బులు తలంతురు. కావున అట్టిమాట చెప్పకూడదు.'

మఱొకఁడు 'మహమ్మద్ పిచ్చివాఁడు.' అతనిమాటలు వినకూడదని చెప్పుదమని పలికెను. అప్పుడు 'మహమ్మద్ మాటలకును పిచ్చికిని ఏమిసంబంధము? అట్లుచెప్పకూడదు' అని వలీదు పలికెను.

మఱొకడు 'ముహమ్మద్ కవి అనిచెప్పుదమని' చెప్పెను. అప్పుడు 'కవిత్వమును గూర్చియు దానిలక్షణమును గూర్చియు మాకు బాగుగా తెలియును. ముహమ్మద్ చెప్పుమాటలకును పద్యకావ్యమునకును ఏమియు సంబంధములేదు.' అని వలీదు పలికెను.

నుఱొకడు 'ముహమ్మద్ మంత్రకాడు. అని పలుకుదమని' చెప్పెను. అదివిని 'ముహమ్మద్ నందు పవిత్రతయును భక్తియును మేము చూచుచున్నాము. మంత్రికాండ్రలోనుండు అపవిత్రము వారి నీచత్వము మాకు బాగుగా తెలియును. అతనికిని మంత్రికాండ్రకును సంబంధము లేదు. కాబట్టి మేమట్లు చెప్పలేమని' వలీదు చెప్పెను. అదివిని అందఱు 'మఱేమిచెప్పుదురో నీవేచెప్పుము.' అని వలీదు నడిగిరి. అంత 'ముహమ్మద్ మాటలలో అద్భుతమైన మధుర మున్నది. అదివినినచో దానిసారముచే తండ్రి కుమారుని తమ్ముడు అన్నను భార్యలను విడనాడును. కాన అతనిమాటలు వినకూడదని చెప్పవలెనని' వలీదు ఆలోచన చెప్పెను. ఆపదస్థ ఆసంఘములో 'ముహమ్మద్ను పలువిధములుగా షోషించవలెను. అతని పరిచారమునకు అడ్డుపడవలెను. అనుశిష్యులను బాధించవలెను.' అనుతీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

—: ముసల్మానులు అబిసీనియాకు పలసపోవుట :—

ముసల్మానులను పలువిధములైన తీవ్రబాధలు దుష్టులు పెట్టసాగిరి. పైగంబగులవారదిచూచి ప్రాణభక్తిరక్షణము కొఱకు ఇష్టపడినవారు అబిసీనియాకు పోవచ్చును. అచటి రాజు మంచివాడని తమశిష్యులకు చెలవిచ్చిరి. చెలవైనపిదప వండెం

డుమంది పురుషులును, నలుగురు స్త్రీలును, రాత్రివేళ చీకటి యందు అబిసీనియాకు పోవుటకై షుయైబాయను రేవు నందు ఓడనెక్కి పయనమైరి. హజ్రత్ ఉస్మాన్ గనీ ఆప్తీయాశికులకు పెద్దగానుండెను. వారిలో పైగంబరులవారి కుమార్తెయగు బీబీ రుఖియా (ఉస్మానుయొక్క భార్యకూడ నుండెను.

వారు అబిసీనియాచేరిరి. వారుచేరిన పిదపరికి ముది పురుషులును 18 మంది స్త్రీలును అబిసీనియాకు వెడలిపోయిరి. పైగంబరులవారి పినతండ్రి కుమారుడైన జాఫరు వారితో నుండెను. మక్కా విడిచిపోయిన వారందఱిని అబిసీనియా రాజగు నజాషీ చాలగౌరవించి సుఖముగా నుండునట్లు ఏర్పాటుచేసెను. ఆరాజు నసరానీ మతస్థుడు. ఖురైషుల కదితెలిసి విలువైన కానుకలిచ్చి, పాఱిపోవచ్చినవారిని తిరిగి పంపవలెనని రాజునొద్దకు రాయబారము నంపిరి. ఖురైషులు 'అబ్దుల్లాబిన్ రబియా, అమ్ర బిన్ఆస్' అను ఇద్దఱిని రాయబారము కొఱకు నియమించి అబిసీనియాకు పంపిరి. వారిద్దఱును నజాషీరాజుయొక్క దర్బారునకు వచ్చి మక్కా విడిచి పాఱిపోవచ్చినవారు మాకు అపరాధులు. వారిని మాకు ఒప్పగించవలెను. మీ దేశములో వారి నుండనీయకూడదని విన్నవించిరి. అదివిని రాజు ముసల్మానులను రప్పించి వారిని గూర్చి ప్రశ్నించెను. అప్పుడు 'హజ్రత్ జాఫర్' లేచి ఇట్లు చెప్పసాగెను. ఓరాజా! మేముపామరులమై తెలివిలేక విగ్రహములను ఆరాధించుచుంటిమి. వ్యభిచారము చేయుచుంటిమి. బంధుత్వమును లెక్కింపుచుంటిమి. ఇరుగుపొరుగులవారినిబాధించుచుంటిమి. బలవంతుడు బలహీనుని నాశముచేయుచుండెను. అట్టి దుస్థితిలో మునిగియుండగా దేవుడు మాయొద్దకు ఒక

ప్రవక్తను పంపెను. మేమతని వంశమును అతని సత్యప్రవర్తన మును అతని నమ్మకము (అమానతు)ను అతని పవిత్రమైనచరిత్ర మునుబాగుగా నెఱుఁగుదుము. దేవుఁడుఒక్కఁడే అనియుఅతనినే పూజింపవలెననియు మాతాతముత్తాతలు ఆరాధించుచున్న ఱాళ్లను విగ్రహములను విడనాడవలయుననియు నమ్మినవారిని మోసము చేయకూడదనియు ఇరుగుపొరుగుల నుండువారివిషయమున స్నేహము కలిగియుండవలెననియు దురాచారములను విడనాడవలెననియు పాత్యలు కావింపరాదనియు మాకు ముహమ్మద్ రసూలువారు ఆజ్ఞాపించిరి. వ్యభిచారము మొదలైన అధర్మములను, అబద్ధము పలుకుటను, తల్లిదండ్రులులేని బిడ్డలసొత్తును అపహరించుటను, పతివ్రతలపై అపనిందమోపుటను నిషేధించిరి. సాటిలేని దేవునే పూజింపవలెననియు దేవునితోసమానునిగా నితరుల చేయకూడదనియు, నమాజు (ప్రార్థన) చేయవలెననియు, జకాతు (విధిదానము) చేయవలెననియు, రోజా (ఉపవాసము) ఉండవలెననియు, మాకు పైగంబరులవారు ఆజ్ఞాపించిరి. కావున మేము వారిని నమ్మితిమి. వారిచ్చిన దేవునాజ్ఞల ననుసరించి నడిచితిమి. దేవునినే పూజించితిమి. దేవునికి సాటిలేదని నమ్మితిమి. దేవుఁడు నిషేధించిన వానిని మానుకొంటిమి. దేవుఁడు పెలవిచ్చినదానిని స్వీకరించితిమి. అందుచే మా కులస్థులు మాకు పెట్టరాని బాధలు పెట్టిరి. అనేక హింసలు కావించిరి. మేము స్వీకరించిన మతమువిడిచి పూర్వము చేయుచున్న దురాచారములు మేము చేయవలెనని ఖురైషులు చాల ప్రయత్నించిరి. కాని మేమట్లుచేయక ఆత్మభక్తి రక్షణార్థమై మా జన్మభూమిని విడనాడి మీ దేశమునకు రక్షణాగతులమై వచ్చితిమి. ఓ రాజా! మాకు మీ

యొద్ద అన్యాయము జరుగదని నమ్ముచున్నాము.

అది రాజువిని 'మా ప్రవక్తగారియొద్దకు వచ్చిన దైవసందేశము (వహీ) లోని వాక్యములు వినిపించుమని" జాపరు నడిగెను. అపుడు జాఫరు కొన్నివాక్యములు వినిపించెను. రాజదివిని భయభక్తులతో కన్నీరు విడువసాగెను. దేవదత్తగ్రంథమగు ఇన్‌జీలును మీరుపఠించిన ఖురాను వాక్యములును ఒకదీపకిరణములే అనిచెప్పి ఏసుక్రీస్తుగారు పూర్వము రాబోవు ప్రవక్తను గూర్చిచెప్పిన యాతడు ముహమ్మద్ వారే యని విశ్వసించి ఇస్లామ్ నవలంబించెను. ఖురైషుల రాయబారులను దర్బారు నుండి పొమ్మని ఆజ్ఞాపించెను. ఖురైషులు పన్నినకుట్ర అచట చెల్లలేదు. వారు తిరిగి మక్కాపట్టణమునకు వచ్చి జరిగినవృత్తాంతమంతయు ఖురైషులకుఁ దెలిపిరి.

—: అబూబకరుగారు అబిసీనియాకు పయనమగుట :—

ఖురైషులు బలహీనులను మాత్రమే బాధించుటలేదు. గొప్ప కుటుంబసహాయము గలవారినికూడ బాధించుచుండిరి. హజ్‌రత్ అబూబకరుగారు మొట్టమొదట ముసల్మానులైన వారు. వారి కుటుంబము చాలబలమైనది. వారికి సహాయులు పెక్కురుగలరు. అయినను ఖురైషుల దౌర్జన్యమువారిపై అమితమాయెను. అందుచే వారుకూడ అబిసీనియాకు పయనమైబిర్దుల్ గమాదు అను ప్రదేశమును చేరిరి. అచట ఇబ్నుదగినా అను సర్దారు కలిసి ఎక్కడికి పోవుచున్నారని అబూబకరునుఅడిగెను. అపుడు నాకులమువారు నన్ను మక్కాలో శాంతముగా నుండనీయరు. కావున ఎచటికైన పోయి నెమ్మదిలో దేవునిప్రార్థింప వలెనని పోవుచున్నాను అని అబూబకరుగారు బదులు చెప్పిరి.

అపుడా సర్దారు "అట్లుకానేరదు. మీవంటివారు మక్కా-విడిచి పోవుట సరికాదు. నేను మీకు అభయ మొసంగుచున్నాను" అని తిరిగి వారిని మక్కా-పురమునకు పిలిచికొనివచ్చెను. ఆసర్దారు ఖురైషు లందఱితోఁగలసి 'ఏమి? మీరు నిఱు పేదలకు తోడు పడునట్టియు, అతిథుల కాతిథ్యము చేయునట్టియు, బంధువులను పోషించునట్టియు 'అబూబకరు'ను వెళ్లఁగొట్టుచున్నారు' అని చెప్పఁగా ఖురైషు లిట్లనిరి. 'అబూబకరు నిశ్శబ్దముగా నింటిలో ప్రార్థన (నమాజు) చేసికొనవలెను. ఎందుకన అతఁడు పఠించు ఖురాను వాక్యములు విని మా స్త్రీలు బిడ్డలు దానికి లోఁబడుచున్నారు. కావున అతఁడు మేము చెప్పినట్లు ఇంటిలో శబ్దములేక చదువవలెను. పాజ్ రత్ అబూబకరు ఖురైషులషరతు ప్రకారము కొన్ని దినములు చేసిరి. పిదప వారు తమయింటి ముంగిటిలో నొకమసీదు కట్టుకొని దానిలో శబ్దముతోనే నమాజు చేయసాగిరి. వారి పఠనము చాలసారముగా నుండెను. అందుచే స్త్రీలు బిడ్డలు ఖురానువిని పరవశులగుచుండిరి. అది ఖురైషులు చూచి ఇబ్బుదగ్నాతో చెప్పిరి. అతఁడు వచ్చి అబూబకరుతో నిట్లు చెప్పెను. 'నేను మీకిచ్చిన అభయము రద్దుచేయుచున్నాను. మీ యిష్టము.' అపుడు పాజ్ రత్ అబూబకరుగారు 'నీఅభయము నాకక్కఱలేదు. దేవుని రక్షణయేచాలును' అనిచెప్పి వారు తమ యిష్టప్రకారము నమాజు చేయసాగిరి.

—: ఖురైషులు పైగంబరువారికి పేరాస చూపుట :—

ఖురైషులు తాము పన్నిన కుట్ర వృథాయయ్యెనని తలఁచి తమలోనిట్లు ఆలోచించిరి. 'ముహమ్మద్ నకు ధనాశ చూపవలెను. దానికి సమ్మతింపనిచో ముహమ్మద్ ను దండింప

వలెను. ఎట్టులైన మనమాట ఒప్పుకొనునట్లు చేయవలెను." అని ఉత్బాఅనుధనికుని ముహమ్మద్ వారి యొద్దకు నంపిరి. ఉత్బా ముహమ్మద్ వారియొద్దకు వచ్చి యిట్లు పలికెను. 'ఓయీ! ముహమ్మదూ! నీవు ఈప్రచారముచే ధనము కూర్చవలెననియున్నచో మేము అందఱికన్న ఎక్కువధనము నీయొద్ద నుండునట్లు చేయుదుము. లేకపెద్దఱికముకోరుచుండినచో నిన్నుమాకుపెద్దగా నెన్ను కొనుదుము. లేక నీవు రాజ్యము కోరుచుండినచో నిన్ను అరేబియాకు మేము రాజుగా చేయుదుము. లేక యేమి కోరుదువో యదిచేయుదుము. కావున నీవు మతప్రచారము చేయుట విడువవలెను. లేదా నీకేమైన మేధావిపత్తు సంభవించెనా మేము దానికి చికిత్సచేయింతుము.'

—: వైగంబరులవాడు ఖురైషులకు జవాబిచ్చుట :—

ఉత్బా మాటలువిని వైగంబరులవారు నీవు నావిషయము చెప్పినవానిలో నొకటియైన నిజముకాదు. నాకు ధనమును, గౌరవమును, రాజ్యమును అక్కఱలేదు. మఱియు నామేధకు ఎట్టి ఆపదయును (ఖలల్) లేదు. నా నిజమైనసంగతి యీ ఖురాను వాక్యములవలన నీకు తెలియగునని బదులుచెప్పి యావాక్యములినిపించిరి. 'బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్ హామీమ్-తన్జీలుమ్-మినర్రహ్మానిర్రహీమ్ - కితాబున్- ఫుస్సిలత్-ఆయాతుహూ-ఖుర్-ఆనన్-అరబీయన్-లిఖౌమిన్ యఅలమూన్-బషీరన్-వనజీరన్-ఫఅఅరజ-అక్సరుహుమ్-ఫహుమ్-లాయస్-మఉన్ వఖాలూ-ఖులూబునా-ఫీఅకిన్నతిమ్మిమ్మా- తద్ఊనా- ఇలై

హి-వఫీఆజానినావఖ్రున్ వమిన్ బైనినా-వబైనిక- హిజాబున్ - ఫఅమల్ - ఇన్నినా-ఆమిలూన్-ఖుల్ ఇన్నమాఅనాబషరుమ్-మిస్లుకుమ్ - యూహా- ఇలయ్యఅన్నమా - ఇలాహుకుమ్ ఇలాహున్-వాహిద్-ఫస్తఖీమూ-ఇలైహి-వస్తగ్ఫిరూహు-వవైలుల్లిల్ ముష్రికీ-నల్లజీన-లాయూతూనజ్ జకాత-వహుమ్-బిల్ ఆఖరతి-హుమ్ కాఫిరూన్-ఇన్నల్లజీన-ఆమనూ-వఅమిలుస్-సాలిహాతి-లహుమ్-అజ్రున్-గైరు-మమ్మూన్. పరమదయాళువును ప్రేమించువాడు నగు అల్లాహ్ పేర. ఈగ్రంథము పరమదయాళువును అనుగ్రహించువాడును అగు దేవుడొసంగినది. ఖురాను గ్రంథము అరబ్బీభాషయందున్నది. గ్రహించువారికి ఖురాను గ్రంథమందు స్పష్టముగా సూచనలున్నవి. దేవునాజ్ఞ ననుసరించువారికి అది సంతోషము నిచ్చుచున్నది. తిరస్కరించువారిని భయపెట్టుచున్నది. ఇక్కడందరు దానిని వినక ముఖముత్రిప్పుకొని నీవు బోధించినది మామనస్సులకుపట్టదు. మాకు చెవుడున్నది. నీమధ్యను మామధ్యను తెఱయున్నది. కావున నీవు నీపనిచేయుము. మేము మాపనిచేయుదుము అనిచెప్పుదురు. నేనుకూడ మీవంటిమానవుడనే. మీదేవుడు ఒక్కడేయని నాయొద్దకు దైవసందేశము వచ్చుచున్నది. కావున మీరు అతనివైపునకు స్థిరముగరండు. మఱియు అతనినే క్షమాపణవేడుడు అని చెప్పము. జకాతు (దానము) చెల్లింపనట్టియు పరలోకమునుతిరస్కరించునట్టియు అవిశ్వాసులకు తీవ్రబాధ (దుఃఖము) లభించును. కాని, విశ్వసించి సత్కార్యము చేసినవారికి ఎడతెగనిపుణ్యము లభించును.

ఖురానుయొక్క ఆదివ్యవాక్యములు 'ఉత్బా' వినినంతనే నిశ్చేష్టుడై బదులు చెప్పలేక ఊరక లేచిపోయెను. ఖురైషులు ఉత్బారాకకు ఎదురుచూచుచుండిరి. ఉత్బావారియొద్ద చేరినంతనే ఏమి అడిగితివి? ఏమిజరిగినది? అనిఅడిగిరి. అపుడు ఉత్బా 'ఖురైషులారా' నేను దివ్యమైన వాక్యములను వినివచ్చితిని. అది జ్యోతిషముకాదు. కవిత్వము కాదు. జాలవిద్యయును కాదు. కావున నామాటవిని ముహమ్మదును అతని స్థితిలోనే విడిచిపెట్టుడు. అతని జోలికి పోకుడు అనిచెప్పగా ఖురైషులు విని నీవుకూడ ముహమ్మదు మాటకు లోబడి వచ్చినట్లున్నది అని నిందించిరి.

—: అబూతాలిబునొద్దకు ఖురైషులు పోవుట :—

ఆ విధముగా ఖురైషులు యత్నించిన యత్నములచే ప్రయోజనము లేక పోయెను. అందుచే ఖురైషులందఱు చేరి ముహమ్మద్ రసూలు వారిపినతండ్రియగు అబూతాలిబు నొద్దకు వచ్చి యిట్లు చెప్పసాగిరి. 'మేముమిమ్ములగౌరవించితిమి. మీయన్నకుమారుడు మాతాత ముత్తాతలు పూజించుచున్న దేవతలను విగ్రహములను చెడబడదిట్టుచున్నాడు. మేము మీముఖము చూచి చాలవఱకు ఓర్చుకొంటిమి. ఇపుడు ఓర్వజాలము. కావున మీరు అతనికిబుద్ధిచెప్పి యాప్రచారము మానునట్లు చేయవలెను. లేనిచో మేము అతనినిచంపుదుము. మీరేమియు చేయలేరని చెప్పిరి. అబూతాలిబు అదివిని, ముహమ్మద్ వారిని రప్పించి జరిగిన విషయము తెలిపి ఖురైషులతో విరోధము చాలహెచ్చినది. నేను సహింప లేనంతటి భారము నాపై మోపకుము. విగ్రహములఁగూర్చి ముచ్చటింపకుము అని పలికెను. పైగంబరులవారు అదివిని 'ఓపినతండ్రీ! ఖురైషులు నాకుడిచేతిలో సూరునిని ఎడమ

చేతిలో చందుని తెచ్చి పెట్టినను నేను చేయు ప్రచారము విడువను. ధర్మప్రచారముకొఱకు నాప్రాణమైన విడుతును. కాని దేవు నాజ్ఞవిడువను"అని బదులుచెప్పి అచ్చటినుండిపోవసాగిరి. అప్పుడు అబూతాలిబు పైగంబరులవారి స్థైర్యము చూచి మఱల పిలిచి 'ఓకుమారా! నీయిష్టప్రకారము చేయుము. నేను జీవించి యున్నంతవఱకు నీకు తోడుపడుదును' అనిచెప్పెను.

—: ఖురైషులు పైగంబరులవారిని సభకు రప్పించుట. :—

ఖురైషులు అబూతాలిబు నొద్దకు పోయి ప్రయోజనము లేకపోయెనే యని మఱల ఏమి చేయవలెనని యాలోచించి ఒకగొప్పసభ కాబాలో చేసి ముహమ్మద్ వారిని ఆసభకు రప్పించిరి. ముహమ్మద్ రసూలువారు ఆసభకుపోయి కూర్చుండిరి. అపుడు ఖురైషులు ముహమ్మద్ వారితో ఇట్లు సంభాషించిరి. 'ఓముహమ్మదూ! నీతో ఈసభలోమాటలాడవలెనని నిన్ను ఈ సభకు రప్పించితిమి. దేవునితోడుగా నీ వలన కులమునకు కలిగిన కష్టనష్టములు ఎవ్వనివలనను కలుగలేదు . ప్రచారమువలన నేమి కోరుచున్నావు. ధనముకోరుచున్నావా? ధనము కూర్చెదము. లేక గౌరవము కోరుదువా? నిన్ను పెద్దగాజేయుదుము. లేక రాజ్యము కోరుదువా? నిన్ను రాజుగాజేసెదము. లేక నీకేదైన 'జిన్' పట్టిన మంత్రింతుము' అని ఖురైషులు పైగంబరువారితో చెప్పసాగిరి. అప్పుడు పైగంబరులవారు 'మీరు నావిషయము చెప్పిన దంతయు శుద్ధఅబద్ధము. నేనుచేయు ప్రచారమువలన ధనమును, రాజ్యమును, గౌరవమును కోరలేదు. నిజమేమనగా దేవుడు నన్ను ప్రవక్తగా నియమించి మీయొద్దకు పంపియున్నాడు. నాకు ఖురాను గ్రంథము నొసంగియున్నాడు. నేను నాప్రభువు

యొక్క యాజ్ఞలు మీకుఁ దెలిపితిని. వానిని వివరముగా బోధించితిని. మీరు ఇస్లామ్ మతము నవలంబించితిరేని ఉభయలోకములలో మీకు మేలు కలుగును. లేనిచో మీ విషయమును నావిషయమును దేవుఁడు ఏమి పరిష్కారము చేయునో దాని నెదురుచూతము' అని పలికిరి. అప్పుడు ఖురైషులు 'సరే! ఓముహమ్మద్ ఒక మాట వినుము. నీవు పలికిన మాటలు మేము నమ్ముము. మేము నీళ్లివసతిలేక చాలబాధపడుట నీవెఱుంగుదువు. కావున మక్కాలోనుండు కొండల నెత్తివేయునట్లును, సిరియా ఇరాకు దేశములలో ప్రవహించు నదులవంటినదులు మక్కాలో కూడ ప్రవహించునట్లును, మాతాత ముత్తాతలు, వారిలో ఖుసై బిక్‌కిలాబ్ అను మాసర్దారుఁడు గోరిలోనుండి బ్రతికివచ్చునట్లును దేవునినడుగుము. ఆఖుసైబ్రతికి నీవుచెప్పినది నిజమని మాకు చెప్పినచో నీవు దేవునిప్రవక్తయని నమ్ముదుము' అని చెప్పిరి. చూచితిరా! తెలివిలేని పామరులు ఎట్లు ప్రశ్నింతురో! అప్పుడు ముహమ్మద్ పైగంబరువారు 'నేను అట్టిపనిచేయుటకై ప్రవక్తగాలేదు. నేను ధర్మప్రచారము చేయుటకై దేవుని ఆజ్ఞానుసారినై వచ్చితిని. కావున నేను దేవునాజ్ఞలను మీకుఁ దెలిపితిని. మీరంగీకరించినచో ఇక్కడను అక్కడను మీకు మేలు కలుగును. లేనిచో మీవిషయము నావిషయము దేవుఁడేమిచేయునో దానిని చూతము' అని పలికిరి. 'సరే నీవు మాకొఱకు ఏమి చేయకపోయిన పోనీ నీకొఱకైనను తోటలును, పెద్దపెద్దమేడలును. బంగారువెండి బొక్కసములును లభించునట్లు దేవుని వేడుకొనుము. మఱియు నీవెంట ఒక దేవదూత యుండి నీవు నిజమైన ప్రవక్తయని నీమాట నమ్మవలెనని మాకుచెప్పినచో మేము నీ

మాటలు నమ్మదుము అని ఖురైషులు బదులుచెప్పిరి. నేనట్లు దేవుని ప్రశ్నింపను. నే నట్టివిషయము కోరుటకు ప్రవక్తగా రాలేదు. ధర్మప్రచారము నాపని. అది నేను చేసితిని. మీరు నమ్మిన మీకు మేలు కలుగును. లేనిచో నేను మీరు పెట్టుబాధల నోర్చుకొందును. దేవుడేమిచేయనున్నాడో యది చూచెదను' అనిపలికిరి. అపుడు ఖురైషులు 'నరే నీవే దేవుని ప్రవక్తవైనచో ఆకాశమునొక్క ఒకతునుక మాపైపడునట్లుచేయుము. దేవుడు కోరినట్లు చేయగలడు కదా! అట్లు చేయనిచో మేము విశ్వసింపము' అని పరిహసించిరి. (అట్లు పరిహసించినవారు తుదకు బదరు యుద్ధములో నశించిరి.)

అపుడు పైగంబరులవారు 'దేవుని చేతిలో నున్నది. అతడు కోరినయది చేయగలడు' అనిచెప్పిరి. ఖురైషులదివిని మేము కోరినది నీవుచేయలేకపోతివి. కాన నిన్ను మమ్మాటికి నమ్మము. నీప్రచారము సాగనీయమని పలువిధములైన డంబాలుకొట్టి నీ దేవుడు మాకంటికి కనబడి చెప్పునంతవఱకు మేము నమ్మము' అనిచెప్పిరి. అట్లు సంభాషణ జరిగినపిదప పైగంబరువారు లేచి పోయిరి.

— : హంజాగారు ఇస్లామ్‌లో చేరుట: —

ఖురైషులు తమద్వేషముచే పలువిధములైన కష్టములు పైగంబరులవారికి కలిగించుచుండిరి. అట్లు అయిదు సంవత్సరముల వఱకుజరుగుచుండెను. ఆఱవయేట పైగంబరుల వారు ఒకదినము సఫా కొండతిప్పపై కూర్చుండిరి. అబూజెహల్ అను దుష్టుడు వారి యొద్దకు పోయి కారణము లేకయే తిట్టసాగెను. అదివిని పైగంబరులవారు బదులుచెప్పకయూరకుండిరి. అదిచూచి

అబూజెహల్ ఆతితో పైగంబరులవారితలపై కొట్టెను. ఆదెబ్బచే రక్తము ప్రవహింపసాగెను. ఆవిషయము పైగంబరులవారి పినతండ్రియగు హంజాకుతెలిసెను. అతఁడు అప్పటివఱకు ముసల్మానుఁడు కాలేదు. అతఁడు అదిచూచి బంధుప్రేమచే చాలరోషముతో అబూజెహలునొద్దకుపోయి వానిని తనచేతిలోనిధనుస్సుతో తలపైకొట్టెను. హంజాయావిషయము పైగంబరులవారికి తెలిపి 'సంతసించితివా?' యని యడిగెను. అపుడు పైగంబరులవారు 'నాకిట్టి విషయముచే నేమియు సంతోషములేదు. కాని నీవు ముసల్మానులైనచో మహాసంతోషముకలుగు'నని చెప్పిరి. అదివిని హంజా, అపుడే ఇస్లామ్‌ను స్వీకరించెను.

—: ఉమరుగారి ఇస్లామ్ స్వీకరణము :—

హంజాగారు ముసల్మానులైన మూఁడుదినముల పిదప ఉమరు ఇస్లామ్ నవలంబించెను. అదియెట్లన ఒకదినము ఖురైషులు కూర్చుండియుండిరి. 'ఎవరు ముహమ్మద్‌ను చంపుదురో వారికి నూఱుఒంటెల నిచ్చెద'నని అబూజెహల్ చెప్పెను. అది విని ఉమర్ లేచి 'అటెంతపని నేనుదానినెఱవేర్తు"నని ప్రతిజ్ఞచేసి ఖడ్గము చేతఁబూని పైగంబరులవారిని వధించుటకై బయలుదేఱెను. దారిలో నయీముబిన్ అబ్దుల్లాఁ ఎదురుపడి 'ఓఉమర్' ఎచ్చటికి పోవుచున్నావని' అడిగెను. 'నేనుముహమ్మద్‌ను వధించుటకు పోవుచున్నాను' అని అతఁడు చెప్పెను. అది విని నయీము 'ముందు నీవు నీయింటివారివిషయము చూడుము. నీచెల్లెలును నీబావయును ముసల్మానులైయున్నారు. ముందు వారిని సవరించుము" అనెను. అదివినినతనో 'ఉమర్' తనబావయింటికి పోయెను.

అప్పుడు వారింటిలో ఖురాన్ షరీఫ్ పఠించుచుండిరి. [redacted] నెఱింగి వారు ఖురాన్ షరీఫ్‌ను దాచిపెట్టిరి. అప్పుడు ఉమరుతన బావయింటిలో ప్రవేశించి 'మీయింటిలోనుండి వినఁబడిన శబ్దమేమి?' అని చెల్లెలిని అడిగెను. అప్పుడామె "ఏమియులే"దని బదులు చెప్పెను. అప్పుడు ఉమరు లేదులేదు. మీరు కులభ్రష్టులైనారని విన్నాను." అని చెప్పుచు బావనుపట్టి కొట్టసాగెను. చెల్లెలు మధ్యలో విడిపించుటకై పోఁగా నామెనుకూడ రక్తము ప్రవహించునట్లు కొట్టెను. అప్పుడు చెల్లెలు "ఓఉమర్! నీశక్తి కొలఁది కొట్టుము. స్వీకరించిన ఇస్లామ్ మతమును విడనాడము" అని ధైర్యముగా పలికెను. ఆమెమాటవలన 'ఉమరు'యొక్క మనస్సు మృదువుపడి చెల్లెలివంక చూచెను. ఆమె దేహమంతయు రక్తముతో నిండియుండుటచూచి మనస్సు మఱింత కరఁగిపోయెను. "మీరు చదువుచున్నది నాకును వినిపింపుఁడు" అని 'ఉమర్' చెప్పెను. అదివిని అతని చెల్లెలు తమయొద్దనున్న ఖురాను చూపించెను. దానిలోని వాక్యములుచదివి వినినంతనే "ముహమ్మద్ వారియొద్దకు నన్నుతీసికొనిపొండు. నేను ఇస్లామ్ నవలంబించుచున్నాను." అనిచెప్పసాగెను. ఆకాలమున పైగంబరులవారును వారిశిష్యులును 'అర్ఖమ్' అను వారింటిలో నుండిరి. ఉమర్ అచటికి పోయి హెచ్చరించెను. అదివిని పైగంబరుల వారు ఎదురుగా పోయి "ఏమి ఉమరు! ఎందుకు వచ్చితివి?"అని అడిగినంతనే 'ఉమరు' భయముతో వణకుచు "నేను ఇస్లామ్ నవలంబించుటకై వచ్చితిని" అని చెప్పఁగా పైగంబరువారు సంతసించి అల్లాహు అక్బరు (అల్లాహ్ సర్వాధికుఁడు) అని చెప్పిరి. అదినిని అచటనుండిన ముసల్మానులందఱును "అల్లాహు

అక్బరు" అనిచెప్పిరి. పైగంబరులవారిని వధించుటకు బయలుదేఱి నట్టిఉమరు తుదకు పైగంబరులవారి ప్రియశిష్యుఁడాయెను. 'హజ్‌రత్ ఉమరు' ఇస్లాం నవలంబించిన పిదప కాబామసీదు నకుపోయి నమాజుచేయసాగెను. అదిచూచి ఖురైషులు కుపితులై అడ్డగించిరి. కాని వారిఅడ్డగింపు హజ్‌రత్ ఉమరు వారి యొద్ద సాగలేదు. ఇంతవఱకు కాబాలో నమాజుచేయుటకు భయపడుచున్న భక్తులు 'హజ్‌రత్ ఉమరు'తో కూడి నమాజు చేయసాగిరి. ముసల్మానులకు 'హజరత్ హంజా' మఱియు హజరత్ ఉమర్ వలన ధైర్యమువచ్చెను.

—:సంఘబహిష్కారము:—

ముసల్మానులు దినదినము హెచ్చగుచుండిరి. ఖురైషులది చూచి ఎన్నికష్టములు పెట్టినను పైగంబరులవారును వారి శిష్యులును తమపట్టుదల విడుచుటలేదు. హాషిమ్ సంతతివారు (పైగంబరులవారి కుటుంబము) ముసల్మానులు కాక పోయినను ముహమ్మద్‌నకు తోడుపడుచున్నారు. కావున వారిని బహిష్కరింపవలెనని యాలోచించుకొని యొకసభచేసిరి. ఆసభలో ఖురైషులు ఇట్లుతీర్మానించిరి. "ముహమ్మద్‌ను వధించుటకై మాచేతికినప్పగించునంతవఱకు ఎవ్వఁడును బనీహాషిమ్‌తో చుట్టఱికము చేయరాదు. వారితో నెట్టివ్యాపారము చేయరాదు. వారితో స్నేహము చేయరాదు. వారికితినుటకు ఆహారముగాని త్రాగుటకు నీరుగాని దొరకనీయరాదు. ఆతీర్మాన మొకపత్రములోవ్రాసి కాబామసీదుద్వారమునకు కట్టిరి. ఆతీర్మానముచే అబూతాలిబు వీలులేక తన కుటుంబమును పైగంబరులవారు తమబంధువులను తీసికొని 'షేబేఅబూతాలిబ్' అను కనుమలో పురమువిడిచి

పోయి నివసింపసాగిరి. అది పర్వకృపదవి లభించిన యేడవ యేట జరిగెను. ఆకనుమలో నుండు కాలమున ఆహారము దొర కుట కఱువయ్యెను. ఆకులు తినసాగిరి. బిడ్డలు ఆకటిబాధచే విల పించుచుండిరి. కఠినులైన ఖురైషులు పిల్లలయొక్క యేడ్పులువిని యానందించుచుండిరి. వారిలో కొందఱు కనికరించి రహస్యముగా నాహారములందఁజేయుచుండిరి. వానిని కూడ అబూజెహల్ అడ్డ గించుచుండెను. అట్లు పైగంబరులవారును వారి బంధువులును మూఁడు సంవత్సరముల వఱకు చాలబాధ పడుచు ఆకనుమలోనే యుండిరి. వారికష్టముచూచి ఖురైషులలోనే కొందఱు కనికరించి రి. ఆతీర్మానము రద్దుచేయవలెను. మేము తినితాగి సుఖముగా నుండి వారు కనుమలో కష్టపడుట న్యాయముకాదు అని తలంచి జుబైరు, హిషాము, ముతియమ్ అనువారు ఒకదినము కాబాలో సభ కావించిరి. అబూజెహల్ తీర్మానమురద్దుచేయకూడదన్నను జుబైరు మొదలగువారు బలవంతముగా కాబాద్వారమందున్న ఆతీర్మానపత్రమును చించివేసి యావార్త అబూతాలిబునకు తెలి పిరి. మూఁడేండ్లు పడరానికష్టముల కోర్చుకొని పైగంబరులవా రును వారికుటుంబములవారును ఆకనుమనుండి యిండ్లకువచ్చిరి.

—: అబూతాలిబు మరణము. :—

పర్వకృపదవి లభించిన పదియవయేట సంఘబహిష్కారము ముగిసెను. ఆసంవత్సరమే పైగంబరులవారిని బాల్యము నుండి యింతవఱకు సంరక్షించుచున్న పిన్నతండ్రియగు అబూతాలిబు మరణించెను. అందుచే పైగంబరువారికి చాలచింత కలిగెను.

—: బీబీఖదీజాగారు పరలోకము చెందుట. :—

పినతండ్రియొక్క మరణదుఃఖము మానకమునుపే ప్రియు రాలైన భార్యయగు బీబీఖదీజా ౬౫ సంవత్సరముల వయస్సులో

'అబూతాలిబు చచ్చిన మూడవదినమున పరలోకము చెందెను. అట్లు పిన్నతండ్రిని భార్యను పైగంబరుల వారు గోలుపోయిరి.

—: పైగంబరులవారు తాయెఫుపురమునకు పోవుట. :—

బీబీఖదీజా అబూతాలిబు మరణించిన పిదప ఖురైషులు విచ్చలవిడిగా పైగంబరులవారిని బాధింపసాగిరి. పైగంబరుల వారు అదిచూచి చుట్టుప్రక్కలనుండువారికి బోధించుటకై పయనమయిరి. వారివెంబడి జైదుబిన్ హారిస్ ఉండెను. మార్గమందుండు పల్లెలలో బోధించుచు తాయెఫు అను పట్టణము చేరిరి. ఆపట్టణములో పెద్దపెద్దసర్దారులుండిరి. వారిలోఅబ్దెయాలీలు, మస్ఊదు, హబీబు అనువారు ముఖ్యులు. పైగంబరులవారు ఆముగ్గురికి బోధించిరి. అపుడు వారిలో నొకడు నీవు ప్రవక్తయే యైనచో నేనుకాబాయెదుట గడ్డము నీసములు గొఱుగు కొందును అనియు మఱొకడు ఏమి దేవునికి నీవే దొరకితివా? ఎక్కడను ఒండెకూడలేదే అనియు మఱొకడు "నేను నీతో మాట్లాడను. ఎందుకనినీవు సత్యము చెప్పుచున్నచో నిన్ను తిరస్కరించుట మంచిది కాదు. అబద్ధము పలుకుచున్నచో అబద్ధవాదితో మాట్లాడుట సరికాదు' అనిపలువిధములైన మాటలు పలికిరి. ఆ దుష్టులు అంతతోనే యూరకుండక అల్లరికాండ్రను పేరేపించి పైగంబరులవారు బోధించునపుడు అల్లరిచేయునట్లు చేసిరి. పైగంబరులవారు బోధించునపుడు గోలపెట్టుచు రాళ్లుగువ్వుచు చప్పట్లు కొట్టుచు తిట్టుచు పలువిధములైన అల్లర్లు కావించిరి. అట్లు అల్లరికావించుటచే పైగంబరులవారుబకఅంగూరుతోటలోప్రవేశించిరి. అదిచూచి తోటయజమానుడు కనికరించిఅదాసు అను తన బానిసచేత నొకపళ్లెములో అంగూరుపండ్లు పంపెను. అదాసు తీసి

కొనివచ్చి యిచ్చెను. పైగంబరులవారును జైదును భక్షించిరి. పైగంబరులవారచట ఒకదినము ప్రజలకు బోధించుచుండిరి. అపుడు దుష్టులు కొట్టిన రాళ్ల దెబ్బలచే దేహమంతయు రక్తమయమై యాబాధచే స్మృతిదప్పి భూమిపై పడిపోయిరి. అపుడు జైదు పైగంబరులవారిని వీపుపై నెత్తికొని బయటికి వచ్చి నీళ్లుచల్లెను. అపుడు పైగంబరులవారు స్మృతి నొందిరి. పైగంబరులవారన్ని కష్టములు పడియు దుష్టులను శపింపక వారు ముస ల్మానులుకాకపోయినను వారిసంతానమైనను కావచ్చునని తలంచి మరల మక్కా-పట్టణమునకు వచ్చిరి. పైగంబరులవారు మక్కా-పట్టణము ప్రవేశించునపుడు ముత్ ఇమ్ అను నతడు వారికి రక్షణ నిచ్చెను. అందుచే ఖురైషులు పైగంబరులవారిని అడ్డగించలేక పోయిరి. లేనిచో ఆదుష్టులు పురమునందు ప్రవేశింపనిత్తురా! తాయెఫునుండి తిరిగి మక్కా-పురము చేరిన పిదప పైగంబరుల వారు ప్రత్యేకముగా నొక్కొక్క వంశమువారుండుచోట్లకు పోయి ఇస్లామ్ బోధింప సాగిరి. కొందఱు పరిహసించిరి. కొందఱు విని యూరకుండిరి. వారిలో బనూఆమిర్ వంశపుసర్దారు ఇట్లు ప్రశ్నించెను. "ఓయి! ముహమ్మద్ మేము మీకిపుడు తోడుపడుదుము. మీరు విజయము పొందినచో మీతరువాత మాకుదొర తనము వచ్చునట్లు సమ్మతింతురా!" అపుడు పైగంబరులవారు "ఆపని దేవునిచేతిలోనున్నది" అని జవాబిచ్చిరి. అపుడాసర్దారు 'ఓహో! బాగుగనున్నదే. ఇపుడు మేము అరబ్బులతో విరోధించి మీకుతోడ్పడుట యేమి! తరువాత రాజ్యమితరులకు చేరుట యేమి? అట్టి పని మాకు వద్దువద్దు' అని చెప్పెను.

—: యాత్రికులకు బోధించుట :—

దూరదేశములనుండి ప్రజలు కాబాయాత్రికొఱకు మక్కా పట్టణమునకు వచ్చుచుండిరి. ఆయాత్రాదినములందు పైగంబరుల వారు యాత్రికులయొద్దకు పోయి 'దేవునిపూజించుడీ! విగ్రహారాధన మానుకొనుడీ! నేను దేవునిప్రవక్తయని విశ్వసింపుడు' అని ఇస్లామ్‌బోధ చేయుచుండిరి. బోధచేయు సమయమందు అబూలహబు మొదలైనఖురైషుదుష్టులు అల్లరికావించుచుండిరి.

—: సువైదు ఇస్లామ్‌లో చేరుట :—

ఆదినములలోనే 'సువైదుబిన్‌సామిత్' అనువానికి పైగంబరులవారు ఇస్లామ్ బోధించిరి. అపుడతడు లుఖ్మాను ఉపదేశించినయుపదేశములు నాకుతెలియును అని కొన్ని పద్యములు చదివి వినిపించెను. అపుడు పైగంబరులవారు అతనికి ఖురాన్‌షరీఫును వినిపించిరి. అతడు విని ఇస్లామ్‌ను స్వీకరించెను. అతడు యస్‌రబ్ (మదీనా) పట్టణమునకు తిరిగి పోగా ఖజ్‌రజ్ కులమువారు అతనిని చంపివేసిరి.

—: అమాదెలజ్డీ ఇస్లామ్‌లో చేరుట :—

ఆదినములలోనే జమాదెఅజ్డీ అనుసతడు మక్కాపట్టణమునకు వచ్చియుండెను. అతడు యమనుదేశనివాసి. అతడు మాంత్రికులలో ప్రసిద్ధికెక్కియుండెను. అతడు ముహమ్మద్‌నకు మంత్రముచే చికిత్సచేయుదునని ఖురైషులతోచెప్పి పైగంబరుల వారియొద్దకువచ్చి తనయుద్దేశమును దెలిపెను. అపుడు పైగంబరులవారు ముందు నేను చెప్పునది వినుము అనిపలికి దేవుని స్తోత్రవాక్యములు వినిపించిరి. అతడు విని తక్షణమే తిరిగి యావాక్యములు చదువుడు చదువుడు' అనిపలికి తుదకుఇస్లామ్‌లో చేరెను.

—: మేరాజ్ (గగన ప్రయాణము) :—

పవిత్రపదవి లభించిన పదియవయేట రజబునెల 27-వ తేదిరాత్రి జిబ్రీలు దూత ప్రైగంబరులవారు పరుండియుండగ వచ్చిలేపి కాబామసీదునకు తీసికొనిపోయెను. అచ్చటనుండి బురాఖ్ అను సవారిలో ప్రైగంబరులవారినెక్కించుకొనియెరూషలేములోనుండు బైతుల్ ముఖ్దస్ నకుకొనిపోయెను. అచటనుండు దైవమహిమలను ప్రైగంబరులవారు దర్శించిరి. అచటనుండి జిబ్రీలుదూత వెంబడిస్తకాశములలో నుండు దైవమహిమలను దర్శించిరి. 'సిద్రతుల్ మున్తహా' అను చోటున దేవునిదర్శనము ప్రైగంబరులవారికి లభించెను. వారచటనే ఎన్నో దైవసందేశములు పొందిరి. ఆసమయమునందే ముసల్మానులు అయిదుపూటలు నమాజుచేయునట్లు దేవునిచే విధింపబడెను. చెప్పను వ్రాయను అలవికాని దేవునిమహిమలను దర్శించి ప్రైగంబరువారు తిరిగివెళ్లువాఱు నంతవఱకు తమ యింటికివచ్చిచేరిరి. దీనినే మేరాజ్ అందురు. దీనిగూర్చి ప్రైగంబరులవారు తమశిష్యులకుం దెలిపిరి. అందఱును సంశయింపక విశ్వసించిరి. కాని ఆవిషయము ఖురైషులకు తెలిసి ఆశ్చర్యపడి ప్రైగంబరులవారితో బైతుల్ముఖ్దసునకు పోవు మార్గమును గూర్చియు బైతుల్ముఖ్దసు (జెరూసలము) లో నుండుమసీదును గూర్చియు ప్రశ్నించిరి. ప్రైగంబరులవారు కన్నులారచూచినదంతయు చెప్పిరి. అది ఖురైషులు విని ముహమ్మద్ వారు బైతుల్ముఖ్దసు నెన్నఁడు చూడలేదే! దాని విషయము చెప్పుట నాశ్చర్యముగానున్నదని తమలోతాము చెప్పుకొని ఖురైషులు శాంతింపక ఓముహమ్మద్! ఆమసీదులో ఎన్నిస్తంభములున్నవి? దానికిప్పనంచు ఎన్నికడియములున్నవి? అనిప్రశ్నింపసా

గిరి. అపుడు దేవునిమహిమచే ఆమసీదు పైగంబరులవారి కన్నుల యెదుటనుండెను. దానినిచూచి యెంచి వారు బదులుచెప్పసాగిరి. అపుడు ఖురైషులు ఓయీ ముహమ్మదూ! మావ్యాపారుల గుంపులు (ఖాఫిలా) సిరియాదేశమునుండి మరలివచ్చుచున్నవి. వానినిచూచితివా? అనిపరిహసించిరి. పైగంబరులవారు వానిగూర్చి యారాత్రిజరిగిన వృత్తాంతము దెలిపిరి. ఖురైషులదివిని నిజమో అబద్ధమో తెలిసికొనవలెనని బిడారులరాకకు వేచియుండిరి. ఆబిడారులు వచ్చి చేరిన పిదప పైగంబరులవారు దెలిపిన యారాత్రివిషయమునుగూర్చి అడిగిరి. వారు ఆరాత్రి వృత్తాంతము దెలిపిరి. వాకుచెప్పినదిపైగంబరులవాకుచెప్పినదిబకటిగానుండెను. ఆదుష్టులంత పరిశీలించియు తుదకు నిజముదెలిసియు నమ్మక అది జాల విద్యయని నిందింపసాగిరి. అంధులైన అట్టిదుష్టులకు దేవుని మహిమ యెట్లు గోచరమగును!

—: తుఫైల్ ఇబ్నూమ్ లో చేరుట. :—

ఒకదినము తుఫైలు మక్కాపట్టణమునకు వచ్చెను. అతడు దౌసు అను కుటుంబమువారికి సర్దారుడు. అతడు గొప్ప బుద్ధిశాలియైనకవి. అతడు మక్కాపట్టణమునకు వచ్చుచున్న విషయము తెలిసి ఖురైషులు అతని కెదురుపోయి చాలగౌరవముతో పురమునకు పిలిచికొనివచ్చి ఆతిథ్యము సలిపి యిట్లుచెప్పసాగిరి. "ఓసర్దారు! మీరు పురములో జాగ్రత్తగానుండవలెను. ముహమ్మద్ అనునతని మాటలు వినరాదు. అతనిమాయ మాటలచే భార్య భర్తను, తండ్రి కుమారుని, తమ్ముడు అన్నను విడనాడుచున్నారు. అతనివలన మావంశమునకు చాలకష్టము కలిగినది. ఆట్టియాపద మీకులమునకుగూడ రాగూడదని మేమిట్లు

విన్నవించుచున్నాము.' తుఫైలు అదివిని పైగంబరులవారి మాట యెక్కడవినబడునో యని చెవులలో దూది దూర్చుకొని పుర ములోనికిరుగుచుండెను. ఒకదినము వేగుజామున తుఫైలు కాబా మసీదునకుపోయెను. అపుడు పైగంబరులవారు నమాజుచేయు చుండిరి. పైవవిధిగా తుఫైలు ముహమ్మద్ వారి పఠనమువిని సమీపించి పైగంబరులవారు పఠించునది వినెను. పైగంబరుల వారు తమప్రార్థన ముగించి యింటికి వెడలసాగిరి., తుఫైలు పైగంబరులవారిని వెంబడించి 'ఓమహానుభావా! మీరు పఠిం చినది నాకు వినిపింపుడు' అని మనవిచేసెను. అపుడు పైగంబ రులవారు ఖురాను వినిపించిరి. తుఫైలు విని పరవశుడై యా క్షణమే ఇస్లామ్ నవలంబించెను. అంతేకాక తుఫైలు తిరిగి తన యూరికిఁబోయి మతప్రచారము చేయసాగెను. చూచితిరా దుష్టులేమి కోరిరి! దేవుఁడేమి చేసెను!

—: అబూజర్ గప్ఫారీ ఇస్లామ్ స్వీకరణము :—

'అబూజర్ గప్ఫారీ' 'యస్రిబ్' నివాసి. అతఁడు తన పురములోనే పైగంబరులవారివిషయమును తెలిసికొని తన తమ్ముని మక్కాపట్టణమునకు నంపెను. అతనితమ్ముఁడు గొప్ప కవి. అతఁడు మక్కాపురమునకు వచ్చి పైగంబరులవారిని దర్శిం చి మరలి తనయన్న యొద్దకుపోయి ముహమ్మద్ వారు సత్కా ర్యములుచేయుటకు నాజ్ఞాపించుచు అధర్మములను నిషేధించు చున్నారు అని చెప్పెను. అది విని అబూజరు నీపలుకులవలన నాకుతృప్తి కలుగుటలేదు. నేను స్వయముగా విచారించి వత్తునని తనతమ్మునితో చెప్పి మక్కాపురమునకు పయనమై వచ్చిచేరెను. అతఁడు పైగంబరులవారిని గుర్తింపక యుండెను. అందుచేకాబా

మసీదులో పరుండియుండగా హజ్‌రత్ అలీగారువచ్చి యతనిని తనయింటికిగొనిపోయి ఆతిథ్యము సలిపిరి. అతడు రెండవదినము 'హజరత్ అలీ'తో తనయుద్దేశమీ రహస్యముగా దెలిపెను. వారు అతనిని పైగంబరులవారిసమ్ముఖమునకుదీసికొనపోయిరి. అబూజర్ గప్ఫారీ తనయుద్దేశము పైగంబరులవారికి దెలిపెను. పైగంబరులవారు ఇస్లామ్‌ను బోధించిరి. అపుడతడు ఇస్లామ్ మతములో చేరెను. పైగంబరులవారు అబూజరుతో నిట్లు చెప్పిరి. 'ఓ అబూజరూ! మీరీవిషయము దాచి మీపట్ట ణమునకు పొండు.' అపుడు అబూజర్ నేను దుష్టులకు భయ పడను. దేను ఇస్లామ్ నవలంబించితిననిప్రకటించి పోవుదు' నని చెప్పి కాబాయొద్దకు వచ్చి ఖురైషులయెదుట తనఇస్లామ్‌స్వీక రణమును ప్రకటించెను. అప్పుడు ఖురైషులు కుపితులై 'మతభ్ర ష్టుని కొట్టుడు' అనిచెప్పగనే యచటనుండిన వారతనిపైబడి కొట్టసాగిరి. అపుడు అబ్బాసు (పైగంబరుల వారి పినతండ్రి) వచ్చి యతనివిడిపించెను. ఆటులే మఱుసటిదినము చేసెను. ఖురైషులు కొట్టుచుండ అబ్బాసు విడిపించెను. పిదప అబూజర్ గప్ఫారీ మక్కాపురమును విడిచి తనయూరికిబోయెను.

—: బీబీసాదాగారి వివాహము. :—

బీబీఖదీజా మరణించిన పిదప హజ్‌రత్ పైగంబరుల వారు బీబీసాదా అను వితంతువును పెండ్లియాడిరి. బీబీసాదా గారు తమ భర్తయగు సక్రానుతోగూడి అబిసీనియాకుపోయి యుండిరి. వారిభర్త అచటనే పరలోకగతుండయ్యెను. వారు నిరాధారులైయుండిరి. అందుచే పైగంబరులవారు బీబీసాదా

గారి యొక్క భక్తివిశ్వాసములను సుగుణములను విని వారికి ఆధారములేకుండుటను చూచి వారిని సంరక్షించుటకై పెండ్లి చేసికొనిరి.

—: బీబీ ఆయిషాగారి వివాహము. :—

బీబీఆయిషా హజ్‌రత్ అబూబకరు యొక్క కుమార్తె. ఆమె పిన్నవయస్సులో నుండెను. ఆమె తండ్రి పైగంబరు వారికిచ్చి పెండ్లి చేయుటకై నిశ్చయించి యా యుద్దేశము పైగంబరులవారికిఁ దెలిపెను. హజ్‌రత్ పైగంబరులవారుసమ్మతించి ఆమెను పెండ్లియాడిరి. పైగంబరులవారు వివాహమాడిన స్త్రీలలో 'బీబీఆయిషా' మాత్రమే కన్య. మిగిలిన స్త్రీలందఱు వితంతువులు. బీబీఆయిషావలనే భార్యాభర్తలధర్మము లనేకములు తెలియనాయెను. ఆమె పైగంబరులవారివలన గొప్పగొప్ప ధర్మములు గ్రహించి పైగంబరులవారి పిదప శిష్యులకు బోధించెను. కాన వారివివాహమునే చాలమేలు లోకమునకు కలిగెను. విద్యను గ్రహించుటకు పిన్నవయస్సే కదా చాలయోగ్యమైనది. పైగంబరులవారు కన్యలను కామమోహములచే వివాహమాడవలెనని తలంచియుండినచో తమ యౌవనమునందే అట్లుచేసి యుందురు. కాని వారట్లుచేయక పూర్తి యౌవనమందుండి నపుడు నలువదిసంవత్సరములు వయస్సుగల వితంతువు(బీబీఖదీజా)ను పెండ్లిచేకొనిరి. కావున బీబీఆయిషాను పెండ్లియాడుట ముఖ్య ధర్మములను ప్రచురించుటకే గాని మఱి ఇతరోద్దేశము గాదని చదువరులు గ్రహింతురుగాక!

—: మదీనా పట్టణములో ఇస్లామ్ వ్యాపించుట :—

మదీనాపట్టణము మక్కాపురమునుండి 300 మైళ్లదూర

ములో నున్నది. అచట ''ఔసు, ఖజ్‌రజు'' అను కుటుంబములు గలవు. వారు యమను దేశమునుండి సైలెఅరిమ్ అను నీళ్ల ప్రమాదముచే తమజన్మదేశము విడిచి మదీనాపురమువచ్చి చేరిరి. ఇస్లామ్‌నకు పూర్వము మదీనా పేరు 'యస్‌రిబు'. వారు చాలకాల మునుండి అచట నివసించుచుండిరి. వారు చాల కాలము వఱకు ఐకమత్యము కలిగియుండిరి. కాని తుదకు అరబ్బులలోవలె వారిలోకూడ ద్వేషములుపుట్టి యుద్ధములు జరుగుచుండెను. వారుమదీనాపురము చేరకముందు యూదులు అచట పూర్వమునుండి నివసించుచుండిరి. తుదకు బుఆసు అను యుద్ధము జరిగి 'ఔసు, ఖజ్‌రజు'వారిబలము తగ్గిపోయెను. పైగంబరులవారు మక్కాపురములో బోధచేయుచుండిన కాలమున ఔసుకుటుంబమువారు ఖజ్‌రజ్ వారివల్ల నోడిపోయి ఖుషైషులసహాయము కోరుటకై వారు మక్కాపట్టణమునకు వచ్చిరి. ఆవిషయము పైగంబరుల వారికి తెలిసి వారికిబోధించుటకై వారియొద్దకుపోయి ఖురానె షరీఫును చదివి వినిపించిరి. ఔసులో అయాసు అనునతడు ఖురానెషరీఫును విని తన వారితో నిట్లనుచెప్పెను. ''మీరువచ్చిన పనికన్న ఇస్లామ్ స్వీకరణము చాల శ్రేష్ఠమైనది.'' అది విని వారినాయకుడగు అబుల్‌హైసు ''మేము దీనికొఱకు రాలేదు. దూరకుండు''మని ముదలించెను. అయాసు పైగంబరులవారు మదీనాపురమునకుపోయి చేరుటకుముందే చనిపోయెను. అతనివల్ల మదీనాలో పైగంబరులవారిని గూర్చి కొంత వఱకు ప్రజలకు తెలిసెను.

ప్రవక్త పదవి లభించిన పమ్మిదొకొండవయేట కాబా యాత్రా కాలమున పైగంబరులవారు తమవాడుకచొప్పున

మక్కా-పట్టణమునకు కొన్నిమైళ్లదూరమున ఒకరాత్రి చీకటిలో అఖబా అనుచోట ఆఱుగురు కలిసి మాట్లాడు చుండఁగ విని వారినిసమీపించి ఇస్లామ్‌ను బోధించిరి. అచట నున్నవారు మదీనాపురనివాసులు. ఖజ్‌రజ్ వంశస్థులు. పూర్వమునుండి వారి ఇరుగు పొరుగున నున్న యూదులు రాఁబోవు ప్రవక్తనుగూర్చి చెప్పుచుండఁగ వారు వినియుండిరి. అందుచే వీరే యారాఁబోవు ప్రవక్తలని నిశ్చయించుకొని వారు ముసల్మానులైరి. వారు తమ దేశమునకుఁబోయి ఇస్లామ్‌నుగూర్చి బోధింపసాగిరి. అది జరిగిన రెండవయేఁట మదీనానుండి పండ్రెండుమంది సద్దార్లు మక్కా. పురమునకు వచ్చి అఖబాయనుచోటున కూడి పైగంబరులవారి శిష్యులై ఇట్లు శపథము చేసిరి. ''మేము ఒక్కదేవుని మాత్రమే పూజించెదము. అతనికి సాటి కల్పింపము. దొంగతనమును వ్యభిచారమును ఎన్నఁడును చేయము. మా ఆఁడుబిడ్డలను వధింపము. ఎవ్వనిపైనను అపనింద మోపము. అబద్ధము పలుకము. ఎవ్వనిపైనను చాడీలు చెప్పము. పైగంబరులవారి ధర్మోపదేశము ననుసరింతుము.' అట్లు మదీనావారు ముసల్మానులై శపథముచేసి మరలి తమయూరికి పోవునపుడు ఖురానెషరీఫును ఇస్లామ్ ధర్మములను నేర్పుటకై 'ముస్‌యిబ్‌బిన్‌ఉమైరు'ను పైగంబరులవారు మదీనాపురమునకు పంపిరి. 'ముస్‌యిబ్' గారు మదీనా చేరి ప్రజలకు ఇస్లామ్‌ను బోధించుచుండిరి. వారిబోధచే పెక్కురు ముసల్మానులైరి. అందుచే ముస్‌యిబు పోయిచేరిన రెండవ యేఁట 62 మంది ఖజ్‌రజ్ కుటుంబమువారును పదునొకండుగురు ఔసువంశమువారును ఇద్దఱు స్త్రీలును కాబాయాత్రికులలో కూడివచ్చిరి. అపుడు రహస్యముగా పైగంబరులవారును వారి

పినతండ్రియగు అబ్బాసును (వీరింతవఱకును ముసల్మానులుకా లేదు) అఖబా అనుచోటున మదీనానుండివచ్చిన 75 మందితో నొకరాత్రికలిసి వారికిబోధించిరి. మదీనావారుపైగంబరులవారిని మక్కావిడిచి మదీనాపురమునకు రమ్మని విన్నవించిరి. అపుడు పైగంబరులవారు ''నేను మీదేశమునకు వచ్చినచో నన్ను నా శిష్యులను మీరు మీకుటుంబములవలె రక్షింపవలెను'' అని పలికిరి. అప్పుడు మదీనావారు ''అటులే చేయుదుము. మాకేమి ప్రతిఫలము దొరకును?'' అని అడిగిరి. ''దేవుడు సంతసించును. మీకు స్వర్గపుణ్యములు లభించును'' అని పైగంబరులవారు బదులుచెప్పిరి. అంత మదీనావారు ''మమ్ములవిడిచి మీజన్మదేశమునకు పోరుగదా!'' అని పలికిరి. అపుడు పైగంబరులవారు ''నాజీవితకాలమంతయు మీతోనేయుందును''అనిపలికిరి. ఆసమయములో అబ్బాసు మదీనావారినిన్నూ హెచ్చరించెను. మీరు పైగంబరులవారిని తీసికొనిపోదలచుచున్నారు. వారికివిరోధులు లెక్కలు గలరు. బాగుగా నాలోచించి నిశ్చయించుకొనుడు. ఇచ్చట పైగంబరులవారిబంధువులు వారి ప్రాణరక్షణచేయుచున్నారు. అది విని మదీనావారు ''మేమున్ని విషయములకు సిద్ధమై వచ్చినాము'' అనిచెప్పిరి. అన్నివారు పైగంబరులవారి యుపదేశము పొందిరి. పిమ్మట పైగంబరులవారు 12 మందిని నఖీబు (నాయకబోధకు) లుగా నియమించి ఏసుక్రీస్తు ప్రవక్త గారి 12 మంది శిష్యులవలె మీరును నాశిష్యులు (నఖీబులు.) మీరు మదీనాలో ఇస్లామ్ బోధచేయవలెను. దాని వృద్ధి కొఱకు పాటుపడవలెను అని ఉపదేశించిరి. తరువాత అందఱు తమ తమ నివాసములు చేరిరి. ఆసమాచారము ఖురైషులకు తెలిసి

ఉదయమే మదీనావారిని వెడుకసాగిరి. మదీనవారు అప్పటికే పయనమై పోయియుండిరి. కాని సాదుబిన్ ఉబాదా (పండ్రెండు దుగురు బోధకులలో ఒకరు) ఖురైషులకు చిక్కిరి. ఆ దుష్టులు వారిని బంధించి కాబామసీదునొద్ద కొట్టసాగిరి. ఎవ్వరికిని దయ పుట్టలేదు. అట్లు దుష్టులు కష్టపెట్టుచుండగా ఒకడు ''ఖురైషులలో నెవ్వనితోనైన నీకు పరిచయమున్నదా?'' యని యడిగెను. అపుడు ''జుబైరుబిన్ముత్యిమ్ హారిన్ బిన్ ఉమయ్యా అనువారు నాకు పరిచితులు. వారికి నేను తోడుపడి యున్నాను. వారిప్పుడు నాకు తోడుపడుదురుగాక'' అనిచెప్పెను. అది విని యామనుష్యుడు పోయి ఆవృత్తాంతము వారికిద్దఱికిని తెలిపెను. వారువచ్చి ఖురైషులనుండి విడిపించిరి. సాదు అన్నికష్టములు పడియు భక్తివిశ్వాసములు విడువక స్థిరముగా నుండి మదీనాకు మరలి పోయెను. అట్టి భక్తి విశ్వాసములకు ఇస్లామ్ మహిమయే కారణము.

అప్పుమదీనాపురమునలో ఇస్లామ్ వృద్ధి యగుచుండెను. సైగంబరులవారు మక్కాలో నుండిన తమశిష్యులకు మదీనాకు పోవచ్చునని సెలవునొసంగిరి. భక్తులు మదీనాపురమునకు పోసాగిరి. అది ఖురైషులకుం దెలిసి పోవువారికి పలువిధములైన ఆటంకములు చేయసాగిరి.

—: సుహైబెరూమీ :—

'సుహైబెరూమీ' అనువారు మక్కాపురము విడిచిపోవుటకు సిద్ధమైరి. కాని ఖురైషులు వారిని చుట్టుకొని 'నీవు ఇచ్చటికి వచ్చినపుడు నిఱుపేదగా నుంటివి. ఇచ్చట చాలధనము సంపాదించితిని. నీవు ధనము తీసికొని పోవుటకు వీలుకాదు'. అని

చెప్పిరి. అప్పుడు సుహైబు 'నాసొత్తంతయువిడిచి పోదును' అని చెప్పగా 'అటులైనచో పోవచ్చు' నని చెప్పి వారిసొత్తంతయు లాగుకొనిరి. సుహైబుగారు భక్తిరక్షణకై తాము కష్టపడి సంపాదించిన సొత్తును దుష్టుల పాలుచేసి మదీనాపురము పోయిచేరిరి.

—: అబూసల్మా :—

హజ్రత్ అబూసల్మా తమభార్యబిడ్డలతో మదీనాపుర మునకు పోవుటకై సిద్ధమైరి. ఒంటెమీద భార్యయగు ఉమ్మెసల్మాను కూర్చుండబెట్టిరి. బిడ్డయగుసల్మా తల్లిఒడిలో నుండెను. వారు పోవుటకు సిద్ధమైన సంగతి వారిబంధువులకుం దెలిసి వారిని చుట్టుకొనిరి. ఉమ్మెసల్మాయొక్క బంధువులామెను పోనీయక తమయింటికి లాగుకొనిపోయిరి. అబూసల్మాయొక్కబంధువులు ఉమ్మెసల్మాఒడిలో నున్నబిడ్డను లాగుకొని తమయింటికి గొనిపోయిరి. అట్లు అబూసల్మాగారు తమ బంధువులు చేసిన దౌర్జన్యము సోర్చుకొని భార్యబిడ్డలను విడనాడి ఒంటరిగానే మక్కావిడిచి మదీనా చేరిరి. ఉమ్మెసల్మాగారు తమబిడ్డను భర్తను వీడిపోయి చాల దుఃఖించుచు వారువిడిపోయిన చోటునకు వచ్చి ప్రతిదినము ఏడ్చుచుండిరి.

అట్లు ఒకసంవత్సరముకన్న నెక్కువ గడచెను. ఒకదినము వారట్లు దుఃఖించుచుండ వారిచిన్నాయన కుమార్లలో ఒకడువచ్చి వారిపై కనికరించి తనబంధువులకు సలహాచెప్పి వారిబిడ్డను ఇప్పించి మదీనాపురమునకు పోవునట్లు చేసెను. ఉమ్మెసల్మా మహాధైర్యముతో నొంటరిగా తమబిడ్డను తీసికొని ఒంటెనెక్కి మదీనాకు వచ్చిచేరిరి. దుష్టులు పెట్టినకష్టములు చూడుడు! ఆభక్తులభక్తిస్థిరత్వము చూడుడు! దుష్టు

లైన ఖురైషులు తమ బంధువులైన భక్తులను మక్కావిడిచి మదీనాపురమునకు పోవుదారిలో అడ్డగించుచు పలువిధములైన తీవ్రబాధలు పెట్టుచుండిరి.

అయ్యాషు సిహాబాము అను ఇద్దఱు భక్తులు మక్కావిడిచి పోవుచుండగా ఖురైషులు హిహాబామును పట్టుకొని చెఱలోనుంచిరి. అయ్యాషు తప్పించుకొని మదీనాపురము చేరెను. కాని వెంటనే అబూజెహలును అయ్యాషుయొక్క అన్నయు మదీనాకువచ్చి తల్లిచాలదుష్టిస్త్రీలో నున్నది. నిన్ను చూచునంతవఱకు తలదువ్వను నీడలోకూర్చుండను అనిఆమె శపథము చేసియున్నది. నీవు వచ్చి తల్లి శపథము విడుచునట్లు చేయవలెను' అని కుట్రచేసి పిలుచుకొనిపోయి దారిలోబంధించి మక్కాపురములో చెఱనుంచిరి. అట్లువారిద్దఱు చెఱలోబడి కష్టములు పడుచుండిరి. తుదకు పైగంబరులవారు మదీనాపురము చేరిన పిదప వారిఅనుమతిచే వలీదుబిన్ ముగైరా అనువాడొక రాత్రి రహస్యముగా వచ్చి వారిద్దఱిని విడిపించుకొనిపోయి మదీనాచేరిరి. అట్లు పెక్కుకష్టములు పడుచు భక్తులు మదీనాపురము చేరుచుండిరి.

—: పైగంబరులవారిని చంపయత్నించుట :—

మదీనానగరము ముసల్మానులకు రక్షణపురముగానుండెను. అందుచే ఇస్లామ్ దినదినము వృద్ధిపొందుచుండెను. ఖురైషులది చూచి యొకగొప్పసభ దారుణ్‌నద్వా అనుచోట చేసిరి. దానిలో పెద్దపెద్దసర్దారులు కూడిరి. ముహమ్మద్ విషయమేమి చేయవలెనని యాసభలో చర్చించిరి. అప్పుడొకడు 'ముహమ్మద్ యొక్క కాళ్లుచేతులను బంధించి చెఱలోనుంచి

తలుపు మూసివేసినచో నీళ్లును ఆహారమును లేక తుదకు చని పోవును' అనెను. అప్పుడొకపిశాచివృద్ధుడు 'అట్లు చేయకూడదు. ఆవిషయము ఆతనిశిష్యులకుఁ దెలిసిన, వారు దండెత్తి వచ్చి విడిపించుకొని పోవుదురు' అనెను. అపుడు మఱొకఁడు మక్కాపురమునుండి వెళ్లఁగొట్టిన చాలును అని చెప్పెను. అదివిని యావృద్ధుఁడు 'ఆయాలోచన సరికాదు. ముహమ్మద్ వారు ఎచ్చటికిపోవుదురో అచటివా రతనికి లోఁబడుదురను మాట మీకుఁదెలియదా?' అనిపలికెను. అపుడు దుష్టనాయకుఁడైన అబూజెహలు లేచి నేనుచెప్పుసలహా వినుఁడు. ప్రతి కుటుంబము నుండి ఒక వీరుని ఎన్నుకొనవలెను. ఆవీరులందఱు ఖడ్గములు పూని ముహమ్మద్ గృహమును ముట్టడించి అతఁడు బయటికి వచ్చినపుడే ఒక్కపెట్టున అందఱు నతనిపైఁబడి వధింపవలెను. అట్లుచేసిన ముహమ్మద్ కుటుంబమువారు ఎవ్వనిపై హత్యానోషము మోపఁగలరు? విధిలేక వారు హత్యాపరాధముమాత్రము తీసికొనుటకు సమ్మతింతురు. కావున ఎట్టియాందోళమును సంభవింపదు. మేము కోరినదియు సులభముగా నెఱవేఱును' అనిచెప్పఁగా సభవారందఱు అట్లు చేయుటకై సమ్మతించిరి.

—: పైగంబరులవారు మక్కాపురమును వీడుట :—

ఖురైషులు చేసికొన్న తీర్మానమును దేవుఁడు పైగంబరులవారికిఁ దెలిసి మక్కావిడిచి మదీనాపురమునకుఁ బోవలసినదని సెలవిచ్చెను. అపుడే పైగంబరులవారు మిట్టమధ్యాహ్నము తను ప్రియశిష్యులైన అబూబకరుగారి గృహమునకు పోయి తలుపుతట్టిరి. అబూబకరుగారు తొందరపాటుతోవచ్చి

తలుపుతెఱచి లోపలికిఁగొనిపోయి ఎండలోదయచేసిలేచే ఏమి సెలవు? అనివిన్నవించిరి. అప్పుడుపైగంబరులవారు మక్కావిడిచి మదీనాకు పోవుటకై దేవునాజ్ఞనైనది. నేను పోవుదును అని బదులు చెప్పిరి. అప్పుడు 'మీసేవకుడగు నాకుకూడ వచ్చుటకు సెలవున్నదా?' అని అబూబకరుగారు అడిగిరి. 'రావచ్చును' అని పైగంబరులవారుపలికిరి. అదివిన్నంతనే మహోసంతోషము లో 'ఓమహానుభావా! యీపనికై రెండుఁబండెలు తీసియున్నాను. ఆవి ప్రయాణమునందు చాలవేగముగా పోఁగలవు. మీరు ఒకటి కానుకగా తీసికొనవలెను'' అని అబూబకరు చెప్పఁగా 'అట్లు వలదు దానివెల నిచ్చెదను.' అని పైగంబరులవారు చెప్పిరి. ఆరాత్రియే ప్రయాణమగుదమని వారునిశ్చయించుకొనిరి. అబూబకరు కుమార్తెయగు 'బీబీఅస్మా' ప్రయాణముకొఱకు ఆహారములు సిద్ధపఱచెను. పైగంబరులవారు అబూబకరును వీడి తమగృహమువచ్చి చేరిరి. పైగంబరులవారియొద్ద పెక్కురు స్నేహితులేమి విరోధులేమి తమతమసొత్తులను అమానతుగా నుంచుచుండిరి. పైగంబరులవారు మక్కావిడిచిపోవుటకుసిద్ధమైన రాత్రి సాయంకాలము నుండియే ఖురైషులు పైగంబరులవారి గృహమును చుట్టుకొనిరి. స్త్రీలున్నగృహములో ప్రవేశించుట అప్పుడుకూడ తప్పుగా నుండెను. అందుచే ఖురైషులు పైగంబరులవారి గృహము చుట్టియుండి వారు నమాజుకొఱకు బయటికి వచ్చునపుడు వధింపవలెనని వేచియుండిరి. అట్లు దుష్టులు గృహమును ముట్టడించి యున్నపుడు పైగంబరులవారు హజ్రత్ అలీగారిని పిలిచి తమయొద్దనున్న అమానతుసొత్తులను సొత్తులవారికి నొప్పగించవలెనని యొప్పగించుచుండిరి. ఆసొత్తులలో

ముట్టడించియున్న కొందఱు ఖురైషులవికూడ నుండెను. చూడుఁడు పైగంబరులవారి యందున్న అమానతుభావము! మఱి దుష్టులు చేయుచున్న అపకారము! అట్లు ఖురైషులు గృహమును ముట్టడించి యుండగా పైగంబరులవారు తమపడక పైహజ్‌రత్ అలీగారిని దుప్పటి కప్పుకొని పరుండుటకై ఆజ్ఞాపించిరి. హజ్‌రత్ అలీగారి ధైర్యమును భక్తివిశ్వాసములను చూడుఁడు! ప్రాణభీతిలేకయే పైగంబరులవారి దుప్పటి కప్పుకొని వారు పరుండిరి. పైగంబరులవారు చాల రాత్రి గడచినపిదప గృహమునుండి బయటికి వెడలిరి. పైవవిధిచే దుష్టులందఱు గాఢనిద్రలోమునింగియుండిరి పైగంబరులవారుసూరయేయాసీను పఠించుచు ఒకపిడికెడు మన్ను తీసికొని దుష్టులపై విసరి యెట్టి తొందర లేకయే దుష్టుల కుట్రనుండి తప్పించుకొని యూరికి బయటచేరిరి. ఆఖురైషుదుష్టులది గ్రహింపలేక పోయిరి. ఊరికి బయట హజ్‌రత్ అబూబకరు వేచియుండిరి. అచటనుండి బయలుదేఱి రాత్రిచీఁకటిలో మార్గనుందు ముండ్లు రాళ్లు తగులుచుండ మూఁడుమైళ్లదూరము నుండిన 'సౌరు' అనుకొండగుహలో దాఁగిరి.

—: పైగంబరులవారు సౌరు అను గుహలోనుండుట —

దుష్టులు పైగంబరులవారి గృహముచుట్టు తెల్లవాఱు వఱకు పడియుండిరి. తెల్లవాఱగనే హజరత్ అలీ మేలుకొని బయటికి వచ్చిరి. ఖురైషులు వారినిచూచిముహమ్మద్ ఎక్కడ అనిప్రశ్నింపగా 'నాకేమి యెఱుక! నేను కావలియుంటినా?' అని బదులు చెప్పిరి. అప్పుడు ఖురైషులు చాల కుపితులై హజ్‌రత్ అలీగారిని పట్టుకొని కాబా యొద్దకు తీసికొనిపోయి చెడఁ

బడందిట్టి కొట్టి తుదకువదలిపెట్టిరి. వారిని వదలిపెట్టిఖురైషులు హజ్రత్ అబూబకరుగారి గృహమునకుపోయి తలుపు తట్టిరి. అబూబకరు కుమార్తె అస్మా బయటికి రాగానే నీతండ్రి యెక్కడ అని అబూజెహల్ గద్దించి యడిగెను. నాకు తెలియదు అని ఆమె బదులుచెప్పెను. అదివిని కఠినుడైన అబూజెహల్ ఆమెను చెంపకాయ వేసెను. ఆదెబ్బచే ఆమె చెవికమ్మ రాలి పడెను. అచటనుండి ఖురైషులు వెళ్లియూరిబయట వెదకుచు పైగంబరులవారు దాగియున్న కొండగుహను సమీపించిరి. వారిచప్పుడు విని అబూబకరుగారు చింతించిరి. అపుడు పైగంబరులవారు చింతింపకుడు. అల్లాహ్ మనకు తోడునున్నాడు అని ధైర్యము చెప్పిరి. దేవునాజ్ఞచే సాలెపురుగు ఆగుహామూతికి వలనల్లెను. పావురము గ్రుడ్లుపెట్టెను. ఖురైషులు గుహను సమీపించి అచట సాలెపురుగు వలను గుడ్లను చూచి యెవరైన ప్రవేశించియుండినచో వలతెగి గ్రుడ్లుపగిలి యుండునుగదా యనితలంచి గుహలోపవేశింపక వేఱుదారిని పోయిరి. దేవుడు రక్షింపదలంచిన దుష్టులకుట్ర సాగునే! అట్లా ఖురైషులు వెతకీ వెతకి నిరాశులై 'ఎవ్వడు ముహమ్మదును లేక అబూబకరును పట్టితెచ్చునో వానికి నూఱుఒంటెలు బహుమాన మిచ్చెద'మనిప్రకటించిరి.

—: పైగంబరులవారు గుహనుండి పయనమగుట :—

పైగంబరులవారును అబూబకరును మూడుదినముల వఱకు గుహలోనే యుండిరి. అబూబకరుకుమార్తె 'బీబీఅస్మా' రాత్రిచీకటిలో రొట్టెమొదలైన యాహారపదార్థములను తీసికొనివచ్చి యిచ్చిపోవుచుండెను. ఆమిరు అనుబానిస అబూబకరు వారి మేకలమందను ఆ కొండగుహచుట్టును మేపుచు అక్కడ

పడినంతపాలుపైగంబరులవారికొసంగుచుండెను. అట్లు మూడు దినములు గుహలోనుండి నాలుగవదినము రాత్రి ఒంటెలనెక్కి వారు మదీనాపురమునకు మఱుగుదారిని క్రీ. శ. 16-9-622 సోమవారము పయనమైరి. దారి చూపుటకు అబుల్లాబిక్ అరీఖుతును ఏర్పఱచుకొనిరి. అతడు మార్గము చూపుచుండెను. అట్లు ఒక దినము రాత్రిపయనమై పోవుచు ఒకచోట బసచేసిరి. అచట పెద్దరాతిక్రింద నీడలో పైగంబరులవారు శయనించిరి. అంతలో అబూబకరుగారు మేకపాలు తీసికొనివచ్చి పైగంబరులవారు మేలుకొనిన పిదప త్రాగనిచ్చిరి. అలసట తీర్చుకొన్న పిదప వారు పయనమైపోవుచు ఉమ్మెమాబద్ అనునామె గుడారమును సమీపించిరి.

—: ఉమ్మె మాబద్ :—

ఉమ్మెమాబద్ పర్యాణికులకు ఆతిథ్యము చేయుచుండెను. అపుడామెయొద్ద నేమియు లేకుండెను. ఒక్కచిక్కినమేక మూల నిలిచియుండెను. పైగంబరులవారు దానిచూచి ''ఏమి మేక మందతో పోలేదే'' అని అడుగఁగా 'నడువలేకుగాన పోలేదు' అని ఉమ్మెమాబద్ బదులు చెప్పెను. 'దానిలో పాలున్నవా' యని పైగంబరులవారు అడిగిరి. 'ఉన్నచో పితుకుకొనుఁడు' అనియామె బదులు చెప్పెను. అది విని పైగంబరులవారు తమచేతులార 'బిస్మిల్లాహ్' అని పితుకసాగిరి. పాత్ర నిండిపోయెను. అందఱు త్రాగిరి. తిరిగి రెండవతూరి పితుకఁగా పాత్రనిండిపోయెను. దానిని కూడ అందఱు త్రాగిరి. మూడవతూరి పితుకఁగా పాత్రనిండిపోయెను. ఆపాలు ఉమ్మెమాబద్ కొఱకు విడిచిపెట్టి పైగంబరులవారు అచటనుండి పయనమైరి. కొంతసేప

టికి 'ఉమ్మేమాబదు' యొక్క భర్త వచ్చి 'పాలు ఎక్కడివి?' అని ప్రశ్నించెను. అపుడామె పైగంబరులవారి వృత్తాంత మంతయు తెలిపి వారిని వర్ణించెను. అది విని అతడు వారిదర్శనము లభించియుండిన బాగుండునేయని చింతించెను. తుదకు వారిద్దఱు పైగంబరులవారిని మదీనాలో దర్శించి ముసల్మానులైరి.

—: సురాఖా :—

పైగంబరులవారు పోవుచుండగ సురాఖా అనునతడు ఖురైషులు ప్రకటించిన వందఒంటెలప్రకటన విని పేరాసతో పైగంబరులవారిని వెదకుచు పోయి తుదకు సమీపించెను. అపుడు వానిగుఱ్ఱము రెండుమూడుతూర్లు పడిపోయి తుదకు మోకాళ్ళవఱకు భూమిలో పూడిపోయెను. అపుడు సురాఖా తనగుఱ్ఱము యొక్కగతి చూచి పైగంబరులవారి సమ్ముఖమునకు వచ్చి క్షమింపుడని వేడుకొనెను. అపుడు పైగంబరులవారు తమ్ము పట్టుటకు వచ్చిన శత్రువును కనికరించి క్షమించిరి. అపుడు సురాఖా 'నాకు అభయపత్రము ఇచ్చి అనుగ్రహింపుడు' అనివిన్నవించెను. పైగంబరులవారి వెంటనున్న ఆమిర్ బిన్ ఫహీరా అను అబూబకరుయొక్క బానిస చర్మఫలకముపైన వ్రాసియిచ్చెను. తుదకు ఆసురాఖా మక్కానగరమును పైగంబరులవారు జయించిన పిదప ముసల్మానుడాయెను.

—: బుర్రైదా ఇస్లామ్‌లో చేరుట :—

పైగంబరులవారు మదీనాపురము సమీపించిరి. మార్గమందు బుర్రైదా అనునతడు 70 మందిని వెంటతీసికొని ఖురైషులు ప్రకటించిన వందఒంటెలబహుమానము పొందవలెననుఆశతో పైగంబరులవారిని ముట్టడించి సంభాషించెను. పైగంబరుల

వారి మృదువైన ధర్మవాక్కులు విని బుహైదా పరవశుడై తన 70 మందిపరివారముతో ఇస్లాములో చేరెను.

—: జుబైరు కానుకలిచ్చుట. :—

పైగంబరులవారికి నూర్గమందు జుబైరుబిన్ అవాము అనువారు సిరియా నుండి సామాను తీసికొనివచ్చుచు దర్శించిరి. వారు పైగంబరులవారికిని అబూబకరువారికిని కొన్ని విలువైన వస్త్రములు కానుకగా నొసంగిరి. వానివలన ప్రయాణమందు చాలసౌకర్యము కలిగెను.

—: ఖుబా పుర ప్రవేశము. :—

పైగంబరులవారు వచ్చుచున్నారనువార్త మదీనాపుర నివాసులకు ముందుగానే తెలిసియుండెను. ప్రతిదినము మధ్యాహ్నమవఱకు మదీనాలో నుండుభక్తులు పురమునకుబయటవచ్చి వేచియుండిరి. అట్లు వేచివేచి పోవుచుండిరి. ఒకదినము భక్తులు మధ్యాహ్నమువఱకు నెనురుచూచి రాలేదే అనుచింతతో తిరిగి పోయిరి. అట్లు పోయిన పిదప ఒకయూదుడు కోటమీద నుండి చూచి 'ఓముసల్మానులారా! మీరెవరిని ఎదురు చూచుచున్నారో వారదిగో వచ్చుచున్నారు' అనిపలికెను. ఆదివిని ముసల్మానులందఱు మహాసంతోషముతో పైగంబరులవారికి నెదురుపోయిరి. మదీనాకు మూడుమైళ్ళ దూరమున ఖుబాఅనుగ్రామము గలదు. అందు పైగంబరులవారు క్రీ. శ. 23-9-622, (8 రబీఉల్ అవ్వల్, ప్రవక్తపదవి లభించిన 13 వ యేట) ప్రవేశించిరి. ఆగ్రామములో అన్సారీలయొక్క పెక్కుకుటుంబములు గలవు. పైగంబరులవారిని దర్శించినంతనే అచ్చటివారు మహాసంతోషముతో 'అల్లాహుఅక్బరు' అనిచెప్పసాగిరి. పైగంబరులవారు

'ఖుబా'లో 14 దినములు కులూస్సామ్ బిన్ హదము అనువారింటిలో నుండిరి. వారచటనున్న కాలమున నమాజు చేయుటకై ఒక మసీదు కట్టించిరి. మసీదు కట్టించునపుడు పైగంబరులవారును పనిచేయువారితో కలిసి పనిచేయుచు పెద్దపెద్దరాళ్లనెత్తుకొని వచ్చుచుండిరి. అదిచూచి శిష్యులు'మీరు పదలుఁడు మేముచేయుదుము' అని విన్నవించుచుండిరి. వారివిన్నపము వినుచు వారు తిరిగి పనిచేయుచుండిరి. హజ్రత్ అలీగారు అమానతు సొత్తులను మక్కావారికి ఒప్పగించి కొద్దిదినములలోనే నడచి వచ్చి ఖుబాలోపైగంబరులవారితో కలిసికొనిరి.

—: పైగంబరులవారు మదీనాపురము చేరుట :—

14 దినములు ఖుబాలో నివసించి శుక్రవారమునాఁడు పైగంబరులవారు మదీనాపురములో ప్రవేశించిరి. మార్గమందు బనీసాలిమువారి యిండ్లయొద్దకు పోవుసరికి జుమానమాజుచేయు వేళ యాయెను. అచటనే పైగంబరులవారు శిష్యులతో కలిసి నమాజుచేసిరి. నమాజునకుముందు పైగంబరులవారు గొప్పయుపన్యాసము (ఖుత్బా) ఇచ్చిరి. నమాజు ముగిసిన పిదప మహావైభవముతో మదీనాపురము చేరిరి. భక్తులుగుంపులుగుంపులుగాదర్శించుటకు వచ్చుచుండిరి. ఆడుబిడ్డలు మహాసంతోషముతో 'షీడుకోలుకొండల నుండి పూర్ణచంద్రుఁడుదయించెను. మేము దేవుని యెడ కృతజ్ఞత చెల్లింపవలెను' అను కీర్తనలు పాడుచుండిరి. యూదులు పైగంబరులవారు ప్రవేశించునపుడు జరిగినవైభవము చూచి హబ్ఖూకు ప్రవక్త గ్రంథము 3:3 'దేవుఁడు తేమానులో నుండి బయలుదేఱుచున్నాడు. పరిశుద్ధదేవుఁడు పారానులోనుండి వేంచేయుచున్నాఁడు. ఆయనమహిమ ఆకాశమండలమంతటను

కనపడుచున్నది. భూమి అయన ప్రభావములో నిండియున్నది.' అనువాక్యము అన్వయించుచున్నదని నిశ్చయించిరి. పైగంబరుల వారు ఒంటెనెక్కి వీధులలో పోవుచుండగా ప్రతిభక్తుడువచ్చి "నాయింటిలోదిగుడు నాయింటిలోదిగుడు" అని విన్నవించుచుండెను. అదివిని పైగంబరులవారు నాఒంటె యెక్కడ పరుండునో అచటియింటిలోబసచేయుదునని చెప్పిరి. దైవవిధిగాఒంటె 'అబూఅయ్యూబుఅన్సారీ' వారి మేడయొద్ద పరుండెను. పైగంబరులవారు దర్శించుటకై వచ్చువారి సౌకర్యములకై యా మేడ క్రిందిభాగమున బసచేసిరి: అబూఅయ్యూబు అన్సారీగారు పైగంబరులవారి తాత అబ్దుల్ ముత్తలిబుయొక్క మేనమామ గారి వంశస్థులు. అందుచే వారికిచాల సంతోషము కలిగెను. పైగంబరులవారచట 7 నెలల వఱకు బసచేసిరి. ఆమధ్యకాలములో మసీదు కట్టింపబడెను. దానినే 'మస్ జెదేనబవీ' అనుదురు. దానిప్రక్కననే పైగంబరులవారుండుటకు గదులు కట్టింపబడెను. మసీదు గదుల కట్టడము పూర్తియైనపిదపపైగంబరులవారు అబూఅయ్యూబుగారి గృహమును విడిచిపెట్టి యాగదులలో నివసించిరి.

—: పైగంబరులవారి గృహస్థులు మదీనాపురమునకు వచ్చుట. :—

పైగంబరులవారు మక్కాలోనుండిన తమకుటుంబమును తీసికొనివచ్చుటకు జైదుగారిచేత రెండు ఒంటెలు కొంతపైకము నిచ్చి పంపిరి. వారివెంబడి అబూబకరుయొక్క కుమారులగు అబ్దుల్లాగారు పోయిరి. జైదుమక్కాచేరిబీబీఫాతిమా (పైగంబరులవారి కుమార్తె)ను, బీబీ సౌదా (పైగంబరులవారి భార్య)ను మదీనాపురమునకు పిలుచుకొని వచ్చెను. బీబీ ఆయిషాగారు

(పైగంబరులవారి భార్య) తమయన్నగారివెంట మదీనాపురము వచ్చిచేరిరి.

—: హిజ్రీశకము :...

పైగంబరులవారు మక్కాపురమును విడిచి మదీనా పురమునకు వచ్చి చేరినదినముండి హిజ్రీ సంవత్సర మేర్పడెను. కావున ఇక జరుగు వృత్తాంతములు హిజ్రీ సంవత్సరము ననుసరించి వ్రాయబడును. పైగంబరులవారు పైవక్తపదవి లభించిన పిదప 13 సంవత్సరములపఱకు, మక్కాపురములో బోధచేయుచుండిరి. వారికి మదీనా చేరునప్పటికి 53 సంవత్సరముల వయస్సు.

హిజ్రీ మొదటి సంవత్సరము.

—: మసీదుకట్టడము :—

పైగంబరులవారు అబూఅయ్యూబుగారి గృహములో నుండుదినములలో పశువుల కొట్టనందు నమాజు చేయుచుండిరి దినదినము భక్తుల సంఖ్య వృద్ధిపొందుచుండెను. అందఱుకూడి నమాజు చేయుటకు ప్రత్యేకముగ గృహము లేకుండెను. వారున్న గృహమునకు సమీపమున ఒక బీడుస్థలముండెను. అది తండ్రిలేని యిద్దఱు బిడ్డలది. వారిద్దఱు భూమిని ఉచితముగా నిత్తుమని విన్నవించిరి. కాని పైగంబరులవారు దానికి సమ్మతింపక వెలకు తీసికొనిరి. భూమిలోనున్న ఖర్జూరపుచెట్లు నఱికి భూమిని చదరముగాఁజేసి మసీదు కట్టించుటకు పూనిరి. శిష్యులతోఁగూడి పైగంబరులవారును రాళ్లనెత్తుకొని వచ్చుచు మసీదుగోడల కట్టుచుండిరి. మసీదు కట్టునపుడు 'అల్లాహుమ్మ-లాఖైర యిల్లాఖైరల్-ల్ ఆఖిరా. ఫగ్-ఫిరల్-అన్సారవల్ము హాజిర' ఓదేవా! పరలోక గమన మే మోక్షము! ఓదేవా అన్సారీలను ముహాజిరలను అనుగ్ర

హించి తుమింపుము అనిపాడుచుండిరి. (మదీనాపురములోపైగంబరులవారికిని మక్కాపురమునుండి వచ్చిన ముసల్మానులకును సహాయముచేసినవారు అన్సారీ లనఁబడుదురు. మక్కాపురము విడిచి మదీనాపట్టణమునకు వచ్చిన ముసల్మానులకు ముహాజిరులు అనిపేరు.) మసీదు కట్టడము సామాన్యమైనదియే. గోడలు పచ్చియిటిక రాళ్లవి. ఖర్జూరపు స్తంభములు. ఖర్జూరపుటాకుల పందిరి. వాన కురిసిన ఊతసి నీళ్లంతయు లోపలఁబడి బురద అగుచుండెను. అందుచే నేలపై గులకఱాలు పఱచిరి. మసీదు ప్రక్కన ఒకటిన్నె కట్టించిరి. అచ్చట యిల్లు వాకిలి లేని భక్తులు బసచేయుచుండిరి. మసీదుకట్టడము పూర్తియైన పిదప దానిప్రక్కన కొన్నిగదులు పైగంబరులవారి స్త్రీలకొఱకు కట్టించిరి. ఆగదులుకూడ సామాన్యమైనవి. పచ్చియిటికరాళ్లగోడలు గలవి. ఆఱు ఏడుమూరల వెడల్పును పదిమూరల పొడవును గలవి. ద్వారములకు కంబళ్ల పట్టాలు విడువఁబడియుండెను. గదులు తయారైనపిదప పైగంబరులవారు అబూ అయ్యూబు గృహమునుండి యాగదులలో బసచేసిరి. ఇరుగు పొరుగుననున్న అన్సారీలు పైగంబరులవారి కొఱకు పాలు మొదలైనవి పంపుచుండిరి.

—: అజానుని యమము :—

అజాను అనఁగా నమాజుకొఱకు పిలుచుట. ముసల్మానులు నమాజుకొఱకు అయిదుపూటలు మసీదునకు రావలసి యుండెను. అందఱుకూడి నమాజుచేయవలెనన్న సమయమునకు వచ్చి మసీదుచేరుటకై తగినయేర్పాటు లేకుండెను. చాలయిబ్బంది కలుగుచుండెను. అదిచూచి ఒకదినము దానివిషయము పైగంబరులవారు శిష్యులలో నాలోచించిరి. కొందఱు నమాజు వేళకు

మంట చేయవలెను. అనియు, మఱొకొందఱు శంఖ మూదవలెను అనియు, ఇంకకొందఱు గంట కొట్టవలెను అనియు సలహా యిచ్చిరి. కాని పైగంబరులవారు వానిని సమ్మతించలేదు. సమాజు వేళలలో హానతిస్సలాతు (సమాజు వేళైనది) అని వీధులలో తిరిగి ప్రకటింపవలెనని యేర్పాటుచేసిరి. అట్లు కొన్నిదినములు జరిగినపిదప ఒకదినమునఅబ్దుల్లాబిన్ జైదును హుజ్‌రత్ ఉమరును ఒకస్వప్నము కాంచిరి. దానిలో అజాను వాక్యములను వారు వినిరి. ఆవిషయము పైగంబరులవారికిఁ దెలిపిరి. ఆవాక్యములను పైగంబరులవారు సమ్మతించి అట్లు చెప్పుటకై హుజ్‌రత్ బిలాలుకు నెలవిచ్చిరి. హుజ్‌రత్ బిలాలు పెద్దగొంతు గలిగినవారు. పైగంబరులవారి జీవిత కాలమంతయు వారే మస్జిదె నబవీలో అజాను చేయుచుండిరి. అజాను పద్ధతి సమాజు కొఱకు పిలుచుటకై చాల సౌకర్యము గలది. వానిలో ఇస్లామ్ యొక్క ముఖ్యాంశములు ప్రకటింపఁబడును.

—: అజాను వాక్యములు :—

అల్లాహులఅక్బరు (అల్లాహినకార్యాధికుఁడు)అనినాలుగుతూర్లు చెప్పవలెను. అష్‌హదు- అల్లాయిలాహఇల్లల్లాహు (అల్లాఒక్కఁడేయని నేను సాక్ష్యమిచ్చుచున్నాము.) అని రెండుమార్లు చెప్పవలెను. అష్‌హదు అన్న ముహమ్మదర్ రసూలుల్లాహ్ (ముహమ్మద్ వారు దేవుని ప్రవక్తయని నేను సాక్ష్యమిచ్చుచున్నాను.) అని రెండుతూర్లు చెప్పవలెను. హయ్య అలస్సలాత్ (నమాజు కొఱకు రండు) అని రెండు పర్యాయములు చెప్పవలెను. హయ అలల్ ఫలాహ్ (మోక్షము పొందుటకు రండు) అని రెండుతూర్లు

చెప్పవలెను. అల్లాహుఅక్బరు (అల్లాహు సర్వాధికుడు) అని రెండు తూర్లు చెప్పవలెను. లాఇలాహ-ఇల్లల్లాహు (అల్లాహు తప్పనితర దైవ ములేదు.) అనిచెప్పి ముగింపవలెను.

ముసల్మానులు ఇప్పటివఱకు రెండుర కాతులు (నమాజులోని భాగము) చేయుచుండిరి. ప్రయాణములో నున్నపుడు రెండురకా తులు జరుపవలెను. ప్రయాణికులు కానివారు నాలుగురకాతుల నమాజు చేయవలెనని విధింపబడెను.

—: సోదరత్వము :—

మక్కాపురము విడిచి మదీనాపురమునకు వచ్చిన ముస ల్మానులకొఱకు మదీనాలో నివసించుటకు గృహములును జీవ నోపాయములును కావలసియుండెను. దానికొఱకుపై గంబరుల వారు మదీనాలోనుండు అన్సారీలను పిలిచి 'మక్కానుండివచ్చి నముహాజిర్లు మీసహోదరులు. మీరు వారిని భరింపవలెను' అని ఉపదేశించి ఒక్కొక్క అన్సారికి ఒక్కొక్క ముహాజిరు నొప్ప గించిరి. అన్సారులు మహాసంతోషముతో సమ్మతించి ముహాజిరు సహోదరులను గృహములకుదీసికొనిపోయి తమ సొత్తులో సర్ధభాగము నొసంగిరి. ఒకతల్లికిఁబుట్టిన సహోదరులలో నుండు ప్రేమకంటె వారికి నెక్కుడుప్రేమ కలిగెను. అట్లుకలుగుటకు ఇస్లామ్ మహిమయేగదా కారణము! తరువాత కొందఱు ము హాజిర్లు వ్యాపారము చేయుటకు ప్రారంభించిరి. ఆవ్యాపారము లోనే వారికి చాల ధనములభించెను. అట్లు మదీనావారు, మక్కా నుండి వచ్చినవారికి తోడుపడుటచే వారికి అన్సారులు (సహా యులు) అను బిరుదు కలిగెను.

—: అబ్దుల్లాహ్ బిన్ సలాము ఇస్లామ్‌లో చేరుట :—

అబ్దుల్లాహ్‌బిన్ సలాము యూదులలో గొప్పపండితుడు. గొప్పవంశములో పుట్టినవాడు. అతడు రాబోవు ఆఖరు ప్రవక్తను గూర్చి పూర్వమతగ్రంథములలో చదివియుండెను. హిజ్‌రత్ పైగంబరులవారు మదీనాకు వచ్చిచేరిన విషయము అతనికితెలిసి పైగంబరులవారి సమ్ముఖమునకు వచ్చి 'నేనుకొన్ని విషయముల నడుగుదును. వాని గూర్చి ప్రవక్తలు మాత్రమే చెప్పగలరు' అని విన్నవించెను. అతడడిగిన విషయముల కు పైగంబరుల వారు సమాధానము చెప్పిరి. అదివిని అబ్దుల్లాహ్‌బిన్ సలాము ఇస్లామ్‌ను స్వీకరించెను. 'ఈవిషయము యూదులకు తెలియకమునుపే వారిని రప్పించి నన్నుగూర్చి అడుగుడు' అని అబ్దుల్లాహ్‌బిన్ సలాము పైగంబరులవారితో విన్నవించెను. పైగంబరులవారు సరేయని యూదులపెద్దలను రప్పించి అబ్దుల్లాహ్‌బిన్ సలామును గూర్చియడిగిరి. ఆసమయమున అబ్దుల్లాహ్‌బిన్ సలాము చాటున దాగియుండి వారిసంభాషణ వినుచుండెను. పైగంబరులవారు యూదులతోనిట్లు ప్రశ్నించిరి. మీకులములో అబ్దుల్లాహ్‌బిన్ సలాము ఎట్టిగౌరవము గలవాడు? అది విని 'అతడు మాలోనందఱికన్న గొప్పవాడు గొప్పవంశమువాడు. మహాపండితుడు' అనిపొగడిరి. అంత పైగంబరులవారు 'అతడు ముసల్మానుడైనచో మీరేమి చెప్పెదరు?' అనిప్రశ్నించిరి. అట్లుజరుగదు. దేవుడు రక్షించుగాక! అని యూదులుపలికిరి. అబ్దుల్లాహ్‌బిన్ సలాము తటాలున చాటునుండివచ్చి"అష్‌హదు-అల్-లాయిలాహ-ఇల్-లల్లాహు వ-అష్‌హదు-అన్న-ముహమ్మదన్-అబ్దుహు-వరసూలుహు

అను కలిమా చదివి నేను ఇస్లామ్ స్వీకరించితిని." అని ప్రకటించెను. యూదులదివిని మహా కోపముతో "దుష్టుడు దుష్టునికుమారుడు" అని అబ్దుల్లాబిన్ సలామును దూషింపసాగిరి. చూచితిరా! కొంతసేపునకుముందు పొగడుచున్నవారు ద్వేషముతో తిట్టుటకు మొదలుపెట్టిరి.

—: సల్మా ఇస్లామ్‌లో చేరుట :—

అబ్దుల్లాబిన్ సలాము ఇస్లామ్‌ను స్వీకరించిన తరువాత నస్రానీ (క్రైస్తవు)లలో గొప్పవిద్వాంసుడగు సల్మా ఇస్లామ్ స్వీకరించెను. అతడు క్రైస్తవమతబోధకుడు. మతియు గొప్ప కవి. తత్వజ్ఞాని. అట్టియులడే ఇస్లామ్‌లోలో చేరెను. కావున నితర క్రైస్తవులకు నతడు గొప్ప మార్గ దర్శకుడాయెను.

—: సల్మాను ఇస్లామ్‌లో చేరుట :—

సల్మాను పారసీకదేశములో నుండు రామహుర్మజు అను పురనివాసి. అతడు పారసీక రాజులవంశములో పుట్టినవాడు. చాలవయస్సు గలవాడు. అతని వయస్సు 250 సంll ఉండునని చరిత్రకారు లందఱు నిశ్చయించినారు. అతని దేశస్థులు మజూసీలు (అగ్నిని పూజించువారు). అతడు తనమతమును విడనాడి క్రైస్తవమత మవలంబించెను. ఆవిషయము అతనితండ్రికి తెలిసి యతనిని చెఱలోనుంచెను. కొద్దిదినముల పిదప చెఱనుండి తప్పించుకొని సిరియాదేశమునకు పోయిచేరెను. అచట నొక నస్రానీ పండితుని యొద్దనుండెను. ఆపండితుడు చనిపోయిన పిదప మతి యొక గొప్పపండితునియొద్ద సల్మాను ఉండెను. అపండితుడు కూడ చనిపోయెను. అచటనుండి మూసలుదేశమునకు సల్మాను పోయి యచట నొకభక్తునియొద్ద నుండెను. ఆభక్తుడు కూడ

చనిపోఁగా అమూదియాపురమునకుఁ బోయి యొకభక్తుని ఆ శ్రయించెను. ఆభక్తుఁడు తనమరణకాలము సమీపింపఁగా ''ఆ ఖరు ప్రవక్తకాలము సమీపించినది. ఆయన తనజన్మదేశము విడిచి ఖర్జూరపుచెట్లు ఎక్కువగానుండుదేశమునకు వచ్చిచేరును. అతని మూఁపుమీద ఖాతమెనబువ్వత్ (ప్రవక్తపదవిముద్ర)అను గుర్తుండును. అతఁడుదానము గ్రహింపఁడు. కానుకగా ఇచ్చిన వస్తువును అంగీకరించును. ఆయన దర్శనము నీకు లభించినచో నతనిమతమవలంబింపుము. నీకు మోక్షము లభించును' అని చె ప్పెను. అతఁడు మరణించిన పిదప సల్మాను అరబ్బుల బిడారుల వెంట ప్రయాణమాయెను. వారుమధ్యలోనే యతని నొకయూ దునికి విక్రయించిరి. ఆయూదుని స్నేహితుఁడగు నొక మదీనా పురనివాసి అతనిని కొని మదీనాపట్టణమునకుఁ దెచ్చెను. సల్మా ను మదీనాలో తన యజమానుని ఖర్జూరపుతోటలలో పనిచే యుచు కాలము గడుపుచుండెను. అట్లుండ ఖుబ్‌రత్ పైగం బరులవారు మదీనాకు వచ్చిచేరిన విషయము సల్మానునకు తెలి సెను. ఆవిషయము తెలియఁగానే తాను మఱచిపోయిన ప్రవక్త విషయము జ్ఞప్తికివచ్చి కొన్నిఫలములు తీసికొనివచ్చి పైగంబ రులవారి సమ్ముఖమున పెట్టెను. అప్పుడు పైగంబరులవారు 'అ దేమి' అని ప్రశ్నింపఁగా 'దానముగాఇచ్చితిని' 'అని సల్మాను చెప్పెను. అదివిని పైగంబరులవారు మేము దానముగా నొసంగి నట్టివి భక్షింపము అనిచెప్పిరి. అపుడు సల్మానులేచిపోయి మరల రెండవదినము కొన్నివస్తువులు తెచ్చి 'కానుకగా నొసంగుచు న్నాను' 'అని పైగంబరులవారితో విన్నవింపఁగా పైగంబరుల వారు తీసికొని భక్షించిరి. సల్మాను పరీక్షించిన రెండుగుర్తులు

పూర్తియాయెను. మూడవగుర్తు చూచుటకై పైగంబరుల వారు పోవుచుండగవారివెంబడి సల్మానుకూడ పోవుచుండెను. అతనియుద్దేశము పైగంబరులవారు తెలిసికొని తమభుజముల నుండి దుప్పటిని జార్చిరి. అంత సల్మాను మహాభక్తితో ఖాత మైన బువ్వతును కన్నులకద్దుకొని ముద్దుపెట్టుకొనియేడ్వసాగెను. అదిచూచి పైగంబరులవారతని నూఱడించి యతని వృత్తాంత మడిగిరి. అపుడు సల్మాను తనవృత్తాంతమంతయు విన్నవించి ఇస్లామ్‌స్వీకరించెను. ఇస్లామ్ అవలంబించిన పిదప హజ్‌రత్ పైగంబరులవారు సల్మానుయొక్క యజమానుడగు యూదు నికిడబ్బిచ్చి దాస్యమునుండి హజ్‌రత్ సల్మానును విడిపించిరి. ఇస్లామ్ అవలంబించక పూర్వము హజ్‌రత్ సల్మానేపార్సీదేశపు మాబా అని యుండెను. చూచితిరా! యూదులపండితుడగు అబ్దుల్లాబిన్ సలామును, క్రైస్తవమతస్థుడగు హజ్‌రత్ సల్మాను, స్వయముగావచ్చి ఇస్లామవలంబించిరి. దానికికారణము అంతకుపూర్వమే రాబోవు ఆఖరు పగ్వక్తలగు ముహమ్మద్ వారిని గూర్చి పూర్వదేవదత్త గ్రంథములగు తౌరాతు ఇంజీలు (క్రొత్తపాతనిబంధనల) లో తెలుపబడియుండుటయే.

—: ముసల్మానులు జబ్బుపడుట :—

ముసల్మానులు మక్కానుండి మదీనాపురమునకు వచ్చి చేరిన పిదప నచటినీరు గాలి సరిపడక కొందఱు జ్వరముతో బాధపడిరి. వారిలో హజ్‌రత్ అబూబకరునకును హజ్‌రత్ బిలాలునకు చాలబాధకలిగెను. పైగంబరులవారదిచూచి దేవుని ప్రార్థింపగా ఆజ్వరము మదీనాలో లేకుండపోయెను. అందఱు స్వస్థతనొందిరి.

—: బీబీఆయిషా సంసారమునకు వచ్చుట :—.

పైగంబరులవారు మదీనాపురమునకు రాకమూఁడేండ్లు పూర్వమే మక్కాపురమునందు బీబీఆయిషాను వివాహమాడిన విషయము ముందు వ్రాసియున్నాము. బీబీఆయిషా సంసారమునకు రాకుండెను. మదీనాపురము చేరిన మొదటి సంవత్సరము బీబీఆయిషా సంసారమునకు వచ్చెను. అపుడు ఆమెకు రొమ్ము దేండ్లు వయస్సుండెను.

—: అస్‌హాబెసుప్ఫా :—

పైగంబరులవారి శిష్యులలో పెక్కురు వ్యాపారమును సేద్యమును చేయుచు ఇస్లామ్‌సేవ కావించుచుండిరి. కాని కొందఱు శిష్యులు ప్రత్యేకముగా వేఱుపనులు చేయక యెల్లపుడు పైగంబరులవారి సమ్ముఖము నందుండి పైగంబరులవారి చ్చునుపదేశములను గ్రహించుచు ఖురానెషరీఫును పఠించుచుండిరి. అట్టివారికి భార్యబిడ్డలు లేకుండిరి. వారుండుటకై మసీదు ప్రక్కన ఒకతిన్నె కట్టఁబడెను. దానినే సుప్ఫాఅనుదురు. వారు పగలంతయు పైగంబరులవారి సమ్ముఖమునందుండి మతబోధలను గ్రహించుచు రాత్రియందు ఆతిన్నెపై పరుండుచుండిరి. కొన్ని సమయములలో వారికి రెండుమూఁడుదినముల వఱకు ఆహారము దొరకకుండెను. కాని వారు దానికి సహించుచు విద్యను గ్రహించుచుండిరి. వారిలో కొందఱు మతప్రచారమునకై యితర ప్రదేశములకు పోవుచుండిరి. అట్టివారిని అస్‌హాబెసుప్ఫా అనుదురు.

—: యూదులతో ఒడింబడిక. :—

మదీనాపురములో యూదులు నివసించుచుండిరి. వారికి పెద్దపెద్దకుటుంబము లుండెను. వారు కోటలు కట్టుకొని చాల

బలము గలిగియుండిరి. పూర్వమునుండి విరోధులుగానున్న ఔసు, ఖజ్‌రజు కుటుంబములు ఇస్లామ్‌లో చేరి సహోదరులై ద్వేషము విడనాడి ఐకమత్యము గలిగియుండిరి. ఇస్లామ్ దిన దినము అభివృద్ధి పొందుటను చూచి యసూయాపరులైన యూదులు సహింపలేకపోయిరి. పైకిమాత్రము ఇస్లామ్‌లోచేరి ముసల్మానులమని నటించిన వంచకులుకూడ కొందఱుండిరి. ఆవంచకులనాయకుఁడుఅబ్దుల్లాఁబిఁఉబైబిఁసలూలు. యూదులు వంచకులతో కలిసి ముసల్మానుల పక్షమున కుట్రలు కావించుచుండిరి. కావునపురములో శాంతము లేకుండెను. శాంతము నెలకొలుపుటకై పైగంబరులవారు యూదులను రప్పించి ముసల్మానులకును యూదులకును ఒక యొడంబడిక నిట్లుగావించిరి.

(1) హత్య మొదలైనవాని గూర్చి పూర్వము విధింపఁబడిన అపరాధపద్ధతియే అమలులో నుండును.

(2) యూదులు తమమతాచారముల ప్రకారము నడచుకొనవచ్చును. ఎట్టి నిర్బంధము లుండవు.

(3) యూదులును ముసల్మానులును స్నేహభావముగా నుండవలెను.

(4) యూదులకుఁగాని ముసల్మానులకుఁగాని ఇతరులతో యుద్ధము సంభవించినచో ఒకరికొకరు తోడుపడవలెను.

(5) ఏపక్షమువాఁడును ఖురైషులకు అభయ మొసంగకూడదు.

(6) ఎవరైన శత్రువులు మదీనాపురమునై దాడి వెడలివచ్చిన ఉభయపక్షములవారును కలిసి శత్రువును మార్కొనవలెను.

(7) ఒకపక్షమువారు ఒక శతుర్భుతో సంధిచేసినచో రెండవ పక్షమువారును దానికి సమ్మతింపవలెను. కాని మత యుద్ధములలో నట్లుకానేరదు.

పైబడంబడికచేమదీనాపురములో నెట్టియాందోళనము లేకశాంతము కలిగెను. మదీనాపురమునకు చుట్టుపట్లనున్న గ్రామములవారును ఆ యొడంబడికను సమ్మతించిరి.

—: కుల్సూము మరణము :—

హిజ్రీమొదటిసంవత్సరము కుల్సూము అబీయు అస్ అదు అనుఇద్దఱు మనుష్యులు మరణించిరి. వారిమరణముచే యూదులును వంచకులును సంతోషించి "ముహమ్మద్ పైగంబరయినచో నతనిశిష్యు లెందుకు చనిపోవుదురు?" అని చెప్పసాగిరి. పైగంబరులవారది విని దేవునిపనికి మేమేమి చేయఁగలను. అనిచెప్పిరి. దైవవిధిగా దుష్టుల (కాఫర్ల) నాయకులలోనిద్దఱు వలీదు ఆసు, అనువారు కూడ ఆదినములలో చచ్చిరి.

—: అబ్దుల్లాబిన్ జుబైరు పుట్టుట :—

ముహాజిర్లుమదీనాపురముచేరి యొకసంవత్సర మాయెను. వారిలో నెవ్వరికిని సంతానవృద్ధి లేక యుండెను. అందుచే యూదులు జాలవిద్య చేసిరి. కావున పుట్టలేదను వార్తపర్వబలియుండెను. అకాలములోనే హజ్రత్ అబ్దుల్లాబిన్ జుబైరు పుట్టిరి. వారితండ్రి పైగంబరులవారి మేనత్తకుమారులగు జుబైరుగారు. వారితల్లి హజ్రత్ అబూబకరు కుమార్తెలగు బీబీఅస్మాగారు. వారిజననముచే ముహాజిరులకు మహాసంతోషము కలిగెను.

—: హిజ్రీ రెండవ సంవత్సరము :—

ఇంతవఱకు హిజ్రీ మొదటిసంత్సరములో జరిగిన విషయ

ములనుగూర్చి వ్రాసితిమి. ఇక హిజ్రీ రెండవయేట జరిగిన విషయములను వ్రాయుదుము.

—: కాబామసీదు ఖిబ్లాగా నియమింపఁబడుట :—

పైగంబరులవారు మదీనాపురములో 16 నెలలవఱకు జెరూషలేము (బైతుల్ ముఖద్దసు) వైపు ముఖముచేసి నమాజు సలుపుచుండిరి. నమాజునందు ముఖము చేసి నిలుచువైపును ఖిబ్లా యనుదురు. ప్రతిమతమువారును తమతమ ప్రార్థనలలో ప్రత్యేకముగా నొకవైపు ముఖము చేయుదురు. యూదులును క్రైస్తవులును జెరూషలేము వైపున ముఖము చేయుదురు. పైగంబరులవారును 16 నెలలవఱకు బైతుల్‌ముఖద్దస్ వైపున ముఖముచేసి నమాజు చేయుచుండిరి. అదిమూచి మదీనాలోనున్న యూదులు చాలసంతసించిరి. కాబామసీదు హజ్‌రత్ ఇబ్రాహీమ్ హజ్‌రత్ ఇస్మాయీలు ప్రవక్తలవారి ఖిబ్లాగా నుండెను. అరబ్బులందఱు కూడ కాబామసీదును ఖిబ్లాగా నెంచుచుండిరి. పైగంబరులవారును కాబామసీదు ఖిబ్లాగా నుండవలెనని దేవుని ప్రార్థించుచు దేవుని సెలవుకై వేచియుండిరి. అట్లుండ నొకదినము కాబావైపున ముఖముచేసి నమాజుసలుపుఁడని దేవు నాజ్ఞ కలిగెను. అప్పుడే పైగంబరులవారును వారిశిష్యులును కాబామసీదు దిక్కున ముఖముచేసి నమాజు సలుపసాగిరి. అప్పటినుండి యిప్పటి వఱకును ముసల్మాను లెచటనుండినను కాబామసీదువైపు ముఖముచేసి నమాజు సలుపుదురు. అట్లుచేయుటలో ననేక రహస్యములున్నవి. వానిలో ముఖ్యమైనవి ముసల్మాను భక్తులయొక్క ఐకమత్యమును వారిచిహ్నమును.

—: ఖురైషులకుట్ర :—

పైగంబరులవారును వారిశిష్యులును ఖురైషులు పెట్టు చున్న బాధలకు సహించి తుదకు మున్నూటయిమ్మిదిమైళ్లదూరమున సున్నమదీనాపురమునకు వచ్చిచేరి శాంతముగానుండిరి. కాని మక్కాఖురైషులు తమవిరోధమును విడువక యెట్టులైన మున ల్మానులను నశింపఁజేయవలెనని కుట్రలు చేయుచు మదీనాలో నుండు కాఫిర్లనాయకులకు నిట్లువ్రాసిరి. "మీరుమక్కా వారిని మీపురములో నిలిపియున్నారు. అది మాకు సరిపడదు. కావున మీరు ముసల్మానులతో యుద్ధము చేయుఁడు. లేక వారిని మీ పురనుండి తఱిమివేయుఁడు. మీరట్లుచేయనిచో మేము మదీ నాపై దాడివెడలి వస్తాము. మీస్త్రీలనే వశపఱచుకొందుము." ఖురైషులసందేశము వచ్చినపిదప ఉబైబిన్ సలూలును వాని తోడివారును పైగంబరులవారితో యుద్ధము చేయుటకై నిశ్చ యించుకొనిరి. ఆవిషయము పైగంబరులవారికిఁ దెలిసి స్వయ ముగా వారియొద్దకుపోయి యిట్లు బుద్ధిచెప్పిరి. ఖురైషులు మీలోకుతంత్రము చేసినారు. దానికిలోఁబడి మీరు యుద్ధము చేసినచో మీకు చాలనష్టము కలుగును. వారిమాట తిరస్క రించిన మీకంతనష్టము కలుగదు. ఎందుకన మీరు ముసల్మాను లతో యుద్ధముచేసినచో మీబంధువులనే మీచేతులారా వధించి నవారగుదురు. ఒకవేళ ఖురైషులతో యుద్ధమాడవలసివచ్చి నచో అపుడు మీరు పరాయివారలతో యుద్ధము చేసినవారగు దురు." పైగంబరులవారు చెప్పినబోధనచే యుద్ధమనకై సిద్ధ ముగానున్నవారు యుద్ధము మానుకొనిరి.

ఖురైషులు తామ పన్నినకుట్ర చెల్లలేదేయని మదీనా

లోనున్న యూదులకు వార్తలనంపి వారిని తమపక్షముచేసికొని తమకు ఫలించునని గర్వించి మదీనాలోనున్న ముసల్మానులకు ''మీరు తప్పించుకొని మదీనాచేరినామని గర్వింప వలదు. మేము మదీనాపై దండెత్తివచ్చి మిమ్ము నాశము చేయుదు''మని బెదరింపునార్తల నంపిరి. దానికిలోడుగ కుర్జుబిన్‌సాబిర్ అనుఖురైషుడు మక్కానుండి మదీనాకు వచ్చి ముసల్మానులయొక్క ఒంటెలు పురముబయట మేయుచుండగ వానిని దోచుకొని పోయెను.

అట్లు ఖురైషులు మదీనాపై దండెత్తివచ్చుటకై ప్రయత్నములు చేయుచుండగ పైగంబరులవారు దానికి ప్రతీకారము చేయవలెనని చుట్టుపట్లనున్న గ్రామములకుఁ బోయి శాంతము నెలకొల్పుటకై ఒడంబడికలు చేయుచుండిరి. దానికొఱకు మదీనానుండి80మైళ్ల దూరమునన్న ఉద్దాను ప్రదేశమునకుఁబోయి ముజీనా అనువంశమువారితో నొడంబడిక గావించుకొనిరి.

ఖురైషులు సిరియాదేశమునకు వ్యాపారమునకై తమ సరకుల నంపుచుండిరి. దానిలో వారికి చాలలాభము కలుగుచుండెను. మదీనాపై దండెత్తవలెనను ఆలోచన మక్కావారికి నుండెను. దానికై యుద్ధసాధనములుకావలెనుకదా! దానికొఱకు మక్కావారందఱు తమసరకులంతయు సిరియాదేశమునకు పంపియుండిరి. దానిలోవచ్చులాభముచే యుద్ధసాధనములు దాని ఖర్చులు గావించవలెనని యుండిరి. ఆవణిజులకు నాయకుఁడు 'అబూసుఫ్‌యాను.' ఖురైషులువ్యాపారమునకు మదీనాసమీపమునుండియే సిరియాదేశమునకు పోవలసివచ్చును. కావున ఖురైషులవణిజులను అడ్డగించినచో వారివ్యాపారముసాగదు. విధిలేక

తుదకు సంధిచేయుదురని తలంచి పైగంబరులవారు కొందఱిని ఆ పనికిపంపుచుండిరి. కానిఖురైషులు తప్పించుకొనిపోవుచుండిరి.

పైగంబరులవారు హిజ్రీ రెండవయేట రజబునెలలో పండ్రెండుమందినితోడుచేసిఅబ్దుల్లాబిన్ జహిషును'బత్నెనఖ్లా' అనుచోటునకు సంఘచు ఒకయుత్తరమునిచ్చి దానిని రెండుదినముల పిదప విప్పిచూడుడని ఆజ్ఞాపించిరి. అబ్దుల్లాగారు పయనమై రెండుదినముల పిదప ఆయుత్తరమును విప్పగా దానిలో 'నఖ్లా' అనుచోటున నిలిచి ఖురైషుల పన్నుగడలు తెలుపుడు అనియుండెను. వారు పయనమై నఖ్లా చేరి అచట మఖాము చేసిరి. ఒకదిన మచటనుండి కొందఱు ఖురైషులవర్తకులు పోవుచుండిరి. అబ్దుల్లావారిని ముట్టడింపగా 'హజ్రమీ' అనునతడు వధింపబడెను. ఇద్దఱువర్తకులు పట్టువడిరి. అబ్దుల్లాగారు ఆయిద్దఱు వర్తకులను వారి సొమ్మును తీసికొని పైగంబరులవారి యొద్దకువచ్చి జరిగిన వృత్తాంతమంతయు తెలిపిరి. పైగంబరులవారు 'నేనుమీకట్లు చేయుటకు నాజ్ఞనొసంగలేదు. ఖురైషుల విషయము తెలిసికొనుటకు మాత్రమే అంపితినిగదా!' అని తమ అసమ్మతమును తెలిపి మందలించి ఆవర్తకులను వదలిపెట్టిరి.

—: ఖురైషులు దాడివెడలుట :—

ఖురైషులవర్తకులు వ్యాపారమునకై సిరియా (షామ్) దేశమునకుపోయిగొప్పలాభముపొంది మరలి మక్కాపురమునకు పోవుచుండిరి. దానిచేముసల్మానులను నాశము చేయవలెనను ఉద్దేశము ఖురైషులకుండెను. ఆవిషయముపైగంబరులవారికిందెలిసి సిరియానుండి మక్కాపురమునకు పోవుచుండిన వర్తకులను మార్కొనవలెనని సాధారణముగా యుద్ధాయుధములు లేకుండ

నే కొందఱు శిష్యులతో పయనమైరి. ఈ విషయము వర్తకుల నాయకుఁడుగా నున్న అబూసుఫ్యానునకు లెలిసి సహాయము చేయుటకై సైన్యము తీసికొనిరండని మక్కా ఖురైషులకు వార్త నంపెను. ఆ వార్తవిన్నంతనే అబూజెహలు యిదే మంచితరుణ మని తలఁచి మక్కావారినందఱిని యుద్ధమునకై పురికొల్పి గొప్ప సైన్యమును దీసికొని వెడలెను.

—: ధర్మయుద్ధమునకై దేవునాజ్ఞ :—

ఖురైషులు యుద్ధమునకై వెడలిరి అనువార్త ప్రైగంబరులవారికి మార్గమందుసహ్రా అనుచోటున లెలిసెను. వర్తకులను మార్గొనుటకై ముసల్మానులు బయలుదేఱిరి. కానియుద్ధోద్దేశముతో బయలుదేఱలేదు. అదియునుగాక ప్రైగంబరులవారికి నింతవఱకు శాంతముగా నుండి విరోధులుచేయుబాధలను సహింపవలెననియే దేవునాజ్ఞ యుండెను. దానిననుసరించి ప్రవక్త పదవి లభించిన దినమునుండి మక్కాపురములోనున్న 13 సంవత్సరముల వఱకును సహింపరాని కష్టములను ప్రైగంబరులవారును వారి శిష్యులును ఓర్చిరి. మదీనాచేరిన పిదప కూడ ప్రైగంబరులవారు శాంతముగా ఇస్లామ్ ప్రచారము చేయుచుండిరి. కాని ఖురైషులును, యూదులును మదీనావంచకులతో కలిసి ముసల్మానులను నాశముచేయవలెనని పూనియుండిరి. ఆయుద్దేశముతోనే మక్కావారిగొప్పసైన్యము వచ్చుచుండెను. అందుచే విధిలేక ధర్మరక్షణార్థమై దేవునాజ్ఞ ప్రైగంబరులవారి కిట్లు కలిగెను. "ఉజిన లిల్లజీన యుఖాతలూన-బిఅన్నహుమ్-జులిమూ-వఇన్నల్లాహ-అలానస్-రిహిమ్-లఖదీర్ -అల్లజీన-ఉఖ్రిజూ -

మిన్-దియూరిహిమ్-బిగైరిహిష్షిక్ -ఇల్లాఅన్ యఖూలూ - అబ్బు
నల్లాహు - వలౌలాదఫ్-ఉల్లాహిన్నాస-బఅ జహుమ్-బిబఅజిక్
లహుద్దిమత్-సనామిఉ-వబియఉన్-వసలవాతుక్ - వమసాజిదు
యుజ్కరు-ఫీహస్-ముల్లాహి - కసీరన్'' యుద్ధము చేయునట్టి
కాఫర్లతో యుద్ధముచేయుటకై ముసల్మానులకు సెలవు నొసం
గబడుచున్నది. ఎందుకన వారి (ముసల్మానుల) యెడకాఫర్లు
దౌర్జన్యము చేసిరి. మఱియు అల్లాహ్ ముసల్మానులకు సహాయ
ముచేయు శక్తిగలిగి యున్నాడు. మాపాలకుడు అల్లాహ్ యని పలి
కినందులకే ముసల్మానులు తమ యిండ్లనుండి అన్యాయముగా
(కాఫర్లచే) దఱుమఁబడిరి. దేవుడు పల్లెలలో కొందఱిని (కా
ఫర్లను) కొందఱిచే (ముసల్మానులచే) పాఱఁదోలనిచో మఠము
లును, గుళ్లును, యూదులదేవాలయములును. అల్లాహ్ నామము
పఠింపఁబడు మసీదులును నాశమగును.

—: బదరు యుద్ధము :—

అల్లాహ్ పైగంబరులవారు యుద్ధమును గూర్చి దేవునాజ్ఞ
అయినపిదప మక్కావారిని మార్కొనుటకై సిద్ధమైరి. దాని
కొఱకు మహాజిరులను అన్సారులను బోధించి వారి యభిప్రా
యము నడిగిరి. మహాజిర్లు లేచి ''మేము దేవుని మార్గమందు
వెనుకంజ వేయము. మాపాలకుల నర్పింతు''మనిపలికిరి. పై
గంబరులవారు అన్సారీల అభిప్రాయము తెలిసికొనుటకై వారి
వైపుచూచిరి. అపుడు సాదుబిన్ ఉబాదాగారు లేచి ''ఓమహా
నుభావా! మీరు సెలవైనచో సముద్రములో దుముకుడన్న దుము

కుదుము'' అని విన్నవించిరి. పైగంబరులవారు మదీనాపై దాడి వెడలి వచ్చుచున్న ఖురైషుల గొప్పసైన్యమును మొగ్గాసుటకై సిద్ధమైరి. అసమయమున పైగంబరులవారితో 313 గురు ముస ల్మానులు మాత్రముండిరి. పైగంబరులవారు పయనమై మదీనా నుండి 80మైళ్లదూరమున నున్న బదరుఅను దేశమునకు రంజానునెల 17 వ తేదిని చేరిరి. ఖురైషులు కూడ బదరును సమీపించిరి. కా వున పైగంబరులవారును వారిసైన్యమును బదరుప్రదేశములోనే నిలిచిపోయిరి. పైగంబరులవారిసైన్యములో రెండుగుఱ్ఱములును అఱువదియొంటెలు మాత్రముండెను. ఖురైషులు వేయివీరుల గొప్పసైన్యములో సమస్త యుద్ధసాధనములు తీసికొనివచ్చిరి. వారిసైన్యములో 700 ఒంటెలును 300 గుఱ్ఱములును ఉండెను. సిరియా నుండివచ్చుచున్న వర్తకులసమూహము క్షేమముగా మక్కాపట్టణము చేరెను. ఆవిషయము అబూసుఫ్యాను ఖురైషు లకు తెలిపి తిరిగిరమ్మని వార్తనంపెను. కాని దుష్టుడైన అబూ జెహులు దానికిసమ్మతింపక ''యుద్ధము చేసితీరవలెను. ముసల్మా నులయొద్ద మంచియాయుధములు లేవు. వారిని నాశము చేయు టకే యిదే మంచిసమయ''మని ఖురైషులను యుద్ధమునకై ప్రేరేపించెను. ఖురైషులు తమసైన్యబలముపై గర్వించి యుద్ధ మునకే సిద్ధమై బదరుమైదానములో నీళ్లున్న చోటులను వశము చేసికొని సైన్యమును నిలిపిరి.

పైగంబరులవారు యుద్ధము జరుగుటకు నొకదినము ముందే యుద్ధరంగము చూచి జరుగబోవు యుద్ధములో ఖురై షుల దుష్టనాయకు లెచటెచట వధింపబడుదురో తమశిష్యుల కుఁ జూపిరి. రెండవదినము యుద్ధము జరిగి ముగిసినపిదప పైగంబ

రులవారు చెప్పినచోట్లయందే యాఖుూరైషుల దుష్టనాయకులు చచ్చి పడియుండిరి.

ఉభయపక్షములవారును యుద్ధమునకు సిద్ధమై తెల్లవారుసరికి యుద్ధరంగములో వచ్చిచేరిరి. పైగంబరులవారు తమ సైన్యమును చక్కగా పంక్తులుగా నిలిపి సరిచేసి అల్లరి చేయక నిశ్శబ్దముగా నుండవలెనని ఆజ్ఞాపించిరి.

—: ఆడినమాటతప్పరాదు :—

పైగంబరులవారి సైన్యము కాఫ్లర్ల సైన్యములోమూడింట నొకపాలుండెను. పైగంబరులవారి పక్షమున ఒక యుద్ధపీరుడువచ్చి చేరినను ఎంతోలాభము అనందగియుండెను. అట్టి సమయములో సిద్ధఉు ముసల్మానులు మక్కానుండివచ్చుచుండగ వారిని మార్గమందు కాఫ్లర్లు అడ్డగించి ''మీరు పైగంబరులవారి పక్షమున యుద్ధము చేయుటకై పోవుచున్నారు కాబోలు'' అనిరి. వారిద్దఉు మేమట్లు చేయుమని మాటయిచ్చిరి. అందుచే కాఫ్లర్లు వారిద్దఱినీ వదలిరి. వారిద్దఉు పైగంబరులవారి యొద్దకు వచ్చిదారిలో జరిగిన విషయమును తెలిపిరి. అపుడు పైగంబరులవారు ''మీరు ఆడినమాటతప్పరాదు.మీరు యుద్ధములో పాలుపుచ్చుకొనవలదు. మాకు దేవునిసహాయమే చాలు''నని చెప్పిరి. చూచితిరా అట్టికష్టసమయములో కూడ ఆడినమాట తప్పరాదని పైగంబరులవారు సెలవిచ్చిరి.

యుద్ధము ప్రారంభము కాకమునుపు పైగంబరులవారు నమాజుచేసి భయభక్తులలో ''ఓ దేవా! విజయమును కూర్చినీ వాగ్దానము పూర్తిచేయుము. మాకు తోడుపడుము. ముసల్మానుల సైన్యము నశించినచో భూమిపై నిన్నారా

ధించువా రెవ్వరుండరు''. అనిపాల్గొన్నించిరి. హజ్రత్ అబూ బకరుగారు అదివిని 'దేవుడు తనవాగ్దానము పూర్తిచేయును'. అనివిన్నవించిరి, అపుడు ఫైగంబరులవారు ''సయుహ్-జమల్ జమ్-ఉవయువల్లూనద్-దుబరు. (కాఫ్లగ్గసైన్యము ఓడిపోవును. మఱియు వీఁపుచూపి పాఱిపోవును.) అని పఠించుచు తమ సైన్యమునకు సంతోషవార్త వినిపించిరి.

—: వర్షము కురియుట :—

ఫైగంబరులవారు నిలిచినప్రదేశము ఇసుకనేలగా నుండి కాళ్లు దిగఁబడుచుండెను. నీటివసతి కూడలేకుండెను. అందుచే ముసల్మానులు కొంత చింతించిరి. కాని ఫైగంబరులవారు 'దేవు నిసహాయము కలుగును, అనిధైర్యము చెప్పిరి. ఖురైషులసైన్య మున్నప్రదేశము ఇసుకలేక గట్టినేలగా నుండెను. వారికి నీటివ సతి కూడనుండెను. అల్లుండ దేవునియనుగ్రహమువలన ఎప్పుడు వర్షము పడనిచోటున గొప్పవర్షము కురిసెను. ముసల్మానులు మహాసంతోషములో దేవునికి కృతజ్ఞత చెల్లించి పల్లములో కట్ట లుకట్టి నీళ్లను ఆపుకొనిరి. ముసల్మానులున్నఇసుకనేల వర్షముచే గట్టిపడి నడచుటకు సౌకర్యము కలిగెను. ఖురైషులున్నచోటు బురదగానయి కాళ్ళు జాఱుచుండెను. వర్షముచే ఖురైషులకు ఇబ్బంది కలిగెను.

—: యుద్ధారంభము. :—

తుదకు రెండుసైన్యములును సమీపించెను. ఖురైషుల పక్షము నుండి ఉత్బా, వలీదు, షైబా అనుముగ్గురు నాయకులు యుద్ధరంగములో దుమికి యుద్ధమనకై ముసల్మానులను పిలిచిరి. వారిలో పోటీగ అన్సారులలో ఔఫు, మఆజు, అబ్దుల్లాహ్ బిన్

రవాహా అనువారు వచ్చిరి. వారిపేరులను వంశములను గూర్చి ఉత్సాహ అడిగెను. వారు మదీనావారలగు అన్సారులని తెలిసి "మీరు మాజోడువారు కారు. మీతో మాకు పనిలేదు. మక్కా వారలగు మాంవశస్థులు మాకు సరియైనపోటి. కావున వారు రావలెనని' చెప్పెను. అపుడు ప్రైగంబరులవారు మువ్వురిని తిరిగి రమ్మని చెప్పి హజ్రత్ హమ్జా, అలీ, ఉబైదా అనుమువ్వురిని పంపిరి. వారుపోయి యుద్ధమాడిరి. హజ్రత్ అలీచే వలీదును హజ్రత్ హంజాచే ఉత్సాహయును వధింపఁబడిరి. ప్రైబాచే ఉబైదాగారు దెబ్బతిని పడిపోయిరి. తక్షణమే హజ్రత్ అలీ, ప్రైబాను మార్కొని వధించి హజ్రత్ ఉబైదాను తమభుజములపై నెత్తికొని ప్రైగంబరులవారి సమ్ముఖమునకు తీసికొని వచ్చిరి. తుదకు వారు ఆగాయముచే మరణించిరి. దానితరువాత సయీదుబిన్ ఆసు కుమారుడు ఉబైదాఅనువాఁడు ఖురైషులసైన్యము నుండి యుద్ధరంగములోనికి వచ్చెను. వాని శరీరమంతయు కవచముతో నిండి ఒకకన్ను మాత్రము కనఁబడుచుండెను. హజ్రత్ జుబైరుగారు వానిని మార్కొనుటకై వచ్చి బల్లెముతో గుఱి పెట్టి కనఁబడుచున్న కంటిలోపొడిచిరి. ఆదెబ్బతోనే యాసు ష్టుఁడు నేలఁగూలిచచ్చెను. ఆవిధప పోటీయుద్ధము ముగిసి రెండు సైన్యములునుబక్కపెట్టున మార్కొనెను. కాఫర్లు తమసైన్యబలముపై నాధారపడి యుద్ధమాడుచుండిరి. కాని ప్రైగంబరుల వారు దేవునిప్రార్థించుచు ఆతనిసహాయము కోరుచుండిరి.

—: అబూజెహలు వధింపఁబడుట :—

అబూజెహలు ముసల్మానులను హింసించుటయందు చాలప్రఖ్యాతి గాంచియుండెను. అందుచే వాని వధింతుమని 'మఆజు'

'మడూజు' అను అన్నారులైన యిద్దఱు అన్నదమ్ములు శపథము గావించి యుండిరి. యుద్ధరంగములో వానిగుర్తింపలేక హజ్ రత్ అబ్దుల్ రహ్మానుతో రహస్యముగా వాని చూపుడని అడిగిరి. వారు అబూజెహలును చూపింపఁగా వారిద్దఱును పోయి వాని పైఁబడి వానివధించిరి. అబూజెహలు నేలపైఁబడిపోయెను. అ పుడతనికుమారుఁడగు 'ఇక్రమా' వెనుకనుండివచ్చి 'మఆజు' భుజ ముపైకొట్టెను. ఆదెబ్బచే వారి ఒకచెయ్యి లెగి యూగులాడు చుండెను. తిరిగి 'మఆజు' ఇక్రిమాను వెంబడించెను. కానిఅతఁడు తప్పించుకొనిపోయెను. 'మఆజు' యొక్కచెయ్యి యూగులాడు చుండినను వారు యుద్ధము చేయుచుండిరి. కాని యాచేతివలన యుద్ధములో కష్టముగానుండెను. కావున దానిపైఱికివేసి తిరిగి యుద్ధము చేయసాగిరి.

—: ముసల్మానుల విజయము :—

అట్లూ ఖురైషుల నాయకులగు ఉత్బా, అబూజెహలు మొదలైనవారు హతులైనందున ఖురైషుల సైన్యము ధైర్యము విడనాడి పరుగెత్తుచు ఆయుధములు పాఱవేసెను. అప్పుడు ముస ల్మానులు ఖురైషులను పట్టిబంధింపసాగిరి. తుదకు దేవుని సహా యము వలన ముసల్మానులకు యుద్ధములో విజయము కలిగెను. ఆయుద్ధమందు ముసల్మానుల పక్షమున దేవదూతలుకూడ దేవు నాజ్ఞచే తోడుపడిరి. ఖురైషులలో 70 మంది హతులైరి. అనే కులకు గాయములు తగిలెను. 70 మంది ఖురైషులయుద్ధవీరులు పట్టువడిరి. ముసల్మానులలో 14 మంది మాత్రము స్వర్గలోకము చేరిరి. వారిలో 6 మంది ముహాజిర్లు 8 మంది అన్సారులు.

—: ఖైదీలను విడుచుట :—

పట్టువడిన డెబ్బదిమంది ఖురైషుఖైదీలలో పైగంబరుల

వారిపినతండ్రియగు అబ్బాసును, పైగంబరులవారి అల్లుడగు అబుల్ ఆసును హజ్రత్ అలీతమ్ముడగు అఖీలును ఉండిరి. యుద్ధరంగమందు వధింపబడిన ఖురైషులను ఒక పెద్దగుంతలో పూడ్చిరి. యుద్ధము ముగిసిన పిదప మూడు దినములవఱకు నచట నే యుండితరువాత ఖైదీలను తీసికొని పైగంబరులవారు మదీనాపురమునకు వచ్చిచేరిరి. ఖైదీలను సౌఖ్యముగానుంచుటకై ఆజ్ఞాపించి తమశిష్యులకు నొప్పగించిరి. శిష్యులు తాము ఖర్జూర పుపండ్లు తిని తమయొద్దనున్న ఖైదీలకు అన్నమిచ్చుచు వస్త్రములు లేనివారికి వస్త్రములిచ్చుచు చాల సౌఖ్యము గలుగఁ జేసిరి. పైగంబరులవారు ఖైదీల విషయమున నేమిచేయవలెనని తనుశిష్యులతో నాలోచించిరి. హజ్రత్ అబూబకరుగారు 'ఖైదీలనుండి ఫిదియాధనము పుచ్చుకొని విడుదల గావింపవలెను. అందఱు మనబంధువులేగదా!' అని విన్నవించిరి. హజ్రత్ ఉమరుగారు 'అట్లవలదు. ఖైదీలు ఇస్లామ్‌నకు విరోధులు. వారిని విడువకూడదు. వధింపవలె'నని ఆలోచనచెప్పిరి. కాని పైగంబరులవారు హజ్రత్ అబూబకరుగారు చెప్పిన సలహా సమ్మతించిరి. భాగ్యవంతులుగానున్న ఖైదీలనుండి నాలుగువేలు దిర్హాములు (1000 రూపాయలు) ఫిదియా (బదులు) గా పుచ్చుకొని విడిచిపెట్టిరి. నిఱుపేదలుగా నుండి వ్రాయనుతెలిసిన ఖైదీలలో నొక్కొక్కఁడు పదుగురు మనల్నాను బాలురకువ్రాయను నేర్పింపవలెను. దానిపిదప విడుదల కావింపఁబడును అని తీర్మానింపఁబడెను. అక్షరజ్ఞానము లేని బీదఖైదీలను ఉచితముగానే విడుదల గావించిరి.

పైగంబరులవారి అల్లుడగు అబుల్ఆసు యొద్దబదులిచ్చు

టకు ధనములేకుండెను. అతడు మక్కాలోనుండిన తన భార్య యగు బీబీఖైనబు (పైగంబరులవారి కుమార్తె)నకు దానిగూర్చి తెలిపెను. అపుడామె తనతల్లియగు బీబీఖదీజాగారు వివాహ కాలమందిచ్చిన విలువైనహారమును తనభర్తవిడుదలకైపంపెను. ఆ హారమును పైగంబరులవారు చూచిబీబీఖదీజాగారినిజ్ఞాపికిఁ దెచ్చుకొని కన్నీరువిడిచిరి. పైగంబరులవారు తమశిష్యులతో 'మీరు సమ్మతించినచో బీబీఖైనబునకు నామెతల్లియొసంగిన జ్ఞాపకార్థముగానున్న హారమును తిరిగి యిచ్చివేయుఁడు' అని చెప్పిరి. అపుడు శిష్యులందఱు దానికి సమ్మతించి యాహారము తిరిగి బీబీఖైనబునకుపంపివేసి,అబుల్ఆసును విడిచిపెట్టిరి. అబుల్ ఆసు మక్కాపురమునకు వచ్చి బీబీఖైనబును పైగంబరులవారిం టికి మదీనాపురమునకు నంపివేసెను. ఇంతవఱకు అబుల్ ఆసు ఇస్లామ్‌లోచేరకుండెను. తుదకు స్వయముగానే ఇస్లాముబలంబిం చెను. పైగంబరులవారట్లు ఫిదియా (బదులు) పుచ్చుకొని ఖైదీల ను విడుదలచేసేరికదా! దానిగూర్చి దేవునాజ్ఞ లేకుండెను. పూర్వ యుద్ధపద్ధతినిబట్టి అట్లు వారుచేసిరి. కావున దేవుఁడు దానిగూర్చి మందలించి ఫిదియా (బదులు)పుచ్చుకొనవచ్చునని తెలిపెను. దేవునితెలివైనందునపైగంబరులవారును శిష్యులును సంతసించిరి. బదరుయుద్ధమును గూర్చిఖురానెషరీఫులో'అన్ఫాలు'సూరాలో వివరముగా నున్నది.

—: గజ్వా సరియ్యా :—

పైగంబరులవారు తనశిష్యులతోఁగూడిచేసిన ప్రయాణములో యుద్ధముసంభవించినను, సంభవింపకపోయినను దానిని 'గజ్వా' అనుదురు. పైగంబరులవారు లేక శిష్యులు మాత్రమే

యుద్ధముకొఱకు పయనమైనచో దానిని 'సరియ్యా' అనుదురు. గజ్వాలు 27 సంభవించినవి. వానిలో 9 గజ్వాలలో మాత్రము యుద్ధము సంభవించినది. ఆ తొమ్మిదింటిలో బదరు యుద్ధము మొదటిది. దానిగూర్చి వ్రాసియున్నాము. మిగిలిన ధర్మయుద్ధములుఒహుదు, అహజాబు, బనూఖురైజా, బనుల్‌ముస్తలఖ్, ఖైబరు, మక్కావిజయము, హునైను, తాయెఫులనునవి. వానిగూర్చి ముందు వ్రాయుదుము. సరియ్యాలు 35 సంభవించినవి. వానిలో చాలవఱకు ఇస్లాం ప్రచారమునకై వెళ్లిన రాయబారములు. వానిలో యుద్ధముసంభవించలేదు. బదరు యుద్ధమునకు పూర్వము పైగంబరులవారు, ఉద్దాను, బవాతు, అషీరా, సఫ్వాను అనుచోటులకుఁబోయి కొన్నిచోటుల నొడంబడికలు గావించి తిరిగి మదీనాపురమునకు వచ్చిరి. ఆప్రయాణములో నెట్టికలహములుగాని యుద్ధములుగాని ఖురైషులతోసంభవించలేదు. పైగంబరులవారు బదరు యుద్ధమునకు పూర్వము ఉబైబిన్‌హర్సును, హజ్‌రత్‌హమ్జాను, సాదుబిన్‌అబీవఖాసునుఅబ్దుల్లాబిన్‌జహషును పలుచోట్లకు నాయకులుగాఁజేసి పంపిరి. వారిలోఅబ్దుల్లాబిన్‌జహషువారు పోయిన (సిరియ్యా) యాత్రనుగూర్చి వివరముగా వ్రాసియున్నాము. మిగిలిన సరియ్యాయాత్రలలో ఖురైషులతో నెట్టికలహములు గాని యుద్ధములుగానిసంభవించలేదు.

—: బీబీరుఖయ్యామరణము —

బీబీరుఖయ్యా హజ్‌రత్ పైగంబరులవారి రెండవ కుమార్తె. మక్కాపురములో నున్నపుడే ఆమె,హజ్‌రత్ ఉస్మానుగనీని వివాహమాడి యుండెను. బీబీరుఖయ్యాగారుతమభర్తతోఁగూడి అబిసీనియాకు పోయియుండిరి. పైగంబరులవారు

ముక్కా-పట్టణమునుండి మదీనాపట్టణమునకు వచ్చినవిదప బీబీ రుఖయ్యాగారు అబిసీనియా నుండివచ్చి మదీనాచేరిరి. పైగంబరులవారు బదరుయుద్ధమునకుపోవుసమయమున బీబీరుఖయ్యాగారు జబ్బుపడియుండిరి. వారిచికిత్సకొఱకు ఉస్మానుగనీ, ఉసామాగార్లు మదీనాలో నుండిరి. బదరుయుద్ధములో విజయము గలిగినవార్త మదీనాపట్టణమునకు జైదుబిన్‌హారిన్ చే పైగంబరుల వారంపిరి. జైదుగారు మదీనాపురము ప్రవేశించునప్పటికి బీబీరుఖయ్యాగారు మరణించియుండఁగా నందఱువారిని సమాధిగావించి తిరిగి వచ్చుచుండిరి. వారిమరణవార్తయు విజయవార్తయు నొకేసమయమందు మదీనావారు వినుట తటస్థించెను.

—: ఉమైరు ఇస్లామ్‌లో చేరుట :—

బదరుయుద్ధములో ఖురైషులకు నపజయము గలిగెనను వార్త మక్కాపురము చేఱఁగా నెవ్వరు నేడ్వఁగూడదు అను ప్రకటన కావింపఁబడెను. అందఱు రోషమునకు లొంగి రోదన చేయకుండిరి. కాని వారిహృదయములు దుఃఖములో నుండియుండెను. ఒకదినము సఫవాను అను ఖురైషుఁడును, ఉమైరుబిన్ వహబును ఏకాంతమున బదరులో గలిగిన పరాజయమును గూర్చిచింతించుచుండిరి. సఫవాను 'మేము మానములేని బ్రతుకు బ్రతికి ఫలమేమని?' అనిచెప్పెను. ఉమైరు విని నీవు చెప్పునది నిజము. అప్పుచింత మఱియుభార్యపిల్లల జీవనచింత లేకుండినచో నిపుడే మదీనాపురముచేరి ముహమ్మదును వధించి వత్తునుగదా! అనిచెప్పఁగా సఫవాను 'నీవు దానిచింత చేయకుము. నేను నీ యప్పు తీర్చెదను. మఱియు నేను బ్రతికియున్నంతవఱకు నీ భార్యబిడ్డలను పోషించు భారమునాది' అని పలికెను. ఉమైరు

తత్క్షణమే గృహమునకుపోయి ఖడ్గమును విషపునీళ్లలోముంచి మదీనా పురమునకు పయనమాయెను. కొద్దిదినములకు మదీనా పురము చేరెను. హజ్‌రత్ ఉమర్‌గారు ఉమైరును ఖడ్గము ధరించియుండఁగజూచి అనుమానపడి వానిని పట్టుకొని పైగంబరులవారియొద్దకుఁ దీసికొనివచ్చిరి. పైగంబరులవారు 'ఓయి ఉమరు! అతని వదలిపెట్టుము' అనిచెప్పుచు 'ఓయిఉమైరు! నీవెందులకు వచ్చితివిచెప్పుమని' అడిగిరి. ఉమైరు 'కుమారుని విడిపించుటకు వచ్చితిని' అనిబదులిచ్చెను. 'అటులైన ఖడ్గమెందులకు ధరించియున్నావు?' అని పైగంబరులవారడగిరి. ఉమైరు 'మాఖడ్గములు బదరురంగములో నీకేమి నష్టము గలిగించినవి?' అని చెప్పెను. పైగంబరులవారు 'నిజము చెప్పుము' అని అడిగిరి. ఉమైరు తిరిగిముందు చెప్పినమాటయే పలికెను. అపుడు పైగంబరులవారు ఏమినీవును సఫ్వానును ఏకాంతమునఁగూర్చుండి నన్ను వధించుటకు నాలోచనలుచేయలేదా? సఫ్వాను నీయప్పను తీర్చుటకును నీభార్యబిడ్డలను పోషించుటకు నొప్పుకొనలేదా? నీవు నన్ను వధించుటకై శపథము చేసి మదీనా చేరితివిగదా!' అని వారిరహస్యముతెలిపిరి. ఉమైరు 'ఓ మహానుభావా! మీరు నిజముగా దేవునిప్రవక్తలే. లేనిచో నేనును సఫ్వానును రహస్యముగా మాటలాడిన విషయము మూఁడవవానికిఁ దెలియదే! నేనెట్లు మిమ్ము తిరస్కరింపఁగలను' అనివిన్నవించి ఇస్లామ్‌లో చేరెను. పైగంబరులవారు ఉమైరునకు ఇస్లామ్ విషయములు నేర్పించుటకై తమశిష్యులను నియమించిరి. ఉమైరుగారు ఇస్లామ్ విషయములునేర్చుకొని తిరిగిమక్కాపట్టణముచేరి ఇస్లామ్‌నుగూర్చి బోధించుటకు ప్రారంభించిరి. వారి బోధనచే పెక్కురు ముసల్మా

యిలైరి. ఉమైరు మక్కానుండి మదీనాకు పోయిన పిదప సఫవాను ఖురైషులయెదుట 'ముహమ్మద్ శీఘ్రముగానే వధింపబడు' నని ప్రజ్ఞలు కొట్టుచుండెను. కాని పైగంబరులవారి వధకు బదులుగా ఉమైరు ముసల్మానుడైనవార్తవిని సఫవానును ఖురైషులను దుఃఖసముద్రములో మునిగిరి.

—: అబూసుఫ్యాను మదీనాపై దండెత్తుట :—

బదరుయుద్ధములో అబూజెహల్ ఉత్సాహ మొదలైన ఖురైషు సర్దారులచచ్చినంచున అబూసుఫ్యాను ఖురైషులకు సర్దారుగా నుండెను. బదరుయుద్ధమునకు ప్రతీకారము చేయు నంతవఱకు స్నానముచేయను. తలదువ్వను. అనుశపథము అబూసుఫ్యాను చేసి 200 మంది యుద్ధవీరులను తీసికొని మదీనాపై దాడివెడలెను. మదీనాలోనున్న యూదులు పైగంబరుల వారితో జేసియున్న ఒడంబడికకు విరుద్ధముగా ఖురైషులకు తోడుపడుదురను విషయము అబూసుఫ్యానుకుం దెలిసి రాత్రిచీకటియందు రహస్యముగా మొట్టమొదట 'హుయిన్ అఖ్తబ్' అనుయూదునొద్దకు పోయెను. కానియూయూదుడు అబూసుఫ్యానుకొఱకు నింటితలుపుకూడతెఱవలేదు. అచటనుండి అబూసుఫ్యాను బనూనజీరు యూదుల సర్దారుడగు సలామబిన్ముషిమ్ యొద్దకుపోయెను. వాడు మహాగౌరవములో నెదురువచ్చి పిలిచికొనిపోయి మేలైనభోజనములుపెట్టి సారాయిత్రాగించి ఆతిథ్యమునలిపి మదీనాలోనిరహస్యములు దెలిపెను. అబూసుఫ్యానుతెల్లవాఱుసరికి మదీనానుండి మూడుమైళ్లదూరమున నుండిన అరీజుఅనుచోటున కొన్నిగృహములను గడ్డివాములను గాల్చిసాదుబిన్అమ్రుఅను అన్సారినివధించి తానుచేసినశపథము

పూర్తియాయెనని తలంచి తిరిగిమక్కా-పురమునకు ప్రయాణ మాయెను. ఆవిషయము పైగంబరులవారికిఁ దెలిసి అబూసు ఫ్యానును పట్టుటకై వెంబడించిరి. కాని అతఁడు తప్పించికొని పోయెను. పోవునపుడు అబూసుఫ్యాను లొందరపాటులో తన సైన్యము యొద్దనున్న సత్తూ అనుపిండిమూటలను భారము తగ్గుటకై పడవేయించెను. అవి ముసల్మానులకు చిక్కినవి. అరబ్బీలో (సత్తూ) పిండిని సవీఖుఅనుదురు. అందుచే దానిని గజ్వాయే సవీఖు అనుదురు.

—: యూదుల కుట్రలు :—

బదరు యుద్ధములో ముసల్మానులకు విజయము గలిగినందున యూదులు సహింపలేక వారు చేసియున్న యొడంబడికకు వ్యతిరేకముగా కుట్రలు సలుపుచుండిరి. యూదులలో బైనఖా, నజీరు, ఖురైజా అను మూఁడువంశములవారు ప్రబలియుండిరి. వారిలో బైనఖా యూదులు యుద్ధములోచాల నేర్పు గలిగినవారు. ఎల్లప్పుడు వారియొద్ద యుద్ధసాధనములుండును. దానిచే వారికి గర్వము కూడనుండెను. వారు కమసాలి మొద లైన వృత్తులు చేయువారు. ఒక దినము ముసల్మానులలో నొక అన్సారీస్త్రీ యొక కమసలి యూదుని యంగడిలో నగ చేయించుటకై కూర్చుండియుండెను. ఆమెముఖముపై బుర్ఖా యుండెను. పశుప్రాయులైన యూదులు ఆమెముఖమును చూచుటకై ప్రయత్నించిరి. కాని ఆమె చూపలేదు. అపుడొక యూదుఁడు ఆమెవెనుక నుండి యామెవస్త్రమును వీఁపుపై కట్టెను. ఆమె లేవఁగా నామె మానమును యూదులు చూచి పరిహసించిరి. అమెయాఅవమానముచే రోదన పెట్టెను. అచ్చట ఒకముస

ల్మాను నిలిచి దుష్టులైనయూదులు కావించిన అవమానమును చూచి సహింపలేక ఖడ్గముదూసి అవమానించినయూదుని వధించెను. అపుడు యూదులందఱు ఆముసల్మానునిపైఁబడి అతని వధించిరి. ఆవిషయము పైగంబరులవారికిఁ దెలిసి క్రైనఖాయూదుల వద్దకు పోయి వారిని సేకరించి "మీరుభయభక్తులు గలిగియుండుఁడు. దేవునికి భయపడుఁడు. బదరులో ఖురైషులకుఁ గలిగినగతి మీకు కూడఁ గలుగకుండునట్లు చూడుఁడు" అని బుద్ధి చెప్పిరి. అదివిని క్రైనఖాయూదులు "మక్కావారు యుద్ధము తెలియనివారు. వారిని జయించితినని పొరపాటు పడకుము. మేమట్లు కాము. మాలో యుద్ధము చేసిన మాసంగతి తెలియనగు"నని ధిక్కరించి మాట్లాడి చేసియున్న ఒడంబడికను త్రెంపివేసిరి. అందుచే పైగంబరులవారు విధిలేక యూదులకోటను ముట్టడించిరి. క్రైనఖాయూదులు కోటతలుపులు వేసికొని పదియేనుదినముల వఱకు లోపలనే యుండిరి. తుదకు యూదులు భయపడి పైగంబరులవారెట్లు తీర్మానింతురో అట్లు సమ్మతింతునని వార్తనంపిరి. పైగంబరులవారు "యూదులు మదీనాకోటను విడిచి సిరియాదేశములోనున్న అజురాతు ప్రదేశమునకు పోవలసినది" అని తీర్మానించిరి. దానిప్రకారము యూదులు తమ కోటను విడిచి అజురాతునకు వెడలిపోయిరి.

—: బీబీఫాతిమాగారి వివాహము. :—

హిజ్రీ రెండవయేఁట బదరుయుద్ధము ముగిసినపిదప పైగంబరులవారికుమార్తెయగు బీబీఫాతిమాగారికిని హజ్రత్ అలీగారికిని వివాహమాయెను. అపుడు బీబీఫాతిమాగారు 15 సంవత్సరములవయస్సు గలిగియుండిరి. హజ్రత్ అలీగారికి 21

సంవత్సరముల వయస్సుండెను. హిజ్రత్ అలీగారుస్వయముగా పైగంబరులవారితో బీబీఫాతిమా గారి వివాహమును గూర్చి విన్నవించిరి. పైగంబరులవారు బీబీఫాతిమాతో దానిగూర్చి ప్రశ్నింపగా బీబీఫాతిమాగారు యంగీకారసూచకముగా ఊర కుండిరి. అపుడు పైగంబరులవారొక సభగావించి వివాహము గావించిరి.

—: ఉపవాసధర్మము :—

హిజ్రీరెండవయేటరంజానుపూర్తి నెలదినములుఉపవాసము (రోజా)లుండవలెనని విధింపబడెను. ఉపవాసదినములు పూర్తి యైన పిదప రమ్‌జానుపండుగ చేయవలెననియు నమాజుకొఱకు 'ఈదుగా' అను మసీదులో అందఱు కూడి నమాజు సలుపవలె ననియు విధింపబడెను. ఆయేఁడే రమ్‌జాను ఖుత్బాపండుగ నాఁడు 'సదఖేఫితరు' అనుదానము బీదలకు నొసంగవలెననియు నియమింపబడెను.

ఇంతవఱకు హిజ్రీరెండవయేట సంభవించిన విషయము లను గూర్చి వ్రాసితిమి. ఇఁకహిజ్రీ మూఁడవ సంవత్సరము జరి గిన విషయములను వ్రాయుదుము.

హిజ్రీ మూఁడవ సంవత్సరము

—: కాబుబిన్ అష్రిఫునివధ :—

కాబుబిన్‌అష్రిఫు అనునతఁడు యూదులలో గొప్ప కవి. కవిత్వమునకు తోడు అతనియొద్ద ధనము కూడసుండెను. అతఁడు మదీనాలో నుండు యూదులపండితులకు వేతనములిచ్చు చుండెను. అందుచే పండితులేమి పామరులేమి అతని మాటకు లోఁబడియుండిరి. అతఁడు అరేబియాలో నున్న యూదులంద

ఱకి పెద్దగా నుండెను. పైగంబరులవారు మదీనాకు వచ్చినప్పటి నుండి అతఁడు వారియందు ద్వేషముగలిగియుండెను. బదరు యుద్ధములో మక్కా-ఖురైషులకు నపజయము గలిగెనని అతనికి మనస్తాపము కలిగి మక్కా-పురమునకుఁ బోయి బదరులో వధింపఁబడినవారిని గూర్చి కవిత్వము చెప్పి 'ముసల్మానులపై పగ దీర్చుకొనవలసినది' అని ఖురైషులను పురికొల్పెను. అట్లు మక్కా-ఖురైషులను పైగంబరులవారిపైకి విరుద్ధముగ పురికొల్పి తిరిగి మదీనాపురమునకువచ్చి పైగంబరులవారిని ముసల్మానులను దూషించుచు కవిత్వము చెప్పెను. మఱియు నొకదినము పైగంబరువారికి కాబు విందు చేసెను. పైగంబరులవారు విందుకొఱకు పోయిరి. కాబు పైగంబరులవారిని వధించుటకై కొందఱని నియమించియుండెను. అతఁడు పన్నినకుట్ర దేవుఁడు పైగంబరులవారికిఁ దెలుపఁగా నచటి నుండి మరలివచ్చిరి. అట్లు దుష్టుఁడైనకాబు పైగంబరులవారియందును ముసల్మానుల యందును ద్వేషము కలిగి యుద్ధమునకై కుట్రలు సలుపుచు దేశములోనున్న శాంతమును భంగపఱచుచుండెను. అందుచే అతనిని వధించుట ముసల్మానులకు ధర్మమైయుండెను. దాని కొఱకు ముహమ్మదుబిన్ ముస్లిమా కొందఱుముసల్మానులలోఁ గూడి కాబుమూఁదుని యొద్దకుపోయి వాని బయటికి పిలిచి యతనితో నిట్లు సంభాషించిరి. 'ఓయికాబు! మేము ముహమ్మద్ వారిని మదీనాపురమునకు రప్పించి వారికి తోడుపడుటచే ధనవంతులందఱు మావిరోధులైనారు. అప్పుచిక్కుటలేదు. నీవు ధనవంతుఁడవు. తాకట్టు(గిర్వీ)గా నేదైన నుంచి యప్పుదీయవలెనని నీయొద్దకు వచ్చితిమి' అని చెప్పఁగా కాబుయూదుఁడు

''అటులైన మీభార్యలను కుదువపెట్టుడు'' అని చెప్పెను. చూచితిరా! పశుప్రాయుడైన కాబుయూదుని గుణము లెంత హీనదశలో నున్నవి. అదివిని ''నీవుచాల సౌందర్యవంతుడవు. నీయొద్ద మాస్త్రీలను కుదువపెట్టలేము'' అని బదులుచెప్పిరి. అ పుడు కాబు 'మీబిడ్డలనుకుదువ పెట్టుడు'అని చెప్పెను. ''అట్లు చేయలేము. అప్పుకొఱకు బిడ్డలను కుదువపెట్టినామను అపకీర్తి భరింపలేము. మాఖుడ్డములు తాకట్టుగా బెట్టెదము'' అని బదులు చెప్పిరి. అటులైన రాత్రివేళ రమ్మని కాబు చెప్పెను. వాడు చెప్పిన ప్రకారము ముహమ్మదుబిన్‌మస్లిమా మఱియు అబూనా యిలా కాబు ఒద్దకు పోఁగా వాడు గృహమునుండి బయటికి వచ్చెను. వారిద్దఱు మాట్లాడుచు కాబును పట్టుకొని వధించి తమగృహమునకు వచ్చిచేరిరి. అట్లుకాబుబిన్ అషర్ఫు వలన ముసల్మానులకు కలుగుచుండిన బాధ తప్పెను.

గత్ఫాను గజ్వా.

—: దానూరు ఇస్లామ్‌లో చేరుట.

దానూరుబిన్‌హారిసు అనునాయకుడు హిజ్రీమూడవ యేట అరబ్బులలో 'బనీసాలబా' 'బనీముహారిబ్' అను రెండు కుటుంబముల నుండి 540 మందియుద్ధవీరులను దీసికొని మదీనాపై దాడివెడలి దోచుటకైవచ్చుచుండెను. అదిపై గంబరులవారికిఁ దెలిసి దానూరును మార్కొనుటకై మదీనానుండి వెడలిరి. ఆ విషయము దానూరు తెలిసికొని భీతిల్లి పాఱిపోవుచు కొండల లో దాగుకొనెను. పైవవిధిగా నపుడు వర్షము కురిసెను. పై గంబరులవారిసైన్యము తడిసిపోయిన దుస్తులు తీసియెండఁ బెట్టెను. పైగంబరులవారు కూడ తమదుస్తులను ఒక చెట్టునకు

తగిలించి విశ్రాంతి కొఱకు చెట్టునీడను పరుండిరి. దాసూరు, పైగంబరులవారు ఒంటరిగా పరుండుట చూచి యిదే మంచి సమయమని తలచి పైగంబరులవారిని వధించుటకై వచ్చెను. వాడు పైగంబరురివాని సమీపించి ఖడ్గము దూసి 'ఓయి! ముహమ్మదు నాచేతినుండి నిన్నెవరు రక్షింపగలరు? అని పలుకగా ''అల్లాహ్ రక్షించునని'' పైగంబరులవారు చెప్పిరి. అది విని దాసూరు వణకసాగెను. మఱియు వానిచేతిలోని ఖడ్గము నేలపై పడిపోయెను, పైగంబరులవారు ఖడ్గము నెత్తికొని ''ఓయిదాసూరు! నాచేతినుండి నిన్నెవరు రక్షింపగలరు అని అడుగగా ఎవరునులేరు'' అనివణకుచు చెప్పెను. అది విని దయాసముద్రులైన పైగంబరులవారు ''భయపడకుము. నిన్ను క్షమించితిని'' అని చెప్పగా తక్షణమే దాసూరు పైగంబరుల వారి దయాగుణమునకు లొంగి ఇస్లామ్‌లో చేరెను. దాసూరు తన కుటుంబములవారికిని ఇస్లామ్‌ను గూర్చి బోధింపగా వారందఱును ఇస్లామ్‌లో చేరిరి. చూచితిరా! వధింపవచ్చిన దాసూరు పైగంబరులవారి సుగుణములకు లోబడి యిస్లామ్‌బోధకుడై మరలెను. —: నజ్రాను గమ్యం :—

బనీసలీము అనుకుటుంబమువారు మదీనాపై దాడివెడల వలెనని కుటిలసలుపుచు నొకచోట చేరిరి. పైగంబరులవారికది తెలిసి 300 మంది శిష్యులను తీసికొని మదీనా నుండి వెడలి నజ్రాను అనుప్రదేశము చేరిరి. పైగంబరులవారు వచ్చుచున్నారను విషయము బనీసలీమువారికిఁ దెలిసి మరలి తమ గ్రామము చేరిరి.. అందుచే పైగంబరులవారును నజ్రానునుండి మరలి తమ గ్రామము చేరిరి. ఆప్రయాణమునందు యుద్ధము సంభవింపలేదు.

—: ఒహుదు యుద్ధము :—

ఒహుదు అనుకొండ మదీనాపురమునకు దక్షిణదిక్కున రెండుమూడుమైళ్ల దూరమున నున్నది. అచట హిజ్రీమూడవయేట షవ్వాలునెలలో ఘోరయుద్ధము మక్కాఖురైషుల కును పైగంబరులవారికిని సంభవించెను. మొట్టమొదట పైగంబరులవారి సైన్యమునకు విజయము కలిగెను. కాని తుదకు బాణములు వేయు ముసల్మానులసైన్యము విజయము గలిగెనను సంతోషముచే తమస్థానమును వదలిపెట్టగా తిరిగి ఖురైషులు వెనుకటి భాగమునుండి నచ్చి ముసల్మానుల సైన్యము పైబడి ఘోరయుద్ధముగావించిరి. ఇకదానిగూర్చి వివరముగా వ్రాయుచుము. మక్కాఖురైషులు బదరు యుద్ధములో గలిగిన పరాజయమునకు ప్రతీకారము చేయవలెనని ప్రయత్నించుచుండిరి. ఖురైషులు మక్కాపురమునకు చుట్టుపట్ల నున్న గ్రామములకుబోయి యుద్ధమున్నకై సైన్యము గూర్చిరి. బదరు యుద్ధకాలమున సిరియాదేశమునుండిఆబూసుఫ్యానుదెచ్చిన వ్యాపారలాభమును యుద్ధమునకై ఖర్చు చేయవలెనని తీర్మానించిరి. అరబ్బులలో కవులుయుద్ధమునందు తమకవిత్వముచే యుద్ధవీరులను పురికొల్పుచుండిరి. దానికొఱకు సైన్యమువెంటకవులుకూడనుండిరి. స్త్రీలు కూడ తమతమ బంధువులను పురికొల్పుటకై సైన్యము వెంటనుండిరి. ఆస్త్రీలలో అబూసుఫ్యాను భార్యయగు హిందకూడనుండెను. అట్లు ఖురైషులు ముసల్మానులను వధించి నాశము చేయవలెనని మూడునాలుగు వేల సైన్యముతో దాడివెడలిరి. అబూసుఫ్యాను సేనానాయకుడుగానుండెను. ఖురైషులయత్నమును గూర్చి పైగంబరులవారి పినతండ్రియగు అబ్బాసుగారు

మక్కానుండి పైగంబరులవారికి కబురు నంపిరి. పైగంబరులవారికి ఖురైషుల విషయము తెలిసి యిద్దఱు శిష్యులను ఖురైషుల విషయము తెలిసికొని వచ్చుటకై పంపిరి. వారిద్దఱు పోయి ఖురైషులు మదీనా సమీపించు చున్నారనువార్త దెలిపిరి. ఖురైషులు బుధవారమునాఁడు ఒహుదుకొండకు సమీపమున నిలిచిరి. పైగంబరులవారు శుక్రవారమునాఁడు నమాజుచేసినపిదప వేయిమంది శిష్యులతో ఖురైషులను మార్గొనుటకైమదీనా నుండి వెడలిరి. మధ్యలో వంచకుల నాయకుడగు అబ్దుల్లాఁబిక్ ఉబై అనువాఁడు తన మున్నూఱుమంది వంచకులను తీసికొని పైగంబరులవారిని విడిచిపెట్టి మదీనాపురమునకు పోయెను. ఆకుట్ర రహస్యముగా అబ్దుల్లాఁబిక్ సలాలును ఖురైషులును పన్నియుండిరి. కాని ముసల్మానులు అట్లుచేయలేదు. అపుడు ఎవరుభక్తులు ఎవరు ద్రోహులు అను విషయము తేటతెల్లమాయెను.

—: బాలురకు యుద్ధమునందలి యుత్సాహము. :—

ముసల్మానుల సైన్యములో కొందఱు బాలురుండిరి. వారికి యుద్ధమునకు తగిన వయస్సు లేనందున పైగంబరులవారు మదీనాకు పంపివేసిరి. పైగంబరులవారు రాఫేబిక్ ఖదీజును 'నీవు బాలుఁడవుగానున్నావు. మదీనాకు పోవచ్చును' అనిచెప్పఁగా నతఁడు యుద్ధమునందుత్సాహము కలిగి కాలిబ్రేళ్లపైనికి నిలిచి "నేనుయుద్ధము చేయఁగలను" అనిబదులు చెప్పఁగా నతనిని సైన్యములో చేరవచ్చునని సెలవిచ్చిరి. అదిచూచి సుమారు అనుబాలుఁడు "నేను కుస్తీలో రాఫేబిక్ ఖదీజును పడవేయుదును. కావున అతనికి సైన్యములో చేరుటకు సెలవిచ్చిన నాకుఁ గూడను, సెలవియ్యవలెను' అని పైగంబరుల వారితో విన్న

వించెను. దానిపిదప వారిద్దఱిమధ్య కుస్తీ జరుగఁగా రాఫేను సుమార్ పడఁగొట్టెను. అపుడు సుమార్ కూడ సైన్యములో చేర్చుకొనఁబడెను. చూచితిరా! వారికి యుద్ధము నందుఁగల యుత్సాహము.

—: యుద్ధరంగము. :—

పైగంబరులవారు ఒహుదుకొండను తమకు వెనుకపక్కగా నుండునట్లు చేసికొని నిలిచి సైన్యమొక్క జెండాను ముసియిబ్ బిన్ ఉమైరుగారి చేతికినొసంగిరి. కొండవెనుకటిదిక్కునుండి శత్రువులసైన్యము వచ్చుననుసందేహముచే బాణముల వేయు 50 మందిశిష్యులను కొండపై నియమించి విజయము కలిగినను, పరాజయము గలిగినను స్థానము వదల కూడదు అని పైగంబరులవారు ఆజ్ఞాపించిరి. హజ్రత్ అబ్దుల్లాబిన్ జుబైరుగారు బాణములు వేయుసైన్యమునకు నాయకులుగా నుండిరి. ఖురైషులు కూడ తమసైన్యమును యుద్ధరంగమందు సవరించి నిలిపి దానిజెండా తలహాచేతికి నిచ్చిరి. మొట్టమొదట 14 మంది ఖురైషులస్త్రీలు తమసైన్యమునకు రోషముపుట్టించుటకై 'మేము ఆకాశనక్షత్రముల కుమార్తెలము. (తివాసి) ఖాలీనులపై నడుచువారలము. మీరు ముందంజవేసి యుద్ధమాడినచో మిమ్ము కౌగిలించుకొందుము వెనుకంజవేసి యుద్ధమాడక పోయినచో మిమ్మువీడుదుము' అని పాడసాగిరి. దానిపిదప ఖురైషుల సైన్యము నుండి జెండాపట్టిన తలహా వచ్చి "ఓముసల్మానులారా! మీలో నెవ్వరైన నన్ను మార్కొనువారు గలరా?' అనిపౌరుషముగాఁబలికెను. హజ్రత్ అలీగారు తత్క్షణమే యుద్ధరంగమునకు దుమికి "నేనున్నానని పలుకుచు ఖడ్గముతో తలహాను

ఒక దెబ్బతోనే వధించిరి. తలహా నేలగూలగానే యతనికుమారుడగు ఉస్మానుజెండా నెత్తికొనెను. అప్పుడు పైగంబరులవారి పినతండ్రియగు హాజ్‌రత్ హంజా వాని మార్కొని ఖడ్గముతో నొకదెబ్బవేయగా వానినడుమువఱకు లెగిపోయెను. అంత రెండుసైన్యములు కలిసియుద్ధము చేయసాగెను. హాజ్‌రత్ హంజా హాజ్‌రత్ అలీ హాజ్‌రత్ అబూదజానా ఖురైషుల సైన్యమును నేలగూల్చుచుపోవుచుండిరి.

—: హంజాగారు స్వర్గలోకమునకేరుట. :—

వహాషీఅను హబషీబానిస హాజ్‌రత్ హంజాను వధించవలెనని ఒకతాతిచాటున దాగియుండె. వాడు జుబైరుబిన్ ముతియిమ్ యొక్క దాసుడు. బదరుయుద్ధములో జుబైరుపిన తండ్రిని హాజ్‌రత్ హంజాగారు వధించియుండిరి. అందుచే జుబైరు వహాషీబానిసతో హంజాను వధించినచో దాస్యమునుండి విడిచిపెట్టెదనని మాట యిచ్చియుండెను. హాజ్‌రత్ హంజా ఖురైషులసైన్యమును చీల్చుచుపోవుచువహాషీ దాగియున్న చోటుకు సమీపింపగానే మఱుగు నుండివాడు చిన్నబల్లెముతో గుఱిపెట్టి హాజ్‌రత్ హంజాపై వైచెను. ఆబల్లెము హాజ్‌రత్ హంజా నాభిలోఁ దగిలివీపువఱకు దూసికొని పోయెను. హాజ్‌రత్ హంజాగారు వహాషీనివధించుటకు యత్నించిరి. కాని నేలపై పడిపోయి ప్రాణము విడిచి స్వర్గలోకమునేరిరి.

—: ఘోరయుద్ధము :—

ముసల్మానుల సైన్యము తక్కువగానున్నప్పటికిని మహాశౌర్యముతో యుద్ధమాడుచు ఖురైషులసైన్యమును తఱుమసాగెను. ఖురైషుల పెద్దనాయకులు వధింపఁబడిరి. ఖురైషులసైన్య

కు చెల్లాచెదరై పాఱిపోవసాగెను. ముసల్మానులు ఖుర్రేషులు పాఱిపోవుట చూచి కొల్లసొమ్మును కూర్చుటకు మొదలుపెట్టిరి. కొండపైనున్న ముసల్మానులు విజయము గలిగెనన్న సంతోష ముచే కొల్లసొమ్మును సేకరించుటకై తమస్థానమును విడిచిపెట్టిరి. అబ్దుల్లాఇబ్‌ జుబైరువారినడ్డగించెను. కానికొందఱుతప్పలందఱు తమస్థానము విడిచివేసిరి. అది చూచి ఖుర్రేషులపక్షమునన్నున్న ఖాలిదుబ్‌ వలీదు పాఱిపోవుచున్న ఖుర్రేషులను సేకరించుకొని కొండవెనుకటివైపు నుండివచ్చి ముసల్మానులపై బడి ఘోర యుద్ధము గావించెను. కొండపైనున్న కొందఱు ముసల్మానులు ఖుర్రేషులను మార్కొని స్వర్గలోకము చేరిరి. దానిపిదప ఖాలిదుబ్‌ వలీదు కొల్లసొమ్మును సేకరించుచున్న ముసల్మానులపై అకస్మాత్తుగావచ్చి వధింపసాగెను. ముసల్మానులు తొందరపాటుతో మార్కొనిరి. కాని దొమ్మిలో తమవారిని శత్రువులను గుర్తింపలేక కొందఱు ముసల్మానులు ముసల్మానులచేతనే వధింపబడిరి. అట్లు యుద్ధము జరుగుసమయములో పైగంబరులవారు వధింపబడిరి అను వదంతి పుట్టెను. ముసల్మానులు ఆవదంతి విని ధైర్యముపోడి చెల్లాచెదరైపోయిరి. ముసల్మానులు ప్రాణము లకుదెగి ధైర్యముతోయుద్ధముచేయుచు పైగంబరులవారినివెదకు చుండిరి. కొందఱుముసల్మానులు పైగంబరులవారు వధింపబడి నారను వదంతి విని మేము యుద్ధముచేసియేమి ఫ్రయోజన మని చింతలోమునిగి కూర్చుండిరి. ఇబ్నెనజరుగారు వారిని చూచి పైగంబరులవారే వధింపబడినపిదప మనము బ్రతికిలాభమేమి? లెండు అనిపురికొల్పి శత్రువులను మార్కొని 80 గాయములు తగిలి తుదకు స్వర్గలోకముచేరిరి. ముసల్మానులు పైగంబరుల

వారిని వెదకుచుండిరి. కాబుబిన్ మాలికు పైగంబరులవారిని గుర్తించి పైగంబరులవారు సజీవులుగా నున్నారని ముసల్మానులకుఁ దెలిపెను. అదివిని ముసల్మానులందఱు పైగంబరులవారున్న ప్రదేశమునకూడిరి. అది ఖురైషులుచూచి పైగంబరులవారిపై బాణములు విసరసాగిరి. అబ్దుల్లాఁబిన్ ఖుమయ్యా అను ఖురైషు వీరుఁడుసైన్యమును చీల్చుచువచ్చి పైగంబరులవారిని సమీపించిముఖముపై ఖడ్గముతోఁ గొట్టెను. ఆదెబ్బచే పైగంబరుల వారి శిరస్త్రాణము యొక్కకడియములు తలలోనూఁకి ముఖము నెత్తురుతో నిండిపోయెను. పైగంబరులవారిపై నలుప్రక్కల నుండి ఖురైషులు బాణములు ఖడ్గములు వైచుచుండిరి. ముసల్మానులు పైగంబరులవారి చుట్టుక్రమ్ముకొని యాబాణములను ఖడ్గములను అడ్డగించుచు స్వర్గలోకము చేరుచుండిరి. హజ్రత్ అబూదజానాగారు తమరొమ్మును డాలుగాపైగంబరులవారి వైపు చేసి శత్రువులబాణములను పైగంబరులవారికి తగులుకుండ నాపుచుండిరి. ఆసమయమునందే యొకదుష్టుని రాతిదెబ్బచే పైగంబరులవారిపల్లు విఱిగిపోయి పెదవులకుగాయము తగిలి నెత్తురు కాఁజొచ్చెను. ఆసమయమందు సాదుబిన్ వఖాసుగారు మహా శౌర్యముతో దుష్టులపై బాణవర్షములు కురిపించిరి. రెండు మూఁడు ధనుస్సులుకూడ విఱిగిపోయెను. అట్లు ఘోరయుద్ధమందు ముసల్మానులు స్థిరముగానిలిచి పైగంబరులవారితోఁ గూడికొండపై నెక్కినిలచిరి. ఆవైపు శత్రువులు వచ్చుటకు యత్నించిరి కాని ముసల్మానులు వారిపై రాళ్లువిసరిరి. అంచుచే ఖురైషులు రాలేకపోయిరి. ఆఘోరయుద్ధమందు 70 మంది ముసల్మానుల శూరులు స్వర్గలోకము పొందిరి. ఖురైషులు ముసల్మానుల

శవములను కూరిమిగా ముక్కు-చెవులను కాళ్లుచేతులను కోసి కడుపులను-చీల్చి యంగహీనులఁ గావించిరి. అబూసుఫియ్యానును భార్యయగు హిందహజ్ రత్ హంజాగారి కడుపును చీల్చి గుండెకాయను దీసి నమలి మ్రింగలేక యుమ్మివేసెను. దుష్టులు హజ్ రత్ హంజాను క్రూరముగా నంగహీనునిగాఁ జేసిరి. ఆనవాలు పట్టుటకు కూడ వీలులేకుండెను.

పైగంబరులవారు వధింపఁ బడినవదంతి మదీనాపురము చేరఁగానే ముసల్మానులు దుఃఖములో మదీనానుండి పరుగెత్తుకొని వచ్చి పైగంబరులవారున్నచోటున చేరి శాంతించిరి. బీబీ ఫాతిమాగారు వచ్చి పైగంబరులవారి ముఖము నుండి నెత్తురు కాఱుట చూచి తుడువసాగిరి. హజ్ రత్ అలీగారు డాలుతో నీళ్లు తీసికొని వచ్చుచుండిరి. బీబీఫాతిమాగారు పైగంబరులవారి ముఖము నుండి నెత్తురు కడుగుచుండిరి. కాని నెత్తురు నిలువక కాఱుచునే యుండెను. అపుడు బీబీఫాతిమాగారు చిఱుచాఁపను కాల్చి దానిని గాయముపై కట్టగా నెత్తురు నిలిచిపోయెను.

ఒకపుడు యుద్ధసమయములో గాయముతగిలిన వారికి బీబీఆయిషాగారును, ఉమ్మెసులైమాగారును నీళ్ళ్రాగనిచ్చుచుండిరి. (అప్పటివఱకు గోపాధర్మము విధింపఁబడకుండెను.) హజ్ రత్ హంజాగారి చెల్లెలగు బీబీసఫియ్యాగారు ముసల్మానులకు పరాజయము గలిగెనను వార్తవిని మదీనానుండి వెడలి ఒకపుడయొద్దకు వచ్చిరి. పైగంబరులవారు హజ్ రత్ హమ్జాగారి శవమును బీబీసఫియ్యాగారికి చూపవలదనిచెప్పిరి. ఆసంగతి బీబీసఫియ్యాగారు విని "నేనునాయన్నగారి విషయము వినియు

న్నాను. దుష్టులు వారినిఅంగహీనులుగాఁ జేసినారు. కానిఅదిట్టి దేవునిమార్గమందు సంభవించెను. కావున అదియొకదృష్టి మేనా? నేను నాయన్నగారిశవము దర్శింతు' నని పైగంబరులవారితో చెప్పిరి. అపుడు పైగంబరులవారు శవమును చూడవచ్చునని సెలవిచ్చిరి. బీబీసఫియ్యాగారు పోయి చూచి సహించి తమ యన్నగారికొఱకు దేవునిని ప్రార్థించిరి.

—: అబూసుఫ్యాను సంభాషణ :—

ఖురైషుల నాయకుడగు అబూసుఫ్యాను బహుదుకొండకెదురుగానున్న తిప్పపై నెక్కి 'అచ్చట ముహమ్మదున్నాఁడా'? అనికేక వేసెను. 'దానికి బదులియ్యకూడదు' అని శిష్యులతో పైగంబరులవారు చెప్పిరి. మరల 'అబూబకరున్నాఁడా? అని అబూసుఫ్యానుకేక వేసెను. 'జవాబియ్యకూడ' దని పైగంబరులవారు శిష్యులతో చెప్పిరి. మూఁడవతూరి 'ఉమరున్నాఁడా?" అని కేక వేసెను. దానికి బదులు రానందున 'అందఱువధింపఁబడినారు" అని అబూసుఫ్యాను పలికెను. అదివిని హజ్రత్ ఉమరుగారు సహింపలేక 'ఓ దేవునిశత్రువుఁడా! ఇదిగో మేమందఱము సజీవులుగానున్నాము" అని పలికిరి. అపుడు అబూసుఫ్యాను 'ఓలుహుబల్ ఓహుబలు(విగ్రహము)నీవుఘనుఁడవగుము,' అనిచెప్పెను. ముసల్మానులు పైగంబరులవారి సెలవుచే 'అల్లాహుఆలా, వ అజల్" అల్లాహ్(దేవుఁడే) ఘనుఁడు. మఱియు సర్వాధికారి అనిచెప్పిరి. అపుడు 'లనల్ ఉజ్జావలా ఉజ్జాలకుమ్' మాయొద్ద ఉజ్జావిగ్రహమున్నది. మీయొద్దలేదు' అని అబూసుఫ్యాను పలికెను. అపుడు ముసల్మానులు 'అల్లాహుమాలానా వలా మాలాలకుమ్. దేవుఁడు మాప్రభువు; మీకెవఁడును ప్రభువు

లేడు.' అని పలికిరి. అప్పుడు 'ఈయుద్ధము బదరుయుద్ధమువలెయొక్క ప్రతీకారము. రాబోవుపట మరల బదరు ప్రదేశములో కూడ వలెనని అబూసుఫ్యాను చెప్పెను. ముసల్మానులు 'సరే అల్లేకాని' మ్మని బదులుచెప్పిరి.

—: ఖురైషులు మరలట :—

పిదప ఖురైషులు మరలి మక్కాపురమునకు వెడలిరి. వారిసంగతిని దెలిసికొనుటకు హజ్రత్ అలీగారు పైగంబరుల వారిసెలవుగొని వెంబడించి ఖురైషులు మక్కాపురమునకు పోవుచున్నారనుసంగతి నిశ్చయమేయని మరలివచ్చి తెల్పిరి. దానిపిదప పైగంబరులవారు యుద్ధరంగమందు వధింపబడిన భక్తులశవములను ఒక్కొక్కసమాధిలో నిద్దఱిద్దఱినిగాఁ జేర్చి పూడ్చి మరలమదీనాపురమునకు వచ్చిచేరిరి. ఒహుదుయుద్ధము శనివారమునాఁడు జరిగెను. అబూసుఫ్యాను మక్కాపురమునకు పోవుచు మరలి వచ్చి ముసల్మానులను నాశము చేయవలెనని యుద్దేశించెను. ఆవిషయము పైగంబరులవారు దెలిసికొని రెండవదినము ఆదివారమునాఁడు మదీనానుండి 8 మైళ్లదూరమున నున్న హమ్రావుల్ అసద్ అనుప్రదేశమువఱకు పోయిరి. కాని అబూసుఫ్యాను భీతిల్లి తన సైన్యమును దీసికొని యుద్ధమాడక మక్కాపురమునకు పయనమాయెను. పైగంబరులవారచట బుధవారము వఱకు నిలిచి మదీనాపురమునకు వచ్చిరి.

ఒహుదుయుద్ధమును గూర్చి ఖురానెషరీఫులో ఆలె ఇమ్రాన్ అను సూరాలో వివరముగా నున్నది.

—: హసనుగారి జననము :—

హిజ్రీమూఁడవయేఁట బీబీఫాతిమాగారికి కుమారుఁడు

గలిగెను. ఆయనకు హసన్ అని పేరుపెట్టిరి. ఆయనే ఇమామ్ హసన్ గారు అనుదురు.

—: బీబీహఫ్సావివాహము :—

హిజ్రీమూడవయేట హజ్రత్ ఉమర్ కుమార్తెలగు బీబీహఫ్సాగారిని పైగంబరులవారు పెండ్లాడిరి.

—: బీబీజైనబు వివాహము :—

ఆయేటనే బీబీజైనబు (బిన్తెఖుజైమా)గారిని పైగంబరులవారు వివాహమాడిరి.

—: బీబీ ఉమ్మెకుల్సూము వివాహము :—

బదరుయుద్ధకాలమున పైగంబరులవారి కుమార్తె బీబీరుఖయ్యా (హజ్రత్ ఉస్మానుగారి భార్య) గారు మరణించియుండిరి. అందుచేహిజ్రీమూడవయేట పైగంబరులవారి కుమార్తెలగు బీబీఉమ్మెకుల్సూమును హజ్రత్ ఉస్మానుగారు వివాహమాడిరి. హజ్రత్ ఉస్మాను పైగంబరులవారి యిద్దఱుకుమార్తెలనుబకరి పిదప నొకరిని పెండ్లియాడినందుచే వారు జున్నూరైను(రెండుజ్యోతులు గలవారు) అనుబిరుదు పొందిరి.

హిజ్రీమూడవయేట సంభవించినవిషయములనుగూర్చి వ్రాసితిమి. ఇకనాలుగవయేట జరిగిన విషయములను గూర్చి వ్రాయుదుము.

హిజ్రీనాలుగవయేడు.

—: అరబ్బుల విరోధము :—

అరేబియాదేశములో నుండువంశములలో ఒకటిరెండు తప్ప మిగిలినవన్నియు ఇస్లామ్‌నకు శత్రువులైయుండెను. ఎందుకన ఆవంశములన్నియు విగ్రహములను పూజించునట్టివి.ఇస్లామ్

విగ్రహారాధనను తుదముట్టఁజేయునది. దానికిఁదోడుగ కాబా యాత్ర (హజ్) కొఱకు అరబ్బులు మక్కాపురమునకు వచ్చి నపుడు వారిని ఖురైషులు ఇస్లామ్‌నకు విరుద్ధముగ పురికొల్పు చుండిరి, బదరు యుద్ధములో ముసల్మానులకు విజయము గలిగి నందుచే అరబ్బులు ముసల్మానులపై దాడివెడలుటకు జంకుచుం డిరి. కాని ఒహుదుయుద్ధములో ముసల్మానులకు గలిగి నపరాజ యముచే జంకుచున్న అబుర్బల కుటుంబములు ధైర్యము గలిగి ముసల్మానులతో యుద్ధమాడుటకు యత్నింప సాగెను. అట్లు అరబ్బులు మదీనాపై దాడివెడలుటకు యత్నించుచుండుట పై గంబరులవారికిఁ దెలిసి అరబ్బులను మందలించుటకై తమ శిష్యు లను పంపుచుండిరి. పైగంబరులవారు పోక తమశిష్యులనే పంపి నచో దానిని సరియ్యా అనుదురు. హిజ్రీనాలుగవయేఁడు సరి య్యాలు పెక్కులుసంభవించినవి. ఇఁకవానిగూర్చి వ్రాయుదుము.

హిజ్రీనాలుగవయేఁట మొహఱ్ఱము నెలలో తులైహా, సల్మా అనువారు పైగంబరులవారితో యుద్ధముచేయుటకై సైన్యము కూర్చుకొనియున్నారు అనువిషయమును పైగంబరుల వారికిఁ దెలిసి వారిని మార్కొనుటకై 150 మంది ముసల్మాను లపై అబూసల్మాగారీని నాయకులుగాఁ జేసిపంపిరి. అబూస ల్మాగారు సైన్యమునుతీసికొని వచ్చుచున్నావార్తను తులైహా సల్మాల సైన్యము విని భీతిల్లి యుద్ధమాడకయే చెల్లాచెదరై పోయెను. అబూసల్మాగారు మరలి మదీనాపురమునకు వచ్చి చేరిరి.

మొహఱ్ఱము నెలలోనే ఖాలిదుకుమారుఁడగు సుఫ్యాను అనువాఁడు మదీనాపురముపై దాడివెడలవలెనని కుట్రలు చే

యుచుండెను. పైగంబరులవారి కదిలెలిసి వానిమార్కొనుటకై అబ్దుల్లాబిన్ ఉనైసుగారి నంపిరి. వారుపోయి యుక్తితో సుఫ్యానువధించి తిరిగిమదీనాపురము వచ్చిచేరిరి.అంతటితో సుఫ్యాను చేసియున్నకుట్ర అంతమొందెను.

రజీసరియ్యా.

—: దుష్టలద్రోహము. :—

హిజ్రీనాలుగవయేట సఫరునెలలో అజుల్ ఖారా కుటుంబములవారు పైగంబరులవారి సమ్ముఖమునకు వచ్చి "మాకుటుంబములవారు ఇస్లామ్‌లో చేరినారు. ఇస్లామ్‌ధర్మములను మాకునేర్పుటకై యెవరినైన పంపుడు" అని విన్నవించిరి. పైగంబరులవారు పదిమందిశిష్యులనుపంపిరి. వారిలో ఆసిముబిన్ సాబితుగారు నాయకులుగా నుండిరి. వారు రజీ అను ప్రదేశమును చేరిరి. అది అస్ఫానునకును, మక్కాకును మధ్యనున్నది. పిలుచుకొని పోవుచున్నవారు నమ్మకద్రోహము చేసి బనూలహియాను అనుకుటుంబములవారికి ముసల్మానులను వధించునట్లు సైగచేసిరి. 200 మంది అబూలహియానులు ముసల్మానులను వెంబడించిరి. వారిలో 100 మంది బాణములు వేయు యోధులుండిరి.

ముసల్మానులు వారి కుట్రను దెలిసికొని ఒకకొండపైనెక్కినిలిచిరి. కాఫర్లు "ఓముసల్మానులారా! మీరు దిగిరండు. వధింపము. అభయము నిచ్చుచున్నాము" అని చెప్పిరి. కాని ఆసిముగారు "నేను కాఫర్ల అభయము నమ్మను. మీశరణుచొరను" అని చెప్పి యుద్ధమాడిరి. ఆయుద్ధములో ముసల్మానులు 8 మంది స్వర్గలోకము చేరిరి. మక్కా ఖురైషులు ఆసి

మ్‌గారి మరణమును గూర్చి నిశ్చయించుటకుగాను ఆసిమ్‌గారి శవమునుండి మాంసపుకండను కోసికొని దెచ్చుటకై మనుష్యులనంపిరి. వారువచ్చిరి కాని దైవవిధిగా హజ్‌రత్ ఆసిమ్‌గారి శవమును తేనెటీగలు క్రమ్ముకొని రక్షించుటచే దుష్టులు సమీపింపలేక తిరిగి పోయిరి.

—: ఖుజైబును వధించుట. :—

హజ్‌రత్ ఖుజైబు జైదు దుష్టులమాటనమ్మి కొండనుండి దిగివచ్చిరి. కాని దుష్టులు నమ్మకద్రోహముచేసి బంధించి వారిని మక్కాపురమునకుఁ గొనిపోయి ఖురైషుల కమ్మివేసిరి. హజ్‌రత్ ఖుజైబును హారిసుకుమారులు కొనిరి. హజ్‌రత్ జైదును సఫ్వాను కొనెను. హజ్‌రత్ ఖుజైబును కొన్నిదినముల వఱకు హారిస్ కుమారులు తమ ఇంటిలో చెఱనుంచిరి. ఒకదినము ఇంటివారిబిడ్డ యాడుకొనుచు ఖుజైబుగారున్న చోటునకు వచ్చెను. ఖుజైబుగారు బిడ్డను తమ తొడపై గూర్చుండఁ బెట్టుకొనిరి. అచ్చట కత్తి పడియుండెను. ఆబిడ్డ తల్లి అదిచూచి భయపడసాగెను. ఖుజైబుగారు "ఏమి! నేను బిడ్డను వధింతునని తలంచి భీతిల్లుచున్నావా? మేమట్లు ద్రోహము చేయువారముకాము" అని ధైర్యము చెప్పిరి. చూచితిరా! శత్రువుల బిడ్డను గూర్చి వారు చూపిన కనికరము! హారిసు కుమారులు ఖుజైబుగారిని పురముబయట వధించుటకై తీసికొనిపోయిరి. దుష్టులు వధించులకు పూర్వము "నేను రెండు రకాతులు నమాజు చేయుదు" నని ఖుజైబుగారు అడిగిరి. దుష్టులు సెలవిచ్చిరి. హజ్‌రత్ ఖుజైబుగారు నమాజుముగించి యింకను ప్రార్థించుటకై మనస్సుండెను గాని "మీరు నేను

చావునకై భయపడి యాలస్యము చేయుచున్నానని తలం తురని శీఘ్రముగా నమాజుముగించితి'' నని పలికిరి. దాని పిదప ఖుబైబుగారువధింపఁబడిరి.

—: జైదు నువధించుట. :—

దుష్టులు హజ్రత్ జైదును వధించు సమయమున ఖురైషులనాయకులు కూడ చూచుటకై వచ్చియుండిరి. వారిలో అబూసుఫ్యాను కూడ నుండెను. వధించువాఁడువచ్చి ఖడ్గ ముపూని యున్నపుడు అబూసుఫ్యాను ''ఓయీ! జైదు! సత్యము పలుకుము. నీకు బదులుగా నిప్పుడు ముహమ్మదు వధింపఁబడినచో నీయదృష్టమని నీవు తలంతువుగదా! అని హజ్రత్ జైదును ప్రశ్నించెను. అపుడు హజ్రత్ జైదు ''దేవునిలోడు! నా ప్రాణము రక్షింపఁబడుటకై హజ్రత్ పైగంబరులవారి పాదములలో నొక ముల్లుఅయినను గ్రుచ్చు కొనుటకు నేను సహింపను''అనిచెప్పిరి. (చూచితిరా!ముసల్మానులకు పైగంబరులవారి యందున్న భక్తి!) పిదప హజ్రత్ జైదుగారు వధింపఁబడిరి.

బీరెమడూనా

—: ఆమిరు గావించిన హత్య :—

నఫరునెలలో ఆబూబరా అనువాఁడు పైగంబరులవారి సమ్ముఖమునకు వచ్చి 'నజ్దు' దేశములో ఇస్లామ్ ప్రచారమునకై కొందఱినిబంపుఁడని విన్నవించెను. పైగంబరులవారు 'నజ్దువారు ద్రోహముచేయుదురేమో అను సందేహముగలదు'' అనిచెప్పిరి. అబూబరా 'నేనువారికి అభయము నొసంగుదు' నని చెప్పెను. 70 మంది ముసల్మాను భక్తులను వారివెంట నంపిరి. వారిలో మున్జిరుబిన్ అమరుగారు నాయకులుగా నుండిరి.

వారు బీరెమఱూనా అను ప్రదేశమునకు పోయినిలిచి పైగంబరులవారి యుత్తరమును హరామబిక్ మల్హానుగారి చేతనిచ్చి ఆమిరుబిక్ తుఫైలు ఒద్దకు నంపిరి. ఆమిరుఒద్దకు హరాము గారు లేఖతీసికొని పోఁగా నతఁడు హరాముగారిని వధించెను. ఆమిరు చుట్టుపట్లనున్న రిఅల్ జక్వాను ఉసయ్యా అను కుటుంబములవారిని ముసల్మానులతో యుద్ధమాడుటకై పురికొల్పి గొప్పసైన్యముసేకరించుకొని బీరెమఱూనాయొద్ద ముసల్మాను భక్తులను మార్కొని ఘోరయుద్ధముగావించి ముసల్మానులను వధించెను. ముసల్మానులలో అమ్రబిక్ ఉమయ్యాగారిని మాత్రము పట్టుకొని వారితల వెండ్రుకలనుకోసి ఆమిరు వదలిపెట్టెను. వారుమరలి మదీనాపురమునకు వచ్చుచుండగ మార్గమందు ఆమిరు కుటుంబము వారిద్దఱు కనఁబడిరి. వారిద్దఱికి పైగంబరులవారు అభయమొసంగియుండిరి. అదిలెలియక అమ్రిబిన్ ఉమయ్యాగారు వారిద్దఱిని పగవారి పక్షమువారని తలంచి వధించిరి. దానిఁదపమదీనాపురముచేరి జరిగినవృత్తాంతమంతయు పైగంబరులవారికి విన్నవించిరి. ఆమిరు కావించిన ఆఘోరహత్య వినిన పైగంబరులవారికి మహోదుఃఖము కలిగి ద్రోహముచేసి ముసల్మానులను వధించినట్టి కుటుంబములను ఒకనెలవఱకునమాజులో శపించుచుండిరి. అమ్రబిన్ ఉమయ్యాగారు పొరపాటుగా వధించినవారి అపరాధమును పైగంబరులవారిప్పించిరి.

బనీనజీరు గజ్వా

—: యూదుల కుట్ర :—

అమ్రై ఉమయ్యాగారిచే పొరపాటుగా వధింపఁబడిన వారిద్దఱిహత్యకు ప్రతీకారముగా నియ్యఁబడు అపరాధపు

(దియత్) సొత్తును యూదులు కూడనియ్యవలసియుండెను. ఆ యూదులలో బనీనజీరు కుటుంబములవారి యొద్దకు పైగంబరుల వారు కొందఱు శిష్యులతో వెళ్ళి పోయియుండిరి. బనీనజీరు యూదులు పైగంబరులవారు పోయినపనికి సమ్మతించిరి. కాని రహస్యముగా పైగంబరులవారిని వధించుటకై కుట్రసలిపిరి. పైగంబరులవారు గోడక్రింద కూర్చుండియుండిరి. మిద్దెమీద నుండి యొక పెద్దబాణిని పైగంబరులవారితలపై వేయవలెనని యూదులందఱు నాలోచించి యొకయూదుని మిద్దెపైకెక్కించిరి. దేవుడు పైగంబరులవారికి యూదులుపన్నిన కుట్రను దెలిపెను. తక్షణమే పైగంబరు వారు బయటికి పోవువారివలె నటించి అచటినుండి లేచి మదీనాపురము చేరిరి. శిష్యులు పైగంబరులవారి రాక కెదురుచూచుచు పైగంబరులవారు వచ్చుటకు ఆలస్యమై నదేయని తలఁచి యచటినుండిలేచి పైగంబరులవారిని వెదకసాగిరి. తుదకు పైగంబరులవారు మదీనాకు పోయినారనితెలిసి శిష్యులుకూడ మదీనాకుపోయిరి. పైగంబరులవారు తమశిష్యులకు యూదులుచేసిన కుట్రనుగూర్చి తెలిపిరి. ఆకుట్రచే యూదులు చేసియున్న బడంబడిక రద్దాయెను. అందుచే పైగంబరులవారు యూదులకు పదిదినములవఱకు నాలోచించుటకై గడువిచ్చిరి. అంతలోవంచకుల నాయకుఁడైన అబ్దుల్లాబిన్ సలూలు 'మీరు భయపడవలదు. మీరుమునల్మానులతో యుద్ధమాడుఁడు. నేను మీకుసహాయముగా రెండువేల యుద్ధవీరుల సైన్యమునుదీసికొని వచ్చెదను. బనూఖురైజా యూదులుకూడ మీకు తోడుపడుదురు' అని రహస్యముగా బనీనజీరులకు కబురంపెను. ఆవంచకుని మాట నమ్మి బనీనజీరుయూదులు పైగంబరులవారిని యుద్ధము

నకైరవ్మని పిలిచిరి. పైగంబరులవారు యూదులను మార్కొనుటకైపోఁగా బనీనజీరుయూదులు కోటలోనికిపోయి తలుపులు మూసికొని పైగంబరులవారి సైన్యముపై బాళ్ళురువ్వుచు బాణములు వేయుచు యుద్ధముచేసిరి. వంచకులనాయకుఁడును బనూ ఖురైజాయూదులును బనీనజీరు వారికి సహాయము చేయలేదు. తుదకు బనినజీరుభీతిల్లి మేమిండ్లువిడిచి సిరియా (షామ్) దేశము నకుఁబోవుదుము. అని పైగంబరులవారికి కబురంపిరి. పైగంబరులవారు దానికిసమ్మతింపఁగా బనీనజీరువారు తమసొత్తులను ఒంటెలపై వేసికొని యుద్ధసాధనములను వదలి మేళమును వాయించుకొనుచు మదీనాపురమువిడిచిపోయిరి. యూదులలోకొందఱు నాయకులు ఖైబరుపోయిచేరిరి. అట్లు మదీనాపురమునకు సమీపమునసున్న యూదులవలని ఉపద్రవము శాంతించెను.

—: బదరు రెండవయుద్ధం :—

ఒహుదుయుద్ధము ముగిసినపిదప ఖురైషులనాయకుఁడు అబూసుఫ్యాను తిరిగి బదరుచోటున యుద్ధమునకై రావలసినదని ముసల్మానులతో చెప్పఁగా సరేయని ముసల్మాను లొప్పుకొనిరి. ఆవాగ్దానము పూర్తిచేయుటకై హిజ్రీనాలుగవయేఁట షాబాను నెలలో పైగంబరులవారు 1500 మంది శిష్యులతో బదరునకై పయనమైరి. ఆసైన్యముయొక్క జెండా హజ్రత్ అలీగారి చేతికిచ్చిరి. పైగంబరులవారు బదరుచేరి 8 దినములవఱకు ఖురైషుసైన్యమున కెదురుచూచిరి. కాని అబూసుఫ్యాను2000మంది సైన్యమును తీసికొని మక్కానుండి కొన్నిమైళ్లవఱకువచ్చి కఱువుకాలములో యుద్ధమాడకూడదను చాటుపెట్టుకొని భీతిల్లి,తన సైన్యమువారిని సమాధానపఱచి మరలిమక్కాపురము చేరెను.

పైగంబరులవారు తమ వాగ్దానమపూర్తిచేసి తిరిగిమదీనాపురము వచ్చిచేరిరి.

—: హుసైనుగారు జన్మించుట :—

నాలుగవయేట బీబీఫాతిమాగారికి రెండవకుమారులగు హజ్రత్ హుసైనుగారు జననమొందిరి.

—: అబ్దుల్లాః గారి మరణము :—

హజ్రత్ పైగంబరులవారి కుమార్తెలగు బీబీరుఖయ్యాగారి కుమారులగు అబ్దుల్లాఃగారు 6 సం॥ వయస్సులో హిజ్రీనాలుగవయేట మృతినొందిరి.

—: బీబీజైనబుగారు పరలోకముచేరుట :—

పైగంబరులవారి భార్యలగు బీబీజైనబు (బిన్తెఖుజైమాగారు హిజ్రీనాలుగవయేట కాలధర్మముచేసిరి. ఆయేట నే వారి వివాహమైయుండెను.

—: ఉమ్మెసల్మాగారి వివాహము. :—

నాలుగవయేట షవ్వాలు నెలలో వితంతువులుగానున్న బీబీఉమ్మెసల్మాగారిని పైగంబరులవారు వివాహమాడిరి.

—: హిబ్రూభాష :—

హిజ్రీనాలుగవయేట యూదులభాషయగు హిబ్రూను నేర్చుకొనుటకై జైదుబిన్‌సాబితును పైగంబరులవారాజ్ఞాపించిరి. జైదుగారు హిబ్రూభాషను 15 దినములలో చదువుటకును వ్రాయుటకు నేర్చుకొనిరి. దానిచే హిబ్రూభాషలో నుత్తరములు వ్రాయుటకు పైగంబరులవారికి సౌకర్యముకలిగెను. యూదులచే వ్రాయించవలెనన్న తారుమారు చేయుదురన్న సందేహము వారికుండెను.

—: వ్యభిచారశిక్ష :—

యూదుడొకడు ఒకయూదుస్త్రీతో వ్యభిచారముచేసెను. యూదులు పైగంబరులవారియొద్దకు తీర్మానమునకువచ్చిరి. ధర్మశాస్త్రప్రకారమే వ్యభిచారము చేసినవారిని రాళ్లతోకొట్టి చంపవలసియున్నది. ఆధర్మప్రకారమే పైగంబరులవారును తీర్మానము చేసిరి. దానిప్రకారమే హిజ్రీవనాలుగవయేట వ్యభిచారముచేసిన యాయిద్దఱుయూదులను రాళ్లతో కొట్టి చంపిరి.

—: సారాయి నిషేధము :—

సారాయి అన్ని దుర్గుణములకు మూలము. సర్వనాశమునకు కారణము. దానివలన అనేక దౌర్జన్యములు అన్యాయములు జరుగును. అట్టినష్టకరమైన మద్యమును గూర్చి త్యాగకూడదని హిజ్రీనాలుగవయేట దేవునాజ్ఞయాయెను. దానిగూర్చి ఖురానెషరీపులో నిషేధాజ్ఞ యున్నది. త్రాగువారికి శిక్షయున్నది.

—: బీబీజైనబుగారి వివాహము :—

జైదు బాల్యమందు శత్రుల్చేతిలోచిక్కి బానిసయై హజ్రత్ పైగంబరులవారిచే విడిపింపఁబడిన విషయముముందు వ్రాసియున్నాము. జైదును పైగంబరులవారు దత్తకుమారునిగా గ్రహించియుండిరి. జైదుకు యుక్తవయస్సురాఁగా పైగంబరులవారు తమమేనత్తకుమార్తెయగు బీబీజైనబును జైదునకిచ్చి పెండ్లి చేసియుండిరి. బీబీజైనబునకును జైదునకును సరిపడిలేదు. ఎల్లప్పుడు కలహము జరుగుచుండెను. తుదకు జైదువిసిగి బీబీజైనబునకు తల్లాఖు (విడియాకు) ఇచ్చివేసెను. బీబీజైనబు పైగంబరులవారి యాజ్ఞచే జైదును పెండ్లియాడి యుండెను. జైదు

విడిచిపెట్టినందున పైగంబరులవారే యామెను భరించవలసి యుండెను. పైగంబరులవారు బీబీజైనబు మనస్సును శాంతింపఁ జేయుటకై వివాహమాడుటకు పూనిరి. కాని దత్తుకుమారుని భార్యను అరబ్బులు కోడలుగా భావించుచు పెండ్లియాడుట తప్పుగా నెంచుచుండిరి. అందుచే పైగంబరులవారు తమదత్తుకు మారుని భార్యను పెండ్లియాడుడకు జంకుచుండిరి. దత్తుకుమా రుఁడు సొంత కుమారుఁడుగా. కాలేదు కావున దేవుఁడు అట్టి యాచారమును రద్దుచేయుటకై పైగంబరులవారు బీబీజైనబును పెండ్లియాడవలెనని సెలవిచ్చెను. దేవునాజ్ఞయైన పిదప ప్రజలకు జంకవలసిన విధి పైగంబరులవారికి లేదు. కావునపైగంబరుల వారు బీబీజైనబును వివాహమాడిరి. ఆ వివాహముచే లోకము లో దత్తుకుమారుని సొంతకుమారునిగా భావించుచున్న యాచా రము రద్దుపడెను. ఇస్లామ్ మతములో దత్తు కుమారుని సొంత కుమారునివలె నెట్టిహక్కులులేవు. అతఁడుకూడ పరాయివాని తో సమానమగును.

—: గోషాధర్మము :—

బీబీజైనబు గారి వివాహమైన పిదప పైగంబరులవారు తమశిష్యులకు విందుచేసిరి. విందుకు వచ్చిన వారు భుజించిన పిదప మాటలాడుచుండిరి. దానివలన పైగంబరులవారికి కష్టము గలిగెను. అప్పటివఱకు గోషాధర్మముకూడ లేకుండెను. పైగంబ రులవారువచ్చి మాట్లాడుచున్న వారిని పొండని చెప్పలేకుండిరి. ఆపుడు స్త్రీలు పరాయి పురుషులతో పర్దాచేయవలెనియు బయ టికి వెడలిన స్త్రీలు దుప్పటికప్పుకొని బుర్ఖావేసికొని వెడలవలె ననియు దేవునాజ్ఞయాయెను.

—: హిజ్రీ అయిదవ యేడు :—

మక్కా-ఖురైషులును యూదులును పన్నినకుట్రలచే మక్కానుండి మదీనావఱకు యుద్ధాగ్ని రగులుకొనెను. అరబ్బుల పరితికుటుంబమువారును మదీనాపై దాడివెడలి ముసల్మానులను నాశముచేయవలెనని యత్నింపసాగిరి.

హిజ్రీఅయిదవయేఁట రబీఉల్అవ్వల్ నెలలో దౌమతుల్ జన్దల్ అనుచోటున శత్రువులు గొప్పసైన్యము సేకరించుచున్నారు అనువార్త పైగంబరులవారికిఁ దెలిసి వేయిమంది శిష్యులలో పైగంబరులవారు మదీనానుండి వెడలిరి. వారువచ్చుచున్నాలు అనువార్త శత్రువులు విని భీతిల్లి చెల్లాచెదరై పాఱిపోయిరి. యుద్ధము సంభవించలేదు.

—: బనీముస్తలఖ్ లేక ముర్రైసీగజ్వా :—

ముస్తలఖ్‌కుటుంబమువారు మదీనాపై దాడివెడలవలెనని ముర్రైసీ అనుచోటున సైన్యమును కూర్చిరి. వారికి హారిసు బిన్ జిరాదు అనునతఁడు నాయకుఁడుగానుండెను. ఆ విషయము పైగంబరులవారికిఁ దెలిసి హిజ్రీ అయిదవయేఁట షాబానునెలలో మదీనానుండి వెడలిరి. ముర్రైసీ అనుచోటున యుద్ధము జరిగెను. ముస్తలఖ్‌వారు ఓడిపోయిరి. ఆయుద్ధములో శత్రువుపక్షమున 10 మంది వధింపఁబడిరి. 600 మంది పట్టువడిరి. 2 వేల ఒంటెలును 5 వేల మేఁకలును కొల్లసొమ్ము(గనీమత్)గా ముసల్మానులకు లభించెను. యుద్ధములో ఆకొల్లసొమ్మును ఆసించి వంచకులుకూడ ముసల్మానులతోకూడి యుద్ధమునకై వచ్చిరి. కాని లోలోపల శత్రువుల పక్షమున తోడుపడుచు అన్సారీలకు ముహాజిర్లకు నడుమద్వేషము కల్పించుటకు యత్నించుచుండిరి.

వంచకుల నాయకుఁడగు అబ్దుల్లాఁబిన్ సలూలు ఆసమయమందు అన్సారులను ముహాజిర్లకు విరుద్ధముగా పురికొల్పి కలహము కలుగునట్లుచేసెను. కాని పైగంబలులవారు దానిని అణఁచివేసి అబ్దుల్లాఁబిన్ సలూలు చేసిన కుట్రను అతనిని శిక్షింపక క్షమించిరి.

—: బీబీ జువైరియా వివాహము :—

ఆయుద్ధమున పట్టుపడిన ఖైదీలలో సేనాధిపతియగు హారిసు యొక్క కుమార్తె బీబీ జువైరియా కూడ నుండెను. ఆమెతండ్రి పైగంబరులవారి సన్నిధికివచ్చి 'నాకుమార్తెను వదలి పెట్టుఁడు' అని విన్నవించెను. అపుడు పైగంబరులవారు 'నీకుమార్తె తన యిష్టప్రకారము చేయవచ్చును' అనిచెప్పిరి. ఆమెతండ్రి పైగంబలులవారి సెలవును దెలిపెను. ఆమె 'నేను పైగంబరుల వారిని సేవించుటకిష్టపడుచున్నాను' అని బదులిచ్చెను. ఆమెయిష్టము పైగంబరులవారికిఁ దెలిసి యామెను పెండ్లియాడిరి. పైగంబరులవారు బీబీ జువైరియాను వివాహమాడిన విషయము ముసల్మానులకుఁ దెలిసి తమతమ భాగములలో బానిసలుగా వచ్చిన ఖైదీలనువదలిపెట్టిరి. దానివలన అందఱికి మహాసంతోషము గలిగెను.

—: బీబీఆయిషాగారిపై వంచకులు మోపిన అపనింద :—

పైగంబరులవారు మురైసీనుండి తిరిగి మదీనాకు పయనమైరి. ఒకరాత్రి యొకచోటున నిలిచిరి. బీబీ ఆయిషాగారు కాలకృత్యములకై సైన్యము నుండి కొంతదూరముపోయి తిరిగి తమచోటునకు వచ్చిరి. ఆమధ్యములో విలువైన హారము తెగి దారిలోపడిపోయెను. దానివెతకుటకైతిరిగి తాము కాలకృత్యములకై పోయియున్న చోటునకు పోయి వెతకుటలో చాల ఆల

స్యమాయెను. బీబీఆయిషాగారు తిరిగి వచ్చునంతలో సైన్యము పయనమైయుండెను. వారు దుఃఖించుచు కూర్చుండియుండి యటులే నిద్రపోయిరి. తెల్లవాఱునపుడు సఫ్వానుగారు అను ముసల్మానులు అచటినుండి పోవుచు బీబీఆయిషాగారిని గుర్తించి ఇన్నా-లిల్లాహి-వఇన్నా-ఇలైహి-రాజిఊన్ అనిచెప్పగా బీబీ ఆయిషాగారు నిద్రనుండి మేలుకొనిరి. సఫ్వానుగారు సైన్యమును వెంబడించుచు నేడైన వస్తువు సైన్యమువారు మఱచిపోయిన దాని నెత్తుకొని వచ్చువారు. కావునవారు బీబీఆయిషాగారు సైన్యమునుండి వీడిపోవుటను చూచి ఒంటెనునిలిపి కూర్చుండగ బెట్టగా బీబీఆయిషాగారు ఒంటె నెక్కిరి. సఫ్వానుగారు ఒంటె ముక్కుత్రాడు పట్టుకొని నడచుచు శీఘ్రముగా పోయి సైన్యములో చేరిరి. బీబీఆయిషాగారు ఆలస్యముగా వచ్చుటచూచి వంచకులను వారినాయకుడైన అబ్దుల్లాఇబ్ సలూలును పరమ పవిత్రురాలైన బీబీఆయిషాగారిపై అపనింద మోపిరి. వంచకులకు తోడుగ కొందఱుముసల్మాను భక్తులు కూడను ఆయపనిందనుసత్యమేయని తెలియక చెప్పుచుండిరి. ఆవిషయముపైగంబరులవారికిఁ దెలిసి చాలచింతించిరి. అదిబీబీఆయిషాగారికినొక నెలపిదప తెలిసి మహాదుఃఖముతో దేవుని ప్రార్థించుచుండిరి. ఆయపనిందచే బీబీఆయిషాగారికి నిద్రాహారములు లేకుండెను. ఒకదినము పైగంబరులవారు బీబీఆయిషాగారితో దానిగూర్చి సంభాషించుచుండఁగ దేవుఁడు బీబీఆయిషాగారి పవిత్రతను గూర్చిసందేశము (వహీ) పంపెను. అపనింద మోపిన వారికి 80 కొఱడాదెబ్బలు శిక్షగా కొట్టవలెనని ఆజ్ఞాపించెను. అట్లు బీబీ ఆయిషాగారి పవిత్రతను గూర్చి దేవుఁడు సాక్ష్యమిచ్చెను. వంచ

కులకే అవమానము లభించెను. అపనిందమోపిన వారికి దేవు నాజ్ఞ ప్రకారము శిక్ష విధింపబడెను. బీబీఆయిషాగారు దేవుని సాక్ష్యమువలన మిక్కిలి సంతోషించి దేవునికి కృతజ్ఞతలు చెల్లించిరి. బీబీఆయిషాగారి పవిత్రతను గూర్చి ఖురాన్‌షరీఫు యొక్క సూరయేనూరులో వివరముగానున్నది.

ఖన్దఖు (అగడ్త) యుద్ధము.

—: శత్రువులు దాడివెడలుట. :—

బనీనజీరులో కొందఱుయూదులు ఖైబరు అను యూదులపురమునకు పోయియుండిరి. వారిలో హుయీబిన్ అఖ్తబు, సలాముబిన్ అబిల్ హఖీఖ్ అనువారు ముఖ్యనాయకులు. వారు మక్కాపురమునకు బోయి ముసల్మానులను నాశము చేయవలెనని ఖురైషులను ప్రేరేపించిరి. ఖురైషులు ముందుగానే మదీనాపై దండెత్తవలెనని యుండిరి. యూదులు కూడలోడు పడుదురనువార్త వినినంతనే ఖురైషులకు చాల ఉత్సాహము గలిగెను. యూదులనాయకులు గత్ఫానుకుటుంబముల వారియొద్దకుపోయి వారికి ఖైబరురాబడిలో సగము నిచ్చెదమని యాసచూపిరి. గత్ఫానువంశమువారు కూడ మదీనాపై దాడివెడలుటకు సిద్ధమైరి. అట్లాయూదులు ఖురైషులు మొదలైన అరబ్బులకుటుంబములవారు ముసల్మానులను నాశము చేయవలెనని పదివేలసైన్యములో మదీనాపై దాడివెడలిరి.

—: అగడ్త త్రవ్వుట :—

ఆవిషయము ప్రైగంబరులనాకికి దెలిసి తనశిష్యులతో నాలోచించిరి. హజ్‌రత్ సల్మానెఫార్సీగారు "మదీనాపురము చుట్టు అగడ్తత్రవ్వి శత్రువులను మార్కొనవలెను. మనకును శత్రువుల సైన్యమునకును మధ్య అగడ్త యుండును. కావున

శత్రువులు మనల సమీపింపలేరు" అని సలహాచెప్పిరి. పైగంబరులవారు దానికి సమ్మతించిరి. మదీనా యొక్క మూడు పక్కల నుండి శత్రువులు వచ్చుటకు వీలులేకుండెను. ఒకదిక్కున శత్రువులు వచ్చుటకు వీలుండెను. ఆవైపునకే పైగంబరులవారు మూడువేలశిష్యులతో గూడి హిజ్రీ అయిదవయేట జూఖాదానెలలో అగడ్త త్రవ్వుటకు నారంభించిరి పదిపదిగజములు త్రవ్వుటకు పదిపదిమందిశిష్యులను నియమించిరి. ఆయగడ్త 5 గజములలోతుగా త్రవ్విరి. ఆయగడ్తను 20 దినములలో త్రవ్విరి. పైగంబరులవారును శిష్యులతో కలిసి పనిచేయుచు మట్టి నెత్తి వేయుచుండిరి. ఒకప్పుడు మూడుమూడుదినములు పస్తుండి కడుపునకు తాళ్లుకట్టికొని చాలశ్రమతో పనిచేయుచుండిరి. అగడ్త త్రవ్వునపుడు ఒకపెద్ద కఠినమైనబండ అడ్డు తగిలెను. శిష్యులు పగులగొట్టుటకు యత్నించిరి. కాని వారికి శక్యముగాకుండెను. అపుడు పైగంబరులవారు కుద్దాలము తీసికొని "బిస్మిల్లాహ్" అని యా తాతిని కొట్టగా నదిపగిలి యిసుకవలె నాయెను.

—: జాబిరుగారు విందుచేయుట :....

ఒకదినము పైగంబరులవారు పస్తుండుటచూచి జాబిరుబిన్ అబ్దుల్లాహ్‌గారు తమ గృహములో నిద్దఱి మగ్గురికి చాలునంత భోజనము వండి పైగంబరులవారిని విందునకు పిలిచిరి. పైగంబరులవారు తమశిష్యులను కూడ పిలుచుకొనిపోయి తమ చేతులారా ఆభోజనమును వడ్డించిరి. వారిమహిమచే మగ్గురికి చాలునంత భోజనమును వేయిమందిశిష్యులు భుజించి తృప్తి చెందిరి.

మఱొకదినము పిడికెడు ఖర్జూరపుపండ్లను పైగంబరు లవారి మహిమచే అగడ్త తవ్వుచున్న శిష్యులందఱును తృప్తి చెందునట్లు భుజించిరి.

—: యూదులు శత్రువులతో కలియుట :—

శత్రువులు 10 వేల శూరుల సైన్యముతో వచ్చి మదీనాపురమును ముట్టడించిరి. యూదుల నాయకుడు హుయిబిన్ అఖ్తబు బనూఖురైజా యూదుల యొద్దకు పోయి వారిని కూడ తనపక్షము చేసికొనెను. బనూఖురైజాయూదులు పైగంబరుల వారితో నొడంబడిక చేసి యుండిరి. యూదులు పైగంబరుల వారితో చేయుసిన్న యొడంబడికను త్రెంచి శత్రువుల పక్షము చేరి శత్రువులసైన్యమును బలపఱచిరి. ఆ విషయము పైగంబరు లవారికిఁ దెలిసి నిజము తెలిసికొనుటకై హుజ్రత్ సాదుబిన్ మఆజును సాదుబిన్ ఉబాదాను యూదుల యొద్దకు నంపిరి. వారి ద్దఱు బనీఖురైజాయూదుల యొద్దకు పోయివారు చేసియున్న ఒడంబడికను జ్ఞప్తికి తెప్పించిరి. వారు "మీకు మాతో పనిలేదు. మేము ముహమ్మద్ నెఱుంగము. ఒడంబడికను గూర్చి మాకు తెలియదు" అని ధిక్కరించి మాటలాడిరి. వారిద్దఱు మరలి వచ్చి యాసంగతి పైగంబరులవారికిఁ దెలిపిరి.

—: వంచకుల ద్రోహము :—

ముసల్మానులసైన్యములో వంచకులు కూడచేరి తుదకు మాగృహములలో నెవరును లేరు అను నెపముచే ముసల్మాను లను వీడిపోయిరి.

—: యుద్ధరంగము :—

శత్రువులు అగడ్తను దాటలేక ఱాళ్లుఱువ్వుచు బాణ

ములు వేయుచు యుద్ధమాడుచుండిరి. కాని దానిచే ప్రయో జనములేకుండెను. పెద్దపెద్ద ఖుారైషులశూరులు రోషముతోవెడ ల్పుతక్కువగా నున్నచోటు నుండి అగడ్తదాటి ముసల్మానులుండువైపునకు వచ్చి యుద్ధమునకై పిలిచిరి. వారిలో అమ్రిబిన్ అబ్దూదుఅనునతడు వేయిమందికి సమానమైన శూరుడు. ఆతడు ముసల్మానుల యెదుటనిలిచి 'మీలోనెవరైన నన్ను మార్కొనగలరా?" అని మూడు పర్యాయములు ప్రశ్నిం చెను. హజ్రత్ అలీగారు నేనున్నానని బదులు చెప్పిరి. పైగంబరులవారు తమచేతులార హజ్రత్ అలీగారి చేతికి ఖడ్గమిచ్చి తలపాగ కట్టి యంపిరి. అమ్రబిన్ అబ్దూదు గుఱ్ఱము నెక్కియుండెను. హజ్రత్ అలీ గుఱ్ఱము లేక భూమిపై నిలి చియుండెను. అమ్రిబిన్ అబ్దూదు దిగివచ్చి "నీవేనా నన్ను మార్కొను వాడవు?" అని నవ్వెను. హజ్రత్ అలీ "అవును నిన్ను మార్కొనుటకు వచ్చితిని" అని అనగా అమ్రబిన్ అబ్దూదు మహారోషముతో ఖడ్గము దూసి హజ్రత్ అలీగారి తలపైకొట్టెను. హజ్రత్ అలీగారు యాదెబ్బనుతమడాలుతో నాపిరి. కానిడాలుతెగి వారితలకు కొద్దిదెబ్బతగిలెను. ఆపుడు హ జ్రత్ అలీగారు తమఖడ్గముదూసి అమ్రబిన్ అబ్దూదును కొట్టిరి. వాడాదెబ్బచే నేలగూలెను. వానివెంట వచ్చిన యితర ఖుారై షులు మరలి పాఱిపోయిరి. వారిలో నౌఫలు అను ఖుారైషుడు పాఱిపోవుచు అగడ్తలో పడిపోయెను. ముసల్మానులు వానిపై బాణములు వేయసాగిరి. వాడు పైనుండి గొట్టుట మంచిది కాదు. అగడ్తలో దిగి మార్కొనుడు అనికేకవేసెను. అపుడు హజ్రత్ అలీగారు అగడ్తలోదిగి వానిని మార్కొని వధించిరి.

ఆదినము రెండుపక్షముల నుండి బాణముల వర్షము కురి యుచుండెను. నమాజు చేయుటకు కూడ వీలులేకుండి పైగంబ రులవారి నాలుగుప్రాంటల నమాజు సయమము తప్పిపోయెను.

—: బీబీసఫియ్యాగారి శౌర్యము :—

ముసల్మానుల స్త్రీలున్నకోట బనూఖురైజాయూదు లున్న చోటునకు సమీపముగా నుండెను. ముసల్మానులందఱు సత్సైన్యమును మార్కొనుటలో మునిఁగియున్నారని తలఁచి యూదులు ముసల్మానుల స్త్రీలున్న కోటను ముట్టడించిరి. ఒక యూదుఁడు కోటతలుపును సమీపించెను. పైగంబరుల వారి మేనత్తయగు బీబీసఫియ్యాగారు యూదుని చూచి కోటదిగి వచ్చి గుడారము యొక్కకొయ్య తీసికొని వానితలపై మోదగా వానితల రెండుభక్కలాయెను. వాని తలను కోసి కోట వెనుక విసరివేసిరి. అందుచే యూదులు కోటలోఁగూడ ముసల్మానుల సైన్యమున్నదని తలఁచి కోటను ముట్టడింపక వదలిపోయిరి.

—: తుపాకుగాలి. :—

ఖురైషుల సైన్యము మదీనాను ముట్టడించి చాల దిన ములాయెను. దానివలన ప్రయోజనము లేకపోయెను. తెచ్చిన యాహారసామగ్రి ముగిసిపోయెను. చలికాలమగుటచే ఖురై షుల సైన్యమును చలి చాల పీడించుచుండెను. దైవవిధిగానొక రాత్రి పెద్దగాలి వీచి ఖురైషుల పొవ్వులమోది కుండలు పొరలి పడి గుడారములన్నియు నేలఁగూలెను.

—: శత్రువులు మరలుట :—

దానివలన ఖురైషులు ధైర్యమును వీడిరి. దానికి తోడుగ బనీఖురైజాయూదులు ఖురైషులను నమ్మకూడదని

తలఁచి ఖుజైషులను వదలిరి. అప్పుడు ఖుజైషుల సేనాధిపతి యగు అబాసుఫ్యాను తినుసామగ్రి ముగిసినది. చలిబాధ తీవ్రముగా నున్నది. యూదులు మమ్ము విడిచి పెట్టినారు. కావున తిరిగి మక్కాపురమునకు పోవలసినదని దండూరా వేయించెను. తుదకు ఖుజైషుల సైన్యమును గత్ఫానువారి సైన్యమును ఒక నెలవఱకు మదీనాపురమును ముట్టడించి ముసల్మానులను ఓడించుటకు శక్యము గాదని తలఁచి తమ తమ పురములకు పయనమైపోయెను.

ఈయుద్ధములో ముసల్మానులకు ప్రాణనష్టము కాలేదు. కాని అన్సారులవంశములో బొసుకుటుంబమునకు పెద్దలుగా నున్న హుజ్‌రత్ సాదుబిన్‌ముఆజుగారికి శత్రువుల బాణము తగిలెను. తుదకు ఆగాయముతోనే వారు పరలోకము చెందిరి.

శత్రువులు మదీనాముట్టడి చాలించి మరలి పోయిన తరువాత సైగంబరులవారును వారిశిష్యులును యుద్ధభూమి విడిచి తమతమ గృహములకు వచ్చిరి.

హుజ్‌రత్ ముఆజుబిన్‌సాదుగారికి బాణము దెబ్బతగిలి యుండెను. వారిచికిత్స కొఱకు నుసీదుముంగిటిలో నొక గుడారము నియమింపఁబడెను. వారు ఆగుడారములో నుండిరి.

—: బనూఖుజైజా యూదులను మార్కొనుట :—

బనూఖుజైజాయూదులు మదీనాకు సమీపమున నివసించుచుండిరి. వారు శత్రువుల పక్షము చేరుమని ఒడంబడిక చేసియు ఖుజైషులతో కలిసి ముసల్మానులతో యుద్ధమాడిరి. ఆయుద్ధమునకు కారకుఁడైన 'హుయాబిన్‌అఖ్తబు' యూదుని తమవెంట యూదులు గొనివచ్చిరి. కావున ఆదోహులైన

యూదులను మందలింపవలసియుండెను. దానికొఱకు పైగంబరులవారు బనీఖురైజాయూదులను మార్కొనవలెనని తమ శిష్యులకు నాజ్ఞాపించిరి. అపుడే ముసల్మానులందఱు సిద్ధమై వెడలిరి. పైగంబరులవారు సైన్యముతో వచ్చుచున్నవార్త బనీఖురైజాయూదులకుఁ దెలిసి కోటతలుపులు మూసికొని యుద్ధమునకై సిద్ధమైరి. ముసల్మానులు యూదుల కోటను ముట్టడించిరి. ఆముట్టడి ఒక నెలవఱకు సాగెను. తుదకు యూదులే "సాదుబిన్‌మఆజు మమ్ములఁగూర్చి యెట్టి తీర్మానముచేయునో యొప్పు కొందుము." అని పైగంబరులవారికి వార్తనంపిరి. పైగంబరులవారు దానికి సమ్మతించిరి. సాదుబిన్‌మఆజు కుటుంబముల వారును ఖురైజాయూదులును పూర్వమునుండి స్నేహభావము గలిగియుండిరి. కాని హజ్‌రత్ సాదుగారు 'న్యాయముగా యూదుల ధర్మశాస్త్ర పరికారముగా యూదుల యుద్ధవీరులందఱు వధింపఁబడవలెను. వారి స్త్రీలను బిడ్డలను ఖైదీలుగాఁ జేయవలెను. వారిసొత్తుకొల్లసొమ్ము (గనీమతు) గా పంచిపెట్టవలెను' అని తీర్మానించిరి. యూదులుకూడ సాదుబిన్‌మఆజుగారు తీర్మానించినదానికి నొప్పుకొనిరి. ఆతీర్మానము పరికారము యూదుల యోధులు వధింపఁబడిరి. వారిబిడ్డలు స్త్రీలు ఖైదీలుగా జేయఁబడిరి. వారిసొత్తు ముసల్మానులకు పంచిపెట్టఁబడెను. అట్లు యూదుల ధర్మశాస్త్ర (తౌరాతు) పరికారము యూదులకుఁ బ్రకటనశించెను. వారిగ్రంథమగు పాతనిబంధన (తౌరాతు) లో ద్వితీయోపదేశ కాండము 20 వ అధ్యాయము 10 వ వచనమునుండి 14 వఱకు నిట్లు చెప్పఁబడియున్నది.

"యుద్ధముచేయుటకు మీరొకపురము మీదికి సమీపించు

నప్పుడు సమాధానము నిమిత్తము రాయబారమును పంపవలెను. సమాధానమని అదినీకుత్తరమిచ్చి గుమ్మములను తెఱచినయెడల దానిలోనున్న జనులందఱు నీకుపన్ను చెల్లించి నీదాసులగుదురు. అదిమొలో సమాధానపడక యుద్ధమే మంచిదని యెంచినయెడల దానిని ముట్టడివేయుఁడి. నీదేవుఁడైన యెహోవా దానినీచేతి కప్పగించునప్పుడు దాని లోనిమగవారి నందఱిని కత్తివాత హతము చేయవలెను. అయితే స్త్రీలను చిన్నవారిని పశువులను ఆపురములో నున్నది యావత్తును దానికొల్లసొమ్మంతటిని నీవు తీసికొనవచ్చును; నీదేవుఁడైన యెహోవా నీకిచ్చిన నీశత్రువుల కొల్లసొమ్మును నీవు అనుభవించుదువు".

హజ్రత్ సాదుబిక్ మఆజుగారు ఖుర్రెజాయూమల విషయము తీర్మానించినపిదప బాణము తగిలియున్న గాయము వలననే పరలోకము చెందిరి.

హిజ్రీ ఆఱవయేఁడు

—: అరబ్బులను మార్కొనుట. :—

హిజ్రీ ఆఱవయేఁడు ప్రారంభమున గత్ఫాను తెగవారును సాలబా అన్నారు కుటుంబములవారును మదీనాపై దాడివెడ లుటకు సైన్యము సేకరించుచున్నారని పైగంబరులవారికిఁదెలి యఁగానే వారు 400 మంది శిష్యులతో శత్రువులను మార్కొ-నుటకై పయనమై నఖ్లా అను ప్రదేశము చేరిరి. పైగంబరుల వారు వచ్చుచున్నవార్త తెలిసి శత్రువులసైన్యము పాఱిపోయి కొండలలో దాఁగుకొనెను. ఆసమయమందే నమాజు చేయు నపుడు ఆకస్మికముగా శత్రువులు పైఁబడుదురేమో అనుభయ ముచే సలాతెఖౌఫ్ (శత్రుభయమున్నపుడు చేయునమాజు)

ధర్మము విధింపఁబడెను. (దానితీరు వివరముగా ఫిఖా శాస్త్ర గ్రంథములో నున్నది.)

—: ప్రాణశత్రువును క్షమించుట. :—

ఆప్రయాణమందు ఒకదినము పైగంబరులవారు తమ ఖడ్గము చెట్టునకు వ్రేలాడఁగట్టి దానికిఁద పరుండియుండిరి. అపుడొక శత్రువు వచ్చి పైగంబరులవారు పరుండుట చూచి చెట్టులో నున్న ఖడ్గము దూసి వంధిచుటకు సిద్ధముగా నుండఁగా పైగంబరులవారు మేలుకొనిరి. ఖడ్గముదూసియున్న శత్రువు "నిన్నెవరు రక్షింపఁగలరు?" అని ప్రశ్నింపఁగా "దేవుఁడు రక్షించును" అని వారు బదులు చెప్పిరి. అది వినినంతనే యా శత్రువు వణఁకసాగెను. వానిచేతినుండు ఖడ్గము జాఱి నేలఁ బడెను. పైగంబరులవారు ఖడ్గము నెత్తుకొని "నిన్నెవరు రక్షింపఁగలరు?" అనియడుగఁగా "ఓమహానుభావా! నన్నురక్షింపుము" అని వేఁడుకొనెను. పైగంబరులవారు వానిని క్షమించి వదలిపెట్టఁగా అతఁడు ఇస్లామ్‌లో చేరి తన వంశము వారికి బోధించెను. వారుకూడ ముసల్మానులైరి. మఱల పైగంబరులవారు మదీనాపురము వచ్చిచేరిరి. ఆప్రయాణమునే జాతుర్‌రిఖా గజ్వా అనుదురు.

పైగంబరులవారు ఆఱువఁదేఁట మదీనాపురమునకు చుట్టుపట్లనున్న వంశములవారు కుట్రలు సలుపుచుండ వారిని మందలించుటకై తమశిష్యుల ననేకులను పంపిరి.

—: అబూరాఫే యూదునిహత్య :—

ఖుర్‌రైజాయుద్ధములో హుయీబిన్ అఖ్తబు అను యూదుల నాయకుఁడు వధింపఁబడగా వైబరుయూదులు అబూరా

ఫేసలాము అనుయూదుని తమనాయకునిగా నియమించుకొనిరి. వాఁడు ఖైబరునకు సమీపముననున్న గత్ఫానుకుటుంబము మొద లైనవారిని మదీనాపురముపై దాడివెడలుటకై పురికొల్పుచు వారికి ధనసహాయము చేయుచు గొప్పసైన్యము కూర్చెను. పైగంబరులవారికి వాని కుట్రతెలిసి ఆఱవయేఁట రమ్జాను నెలలో అబ్దుల్లాఁబిన్ అతీకుగారితో కొందఱిని తోడుచేసి ఖైబరున కంపిరి. అబ్దుల్లాఁబిన్ అతీకుగారు ఖైబరుచేరి రాత్రియందు అబూరాఫేయూదుఁడు పరుండియుండఁగ వానిని వధించి మదీనాపురము వచ్చిచేరిరి.

—: అసీరు యూదునికుట్ర :—

యూదులు సలాము పిదప అసీరు అను యూదుని నాయకునిగాఁ జేసికొనిరి. ఆతఁడు కూడ తనపూర్వికులవలె ముసల్మానులను నాశముచేయవలెనని వూని ఖైబరుచుట్టు పల్లనున్న గ్రామములకుఁబోయి మదీనాపురముపై దాడివెడల వలెనని గొప్పసైన్యము కూర్చుచుండెను. ఆవిషయముపైగంబరులవారికిఁ దెలిసి నిజము దెలిసికొనుటకై అబ్దుల్లాఁబిన్ రవాహాగారితో నిద్దఱినితోడుచేసియంపిరి. వారు ఖైబరునకుఁబోయి అసీరుతోఁ గలిసి మాటలాడి అతఁడు చేయుచున్నకుట్రనుదెలిసికొని వచ్చి పైగంబరులవారికిఁ దెలిపిరి. అపుడు పైగంబరులవారు అబ్దుల్లాఁబిన్ రవాహాగారితో ముప్పదిమంది శిష్యులను తోడు చేసి అసీరు యుద్ధము మానుకొనినఖైబరు అధికారము అతనికియ్యఁబడును అనుసువార్తనిచ్చియంపిరి. అబ్దుల్లాఁగారు ఖైబరుచేరిపైగంబరుల వారిచ్చిన వర్తమానము అసీరునకుఁ దెలిపిరి.అసీరు దానికి సమ్మతించి 30 మంది యూదులను తోడుకొని మదీనాపురమునకు

పయనమాయెను. ఖర్ఖరా అనుపర్వతదేశము చేరిన పిదప అసీరు నమ్మకద్రోహము చేసి తనపక్కనున్న అబ్దుల్లాహిబ్ఉనైసు గారి ఖడ్గమును లాగుకొనుటకు ప్రయత్నించెను. వారు విడిపించుకొని "ఓదుష్టుఁడా! నమ్మకద్రోహము చేయఁయత్నించుచున్నావా?" అని తొలఁగిరి. కాని అసీరు తిరిగి వారి ఖడ్గమును లాగుకొనుటకు ప్రయత్నింపఁగా అబ్దల్లాహిగారు వానిని ఖడ్గముతోఁ గొట్టిరి. అంత యూదులును ముసల్మానులును కలహింపసాగిరి. తుదకు వారి మధ్య యుద్ధము జరిగి యూదులలో ఒకఁడుతప్ప అందఱు వధింపఁబడిరి. అబ్దుల్లాహిబ్ఇరవాహాగారు మదీనాపురము నకువచ్చి సంభవించిన విషయమంతయు పైగంబరులవారికిఁ దెలిపిరి.

హుదైబియా సంధి.

—: ముసల్మానులు కాబాదర్శనమునకై వెడలుట :—

హిజ్రత్ పైగంబరులవారు హిజ్రీఆఱవయేఁట జూఖాదా నెలలో కాబామసీదు దర్శనము కొఱకు 1400 మంది శిష్యులతోఁ గూడి పయనమైరి. కాబామసీదు దర్శనమునకు మాత్రము పయనమైరి. కావున ఆయుధము లేవియు తీసికొనలేదు. ఖడ్గములు సామాన్యముగా ప్రయాణములో నుండునవి. కావున అవిమాత్రము తీసికొని పైగంబరులవారును శిష్యులును కాబామసీదును దర్శింపవలెనను ఉత్సాహముతో వెడలిరి. దర్శనము (ఉమ్రా) యొక్క ధర్మముల ననుసరించి ఒంటెలమెడలలో వేయఁబడు బిళ్లలు కూడవేసి యాయొంటెలను ముందు ముందుగా తోలుకొనుచు పోవుచుండిరి. చూచువారికికూడ పైగంబరులవారు కాబాదర్శనయాత్ర చేయుచున్నారను విష

యములో నెట్టిసందేహము లేకుండెను. కానిముందుగానే ఖురైషులవిషయము తెలిసికొనుటకుఁగాను ఖుజాఆవంశము వారిలో నొకని పంపిరి. అతఁడు మక్కాపురముచేరి విచారించి ఖురైషులు ముసల్మానులను కాబాదర్శనమునకై రానియ్యరు అనియు ముసల్మానులను అడ్డగించుటకై గొప్పసైన్యము కూర్చుకొని యున్నారనియు తెలిసికొని యావిషయము పైగంబరువారికిఁ దెలిపెను.

ఖురైషులు ముసల్మానులను అడ్డగించుటకై ఖాలిదు బిన్‌వలీదును 200 మంది యోధులతో పంపిరి. అతఁడు మక్కానుండి పయనమై గమిమ్ అనుప్రదేశము చేరెను. అది పైగంబరులవారికిఁ దెలిసి మార్గము తప్పించి వేఱుదారిని పోయి హుదేబియా అనుప్రదేశమున నిలిచిరి. హుదేబియా యొకబావి పేరు. ఆపేరుతోనే యచటి ప్రదేశమునకు కూడ హుదేబియా అనుపేరు కలిగెను. అదిమక్కాపురమునుండి 9 మైళ్లదూరమున నున్నది. అచటిబావులలో నీళ్లు లేనందున ముసల్మానుల కిబ్బంది గలిగెను. అప్పుడు పైగంబరులవారు వజూచేసి తమ పుక్కిలి నీళ్లను బావిలో వేయుఁగా వారిమహిమచే బావిలో నీళ్లు పొంగెను. దానివలన ముసల్మానులకు నీటివసతిగల్గెను.

—: ఖురైషులకు వర్తమానమంపుట :—

ఖుజాఆవంశమువారు ఇస్లామ్‌లో చేరకున్నను ముసల్మానులతో స్నేహభావముగా నుండిరి. పైగంబరులవారు హుదేబియాచోటున నిలిచియున్నారనువార్తవిని ఖుజాఆకుటుంబమునకు పెద్దగానున్న బుదైలు కొందఱితోఁగూడి పైగంబరులవారి సమ్ముఖమునకు వచ్చి 'ఖురైషుల గొప్పసైన్యము మిమ్ము అడ్డగిం

చుటకు వచ్చుచున్నది' అని విన్నవించెను. అపుడు పైగంబరులవారు 'ఓబుద్దైలు! మేమయుద్ధము చేయుటకైరాలేదు. మేము కాబా మసీదు దర్శనము (ఉమ్రా) కొఱకు వచ్చియున్నాము. ఖురైషులు యుద్ధమాడి చాలనష్టము బొందియున్నారు. కావున వారు కొంతకాలమువఱకు మాతోసంధిచేసికొనిమమ్ము తక్కినఅరబ్బులు మార్గానుటకై వదలిపెట్టినఖురైషులకు మేలుకలుగును. అట్లుచేయుటకువారిష్టపడక పోరుటకే సిద్ధమైనచో మాప్రాణములున్నంతవఱకు మేము కూడ పోరుదుము. తుదకు దేవుడేమి చేయులెననియున్నాడోఅట్లుజరుగును' అనిఖురైషులకుఁదెలుపుమనిపైగంబరులవారు చెప్పిరి. బుద్దైలు ఖురైషులయొద్దకు పోయి 'నేను ముహమ్మద్‌వారి యొద్దనుండి వర్తమానము తెచ్చియున్నాను. మీరు సెలవిచ్చినచో విన్నవింతును' అని చెప్పెను. ఖురైషులలో కొందఱు తుంటరులు ముహమ్మదు వర్తమానము మాకక్కఱలేదు అనిచెప్పిరి. కాని వారిలో కొందఱు పెద్దలు వినుపింపుమని చెప్పిరి. అప్పుడు బుద్దైలు పైగంబరులవారు చెప్పి పంపిన వర్తమానము ఖురైషులకుఁ దెలిపెను.

—: సంధిరాయబారము :—

ఖురైషుపక్షమునుండి పైగంబరులవారితోసంధినిగూర్చి మాటలాడుటకై 'ఉర్వాబిన్‌మస్‌ఊదు' వచ్చెను. అతఁడు 'ఓ ముహమ్మదు! నీవు ఖురైషులను నాశముచేసితివి అనుకొనుము. దానివలన ప్రయోజనమేమి? తనతెగను నాశముచేసినవాని నుదహరింపవలెనన్న నీకంటె వేఱొకఁడు దొరకునా? అదియును గాక నీకపజయము గలిగిన నీతోనున్న ముసల్మానులు దుమ్మువలె నెగిరిపోరా?' అనిచెప్పెను. ఉర్వాచెప్పిన మాటలువిని హ

జ్వరత్ అబూబకరుగారు కుపితులై ఉర్వానుద్దూషించి 'ఓయీ! మేము పైగంబరులవారిని వీడి పరుగెత్తుదుమా? అల్లెన్నడును గానేరదు అనిచెప్పఁగా ఉర్వావిని 'ఈతడెవఁడు' అని పైగంబరులవారిని ప్రశ్నించెను. 'అబూబకరు' అని పైగంబరులవారు చెప్పిరి. ఉర్వా అబూబకరు నాకు మేలు చేసియున్నాఁడు. దాని బదులు చేయలేదు. కావున అతని దూషణకు బదులియ్యనని చెప్పి యూరకుండెను.

—: శిష్యుల భక్తి :—

ఉర్వా పైగంబరులవారితో సంభాషించి ఖురైషుల యొద్దకుఁ బోయి పైగంబరులవారి యందు ముసల్మానులకున్న భక్తినిట్లుచెప్పసాగెను. 'ఓఖురైషులారా! నేను ఖైసరుకిస్రా నజాషీ మొదలైన రాజుల దర్బారులను చూచియున్నాను. కాని ముహమ్మద్ నందుముసల్మానులకున్న భక్తిని విధేయతను ఎచ్చటను చూడలేదు. ముహమ్మద్ మాటలాడిన సభయంతయు నిశ్శబ్దముగానుండును. ముసల్మానులు తలలు వంచుకొని ముహమ్మద్ వారి వంక కన్నులెత్తియైన చూడరు. అతఁడు వజూ చేసిన నీళ్లు నేలపై పడనీయక దానిని తీసికొని ముఖముపై తుడుచుకొందురు: ముహమ్మద్ ఉమ్మివేసినను దానిని భక్తులు నేలపై పడనీయక తీసికొని ముఖములకును చేతులకును పూసికొందురు. ఏమి యీముసల్మానుల భక్తి!'

పైగంబరులవారు ఖరాష్‌బిన్ ఉమయ్యాగారిని సంధిని గూర్చి మాటలాడుటకై ఖురైషులయొద్దకు నంపిరి. ఖురైషులు ఖరాష్‌గా రెక్కిపోయిన పైగంబరులవారి యుంటెను వధించి ఖరాషును కూడ వధించుటకు సిద్ధమైరి. కాని కొందఱు

అడ్డుపడి వారిని రక్షింపఁగా వారు పై గంబరుల వారి యెద్దకు వచ్చి జరిగిన వృత్తాంతము తెలిపిరి.

దాని తరువా ఖురైషులు 50 మంది వీరులనుముసల్మానులను మార్కొనుటకు నంపిరి. కాని ఖురైషుల వీరులను ముసల్మానులు పట్టుకొనిరి. పైగంబలులవారు ఖురైషులను మన్నించి శిక్షింపక విడిచిపెట్టిరి.

—: బైఅతుర్ రిజ్వాన్ :—

పైగంబరులవారు మరల సంధిని గూర్చి ఖురైషులతో సంభాషించుటకై హజ్రత్ ఉస్మానుగారిని పంపిరి. హజ్రత్ ఉస్మానుగారు తమయొక్క బంధువుల రక్షణలో మక్కాపురము ప్రవేశించి ఖురైషులకు పైగంబరులవారి రాయబారమునుగూర్చి తెలిపిరి. ఖురైషులు హజ్రత్ ఉస్మానుగారిని తిరిగి పోనీయక మక్కాలోనే పట్టిపెట్టిరి. దానిచే హజ్రత్ ఉస్మానుగారిని ఖురైషులు వధించినారను వదంతి లేచెను. ఆవిషయము పైగంబరువారికిఁ దెలిసి 'ఖురైషులు ఉస్మానును వధించి యుండినచో ఆ హత్యకు ప్రతీకారము చేయవలెను.' అని తమ శిష్యులకు నుపదేశించిరి. ఆయుపదేశ ప్రకారము మేము ప్రాణము లర్పించెదమను శపథము ముసల్మానులందఱు పైగంబరులవారి చేతిలో చెయ్యివేసి కావించిరి. ముసల్మానులు శపథము కావించునపుడు పైగంబరులవారు ఒక రేగుచెట్టుక్రింద కూర్చుండియుండిరి. ఆ శపథమునే 'బైఅతుర్ రిజ్వాన్' అనిచెప్పుదురు. దానిఁగూర్చి ఖురానెషరీపు యొక్క సూరయే ఫత్హాలోనున్నది. తుదకు ఉస్మానుగనీవధవార్త యబద్ధమని తెలిసెను.

ఖురైషులు 'సుహైలుబిన్ అమ్రిను' తన రాయబారిగా

నంపిరి. అతఁడు మంచి వాగ్దాటిగలవాఁడు 'ముసల్మానులు ఈ తూరి మక్కా-పురము ప్రవేశింపక మరలి పోవలసినది' అని ఖురైషులు సంధికి ముఖ్యమైన షరతుగాఁ దెలిపిరి. సుహైలు ప్రైగంబరులవారితో సంధినిగూర్చి సంభాషించెను. తుదకు సంధి కుదిరెను.

సంధి షరతులు.

1. ముసల్మానులు ఈయేఁడు మరలి పోవలసినది.

2. రాఁబోవు ఏఁడు వచ్చి మక్కా-పురములో మూఁడు దినములు మాత్రముండవలసినది.

3. యుద్ధసామగ్రులు తీసికొని రాకూడదు. కత్తులు మాత్రము తీసికొనిరావచ్చును. కాని అవి సంచులలో దాచి పెట్టవలెను.

4. పూర్వము నుండి మక్కాలో నివసించుచున్న ముస ల్మానులను తనవెంట మదీనాకుఁ దీసికొని పోరాదు. మదీనా పురమునకుఁ బోయిన ముసల్మానులలో నెవ్వరైన మక్కాలో నుండఁ దలంచిన అడ్డగింపరాదు.

5. కాఫ్లర్లలో లేక ముసల్మానులలో నెవరైన మక్కా-పురము నుండి మదీనాపురమునకు వచ్చిన యెడల వారిని తిరిగి మక్కా-పురమునకు నంపివేయవలెను. కాని మదీనాపురము నుండి యెవ్వరైన ముసల్మానులు మక్కాపురమునకు వచ్చినచో వారు తిరిగి మదీనాపురమునకు పంపఁబడరు.

6. అరబ్బుల కుటుంబములవారు ఏపక్షమునైన చేర వచ్చును.

ఆయవ షరతును అనుసరించి ఖుజాఆ కుటుంబములవారు ప్రైగంబరులవారి పక్షమున చేరిరి.

సంధిషరతులు పైకిఁజూచిన ముసల్మానులు లొంగిసంధిని సమ్మతించునట్లును ముసల్మానులకు నష్టకరములుగాను తోఁచునవి. కాని యాసంధిషరతుల వలన ముసల్మానులకు చాలమేలు కలిగెను. దానిగూర్చి ముందు వ్రాయుదుము.

—: అబూ జన్దలు ను ఓదార్చుట :—

సంధిషరతులు వ్రాయఁబడకమున్నే ఖురైషుల రాయబారిగా వచ్చియున్నట్టి సుహైలుయొక్క కుమారుఁడగు అబూ జన్దలు ముసల్మానుఁడై కాఫర్లనుండి తప్పించుకొని ముసల్మానులయొద్దకు వచ్చెను. కాఫర్లు అతని హింసించుచు సంకెళ్లువేసి చాలబాధించుచుండిరి. సుహైలు సంధిషరతులప్రకారము అబూ జన్దలును నాకప్పగించవలెనని పైగంబరులవారితో చెప్పెను. పైగంబరులవారు సంధియింకను వ్రాయఁబడలేదే అనిబదులుచెప్పిరి. సుహైలు అటులైన మాకు సంధి అక్కఱలేదని చెప్పెను. పైగంబరులవారు అబూజన్దలును విడిచిపెట్టుమని చాలవఱకు చెప్పిరి. కాని సుహైలు సమ్మతింపలేదు. తుదకు విధిలేక పైగంబరులవారు అబూజన్దలును సుహైలుచేతికిచ్చుటకుసమ్మతించిరి. అపుడు అబూజన్దలు ఖురైషులుతమ్ముకొట్టినగాయములు ముసల్మానులకు చూపుచు 'ముసల్మాను సోదరులారా! ఏమి తిరిగినన్ను దుష్టుల చేతి కప్పగించుచున్నారా? 'అని యడుగఁగా ముసల్మానుల మనస్సు కరఁగెను. కాని యేమి చేయఁగలరు? పైగంబరులవారి యాజ్ఞ నెవరు దాటఁగలరు? సంధియైనది. దాని పరికారముచేసి తీఱవలెను. కావున పైగంబరులవారు 'ఓయి అబూజన్దలు! నీవు ఓర్చుకొనుము. దేవుఁడు నిన్ను రక్షించుగాక ము చూపును. సంధియైనది. కావున దానిభంగపఱుపలేము.' అనియూఱడించిరి.

తుదకు అబూజన్దలు సంకెళ్లతోనే తిరిగి మక్కాకు పోవలసి వచ్చెను, సంధియైనపిదప పైగంబరులవారు కాబామసీదు దర్శనము (ఉమ్రా) లభింపనందులకునచటనే ఖుర్బానీలుచేసి క్షౌరము చేసికొనిరి. పైగంబరులవారుచేసినట్లు ముసల్మానులుకూడ చేసిరి.

—: సంధియే గొప్పవిజయము :—

ఆయాచారములుముగించినపిదప ముసల్మానులు మదీనాపురమునకు పయనమైపోవుచుండగ మార్గమందు దైవసందేశమిట్లు పైగంబరులవారికి వచ్చెను. ఇన్నాఫతహ్నాలకపత్తాన్-ముబీనా (మేము నీకు స్పష్టమైన విజయము నొసంగితిమి.) ముసల్మానులందఱు హుదైబియా సంధిని పరాజయముగా తలంచుచుండిరి. కాని దేవుడు దానినే విజయము అని సెలవిచ్చుచున్నాడు. దానివలన గలిగిన ఫలితమునుబట్టిచూడ ఆసంధియే గొప్పవిజయమని ముసల్మానులు నిశ్చయించుకొనిరి. ఇంతవఱకు ముసల్మానులును కాఫర్లును ఒకరితో నొకరు కలియుటకు వీలు లేకుండెను. సంధియైనందున కాఫర్లు ముసల్మానులతోడ గలిసి సంభాషించి ఇస్లామ్ధర్మములను దెలిసికొనుచుండిరి. వ్యాపారము కొఱకు కాఫర్లు మదీనాపురమునకు వచ్చుచుండిరి. పైగంబరులవారి యొక్కయు ముసల్మానుల యొక్కయు సుగుణములను స్వల్పవర్తనమును వారుచూచి ఇస్లామ్నవలంబించుచుండిరి. మక్కావిజయము హిజ్రీ యెనిమిదవయేట నాయెను. ఆమధ్య రెండుసంవత్సరములలో పెక్కురు కాఫర్లు స్వయముగానే ఇస్లామ్లో చేరిరి. సంధివలన దేశము శాంతముగానుండెను. పైగంబరులవారికిని ముసల్మానులకును ఇస్లామ్ ప్రచారముచేయుటకు మంచియవకాశము లభించెను. అట్టియవకాశము చేకూరుట ఇస్లా

మునకు గొప్పవిజయ సూచకమే గదా!

—: ఖురైషులు సంధి నాలుగవ షరతును రద్దుచేయుట :—

సంధిషరతులలో మక్కానుండి పాఱిపోవచ్చిన ముసల్మానులను తిరిగి ఖురైషులకు నప్పగించవలసియుండెను. అందు పురుషులను మాత్రమే తిరిగి పంపవలసియుండెను. స్త్రీలను గూర్చి సంధిషరతులలో లేకుండెను. కావున కొందఱుముసల్మానుస్త్రీలు మక్కానుండి వచ్చిరి. కాని తిరిగి వారిని మక్కావారి కప్పగించలేదు. విధిలేక కొందఱు ముసల్మానులు మక్కాలోనే యుండిరి. ఖురైషులు వారిని చాల హింసించుచుండిరి. అందుచే ముసల్మానులు మక్కానుండి మదీనాకు పాఱిపోవచ్చుచుండిరి. సంధియైన పిదప మొట్టమొదట అబూబసీరు అనువాడు మక్కానుండి మదీనాపురమునకు పాఱిపోవచ్చిరి. ఖురైషులు పైగంబరులవారి యొద్దకు నిద్దఱిని పంపిరి. వారిద్దఱు సంధిషరతు ననుసరించి అబూబసీరును తిరిగి మక్కాపురమునకు పంపుఁడని పైగంబరులవారికి విన్నవించిరి. పైగంబరులవారు అబూబసీరును ఖురైషుల కప్పగించిరి. అబూబసీరు విధిలేక మహాదుఃఖముతో ఖురైషులవెంట పయనమయ్యెను. జుల్ హులైఫా అనుచోటు చేరినపిదప అబూబసీరు ఒక కాపరును వధించెను. రెండవవాఁడు తప్పించుకొని పైగంబరులవారి యొద్దకు వచ్చి అబూబసీరు కావించిన విషయము తెలిపెను. అంతలో అబూబసీరు కూడ పైగంబరులవారి యొద్దకు వచ్చి 'ఓమహానుభావా! మీరు మీవిధిప్రకారము నన్ను అప్పగించితిరి. మీధర్మము నెఱవేఱెను. నేను శత్రువుల చేతినుండి తప్పించుకొనుట కట్లు చేసితినని విన్నవించి మదీనానుండి వెడలి సముద్రతీరమందున్న 'ఈసు' అను ప్రదేశమున వసిం

పసాగెను. అబూబసీరు 'ఈసు' అనుచోట బసచేసి యున్నవార్త విని మక్కాలోనుండి ఖురైషులచే హింసింపబడుచున్న ముసల్మానులు పాఱిపోయి 'ఈసు' ప్రదేశము చేరుచుండిరి. కొద్దిదినములపిదప చాలమంది ముసల్మానులు ఈసుప్రదేశమున చేరిరి. వారు సిరియాదేశమునుండి వచ్చు ఖురైషుల వర్తకులను మార్గానుచు తమ జీవనోపాయము జరుపుకొనుచుండిరి. అట్లు జరుగుటచూచి ఖురైషులు విసిగి మక్కానుండి ముసల్మానులు మదీనాకు పోవచ్చును. మేము అడ్డగింపము. కావున నంధిలోనున్న యాషరతును రద్దుచేయవలెనని పైగంబరులవారికిఁదెలిపిరి. పైగంబరులవారు దానికి సమ్మతించి ఈసుప్రదేశములోనున్న ముసల్మానులను మదీనాకు రప్పించుకొనిరి. అప్పటి నుండి ఖురైషువర్తకులకెట్టి యాటంకము కలుగకుండెను.

: రాజులకు ఇస్లామ్‌నుగూర్చి లేఖలు పంపుట :

హుదైబియానంది యగుటచేపైగంబరులవారికి ఇస్లామ్ ప్రచారము చేయుటకై యవకాశము లభించెను. ఒకదినము శిష్యులందఱిని సభగావించి 'ఓజనులారా! దేవుఁడు నన్ను సర్వజగత్తుకై ప్రవక్తగాఁ జేసిపంపియున్నాఁడు. ఏసుక్రీస్తుగారి శిష్యులవలె నాపక్షము నుండి దైవసందేశము లోకమంతకును దెలుపుఁడు" అని పైగంబరులవారు ఉపన్యసించిరి. దానిపిదప చుట్టుపట్లనున్న దేశపురాజు లందఱికిని ఇస్లామ్‌ను గూర్చి యుత్తరములు తమశిష్యులచేతనిచ్చి పంపిరి. వాని గూర్చి యిక వ్రాయుదుము.

—: రోమను రాజునకు లేఖ :—

రోమనుదేశపు రాజగు హిర్ఖలు (ఖైసరు)యొద్దకుహజ్

రత్ దెహియా కల్బీగారు ఉత్తరము తీసికొనిపోయిరి. రోమను రాజు హెర్కిస్తవుడు. కొన్నిసంవత్సరములకు ముందు ఈరాను దేశపురాజు రోమనుదేశమును కొంతవఱకు జయించియుండెను. తిరిగి పగతీర్చుకొనుటకై హిర్ఖలురాజు గొప్పసైన్యము సేకరించుకొని ఈరాను రాజును ఓడించెను. రోమనురాజు విజయము గలిగెనని మహావైభవముతో బైతుల్ ముఖద్దసునకువచ్చి యచట దేవునికి కృతజ్ఞత చెల్లించుటకై బసచేసియుండెను. ఆసమయమందే పైగంబరులవారి యుత్తరమును దెహియాకల్బీ గారు హిర్ఖలురాజున కందజేసిరి. రాజు వారిని చాల గౌరవించెను. పైగంబరులవారి విషయము విచారించుటకై గొప్పదర్బారుగావించి వ్యాపారముకొఱకు సిరియా దేశమునకు వచ్చియుండిన ఖురైషుల వర్తకులను పిలిపించెను. ఆవర్తకులలో ఖురైషుల నాయకుడై యిస్లామ్‌ను విరోధించుచున్న అబూసుఫ్యాను కూడ నుండెను. హిర్ఖలురాజు ఖురైషుల వర్తకులతో "మీలోనెవ్వడు ముహమ్మదునకు దగ్గఱిబంధువు?" అని ప్రశ్నించెను. అబూసుఫ్యాను "నేను అతని దగ్గఱిబంధువుడను" అనిచెప్పెను. "నేను అతనిగూర్చి యడుగునది నిజముగా పలుమఱు." అనిరాజుచెప్పి మిగిలిన ఖురైషుల వర్తకులను వెనుక నిలువబెట్టి "అబూసుఫ్యాను అబద్ధము చెప్పిన మీరు దానిరద్దు చేయుడు"' అని యాజ్ఞాపించెను. మరల హిర్ఖలురాజునకును అబూసుఫ్యానునకు నిట్లు సంభాషణ జరిగెను.

హిర్ఖలు:—ముహమ్మద్ వంశమెట్టిది?

అబూసుఫ్యాను:—చాలశ్రేష్ఠమైన గొప్ప వంశము.

హి:—ఆయనవంశములో నింతకు పూర్వమెవడైన

నేను ప్రవక్తయని పలికియున్నాఁడా?

అ:—లేదు.

హి:—ఆయనవంశములోనెవఁడైనరాజైయున్నాఁడా?

అ:—లేదు.

హి:—మహమ్మద్ మతమునుపట్టిన వారు సాధువు లైన పేదలా? లేక గర్వులా?

అ:—పేదలును సాధువులును.

హి:—అతనిశిష్యులసంఖ్య హెచ్చుగుచున్నదా? లేక తగ్గుచున్నదా!

అ:—దినదినము హెచ్చుచున్నది.

హి:—ప్రవక్తపదవికి పూర్వమతఁడు ఎపుడైన అబద్ధము పలికియున్నాఁడా?

అ:—లేదు.

హి:—అతఁడు కావించిన యొడంబడికకు వ్యతిరేకముగాఁ జేసినాఁడా?

అ.—లేదు. ఇంతవఱకుఁజేయలేదు. అతనికిని ఖురైషులకును సంధిజరిగియున్నది. దానిఁగూర్చి యేమిచేయునో తెలియదు.

హి:—మీరు అతనితో నెపుడైన యుద్ధమాడినారా?

అ:—యుద్ధమాడినాము.

హి:—యుద్ధముల ఫలితమేమి యాయెను?

అ:—ఒకప్పుడు మేమును మఱొకప్పుడు అతఁడును విజయము పొందియున్నారము.

హి:—అతఁడేమి బోధించును?

అ:—దేవుడు ఒకడే యనియు, దేవునిపూజింప వలెననియు విగ్రహారాధన చేయకూడదనియు నమాజు (ప్రార్థన) చేయుడు అనియు భక్తి గలిగి సత్యము పలుకుడు అనియు బంధువులకు మేలుచేయుడనియు సత్పరివర్తకులై యుండుడనియు బోధించును.

ఆసంభాషణ ముగిసినపిదప హిర్ఖలురాజిట్లు ఖురైషుల వర్తకులతో జెప్పెను. "మీరు ముహమ్మద్ వంశము శ్రేష్ఠమైనది యని చెప్పితిరి. వాస్తవముగా ప్రవక్తలు శ్రేష్ఠమైన వంశములోనే పుట్టుదురు. మీరు ముహమ్మద్ వంశములో ప్రవక్తయని చెప్పినవాడు లేడని చెప్పితిరి. అట్లు కానిచో ముహమ్మద్ కూడ నతని పూర్వికులవలె పరివక్తయని పలుకుచున్నాడని నేను తలంచియుందును. కాని అట్లుతలపంలేను. ముహమ్మద్ వంశములో నెవడును రాజు కాలేదని మీరు చెప్పితిరిగదా! అటులైనచో నతనికిని పూర్వికులవలె రాజ్యమందు ఆశయున్నదని తలచియుంచును. కాని అట్లు తలచుటకు వీలులేదు. ముహమ్మద్ ఎన్నడును అబద్ధము పలుకలేదని మీరు చెప్పియున్నారు. మనుష్యుల విషయమే అబద్ధము పలుకనివాడు దేవునివిషయమై అబద్ధమెన్నడును పలుకడు. పేదలును సాధువులును ముహమ్మద్ శిష్యులగుచున్నారని మీరు చెప్పితిరి. అవును మొట్ట మొదట నిఱుపేదలే పరివక్తలను అనుసరింతురు. ముహమ్మద్ శిష్యులసంఖ్య హెచ్చుచున్నది అని మీరు పలికితిరి. అవును సత్యమైన మతము దినదినమువృద్ధిపొందును. ముహమ్మద్ ఎన్నడును ఆడినమాట తప్పలేదని మీరు చెప్పితిరిగదా! నిజముగ

ప్రవక్తలు మోసగింపరు. ఆడినమాట తప్పరు. ముహమ్మద్ భక్తి సత్ప్రవర్తనము గూర్చి బోధించును అని మీరు చెప్పితిరిగదా! అటులైనచో తప్పక నేనున్నస్థలము నతనికి వశమగును. ఒక ప్రవక్త రానున్నాడని తలంచియుంటిని. కాని ఆయన అరబ్బులలో పుట్టునని తలంచియుండలేదు. నేను ఆయన సమ్ముఖము నకుం జేరంగలిగినచో నతనిపాదములను కడిగియుందును' అని పలికి పైగంబరులవారి యుత్తరమును నిండు దర్బారులో చదువుటకై హిర్ఖలురాజు ఆజ్ఞాపించెను. పైగంబరులవారి యుత్తరమిట్లు రాజసభలో చదువంబడెను.

'బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్-మిన్ముహమ్మదిన్-అబ్దుల్లాహి-వరసూలిహీ-ఇలాహిర్గలి-అజీమిర్-రూమ్- సలామున్-అలామనిత్-తబఅల్ హుదా-అమ్మా-బాదు-ఫయిన్నీఅద్- ఊక బదిఆయతిల్ ఇస్లామి-అస్లిమ్-తస్లిల్-యూతి-కల్లాహు-అజ్రక మర్రెతైని-ఫయిన్-తవల్లైత-ఫఅలైక - ఇస్కుల్ అరీసీయీన్-వయాఅహ్లల్ కితాబి-తఆలా-ఇలాకలిమతిన్-సవా-ఇన్ బైనినా వబైనకుమ్-అల్-లా-నాబుద-ఇల్ - లల్లాహ- వలానుషీరిక-బిహీ షైఅన్ వలాయత్తఖిజ-బాజునా-బాజన్-అర్బాబన్-మిన్దూనిల్లాహి-ఫయిన్ తవల్లౌ-ఫఖూలుష్- హదూ-బిఅన్నా-ముస్లిమూన్ పరమ దయాలుడును ప్రేమించువాడును అగు అల్లాహ్ పేరులో—దేవుని సేవకుడును ప్రవక్తయును అగుముహమ్మద్ నుండి రోమనుదేశపు గొప్పసర్దారగు హిర్ఖలునకు వ్రాయంబడినలేఖ. సన్మార్గము ననుసరించువారికి మోక్షములభించును. నేను నిన్ను ఇస్లామ్ తరపున పిలుచుచున్నాను. ఇస్లామ్‌లో

చేరుము. నీవు ముక్తిపొందుదువు. దేవుడు నీకు రెండుపుణ్యము లొసఁగును. (ఒకటి నీవు ఇస్లామ్‌లో చేరునది. రెండవది నీవలన నీప్రజలు ఇస్లామ్‌లో చేరునది.) నీవు తిరస్కరించితివా నీప్రజల పాపము నీపైనుండును. ఓగ్రంథము (బైబిలు) గలవారా! మా యొద్దను మీయొద్దను సమమైన ఒక మాటవైపునరండు. అదే మన మనము దేవుని ఆరాధింపవలెను. దేవునికి సాటికల్పింప వలదు. మనలో నెవ్వఁడును దేవుని విడచి యితరదైవములను కల్పింపరాదు. మఱియీరు తిరస్కరించినచో మేము దేవుని విధేయులమని సాక్ష్యనిండు. హిర్కులురాజు అబూసుఫ్యానుతోఁ గావించిన సంభాషణవలననే దర్బారులోనుండిన క్రైస్తవపండితులు, పాద్రీలు, కుపితులై యుండిరి. తిరిగి పైగంబరులవారి లేఖ చదివినందున క్రైస్తవ పాద్రీలకు మఱింత కోపము గలిగెను. అందుచే రాజు ఖురైషుల వర్తకులను దర్బారునుండి పంపివేసెను. పైగంబరులవారి విషయము సత్యమెలెసియు రాజ్యముపోవునను భీతిచే నతఁడు ఇస్లామ్‌లో చేరకపోయెను. ఈ రాను (పారసీ) రాజగు ఖుస్రోపర్వీజుకిపోకు వ్రాయఁబడిన పైగంబరులవారి యుత్తరమును అబ్దుల్లాబిన్ హుజాఫాగారు తీసికొనిపోయిరి. ఈ రాను దేశస్థులుఅగ్నినిపూజించు మజూసీలు.

— , పైగంబరులవారు ఈరానురాజునకు వ్రాసినలేఖ :—

బిస్మిల్లాహిఅర్‌హ్మనిర్‌రహీమ్-మిన్- ముహమ్మదిన్-రసూ
లిల్లాహి-ఇలాకిస్రాఅజీమి-ఫారస్-సలాముఁ- అలామనిత్-తబ
అల్-హుదా-వఆమన-బిల్లాహి-వరసూలిహి- వఅష్-హద-అల్-
లాయిలాహ-ఇల్-ల్లాహు-వఅస్నా రసూలుల్లాహి- ఇలన్నాసి-
కాఫ్ఫతన్-లియుఁజిర-మన్-కాన-హయ్యన్-అస్లిమ్-తస్లిమ్-

ఫయిన్-అజైత-ఫఅలైకఇస్మిల్-మజూన్. (పరమదయాళువును పేరిమించువాఁడును అగు అల్లాఁ పేరుతో— దేవుని ప్రవక్త యగు ముహమ్మద్ నుండి ఫారసుదేశపు సర్దారుఁడగు కిస్రాకు వ్రాయఁబడిన లేఖ. సన్మార్గమనుసరించి దేవునిని అతని ప్రవక్తను విశ్వసించి దేవుఁడు ఒక్కఁడేయనియు, సర్వజగత్తునకు భయభక్తులబోధ నిచ్చుటకై నన్ను దేవుఁడు ప్రవక్తగా పంపియున్నాఁడనియు సాక్ష్యమిచ్చువానికి సల్లాములు. (మోక్షము లభించును.) ఇస్లామ్‌లో చేరుము. రక్షణపొందుదువు. నీవు ఇస్లామ్‌లో చేరక తిరస్కరించితివా? మజూసీల పాపము నీపై సుండును. పైగంబరులవారి యుత్తరమును కిస్రారాజు చూచి తన పేరునకు ముందు పైగంబరులవారి పేరుండుటను చూచి మహాకోపముతో లేఖను తునుకలు తునుకలుగా చింపివేసెను.

దానిపిదప యమను దేశమునకు గవర్నరుగానున్న బాజానునకు "ముహమ్మద్‌ను పట్టి నాయొద్దకు శీఘ్రికాలములోనే పంపవలసినది" అని యుత్తరువు పంపెను. బాజాను దానికొఱకు బాబవై, ఖర్ ఖుస్రో అను ఇద్దఱిని మదీనాపురమునకు నంపెను. వారిద్దఱు పైగంబరులవారి యొద్దకువచ్చి "లోకచక్రవర్తి యగు కిస్రా మిమ్ము రమ్మని ఆజ్ఞాపించి యున్నాఁడు. మీరు రానిచో కిస్రా చక్రవర్తి మిమ్మును మీదేశమును నాశము చేయును" అనిచెప్పిరి. పైగంబరులవారదివిని "మీరుపొండు ఇస్లామ్ రాజ్యము మీకిస్రా ముఖ్యపట్టణము వఱకు వ్యాపించును. మఱియు మీరాజు నేటిరాత్రి తన కుమారునిచే వధింపఁబడి యున్నాఁడు" అనిచెప్పి వారిద్దఱిని పంపివేసిరి. వారిద్దఱు యమను వచ్చిచేరిరి. పైగంబరులవారు చెప్పినట్లుగ కిస్రారాజు తన

కుమారునిచేత వధింపఁబడి అతని వధించిన కుమారుఁడే రాజ్య మునకు వచ్చియున్నాఁడను వార్త వినిరి. యమను గవర్నరగు బాజాను పైగంబరులవారిని గూర్చి విచారించి వారిమహాత్మ్య మునెఱింగి ఇస్లామ్‌లోఁ చేరెను. అతని దోషస్థులనేకులు గూడ ముసల్మాలైరి. హుజ్‌రత్ పైగంబరులవారు "కిస్రాయొద్దకు లేఖనిచ్చి పంపినరాయబారి తిరిగి మదీనాపురమునకువచ్చి కిస్రా రాజులేఖను చింపిన సమాచారము పైగంబరుల వారికి విన్నవించెను.పైగంబరులవారు 'కిసాగ్రానాలేఖను తునుకలుచేసినట్లు వాని రాజ్యము కూడ తునుకలై పోవును' అనిపలికిరి. వారు వచించి నట్లే కొద్ది సంవత్సరములలోనే పారసు రాజ్యము నశించెను.

—: అబిసీనియా రాజునకు లేఖ ;—

అబిసీనియా (హబషు) రాజగు నజాషీ యొద్దకు హుజ్‌రత్ అమ్రబిన్ ఉమయ్యాగారు పైగంబరులవారియుత్తరమును తీసికొనిపోయిరి. నజాషీరాజు పైగంబరులవారి యుత్తరమును చాల గౌరవించి "మీరు దేవుని ప్రేషితులని విశ్వసించుచున్నాను అని పైగంబరులవారికి బదులు వ్రాసి ఇస్లామ్‌లో చేరెను.

—: ఉమ్మెహబీబా గారి వివాహము. :—

పైగంబరులవారు మక్కాలో నున్నప్పుడు కొందఱు ముసల్మానులు మక్కావిడిచి అబీసీనియాకు పోయి యుండిరిగదా! వారిలో బీబీఉమ్మెహబీబాగారు (హుజ్‌రత్ అమీరుమ ఆవియాగారిచెల్లెలు) నుండిరి. వారిభర్త మరణించెను. పైగంబరులవారు ఉమ్మెహబీబాగారి వివాహమును గూర్చి నజాషీ రాజునకు వర్తమానమంపిరి. ఆరాజు పైగంబరులవారి యుత్తరము ప్రకారము బీబీఉమ్మెహబీబాగారి వివాహము పైగంబరు

లవారికి చేయించి ఉమ్మెహబీబాగారిని మదీనాపురమునకు పంపెను.

—: ఈజిప్టు రాజునకు లేఖ :—

ఈజిప్టురాజగు మఖోఖస్ యొద్దకు హాతిబ్‌బిన్ బల్తాగారు పైగంబరులవారి యుత్తరమును దీసికొనిపోయిరి. ఆలేఖలోఁగూడను ఇస్లాంలో చేరుమనియే బోధయుండెను. ఆరాజు రాయబారిని చాల గౌరవించెను. పైగంబరులవారికి కానుకగా విలువైనవస్త్రములును దుల్‌దుల్ అను పేరుగల కంచరగాడిదయును, గొప్ప వంశస్థురాలైన యిద్దఱుకన్యలను పంపెను. ఆయిద్దఱు కన్యలును ఇస్లాంలో చేరిరి. వారిద్దఱిలో బీబీమారియా ఖిబ్తియాగారిని పైగంబరులవారు వివాహమాడిరి. ఈజిప్టురాజు పైగంబరులవారి లేఖను గౌరవముగా తన బొక్కసములో పెట్టెను. అతఁడు ఇస్లాంలో చేరలేదు. ఆరాజు ఇస్లాంను గూర్చి యోచించెదను అని పైగంబరులవారి రాయబారితో చెప్పెను.

—: యమామా దేశపు సర్దార్లకులేఖ ,—

యమామా దేశపుసర్దార్లయొద్దకు సలీతుబిన్ ఉమరు గారు పైగంబరులవారి లేఖను తీసికొనిపోయిరి. ఆసర్దార్లలో హౌజాబిన్ అలీ అనునతఁడు ''మీరు చెప్పుమాట బాగుగానే యున్నది. నాకు మీరాజ్యములోఁ గొంత భాగమిచ్చినచో ఇస్లాంలో చేరుదు''నని పైగంబరులవారికి బదులు వ్రాసెను. 'ఇస్లాంలో చేరుట భక్తి కొఱకే గాని రాజ్యముపై నాసకొఱకుఁగాదు. కావున ఒకయంగుళము భూమికూడ నియ్యఁబడదు' అని పైగంబరులవారు తెలిపిరి.

—: సిరియా సర్దారకులేఖ :—

సిరియా (షామ్) దేశపు సరిహద్దులకు సర్దారుగానున్న

ారిసెగస్సానీ యొద్దకు షుజాబిన్ వహబుగారు పైగలబరుల
గారి లేఖను తీసికొనిపోయిరి. అతడు లేఖను చూచి చాల
ోపించుకొని మదీనాపై దాడివెడలుటకై సేనకాజ్ఞాపించెను.
కాని ఫలితమే మూతా తబూకు యుద్ధములు. (వానిగూర్చియిం
మోద వ్రాయుదుము)

—: ఖాలిద్ బిన్ వలీదు అమ్రబిన్ ఆసు ఇస్లామ్‌లో చేరుట :—

హుదైబియా సంధియైన పిదప మక్కా మదీనాపుర
సులలో శాంతము కలిగెను. ఖురైషులపక్షమున ముసల్మానుల
కు విరోధముగ యుద్ధమాడిన ఖురైషులనాయకులలో ఖాలి
ద్‌బిన్‌వలీదుగారు ముఖ్యులు. వారిప్రయత్నము వలననే ఒహు
దయుద్ధములో ముసల్మానులకు చాల నష్టము కలిగెను. అట్టి
వారొకదినము మదీనాపురమునకు పయనమై పోవుచుండిరి. మా
ర్గమందు అమ్రబిన్ ఆసుకనబడి "ఎక్కడికి పోవుచున్నా"రని
ాలిదును ప్రశ్నించెను. నేను ఇస్లామ్‌లో చేరుటకై మదీనాకు
పోవుచున్నానని ఖాలిదుచెప్పెను. నేను కూడను అదే యుద్దే
ంచి పోవుచున్నాను అని అమ్రబిన్ ఆసుబదులిడెను. వారిద్దఱు
పైగంబరులవారి సమ్ముఖమునకు వచ్చి ఇస్లామ్‌లో చేరిరి. వారి
ర్వు ఇంతవఱకు ముసల్మానులకు విరుద్ధముగ శత్రువుల పక్ష
మున చూపుచున్న తమ శౌర్యము నిపుడు ముసల్మానుల పక్ష
మున చూపసాగిరి. చూచితిరా ఇస్లామ్ మహిమము!

హిజ్రీ యేడవ యేడు.

—: గత్ఫాను వారుదోచుట :—

జీఖర్‌ద్ అనుచోటున పైగంబరులవారి యొంటులు
ుయు చుండును. ఆచోటు గత్ఫాను తెగవారుండు దేశమునకు

సమీపముగా నున్నది. మొహర్రము నెలలో గత్ఫాను వారువచ్చి పైగంబరులవారి యిరువదియొంటెలను దోచుకొని ఒంటెల కాపరిని వధించి యతని భార్యను పట్టుకొనిపోయిరి. ఆసంగతి మొట్టమొదట సల్మాబిన్ అక్వాగారికి దెలిసి శత్రువులను వెంబడించి యొంటెలను విడిపించుకొనివచ్చిరి. వారు మంచి విలు కాండ్రు. కావున శత్రువులు పాఱిపోవునప్పు బాణముల వర్షము కురిపించిరి. వారు మరలివచ్చుచుండగా పైగంబరులవారు కూడ నెదురు పడి సల్మాగారు చూపిన శౌర్యమును మెచ్చుకొని తిరిగి మదీనాపురము వచ్చిచేరిరి.

—: ఖైబరు యుద్ధము ;—

ఖైబరుపట్టణము మదీనాపట్టణమునుండి సిరియా(షామ్) దేశమువైపున దాదాపు 200 మైళ్ళ దూరమున నున్నది. అచటిభూమి చాలసారవంతమైనది. అచట యూదులు గొప్ప గొప్ప కోటలు కట్టుకొని వసించుచుండిరి. మదీనానుండి పోయిన యూదులు ఖైబరుచేరి ఇస్లామ్‌ను నాశము చేయవలెనని కుట్రల చేయుచుండిరి. వారి కుట్రలు వలననే ఖన్‌దఖుయుద్ధము జరి గెను. దాని గూర్చియు యూదులు గావించిన ద్రోహములను గూర్చియు వ్రాసియున్నాము. పైగంబరులవారు హిజ్రీ యేడవ సంవత్సరము మొహర్రము నెలలో 1400 కాలిబంటులను 200 మంది రౌతులను దీసికొని అచటికి పయనమైరి.

మదీనాపురమునందు సిబాబిన్ అర్ఫాను అధికారిగా నుంచిరి. గత్ఫానులెగవారు యూదులకు యుద్ధమందు తోడు పడవలెనని తలంచి పయనమైరి. కాని వారు ముసల్మానుల సైన్యము గత్ఫాను వారుండు ప్రదేశములకును ఖైబరునకు మధ్య

నున్న రజీఅను చోటున ముఖామునేసి యుండుట చూచి తిరిగి తను యిండ్లకు పోయిరి. ముసల్మానుల సైన్యము ఖైబరుపట్టణము సమీపించెను. ఖైబరు కోటలలో ముఖ్యమైనవి (1) నాయిమ్ (2) కతీబా (3) సఅబు (4) షీఖ్ (5) ఖమూస్ (6) నతాత్ (7) సతీహ్ (8) సలాలిమ్ అనునవి యెనిమిది.

యూదులు ముసల్మానుల సైన్యము వచ్చినది అని విని స్త్రీలందఱిని ఒక కోటలోను ధాన్యము మొదలైన సామగ్రి నాయిమ్ అనుకోటలలోను యుద్ధసైన్యమును నతాతు ఖమూసు అనుకోటలోను నుంచిరి. యూదులును యుద్ధమునకై సిద్ధమైరి. మొట్టమొదట నాయిమ్ అనుకోటను ముసల్మానులు ముట్టడించిరి. మహమూదుబిన్ సల్మాగారు గొప్పసైన్యములో యుద్ధమాడిరి. వేడిమి తీవ్రముగానున్నందున మహమూదుబిన్ సల్మాగారు అలసట తీర్చుకొనుటకై కోటగోడ నీడను కూర్చుండియుండిరి. కనానాబిన్ రబీ అనుయూదుడు కోటగోడపై నుండి వారితలపై నొకవిసరురాతి బండను వేసెను. ఆదెబ్బచేవారు పరలోకముచేరిరి. దాని పిదప శీఘ్రకాలములోనే ముసల్మానులు నాయిమ్ అనుకోటను జయించిరి. దానిపిదప నొకటి తరువాత నొకటిగా అన్నిటిని ముసల్మానులు సులభముగా జయించిరి. కాని ఖమూసు అను కోటను జయించుటకు రెండుమూడుదినములుపట్టెను. ఆకోటలో గొప్పగొప్ప యుద్ధవీరులుండిరి. వారిలో మరహ్హబు అను వాడు వేయిమందికి సమానుడు. ఖమూసుకోట ముట్టడించి కొన్నిదినములాయెను. విజయము లేకుండెను. పైగంబరులవారొక రాత్రి "నేను రేపు ఎవ్వనిచే చేతిలో యుద్ధపు జెండా నిచ్చెదనో యతడు ఖమూస్‌కోటను

జయించును. అతని యందు దేవునికిని ప్రవక్తకును ప్రీతికలదు. అతడుకూడ దేవునియందును ప్రవక్తయందును భక్తిగలవాడు" అనిచెప్పిరి. అదివిని శిష్యులందఱును ఆభాగ్య మెవరికి లభించునోయని రాత్రియంతయు చాల తపాతపాటుతో గడిపిరి. రాత్రిగడచి తెల్లవాఱెను. ప్రతిశిష్యుడును ఆభాగ్యము నాకు లభించునేమోయని యెదురుచూచుచుండెను. అంతలో పైగంబరులవారు "అలీయెక్కడ" అనిపలికిరి. అలీగారికి కంటికలక వచ్చియుండెను. ఆబాధచే కన్నులు తెఱవలేకుండిరి. అందుచే యుద్ధము చేయలేకుండిరి. పైగంబరులవారి సమ్ముఖమునకు హజరత్ అలీగారువచ్చి నిలువఁగా పైగంబరులవారు తమ యుమ్మిని దీసి అలీగారి కన్నులకు తగిలించిరి. పైగంబరులవారి మహిమచే అలీగారి కన్నులు స్వస్థతనొందెను. బాధలొలఁగెను. పైగంబరులవారు అలీగారిచేతికి జెండా నిచ్చి "మొట్టమొదట యూదులకు ఇస్లామ్‌లో చేరుఁడని చెప్పుము. వారుసమ్మతింపక యుద్ధమునకే సిద్ధమైనచో వారిని మార్కొనుము" అని చెప్పి యాశీర్వదించి యుద్ధభూమికి నంపిరి. యూదులు ఇస్లామ్‌లో చేరుటకుఁగాని లేక సంధిగూర్చుటకుఁగాని సమ్మతింపక యుద్ధమునకే సిద్ధమైరి. హజ్‌రత్ అలీగారు కూడ మార్కొనుటకే సిద్ధమైరి. వేయిమందితో సమానుఁడైనమరహ్హాబు యూదుఁడు "ఖద్ అలిమత్ ఖైబరు అన్నీ మరహ్హాబు-పాకియుస్సలాహిబత లుక్-ముజ్రబు (నేను మరహ్హాబు అనుసంగతి ఖైబరువారికి తెలియును. నేను వీరుఁడను. అనుభవము గలవాఁడను. యుద్ధాయుధములు ధరించినవాఁడను" అనుగీతముపాడుచు కోటనుండి యుద్ధభూమికి వచ్చి "నన్ను మార్కొనువాఁడుగలడా?" యని

పలికెను. హజ్రత్ అలీగారు "అనల్లజీ సమ్మత్ నీ ఉమ్మా హైదరా-కలైసిల్ గాబాతిన్-కరీహిల్ మన్జరా-నాతల్ని నాకు సింహమని పేరిడినది. భయంకరమైన అడవిసింహము వంటివాడను" అని పాడుచు మర్హబ్బాను మార్కొనిరి. హజ్రత్ అలీగారు తమఖడ్గముతో మర్హబ్బు తలనై గొట్టిరి. ఆదెబ్బచే వాని శిరస్త్రాణముతెగి తలలేగివాడు నేలపైగూలెను. ఆయుద్ధవీరుడు వధింపబడిన పిదప దొమ్మియుద్ధము జరిగెను.

యుద్ధముజరిగితుదకు యూదులు ఓడిపోయిరి. ఖమూసు కోటను హజ్రత్ అలీగారు జయించిరి. ఆయుద్ధములో 93 మంది యూదులు వధింపబడిరి. ముసల్మానులు 15 మందివీరులు స్వర్గ లోకము చేరిరి. ఖైబరు యుద్ధములో ముసల్మానులకు విజయము గలిగినపిదప విజయపుసొత్తును అచటి భూములును ఖర్జూరపు తోటలును ముసల్మానులకు వశమాయెను. యూదులు ఖైబరు విడిచిపోవలసియుండెను. కాని యూదులు సేద్యము సంగోరుతో చేయుదుము అని సైగంబరులవారికి విన్నవించిరి. సైగంబరుల వారు దానికి సమ్మతించి మేమెప్పుడు కోరుదుమో అప్పుడు మీరు ఖైబరు వదలిపోవలసినది అని యూదులతో ఖరారునామా చేసికొనిరి.

—: సఫియ్యా గారి వివాహము :—

యూదులసర్దారగు హుయీబిన్ అఖ్తబుకుమార్తెయగు సఫియ్యా ఖైదీలలో పట్టబడెను. యుద్ధములో ఆమె తండ్రియు భర్తయు వధింపబడియుండిరి. ఆమెను గౌరవించుటకై సైగంబరులవారు ఆమెను వివాహమాడిరి. దానివలన ఆమెకుగల మనస్తాపము నశించెను.

—: ఒక యూదు స్త్రీ పైగంబరులవారికి విషము పెట్టుట. :—

ఖైబరుయుద్ధము ముగిసినపిదప పైగంబరులవారు కొన్ని దినములచట నిలిచిరి. ఆసమయమందు జైనబుఅను ఒకయూదు స్త్రీ పైగంబరులవారికిని కొందఱు శిష్యులకును విందుచేసెను. పైగంబరులవారును కొందఱుశిష్యులును విందుకొఱకుపోయిరి. ఆయూదుస్త్రీ భోజనములో విషము గలిపియుంచెను. పైగంబరులవారు ఒకమెతుకు నోటిలోపెట్టుకొని దీనిలో విషమున్నదే యని యుమ్మివేసిరి. శిష్యులందఱు అన్నము తినక విడిచిపెట్టిరి. కాని బిషబిక్‌బరా అనువారు కొన్నిమెతుకులుతినిరి. తరువాత వారు దానిబాధచే మరణించిరి. పైగంబరులవారు ఆయూదుస్త్రీ తో విషమెందుకు పెట్టితివి అని అడిగిరి. ఆమె తాను చేసిన తప్పిదము నొప్పుకొని యిట్లు చెప్పెను. ''మీరు దేవుని ప్రవక్త లైనచో మీకు దేవుడు తెలుపును. మీకు నష్టము గలుగదు. కానిచో మీరు మరణింతురు. అప్పుడు మాకుసుఖము గలుగును.' అది విని పైగంబరులవారు ఆమెను మన్నించిరి. కాని పిదప బిషబిక్‌బరాగారు ఆ విషముచే మృతినొంది నందులకు హత్యకు బదులుగా నామె వధింపబడెను.

—: ఫిదకు యూదులు :—

ఖైబరుయూదులు యుద్ధములో నోడిపోయిన విషయము ఫిదకులోనుండు యూదులకుఁదెలిసి పైగంబరులవారి యొద్దకు 'మాభూమిరాఁబడిలో సగముమీకిచ్చెదము అని రాయఁబారను నంపిరి. పైగంబరులవారు దానికి సమ్మతించి యొడంబడిక గావించిరి.

—: వాదిల్ ఖురాయూదులు ;—

ఖైబరుకును తైమాకును మధ్య కొన్నిపురములు గలవు.

వానిని వాదిల్ ఖురా అనుదురు. అచట యూదులు కాపురముం డుచుండిరి. పైగంబరులవారు ఖైబరు నుండి మరలి వాదిల్ఖురా వైపునకు పయనమైరి. ఆవిషయము యూదులకుఁదెలిసి యుద్ధ మునకు సిద్ధమైరి. పైగంబరులవారిపై బాణములు వేసిరి. పైగం బరులవారి బానిస మిద్అమ్ అను నతఁడు పైగంబరులవారి యొంటె అంబారిని దింపుచుండఁగ యూదులు వేసినబాణముచే మరణించెను. తుదకుయుద్ధము జరిగి ఖైబరుయూదులుగావించిన ఒడంబడిక వలె వాదిల్ఖురా యూదులుగావించుకొనిరి. అచటి నుండి పైగంబరులవారు మరలి మదీనాపురము వచ్చిచేరిరి.

—: కొన్ని సరియ్యాలు :—

హిజ్రియేడవయేఁట పైగంబరులవారు హజ్రత్ అబూ బకరును బనీఫజారా తెగను మార్కొనుటకై కొద్దిసైన్యముతో నంపిరి. ఆతెగవారు యుద్ధమాడి తుదకు నోడిపోయిరి. పైగం బరులవారు ముప్పదిమందిని తోడుచేసి హజ్రత్ ఉమరును తుర్బా అనుప్రదేశమునకు పంపిరి. అచటనుండి హవాజను తెగ వారు పాఱిపోయిరి. అందుచే హజ్రత్ ఉమరుగారు తిరిగి మదీనాపురము వచ్చిచేరిరి. అటులే మఱికొందఱిని పరిచారము చేయుటకై పంపిరి.

—: కాబా దర్శనము :—

పైగంబరులవారు హుదైబియాసంధిననుసరించి కాబా దర్శనము కొఱకు యేడవయేఁట జీఖాదా నెలలో నుద్దేశించి గడ చినసంవత్సరమువయనమైన వారందఱు కూడరావలసినదని ప్ర కటించిరి. ఆప్రకటన విని 2000 మంది ముసల్మానులు సిద్ధమై పయనమైరి. పైగంబరులవారు మక్కానుండి 8 మైళ్లదూరమున

ననున్న బల్నెనాహిజ్ అనుచోటున యుద్ధాయుధములన్నియు దీసి 200 మందిని కాపుదలగావిడిచి మక్కాపురము ప్రవేశించిరి. మక్కాఖురైషులు మదీనాగాలి సరిపడక ముసల్మానులు బలహీనులైనారని చెప్పుకొనుచుండిరి. అది విని పైగంబరుల వారు ముసల్మానులు కాబామసీదు ప్రదక్షిణించునపుడు మొదటి మూడు చుట్లలో నిక్కుచు నడువవలెనని యుపదేశించిరి. అటులనే ముసల్మానులందఱు ప్రదక్షిణములో మొదటి మూడుచుట్లు నిక్కుచు నడువసాగిరి. ఖురైషులు అది చూచి ముసల్మానులు బలహీనులని యుద్దేశించినది పొరపాటు అని తలఁచిరి. ముసల్మానులు మహావైభవములో కాబామసీదును దర్శించుచుండిరి. అది ఖురైషుల నాయకులుచూచి సహింపలేక మక్కానుండి దూరమునకుపోయి బసచేసిరి. హుదైబియాసంధి షరతుననుసరించి మూడు దినములు మాత్రము పైగంబరులవారు మక్కాలో నుండిరి. దాని తరువాత మక్కావిడిచి సరిఫ్ అను చోటున ముఖాముచేసిరి.

మక్కాలోనున్న మూడుదినములలో పైగంబరులవారు బీబీమైమూనాగారిని వివాహమాడిరి. పైగంబరులవారు బీబీమైమూనాగారితోఁగూడి పయనమైమదీనాపురము జుల్హజ్ నెలలో వచ్చిచేరిరి.

—: బనీసలీమువారి యుద్ధము :—

పైగంబరులవారు జుల్హజ్ నెలలో 'ఇబ్నెఅబిల్ఔజా' అనువారిని నాయకులుగాఁజేసి 50 మంది ముసల్మానులను బనీసలీము తెగయొద్దకుఇస్లామ్ ప్రచారము చేయుటకై పంపిరి.ముసల్మానులు పోయి బనీసలీమువారికి బోధించిరి. వారుఇస్లామ్‌లో

చేరక ముసల్మానులతో యుద్ధమాడిరి. బనీసలీము తెగవారుచాల మంది యుండుటచే యుద్ధములో ఇబ్బెఅబిల్ఔజా తప్ప మిగిలి నముసల్మానులందఱు వధింపఁబడి స్వర్గలోకము చేరిరి.

హిజ్రీ యెనిమిదవయేఁడు.

—: కాఫర్లు బోధకులను వధించుట :—

పైగంబరులవారు హిజ్రీయెనిమిదవయేఁట మదీనాపుర మునకు చుట్టుపట్లనున్న కుటుంబములవారికి ఇస్లామ్‌ను గూర్చి బోధించుటకు తమశిష్యుల నంపిరి. కాఁబిబ్‌ఉమైరుగారిని 15 మందితో ప్రచారమునకై పంపిరి. వారు సిరియా (షామ్) దేశ ముగో నున్న 'జాతెఇత్తెలా' అను ప్రదేశము చేరి యచటనున్న కాఫర్లకు బోధించిరి. వారు బోధను సమ్మతింపక ముసల్మానుల తో యుద్ధమాడి వారిని వధించిరి. ముసల్మానులలో ఒకఁడు మా త్రము బ్రతికెను. ఆయన వచ్చి యావిషయము పైగంబరులవా రికిఁ దెలిపెను. ఆసంగతి వినిన పైగంబరులవారికి చాలదుఃఖము కలిగెను. కాఫర్లను మార్కొనుటకై గొప్పసైన్యము పంపవలెనని పైగంబరులవారు తలఁచిరి. కాని ఆ కాఫర్లు వేఱుచోటికి పోయి రనువార్తవిని సైన్యమును పంపలేదు.

—: మూతా యుద్ధము :—

మూతా అనుచోటు సిరియా(షామ్)దేశములో నున్నది. అది బైతుల్‌ముఖద్దసు నుండి రెండుదినముల ప్రయాణములో నున్నది. పైగంబరులవారు ఇస్లామ్‌ను గూర్చి యుత్తరములు చుట్టుపట్లనున్న రాజులకు నంపియుండిరి. వానిలో నొకయుత్త రము హారిసుబిబ్‌ఉమైరుగారి చేతనిచ్చి బుస్రారాజునకు పంపిరి. బుస్రారాజుయొక్కగవర్నరగు షురహ్బీలు అనునతఁడు రాయ

బారిగాపోయిన హారిసును వధించెను. ఆ కాలములోఁగూడ రాయ బారులను వధించుట అధర్మమై యుండెను. ఆవిషయముపైగంబరులవారికిఁ దెలిసి యాహత్యకు బదులు తీసికొనుటపై హ్రిబేయె నిమిదవ యేఁట జుమాదల్ ఊలా నెలలోమూఁడువేలసైన్యము సిరియాదేశముపై నంపిరి. బాసినగానుండి పైగంబలులవారిచే విడుదల గావింపఁబడిన జైదుబిన్ సాబిత్ ఆసైన్యమునకు అధిపతిగానుండెను. ఆసైన్యములో గొప్పగొప్ప ముహాజిర్లును అన్సారులును ఉండిరి. అయిన నేమి? ఇస్లామ్ హెచ్చు తగ్గులను పోఁగొట్టునదిగదా!

సైన్యము పీడుకొలుపునపుడు జైదు యుద్ధములో వధింపఁబడి స్వర్గలోకముచేరిన జాఫరెతయ్యారు సేనాధిపతి కావలెను. జాఫరు వధింపఁబడి పరలోకముచేరిన ''అబ్దుల్లాబిన్ రవాహా' సేనాధిపతి కావలెను. అబ్దుల్లాబిన్ రవాహా వధింపఁబడి స్వర్గలోకము చేరిన సైన్యము ఎవనిని గోరునో అతని సేనాధిపతిగఁజేసికొనవచ్చు''నని పైగంబరులవారు ఉపదేశించిరి. సైన్యము ప్రయాణమాయెను. అపుడు ''కొందఱు భక్తులు గుళ్ళలో నుందురు. వారిని స్త్రీలను బిడ్డలను రోగులను వృద్ధులను చంపఁగూడదు'' అనియు ''ముందు శత్రువులను ఇస్లామ్‌లో చేరుఁడనిబోధించుఁడు. వారుసమ్మతించిన యుద్ధమాడఁగూడదు. వారు సమ్మతింపక యుద్ధమాడిన మీరు కూడ మాకొనుఁడు'' అనియు సైన్యమునకు పైగంబరులవారు బోధించిరి. ముసల్మానుల సైన్యము వచ్చుచున్నదనువార్త షురహ్బీల్‌కుఁ దెలిసి అతఁడొక లక్షసైన్యముసేకరించి యుద్ధమునకై సిద్ధమైయుండెను. ఒకలక్షశత్రువులసైన్యమును మూఁడు

వేల ముసల్మానుల సైన్యము మార్కొనవలసివచ్చెను. రెండు పక్షముల సైన్యములకు మూతాయనుచోటునయుద్ధముజరిగెను. పైగంబరులవారు ఉపదేశించునట్లు మొట్టమొదట యుద్ధములో జైదుగారువధింపఁబడిరి. వారి పిదప జాఫరుగారు వధింపఁబడిరి. వారిపిదప అబ్దుల్లాబిక్ రవాహాగారు వధింపఁబడిరి. వారిపిదప ముసల్మానులు హుజ్రత్ ఖాలిదుబిక్ వలీదుగారిని సేనాధిపతిగాఁ జేసికొనిరి. హుజ్రత్ ఖాలిదు యుద్ధభూమిలో గొప్ప శౌర్యముచూపిరి. ఆయుద్ధములో వారిచేత 8 ఖడ్గములు విఱిగెను. తుదకు ఏడుదినముల వఱకు ఘోరయుద్ధము జరిగి శత్రువులే మరలిపోఁగా ముసల్మానులు కూడతిరిగిమదీనాపురము వచ్చిచేరిరి.

—: పైగంబరులవారి దివ్యదృష్టి :—

మూతాయుద్ధము జరుగుచున్నపుడు పైగంబరులవారు మదీనామసీదులో కూర్చుండి తపదివ్యదృష్టితో యుద్ధభూమిలో జరుగుచున్న విషయములు చూచుచు తమశిష్యులకు నిట్లు తెలిపిరి. "జైదు వధింపఁబడెను. జాఫరు సేనాధిపత్యము వహించి వధింపఁబడెను. అబ్దుల్లాబిక్ రవాహా సేనాధిపతియై యుద్ధమాడి వధింపఁబడెను. దేవునిఖడ్గములలో నొక ఖడ్గము (ఖాలిదుబిక్ వలీదు) సేనాధిపత్యము వహించెను. ముసల్మానుల సైన్యము రక్షింపఁబడెను." ఆయుద్ధములోనే ఖాలిదుబిక్ వలీదు గారికి "సైఫుల్లా" (దేవునిఖడ్గము) అనుబిరుదు పైగంబరుల వారొసంగినది. అప్పటినుండి యిప్పటి వఱకును ఖాలిదుగారు ఆబిరుదుతోనే పిలువఁబడుచున్నారు.

—: మక్కా విజయము. :—

—: బనూబకరు వారును ఖురైషులును గావించిన హత్య. :—

హుదైబియాసంధి ననుసరించి 'ఖుజాఆ' తెగవారు

పైగంబరులవారి పక్షమున చేరిరి. ఖుజాఆ శత్రువులైన బనూ బకరు లెగవారు ఖురైషుల పక్షమున చేరియుండిరి. ఆరెండు లెగలలోపూర్వమునుండి కలహములునుయుద్ధములును జరుగుచు వచ్చుచుండెను. కాని ఇస్లామ్ ప్రచారము వలన వారందఱు తమతమ కలహములు కొంతవఱకు మానుకొని ముసల్మానులను మార్కొనుటకే యత్నించుచుండిరి. హుదైబియాసంధి యగుట చే దేశములో శాంతము కలిగెను. బనూబకరువారు తమ పూర్వవిరోధుల పై పగ దీర్చుకొనుటకు నిదే సమయమని ఆక స్మికముగ 'ఖుజాఆ' లెగవారిపైబడి వధింపసాగిరి. బనూబకరు వారికి ఖురైషులు యుద్ధ సామగ్రిలిచ్చి సహాయ మొనర్చిరి. అబూసుఫ్యాన్కుమారుడగు ఇక్రమా సఫ్వాను, సుహైలుమొద లైన ఖురైషునాయకులు మాఱువేషములతో బనూబకరువారి పక్షమున చేరి 'ఖుజాఆ' వారితో యుద్ధమాడిరి. ఆయుద్ధములో 'ఖుజాఆ' లెగవారికి చాల ప్రాణనష్టము గలిగెను. అప్పుడు హుదైబియాసంధికి విరుద్ధముగ ఖురైషులు బనూబకరువారికి లోడు పడి సంధిషరతులనతిక్రమించిరి. ఖుజాఆలెగవారు సంధిలో ముస ల్మానుల పక్షమున చేరినవారు. కావున 'ఖుజాఆ' లెగవారిలో నలుబదిమంది మదీనాపురమునకు వచ్చి ఖురైషులును బనూ బకరువారును గావించినఘోరహత్యను దెలిపి పైగంబరులవారి సహాయము గోరిరి. ఆహత్య విషయము పైగంబరులవారు విని చాలవ్యసనపడిరి.

—: సంధిరద్దగుట. :—

పైగంబరులవారు మక్కాఖురైషుల యొద్దకు "వధింప బడినవారి హత్యాపరాధము ఇయ్యవలసినది. లేక ఖురైషులు

బనూబకరువారిని వీడవలసినది. లేక హుదైబియా సంధిరద్దు చేయఁబడవలసినది" అని రాయబారము పంపిరి. ఖురైషులు మూఁడుషరతులలో హుదైబియాసంధిని రద్దుపఱచుటకు సమ్మతించిరి. కాని తిరిగి ఖురైషులు పైగంబరులవారి యొద్దకు హుదైబియాసంధిని కొత్తగాఁ జేయుటకై అబూసుఫ్యానును పంపిరి. అబూసుఫ్యాను పైగంబరులవారి సమ్ముఖమునకు వచ్చి సంధిని గూర్చియడిగెను. పైగంబరులవారు దానికి బదులు చెప్పక యూరకుండిరి. పిదప అబూసుఫ్యాను హజ్రత్ అబూబకరుగారిని హజ్రత్ ఉమరుగారిని పైగంబరువారియొద్ద సిఫారసు చేయుఁడని కోరెను. వారుమేము చేయలేమని చెప్పిరి. అపుడు అబూసుఫ్యాను పైగంబరులవారి కుమార్తెలగు బీబీఫాతిమాగారి సన్నిధికి వచ్చెను. అచట హజ్రత్ హసన్‌గారు (పైగంబరులవారి మనుమలు) కూర్చుండియుండిరి. అపుడు వారికి అయిదేండ్ల వయస్సు. అబూసుఫ్యాను "హసను సంధి గూర్చి చెప్పిన యీదినమునుండి అదేబియూనాయకుఁడని పిలువఁబడు"నని చెప్పెను. దానికి బీబీఫాతిమాగారు 'సంధినిగూర్చి చెప్పుట పిల్లలపనికాదు" అనిపలికిరి. తుదకు హజ్రత్ అలీ యొద్దకురాఁగా వారు "నీవే మసీదులో పోయి నేనే అభయ మొసంగితినని చెప్పిపొమ్ము. దానికిమించినది వేఱునీవు చేయ లేవు" అని చెప్పిరి. అబూసుఫ్యాను అటులే చేసి మదీనా నుండి మక్కాపురముచేరెను. మదీనాలో జరిగినవిషయము ఖురైషులు విని "నీవుపోయినది వృథ యాయెను. నీవు అభయ మొసంగిన ఫలమేమి? దానికి ముహమ్మద్ సమ్మతించెనా? అని వానిని చీవాట్లు పెట్టిరి.

—: హోతిబు గారి లేఖ :—

పైగంబరులవారు మక్కాపురముపై దాడి వెడలుటకై సిద్ధమైరి. వారిపక్షమున నున్నవారి కందఱికిని దెలిపిరి. ఆవిషయము మాత్రము మక్కాఖురైషులకుఁదెలియలేదు. 'హాతిబ్ బిన్ బల్తా' రహస్యముగా ఖురైషులకు "పైగంబరులవారు మక్కాపై దండెత్తుటకై సిద్ధపడుచున్నారు" అని వ్రాసి యాలేఖను ఒకస్త్రీచేతనిచ్చి పంపెను. ఆరహస్యవిషయము పైగంబరులవారికి దేవుఁడు తెలిపెను. అప్పుడు పైగంబరులవారు హజ్రత్ అలీగారిని మఱియిద్దఱిని లోడుచేసి యాలేఖను తీసికొనివచ్చుటకై పంపిరి. వారు గుఱ్ఱములపై నెక్కిపోయి లేఖను తీసికొని పోవుచున్న స్త్రీని పట్టుకొనిరి. ఆమె నాయొద్దలేదని పలికి తుదకు బెదరింపఁగా కొప్పులోనుండి లేఖను తీసియిచ్చెను. ఆ లేఖ పైగంబరులవారియొద్దకు గొనివచ్చిరి. ఆలేఖను వ్రాసిన హాతిబుగారిని పిలిచి పైగంబరులవారు దానిఁగూర్చి యడిగిరి. వారు "ప్రవక్తా! నేనుచేసిన తప్పిదము ఒప్పుకొనుచున్నాను. నాబంధువులు మక్కాలోనున్నారు. వారికి తోడుపడు వారెవరునులేరు. అందుచే లేఖవ్రాసి ఖురైషులకు మేలుచేసిన వారు నాబంధువులను కాపాడుదురని తలఁచి అట్లుచేసితినని విన్నవించిరి. అప్పుడు పైగంబరులవారు వారిని క్షమించిరి.

—: ముసల్మానులు దాడివెడలు. :—

హిజ్రీయెనిమిదవయేఁట రమ్జానునెలలో పైగంబరులవారు 10,000 సైన్యములో పయనమై మక్కాపురమునకు నొకదినము ప్రయాణమున నున్న 'మర్ఱుజహ్రాను' అనుప్రదేశమున ముఖాముచేసిరి. ఖురైషులకు పైగంబరులవారు వచ్చు

చున్నారనువార్త తెలిసి నిజము తెలిసికొనుటకై అబూసుఫ్యాను
ను మఱికొందఱిని పంపిరి. వారు పైగంబరులవారి సైన్యము
ముఖామునచేసియున్న చోటునకు సమీపించి సైన్యము కాల్చుచు
న్న పదివేల పొవులను చూచి యింత గొప్పసైన్యము యెక్క-
డ నుండివచ్చెనో యని భీతిల్లిరి. రాత్రియందు అబూసుఫ్యాను
ముసల్మానుల సైన్యమును సమీపింపఁగా పైగంబరులవారి
గుడారమును కాపుదల చేయుచున్న భటులు అబూసుఫ్యానును
గుర్తించి పట్టుకొని పైగంబరుల వారియొద్దకు దీసికొనివచ్చిరి.
హజ్రత్ అబ్బాసుగారు పైగంబరులవారి యొద్దకుపోయిఅబూ
సుఫ్యానునకు ''నేను అభయమొసంగితి'' ననిచెప్పిరి. అబూసు
ఫ్యాను గావించియున్న కుట్రలును విరోధములును పెక్కులు
గలవు. వానినంబట్టిచూచిన అతఁడు అభయమొసఁగఁదగినవాఁడు
కాఁడు. అయినపైగంబరులవారు అతఁడు పూర్వము గావించిన
విరోధములన్నిటినిక్షమించి ప్రాణరక్షణ మొసంగి ''ఓ అబూసు
ఫ్యాను! ఇంకను 'దేవుఁడు ఒక్కఁడేయని విశ్వసింపలేదా? నేను
దేవుని ప్రవక్తనని ఇంకను నీకుఁదెలియలేదా? అని ప్రశ్నింపఁగా
''నేను దేవుఁడు ఒక్కడేయని విశ్వసించితిని'' అని పలికి
ఇస్లామ్‌లోచేరెను. ఆయన తుదకు గొప్ప విశ్వాసముగల
ముసల్మానుఁడాయెను. ముసల్మానుల సైన్యము మక్కాపురము
నకు పయనము కాఁగా పైగంబరులవారు అబూసుఫ్యానునకు
సైన్యము చూపుఁడని హజ్రత్ అబ్బాసుగారితోఁ జెప్పిరి.
అబ్బాసుగారు అతని నొకకొండతిప్పపైకి తీసికొనిపోయి సైన్య
ము చూపుచుండిరి. అబూసుఫ్యాను సైన్యమును చూచుచు
వారి కుటుంబములను గూర్చి అబ్బాసుగారి నడుగుచుండెను.

వారు సైన్యములవారి కుటుంబములను గూర్చి చెప్పుచుండిరి. అన్సారులు మహావైభవముతో పోవుచుండిరి. సాదుబిన్ ఉబాదా గారు అన్సారుల సైన్యమునకు నధిపతిగానుండిరి. వారు అబూసుఫ్యానును సమీపించి చూచి " ఈదినము ఘోరయుద్ధము సంభవించును. కాబామసీదులో యుద్ధమాడుట ధర్మమగును" అనిచెప్పసాగిరి. అందఱికన్నవెనుక పైగంబరుల వారుండిరి. పైగంబరులవారు అబూసుఫ్యానుండు చోటు సమీపింపగా ఓమహానుభావా! దీనికిముందు సాదుబిన్ ఉబాదా పలికిన మాటలు మీరువిన్నారా అనివిన్నవించెను. అపుడు పైగంబరుల వారు "సాదుచెప్పినదినిజముగాదు. ఈదినము కాబామసీదుచాల గౌరవింపబడును" అనిచెప్పి సాదుచేతిలోనున్న నాయకత్వపు జెండాను అతనికుమారునిచేత నిచ్చుటకు నాజ్ఞాపించిరి. పైగంబరులవారు "ఖాలిదుబిన్ వలీదు గారికి మక్కాపురములో క్రింది వైపు నుండి ప్రవేశించుటకై యాజ్ఞాపించి తాము మక్కాపురములో పైభాగము నుండి ప్రవేశించిరి. పైగంబరులవారు "అబూసుఫ్యాను గృహములో ప్రవేశించి శరణుచొచ్చువాడును, తన యింటి తలుపు మూసికొనువాడును, తనయాయుధములు నేలపడవేయువాడును, కాబామసీదులో ప్రవేశించువాడును రక్షింపబడును" అని ప్రకటన గావించిరి. అట్టిప్రకటన గావింపబడిన కొందఱు ఖురైషులు యుద్ధమాడుటకై యుద్యోశించి ఖాలిదుబిన్ వలీదును మార్కొనిరి. ఖాలిదుబిన్ వలీదునకును ముసల్మానుల సైన్యమునకును ఖురైషులు యుద్ధమాడు నంతవఱకు యుద్ధము ప్రారంభింపఁ గూడదని పైగంబరులవారు ఆజ్ఞాపించి యుండిరి. దానిననుసరించి ఖాలిదుగారు యుద్ధమునకై సిద్ధము

గా లేకుండినను ఖురైషులే ప్రప్రథమమున ముసల్మానులపై బడి వధింపసాగిరి. ఇద్దఱు ముసల్మానులు పరలోకముచేరిరి. అది చూచి ఖాలిదుగారును మార్కొని యుద్ధమాడి ఖురైషులను తఱుమగొట్టిరి. ఖురైషులు పాతిపోయిరి. వారిలో అబూజెహుల్ కుమారుడగు ఇక్రిమా యుండెను. ఆయుద్ధములో 13 మంది ఖురైషులు వధింపబడిరి. పైగంబరులవారు మక్కాపురములో శాంతముగా నెట్టియాటంకము లేక ప్రవేశించి కాబామసీదునకు వచ్చిరి. కాబామసీదులో 360 విగ్రహము లుండెను. వానినన్ని టిని పడగొట్టిరి. పటగొట్టునపుడు "సత్యమువచ్చెను. అసత్యము నశించెను. నిశ్చయముగా నసత్యము నశించునదియే?" అని చెప్పుచుండిరి. కాబామసీదు గోడలపై గూడబొమ్మలు చిత్రింపబడియుండెను. వానినన్నిటిని తుడిపించిరి. కాబామసీదు నుండి విగ్రహములను దీసి బొమ్మలను దుడిచి శుద్ధిగావించిన పిదప పైగంబరులవారు కాబామసీదులో ప్రవేశించి నమాజు చేసిరి. దానిపిదప కాబామసీదు ద్వారమున నిలిచియిట్లు ఉపన్యసించిరి.

ఉపన్యాసము.

దేవుడు అద్వితీయుడు. అతనికి సాటిలేదు. దేవుడు తనసేవకునకిచ్చిన విజయవాగ్దానము పూర్తిచేసి తోడుపడెను. దేవుడు శత్రువుల సైన్యమును పరాజితమొనర్చెను. వినుడు అన్ని అహంకారములును పురాతన హత్యలపగయును పూర్వాపరాధములును నాపాదములక్రింద తొక్కబడినవి. కాని కాబామసీదు ధర్మకర్తృత్వమును ఆధిపత్యమును యాత్రికులకు నీళ్లిచ్చు నధికారమును పూర్వమువలె జరుగును. ఓఖురైషు వంశీయులారా! ఇపుడు దేవుడు మీపురాతనాహంకారమును వంశ

జాతి భేదముల ఘనతను నశింపఁ జేసెను. మానవులందఱును మూలపురుషుఁడగు ఆదమునంతతివారలే. ఆదము మట్టితో సృజింపఁబడెను. (కావున నెట్టిజాతిభేదములుండ కూడదు). దేవుఁడిట్లు ఖురాన్ షరీఫులోనెల విచ్చుచున్నాఁడు. ఓమానవులారా! మేము మిమ్ము స్త్రీపురుషులనుండి సృజించితిమి. మీరు గుర్తింపఁబడుటకై తెగలుగను వంశములుగను సృజించితిమి. మీలోనెవఁడు ఎక్కువభక్తిగలవాఁడో వాఁడే దేవునికి చాల ప్రియుఁడు.

ఉపన్యాసములో ముఖ్యమైన అంశములను పైగంబరుల వారు ఉపన్యసించిరి. ఇస్లామ్‌లో ముఖ్యమైనది అద్వితీయత (తౌహీదు). దాని గూర్చి ప్రప్రథమునఁ జెప్పిరి. అరబ్బులలో నొకపురాతన దురాచారముండెను. ఎవఁడైనఒకని వధించినచో వధింపఁబడిన వానిబంధువులు హత్యగావించినవానిని వధించుటయేగాక వాని వంశములవారిని అన్యాయముగా వధించుచుండిరి. ఆహత్యలని పగ పెక్కుతరముల వఱకుఁ దీర్చుకొనుచుండిరి. ఆహత్యవిరోధమును. దీర్చుకొనుట మహాగౌరవముగాఁ దలఁచి డంబాలు కొట్టుకొనుచుండిరి. కావున పైగంబరులవారు అట్టి అహంకారములను రద్దుచేసిరి.

—: జాతిభేదము లుండకూడదు :—

ఇతర దేశములో నున్నట్లు పూర్వము అరేబియా దేశములో కూడ జాతిభేదములుగలవు. వాని ననుసరించి కొందఱు హీనదశలో నుండిరి. నిజము చూచిన అందఱు మానవులే. ఒక స్త్రీపురుష జాతినుండి పుట్టినవారే! పుట్టుటలో సృష్టినిబట్టి యెట్టి భేదములులేవు. గుణశీలములను బట్టి ఘనత లభించును గాని యొకజాతిలో పుట్టినమాత్రమున ఘనతలభింపదు. అందఱు

మానవులును జాతిభేదములు లేక సమానమైన దర్జాగలిగి సోదరభావములో నుండవలెనని ఇస్లామ్ యొక్క ముఖ్యధర్మము. దాని గూర్చి పైగంబరులవారు ఉపదేశించి జాతిభేదములను నశింపఁజేసిరి.

—: లోఁబడిన శత్రువులను క్షమించుట :—

ఉపన్యాసము ముగిసిన పిదప అచటనున్న వారి వైపు పైగంబరులవారు చూచిరి. ఆజనసమూహములో ముసల్మాను లను నాశము చేయవలెనని గొప్ప హింసలు గావించిన ఖురైషు నాయకు లుండిరి. పైగంబరులవారు ఆఖురైషులను చూచి "మీవిషయమై నేనేమి చేయనున్నానో మీకుఁ దెలియునా?" అని ప్రశ్నించిరి. ఖురైషులు కఠినులయ్యు పైగంబరువారి స్వభావము దెలిసినవారు గావున అఖున్ కరీమున్ వబ్నుఅఖిన్ కరీమిన్ మీరు గొప్పవారైన సహోదరులు. గొప్పసహోదరుని కుమారులు. మీరు కనికరింతురనియే మానమ్మకము అనిబదులు చెప్పిరి. పైగంబరులవారు "మిమ్ములక్షమించితిని. మీపై నెట్టి నేరము మోపను. మిమ్ము విడిచి పెట్టితిని" అని పలికిరి.

—: ఖురైషులు ఇస్లామ్‌లో చేరుట :—

అంతలో నమాజువేళకాఁగా హజ్‌రత్ బిలాలు గారు "అజాను" ఇచ్చిరి. దానిపిదప నమాజు చేసిరి. నమాజు ముగిసిన పిదప పైగంబరులవారు సభాను కొండ దగ్గఱ ఎత్తు ప్రదేశమున కూర్చుండి యుండిరి. ఇస్లామ్‌లో చేరువాఁడు వచ్చి పైగంబరులవారి చేతిలో చేయివేసి ఇస్లామ్ మతములో స్థిరముగా నుందుమనియు దేవునికి సాటికల్పింపమనియు దొంగలింపమనియు, వ్యభిచారము చేయమనియు, అన్యాయముగ హత్యలు

కావింప మనియు, ఆడుబిడ్డలను వధింప మనియు ఎవ్వనిపై అప నింద మోపమనియు, ఖరారు చేయుచుండిరి. పురుషులు ఖరారు చేసినపిదప స్త్రీలువచ్చి ఇస్లామ్‌లో చేరుచుండిరి. ఆస్త్రీలలో పైగంబరులవారి పినతండ్రియగు హజ్‌రత్ హంజా యొక్క గుండెకాయను ఒహుదు యుద్ధములో నమలిన హింద బుర్ఖా వేసికొనివచ్చెను. ఆమెధైర్యముతో పైగంబరులవారి నిట్లుప్రశ్నించెను. ''ఓ దేవునిప్రవక్తా! మేమేవిషయమునుగూర్చి ఖరారు చేయవలెను!'' పైగంబరులవారు 'దేవునికి సాటికల్పింప మనియు దొంగిలింపమనియు ఆడుబిడ్డలను వధింపమనియు' అని బదులు చెప్పిరి. అట్లుస్త్రీలును పురుషులును ఇస్లామ్‌లోచేరిరి.

—: పాతిపోయిన ఖురైషులను క్షమించుట. :—

ఖురైషులలో కొందఱు పాతిపోయిరి. వారిలో సఫ్వానుబిన్ ఉమయ్యా అనునతడు జిద్దాపురమునకు పాతిపోయెను. అతడు పోయిన విషయము ఉమైర్‌బిన్ వహబు పైగంబరుల వారికిఁ దెలిపెను. అపుడు పైగంబరులవారు అభయసూచకముగా తమతలపాగ నొసంగిరి. ఉమైరు జిద్దాపురమునకుఁ బోయి సఫ్వానును పిలిచికొనిమక్కాపురమునకు వచ్చెను. అబ్దుల్లాబిన్ జబారా అనుకవి పైగంబరులవారిని తనపద్యకావ్యములో దూషించుచుండెను. అతడు నజ్రాను దేశమునకు పాతిపోయి తిరిగివచ్చి ఇస్లామ్‌లోచేరెను. అబూజెహలు కుజూరుడగు ఇక్రిమా యమను దేశమునకు పాతిపోఁగా అతని భార్య పైగంబరులవారి నుండి అభయపత్రిము దీసికొనిపోయి యతని యమను దేశమునుండి పిలిచికొనివచ్చెను. పిదప ఇక్రిమా ఇస్లామ్‌లో చేరెను. ఇఁక మేము అతనిని హజ్‌రత్ ఇక్రిమా అని

పిలుతుము. చూచితిరా పైగంబరులవారి క్షమాపణ సుగుణము! శత్రువులను శిక్షించుటకై శక్తిగలిగియు క్షమించిరి. అట్టి వారుండుట అరుదుగదా! కాబామసీదులో నున్న బొక్కస మును అక్లేయుంచిరి. పైగంబరులవారు మక్కావిజయునైనపిదప 15 దినముల వఱకు మక్కాపురములో నుండిరి.

—: ఖుజైమావారి నోదార్చుట :—

మక్కానగరము విజయునైన పిదప పవ్వాలునెలలో ఖుజైమా వంశమువారికి ఇస్లామ్ బోధించుటకై ఖాలిదుబిన్ వలీదుగారికి350మంది తోడుగనంపిరి. ఖుజైమావారుండుచోటు మక్కాపురము నుండి యొకదినప్రయాణమునన్నది. ఖుజైమావారు ఇస్లామ్‌లోచేరిరి. కాని ముసల్మానులైతిమని స్పష్టముగా జెప్పలేక సబానా(మేమితరమతములోచేరితిమి)అని చెప్పిరి. అది తెలియక ఖాలిదుగారు వారిలో కొందఱిని వధించి మఱి కొందఱిని ఖైదీలుగాబట్టిరి. ఆసంగతి పైగంబరులవారికిదెలిసి ఖాలిదు గావించిన బొరపాటునకు కోపించి తమ రెండుచేతు లెత్తి ఓదేవా నేను ఖాలిదును బోధించుటకు మాత్రము పంపి తిని. యుద్ధమాడుటకు పంపలేదు. ఖాలిదు గావించిన హత్య నాకిష్టముగానిది'' అని చెప్పి దేవుని ప్రార్థించిరి. దాని పిదప పైగంబరులవారు హజ్రత్ అలీగారి చేత సొమ్మిచ్చి ఖుజైమా వారి వంశములో వధింపబడిన వారికి హత్యాపరాధముగ సొ మ్మిచ్చి యోదార్చుటకై పంపిరి. హజ్రత్ అలీగారు పైగంబ రులవారి యాజ్ఞ ప్రకారము ఖుజైమావారి యొద్దకు వచ్చి వా రికి సొమ్మునిచ్చి యోదార్చిరి. ఆహత్యలో నొక కుక్క గూడ వధింపబడియుండెను. దానికిగాను ధనమొసంగిరి. అట్లువారిని

ఓదార్చి హజ్‌రత్ అలీగారు పైగంబరులవారి సన్నిధికి వచ్చి చేరిరి. చూచితిరా పైగంబరులవారి ధర్మపాలనము!

హునైను యుద్ధము.

మక్కాపురమునకు చుట్టుపట్లనున్న అరబ్బుల కుటుంబములవారు ఖునైషులు ఓడిపోయి మక్కాపురమును పైగంబరులవారు జయించినచో వారు నిజముగ దేవుని ప్రవక్తలేయని తలంచి దానికిఁ గాను ఎదురు చూచుచుండిరి. మక్కావిజయము కాఁగానే గుంపులు గుంపులుగా తామే వచ్చి ఇస్లామ్‌లో చేర సాగిరి. కాని హవాజను సఖీపు అను పెద్దకుటుంబముల వారు ఇస్లామ్ వ్యద్ధినిచూచి సహింపలేక యెటులైన ఇస్లామ్‌ను నాశము చేయవలెనని యాలోచించి గొప్పసైన్యముకూర్చిరి. మక్కాపురము జయింపఁబడినది అనివిని ఇఁక ముసల్మానులకు నవకాశమియ్యరాదు. ఇచ్చినచో వారివృద్ధిని అడ్డగించుటకు నెవరికిని శక్యముగాదు అనితలంచి యుద్ధమునకై సిద్ధమై మక్కాపైదాడి వెడలి హునైను అనుచోటున ముఖాముచేసిరి. వారికి సేనాధిపతి గాబొఫుబిక్‌మాలికుఁడొకఁడు. వారికి నాలుగువేల సైన్యముండెను. హునైను ప్రదేశము మక్కాపురమునకును తాయెఫుపట్టణమునకు మధ్యనున్నది. ఆవిషయము పైగంబరులవారికిఁదెలిసి విధిలేక శత్రువులను మార్కొనుటకై హిజ్రీనెనిమిదవయేఁట షవ్వాలునెలలో పయనమైరి. 12 వేలమంది సైన్యముండెను. ఆ సైన్యములో 2 వేలమంది కొత్తగా ఇస్లామ్‌లోఁ జేరినవారు గూడ నుండిరి. 'మేము 12 వేలమంది యున్నాము. మమ్మెవరు మార్కొనఁగలరు?' అనుఅహంకారవాక్యములు ముసల్మానులు పలికిరి. ఆమాట దేవునికి ప్రీతికాదుగదా! అందుచే యుద్ధము

పారంభముకాగానే, శత్రువులు కురిపించిన బాణములచే నిలువ లేక ముసల్మానులు చెల్లాచెదరైపోయిరి. ఆయుద్ధభూమిలో పైగంబరులవారు ఒంటరిగా నిలిచియుండి అనస్ నబియ్యులాకజిబ్ వఅనబ్నుఅబ్దిల్ ముత్తలబ్ '(నేను నిజముగా దేవునిపవక్తను. అబద్ధముగాదు. నేనుఅబ్దిల్ముత్తలబు యొక్క పుత్రుడను.) అని పలుకుచుండిరి. అట్టి సమయములో స్థిరులై నిలిచియుండుట పైగంబరులవారి మహిమయే గదా! అపుడు పైగంబరులవారు కుడిపక్కను యెడమపక్కను చూచి ఓఅన్సారులారా! అని పిలువగా వచ్చితిమి వచ్చితిమి అనిచెప్పుచు పైగంబరులవారిని చుట్టుకొనిరి. పైగంబరులవారి పినతండ్రియగు హజ్రత్ అబ్బాసుగారు పైగంబవారి సవారిక్లైము పట్టుకొనియుండిరి. ముహాజిర్లను అన్సారులను పిలుచుటకై అబ్బాసుగారి నాజ్ఞాపించిరి.

—: ముసల్మానుల విజయము :—

అబ్బాసుగారు పిలువగా నందఱు శిష్యులు యుద్ధభూమిలో తిరిగి వచ్చి పైగంబరువారిచుట్టు నిలిచి మహాశౌర్యముతో శత్రువులను మార్కొనిరి. అపుడు యుద్ధముతీరుమాఱిపోయెను. శత్రువులు పరాజితులై పాఱిపోయిరి. పట్టువడినవారి చేతులకు సంకెలలు వేయఁబడెను. తుదకు ముసల్మానులకు విజయము లభించెను. ఓడిపోయిన సైన్యములో కొందఱు తాయెఫు కోటలోనికిఁ బోయిదాఁగుకొనిరి. మఱికొందఱు బొతాసు అనుచోటు చేరిరి. తాయెఫు చేరినవారిలో యుద్ధవీరులును సేనాధిపతియగు కాఫుబిన్‌మాలికు నుండిరి. బొతాసు చేరినవారిలో శత్రువుల ఆలు బిడ్డలును వారిసొత్తులు నుండెను.

—: ఔతాసు యుద్ధము :—

పైగంబరులవారు ఔతాసులో నున్నశత్రువులను మార్కొనుటకై అబూఆమిర్ గారిని సేనాధిపతిగాఁజేసి కొంతసేనను పంపిరి. వారు ఔతాసుచేరఁగా నచటశత్రువులు వారితోయుద్ధ మాడిరి. అబూఆమిర్ గారు యుద్ధములో వధింపఁబడి స్వర్గలోకము చేరిరి. వారిపిదప అబూమూసా అష్అరీగారు సేనాధిపత్యము లహించి యుద్ధమాడిశత్రువులను ఓడించి వారిసొత్తులను ఆలుబిడ్డ వనుభటులనుపట్టుకొనిరి. ఆవిషయము పైగంబరులవారికిఁ దెలిసి ఖైదీలను విజయపు సొత్తును 'జయిర్రానా' అనుప్రదేశమునకు తీసికొనిపోయి జాగ్రత్తపఱుపుఁడని ఆజ్ఞాపించిరి. ఆప్రకారమే ఔతాసు నుండి ముసల్మానులు ఖైదీలను సొత్తును జయిర్రానకు దీసికొని పోయి యచట భద్రముచేసిరి.

—: తాయెఫు కోట ముట్టడి :—

పైగంబరులవారు హునైనుయుద్ధము ముగిసిన పిదప తాయెఫులోనున్న సైన్యమును మార్కొనుటకై పయనమై తాయెఫుకోటను ముట్టడించిరి. శత్రువులు కోటబురుజులనుండి బాణములు ముసల్మానులపై వేయసాగిరి. దానిచే కొందఱు ముసల్మానులు వధింపఁబడి స్వర్గలోకము చేరిరి. ముసల్మానులు 20 దినములవఱకువిడువకకోటనుముట్టడించియుండిరి. కానివిజయము లభింపలేదు. పైగంబరులవారు నౌఫిల్ బిన్ముఆవియాగారిని పిలిచి ముట్టడినిగూర్చి యాలోచింపఁగా అతఁడు 'నక్క బిలములో దూఱినది. ప్రయత్నించిన పట్టువడును. లేక విడిచి పెట్టినను యేమియు భయము లేదు' అనిచెప్పెను. అదివిని పైగంబరులవారు సైన్యము కోటముట్టడిచాలించి జయిర్రానాకు పయనము కావ

లెనని యాజ్ఞాపించిరి. ముసల్మానులు శత్రువులను శపింపుఁడని పైగంబరులవారితో విన్నవించిరి. కాని పైగంబరులవారు కోపముతో బదులుగ 'అల్లాహుమ్మ, ఇహ్‌ది-సఖీఫ్, వాతి బిహిమ్ (ఓ దేవా! సఖీఫువారికి సన్మార్గము చూపి నా యొద్దకు వారు వచ్చునట్లు చేయుము.) అని శత్రువులను దీవించిరి (తుదకు పైగంబరులవారు దీవించినట్లే సఖీఫువారు పైగంబరులవారి సన్నిధికి వచ్చి ఇస్లామ్‌లో స్వయముగానే చేరిరి.) పైగంబరులవారు తాయెఫుకోట ముట్టడిచాలించి జయిత్రానాకుపోయి జూఖాదా నెల 5 వ తేదిని చేరిరి.

—: విజయ సొత్తు :—

యుద్ధములో పట్టుపడిన ఖైదీలును, స్త్రీలును, బిడ్డలును వెరసి 6 వేలవఱకుండిరి. 24 వేలుఒంటెలును, 4000 మేకలును, 40 వేలు తులముల వెండియు విజయపుసొత్తుగా ముసల్మానులకు లభించినది. ఆసొత్తు యుద్ధధర్మప్రకారము సైనికులకు పంచిపెట్టఁబడెను. బానిసలుగా వచ్చిన ఖైదీల విషయము వారి బంధువులు వస్తారేమో యని పైగంబరులవారు ఎదురుచూచి యెవరును రానందున యుద్ధధర్మ ప్రకారముగ ఖైదీలను బానిసలుగా సైన్యమునకు నొసంగిరి. క్రొత్తగా ఇస్లామ్‌లో చేరిన మక్కా-ఖురైషులకు బహుమానముగా పైగంబరులవారు వంద వంద ఒంటెలు హెచ్చుగా నిచ్చిరి. అదిచూచి కొందఱు అన్సారు ఖురైషులకు నెక్కుడు సొత్తునిచ్చి మాకియ్యలేదని చెప్పుకొనిరి. ఆవిషయము పైగంబరులవారికిఁ దెలిసి అన్సారులందఱిని పిలిచి వారువిన్నవార్తను గూర్చి ప్రశ్నించిరి. అపుడు అన్సారులలోని పెద్దవారు లేచి "మీరు వినినది నిజమే. మనలో పెద్ద

వార్ల్లు పలుకలేదు. కాని యీవనులు పొరపాటులో నట్లు చెప్పిరి." అని విన్నవించిరి. అదివిని పైగంబరులవారు "ఓ అన్సారులారా! కొత్తగా ఇస్లామ్‌లో చేరిన ఖురైషులనాయకులకు బహుమానముతో వారిని ప్రోత్సాహపఱచుటకై యొసంగితిని. వారు సొత్తును దీసికొని పోవుచున్నారు. మీరు మా వెంట దేవునిపవిత్రను దీసికొనిపోవుటకు ప్రీతిపడరా?" అని బోధింపగా అన్సారులు మాకు సమ్మతమే అని వినయభక్తులతో విన్నవించిరి.

—: ఖైదీలను వదలుట. :—

ఖైదీలను విడిపించుటకై హవాజనువారి రాయబారులు పైగంబరులవారి సన్నిధికి వచ్చి వానిగూర్చి ప్రశ్నించిరి. అప్పుడు పైగంబరులవారు "సొత్తుకావలెనా? లేక ఆలు బిడ్డలు కావలెనా? రెండింటిలో నేదైనా నొకటి సమ్మతింపుడు" అనియుపదేశింపగా వారు ఆలుబిడ్డలు కావలెనని పలికిరి. పైగంబరులవారు తమభాగములోను తమ బంధువుల భాగములోను వచ్చిన ఖైదీలను విడుదలచేసిరి. మిగిలిన సైన్యమువారి భాగములో వచ్చిన ఖైదీలను గూర్చి ముసల్మానులతో వదలుడని హవాజనుగారి కొరకు సిఫారసుచేసిరి. ముసల్మానులు పైగంబరులవారి సిఫారసు చొప్పున తమతమ భాగములలో వచ్చిన ఖైదీలను విడిచి పెట్టిరి. అట్లు పైగంబరులవారి దయచే బానిసలుగా నున్న 6 వేలమంది ఖైదీలు విడువబడిరి.

—: దాదిహలీమా గారి కుమార్తెను గౌరవించుట. :—

ఆఖైదీలలో పైగంబరులవారి దాది హలీమాకుమార్తె మీమా యుండెను. పైగంబరులవారు ఆమెను చాలగౌరవించి

తమదుప్పటి పఱచి యామెను కూర్చుండఁబెట్టిరి. ఆమెకు గొప్ప బహుమానములిచ్చి "యిష్టపడినచో నాయొద్ద నుండవచ్చును లేక కుటుంబమువారివెంట పోవచ్చు" నని పైగంబరులవారు చెప్పిరి. ఆమెతన కుటుంబమువారితో పోవుటకు సమ్మతింపఁగా గొప్పమర్యాదలు గావించి పంపిరి. పైగంబరులవారు జయిర్రా నా చోటునందు 13 దినముల వఱకుండి యచటనుండి కాబామసీదును దర్శించుటకుపయనమై మక్కాపురము ప్రవేశించిరి. దర్శనము (ఉమ్రా) ముగిసిన పిదప మక్కావారికి ఇస్లామ్ ధర్మములు నేర్పుటకై మఆజుబిన్ జబలుగారిని నియమించి మదీనాపురమునకు పయనమైరి.

—: ఇబ్రాహీం పుట్టుట :—

హిజ్రీయెనిమిదవయేఁటనే పైగంబరులవారికి బీబీమారియాగారియందు పుత్రుఁడు గలిగెను. ఆయనకు ఇబ్రాహీము అనిపేరు పెట్టిరి. పైగంబరులవారు ఇబ్రాహీమును చాల ప్రేమించుచుండిరి. హిజ్రీపదియవయేఁట ఒకటిన్నర సంవత్సరముల వయస్సులోనే ఇబ్రాహీము మరణించెను. ఆదినము సూర్యగ్రహణముసంభవించెను. ప్రజలు పైగంబరులవారి పుత్రుఁడు మరణించినందున సూర్యగ్రహణమాయెనని చెప్పుకొనసాగిరి. అది పైగంబరులవారికిఁ దెలిసి ప్రజలసభ గావించి "సూర్యచంద్రాదులు దేవునిశక్తి చిహ్నములు. ఒకనిపుట్టుకచే లేక చావుచే వానికి గ్రహణము పట్టదు" అనిబోధించిరి, దాని పిదప నమాజు చేసిరి.

—: పైగంబరులవారి కుమార్తె మరణించుట. :—

పైగంబరులవారి కుమార్తెయగు బీబీజైనబు హిజ్రీయెనిమిదవ యేఁటమరణించెను.

పైగంబరులవారు హిజ్రీయెనిమిదవయేఁట చుట్టుపట్ల నున్న కుటుంబములవారికి బోధించుటకై తమశిష్యుల నంపు చుండిరి. వారిబోధనచే నసేకకుటుంబములవారు ఇస్లామ్‌లోఁజేరు చుండిరి. హిజ్రీలొమ్మిదవయేఁడు.

—: జకాతు ధర్మము. :—

హుజ్‌రత్ పైగంబరులవారు తొమ్మిదవయేఁట మొహరమునెలలో ధనవంతులలో జకాతునకై చుట్టుపట్లనున్న గ్రామములకు వసూలుచేయువారి నంపిరి. ఆయేఁటనే జకాతు ధర్మము విధింపఁబడెను.

—:తాయివంశము:—

పైగంబరులవారు హుజ్‌రత్ అలీగారిని తాయివంశము వారియొద్దకు 150 మందిని తోడు చేసిపంపిరి. తాయివంశము వారిలో హాతిమ్‌తాయి కుమారుఁడు సిరియాదేశమునకు పాఱిపోయెను. మిగిలినవారు పట్టువడిరి. ఆఖైదీలలో హాతిమ్‌తాయి కుమార్తెయుండెను. పైగంబరులవారి సన్నిధిని ఆమె తనతండ్రి విషయము విన్నవింపఁగా నామెను పైగంబరులవారు విడుదల గావించిరి. ఆమె ఇస్లామ్‌లో చేరి సిరియాదేశముసకుఁ బోయి తనయన్నను పిలిచికొని పైగంబరులవారి సన్నిధికి రాఁగా నతఁడు కూడ ఇస్లామ్‌లో చేరెను.

—: స్త్రీలను మందలించుట. :—

హిజ్రీతొమ్మిదవయేఁట హుజ్‌రత్ పైగంబరులవారు తమభార్యలతో ఒకనెలవఱకు కలియక వేఱుగానుండిరి. దానికి కొన్ని కారణములు గలవు. విజయధనము వచ్చుచుండినను పైగంబరువారు తమసంసారము కొఱకు నెక్కువగాఁ దీసికొనక

చాల ఇబ్బందిలో జరుపుకొనుచు ఇతరులకు సౌఖ్యముకలుగఁ జేయుటకై దానము చేయుచుండెడివారు. అందుచే వారిస్త్రీలు ఖర్చులకుఁగాను హెచ్చుగా నడుగుచుండిరి. వారి స్త్రీలలో పెద్దపెద్దనాయకుల కుమార్తెలుండిరి. వారు చాల సౌఖ్యము పొందియుండినవారు. పైగంబరులవారు పరలోక సౌఖ్యమును గూర్చి పాటుపడుచు ఇహలోక సౌఖ్యములను లెక్కచేయని వారు. అట్లుపైగంబరులవారి స్త్రీలు ఖర్చులకుఁగాను తపుభర్తను లొందఱు పెట్టుచుండిరి. మఱియు హుజ్రత్ పైగంబరుల వారికి తేనెయందు చాలఇష్టము. వారు కొన్నిదినములవఱకుతమ భార్యయగు బీబీజైనబుగారి గృహములోనుండిన తేనె త్రాగుచుండిరి. అది పైగంబరులవారి యితర భార్యలకుఁ దెలియఁగా సవతుల కేర్పడు సహజ రోషము వారికిఁగూడఁ గలిగెను. బీబీ ఆయిషాగారును బీబీహఫ్సాగారును ఏకీభవించి పైగంబరుల వారు తేనె త్రాగివచ్చిన ''మీనోటినుండి మగాఫరు (ఒకవిధ మైనబంక) వాసన వచ్చుచున్నదే'' యని అడుగవలయునని రహస్యముగా మాటలాడుకొనిరి. అటులే పైగంబరులవారు రాఁగాఁజెప్పిరి. పైగంబరులవారు 'నేను తేనె త్రాగితిని. దాని వాసన మంచిదికానిచో దానిని ఇఁక త్రాగను' అని పలికిరి. అట్లు పైగంబరులవారి స్త్రీలు తొందఱులు కలుగఁ జేయుచుండినందున స్త్రీలను మందలించుటకై వేఱు గృహములో ఒక నెలవఱుపుండిరి. దానిచే పైగంబరులవారి స్త్రీలు గావించుచుండిన తొందఱులు మానుకొని ''మాకు పరలోక సౌఖ్యమే కావలెను. ఇహలోకసౌఖ్యము లక్కఱలేదు. మీయనుగ్రహమే గొప్ప భాగ్య'' మని భర్తతో విన్నవించిరి. ఒకనెలపిదప పైగం

బరులవారు యథాప్రకారము తమ స్త్రీలయొద్ద నుండసాగిరి. ఆవిషయమును గూర్చి ఖురానెషరీఫుయొక్క సూరయేతహ్రీమ్ లో నున్నది.

—: తబూకు దండయాత్ర :—

తబూకు అనుచోటు మదీనాపురమునుండి 14 దినముల ప్రయాణదూరమున మదీనా దిమష్కు పురములకు మధ్యనున్నది. మూతాయుద్ధము జరిగినప్పటి నుండి రోమనులు అరేబియాదేశ ముపై దాడివెడలుటకు యత్నించుండిరి. రోమను రాజునకు లోబడి సిరియాదేశములో రాజ్యముచేయుచుండిన గస్సానీ వంశస్థుడు హెర్కిస్తవుడగుటచే రోమనురాజు అరేబియాపైదాడి వెడలుటకు గస్సానీరాజును నియమించెను. ఆవిషయము పైగంబరులవారికిం దెలిసి హిజ్రీ లొమ్మిదవయేట రజబునెలలో దాడివెడలుటకై తమవారి కాజ్ఞాపించిరి. ఆకాలమున చాల కఱవుండెను. వేడిమి తీవ్రముగానుండెను. అందుచే దాడివెడలుట దుష్కరముగా నుండెను. వంచకులు తామువెడలక యితరులను కూడ "తీవ్రమైన యెండకాలమున్నది. వెడల కూడదు" అని అడ్డగించుచుండిరి. రోమనుల గొప్పసైన్యమును మార్కొనవలసి యుండునని పైగంబరుల వారు చుట్టుపట్లనున్న అరబ్బులకుటుం బములవారు యుద్ధమునకై వెడలవలసిలది అని చాటించిరి. సైని కుల ఖర్చులకుగాను ధనవంతుల నుండి చందాలు పుచ్చుకొనిరి. అందు మునల్మానులు గొప్పగొప్ప చందాలిచ్చిరి. హజ్రత్ ఉస్మానెగనీగారు 300 ఒంటెలును 1000 దీనారములును చందా గానిచ్చిరి. హజ్రత్ అబూబకరుగారు తమ యింటిసొత్తుఅంత యుచందాగానిచ్చిరి. హజ్రత్ ఉమరుగారుతమయింటిసొత్తులో

సగము దెచ్చిచందాగా నిచ్చిరి. ముసలానులందఱు తమతమశక్తి కొలదిచందాలు చెల్లించిరి. అట్లు 30 వేల సైన్యము పయనమా యెను. ముసల్మానులను రోమనురాజునాశమచేయును. వారుమర లిరారు అనిచెప్పుకొనుచు పంచకులు సంతసించుచుండిరి. పైగం బరులవారు ఆలుబిడ్డల సంరక్షణార్థమై హుజ్రత్ అలీగారిని మదీనాలో విడిచి పోయిరి. ముసల్మానులలో కొందఱు వెడలు టకు శక్తిలేనందున మహాదుఃఖముతో నిలిచిపోయిరి. కాని ముగ్గురు ముసల్మానులు శక్తిగలిగియు రేపుపోవచ్చును మఱు నాడుపోవచ్చును అనిసోమరితనముచే సైన్యములో పోకమదీ నాలోనే నిలిచిపోయిరి. ఆముగ్గురి శిక్షాపణ గూర్చిన విషయ ము ఇకమీద వ్రాయుదుము. పైగంబరులవారు 30 వేలసైన్య ములతో పయనమైరి. మధ్యలో నీటివసతిలేక యాహారసామగ్రి తఱిగి సైన్యమునకు చాలకష్టముసంభవించెను. సైనికులుదానికి సహించుచు తబూకును చోటునకుఁ బోయి 20 దినములవఱకు ముఖాము చేసిరి. కాని రోమనుల సైన్యమురాలేదు. యుద్ధము సంభవింపలేదు. ఆమధ్యలో 'యేలా' దేశపుసర్దారుడు యోహ న్న పైగంబరులవారి సన్నిధికివచ్చి కొన్నికానుకలొసంగి కప్పము కట్టుదునని యొప్పుకొనెను. అదేవిధముగా జర్బాఅజ్రాదేశపు క్రైస్తవులు పన్నుకట్టుదుమని యొప్పుకొనిరి. పైగంబరులవారు ఖాలిదుబిన్‌వలీదును 400 మందితో దోమతుల్ జన్దల్ అనుచో టునకుపంపిరి. అచటి సర్దారగు అకీదురుపట్టువడి పైగంబరుల వారియొద్దకు వచ్చి కప్పముకట్టుదునని సమ్మతించి తనదేశమునకు పోయెను. పైగంబరులవారు తబూకునుండి మరలి మదీనా పురమునకు వచ్చిచేరిరి.

—:వంచకుల కుట్ర మసీదు.:—

వంచకులు ఒక మసీదుకట్టించిరి. అచట వారు పైగంబరులవారికి విరుద్ధముగా కుట్రలు సలుపుచుండిరి. పైగంబరులవారు తబూకునకు పోవునపుడు వంచకులు వచ్చిమేము మసీదుకట్టినాము. మీరు దయచేసి శుభముకొఱకు నొకపూట నమాజు సలుపుడు అని పైగంబరులవారితో విన్నవించిరి. పైగంబరులవారు ''నేను తబూకునకు పోవుచున్నాను. ఇపుడు వీలులేదు. మరలి వచ్చునపుడు చూచెదను'' అని బదులు చెప్పిరి. పైగంబరులవారు తబూకు నుండిమరలి మదీనాపురమునకు వచ్చినపిదప వంచకులుగావించిన కుట్రమసీదును కాల్చివేయుటకై ఆజ్ఞాపించిరి. ఆకుట్రమసీదును గూర్చి ఖురానెషరీఫులో కూడనున్నది.

—: వంచకులను క్షమించుట. :—

పైగంబరులవారు తబూకునుండి మరలి వచ్చిన పిదప వంచకులు ''మా వెంబడి మేము కూడ వచ్చియుందుము గాని మాకు శక్తిలేనందున రాలేకపోతిమి. క్షమింపుడు'' అని పలు విధములైన వినయవాక్యములు చెప్పుచు క్షమాపణ కోరిరి. పైగంబరులవారు దానికి సమ్మతించి మన్నించిరి.

—: తబూకు యాత్రకు పోని ముగ్గురు ముసల్మానులు. :—

కాబుబిన్‌మాలికు మురారా హిలాలు అను ముగ్గురు ముసల్మానులు కొంతసోమరితనములో సైన్యము వెంబడిపోలేదు. ఆముగ్గురు తమవల్ల జరిగిన పొరపాటునకు చాలదుఃఖించిరి. వంచకులవలె ఆముగ్గురు నెపముగావచ్చి క్షమాపణ కోరలేదు. పైగంబరులవారు 'ఆముగ్గురి విషయమై దేవునాజ్ఞ కలుగునంత వఱకు ముసల్మానులు వారితో మాటలాడకూడదు. సలాము

చేయకూడదు అని ఆజ్ఞాపించిరి. వారి ముగ్గురి భార్యలు కూడ వేఱుగానుండవలెనని "సెలవిచ్చిరి. అందుచే ఆముగ్గురికి చాల ఇబ్బంది గలిగి మహాదుఃఖములో పశ్చాత్తాపపడుచుండిరి.

—: కాబుగారికి గస్సానీరాజు వ్రాసిన లేఖ :—

ఆకాలములో గస్సానీరాజు కాబుబిన్ మాలికుగారికినిట్లు వ్రాసెను. "మీవారు మిమ్ము సంఘబహిష్కారము చేసి యవమానించినట్లు వింటిమి. మీరు మాయొద్దకు దయచేయుడు. మిమ్ము చాల గౌరవించెదము." అది చదివి కాబుబిన్ మాలికుగారు లేఖను దెచ్చినవాని యెదుటనే యాలేఖను కుంపటిలో వేసి కాల్చి "మీరాజు వ్రాసిన లేఖకు నిదేజవాబు. మాపైగంబరుల వారి కోపము మీరాజు అనుగ్రహముకన్న మాకు చాలప్రీతి యైనది." అని చెప్పి పంపిరి. చూచితిరా భక్తుల స్థిరబుద్ధియు విశ్వాసము.!

—: దేవుడు ముసల్మానులను క్షమించుట :—

అట్లా ముగ్గురు భక్తులు మహాదుఃఖములో 50 దినములు గడపిరి. పిదప దేవుడు వారిని క్షమించెను అని సందేశము (వహీ) పంపగా ఆముగ్గురు మహాసంతోషముతో ముసల్మానులతో కలిసిరి. కాబుబిన్ మాలికుగారు తమఆస్తిలో మూడింట ఒకపాలు దానముచేసి దేవుడు క్షమించినందులకు కృతజ్ఞత చెల్లించిరి.

—: అబూబకరుగారు కాబాయాత్రచేయుట :—

హిజ్రీయెనిమిదవయేట మక్కాపురము జయింపబడినను కాఫర్లు కాబాయాత్ర చేయుచునే యుండిరి. ఇంకను దేశములో పూర్తిగా శాంతము కలుగక యుండెను. అందుచే

ముసల్మానులును కాఫర్లును కలిసి కాబాయాత్ర (హజ్) చేయు చుండిరి. హిజ్రీతొమ్మిదవయేఁట దేశములో పూర్తిగా శాంతము గలిగెను. అందుచే పైగంబరులవారు తబూకు నుండి మరలి వచ్చిన పిదప మదీనానుండి 300 మంది శిష్యులను కాబాయాత్ర కొఱకు జూఖాదా నెలలో పంపిరి. వారిలో హజ్‌రత్ అబూ బకరుగారు సర్దారుగానుండిరి. వారివెంబడి హజ్‌రత్ అలీగా రిని ప్రకటన గావించుటకై నియమించి పంపిరి. వారివెంట 20 ఒంటెలు ఖుర్బానీకొఱకుండెను. హజ్‌రత్ అబూబకరుగారు మక్కాపురము చేరి కాబాయాత్ర (హజ్) యొక్క ఆచా రములను ప్రజలకుఁ దెలిపిరి. అపుడు హజ్‌రత్ అలీగారు సూర యేబరాతు యొక్కనలువది వాక్యములు చదివి యాత్రికులకు వినిపించి ఇప్పటి నుండి కాఫర్లు కాబామసీదులో ప్రవేశింపఁ గూడదు. ఎవ్వరునుదిగంబరులై కాబాయాత్ర చేయఁగూడదు. కాఫర్లతోఁ గావింపఁబడియున్న యొడంబడికలు 4 నెలలు వఱకుండును. దాని పిదప నవి చెల్లవు" అని ప్రకటించిరి. ఆప్రక టనను హజ్‌రత్ అబూహురైరాగారుకూడ తమగొంతు కీచు పోవునట్లుగ నిలిచి ప్రకటించిరి. హజ్‌రత్ అబూబకరుగారును ముసల్మానులును కాబాయాత్ర ముగిసిన పిదప మదీనాపురము వచ్చిచేరిరి. ఆప్రకటన తరువాత చెక్కుమంది కాఫర్లు ఇస్లామ్‌లో చేరిరి.

—: వడ్డివ్యాపారము నిషేధింపఁబడుట :—

హిజ్రీతొమ్మిదవయేఁట వడ్డి వ్యాపారము నిషేధింపఁబ డెను. దాని గూర్చి పైగంబరులవారు హిజ్రీ పదియవయేఁట కావించిన కాబాయాత్ర(హజ్) కాలమున ప్రకటన గావించిరి.

—: రాయబారములు వచ్చుట :—

మక్కాపురము జయింపఁబడిన పిదప చుట్టుపట్లనున్నదేశములవారు ఇస్లామ్‌లో చేరుటకై పూని తమతమ రాయబారములను పైగంబరులవారి సన్నిధికి పంపుచుండిరి. ఆరాయబారములలోకొన్ని మాత్రము రాచఱిక విషయములఁగూర్చి యొడంబడికలు గావించుటకై వచ్చుచుండెను. హిజ్రీతొమ్మిదవయేఁట పైగంబరులవారు తబూకు నుండి మరలివచ్చిన పిదప పెక్కురాయబారములు వచ్చెను. అందుచే ఆసంవత్సరమును ఆముల్ వఫూద్ (రాయబారములసంవత్సరము)అని చెప్పుదురు. రమారమి 60 రాయబారములు వచ్చెను. వానిలో కొన్ని హిజ్రీతొమ్మిదవయేఁడునకు మునుపు వచ్చియుండెను. ఇఁక కొన్ని ముఖ్యమైన రాయబారములను గూర్చి వ్రాయుదుము. అన్నిటిని గూర్చి వ్రాయవలెనన్ని గ్రంథము పెరుఁగును. హిజ్రీ తొమ్మిదవయేఁడునకు మునుపు వచ్చిన వానిని ముందువ్రాయుదుము.

—: ముజైనా రాయబారము :—

ముజైనా వంశము అరబ్బులలో గొప్పకుటుంబము. వారిలో హిజ్రీఅయిదవయేఁట 400 మంది రాయబారులుగా పైగంబరులవారి సన్నిధికి వచ్చి ఇస్లామ్ స్వీకరించిరి.

—: బనూతమీమ్ రాయబారము :—

బనూతమీము వంశమువారు చాలబలమైన కుటుంబముల వారు. ఆవంశములోని పెద్దపెద్ద సర్దార్లు మహావైభవముతో రాయబారులుగా పైగంబరులవారి సన్నిధికివచ్చిరి. వారు తమ రాకను గూర్చి పైగంబరులవారికిఁ దెలిపి కొన్నివిషయములఁ గూర్చి సంభాషించి ఇస్లామ్‌లో చేరిరి.

—: బనూసాదు రాయబారము :—

బనూసాదు తెగవారు జమామువిక్ సాలబాను రాయబారిగా పైగంబరులవారి సన్నిధికి పంపిరి. అతడు పైగంబరుల వారితో నిట్లు సంభాషించెను. ''ఓముహమ్మదూ నేను కొన్ని విషయములను గూర్చి కఠినముగా నడుగుదును. కోపపడవలదు'' అని పలుకగా పైగంబరులవారు ఇష్టము వచ్చినట్లు అడుగ వచ్చును అని బదులు చెప్పిరి. అప్పుడతడు నిజముగా దేవుడు మిమ్ము జగత్తుసకంతయు ప్రవక్తగా జేసిపంపినాడు? అయిచు పూటలు సమాజు చేయవలెనని దేవుడు ఆజ్ఞాపించినాడా? జకాతును ఉపవాసమును కాబాయాత్ర (హజ్) ను దేవుడు విధించినాడా అని ప్రశింపగా ''అవును'' అని పైగంబరుల వారు బదులు చెప్పిరి. అతడు ధర్మములు తెలిసికొనిన పిదప ''నేను జమామువిక్ సాలబాను. నాతెగవారు నన్ను మీయొద్దకు రాయబారిగా పంపియున్నారు. నేను వారియొద్దకు పోయి మీరుపదేశించిన ధర్మములను హెచ్చుతగ్గులులేక బోధింతును అని పలికి వందనమాయెను. అప్పుడు పైగంబరులవారు ఈతడు పలుకునది నిజముగా నున్నచో నితడు ముక్తి పొందును అని యుపదేశించిరి. జమాము తన తెగవారి యొద్దకు పోయి, లాతు, ఉజ్జాఅను విగ్రహములు పనికిమాలినివి. అవి లాభములుగాని నష్టములుగాని చేయలేవు అని పలుకగా వారు ''ఏమి నీకు పిచ్చి పట్టినదా'' అని నిందించిరి. అప్పుడతడు ''నేను దేవుని అతని ప్రవక్తయగు ముహమ్మద్ వారిని నమ్మితిని''అనిచెప్పెను. తుదకు నతని బోధచే బనూసాదు తెగవారు ఇస్లామ్‌లో చేరిరి.

—: అష్ అరీ రాయ బారము. :—

అష్‌అరీ అనువంశము యమను దేశములో చాల ప్రసిద్ధికెక్కినది. అబూమూసాఅష్‌అరీఅనువారు ఆవంశములోచేరిన వారే. ఆతెగవారు హజ్‌రత్ ముహమ్మద్ వారినిగూర్చి విని మదీనాపురమునకు 53 మంది పయనమైరి. వారు ఓడ నెక్కి సముద్రపుదారిని వచ్చుచుండిరి. గాలి విరుద్ధముగా వీచినందున వారు అబిసీనియా దేవు చేరిరి. అచట హజ్‌రత్ జాఫరు (హజ్‌రత్ అలీయొక్క అన్న) గారితో కలిసిరి. అచటినుండి హజ్‌రత్ జాఫరు ఆ 53 మంది అష్‌అరీ తెగవారును క్రైగంబరుల వారి యొద్దకుపోవుటకై పయనమైరి. ఆసమయములో క్రైగంబరులవారు ఖైబరుయుద్ధమునకై పోయి దాని జయించియుండిరి. హజ్‌రత్ జాఫరునువారితో డివారును ఖైబరునకు పోయియుచట క్రైగంబరులవారిని దర్శించిరి. వారు క్రైగంబరులవారితో లోక సృష్టిని గూర్చి అడుగగా "ముందు దేవుడుండెను. ఎద్దియును లేకుండెను. అతని పీఠము జలముపైనుండెను." అనియుపదేశించిరి.

—: దౌసు రాయ బారము. :—

హిజ్రీ యేడవయేట దౌసు తెగవారు క్రైగంబరుల వారు ఖైబరులో నున్నపుడు వచ్చి దర్శించిరి. క్రైగంబరులవారు మక్కాపురములో నుండినపుడు తుఫైలుబిన్ అమ్రీఅనువారు ఇస్లామ్‌స్వీకరించియుండిరి. వాని గూర్చి వ్రాసియున్నాము. తుఫైలుదౌసీగారు తమదేశమునకుపోయి యిస్లామ్‌నుగూర్చి బోధించిరి. ఆతెగవారు ఎక్కువగా వ్యభిచారులు. ఇస్లామ్‌లో చేరిన ఆ దుర్గుణమును మానుకొనవలసి వచ్చును అని వారు ఇస్లామ్‌లో చేరకయుండిరి. అదిచూచి తుఫైలుదౌసీగారు క్రైగంబరులవారి

యొద్దకు వచ్చి తనతెగ వృత్తాంతము తెలుపఁగావారు ఓదేవా! దాసీతెగవారిని సన్మార్గమవలంబించు నట్లు చేయుము అని ప్రార్థించి నెమ్మదిగాను ప్రేమతోను ఇస్లామ్‌నుగూర్చి బోధింపుఁడు అని తుఫైలుదాసీగారినిపంపిరి. తుఫైలుగారు మరలితమ దేశమునకు పోయి బోధింపఁగా దేవుని యనుగ్రహము వలన వారితెగ వారందఱును ఇస్లామ్‌లోచేరిరి. అట్లు వారు ఇస్లామ్‌లో చేరిపైగంబరులవారిని దర్శించుటకై యొకరాయబారమునంపిరి. ఆరాయబారములోహజ్‌రత్ అబూహురైరాగారుకూడనుండిరి.

—: సఖీఫు రాయబారము :—

పైగంబరులవారు తాయెఫుకోట ముట్టడి చాలించిమరలినపుడు సఖీఫుతెగవారి విషయమై దీవించియుండిన దానిగూర్చి వ్రాసియున్నాము. తాయెఫు నాయకులలో ఉర్వాబిన్‌మస్‌ఊదు అనుతఁడు స్వయముగా పైగంబరులవారి సన్నిధికివచ్చి ఇస్లామ్ స్వీకరించెను. అతఁడుపోయి తనతెగవారికి ఇస్లామ్‌నుగూర్చి బోధింపఁగా వారతనినిచాల నిందించిరి. ఉర్వాగారు ప్రాతఃకాలమున నమాజుచేయుటకై 'అజాను' ఇయ్యఁగా వారితెగవారు బాణములు వేసిరి. వానిలో నొకబాణము ఉర్వాగారికి తగిలి మరణించి స్వర్గలోకము చేరిరి. కొన్ని దినముల పిదప సఖీఫుతెగవారికి బుద్ధిగలిగి ఇస్లామ్‌లో చేరుటకై యొకరాయబారము పైగంబరులవారి యొద్దకు నంపిరి. ఆరాయబారము హిజ్రీలో మ్మిదవయేట మదీనాపురము చేరెను. ఆరాయబారమునకు అబ్దయాలీలు అను సర్దారుఁడు నాయకుఁడుగా నుండెను. ఆరాయబారులను మసీదుముంగిట పైగంబరులవారు నిలిపిరి. ప్రతిదినము ముసల్మానులు నమాజు నలుపుటను చూచి యారాయబారుల

మవస్సమృదువగుచుండెను. కొన్ని దినముల పిదప సఖీఫు తెగ వారు ఇస్లామ్‌లో చేరుటకై యిష్టపడి 'మాకొ అపవ్యభిచారము నిషేధింప కూడదు. వడ్డివ్యాపారమువలన మాజీవనము జరుగు చున్నది. కావున వడ్డి తీసికొనుట మాకుధర్మముగా నుండవలెను. మేము సారాయి త్రాగువారలము. వాని నిషేధింపకూడదు అను షరతులు సమ్మతించిన ఇస్లామ్‌లో చేరుదు'మని పైగంబరులవా రితో చెప్పిరి. అపుడు పైగంబరులవారు 'అట్లు కానేరదు. వ్యభి చారమును వడ్డివ్యాపారమును సారాయి మొదలైనవి త్రాగు టను వదలవలసినది.' అని యుపదేశించిరి. అది విని సఖీఫువారు ఆషరతులు మేము వాపసు తీసికొనుదుము. కాని మాపెద్ద దేవత యగు 'లాతు' (తాయెఫులోనిపెద్దవిగ్రహము)ను గూర్చి యే మిచెప్పుదురు అని ప్రశ్నింపగా 'దానిని పడగొట్టవలెను.' అని పైగంబరులవారుపదేశించిరి. అదివిని సఖీఫువారు 'మహాశ్చర్య ముతో ఎవరుదానిపడగొట్టగలరు. ఈమనయుద్దేశము మాదేవ తకుదెలిసినచో పట్టణమంతయు నాశముచేయునే' అని బదులి చ్చిరి. అది విని హజ్రత్ ఉమరుగారు 'అది రాతివిగ్రహము మాత్రమేగదా! ఏమి చేయగలదు!' అని చెప్పగా సఖీఫువారు మేము మీతో మాట్లాడుచుండలేదు. నడుమ నడుమ మీకేల మాటాడెదరు? అని చెప్పి పైగంబరులవారితో ఆదేవతా విగ్ర హమును మేము పడగొట్టఁజాలము. మీరే దాని నేమిచేయవ లెనో చేయుఁడు అని విన్నవించిరి. పైగంబరులవారు 'అట్లే మేమే దానిని పడగొట్టుటకు మాశిష్యులను పంపుదుము. మీరు భయపడనక్కఱలేదు.' అని పలికి సఖీఫువారు 'సమాజుజకాతు యుద్ధములగూర్చి మమ్ము క్షమింపవలెను.' అని పైగంబరుల

వారితో విన్నవింపఁగా 'నమాజు దినమునకు ఆయిదుస్నూటలు చేసితీరవలెను.' అని పైగంబరులవారుపదేశించిరి. జకాతు సంవత్సరములో నొకతూరి భాగ్యవంతులు మాత్రమే యియ్యవలసినది. యుద్ధములో కొందఱుచేరిన మిగిలినవారి ధర్మము కూడ నెఱవేఱును. వారే ఇస్లామ్‌లో చేరిన పిదప సంతోషములో ఆరెండు ధర్మములను ఆచరింతురు. కావున ఆరెంటిని గూర్చి పైగంబరులవారు నొక్కిచెప్పలేదు. పిదప సఖీఫువారు ఇస్లామ్‌లో చేరిరి. వారి నాయకుఁడగు ఖైలానుబిన్‌సల్మాకు పదుగురు భార్యలుండిరి. అతఁడు ఇస్లామ్‌లోచేరిన పిదప నలుగురు భార్యలు తప్ప మిగిలిన వారిని విడిచిపెట్టెను. సఖీఫులేగవారి విగ్రహమును పడఁగొట్టుటకై మదీనానుండి కొందఱు ముసల్మానులు తాయెఫు పట్టణమునకు పోయి దానిని పడఁగొట్టిరి.

—: బనూ హారిసురాయబారము :—

బనూహారిసు వంశము నజ్రానుదేశములో మిగుల వన్నెగాంచినది. హిజ్‌రత్ పైగంబరులవారు ఖాలిదుబిన్‌వలీదుగారిని బనూహారిసు లేగవారియొద్దకు నంపిరి. ఖాలిదుగారుపోయి ఇస్లామ్‌ను గూర్చి వారికి బోధించిరి. ఆవంశమువారు గొప్పభక్తితో ఇస్లామ్‌లో చేరిరి. వారు ముసల్మానులైన పిదప పైగంబరులవారి సన్నిధికి తమ రాయబారము పంపిరి. వారి రాయబారి మదీనాపురము చేరి పైగంబరులవారితో సంభాషించెను. పైగంబరులవారు ఖైసుగారిని వారిపై అధికారిగా నియమించిరి.

—: తాయి రాయబారము :—

యమను దేశములో తాయివంశము చాలగొప్పది. అందు జైదుల్‌ఖైల్ అనునతఁడు పెద్దగా నుండెను. జైదుగొప్పకవి.

దానముచేయునతఁడు. గొప్ప యుద్ధవీరుఁడు. హిజ్రీ లొమ్మిదవ యేఁట జైదును మఱి కొందఱు సర్దార్లును పైగంబరులవారి సన్నిధికి వచ్చిరి. పైగంబరులవారు వారికి ఇస్లామ్‌ను బోధింప గా వారు గొప్పభక్తితో ఇస్లామ్ స్వీకరించి తమ దేశమునకు మరలి పోయిరి.

—: నజ్రాను రాయబారము :—

మక్కాపట్టణము నుండి యమను దేశపు దిక్కున నేడు దినముల ప్రయాణదూరమున ఒకపెద్దజిల్లా గలదు. దాని పేరు నజ్రాను. అచటివారు క్రైస్తవులు. అచట వారికి పెద్దగుడియుం డెను. అందుగొప్ప మతవిద్వాంసులుండిరి. అరేబియాదేశములో నెల్ల నచటి క్రైస్తవులు గొప్పవారుగా నుండిరి. హిజ్రత్ పైగంబరులవారు నజ్రాను క్రైస్తవులకు ఇస్లామ్‌ను గూర్చి లేఖ వ్రాసిరి. అందుచే నజ్రాను క్రైస్తవులలో అఱువదిమంది గొప్ప పండితులు పైగంబరులవారితో సంభాషించుటకై మదీనాపురము నకువచ్చిరి. పైగంబరులవారు క్రైస్తవులకు ఇస్లామ్‌లో చేరుట కై బోధింపఁగా మేము పూర్వమునుండియే ముసల్మానులముగా నున్నాము అని బదులుచెప్పిరి. పైగంబరులవారు 'మీరు సిలువ పూజను మానుకొని ఏసుక్రీస్తు దేవుని కుమారుఁడు అనునమ్మి కను వదలిపెట్టినంతవఱకు మీరు ముసల్మానుకు కానేరరు' అని యుపదేశించిరి. క్రైస్తవులు ఇస్లామ్‌లో చేరుటకు సమ్మతింప నంపున దేవునాజ్ఞచే పైగంబరులవారు 'మేము మాయాలుబిడ్డ లను దీసికొనివత్తుము. మీరు మీయాలుబిడ్డలను దీసికొనిరండు. ఎవరు అబద్ధము లాడుచున్నారో వారిని దేవుఁడు నాశముచేయు గాత!అని శపించుకొందుము' అనిక్రైస్తవుల పండితులను పిలిచిరి.

(దానినే ముబాహలాఅనుదురు.) పిదప పైగంబరులవారు బీబీ ఫాతిమాను అజ్రత్ హసన్ హుసైనులను దీసికొని ముబాహలా చేయుటకై రాగా క్రైస్తవులలో నొకడు 'మేమట్లు ముబాహలా చేయరాదు. నిజముగా ముహమ్మద్ దేవుని ప్రవక్తయై నచో మావంశము నశించును. అట్లు మనము శపించుకొనుట యుక్తముగాదు. కావున కప్పము కట్టుదుమని యొడంబడిక చేసికొందుము' అనిసలహా చెప్పెను. అందఱు దానికి సమ్మతించి కప్పము కట్టుదుమని యొడంబడిక గావించుకొని తమదేశమునకు పోయిరి. దానిగూర్చి ఖురానేషరీఫు యొక్క సూరయెఆలెయి ప్రమాణములో నున్నది.

—: బనూ అసదు రాయబారము :—

బనూఅసదు కుటుంబములవారు పైగంబరులవారికి విరుద్ధముగా యుద్ధములలో ఖురైషులకుఁ దోడుపడుచుండిరి. ఆ కుటుంబములవారు హిజ్రీలో నిమ్మిదవయేట ఇస్లామ్‌లో చేరి తమ రాయబారము పంపిరి. ఇంకను వారియందు పూర్వముండిన గర్వము పోకుండెను. కావున వారు పైగంబరులవారి సన్నిధికివచ్చి 'మేము స్వయముగానే ఇస్లామ్‌లో చేరితిమి. మీరు మాయెద్దకు బోధకుల నంపలేదు. అది మేము గావించిన ఉపకారమేగదా" అని పలికిరి. అందుకు దేవుఁడు దానిగూర్చి యిట్లు ఖురానేషరీఫులో నెలవిచ్చెను. 'ఓప్రవక్తా! ఇస్లామ్‌లోచేరి మీకుపకారముచేసితిమి అని వారు చెప్పుచున్నారు. మీరు ఇస్లామ్‌లో చేరినాకు మేలుచేసితిరని చెప్పకుఁడు. దేవుఁడే మిమ్ము ఇస్లామ్‌లో చేర్చి మీకు మేలు చేసెను అని చెప్పుము."

—: బనూఘు జారా రాయబారము :—

బనూఘుజారా వంశమువారు చాలబలవంతులై యుండిరి. పైగంబరులవారు తబూకు నుండి మరలి మదీనాకు వచ్చినపుడు ఆవంశమువారు తమరాయబారమునంపి ఇస్లామ్‌లో చేరిరి.

అబ్దుల్ఖైసు వంశము అరబ్బులలో ప్రసిద్ధికెక్కినది యే. ఆతెగవారు తమ రాయబారులను పంపగా వారు పైగంబరుల వారి సన్నిధికి వచ్చిరి. వారిని పైగంబరులవారు చాలగౌరవించి వారికి మతధర్మములు బోధించిరి. వారు భక్తిలో ఇస్లామ్‌లోచేరి తమదేశమునకు పోగా వారికుటుంబ ములయు ఇస్లామ్ స్వీకరించెను.

—: కిందా వారి రాయబారము.:—

యమనుదేశములోని హజర్‌మూతు నందున్న జిల్లాలలో నొకటి కిందా అనునది. అచటివారు తమరాయబారమును పైగంబరులవారి సన్నిధికి పంపి ఇస్లామ్‌లో చేరిరి.

—: బనూ ఆమిరు రాయబారము :—

బనూఆమిరు కుటుంబమువారు తమరాయబారము పైగంబరులవారి యొద్దకునంపిరి. ఆరాయబారములో ఆమిరు అర్బదు అనునిద్దఱు ఉండిరి. వారిద్దఱు ఒకకుట్రచేసిరి. ఆమిరు ''నేను ముహమ్మద్ వారితో మాటలాడుచుందును. అసమయములో నీవు ముహమ్మద్‌ను వధింపుము'' అని అర్బదుతోచెప్పెను. పైగంబరులవారితో ఆమిరు మాటలాడుచుండెను. కాని అర్బదు పైగంబరులవారినిచూచి భీతిల్లితనకృత్యమును నెఱవేర్పలేకపోయెను. అపుడు వారిద్దఱు లేచిపోయిరి. పైగంబరులవారు ''ఓదేవా! వీరిదోహమునుండి నన్ను రక్షింపుము'' అనిప్రార్థించిరి. ఆమిరు

ప్రైవవిధిగా ప్లేగురోగము తగిలి హీనంపుచావుచచ్చెను. బనూ ఆమిరు రాయబారములో జబ్బాగుండెను. ఆతడు ఇస్లామ్‌లో చేరి తన ప్రజలను గూడ ఇస్లామ్‌లో చేర్చెను.

—:హిమ్‌యర్ వంశము వారి రాయబారము:—

పూర్వపు హిమ్‌యర్ వంశమువారు యమను దేశమును పాలించుచుండిరి. సైగంబరులవారి కాలమున వారిరాజ్యము చెక్కు-భాగములుగా విభజింపబడి చెక్కురాజ్యము చేయు చుండిరి. ఆరాజులు తమరను రాయబారముల నంపి ఇస్లామ్‌లో చేరిరి. సైగంబరులవారు వారికి ధర్మములను దెలుపుటకై తమ శిష్యుల నంపిరి. యమను దేశమునుండి బనీ హుజాఫిబనీఅలీ బనీ ముర్రా బనీహలాలను మొదలైనవంశములవారు తమతమరాయ బారములనంపి ఇస్లామ్‌లో చేరిరి. దేవుని యనుగ్రహమువలన లాదేబియూదేశములోను దానికి చుట్టుపట్లనున్న దేశములలోను ఇస్లామ్ వ్యాపించెను.

—: వంచకులనాయకుడగు అబ్దుల్లాబిన్ సలూలుచచ్చుట :—

హిజ్రీశకమ్మునవయేట జూఖాదా నెలలో వంచకుల నాయకుడగు అబ్దుల్లాబిన్ సలూలు మరణించెను. అతడు బదరుయుద్ధములో ఖైదీలుగా వచ్చిన ఖుజ్‌రల్ అబ్బాసు (సైగంబరులవారిపినతండ్రి) గారికి ధరించుటకై తనచొక్కాయ నిచ్చియుండెను. అతడు గావించిన ఉపకారమునకుగాను సైగంబ రులవారు తమ చొక్కాయను దీసి అబ్దుల్లాబిన్ సలూలు యొక్క శవమునకుగప్పుటకై యొసంగిరి. సైగంబరులవారు అబ్దుల్లాబిన్‌సలూలును గొప్పసుర్యాదలతో సమాధిగావించిరి. అదిచూచి యితరవంచకులు తమవంచనము వదలి నిజముగ

ముసల్మానులైరి. చూచితిరా! పైగంబరులవారు తమశత్రుని యెడ గావించిన గౌరవము! హిజ్రీ లొమ్మిదవయేట పాటాను నెలలో పైగంబరులవారి కుమార్తె బీబీఉమ్మెకుల్సూమగారు స్వర్గలోకము పొందిరి. ఆమె హజ్రత్ ఉస్మానెగనీగారి భార్య.

హిజ్రీ పదియవయేడు

—: పైగంబరులవారి బోధన :—

హిజ్రీ పదియవయేట హజ్రత్ పైగంబరులవారు అబూమూసాఅష్అరీగారిని ముఆజుగారిని యమను దేశమునకు నంపిరి. వారిద్దఱిని పంపునపుడిట్లు బోధించిరి. ''మీరు ఇస్లాములు గూర్చి శాంతితో బోధింపవలెను. ఎట్టిదౌర్జన్యము చేయకూడదు. ప్రజలు ఇస్లామ్‌లో చేరిన పిదప నమాజు చేయుటకు నాజ్ఞాపింపవలెను. భాగ్యవంతుల నుండి దానము (జకాతు) పుచ్చుకొని దానిని నిరుపేదలకు పంచవలెను. ప్రజలు ఇస్లామ్ ధర్మములకు లోబడి నడుచుకొనిన వారిపై నెట్టిదౌర్జన్యము చేయరాదు. దానము (జకాతు) పుచ్చుకొనునపుడు మేలైనదాన్ని తీసికొనకూడదు. మధ్యమమగు సొత్తును పుచ్చుకొనవలెను. ఎవరిమనస్సును నొప్పింపరాదు. నొప్పి దగిలి శపించు వారిశాప మునకు భయపడవలెను.''

—: ఖాలిదుగారి ప్రచారము :—

హిజ్రీపదియవయేట పైగంబరులవారు ఖాలిదుబిన్‌వలీదు గారిని యమనుదేశమేలోని నజ్రాను కుటుంబమగు అబ్దుల్ మదాను యొద్దకు ఇస్లామ్ ప్రచారమునకై పంపిరి. ఖాలిదు గారు పోయి వారికి బోధింపగా నచటివారందఱు ముసల్మానులైరి. ఖాలిదుగారు ఆవార్తను పైగంబరులవారికిఁ దెలుపఁగా

పైగంబరులవారు ఆవంశములోని కొందఱని వెంటదీసికొని మదీనాపురమునకు వచ్చుటకై ఖాలిదుగారికి వ్రాసిరి. అటులే ఖాలిదుగారు షైసుబిక్‌హసన్ మొదలైనవారిని పిలుచుకొని మదీనాపురమునకు వచ్చిరి. అబ్దుల్ ముదాను లెగవారు కొన్నిదినములు పైగంబరులవారి అతిథులుగా నుండి మరలి తమదేశమునకు పోయిరి. పైగంబరులవారు ఖైసును వారి కధికారిగాఁజేసి పంపిరి.

—: అలీగారు యమనునకు పోవుట :—

హిజ్రీపదియవయేఁట పైగంబరులవారు హజ్‌రత్ అలీగారిని కూడ యమను దేశమునకు 320 మందిని తోడుచేసిపంపిరి. వారు యమనుదేశమునకు పోయి మరల పైగంబరులవారి యాజ్ఞచే కాబాయాత్రకొఱకు పైగంబరులవారు మక్కాపురము పోయి యున్నపుడు వచ్చి చేరిరి.

—: రాయబారములు :—

హిజ్రీపదియవయేఁట ఖాలాను సలామాను గామిదు అనువారి రాయబారులు పైగంబరులవారి సన్నిధికి వచ్చి తమ తమకుటుంబముల వారు ఇస్లామ్‌లో చేరినవార్తను దెలిపిరి. పైగంబరులవారు ఆరాయబారులను గౌరవించి గొప్పగొప్ప బహుమానము లిచ్చిపంపిరి.

—: కాబాయాత్ర :—

హిజ్రీ పదియవయేఁట సంభవించిన విషయములలో పైగంబరులవారు గావించిన కాబాయాత్ర (హజ్) ముఖ్యమైనది. చుట్టుపట్లనున్న దేశములలో శాంతి గలిగి ప్రజలు ఇస్లామ్‌లో చేరి తమ తమ రాయబారములను పంపిరి. మక్కా-

పురమునుండి మదీనాపురమునకు వచ్చిన పిదప పైగంబరుల వారు కాబాయాత్రి (హజ్) చేయలేదు. అందుచే హిజ్రపదియవ యేట జూఖాదానెలలో కాబాయాత్రి కొఱకు పైగంబరుల వారు పయనమగుదురు. రాంగోరియున్న ముసల్మానులు రావ చ్చును అని చాటింపఁబడెను. ఆప్రకటన ననుసరించి ముసల్మా నులు వేలకొలఁది మదీనాలో కూడిరి. పైగంబరుల వారు జూఖాదానెల 25 వ తేది శనివారమునాఁడు స్నానముచేసి లుంగీ దుప్పటము ధరించి జుహరునమాజు సలిపి మదీనాపురము లోనుండి పయనమై 6 మైళ్లదూరముననున్న జుల్‌హులైఫాఅను చోటున ముఖాము చేసిరి. వారివెంట వారిస్త్రీలంతయు నుండిరి. చుట్టుపల్లె నుండి వచ్చిన ముసల్మానులు ఒకలక్షయిరువదినాలుగు వేల వఱకుండిరి. పైగంబరులవారు జుల్‌హులైఫాలో నొకరాత్రి బసచేసి ఆదివారమునాఁడు మరలస్నానముచేసి అస్త్రగుఫూసి కొని రెండురకాతులు నమాజు సలిపి ఇహ్రాము (కాబాయాత్ర కొఱకు సంకల్పించుట) నుద్దేశించి లబ్బైక్ అల్లాహుమ్మ లబ్బై క్ లాషరీకలకలబ్బైక్ ఇన్నల్‌హమ్ద-వక్-నేమత-లక్‌వల్-ముల్ కులాషరీకలక్ .ఓదేవా! మేముసీసన్నిధికివచ్చియున్నాము.ఓదేవా! నీకుసాటిలేదు. మేమువచ్చి(హాజరు)యున్నాము.సర్వస్తోత్రములకు నీవేయర్హుడవు. నీవే అనుగ్రహించువాఁడవు. నీదేయీసమస్త రాజ్యము. ఎవ్వఁడునునీకుభాగస్థుఁడులేఁడు అనివచించిరి. అచటి నుండి పైగంబరులవారునువారిశిష్యులను పయనమై ఆదివారము నాఁడు ఉదయముజుల్‌హజ్ నెల4-వతేది మక్కాపురమున ప్రవే శించిరి. మదీనానుండి మక్కాపురము లొమ్మిది దినములలో వ చ్చిచేరిరి. పైగంబరులవారు మక్కాపురము ప్రవేశించు నపుడు

కాబామసీదుకంటఁబడగానే ''ఓదేవా! నీవావు ఈగృహమునకుమఱి
హెచ్చుగౌరవమును ఘనతనుదయచేయుము'' అనివేఁడిరి. పైగం
బరులవారు కాబామసీదును ప్రదక్షిణించిరి. దానిపిదప మఖామె
ఇబ్రాహీమ్ అనుచోటున రెండురకాతులు నమాజు సలిపి
సఫా అను కొండలిప్పపైకెక్కి అచ్చటి నుండి కాబామసీదు
నఁబడగా ''లాఇలాహఁ-ఇల్లల్లాహువహ్దహు-లాషరీక-లహు-
మహుల్ ముల్కు-వలహుల్-హందు-యుహ్యీ-యుమీతు -న
హువ-అలాకుల్లిషయిన్-ఖదీర్-లాఇలాహఁ-ఇల్-లల్లాహు-వహ్ద
హు-అన్ జజ-వాదహు-వనసర అబ్దహు-వహజమల్ అహ్ఁజాబ
వహ్దహు దేవుని కంటె మించినదిలేదు. అతనికిసాటి లేదు.
అతనిదే రాజ్యము. అతఁడే సర్వస్తోత్రములకు అర్హుఁడు. అతఁడే
ప్రాణమిచ్చుచున్నాఁడు. అతఁడేచావునిచ్చుచున్నాఁడు. అతఁడే
సర్వశక్తుఁడు. దేవుఁడు అద్వితీయుఁడు. అతనికంటె నితరదైవ
ములేదు. దేవుఁడు తనవాగ్దానము నెఱవేర్చెను. తన సేవకునికి
(పైగంబరులవారికి) తోడుపడెను. అతఁడే శత్రుసైన్యములను
ఓడించెను.'' పిదప పైగంబరులవారు సఫాకొండలిప్పనుండి దిగి
వచ్చి మర్వా అను కొండలిప్పనెక్కి ముందు పఠించిన వాక్య
ములే పఠించిరి. పైగంబరులవారు సఫా మర్వా మధ్యచేయ
వలసిన యాత్రికధర్మములను నిర్వర్తించిరి. ముసల్మానులంద
ఱును యాత్రయందలి ఆచారమల్లియచేసిరి. హజ్రత్
అలీగారు యమనుదేశము నుండి ఖుర్బానీ కొఱకు ఒంటెలు
తీసికొని మక్కాపురము వచ్చి పైగంబరులవారితో కలిసి కొనిరి.
యమను నుండి అనేక యాత్రికులుకూడ వచ్చిచేరిరి. మక్కా

పురము యాత్రికుల సమూహములలో నిండి పోయెను. ఎచట చూచిన భక్తులు దేవుని స్తుతించు శబ్దములే వినబడుచుండెను. వారిధ్వనులచే కొండలు ప్రతిధ్వనింప సాగెను. పైగంబరులవారు జుల్‌హజ్ నెల 8-వతేది గురువారమునాడు తమశిష్యులతోడ గూడి "మినా" అనుచోటునకుపోయి ముఖాము చేసిరి. రెండవ దినము శుక్రవారము (9 జుల్‌హజ్) నాడు ప్రాతఃకాలమున నమాజు చేసి "మినా" నుండి పయనమై "అరఫాత్" అను మైదానము చేరి ముఖాము చేసిరి. ఆమైదానమంతయు భక్తులలో నిండిపోయెను. ఎచట చూచిన గుడారములు కనబడుచుండెను. పైగంబరులవారు "నమిరా" అను చోటున కంబళి గుడారములో నిలిచిరి. మధ్యాహ్నమైనపిదప పైగంబరులవారు "ఖస్వా" అనుఒంటెనెక్కి- అరఫాతు మైదానములో నిలిచి యున్న వేలకొలది శిష్యుల నెదుట నిట్లుపన్యసించిరి.

—: ఉపన్యాసము. :—

"ప్రజలారా! నామాటల నాలకింపుడు. రాబోవుసం వత్సరము ఈమైదానమందు మీరు నన్ను చూడలేరేమో? ప్రజలారా! ముసల్మానుల ప్రాణములను సొత్తులను మానములను కాపాడవలెను. వానిఁగూర్చి యెట్టిహత్యను గావింపఁగూడదు. ఈ నెల, ఈదినము, ఈపురము (మక్కా-) ఎట్లు గౌరవ నీయములో యట్లే ముసల్మానుల ప్రాణములు సొత్తులు, మానములు గౌరవనీయములు. నేను మీకు ధర్మములను బోధించితిసిగదా? ఓదేవా! నీవు సాక్షిగానుండుము. మీయొద్దనెవరిసొత్తు అమానతుగా నుండునో దానిని సొత్తువానికి నప్పగించవలెను. (నమ్మిక ద్రోహము చేయరాదు). పూర్వకాలమున్న వడ్డివ్యాపారము

ఈదినము రద్దుచేయఁబడెను. పూర్వము వడ్డిబాకిగా నున్నదంత యు లోగిసివేయుఁబడుచున్నది. మొట్టమొదట నాబంధువులలో నాపినతండ్రియగు అబ్బాసుగారికి రావలసిన వడ్డి లోగిసివేయు చున్నాను. పూర్వమునుప్రాణహత్యలు గావింపఁబడినవానిగూర్చిన శిక్ష క్షమింపఁబడుచున్నది. మొట్టమొదట నాబంధువుఁడగు ఆమీరును వధించినట్టిహంతకులవారిని క్షమించుచున్నాను. పూర్వ వైరములన్నియు వదలివేయుఁడు. పూర్వకాలపు మూఢా చారములన్నియు రద్దుచేయఁబడినవి. కాని కాబామసీదు ధర్మ కర్తృత్వమును యాత్రికులకు నీరిచ్చు నుద్యమము పూర్వపద్ధతి కా రమేయుండును. ఓప్రజలారా! ఈప్రాంత మందు విగ్రహా రాధన జరుగుననను ఆశ సైతాను వదలిపెట్టెను. (అనగా విగ్ర హారాధన తుదముట్ట నశించినది.) కాని విగ్రహారాధన తప్ప మిగిలిన వానిలో సైతాను మిమ్ము బొంకింపఁగలను ఆశగలిగి యున్నాఁడు. (కావున మీరెట్టిపాపములుగూడ చేయరాదు). స్త్రీలవిషయమున దేవుని శిక్షకు భయపడుఁడు. వారిని గౌర వింపుఁడు. వారినిగూర్చి యెట్టి అన్యాయము చేయవలదు. మీరు స్త్రీలను దేవునాజ్ఞవలన గ్రహించియున్నారు. స్త్రీలను అమానతుగా దేవుఁడు మీకు నొసంగియున్నాఁడు. కావున వారికిచాల మర్యాదలు చేయుఁడు. మీకొకటి చెప్పుచున్నాను. దానిని స్థిరముగా ననుసరించినచో మీరుసన్మార్గమందుండుదురు. దుర్మార్గము నుండి రక్షింపఁబడుదురు. అదే దేవుఁడొసంగిన ఖురానుగ్రంథము. దానిననుసరింపుఁడు. నేను మీకు దేవునాజ్ఞ లు వినిపించితినిగదా! ఓదేవా! నేను నీధర్మములను ప్రజలకుఁ దెలిపితిని. నీవేసాక్షిగనుండుము. ఓప్రజలారా! దేవుఁడు అద్వి

తీయుఁడు. సాటిలేనివాఁడు. మీరందఱు ఒకతండ్రిసంతానము. మీరందఱు అది పురుషుఁడగు ఆదమునొక్క పుత్రులు. దేవుఁడు ఆదమును మట్టితో సృజించెను. ఎవ్వఁడు భక్తిలో నెక్కువవాఁడో వాఁడు దేవునియొద్ద గొప్పవాఁడు. జాతిభేదములుండకూడదు. అజ్మీ (అరబ్బులు కానివారు) లకన్న అరబ్బులు గొప్పవారు కారు. అందఱును సమానులే. దేవుని యందుగల భక్తిని బట్టి గొప్పతనము లభించును. దేవునాజ్ఞలు మీకుఁ దెలిపితిని గదా! ఓదేవా! నీవే సాక్షిగనుండుము. నాయుద్యమము నెఱవేర్చితిని. ముసల్మానులందఱు సహోదరులు. సోదర భావము గలిగియుండవలెను. మీబానిసలవిషయమున జాగ్రత్త పడుఁడు. మీరు భుజించుసట్టిదే వారికిఁ బెట్టుఁడు. మీరుధరించువస్త్రము లట్టివే వారికి తొడిగింపుఁడు.'' దానిపిదప సైగంబరులవారు ఓముసల్మానులారా! దేవుఁడు మీలో నావిషయమునుప్రశ్నించును. మీరేమి జవాబు చెప్పెదరు అని పలుకఁగా నందఱును ''తాము దేవుని సందేశము మాకు పూర్తిగా నందఁజేసినిర్వాయుద్యమము నెఱవేర్చితిరి'' అని చెప్పుదుమని విన్నవించిరి. అదివిని సైగంబరులవారు ''ఓదేవా! నీవుసాక్షిగనుండుము'' అనిసూఁడుపర్యాయములు పలుకుచు తమచూపుడువేలును ఆకాశము వైపున కెత్తిరి. దానిపిదప సైగంబరులవారు ''ఇచ్చట కూడియున్న ప్రజలు పోయి ఇచ్చటికి రాకయున్నవారి బోధింపుఁడు. విన్నది విన్నట్లు వారికివినిపించిన నందలితత్వము మీకంటె నెక్కువగగ్రహింపఁగలుగు వారెందఱోయుండఁగలరు గానవారిపట్ల మీ ప్రచారము చాల ఫలవంతమగును.'' అను సమయమున దేవుని సందేశము (వహీ) వచ్చెను. అదియేమన: అల్ యూమ-అక్మ

ల్తు-లకుమ్-దీనకుమ్-వ-అత్-మస్తు-అలై కుమ్ నేమతీ-వరజీతు-లకుమ్-ఇస్లామదీనా——(ఈదినము మీకొఱకు మతమును సంపూర్ణముగఁజేసితిని. నాయనుగ్రహమును మీపై పూర్తిచేసితిని. మీకొఱకు ఇస్లామ్‌ను మతముగా సమ్మతించితిని.) సైగంబరుల వారు జొహరు అసరు నమాజులుచేసి సూర్యాస్తమానము వఱకు నిలిచి యచటనువా(ప్రార్థన)చేసి అరఫాతు మైదానమునుండి పయనమైరి. జనసమూహమును మెల్లమెల్లగ పోవుటకుపదేశించుచు పయనము సాగించి ముజ్దలఫాను చేరిన మఘ్రిబ్ ఇషా నమూజుచేసి యారాత్రి యచ్చట నే నిద్రపోయిరి. సైగంబరులవారు ప్రాతఃకాలమున మేలుకొని శిష్యులందఱితోఁ గలిసి నమూజు చేసి సూర్యోదయమునకు ముందే యచటినుండి పయనమై జమ్రీఅను చోటినకు వచ్చి యచటి యూచారములు సలిపి "మినా" అనుప్రదేశము చేరిరి. అచట సైగంబరులవారు ఒక లక్ష యిరువదినాలుగువేల జనసమూహము మధ్యనిలచి గొప్పయుపన్యాసము గావించి కాబా యాత్ర (హజ్) ధర్మములను దెలిపిరి. ఆ యుపన్యాసములోని కొన్నివిషయములనిచట వ్రాయుచుము. "ఓప్రజలారా! వినుఁడు. నాపిదప మీరు దుర్మార్గులై ఒకరినొకరు వధించుకొనఁగూడదు. మీరు దేవుని సన్నిధికి పోవలసియున్నవారు. దేవుఁడు మీకర్మములను విచారించును. చెవియొగ్గివినుఁడు. నేరముచేయువాఁడే దానికి బాధ్యుఁడు. (జిమ్మాదారుఁడు.) తండ్రి చేసిన నేరమునకు కుమారుఁడు బాధ్యుఁడు గాఁడు. కుమారుని నేరమునకు తండ్రి జవాబుదారుఁడుగాఁడు. (పూర్వము తండ్రిచేసిన నేరమునకు కుమారుని శిక్షించుచుండిరి. అటులే కుమారుని నేరమునకుతండ్రిని

శిక్షించుచుండిరి.)ఆయన్యాయమును పైగంబరులవారుపద్దుచేసిరి. ఓప్రజలారా! మీరు దేవునినే యారాధింపుడు. అయిదుపూటలు నమాజు చేయుడు. రమజాను నెలపూర్తిగ ఉపవాసము (రోజా) చేయుడు. నాయాజ్ఞల ననుసరింపుడు. మీరు స్వర్గము (జన్నత్) పొందుదురు. ఒకవేళ మక్కా లెగిన హబషీ బానిస మీపై యధికారము పొంది మిమ్ములిఖురానెషరీపు ధర్మముల ననుసరించి నడిపించినచో మీరతని మాటపరికారము నడచుకొనవలెను. ఉపన్యాసము ముగిసినపిదప పైగంబరుల వారు తను వందఖుర్మానీ ఒంటెలలో అఱువదిమూడును తమ చేతులార జబాచేసిరి. మిగిలినవానిని హజ్రత్ అలీగారుజబాచేసిరి. ఆవందయొంటెల మాంసమును చర్మములను దానము చేసిరి. పైగంబరులవారు ఒక యావును తమ స్త్రీల తరపున ఖుర్బానీచేసిరి. పైగంబరులవారు ఖుర్బానీచేసినపిదప క్షౌరము చేయించుకొని తమ తలవెండ్రుకలను ముసల్మానులకిచ్చిరి. భక్తులు మహాభక్తితో ఆవెండ్రుకలను పుచ్చుకొనిరి. పిదప మినానుండి మక్కాపురము వచ్చి కాబామసీదును ప్రదక్షిణించి "జమ్‌జమ్" అను బావియొద్దకువచ్చి దానిలోని నీళ్లను తాగిరి. అచటి నుండి మరలి మినాచోటునకు వచ్చి జొహరు నమాజు సలిపిరి. పైగంబరులవారు మినాలో మూడుదినముల వఱకు ముఖాముచేసిరి. నాలుగవ దినము జుల్‌హజ్ నెల 13 వతేది మంగళవారమునాడు ప్రొద్దువాలినపిదప "ముహస్సబు"అను చోటున ముఖాము చేసి యారాత్రి యచటనే పకుండిరి. అచటి నుండి వేకువజామున లేచి మక్కాపురమునకు వచ్చి కాబామసీదును ప్రదక్షిణించి నమాజు(ఫజర్) చేసిరి. దానిపిదప

యాత్రికులందఱు తమతమ పురములకు పయనమైరి.

—: మదీనాపురమునకు మరలుట, :—

పైగంబరులవారు మహాజిగ్గను అన్సారులను వెంబడిదీసి కొని మదీనాపురమునకు పయనమైరి. పైగంబరులవారు దారి మధ్యలోగదీరెఖుమ్ అనుచోటున ఒకయుపన్యాసము గావించిరి. పైగంబరులవారు మదీనాపురము సమీపించి జుల్ హులైఫా అనుచోటున రాత్రిబసచేసి సూర్యోదయకాలమున మదీనాపురము ప్రవేశించునపుడు ఇట్లువచించిరి. ''అల్లాహుఅక్బరు-లాయిలాహ ఇల్లల్లాహు-వహ్దహులాషరీకలహు- లహుల్ముల్కు-వలహుల్ హమ్దు-వహువఅలాకుల్లిషయ్యిన్-ఖదీర్-ఆయిబూన-తాయిబూన-ఆబిదూన-సాజిదూన-లిరబ్బినా-హామిదూన - సదఖల్లాహు-వాదహు-వనసర-అబ్దహు -వహజమల్ -అహాజాబ-వహ్ద- హు-(అల్లాహిసర్వాధికుడగు. అతనికంటె నితర దైవము లేదు. అతనికి సాటిలేదు. అతనిదే రాజ్యము. అతడేసర్వస్తోత్రములకుఅర్హుడు. అతడుసర్వశక్తుడు. మేముక్షమాపణకోరుచు దేవునిఆరాధించుచు, సాష్టాంగనమస్కారములు (సిజ్దా) చేయుచు దేవుని స్తుతించుచు మరలివచ్చుచున్నాము. దేవుడు తనవాగ్దానము నెఱవేర్చెను. తనసేవకుని (పైగంబరులవారి) కితోడుపడెను. అతడే శత్రుసైన్యములను ఓడించెను. ఇది పైగంబరులవారుగావించిన కడపటి కాబాయాత్ర(హజ్) గావున దీనిని''హజ్జతుల్వదా'' అనుదురు. హిజ్రీపదునొకండవయేడు. :—

—:పరలోకధ్యానము:—

హిజ్రీపదియవయేట నూరెఫత్తా (మక్కావిజయమును

గూర్చినవాక్యము) వలన పైగంబరులవారు ఇహలోకమును త్వరలోనే వీడిపోవుదురను విషయము గ్రహింపఁబడెను. సూరయే ఫత్హా:—దేవుని సహాయమును విజయమును లభించి దేవుని మతము (ఇస్లామ్)లో ప్రజలగుంపులు గుంపులుగావచ్చిచేరుట నీవు చూచినపుడు నీప్రభువునుస్తుతించుము. అతనిక్షమాపణకోరుము. అతఁడేక్షమించువాఁడు.

పదియవయేఁట కాబాయాత్రి సమయమున అగపాత్రు మైదానములో అల్ యూమా(చూడుము216పుట) అను వైవసంజ్ఞమ(వహీ) వలన పైగంబరులవారు ఇహలోకములోని యుష్మను మ నెఅవేర్చిరి అనియు ఇకపరలోకమునకు పోవలసి యున్నది అనియు తెలియనాయెను. అందుచే పైగంబరులవారు తమకాబాయాత్రలోని యుపన్యాసములలో "నేనురాఁబోవు సంవత్సరను కాబాయాత్రికు రానేమో" అని యుపదేశించిరి. అప్పటినుండి పైగంబరులవారు దైవసన్నిధికి పోవుటకై సిద్ధపడియుండి దేవుని ధ్యానించుచుండిరి.

—: ఒహుదు గోరీలను దర్శించుట :—

పైగంబరులవారు ఒహుదుయుద్ధములో స్వర్గలోకము పొందినవారి కొఱకు దువా (ప్రార్థన) చేయుటకై ఒహుదు ప్రదేశమునకుఁ బోయియచట గోరీలనుదర్శించిఇట్లుపన్యసించిరి. నేను మీకు ముందుగా 'హౌజు' నొద్దకు పోవుచున్నాను దాని వైశాల్యము 'ఏలా' నుండి హజఫా మధ్యనుండు వైశాల్యమంత యున్నది నాకు లోకములో నున్న ఖజానాల యొక్క బీగములు ఒసంగఁబడినవి(అనఁగా నాశిష్యులు లోకమునుజయింతురు.)ఇఁక మీరు నాపిదప విగ్రహారాధన చేయుదురను భీతి నాకులేదు గాని

లోకవ్యవహారములో మునిగి దానికొఱకు పరస్పర హత్యలు గావించుకొని పూర్వీకులు నశించినట్లు మీరు కూడనశింతురే మో అని భీతిల్లుచున్నాను.

—: ఉసామా గారి సైన్యము :—

మూతాయుద్ధములో హజ్రత్ జైదుబిన్ హారిసుగారు వధింప బడియుండిరి. వానిని వధించినవారికి ప్రత్యపకారము చేయవలసియుండెను. దానికొఱకు పైగంబరులవారు హిజ్రీ 11-వ సంll సఫరు నెల 26-వ తేదీన జైదుగారి కుమారుడగు ఉసామాను సేనాధిపతిగానియమించి సైన్యమునకుసిద్ధమగుటకై యాజ్ఞనిచ్చిరి. ఉసామాగారు సైన్యమునుదీసికొని షఠీనాపురమునకు బయట ముఖాము చేసిరి. అప్పుడు వానివయస్సు 17 సంవత్సరములు. అందుచేకొందఱు వారి సేనాధిపత్యమునుగూర్చి సందేహించిరి. ఆవిషయము పైగంబరులవారికిదెలిసి అతనితండ్రి యొక్కు సేనాధిపత్యమునకు యోగ్యుడైయుండెనో, అటులే ఈతడు (ఉసామా) కూడ అర్హుడు అని ప్రజలను మందలించి సైన్యమును సాగనంపిరి. దానికిమునుపే పైగంబరులవారు జబ్బుపడుటచే ఉసామాగారి దండయాత్ర నిలిచిపోయెను. తుదకు పైగంబరువారి పిదప హజ్రత్ అబూబకరుగారు ఉసామాగారి సైన్యమును పంపిరి. ఆ సైన్యముపోయి హత్యగావించియున్నవారిని వధించెను.

—: పైగంబరులవారు జబ్బుపడుట. :—

పైగంబరులవారు సఫరు నెల 28-వ తేది బుధవారమున బీబీమైమూనాగారి గృహములో నుండినపుడు వారికాస్త్రికము గ తలనొప్పి గలిగెను. ఆనొప్పి వృద్ధిపొందుచు జ్వరము గలి

గెను. దినదినముజ్వరము హెచ్చుచుండెను. జ్వరముతో నున్నను పైగంబరులవారు వంతుల ప్రకారము స్త్రీల గృహములకుఁ బోవుచుండిరి. అట్లు గృహములకుఁ బోవుటలో కష్టమగుచుండెను. దినదినము జ్వరముచే బలము తగ్గుచుండెను. అందుచే స్త్రీలందఱును గలిసి పైగంబరులవారు కోరిన గృహములోనే యుండవచ్చును అని విన్నవింపఁగా పైగంబరులవారు బీబీ ఆయిషాగారి గృహము నందుండుటకు సమ్మతించి యచటనే యుండసాగిరి. నడుచుటకు సహ్యమయున్నదినములలో పైగంబరులవారే మసీదునకుఁబోయి నమాజుచేయుచుండిరి. పైగంబరులవారు ఒకరాత్రి యిషా నమాజు కొఱకు మసీదునకు వచ్చుటకై స్నానముచేసి లేచిరి. కాని సామ్మసిల్లిరి. తిరిగి లెలివినొందిన పిదప స్నానముచేసిలేచిరి. కాని మరల సామ్మసిల్లిరి. తిరిగి లెలివి నొందిరి. అట్లు మూఁడుసార్లు సంభవించిన పిదప పైగంబరులవారు నమాజు చేయించుటకై హజ్‌రత్ అబూబకరు గారిని నియమించిరి. దాని పిదప హజ్‌రత్ అబూబకరుగారు 17 పూటల నమాజు జరిపించిరి. పైగంబరులవారు బలహీనతచే మసీదునకు రాలేకపోయిరి. అందుచే అన్సారులు పైగంబరులవారి దర్శనము లభించుట లేదే యని దుఃఖించుచుండిరి. అది పైగంబరులవారికిఁ దెలిసి హజ్‌రత్ అలీ హజ్‌రత్ ఫజల్ బిన్ అబ్బాసుగారి సహాయమున మహాకష్టములో మసీదునకువచ్చిరి. అపుడు హజ్‌రత్ అబూబకరుగారు జోహరు నమాజు చేయించుచుండిరి. పైగంబరులవారు హజ్‌రత్ అబూబకరుగారి ప్రక్కన గూర్చుండి నమాజుచేయించిరి. దానిపిదప నిట్లు తమ శిష్యులకు బోధించిరి. దేవుఁడు ఒకసేవకునను ఇహలోక సౌఖ్యమో పర

లోక సౌఖ్యమో యొకదాని నెన్నుకొనుటకై అనుజ్ఞనిచ్చియున్నాడు. ఆసేవకుడు దేవుని సన్నిధిని పరలోక సౌఖ్యమును సమ్మతించెను. (అది విని హజ్రత్ అబూబకరుగారు దాని భావము గ్రహించి పైగంబరులవారే పరలోకమున కేగునట్టి సేవకులు అని తలంచి దుఃఖముచే నేడ్చిరి.) అందఱి కంటెహెచ్చుగ అబూబకరు యొక్క ధనమును సేవయును నాకు లభించినది. నేను ఇహలోకములో నాశిష్యులలో నెవరినైన స్నేహితునిగా జేయుదలంచినచో అబూబకరు స్నేహితునిగా జేసికొనియుందును. కాని ఇస్లామ్ వలన గలుగు సోదరత్వమేచాలును. దేవుడే నాస్నేహితుడు. మసీదు వైపున నున్న కిటికీలన్నియు మూసివేయుడు. కాని అబూబకరు గృహము యొక్క కిటికీని మాత్రము మూయకుండు. వినుడు మీకు పూర్వము ప్రజలు ప్రవక్తల యొక్కయు భక్తుల యొక్కయు సమాధులను పూజించిరి, మీరట్లు చేయకూడదు సుమీ యని పైగంబరులవారు అన్నారుల విషయమిట్లు తమ శిష్యులకు బోధించిరి. ఓప్రజలారా! నేను మీకు అన్నారుల విషయము బోధించుచున్నాను. అన్నారులు దినదినమునకు తగ్గుచుకు. ఇతర ముసల్మానులు వృద్ధిపొందుదురు. అన్నారులు తమయుద్యమము నెఱవేర్చిరి. ఇపుడు మీరు వారిని గూర్చి శ్రద్ధపుచ్చుకొనవలెను. అన్నారులు నాదేహములోని అన్నకోశము వంటివారు. మీలో నెవరు అధికారము పొందుదురో వారు అన్నారులు చేసిన సత్కార్యమును సమ్మతింపవలెను. వారివలనఁ గలుగు పొరపాటులను మన్నింపవలెను అని పదపడియిట్లు బోధించిరి. హలాల్ (చేయవలసిన) ధర్మము హరామ్ (చేయరానిది) గూర్చిన నియమములు దేవుడు నిర్మించినది. నేను

స్వయముగా నెద్దియును నిర్మించలేదు. కావున వాని విషయమున జాగ్రత్తగ నుండుడు. పాపపుణ్యములు మనుష్యుని కర్మలను బట్టి గలుగును. కావున నాకుమార్తెయగు బీబీ ఫాతిమాయును నామేనత్తయగు బీబీసఫియ్యాయును దేవుని ప్రీతి కొఱకు సత్కార్యములు చేయవలెను. నేను వారిని దేవుని శిక్షనుండి తప్పింపఁ జాలను అని వచించి పైగంబరులవారు గృహమునకు వచ్చిరి. పైగంబరులవారు బీబీఫాతిమాగారిని పిలిచి రహస్యముగా నొక మాట చెప్పగా నామె యేడ్వసాగెను. మరల రహస్యముగా నొకమాట పలుకఁగా నవ్వసాగెను. బీబీఆయిషాగారు దాని గూర్చి అడుగఁగా మొదటిమారి ''నేను దేవుని సన్నిధికి పోవుచున్నాను' అనిచెప్పిరి. కావున నాయనగారు పరలోక మునకేగుచురను దుఃఖముతో నేడ్చితిని. రెండవతూరి 'నాపి దప శీఘ్రముగా నందఱికన్న ముందుగా నాయొద్దకు నీవు వస్తావు' అని పలికినందున నాయనగారియొద్దకు శీఘ్రముగా పోఁ గలను అనుసంతసముతో నవ్వితిని అని బీబీఫాతిమాగారు బదులు చెప్పిరి. పైగంబరులవారికి దినదినము జ్వరము తీవ్రముగా హెచ్చుచుండెను. అట్టిస్థితిలోఁగూడ నింటిలోకొన్ని దీనారము లుండగ వానిని దానము చేయుటకై బీబీఆయిషాగారికి పంపివిచ్చిరి. తక్షణమే దీనారములు దానము చేయఁబడెను. ఆజ్వరములో నొకతూరి 'యూదులను క్రైస్తవులను దేవుఁడుశపించుగాత! వారు తమ ప్రవక్తల సమాధులను పూజింపసాగిరి. (అదియే విగ్రహారాధనకు మూలకారణము. ప్రజలు తమపెద్దలు చనిపోయిన పిదపవారి విగ్రహములు కల్పించి వాని నారాధింపసాగిరి. అట్లుచేయువారు దేవుని కోపమునకు పాత్రులగుదురు) అని

ప్రైగంబరులవారు ఉపదేశించిరి. ప్రైగంబరులవారు పరలోకము చేరుట కొకదినము ముందు(ఆదివారమునాఁడు)కొందఱు బంధువులు మందు త్రాగించుటకు సిద్ధమైరి. అది ప్రైగంబరులవారికి సమ్మతి లేకుండెను. కావున వలదు అని పలికి సామ్మసిల్లిరి. ఆసమయమున బంధువులు ప్రైగంబరులవారి నోరుతెఱచి మందు త్రాపిరి. ప్రైగంబరులవారు తెలివినొంది నాకెవరెవరు మందు త్రాపిరో వారుకూడ మందు త్రాగవలసినది అని పలికిరి. అచట ప్రైగంబరులవారి పినతండ్రిమహజ్ రత్ అబ్బాసుగారుకూడనుండిరి. వారు మందు త్రాపుటలో భాగము పుచ్చుకొనలేదు. కావున వారు తప్ప మిగిలినవారు మందు త్రాగిరి. జ్వరము హెచ్చుచు తగ్గుచుండెను. రబీఉల్ అవ్వల్ నెల 12వ తేది సోమవారమునాఁడు ప్రాతఃకాలమున కొంచెము నెమ్మది గలిగెను. ప్రైగంబరులవారి గృహము మసీదు ప్రక్కలోనుండెను. ముసల్మానులందఱు ప్రాతఃకాలమున నమాజు చేయుచుండఁగా ప్రైగంబరులవారు లేవ నెత్తి ముసల్మానులను చూచి సంతసములో చిఱునవ్వునవ్విరి. ముసల్మానులు ప్రైగంబరులవారిని చూచి పరవశులై నమాజు వదలునట్టి స్థితి సంభవించెను. అపుడు ప్రైగంబరులవారు తమచేతితో సైగచేసి మరల లేర వేసికొనిరి. ఆదర్శనమే ముసల్మానులకు లభించిన అఖరు దర్శనము. ప్రొద్దు హెచ్చుకొలఁది ప్రైగంబరులవారు సామ్మసిల్లుచు లేలివినొందుచుండిరి. ఆసమయమున అల్లాహుమ్మఫిర్ రఫీఖిల్ఆలా' (ఓ దేవా! సర్వాధికుఁడైన దేవుని సన్నిధికి) అని పలుకుచుండిరి. అదివిని బీబీఆయిషాగారు "ఇపుడు ప్రైగంబరులవారు పరలోకము చేరుకాలము సమీపించినది" యని నిశ్చయించిరి. ఆసమయమున బీబీఆయిషాగారి అన్నగారగు అబ్దుల్

రహ్మానుగారు 'మిస్వాక్' (పల్లుతోముపుల్ల) తీసికొని వచ్చి యుండిరి. పైగంబరులవారు దాని వైపుచూచిరి. పైగంబరుల వారు పల్లుతోముటకు నుద్దేశించుచున్నారనిగ్రహించి బీబీఆయి షాగారు ఆపుల్లను దీసికొని నమలిమెత్తగాఁ జేసి పైగంబరుల వారికి నొసంగిరి. పైగంబరులవారు తమచేతులార పల్లుతోము కొనిరి. ప్రొద్దువాలెను. పైగంబరులవారి ప్రాణము క్రిందికి దిగుచు పైకివచ్చుచుండెను. నీళ్లను దీసికొని మాటిమాటికి ముఖముపై తుడుచుకొనుచుండిరి. అట్టి యవసానకాలమున పెదవులు కదిలెను. అచ్చట నుండిన వారిట్లు వినిరి. అస్సలాత్-అస్సలాత్-వమామలకత్-ఐమానుకుమ్-(నమాజు,నమాజు మఱియు బానిసలు. అనఁగా నమాజును గూర్చి శ్రద్ధవుచ్చుకొనుఁడు. స్థిరముగా సలుపుఁడు. బానిసల విషయమున కనికరముగలిగి వారికి సౌఖ్యములు గలుగఁజేయుఁడు.) ఆసమయమున పైగంబరుల వారు దుప్పటిని ఒకప్పుడు ముఖముపై వైచుకొనుచు నుఱొకప్పుడు ముఖము నుండిదీయుచుండిరి. అంతలో తపు చెయ్యినెత్తి చూపుడు వ్రేలుతో సైగచేసి మూఁడుతూరులిట్లుపదేశించిరి. బలిర్‌రఫీఖుల్ ఆలా '(ఇపుడెవరును వలదు, సర్వశ్రేష్ఠుఁడైన దేవుఁడేకావలెను). దానిపిదప చేతులు వ్రేలఁబడెను. కన్నుగ్రుడ్లు తిరిగిపోయెను. పైగంబరులవారి పరిశుద్ధాత్మ పరలోకము చేరెను. ఇన్నాలిల్లాహి-వఇన్నా ఇలైహిరాజిఊన్ (మేము దేవుని వారలమే. మఱియు నతని సన్నిధిని చేరువారలమే.) పైగంబరుల వారుపరలోకము చేరునప్పటికి 63 సం॥లు వయస్సుండెను. సల్లల్లాహుఅలైహివసల్లమ్.

పైగంబరులవారు పరలోకము చెందినవార్తచే మదీనా

పురమంతయు దుఃఖముచే దుఃఖసముద్రములో మునిఁగిపోయెను. కొందఱు ఏమియు తోఁచక ఆవార్త నిజముకాదని తలఁచిరి. హజ్రత్ ఉమరుగారు పరవశులై పైగంబరులవారి మరణమును గూర్చి నిశ్చయింపక ఖడ్గము దూసి 'ఎవ్వరు పైగంబరులవారు పరలోకము చెందిరి అని చెప్పుదురోవారిని ఖడ్గముతో నఱుకుదు'నని చెప్పుచుండిరి. అట్లు భక్తులందఱు దుఃఖముచే విహ్వలించుచుండిరి. అంతలో హజ్రత్ అబూబకరుగారి కావార్త తెలిసి మహాదుఃఖముతో పైగంబరులవారున్న గృహమునకుఁబోయి పైగంబరులవారి ముఖమునుముద్దిడికొని మనశ్శాంతి గలిగిన పిదప మసీదునకు వచ్చి దుఃఖ సముద్రములో మునిఁగియున్న ముసల్మానులనుద్దేశించి యిట్లుబోధించిరి. 'ఓజనులారా! ఎవరు పైగంబరులవారి నారాధించుచుండిరో వారిప్పుడు పైగంబరులవారు పరలోకము చెందిరని తెలిసికొనవలెను. మఱియు నెవరు దేవునే యారాధించుచుండిరో, వారు 'దేవుఁడు చావనివాఁడు, అనితెలిసికొనవలెను.''అనిపలికి ఖురానె షరీఫులోని వాక్యము నిట్లు పఠించిరి. 'ముహమ్మద్ కూడ దేవుని ప్రవక్తయే. పూర్వముకూడ ననేక ప్రవక్తలుగడచిరి. ఆయన (ముహమ్మద్) మరణించిన లేక వధింపఁబడిన మీరు మతభ్రష్టులగుదురా! ఎవరుమతభ్రష్టులగుదురో వారు రవంతయు దేవునికిహానిచేయలేరు. దేవుఁడు కృతజ్ఞత గలుపువారికి పుణ్యము లొసంగును''. ఆపలుకులు విని ముసల్మానులును ఉమరుగారును శాంతి వహించిరి.

—: పైగంబరులవారి సమాధి :—

ముసల్మానులు దుఃఖించి శాంతిపొందునప్పటికి ప్రొద్దు

పోయెను. అందుచే సోమవారమునాఁడు పైగంబరులవారిని సమాధి గావించుటకు వీలుకాకుండెను. రెండవదినము మంగళవారమునాఁడు చాలరాత్రియైన పిదప పైగంబరులవారిని సమాధి గావించిరి. పైగంబరులవారిని స్నానము చేయించునపుడు హజ్‌రత్ అబ్బాసుగారి కుమారుఁడగు ఫజలును ఉసామాగారును పర్దా పట్టి యుండిరి. హజ్‌రత్ అలీగారును హజ్‌రత్ అబ్బాసుగారును స్నానముచేయించిరి. దాని పిదప పైగంబరుల వారు ప్రాణము విడిచినచోటనే గోరీత్రవ్విరి. సమాధి లహదు గాఁజేసిరి. (గోరీ త్రవ్విన పిదప ఖిబ్లావైపునశవము పట్టునంత గూడు చేసి దానిలో శవమును పరుండఁబెట్టుట లహదు అనుదురు.) స్నానముముగిసిన పిదప మూఁడువస్త్రములు పైగంబరులవారికి చుట్టిరి. దాని పిదప ముసల్మానులలంఘణు కొందఱు కొందఱుగా వచ్చి పైగంబరులవారికొఱకు 'నమాజె జనాజా' (ప్రార్థన) చేసిరి. పురుషుల పిదప స్త్రీలును వారిపిదప బాలురును నమాజెజనాజా చేసిరి. అది ముగియునప్పటికి రాత్రిచాలకడచెను. పైగంబరులవారిని హజ్‌రత్ అలీగారును ఫజల్ బిన్ అబ్బాసుగారును ఉసామాగారును అబ్దుల్ రహ్మానుబిన్ ఔఫు గారును సమాధిలో నుంచిరి. పైగంబరులవారిని సమాధిలోనుంచుకమునుపే ముసల్మానులందఱినేకీభవించి హజ్‌రత్ అబూబకరుగారిని పైగంబరులవారికి బదులుగ ఖలీఫా (ప్రతినిధి) గా నియమించుకొనిరి.

—: పైగంబరులవారి ఆస్తి :—

హజ్‌రత్ పైగంబరులవారు తమ జీవితకాలములోనే తమయొద్దనున్నదీనారములు దానముచేసియుండిరి. ఎట్టిద్రవ్యము

వారు విడిచిపోలేదు. కొన్ని యుద్ధ ఆయుధములు స్వారి చేయుచున్న కంచరగాడిద ఫిదక్ ఖైబరు బనీనజీరు చోటున నున్న కొన్ని తోటలుమాత్రము పైగంబరులవారి పిదప నున్న యాస్తి. అవి కూడ వారసులకు చేరలేదు. ఆతోటలరాబడిని పైగంబరులవారు దానము చేసియుండిరి. దానినుండి వచ్చినరాబడి నిఱుపేదలైన ముసల్మానులకును పైగంబరులవారి సంసారమునకును ఖర్చు చేయబడుచుండెను.

మొదటిభాగము సంపూర్ణము.

జగత్ ప్రవక్త

రెండవ భాగము.

హజ్రత్ పైగంబరులవారి రూప వర్ణనము

హజ్రత్ పైగంబరులవారు మితమైన పొడవు కలిగి యుండిరి. వారి ముఖము సూర్యునివలె తేజస్సు గలిగి పూర్ణ చంద్రుని వలె మనోహరముగ నుండెను. వారిరంగు ఎఱుపుకలి సిన తెలుపుగా నుండెను, నొసలు విశాలముగనుండెను. కను బొమ్మలు సన్నముగను ఇంపుగా నుండెను. కన్నులు పెద్దవి గను నల్లవిగ నుండెను. కంటి తెల్లగుడ్లలో నెఱ్ఱనిచార లుండెను. కనుతెప్ప వెండుకలు పొడవుగను దట్టముగ నుండెను. ముక్కు సన్నముగను మితమైన పొడవుగ నుండెను. గడ్డము దట్టముగ నుండెను. నోరు పెద్దదిగను పెదవులు దానికి తగినట్లుండి యింపుగ నుండెను. దంతములు ముత్యములవలెనుండి నెక్కుడు ఎడము లేకుండెను. హృదయము విశాలమైనది. మూడు భుజములు పుష్టి గలవి. అఱచేతులు మృదువును పుష్టి యును గలవి. బొమ్మనుండి నాభివఱకు వెండుకల యొక్క సన్నని పంక్తియుండెను. మెడ ఎత్తుగను తలపెద్దదిగ నుండెను. తల వెండ్రుకలు ఎక్కువ వంకర లేకుండెను. ఎట్టి లోపము లేక సమమైన అంగములు గలిగి వారు అతి సౌందర్యవంతులై యుం డిరి. పైగంబరువారి చెమటలో సువాసన యుండెను. ముఖ ముపై చెమట బిందువులు ముత్యములవలె జాఱుచుండెను. దేహచర్మము చాల మృదువైనది. వారిదేహములో ముషకుక స్తూరి అంబరు కన్న నెక్కుడు సువాసన యుండెను.

పైగంబరులవారి మూడుపైన గుండ్రముగ పావురపు గుడ్డంత మాంసము ఎత్తుగా నుండెను. దానిపై వెండ్రుకలు నుండెను. దానినే మొహరె నబువ్వత్ అనుదురు.

పైగంబరులవారి తలనెండ్రుకలు గిద్దాగా మెడ వఱకు నుండెను. తఱచుగా తలకు నూనె పూయుచు పాపట తీయు చుండిరి. పైగంబరులవారి వాక్కు చాల మధురముగాను విను వారికి మనోహరముగా నుండెను. మాటలాడు నపుడు లొందఱు లేకుండ నెమ్మదిగ వినువారు గ్రహించి జ్ఞాపియందుంచుకొను లాగునమాటలాడుచుండిరి. అవసరమైన విషయమునొక్కపలు మారు పలుకుచుండిరి. శబ్దముగంభీరముగా నుండెను. ఎపుడును నిష్ప్రయోజనమైనమాటలుపలుకలేదు. పైగంబరులవారుచిఱునవ్వు నవ్వుచుండిరి. వారు పకపకమను అసహ్యమైననవ్వులు నవ్వలేదు. వారికి ఒకే విధమైన దుస్తులు ధరించు నియమకము లేకుండెను. పైగంబరులవారు తఱచుగ సాలువ (దుప్పటి) కమీసు, లుంగీ, తలపాగ ధరించుచుండిరి. ఒకప్పుడు ఖబాఅను పామీచొక్కాయ ధరించుచుండిరి. పైగంబరులవారికి తెల్లని వస్త్రములందు చాల ఇష్టముండెను. పైగంబరులవారు చెప్పులు ధరించుచుండిరి. అవి ఒకఅట్ట మాత్రమే కలవై యుండెను. చక్కపు మోజాలు అపు డపుడు ధరించుచుండిరి. పైగంబరులవారొక వెండియుంగరము ధరించుచుండిరి. అందు 'ముహమ్మద్ రసూలుల్లాహి' అని చెక్కఁ బడియుండెను. పైగంబరులవారు రాజులకు రాయబారము పంపి లేఖలు వ్రాయునపుడు దానితో ముద్రవేయుచుండిరి. పైగంబ రులవారు యుద్ధసమయములో కవచము ధరించుచుండిరి.

—: ఆహారము :—

పైగంబరులవారు సాధారణమైన భోజనము భుజించుచుండిరి. వారు తమశరీర సౌఖ్యములను పాటింపకపర్జిల సౌఖ్యములను చూచుచుండిరి. అయిన పులుసు(సిర్కా)తేనె, హల్వాఆలివునూనె(రోగనెజైతూను)గుమ్మడికాయలుపైగంబరులవారికి చాల ఇష్టమైనవి. హైసు (నెయ్యి పన్నీరు ఖర్జూరము కలిపిచేయు) వంటకమునందు వారికి చాల ఇష్టముండెను. మాంసములలో ఒంటె, పొట్టేలు, మేక, గొట్టె, కుందేలు, కోడి, పూరేడు, (బఱేరు,) చేప మాంసములను పైగంబరులవారు భుజించి యున్నారు.

పైగంబరులవారికి చల్లని నీటియందు చాల ఇష్టముండెను ఒకపుడు స్వచ్ఛమైన పాలు మఱొక్కప్పుడు పాలులో నీళ్లు కలిసి త్రాగు వాడుకగలదు. పైగంబరులవారు భుజించునపుడు ఇష్టముకాని భోజనమందు చెయ్యి వేయకుండిరి. కాని అది మంచిది కాదు అనిచెప్పరు. ఇష్టపడిన భుజించుచుండిరి. లేనిచో విడిచి పెట్టుచుండిరి. తమ యెదుట నేకూర యుండునో దానినే తీసికొనుచుండిరి. మూడు వ్రేళ్లతో నెత్తుకొని భుజించుచుండిరి. ఒకపుడు మాంసము కత్తితో కోసి తినుచుండిరి. భుజించునపుడు పీఠమున కూర్చుండరు. దిండునకు ఆను కొనరు. మేజా మొదలైన వస్తువులపై పెట్టుకొని భుజించలేదు.

—: నడక :—

పైగంబరులవారు వేగముగ నడచుచుండిరి. వారునడచునపుడు మిట్టనుండి పల్లమునకు దిగునట్లుండును. అనఁగా నడకయందు ఊనికబిగువునుండును.

—: అత్తరు :—

అత్తరు సువాసన పైగంబరులవారికి చాల ఇష్టమైనది. ఎవరైన అత్తరుకానుకగా నంపిన దానిని వాపసుచేయక యంగీకరించుచుండిరి. ''సుక్కా'' అను ఒకవిధమైన అత్తరు పైగంబరులవారు తఱచుగ వాడుచుండిరి. వారు పోవువీధులు సువాసనతో గమగమలాడుచుండునవి.

—: వరిశుభ్రత :—

పైగంబరులవారు వస్త్ర దేహ ప్రదేశముల పరిశుభ్రతను చాల పాటించుచుండిరి. దానిఁ గూర్చి తమశిష్యులకుఁ గూడ నాజ్ఞాపించుచుండిరి. ఒకదినము ఒకఁడు మఱొకవస్త్రములు ధరించి పైగంబరులవారి సన్నిధికి వచ్చెను. అతనిని చూచి ఏమి! వస్త్రములు శుద్ధిచేసికొనలేవా అని మందలించిరి. మఱొకపుడు ఒకఁడు పాఁతచింపిరి వస్త్రములు ధరించి పైగంబరులవారి సన్నిధికి నచ్చెను. అదిచూచి ఏమి నీకు శక్తిలేదా! అని పైగంబరులవారు ప్రశ్నింపఁగా ''శక్తి యున్నది'' అని యాతఁడు బదులు చెప్పెను. దేవుఁడు శక్తి ఇచ్చియున్నపుడు దానిని కనుపఱచవలెను అని పైగంబరులవారుపదేశించిరి. పైగంబరులవారు తఱచుగ ముషకు అంబరు వాడుచుండిరి. పైగంబరులవారు తమ శిష్యులకు స్నానమును గూర్చి తాకీదు చేయుచుండిరి. మసీదులు పరిశుభ్రముగ నుంచుటకుపదేశించుచుండిరి. మార్గములందును చెట్లకిందను ఒంటికి రెంటికి కూర్చుండకూడదు అని యుపదేశించిరి. మలినములను దుర్గంధములను చాల అసహ్యించుచుండిరి. తెల్లగడ్డలు ఎఱ్ఱగడ్డలు మొదలైనకంపు గల వస్తువులను పచ్చిగాఁదిని మసీదులకు రాకూడదు. వాని తినవలెనన్న పక్వముచేసి

భక్తింపవలెను అని యుపదేశించిరి. ఇస్లామ్ మతము పరిశుభ్రమునై నాధార పడియున్నది అని పైగంబరులవారుపదేశించిరి. ఖురానె షరీఫులో గూడ పరిశుభ్రతను గూర్చి చాల నిర్బంధమున్నది.

—: సవారి. :—

పైగంబరులవారికి గుఱ్ఱపుసవారియందు చాల ఇష్టము. పైగంబరులవారు గుఱ్ఱముపై జీను లేకుండనే సవారిచేయుదురు. అందుచాల నిపుణులు. ఒంటె, గాడిద, కంచరగాడిద మీదను కూడ పైగంబరులవారు సవారి చేసియున్నారు. వారిగుఱ్ఱము పేరు లుఖైఫు గాడిదపేరు ఉఫైరు. కంచరగాడిదపేరు దుల్ దుల్. ఒంటెలపేళ్ళు ఖుస్వా, అజ్బా.

—: పైగంబరులవారి ఆచారములు. :—

పైగంబరులవారు తమకాలమును మూడు భాగములుగ విభజించిరి. ఒకభాగము దైవధ్యానము (ప్రార్థన) కొఱకు. రెండవభాగము ప్రజలకొఱకు. మూడవభాగము తమ సొంత పనులకొఱకు. పైగంబరులవారు ప్రాతఃకాలపునమాజు(నమాజె ఫజరు) చేసినపిదప సూర్యోదయము వఱకు నమాజు సలిపిన చోటనే కూర్చుండుదురు. అపుడు శిష్యులు వారిసన్నిధిని కూర్చుండగా పైగంబరులవారు శిష్యులకును ఇతరప్రజలకును బోధింతురు. అపుడే కొందఱు రాత్రికాంచిన తమ స్వప్నములను పైగంబరుల వారియొద్ద విన్నవింతురు. వారు దానిఫలమునెలుపుదురు. ఒకపుడు పైగంబరులవారు తాముకాంచిన స్వప్నములు తెలిపి వానిభావము ప్రజలకుఁ దెలుపుదురు. వారు తఱుచుగ అసహయమందే, జయించి తెచ్చిన సొత్తును ప్రజలకు నొసంగు

దురు. కొంచెము పొద్దెక్కిన పిదప పైగంబరులవారు నమాజు (నమాజెచాష్త్) సలిపి తమయింటికిపోయి సంసార విషయములు చూచుకొందురు. తాము స్వయముగా గృహములోని పనులు చేయుదురు. చినిగిన వస్త్రములను కుట్టుకొనుదురు. చెప్పులను తెగిన వాని సవరించుకొందురు. పాలుపితుకుదురు. పైగంబరుల వారు అసరు నమాజు సలిపిన పిదప తమ స్త్రీల గృహములకు పోయి కొంతసేపు నిలిచి విచారింతురు. ఏభార్యవంతయుండు నో ఆమె గృహములో ఆరాత్రి వసింతురు. ఆఇంటిలో స్త్రీలం దఱు కూడుదురు. పైగంబరులవారు స్త్రీలందఱితో ఇషా నమాజువఱకు ముచ్చటించుచుందురు. ఇషానమాజు సలిపిన పిదప గృహములో ప్రవేశింతురు. ఇషానమాజు పిదప ముచ్చటించుటకు సమ్మతింపరు.

—:నిద్ర:—

వారుఇషా(రాత్రి) నమాజుసలిపిన పిదప నిద్రింతురు. నిద్రించునపుడు ఖురానె షరీఫులోని ఒకసూర పఠించి అల్లాహుమ్మ బిఇస్మిక అమూతు, వఅహ్యా- (ఓదేవా! నీపై భారమువైచి మరణించు (నిద్రించు) చున్నాను. మఱి బ్రతుకు చున్నాను) అని చెప్పుచు నిద్రపోవుదురు. నిద్రనుండి మేలుకొని నపుడు అల్హమ్దు లిల్లాహిల్లజీ-అహ్-యానాబాద-మా-అమాతనా-వ-ఇలైహిన్ నుషూర్, (మరణించినపిదప బ్రతికించిన దేవునికే సర్వస్తోత్రములును కృతజ్ఞతలు నున్నవి. మఱి యతని యొద్దకే పోవలసియున్నది) అనిచెప్పుదురు. పైగంబరులవారు కుడిప్రక్కపైపరుండి తమకుడిచెయ్యి చెంప క్రింద నుంచుకొనుదురు. పడక పఱుపు సాధారణమైనది. చర్మములో నారవేసి

కట్టఁబడియుండెను. ఒకప్పుడు చాఁపపై మఱొకపుడు పడక లేకయే నేలపై పరుండుదురు. పైగంబరులవారు సగమురాత్రి గడచిన పిదప లేక ఒకజాము రాత్రియున్నపుడు మేలుకొనుదురు. మేలుకొని పల్లులోమి వజూచేసి దైవప్రార్థన చేయుదురు. దానినే తహజ్జుద్ (రాత్రినమాజు) అనుదురు. పైగంబరులవారు రాత్రి నమాజుచేయునపుడు పాదములు వాఁచిపోవును. రాత్రి భాగములో నెక్కువగ దైవధ్యానములో గడుపుదురు. పైగంబరులవారు ప్రార్థనయంపు సలువుకృసిచే పాదములువాఁచుట శిష్యులు చూచి "ఓమహానుభావా! దేవుఁడు ఖిమ్మ్మి క్షమించి యున్నాడుగదా! మఱి ఎందులకు మీరుఇంత పాటుపడుదురు" అని విన్నవించిరి. అప్పుడు పైగంబరులవారు "దేవుఁడు నన్ను క్షమించెను. కావున దేవుని కృతజ్ఞత చెల్లింపవలెను గదా!" అని బదులు పలికిరి.

—: శౌచము :—

హుజ్‌రత్ పైగంబరులవారు ఒంటికి రెంటికిఁ గాను మఱుఁగు చోటునకు పోవుచుండిరి. దొడ్డిలోపల్రివేశించు నపుడు

అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మినల్ ఖుబ్సి వల్ ఖబాయిస్. ఓదేవా! మీశౌచముల ఉపద్రవము నుండి రక్షింప నీశరణు చొచ్చుచున్నాను అని పలుకుదురు. మలమూత్రవిసర్జనానంతరము శుద్ధిచేసికొనుటకై మొట్టమొదట రాళ్లతోను లేక మట్టి బెడ్డలతోను శుద్ధిగావించికొని పిదప నీళ్ళతో శుద్ధిచేయుదురు. శుద్ధిచేసికొనినపిదప తమయెడమచేసితిని నేలపై రుద్ది కడుగుదురు. అదిముగించివచ్చునపుడు అల్-హమ్దులిల్లాహిల్లజీ-అజ్‌హబ అన్నిల్ అజావఆఫానీ (నులమూత్ర బాధను తొలఁగించి హాయి

గలిగించినట్టి దేవునికి కృతజ్ఞుఁడను) అనిచెప్పుదురు. పైగంబరులవారు తమ శిష్యులకు శౌచమును గూర్చి తాము చేయు రీతిని బోధించిరి. దాని అనుసరించియే ముసల్మానులు ఇప్పటికిని చేయుదురు.

—: వజూ :—

పైగంబరులవారు ప్రార్థన (నమాజు) కొఱకు వజూ చేయుదురు. అవసరమున్నచో స్నానము (గుసుల్) చేయుదురు. స్నానమునకు పూర్వముగూడ వజూచేయుదురు. వజూ చేయుటకు ముందు అవసరమున్నచో మలమూత్ర విసర్జన కావించి శుద్ధిగావించుకొన్న పిదప నిట్లు వజూచేయుదురు. వజూచేయుటకు ప్రారంభించునపుడు బిస్మిల్లాహివల్ హాస్దు లిల్లాహి, నేను దేవుని పేరుతో ప్రారంభించుచున్నాను. మఱి దేవుఁడే సర్వ స్తోత్రములకు నర్హుఁడు అని చెప్పుదురు. ఆపిదప మూఁడుతూర్లు చేతులు మనికట్లవఱకు కడుగుదురు. మరలమూఁడుతూర్లు నీరుపుక్కిలింతురు. ఆపిదప మూఁడు పర్యాయములుముక్కులో నీళ్లుపీల్చి వాని శుద్ధిచేయుదురు. తరువాత మూఁడుతూర్లు ముఖమునొసటి వెండ్రుకల నుండి గడ్డమువఱకును కడుగుదురు. మరల కుడిచేతిని ఎడమచేతిని వరుసగా మోచేతులవఱకు మూఁడుతూర్లు కడుగుదురు. ఆపైతలను నీళ్లతో తుడుచుకొనుదురు. దీనినే మసాఅనుదురు. పదపడికుడిపాదమును ఎడమపాదమును వరుసగా చీలమండలవఱకు మూఁడుతూర్లు కడుగుదురు. ఇంతవఱకు గావించిన శుద్ధికి వజూ అనిపేరు. స్నానము (గుసుల్) చేయవలెనన్న పైపద్ధతిగా వజూచేసి దేహమంతటను రుద్దినీళ్లతో కడుగుదురు. దేహమంతటను బాగుగతడిపిన పిదప తలపైమూఁడు

చెంబుల నీళ్ళను కుడిఎడమ భుజములపై వరుసగ మూడు మూడు చెంబుల నీళ్ళను పోసికొనుదురు. స్నానము చేయు నపుడు ఎత్తుచోటున నిలుతురు. పల్లములోనిలిచిన ముఖికి నీళ్లు తగులును గదా!

—: నమాజు :—

షైగంబరులవారు అయిదు పూటల ఫరజు నమాజును మసీదులో శిష్యులతోకూడిజమాఅతుగా సలుపుదురు. అయిదు పూటలు నమాజుచేయుట ఇస్లామ్ముఖ్యధర్మములలో నొకటి. సున్నత్ నఫిల్ నమాజు తఱుచుగ నింటిలో సలుపుదురు. నమాజు పద్ధతిని దాని ధర్మములను ముందు వ్రాయుదుము. షైగంబరులవారు ప్రాతఃకాలమున అజానును (నమాజు కొఱకు పిలుపు చూడు అజాను నియమము పేజీ. 82) విని రెండురకాతులు సున్నత్ నమాజుచేసి మసీదులో ప్రవేశించి రెండురకాతులు ఫరజ్ నమాజు సలుపుదురు.ఫజర్ నమాజులో తఱుచుగ ఖురానెషరీఫులోని పెద్దపెద్ద సూరాలు (సూర ఖురానెషరీఫు యొక్క వాక్యములసమూహము) పఠింతురు అనఁగా దాదాపు 60 వాక్యములనుండి 100 వాక్యము (ఆయతు)లవఱకు పఠింతురు. జొహరు (ప్రొద్దువాలిన పిదప సలుపఁబడు నమాజు) అసరు(దాదాపు $1\frac{1}{2}$, 2 గంటల ప్రొద్దున్నప్పుడు చేయఁబడు నమాజు) నమాజులలో ఫజరు నమాజులో పఠించు ఆయతుల కన్నకొన్ని. వాక్యములు తక్కువగ పఠింతురు. అనఁగా జొహరు మొదటి రకాతులో ముప్పదివాక్యముల వఱకును రెండవరకాతులో 15 వాక్యములవఱకును పఠింతురు. మగ్రిబ్ సూర్యాస్తమైన పిదప సలుపఁబడు) నమాజులో కొద్దివాక్యములుగల సూరాలను

పఠింతురు. ఇషా(మగ్రిబ్) నమాజువేళ ముగిసిన పిదప రాత్రి దాదాపు 8 గంటలనుండి ప్రాతఃకాలము (నమాజెఫజరు)వఱకు గలుపఁబడు) నమాజు లో వత్తీనివజ్ జైతూని వంటి సూరాలను పఠింతురు. పైగంబరులవారు తహజ్జుదు (అర్ధరాత్రముపిదప ప్రాతఃకాలమువఱకు గలుపఁబడునమాజు)లో పెద్దపెద్దసూరాలు రెండువందలకన్న నెక్కువ వాక్యములుగల వానిని పఠింతురు.

—: రోగులను ఓదార్చుట. ;—

పైగంబరులవారు జబ్బుపడినవారి గృహమునకుఁబోయి రోగులను ఓదార్చుచుండిరి. వారిస్వస్థత కొఱకు దేవునిప్రార్థించుచుండిరి. పైగంబరులవారు రోగులు అవసాన కాలమందున్నచో వారియొద్దకు పోయి ప్రాణము పోవువఱకు నచ్చట నుండి వారికొఱకు దువా (ప్రార్థన) చేసి, తరువాత నమాజెజనాజా చేసి సమాధి గావించిన పిదప తమగృహమునకు వచ్చుచుండిరి. ముసల్మానులును పైగంబరులవారి ననుసరించి రోగుల యొద్దకు పోయి వారినోదార్చుచుందురు.

—: ప్రయాణము. :—

హజ్ రత్ పైగంబరులవారు ప్రయాణము చేయునపుడు తమభార్యలలో నొకరిని వెంటతీసికొని పోవుటకై ఖురాచీటీ వేయుదురు. ఎవ్వరిపేరు వచ్చునో యామెను తమ వెంబడి కొని పోవుదురు. వారు గురువారమునాఁడు పయనమగుటకు చాల ఇష్టపడుదురు. వారువేకువజామున పయనము సాగింతురు. సవారి నెక్కునపుడు బిస్మిల్లాహి అనిపలుకుచు సవారి నెక్కి బీసు పై కూర్చుండినపిదప అల్లాహు అక్బరు అని మూఁడుతూర్లు పలికి అల్ హమ్దు లిల్లాహిల్లజీ సఖ్ఖర లనా-వమాకున్నాలహూ

ముఖ్-రినీన-వఇన్నా-ఇలై పి-లమున్-ఖలిబూక్ (ఈజంతువును మాకు స్వాధీనము గావించినట్టి దేవుడు సర్వస్తోత్రములకర్హుడు. మఱి మేము స్వయముగా దానిని వశపఱచు కొనలేము. మేమమా దేవుని సన్నిధికి మరలువారము) అను ఖురానె షరీఫు వాక్యమును పఠించి అల్లాహుమ్మ-ఇన్నానస్-అలుకఫీసఫ్ఫిసా-పూజల్ బిఖ్ఖ-వత్-తఖ్వా-వమిన-ల-అమ్-లి-మాతర్-జూ-అల్లాహుమ్మ హవ్విన్-అలైనా-సఫ్ రనా-వత్ వి-అన్నా -బోడహు అల్లాహుమ్మ-అన్తస్-సాహిబు-ఫిస్-సఫ్ రి-వల్-ఖలీఫతు-ఫిల్ అహ్లి-అల్లాహుమ్మ-ఇన్నీఅఊజు-బిక-మిన్-బాసాయిస్ సఫ్-రి వకాబతిల్-మున్ఖలబి-చసూయిల్-మన్-జరి-ఫిల్-అహ్లి - వల్-మాలి (ఓ దేవా! ఈపర్యాణమునందు సత్కార్యములుచేసి భయభక్తులుగలిగి నీకు సమ్మతమైన కార్యములను చేయునట్లు మాకు బుద్ధినిమ్ము. ఓ దేవా! ఈప్రయాణమును సుకరముగాఁ జేయుము. ప్రయాణదూరమును శీఘ్రములో సాగింపఁజేయుము. ఓ దేవా! పర్యాణమందు నీవేమాకు తోడు. మాయిండ్లలోని ఆలుబిడ్డలకు మాకు బదులుగ నీవేరక్షకుఁడవు. ఓ దేవా! పర్యాణముచేయుటలోను మరలినచ్చుటలోను గలుగు కష్టములనుండి రక్షింపుము. గృహములో నెట్టిదుస్సహములు సంభవింపకుండునట్లు కాపాడుము అని దేవుని ప్రార్థింతురు. పైగంబరుల వారు ప్రయాణములో ముఖామము చేయునపుడును పురములో ప్రవేశించునపుడును దైవధ్యానముచేయుచుండిరి. ప్రయాణమునుండి మరలి మదీనాపురము చేరినపుడు మొట్టమొదట మసీదునకుఁ బోయి రెండురకాతులు నమాజుచేసి దేవునికి కృతజ్ఞతచెల్లించి

గృహమున పరివేశింతురు. పైగంబరుల వారి శిష్యులును లేచేయుదురు.

—: యుద్ధమునందలి యాచారము. :—

పైగంబరులవారు యుద్ధమునకై సైన్యము పంపునప్పు సేనాధిపతికి భయభక్తులు గలిగి సైనికులవిషయమున సత్ప్ర ర్తకుడై యుండవలెననిబోధింతురు. సైన్యమును వీడుకొలి నపుడు "అస్తౌది, ఉల్లాహ-ఖైరకుమ్-నఅమానతకుమ్ ఖవా-తీమ-ఆమాలికుమ్" అని చెప్పుదురు. పైగంబరువార యముగా దండెత్తునపుడు రాత్రిసమయమున యుద్ధరంగమ యారాత్రి యచట ముఖామము చేసి యుదయమున యు చేయుదురు. ఉదయమున అవకాశము దొరకనిచో పార్శ్వపి పిదప యుద్ధము గావింతురు. పైగంబరులవారు శత్రువిజయ పొందిన యెడల సచట శాంతము నెలకొలుపుటకై మూ దినముల వఱకు ముఖామము చేయుదురు. యుద్ధసమయమున నిట్లుప్రార్థింతురు. "అల్లాహుమ్మఅన్త-అజుదీ-వనసీరీ-బిక హూలు-వబిక-అసూల్వబికఉఖాతిలు (ఓదేవాసీవేనాభుజబల నీవే నాకు తోడుపడువాఁడవు! నీయొక్క ఆధారముననే శత్రువులను మార్కొనుచున్నాను. శత్రువుపైఁబడి యుద్ధము చున్నాను.) యుద్ధములో విజయము గలిగిన దేవుని స్తుతి కృతజ్ఞులు చెల్లింతురు. ఎట్టి ఘోరయుద్ధములోనైనను దైవ నము ప్రార్థన విడువరు. పైగంబరులవారు సలిపిన యు లన్నియు శాంతము నెలకొల్పుటకు; ప్రాణమాన దేశ మునకు.

—: దర్శన పద్ధతి. :—

పైగంబరులవారు ప్రజలతో కలిసినపుడు తామే ముందుగ సలాముచేసి చేతిలో చెయ్యికలుపుదురు. (దీనినేమసాఫహా అనుదురు) ఇతరుడు తన చేతిని తీసికొను వఱకు పైగంబరులవారు తమచేతిని తీయరు. పైగంబరులవారిని దర్శించుటకు వచ్చువారు ముందు "అస్సలాము అలైకుమ్" అని చెప్పి ఇంటిలోనికి రావచ్చునా అని సెలవునడుగుదురు. అపుడు పైగంబరులవారు సలామునకు జవాబిచ్చి లోపలికి రావచ్చును అని సెలవు నొసంగుదురు. పైగంబరులవారు కూడ నితరుల యింటికి పోయినపుడు పై పద్ధతి ప్రకారమే సెలవు పుచ్చుకొనుదురు. పైగంబరులవారు ఇతరుల యింటికి పోయినపుడు సాధారణముగా నెచట తావు దొరకునో యచ్చట కూర్చుండుదురు. ప్రత్యేకమైన తావును వెదకరు.

పైగంబరులవారు ప్రతికార్యమును ప్రారంభించునపుడు బిస్మిల్లాహి అనుదురు. తినుట త్రాగుట మొదలైన పనులు కుడిచేతితో చేయుదురు. చెప్పులు తొడుగునపుడు ముందుకుడి కాలిలో చెప్పు ధరింతురు. మసీదులో ప్రవేశించునపుడు ముందు కుడికాలు వేయుదురు. సభలో ఏవస్తువును పంచవలెనన్నను కుడిప్రక్కనుండువారినుండి ప్రారంభింతురు. మలమూత్ర శుద్ధి ముక్కుచిమ్ములు మొదలైన పనులు ఎడమ చేతితో చేయుదురు.

—: పైగంబరులవారిసభ (దర్బారు) :—

పైగంబరులవారి దర్బారు చాల సాధారణమైనది. ద్వార పాలకులు గాని భటులు గాని మఱివేఱు సిబ్బందీలు గానిలేనిది.

లోనికివచ్చువారికి నెట్టి యాటంకముండదు. పైగంబరులవారు సభలో నుండునపుడు కొత్తగా వచ్చినవారు గుర్తింపలేక పైగంబరులవారు ఎవరని సభలో ప్రశ్నింతురు. ఎందుకనపైగంబరులవారు శిష్యులతో కలిసిమెలసి కూర్చుండుదురు. వారికిం గాను సభలో ప్రత్యేకమైన స్థలములేదు. అది చూచి శిష్యులు పైగంబరులవారి కొఱకు మసీదు ముగిటిలోనొక మట్టిలిన్నె నిర్మించిరి. పైగంబరులవారు దానిపైకూర్చుందురు. శిష్యులందఱు వారికి నిరుపక్కల నిశ్చలులై తలలు వంచి భయభక్తులతో కూర్చుండుదురు. పైగంబరులవారు బోధించునది వినుదురు. సభలోనికి అక్కఱగలవారు వచ్చి తమతమ విన్నపముల విన్నవించి తమయక్కఱలను తీర్చికొని పోవుదురు. పైగంబరులవారు బోధించునపుడు సభయంతయు నిశ్శబ్దముగా నుండును. ఒకరు మాట్లాడునపుడు వారి మాట పూర్తియగు వఱకు మధ్యలో ఇతరులు మాట్లాడరు. పల్లెటూరివారు వచ్చి తమ అక్కఱలను గూర్చి విన్నవించు నపుడు పైగంబరులవారిని కఠినముగా నడుగుదురు. దానికి పైగంబరులవారు సహింతురు. వారు ఇతరులు మాట్లాడు నపుడు దాని పూర్తిగా వినుదురు. మధ్యలో పలుకరు. మంచి మాటయైనచో దాని వినుదురు సమ్మతిలేని మాట గానున్నచో శ్రద్ధతో వినరు. నాగరికములైన హాస్యవచనములు వినుదురు. ఒకపుడు పైగంబరులవారుకూడ నట్టిమాటలు పలుకుదురు. సభలోని కెవరైన వచ్చినచో తగినట్లు గౌరవింతురు. వారికుశలమును గూర్చి యడుగుదురు. ఏమైన అక్కఱయున్న దాయని ప్రశ్నింతురు. కొందఱు తమ అక్కఱలను పైగంబరులవారియొద్ద విన్నవింపలేకుండుదురు. అట్టివారిని గూర్చి పైగం

బరులవారు ''ఎవరు తమ అక్కఱలను నాకుతెలుపలేరో వారి అక్కఱలను వారివిషయములనువిచారించి తెలుపుఁడు'' అనితమ శిష్యులలోఁపలుకుదురు. ఈరాజుదేశములోఎవఁడైనగొప్పవాఁడు సభలోసికివచ్చినవానికొఱకునందఱులేచినిలుతురు. రాజుకొలువు కూటములో సభికులు చేతులుకట్టి నిలుతురు. పైగంబరులవారు అట్లుచేయవలదు అని తమ శిష్యులకు బోధించిరి. పైగంబరుల వారు ఎవ్వరి దోషములను గూర్చియు సభలో ముచ్చటింపకూడదు. అని తమశిష్యులకు తాకీదుచేసియుండిరి.పైగంబరులవారు సర్వజనులును బోధ వినుటకు అనుకూలమగుటకై మసీదులో సభలుగావింతురు. వానికాలముగూడ ప్రజలకు తెలిసియుండును. అందుచే ప్రజలు పైగంపరులవారిని దర్శించి తమ తమ విన్నపములను విన్నవించుటకు సౌఖ్యముగా నుండెను. పైగంబరుల వారి సభలలో ఆత్మశుద్ధిని గూర్చియు సుగుణములను గూర్చియు మతధర్మములను గూర్చియు ముచ్చటింపఁబడును. ప్రయోజనములేని మాటలు జరుగవు. ఒకలేళ ఎవరైన తెలియక అప్రయోజకమ్ములైన ప్రశ్నలుగాని మాటలుగాని అడిగినచో పైగంబరులవారు వారికి బుద్ధిచెప్పుదురు. ఆసభలకు తఱుచుగ పురుషులు వచ్చుచుండిరి. కావున స్త్రీలకొఱకు ప్రత్యేకముగ నొకదినము నియమింపఁబడెను. ఆదినము స్త్రీలు మాత్రము సభకూడుదురు. పైగంబరులవారు స్త్రీలకు మతధర్మములు బోధింతురు. కొందఱు పురుషులు స్త్రీలసంబంధమైన విషయములను ప్రశ్నింతురు. దానికి పైగంబరులవారు లజ్జచే అసమ్మతము తెలుపుదురు. కొందఱు స్త్రీలుకూడ స్త్రీలకు సంబంధమైన ధర్మములు అడుగుదురు. పైగంబరులవారు లజ్జచే చెప్పలేక తమభార్యలద్వారా

ఆధర్మములను లెలుపుదురు. పైగంబరులవారి సన్నిధి నున్నంత వఱకు మనల్నానులు నైమఱచి లోకన్యవహారములను మఱచి తదేక ధ్యానములో మునిఁగియుందురు. పైగంబరులవారి సన్నిధి వీడినపుడు వారి మనస్సునకు భారముగాలోఁచును. పైగంబరులవారి ముఖదర్శన మహిమ వర్ణించుట కెవరితరము!

—: ఉపన్యాసము తీరు :—

పైగంబరులవారి యుపన్యాసములు నుండు అచటచట వ్రాసియున్నాము. వాని గమనించినచో వారి మహిమము తెలియఁగును. వారి యుపన్యాసము వినువారికి మనోహరమైనది. అతి సులభమైన శైలిగలది. గొప్పగొప్ప మతధర్మములను అతి సులభముగా వారు బోధింతురు. తఱుచుగ వారు శుక్రవారపు నమాజునకు పూర్వమున రమ్‌జాన్ బకరీదుపండుగల నమాజులకు తరువాతను ఉపన్యాసము (ఖుత్బా)లు గావింతురు. మఱి యునితరసమయములోఁగూడ నుపన్యసింతురు. యుద్ధభూమిలో సైన్యమును ప్రేరేపించునప్పటి యుపన్యాసము మహాగంభీరమై వీరరస భరితమైయుండును. కొన్ని యుపన్యాసములు ఆయాసమయములలో వ్రాయఁబడి యున్నవి. వానిని చూచుకొనవలెను. తిరిగి వానిని వ్రాసిన గ్రంథము పెరుఁగును.

—: దైవధ్యానము (ప్రార్థన) :—

హజ్‌రత్ పైగంబరులవారు రాత్రిపవలు దాదాపు 39 రకాతులు సున్నత్ నఫిల్ నమాజు సలుపుదురు. ప్రజలందఱు రాత్రివేళ గాఢనిద్రలో మునిఁగియున్నపుడు పైగంబరులవారు దైవధ్యానము (ప్రార్థన)లో నుందురు. పైగంబరులవారి ప్రార్థన

లను వివరింప వలెనన్న గ్రంథము పెరుగును. అందుచే వానిని వివరింప లేము.

—: ఉపవాసము (రోజా) :—

హజ్ రత్ పైగంబరులవారు మక్కాపురములో నున్న ప్పుడును మదీనాపురమునకు వచ్చిన పిదపను ఉపవాసములుండు చుండిరి. రమజానునెల పూర్తిదినములు ఉపవాసముండుచుండిరి. అదిగాక ప్రతిమాసములో కొన్నిదినములు ఉపవసించుచుండిరి. అపుడప్పుడు పైగంబరులవారు తమ గృహమునకువచ్చి భోజన మున్నదాయని అడుగుదురు. లేదు అని యింటివారు పలికినచో "నేను ఉపవాసముండుదు" నని పలికి ఉపవసింతురు. అట్టి ఉప వాసములను నఫిల్ రోజా అనుదురు. ఉపవాసకాలమున ప్రాతఃకాలము నుండి పొద్దుకుంకువఱకు తినరు. త్రాగరు. స్త్రీలతో కలియరు. రమజానునెల పూర్తిగ ఉపవాసము (రోజా) ఉండుట ఫర్జ్ యున్నది. రంజానునెల యుపవాసముండుట ఇస్లామ్ యొక్క ముఖ్యములగు 5 ధర్మములలో నొకటి.

—: దానము :—

హజ్ రత్ పైగంబరులవారు ప్రవక్తపదవి లభింపక పూర్వమునకూడ దానముచేయుచుండిరి. ప్రవక్తపదవి లభించిన పిదప ధనము ధాన్యము పశువులు నిఱుచేదలకును అక్కఱగల వారికిని దానము చేయుచుండిరి. తమయొద్ద నొక దీనారము కూడ నుంచుకొనక సమస్తము ప్రజలకొఱకు వినియోగించు చుండిరి. అందఱికన్న నెక్కువ దానము చేయువారు పైగంబరులవారే. తమ జీవితకాలములో యాచించినవారికి లేదు అని చెప్పలేదు. వారియొద్దనుండి నంతవఱకు నిచ్చుచుండిరి. లేనిచో నిచ్చెదను అని వాగ్దానముచేసి దాని పూర్తిచేయుచుండిరి.

—: హజ్ (కాబాయాత్ర) :—

హజ్‌రత్ పైగంబరులవారు పరివ్రక్త పదవి లభింపక పూర్వమునుండ నేకకాబాయాత్రలు (హజ్) చేసియున్నారు. పరివ్రక్తపదవి లభించి వారు మక్కాపురములోనున్న కాలమున కూడ హజ్ చేసియున్నారు. పైగంబరులవారు మక్కాపురము విడిచి మదీనాపురమునకు వచ్చి చేరిన పిదప ఒకతూరి కాబా యాత్రచేసియున్నారు. దానినేకడపటియాత్ర (హజ్జతుల్ వదా) అనుదురు. దానింగూర్చి పూర్వము వ్రాసియున్నాము. హజ్ రత్ పైగంబరులవారు కాబాదర్శనము (ఉమ్రా) లు పెక్కులు గావించియున్నారు.

—: దైవ నామస్మరణము. :—

హజ్‌రత్ పైగంబరులవారు ఎల్లపుడు దైవనామమును స్మరించుచుందురు. దాని కొఅకు ఒకవేళ నియమములేదు. వారు కూర్చుండుచు లేచుచు తిరుగుచు తినుచు త్రాగుచు నిదుర పోవుచు మేలుకాంచుచు వజూచేయుచు స్నానము చేయుచు కొత్తవస్త్రములుధరించుచుస్వారిచేయుచుపయనమైపోవుచు మరలి గృహమునకువచ్చుచు పనీదులో పరివేశించుచు దైవ నామమును స్మరించుచునేయుందురు.

—; ప్రార్థనయందలి యుత్సాహము :—

హజ్‌రత్ పైగంబరులవారు రాత్రి కొద్ది భాగము మాత్రము నిదురపోవుదురు. మిగిలిన రాత్రి దేవుని ప్రార్థనలోఁ గడపుదురు. ఒకరాత్రి సమాజులో ఖురానెషరీఫులోని ఒకవా క్యము (ఆయతు)నుపఠించుచు రాత్రి గడపిరి. రాత్రి సమాజులో పెద్దపెద్ద సూరాలు పఠింతురు. అట్లు రాత్రియంతయు ప్రార్థన

సలుపుచు పార్శ్వికాలపునమాజు కొఱకు(ముఅజ్జిన్)పిలుపువాడు అజాను ఇచ్చిన దానిని విని తక్షణమే పడకనుండి లేచి మహా తోత్సాహముతో నమాజు కొఱకు మసీదునకు పోవుదురు. పైగంబరులవారు గృహముల్లోనుండి భార్యలతో ముచ్చటించు సపుడును శిష్యులతోఁగూడి సంభాషించుసప్పుడును, నమాజుకొఱకు పిలుపు (అజాన్) వినిసచో తక్షణమే వారిని విడిచి మసీదునకు వస్తారు. పైగంబరులవారికి పార్శ్వికసయంచుగల యుత్సాహమును వివరింప నెవరికి శక్యము!

—: యుద్ధభూమియందు దైవ ధ్యానము. :—

ఘోరయుద్ధము జరుగుసప్పుడును హజ్రత్ పైగంబరులవారు మహాశాంతితో గొప్పభక్తితో దేవుని ధ్యానింతురు. సైనికులు శత్రువును మార్కొను సప్పుడు చాల అహంకారము పూని యుండుట సహజము గదా! కాని పైగంబరులవారు అడంకువను గలిగియుందురు. వారికి సంభవించిన పెద్దపెద్దయుద్ధముల లోఁ గూడను విసయము గలిగియుండిరి. సహజముగా యుద్ధమందు సేనాధిపతులకు తమ సిపాయిల బలముపై నాధారముండును గదా! కాని పైగంబరులవారు దైవబలముపై నాధారపడి దేవునినే ప్రార్థించుచుందురు. దానిఁ గూర్చి పూర్వమే యుద్ధవిషయములలో వ్రాసియున్నాము. హజ్రత్ పైగంబరులవారు ఘోరయుద్ధసమయములలోను శిష్యులతోఁగూడి నమాజు సలుపుచుందురు.

—: భయభక్తులు. :—

హజ్రత్ పైగంబరువారు ఆఖరు పర్యవక్షలయ్యుసర్వ పర్యవక్షలకన్న శ్రేష్ఠులయ్యు తమవిషయము దేవుఁడు ఏమిచేయు

నో అను భీతి గలిగియుండిరి. గాలి తీవ్రముగా వీచినచో ఏ యాపద వచ్చునో అను భీతిచే ''ఓ దేవా! నీవు పంపనున్న యాపదనుండి రక్షింపఁబడుటకై నీశరణు చొచ్చుచున్నాను'' అని వేఁడుదురు. గాలి వీచి వర్షముకురిసి యాకాశమునుండి మేఘములు తొలఁగిన పిదప పైగంబరులవారు సంతసించి దేవునికి కృతజ్ఞత చెల్లింతురు.

—: కన్నీరు విడుచుట :—

తఱుచుగ పైగంబరులవారు దైవభీతిచే హృదయముకరిగి కన్నీరు విడుతురు. నమాజు చేయునప్పుడు భయభక్తులచే కన్నీరు కాఱును. ఒకదినము ఒకనిని సమాధి చేయుటకై పల్లెలుగోరి త్రవ్వుచుండఁగ నచట పైగంబరులవారు నిలిచి యుండిరి. వారు అచటి విషయము స్మరించి కన్నీరు విడువఁగా వానిచే నేల తడిసి పోయెను.

—: దేవునియందలి ప్రేమ (భక్తి) :—

హజ్‌రత్ పైగంబరులవారికి దేవునియందు గల భక్తి ప్రేమలు ఇంతంతని వివరింప శక్యముగాదు. వారు సమస్తమును వదలి దేవునియందే ప్రేమగలిగియుండిరి. భక్తులయందు దేవునికిగల వాత్సల్యము బిడ్డలయందు తల్లికినుండు వాత్సల్యము కన్న పెక్కురెట్లు హెచ్చుగనుండును అని పైగంబరులవారు వాక్రుచ్చిరి. పైగంబరులవారు దేవునియందు మహాభక్తి ప్రేమ గలిగియుండిరి. అందుచే నెల్లప్పుడును ఎట్టిసమయందును దేవుని ధ్యానము వదలరు. వారు తమ యవసాన కాల మందును భక్తవత్సలుఁడగు దేవునిధ్యానించుచుండిరిగదా! పైగంబరులవారు భక్తిప్రేమచేరాత్రులందు పాదములువాఁచిపోయినను విసుగుచెం

దకమహోత్సాహముతో దేవునిప్రార్థించుచుండిరి దానికికారణముపైగంబరులవారికి దేవుని యందున్న భక్తిప్రేమలేగదా!

—: దేవునిపై నాధారపడుట. (తవక్కుల్ అలల్లాహి) :—

హుజ్రత్ పైగంబరులవారి జీవితచరిత్రమును గనుగొని చదివినచో వారు దేవునిపై నెట్లు ఆధారపడి యుండిరో యది తేటతెల్లమగును. వారికి పైవక్తపదవి లభించినది మొదలు దైవసాన్నిధ్యము చేరువఱకు నెన్నియోకష్టములు సంభవించినవి. దేవునిపై నాధారపడుట యనగానేమి! మానవుడు తనశక్తికొలందియత్నించి ఆశనదలక దాని ఫలితముకై దైవము నెదురు చూచుటయేగదా! పైగంబరులవారు మక్కానగరములో మత ప్రచారము చేయుచుండిన కాలమున దుష్టులు పెట్టిన కష్టములు లెక్కలేనివి గదా! అట్టి కష్టములలోఁగూడ పైగంబరులవారు ఆశవదలక దేవునిపై నాధారపడి తమ యుద్యమము నెఱవేర్చుచుండిరి. తుదకు దుష్టులే నిరాశులైక్షోభించిపైగంబరులవారి గృహమును ముట్టడించిరి. ఆసమయమున పైగంబరులవారికి దేవునిపై నున్న నమ్మికను చూడుఁడు! ఎట్టి లొందఱలేక తమ పడకపై హుజ్రత్ అలీగారినిపండుఁబెట్టి "ఎట్టియాపద మీకుఁగలుగనేరదు" అని హుజ్రత్ అలీగారికి ధైర్యము చెప్పి తాము బంటరిగా శత్రుసమూహమునుదాఁటి సొరుగుపాకు పోయిచేరిరిగదా! అచటను గూడ శత్రువులు వెతకుచు వచ్చి గుహను సమీపించినపుడు పైగంబరులవారినెంటనున్న హుజ్రత్ అబూబకరుగారు లొందఱపాటుతో శత్రువులు వచ్చినారే అని పైగంబరులవారితో విన్నవింపఁగా పైగంబరులవారు "మనము ఇద్దఱము కాము, మనకు తోడు దేవుఁడున్నాడు. చింతయేల" అని

ధైర్యము చెప్పిరి. గుహానుండి పోవునపుడు సురాఖా అను శత్రువు పైగంబరులవారిని పట్టుటకు వెంబడించి వచ్చుచుండెను. అబూబకరుగారు తొందఱపాటులో వెనుక తిరిగి తిరిగి చూచుచుండిరి. కాని పైగంబరులవారు వెనుకకు తిరిగి చూడలేదు! అట్టి ప్రాణభీతి సమయమందును దైవధ్యానము చేయుచు పోవుచుండిరి. శత్రుభయము కించిత్తును పొందకుండిరి. దానికి కారణము దేవునిపై వారికి నున్న యాధారభావమే గదా! దేవుడు తోడున్న శత్రువేమి చేయగలడు! పైగంబరులవారు నుదీనాపురమునుచేరినపిదప యూదులు వంచకులు మక్కాఖురైషులు ఏకీభవించి పైగంబరులవారిని బాధించుటకు మొదలుపెట్టిరి. దానికి ఫలితముగా గొప్పగొప్ప యుద్ధములు సంభవించినవి. యుద్ధసమయములలో శత్రుసైన్యము పెక్కుమడుంగులు హెచ్చుగానున్నను యుద్ధభూమిలో నొంటరిగా నిలువవలసి వచ్చిన సమయములందును హిజ్రత్ పైగంబరులవారు ఆశ వదలక దేవుని సహాయముపై నాధారపడియుండిరి. బదరు ఒహుదు హునైను యుద్ధములు దానికి సాక్ష్యములు. పైగంబరులవారు పర్యాణములోనున్నపుడు రెండుతూర్లు వారు ఒంటరిగా పరుండియుండినపుడు శత్రువు రహస్యముగా వచ్చి ఖడ్గముదూసి నిన్నెవడు రక్షించును అని ప్రశ్నించినపుడు "అల్లాహ్" రక్షించును అని పైగంబరులవారు పలికిరి. అట్టి సమయములో దైవసహాయమే గదా తోడుపడినది. పైగంబరులవారు తమ ఖర్చులకు గాను మఱునటిదినమునకై యెద్దియును ఎత్తిపెట్టుకొనలేదు. ఏదినము డబ్బు ఆదినమే ఖర్చుచేయుచు మిగిలినది యదంతయు దానము చేయుచుండిరి. ఒకపుడు రెండేసిదినములు మూడేసి దినములు పస్తుగా

నుండుచుండిరి. కాని తమకొఱకు రాఁబోవు దినములకై ఖర్చు
ను నిలువఁబెట్టకుండిరి. అట్లుండుటకు కారణము వారికిదేవునిపై
నున్న యాధారభావమేగదా! అట్టిదే "తవక్కల్అలల్లాహి"
అనఁబడును.

—: వినయము :—

కష్టములు సంభవించినపుడు సహించి సంపదగలిగినపుడు
వినయము గలిగియుండుటయే గదా పొగడఁదగిన గుణము.
అట్లు గాక కష్టములందు ధైర్యము వీడి సంపదగలిగి నపుడు
గర్వించి యహంకారము పూనుట మానవునకు తగినదికాదు
గదా! హజ్రత్ పైగంబరులవారు కష్టములందు చాలఓపిక
గలిగియుండిరి. వారికి సంపదగలిగి తమ యత్నము సఫలమైన
పుడు దేవునికి కృతజ్ఞత చెల్లించి మహా వినయముతో నుండిరి.
దానికిఁగాను వారి దివ్యచరిత్రమేసాక్షి. పరిసిద్ధకెక్కిన హోతి
ము కుమారుఁడగు అదీకై స్తవుఁడు.అతఁడు పైగంబరులవారివిష
యమువిని వారు చక్రవర్తులో లేక దేవుని ప్రవక్తలోఅనువిషయ
ములో సందేహము గలిగి యొకచినము రాయబారిగా పైగం
బరులవారి సన్నిధికి వచ్చెను. ఆసమయమునసే నిఱుపేదయైన
ఒక ముసలిది పైగంబరులవారి యొద్దకు వచ్చి మీతో నొక
విషయము చెప్పవలసి యున్నది. మీరుదర్బారులోనుండి లేచి
రండు అని విన్నవించెను. తక్షణమే పైగంబరులవారు సభనుండి
లేచి కొంతదూరము పోయి వీధిలో నిలిచి యామెతో మాట
లాడి యామె వచ్చిన పని నెఱవేర్చి మరలి సభలోనికి వచ్చిరి.
ఆమె విషయము ముగియుటకు చాల ఆలస్యమాయెను. కాని
పైగంబరులవారు ఆవృద్ధురాలు పోవునంతవఱకు నిలిచియే

మాటాడుచుండిరి. హాతిము కుమారుడగు అదీ పైగంబరుల వారికి నిజుపేదలందున్న వినయము చూచి యితడు లోకచ క్రవర్తిగాడు. నిజముగ దేవుని ప్రవక్తయేయని నమ్మి ఇస్లామ్ లో చేరెను.

—: నిత్య కృత్యము (సున్నత్) :—

హజ్రత్ పైగంబరులవారు ఒక యాచారము ప్రారం భించినచో దాని సమయము తప్పక పరిపాలనము ఆచరింతురు. ఎపుడో ఒకతూరి విధిలేక విడుతురు. అట్టి యాచారములనే "సున్నత్" అనుదురు. వారుచేయు ఆచార క్రమమును వారియం దున్న సుగుణములును వారికి సహజములు. ఎప్పుడును వీడనివి. కష్టకాలమందును సౌఖ్యకాలమందును మానవుని సుగుణముల తీరు ఒకేవిధముగ నుండుట గొప్ప వింత గదా! హజ్రత్ పైగంబరులవారి శీలము అట్టిదే. ఎట్టికాలము నందును వారిసు గుణములలోను వారి సత్ప్రవర్తనములో నెట్టి లోపములేక ఒకే తీరున నుండెను. దానికి వారిదివ్య చరిత్రమే సాక్షి.

—: అమానత్ :—

హజ్రత్ పైగంబరులవారి యందున్న "అమానత్" అను సుగుణము పుట్టుకతో వచ్చినదే! "అమానత్" అనగా ఇతరుల వస్తువులను బదర్మముగా తనయొద్ద ఉంచుకొనుట. ఆ సుగుణము పైగంబరులవారి యందు వారికి ప్రవక్తపదవి లభిం పక ముందే నెలకొని యుండెను. అందుచే వారికి "అమీన్" అమానత్ దారుడు అను బిరుదు ప్రజలు ఒసంగిరి. పైగంబ రులవారు ప్రవక్తయై ప్రచారము చేయునపుడు శత్రువులై నవా రును తమ వస్తువులను పైగంబరులవారి యొద్ద అమానతుగా

నుంచుచుండిరి. పైగంబరులవారు మక్కా-పురమువీడి మదీనా పురమునకుఁ బోవునపుడు వారియొద్దనున్న అమానత్ వస్తువులను ఒప్పగించుటకై హిజ్రత్ అలీగారిని నియమించిరి. ఆయమానతు వస్తువులు పైగంబరులవారిని వధించుటకై యత్నించి వారిగృహమును ముట్టడించియున్న శత్రువులవే. చూడుఁడు! పైగంబరులవారి గొప్పబుద్ధి! వధింపనున్న శత్రువుల వస్తువులను ఒప్పగించుచుండిరి.

—: సత్యము పలుకుట. :—

హిజ్రత్ పైగంబరులవారు సత్యమే పలుకుచుండిరి. ఎప్పుడును అబద్ధమాడలేదు. ఇస్లామ్‌కు శత్రువులైన ఖురైషులు పైగంబరులవారినిఁ గూర్చి బాల్యమునుండి యెఱిగినవారే ఆ విషయమున సాక్షులు. అబూజెహల్లు మొదలైన కఠినశత్రువులు పైగంబరులవారితో పగచేసిరి. కాని అబద్ధము పలుకువాఁడవు అని నిందింపలేదు. ఒకదినము అబూజెహలు "ఓముహమ్మద్! నిన్ను నేనుఅబద్ధవాది యని చెప్పలేను. కానినీవు బోధించుదానిని విశ్వసింపను" అనెను. ఒకదినము పైగంబరులవారు కొండపైన నెక్కి మతప్రచారము చేయుటకై ఖురైషులందఱిని పిలిచిరి. అందఱు వచ్చినపిదప "ఈకొండ వెనుకటి దిక్కునుండి శత్రుసైన్యము వచ్చుచున్నది అనినేను పలికినచో మీరునామాట నమ్ముదురా లేదా" అని పైగంబరులవారు ప్రశ్నించిరి. అపుడందఱును "నేము నమ్ముదుము ఎందుకన మిమ్ము బాల్యమునుండి యెఱుంగుదుము. మీరు అబద్ధమాడి యెఱుఁగరు. మీరు ఎల్లపుడును సత్యమే పలికినవారు" అని బదులు చెప్పిరి. ఆసభలో ననేక శత్రువులుండిరి. వారందఱు ఏకగ్రీవము

గా పైగంబరులవారు సత్యమాడువారు అనిసాక్ష్యమిచ్చిరి. అబూ సుఫ్యాను ఇస్లామ్‌లో చేరకమునుపు పైగంబరుల వారియొక్క గొప్ప శత్రువుగదా! అతఁడు హిర్కలు రాజుతో సంభాషించిన పుడు పైగంబరులవారు సత్యమే పలుకువారు అని సాక్ష్యమిచ్చె సుగదా! శత్రుసాక్ష్యమే గొప్పసాక్ష్యము. దానిగూర్చి ముందు వ్రాసియున్నాము. చూడు పుట 159.

—: అడినమాటనెఅవేర్చుట. :—

హుజ్‌రత్ పైగంబరులవారు ఆడినమాట తప్పలేదు. వారుగావించిన వాగ్దానమును నెఱవేర్చిరి. తామేనెఱవేర్చుట గాక శిష్యులకుఁగూడ దానిఁగూర్చి బోధించిరి. ప్రాణశత్రువులు కూడ పైగంపరులవారి వాగ్దానమందు నమ్మికగలిగి యుండిరి. ఎంత యిబ్బంది గలిగినను తాము చెప్పిన ప్రకారము చేయు దురు. పైగంబరులవారు మక్కానగరములో నున్నపుడు "అబ్దుల్లాఁబిక్ అబిల్ అమ్సా" అనునతఁడు ఒకదినమొక వ్యాపారము గావించి నేను తిరిగి వత్తును. అని పైగంబరులవారిని ఒకచోట నిలిపిపోయెను. పైగంబరులవారు " మీరు మరల వచ్చువఱకు నిచట ఎదురు చూచుచుందు" నని చెప్పిరి. అబ్దుల్లాఁ తన పనికిఁ బోయి పైగంబరులవారి విషయము మఱచెను. మూఁడు దినముల పిదప జ్ఞప్తికి వచ్చి పైగంబరులవారిని వీడినచోటున కు వచ్చెను. పైగంబరులవారు తమ మాట ప్రకారము మూఁడు దినములచట నే యుండి యెదురుచూచుచుండిరి. పైగంబరుల వారు అతనిచూచి "నేను మీకొఱకు మూఁడు దినముల నుండి యెదురు చూచుచున్నా" ననిమాత్రము చెప్పిరి. పైగంబరుల

వారాడిన మాటను నెఱవేర్చిరి అను విషయము వారి దివ్య చరిత్రము వలననే తేటతెల్లమగుచున్నది.

—: పవిత్రమైన నడవడిక. :—

గుజ్‌రత్ పైగంబరులవారు బాల్యమునుండియు పవిత్రమైన నడవడిక గలవారు. సహజముగ బాల్యమందు ఆటలు మొదలైనవాని జోలికి పోకుండిరి. ఒకటిరెండు తూర్లు పుక్కిటి కథలు వినుటకై రాత్రి పయనమైరి. కాని మార్గమందే పెండ్లి వేడుక చూచుటకై నిలిచి యుచటనే నిదుర పోయి సూర్యోదయమైన పిదప మేలు కాంచిరి. యౌవనమందును మహాపవిత్రమైన శీలము గలిగియుండిరి. దానిఁగూర్చి వారి దివ్యచరిత్రమును చూచినచాలును.

—: న్యాయము తీర్పుట. :—

గుజ్‌రత్ పైగంబరులవారు న్యాయము తీర్పులలో తమవారని పగవారని చూడక న్యాయమెట్లుండునో అట్లుతీర్పు చేయుచుండిరి. అందుచేతనే యూదు(యహూదీ)లు తమవ్యాజ్యెమును పైగంబరులవారి సన్నిధికి తెచ్చుచుండిరి. న్యాయము తీర్పులలో ధనికులు పేదలు అను భేదము లేకుండెను. ఒకదినము ఖురైషుల స్త్రీయొకతె దొంగతనము చేసెను. ఆమె దొంగతనము రుజువు ఆయెను. ఆమెను శిక్షనుండితప్పించుటకై పైగంబరులవారి ప్రియుఁడైన ఉసామాను సిఫారసు చేయుటకై యామె బంధువులు పంపిరి. అతని సిఫారసు విని పైగంబరులవారు కుపితులై "మీపూర్వికులు నిజు పేదల శిక్షించి భాగ్యవంతులను వదలుచుండిరి. అందుచే వారు నాశమైరి. ఒకవేళ నాకుమార్తె బీబీఫాతిమా దొంగిలించినచో నామె

నుకూడ శిక్షింతును. దేవుడు నిర్మించిన శిక్షలలో మీరు సిఫారసు చేయుదురా" అని పలికి యూదెమను శిక్షించుటకై సెలవిచ్చిరి. ఖైబరుయూదులు ఫైగంబరులవారితో సంధిచేసిన పిదప నచట ఖర్జూరపుతోటలలోని సంగోరు ముసల్మానులకు రావలసియుండెను. దానికొఱకు నొకదినముఅబ్దుల్లాబిన్ సహలును వారి పిన్నతండ్రి కుమారుడగు ముహయ్యెసా అనువారును ఖైబరునకు పోయిరి. అబ్దుల్లాగారు ఖైబరు వీధిలో పోవుచుండగ నెవరోవారిని వధించి యొకగుంతలో వేసిరి. ఆ విషయము ముహయ్యెసాగారు ఫైగంబరులవారికిఁదెలుపఁగా, 'యూదులు వధించినారా' అని ఫైగంబరులవారు ముహయ్యెసాగారిని ప్రశ్నించిరి. "నేను కన్నులార చూడలేదు. ఎవరు వధించినారో నాకుఁదెలియదు" అని ముహయ్యెసాగారు బదులు చెప్పిరి. అటులైన యూదులయొద్ద దానిఁగూర్చి ప్రమాణము తీసికొనుమా" అని ఫైగంబరులవారు పలికిరి. అపుడు "యూదులు అబద్ధముగా నూఱుమాట్లు ప్రమాణము చేయుదురు. వారినమ్మిక యేమి" అని ముహయ్యెసాగారు బదులు చెప్పఁగా ఫైగంబరులవారు నూఱు ఒంటెలను ఆహత్యకు ప్రతీకారముగ ముహయ్యెసాగారికి నొసంగిరి. కాని దాని విషయమై యూదులను మందలింపలేదు. ఖైబరులో యూదులు తప్ప నితరు లెవరును లేకుండిరి. అయినను వధించినపుడు చూచిన సాక్షిలేనందున నేరము యూదులపై మోపలేదు. ఒకదినము బనూసాలబా వంశమువారు మదీనా పురమునకు వచ్చియుండిరి. వారు ఫైగంబరులవారి సన్నిధిని చేరఁగా నచట నుండిన అన్సారులలో నొకరు లేచి "సాలబా కుటుంబములవారిలో నొకఁడు పూర్వము

మావంశమువారిలో నొకని వధించియున్నాడు. కావున ఇపుడు దానికి ప్రతీకారముగా వీరిలోనొకని వధింపుడు'' అని పైగంబరులవారితో విన్నవించెను. అదివిని పైగంబరులవారు ''తండ్రి గావించిన నేరమునకు పుత్రుని శిక్షించుట న్యాయముగాదు. అట్లుచేయరాదు'' అనిపలికిచ్చిరి. పైగంబరులవారు తమ విషయమునకూడ న్యాయముసేపాటించుచుండిరి. ఒకదినము పైగంబరులవారు పంపిన సైన్యమును పంచుచుండగా జనసమూహము వారిని చుట్టుకొని యుండెను. ఆసందడిలో ఒకడు పైగంబరులవారిపైబడెను. అతనిని తొలగించునప్పుడు చేతిలోనున్న బెత్తము అపని ముఖముపై తగిలెను తక్షణమే పైగంబరులవారు '' దానికి ప్రతీకారముగ నన్నుకొట్టుము'' అనిపలుతని తోపలికిరి. అప్పు డతడు ''అక్కఅలేదు. నాకది కోపకారణము కాలేదు. క్షమించితిని'' అని విన్నవించెను. పైగంబరులవారు తమ యవసానకాలమున ''నేను ఎవరికైన బాకియున్నచో లేక ఎవరినైన ప్రాణ మాన ధన నష్టము గలిగించియున్నచో వారందరు వచ్చి యిప్పుడే దానికి ప్రతీకారముగా నేదేని గైకొనవచ్చును అనిప్రకటించిరి. ఆప్రకటనవిని అందరు నిశ్శబ్దులైరి. ఒకడు మాత్రము కొన్ని దిరహాములు (పావులాలు) ఇయ్యవలసియున్నది అని అడుగగా అతనికి నొసంగిరి.

—: స్వార్థత్యాగము (ఈసార్) :—

హుజ్రత్ పైగంబరువారు తమకును తమబంధువులకును అక్కఅయున్నను మొట్టమొదట ఇతరులకు తమయొద్దనున్న దాని నొసంగుచుండిరి. ఒకదినమొకరు ఒకచుప్పటిని పైగంబరులవారికి కానుకగా నొసంగిరి. పైగంబరులవారుదాని

ధరించిరి. ఆసమయమున దానికంటె వేఱుదుప్పటి పైగంబరుల వారి యొద్ద లేకుండెను. అపుడొకడు దుప్పటిచూచి చాల బాగున్నది అని పలుకఁగా తక్షణమే పైగంబరులవారుదానిని దీసి యతనికి నొసంగిరి. అది చూచి శిష్యులు అతనితో ఏమి పైగంబరులవారి యొద్ద వేఱు దుప్పటిలేనివిషయ మెఱింగియు నీవట్లు చేసితివి. పైగంబరులవారు అడిగిన వారికి లేదు అని చెప్పరు అను విషయము నీకు తెలియునుగదా! అని చెప్పఁగా నతఁడు నేను ఆదుప్పటిని నా మరణానంతరము ఈశరీరమును దానిలో పెట్టుటకుఁ గాను అడిగి తీసికొంటిని అని బదులు చెప్పెను. ఒక దినము బీబీఫాతిమాగారు (పైగంబరులవారి కుమార్తె) తాము ఇంటిపనులు చేయుచు కష్టపడుచు ఒక బానిసను నియమింప వలెనని హజ్రత్ అలీగారి ద్వారా పైగంబరులవారికి విన్నవింపఁగా నిఱుపేదలైన శిష్యులకు సౌకర్యములు కలిగించు నంత వఱకు నీకియ్యఁబడదు. దాని కన్న మేలైనది, దైవనామ స్మరణము అని తమకుమార్తెకుఁ దెలిపిరి. మఱొకదినము బీబీఫాతిమాగారును హజ్రత్ జుబైరుగారి కుమార్తెలును పైగంబరులవారి సన్నిధికి వచ్చి యీతూరి యుద్ధములో చిక్కిన బానిసల నొసంగుఁడు అని విన్నవింపఁగా మీకు ముందుగానే బదరుయుద్ధములో వధింపఁబడినవారి బిడ్డలు దానిఁగూర్చి విన్నవించియున్నారు గావున మీకొసంగ వీలులేదు అని పలికిరి. ఒకదినము హజ్రత్ అలీగారు వచ్చి యొకవిషయమునుగూర్చి పైగంబరులవారితో విన్నవించిరి. నిఱుపేదలైన (సుప్పా) శిష్యులు ఆఁకటిబాధ పడుచుండఁగ మీకొసంగలేను అని బదులు పలికిరి. మురేఖ్ అను నతఁడు తన అవసానకాలమున ఖర్జూరపుతోటలు పైగంబరుల

వారికి (వసియ్యత్‌గా) నొసంగెను. పైగంబరులవారు ఆతోటల ఫలమును నిఱుపేదల కొఱకు దానము చేసిరి. ఒకదినము ఒకరు పెండ్లి చేసికొనిరి. కానివారికి విందుగావించుట కైశక్తి లేకుండెను. అది పైగంబరులవారికిఁ దెలిసి తమగృహములో నున్న పిండి బుట్టిని తీసికొని రమ్మని యతనితో చెప్పిపంపిరి. వారు పోయి బీబీఆయిషాగారి యొద్ద నుండి ఆపిండిని తీసికొనివచ్చిరి. పైగంబరులవారి గృహములో ఆపిండి తప్ప వేఱు ఆహార సామగ్రి లేకుండెను. ఎల్లప్పుడును పైగంబరులవారు పరుల సౌఖ్యములను పాటించుచు తమ కష్టములను లెక్కఁ జెట్టకుండిరి. అట్టిదే గదా స్వార్థత్యాగము.

—: ఆతిథ్యము. :—

పైగంబరులవారు ఎల్లప్పుడును ఆతిథ్యము సలుపువారు. అతిథి లేనిది వారు భుజించుట అరుదు. దూరదూర దేశముల నుండి వచ్చిన రాయబారులకు తామె స్వయముగ ఆతిథ్యము సలుపుచుండిరి. ఆతిథ్యము సలుపుటలో ముసల్మానులు కాఫర్లు అనుభేదము లేకుండెను. ప్రతిమతమువారికిని సమానముగా నాతిథ్యము సలుపుచుండిరి. ఒకదినము ఒక కాఫరు పైగంబరులవారి యింటికి అతిథిగావచ్చెను.అతనికి నాతిథ్యము సలుపుచు ఏడుమేఁకలపాలను వాఁడు తృప్తి చెందు వఱకు తాగనిచ్చిరి. ఒకదినము ఒక కాఫరు అతిథిగా వచ్చి చాలభుజించెను. పైగంబరులవారు ఆరాత్రి అతని కొఱకు తమ పడక నొసంగిరి. అతఁడు రాత్రి పరుండి పడకలోనే విరేచనము చేసి తెల్లవాఱక మునుపే లేచి పాఱిపోయెను. పైగంబరులవారు తమచేతులార ఆపడకను శుద్ధి చేయుచుండఁగా ఆ యతిపై తానుమఱచి పోయిన ఖడ్గమ్ము కొఱకు

పైగంబరులవారి గృహమునకు తిరిగి వచ్చెను. పైగంబరుల వారు అతని చూచి ఏమయ్యా మీరు చెప్పక వెళ్లిపోతిరి అని పలికిరి. ఆకాఫరు పైగంబరులవారి అతిథి మర్యాదలను తాను అశుద్ధిచేసిన పడకను తమ చేతులార వారు కడుగుటను చూచి తత్క్షణమే ఇస్లామ్‌లో చేరెను. ఒక్కొక్కపుడు పైగంబరుల వారు తమగృహములోనున్న యాహారము అతిథులకు పెట్టిభా మును తమగృహిణులును పస్తుండుదురు. తఱుచుగ నిఱుపేద లైన (సుఫ్ఫా) శిష్యులకు పైగంబరులవారు ఆతిథ్యము సలుపు దురు. పైగంబరుల వారు ఆతిథ్యము సలుపుటయే గాక తమ శిష్యులకు కూడ దానిగూర్చి బోధింతురు. పైగంబరులవారి శిష్యులుకూడ మహాభక్తితో అతిథి సత్కారములు సలుపుదురు.

—: బిచ్చమునందలి ఆనమ్మకము :—

పైగంబరులవారు మహాదాతలయ్యు భిక్షమెత్తుట వృత్తి గాఁజేసికొన్న వారి విషయమిట్లుపదేశించిరి. "కట్టెలు మోసి కొనితెచ్చి యమ్మి దానివలన జీవించి తన మానరక్షణము గా వించుకొనుట పరిజలను యాచించుటకన్న శ్రేష్ఠమైనది. క్రింద చెయ్యి (యాచించువానిది) కన్న పైచెయ్యి (ఇచ్చువానిది) మేలైనది." ఒకదినము పైగంబరులవారి సన్నిధికి ఒక అన్సారీ వచ్చి యాచించెను. అపుడు పైగంబరులవారు నీయొద్ద నేమైన నున్నదా అని ప్రశ్నింపఁగా నాయొద్ద పరుండు కంబళీ, మఱియు నొక గిన్నె యున్నది అని యతఁడు జవాబిచ్చెను. ఆ రెండు వస్తువులు తీసికొని రమ్ము అని పైగంబరులవారు సెలవిచ్చిరి. అతఁడు వస్తువులను తీసికొనిరాఁగా వానిని ఏలము వేసిరి. అం దురెండు దిరహాములు దాదాపు 8 అణాలు వచ్చెను. ఒక దిర

హాము నతని కిచ్చి "ఇంటిఖర్చులకుఁ గాను సరకులు గొని రెం రెండవ దినహాములో గొడ్డలికొని దానితో కట్టెలు కొట్టి తెచ్చి యమ్ముము. 15 దినముల తరువాత నాయొద్దకురమ్ము" అని పై గంబరులవారు అతని కుపదేశించి పంపిరి. అతఁడు పోయి కొం డలనుండి కట్టెలు తెచ్చియమ్మి 15 దినముల పిదప పైగంబరుల వారి యొద్దకురాఁగా అతనియొద్ద 10 దిరహాము లుండెను. వాని తో పస్త్రములు, ధాన్యము కొనెను. అది చూచి పైగంబరుల వారుఇది మేలాభిక్షమెత్తుట మేలా! భిక్షమెత్తుటచే పరలోకము నందు ముఖముపై కళ యుండక మచ్చలు పడును అని పైగం బరులవారుపదేశించిరి. పైగంబరులవారు "ప్రజలు భిక్షమమాని కష్టపడి సంపాదించి జీవయాత్ర గడపవలెను." అని పలువిధము లుగ పెక్కుసారులు బోధించిరి. కృషి సలిపి తృప్తి చెందియుండు టయేగొప్ప భాగ్యముగదా!

—: దానము ఒప్పమి :—

దానముగాను జకాతుగాను వచ్చిన వస్తువులను పైగంబ రులవారు అంగీకరింపరు. మఱి వాని భక్షింపరు. తమ గృహ స్థులకును, బిడ్డలకును, బంధువులకును అట్టివస్తువులు భక్షింప కుండుటకై చాల కట్టడ చేయుదురు. ఒకదినము పైగంబరుల వారి మనుమలగు హజ్రత్ హసనుగారు జకాతుగా వచ్చి యున్న ఖర్జూరములలో నొకఖర్జూరమును నోటిలో వేసికొనిరి. పైగంబరులవారు చూచి వారిని మందలించి యాఖర్జూరమును ఉమ్మివేయుటకై యాజ్ఞాపించిరి.

—: కానుకలు (తోఫా) :—

పైగంబరులవారి యొద్ద నెవరైన ఏదైన వస్తువుతెచ్చిన

దానిఁగూర్చి ముందు విచారింతురు. కానుక (లోఫ)గాతెచ్చి నచో నంగీకరింతురు. లేనిచో నితరులకు నొసంగుదురు. పైగంబరులవారి కొఱకు దూరదూరదేశముల నుండి రాజులు కానుకలు పంపుచుండిరి. వారిశిష్యులును, స్నేహితులును కానుకలు (లోఫా) పంపుచుండిరి. పైగంబరులవారు వాని నంగీకరించి వానికి ప్రతిఫలముగా తామ కూడబహుమానములుపంపుచుండిరి. పైగంబరులవారు "తహాద్దూ తహాబ్బూ" (ఒకరినొకరు బహుమానించి, ప్రేమను వృద్ధి చేసికొనుఁడు) అనిశిష్యులకుపదేశించిరి. దాని ననుసరించి ముసల్మాను లొకరికొకరు బహుమానము లంపుదురు.

—: ఉపకారము ఒప్పమి :—

హజ్రత్ పైగంబరులవారు ఒకరు తమకు చేయు ఉపకారమును సమ్మతింపరు. ఉచితముగా సేవస్తువును అంగీకరింపరు. హజ్రత్ అబూబకరు గారి కన్న నెక్కువ సేవించు శిష్యులెవరు గలరు' అట్టి వారే పైగంబరులవారు సుక్కానగరమును వీడి మదీనాపురమునకుఁ బోవునపుడు సవారికొఱకు నొకయొంటెను ఉచితముగా నొసంగుదు నని విన్నవించినను పైగంబరులవారు సమ్మతింపక దానిని వెలకు తీసికొనిరి. ఒకదినము హజ్రత్ పైగంబరులవారును హజ్రత్ ఉమరుగాను వారి కుమారులగు అబ్దుల్లాగారును పయనమై పోవుచుండిరి. అబ్దుల్లాగా రెక్కిన యొంటె పైగంబరులవారి యొంటెను మించి పోవుచుండెను. దాని నెంత ఆపినను అది ఆగలేదు. అది చూచి హజ్రత్ ఉమరుగారు తనకుమారుని గద్దింపఁగా అబ్దుల్లాగారు తమయొంటెను వెనుక జేయుటకై యత్నించుచుండిరి.

గాని యదిమించిపోవుచుండెను. అపుడుపైగంబరులవారుదానిని నాకు వెల కిండు అని హజ్రత్ ఉమరుగారితో పలికిరి. హజ్రత్ ఉమరుగారు నేను దాని వెల లేకుండనే మీకుచిత ముగా నొసంగుదును. అని విన్నవించిరి. కాని పైగంబరులవారు దానికి సమ్మతింపక తుదకు వెలకుఁ దీసికొని తిరిగిదానిని అబ్దుల్లాగారికి బహుమానముగా నొసంగిరి. అట్టి విషయము లనేక ములుగలవు. గ్రంథ విస్తరభీతిచే వదలుచున్నాము.

—: స్వయంకృషి :—

హజ్రత్ పైగంబరులవారి శిష్యులు భక్తిపూర్వకనుగా శుశ్రూష (సేవ) చేయుటకు సిద్ధమగుదురు. కాని పైగంబరుల వారు స్వయముగ పనిచేయుటకు సమ్మతించుచుందురు. తామే తమపనుల నెఱవేర్చుకొనుదురు. తామే తమ ఇంటిని ఊడ్చు కొందురు. తామే పాలు పితుకుదురు. తామే బజారునుండి కావ లసిన పదార్థములు తెచ్చికొనుదురు. చెప్పులు చినిగిన తామే వాని సరించుకొనుదురు. చర్మపుచేదను తామే కుట్టుకొను దురు. తామే ఒంటెలకు మేత వేయుదురు. తామే వానిని కట్టు దురు. రొట్టెపిండిని పిసికి మెత్తగాఁ జేయుటలో నింటివారికి తోడుపడుదురు.

—: పరులపనులకు తోడుపడుట :—

పైగంబరులవారు తమ ఇంటిపనులే కాక అక్కఱ గల వారి యింటి పనులును నెఱవేర్చుచుందురు. ఖుబ్బాబ్ బిన్ అర్తు అనువారిని పైగంబరులవారు యుద్ధమున్నపై పంపియుండిరి. వారి యింటిలో నితరులెవరును లేకుండిరి. వారి యింటి స్త్రీలుపాలు పితుకు కొనలేకుండిరి. అందుచే పైగంబరులవారు ప్రతిదినము

ఖుబాబుగారి గృహమునకు పోయి వారికి పాలుపిలికి యిచ్చుచుండిరి. ఒకప్పుడు అబిసీనియా నుండికొందఱు అతిథులు వచ్చియుండిరి. శిష్యులు వారి సేవగావించెదము అని ప్రవక్తలవారితో విన్నవించిరి. కాని ప్రవక్తలవారు దానికి సమ్మతింపక తామే యాయతిథులకు సేవచేసిరి. ప్రవక్తలవారికి కష్టము పెట్టిన సఖీఫువంశములవారి రాయబారులు ప్రవక్తలవారి సన్నిధికి వచ్చినప్పుడు ప్రవక్తలవారు స్వయముగ సఖీఫువారిని అతిథి సత్కారములతో సేవించిరి. బలహీనుల పనులను తామే చేయుదురు.

—: పట్టుదల :—

హజ్రత్ ప్రవక్తలవారి దివ్యజీవిత చరిత్రమంతయు వారియందున్న పట్టుదలను మనస్థైర్యమును వెల్లడించుచున్నవి. ప్రవక్తపదవి లభించిన పిదప 13 సంవత్సరములకు మక్కాపురములో శత్రుసమూహము మధ్యనుండి విరోధులు గావించిన హింసలను బాధలను సహించి తాము యత్నించిన యుద్యమమును వదలక సుస్థిరులై యుండగా తుదకు విరోధులే నిరాశులై లొంగిరిగాని ప్రవక్తలవారు తమయుద్యమము నుండి యొక అంగుళమైనను వెనుకంజ వేయలేదు. మక్కాఖురైషులు పన్నిన కుట్రలుచెల్లనందున ప్రవక్తలవారిని గొప్పగొప్పధనములు సంపదలు రాజ్యము స్త్రీలు మొదలైన విచ్చెదమని యాసలు చూపి పరిచారము మానుకొనుడు అని పెక్కువిధముల బోధించిరి. అట్టి సమయములో నెట్టివాడైనను యాశకు లొంగును గదా! కాని హజ్రత్ ప్రవక్తలవారు ఖురైషులు చేసిన బోధలను లెక్కచేయక తమ పరిచారము సాగించిరి. దానిగూర్చి ముందు వ్రా

సియున్నాను. యుద్ధభూములందు మహాశూరులును వెనుకంజ వేయఁగా పైగంబరులవారు అప్పుడు చూపిన స్థిరత్వము వారి మహిమను వెల్లడించుచున్నది. దానికి బదరు, బహుదు, హునైను యుద్ధములే సాక్షులు.

—: శౌర్యము :—

శౌర్యము ధైర్యము అను సుగుణములు మానవుని పరికాశింపఁజేయునవిగదా! అవి యనేక సుగుణములకు కారణమగును గదా! అట్టి సుగుణములు పైగంబరులవారి యందు సంపూర్ణముగ నుండెను. ఘోరయుద్ధము జరుగుచున్నపుడు మహాశూరులు ధైర్యము వీడునట్టి సమయములలోఁగూడ పైగంబరుల వారుయుద్ధభూమిని వీడిబకఅంగుళమైనను వెనుకంజవేసి యెఱుఁగరు హునైను యుద్ధమందు శత్రువులు వేయు బాణములను సహింపలేక యుద్ధవీరులు చెల్లాచెదరైపోయిరి. కానిహజ్రత్ పైగంబరులవారుమహాశౌర్యము చూపుచుశత్రువులనెదుర్కొని ఱొమ్మిచ్చి నిలిచిరి. శత్రుసైన్యమంతయు పైగంబరులవారినే గురిచేసి బాణముల వర్షము కురిపించుచుండినను పైగంబరుల వారు వెనుదీయక దిట్టలై యచ్చటనే నిలిచియుండిరి. మదీనాపురము నందొకరాత్రి శత్రుసైన్యము వచ్చినది యని వదంతి లేచెను. అందఱును శత్రువులను మార్కొనుటకై సిద్ధమైరి. కాని పైగంబరులవారు నిజమగుసంగతి తెలిసికొనుటకై ఒంటరిగానే జీనులేకుండ గుఱ్ఱము నెక్కి మదీనాపురము బయటికి పోయి సందేహ మన్నచోట్లన్నిటిని చూచి శత్రుభీతి లేదు అని ప్రజలకు ధైర్యము చెప్పి శాంతింపఁజేసిరి. అట్టి సమయములో నెట్టి శూరుఁడైన ఒంటరిగాఁ బోఁగలడా! అట్లు పోవు

టయందు పైగంబరులవారి మహాశౌర్యమును ధైర్యమును తేట తెల్లమగుచున్నది గదా!

—: క్షమ :—

హుజ్‌రత్ పైగంబరులవారు తమ కొఱకు నెవరికిని ప్రతీకారములు చేయలేదు. శత్రువులు కలిగించిన కష్టముల నోర్చిరి. వారు శత్రువులను శపింపక సన్మార్గమవలంబించునట్లు దీవించిరి. పైగంబరులవారు మక్కా-పురములో నున్నపుడు ప్రచారమునకై తాయెఫు పట్టణమునకు పోయి యుండగా నచటి వారు బోధను వినక చాలహింసించిరి గదా! అట్టి వారిని శపింపక పైగంబరులవారు కొన్ని సంవత్సరముల పిదప తాయెఫు పట్టణమును ముట్టడించినపుడు తాయెఫువారిని దీవించిరి. పిదప తాయెఫువారు స్వయముగా మదీనాపురమునకు వచ్చి ఇస్లామ్ స్వీకరించిరి. దానిఁ గూర్చి ముందే వ్రాసియున్నాము. మదీనాపుర ములో వంచకులును యూదులును పైగంబరులవారి విషయమై కావించుచున్న కుట్రలను సహించి వారిని క్షమించుచుండిరి. జైనుబిన్‌సన్ ఆ అసుయూదుని యొద్ద పైగంబరులవారు అప్పు తీసికొని యుండిరి. దాని కొఱకు గడువుండెను. అది పూర్తి కాక మునుపే అతఁడు వచ్చి తొందఱ పెట్టి పరుషములాడి పైగంబరులవారు ధరించియున్న దుప్పటిని లాగసాగెను. అచట హుజ్‌రత్ ఉమరుగా రుండిరి. వారు యూదుఁడు గావించిన యమర్యాదను చూచి సహింపలేక ఓరైవవికోధీ! నీవు హుజ్‌రత్ పైగంబరులవారితో అగౌరవముగా మాటలాడుచున్నావేమి! అనిగద్దించిరి. అదిచూచి పైగంబరులవారు చిఱునవ్వు నవ్వుచు ''ఓయి ఉమరు నీవు యూదుని నెమ్మదిగా నడుగుమ

నిచెప్పి వాని బాకి తీర్చు మనినాకు చెప్పవలసినది విడిచి యత
ని గద్దించుచున్నావేమి! అని పలుకుచు నతని బాకి తీర్చివేయు
ము. మఱియతని కెక్కువగా ఖర్జూరము లొసంగుము. అనిఉమ
రుగారితో పలికిరి. అప్పు తీసికొన్నపిదప యూదుడు పైగంబ
రులవారి ఓర్పును చూచి యాశ్చర్యపరవశుడై ఇస్లామ్‌లో
చేరెను. ఒక దినముపైగంబరులవారుపోవుచుండగ మార్గమందు
ఒకస్త్రీ గోరీయొద్ద కూర్చుండి యేడ్చుచుండెను. అది చూచి
పైగంబరులవారు ''ఎందుకు ఏడ్చుచున్నావు. ఓర్పుగలగియుం
డుము'' అని యూరడించిరి. కాని యామె పైగంబరులవారిని
గుర్తింపక ''పో పో నాపైపడిన యాపద నీకేమి తెలియును''
అని అమర్యాదగా మాటలాడెను. పైగంబరులవారు దానికి
బదులు చెప్పక వెడలిరి. అచటనున్నవారు ''వారెవరో నీకు
తెలియునా ? వారు హజరత్ ముహమ్మద్ రసూలువారు''అని
యామెతో చెప్పగా ఆమె లొందఆపాటుతో పరుగెత్తుచు
వచ్చి ''ఓ ప్రభూ ! నేను మిమ్ము గుర్తింపక యట్లు పలికితిని.
క్షమింపుడు'' అని విన్నవించెను. ''ఆపద పొందినపుడే సహిం
చుట మేలైనది'' అని పైగంబరులవారుపదేశించిరి. ఒకదినము
పైగంబరులవారి సన్నిధికి ఒక పల్లెటూరివాడువచ్చెను. అపుడు
పైగంబరులవారు మసీదులో నుండిరి. అతడు మసీదుయొక్క
మర్యాదలు తెలియక మసీదులోనే మూత్రము విసర్జించెను. అది
చూచి ప్రజలు వాని గద్దింపసాగిరి. అపుడు హజ్‌రత్ పైగం
బరులవారు వానిని వదలుడు. నీళ్ళు తెచ్చి దాని శుద్ధిచేయుడు
అని పలికి యా పల్లెటూరివానిని పిలిచి ''మసీదు ప్రార్థనచేయు
స్థలము. ఇచ్చట ఒంటికి కూర్చుండకూడదు అని తెలియజెప్పిరి.

ఒకదినము పైగంబరులవారు మసీదునుండి వచ్చుచుండిరి. ఒక పల్లెవారివాడు వచ్చి పైగంబరులవారు ధరించియున్న దుప్పటిని పట్టి లాగెను. దానిచే పైగంబరులవారి మెడ ఎఱ్ఱగానాయెను. పైగంబరులవారు తిరిగి చూడగా ఆపల్లెవారి వాడు నాయొంటెలపై ధాన్యము మోతలు పెట్టుము. నీయొద్దనున్న సొమ్ము నీదిగాదు. నీ యబ్బదిగాదు అని మోటుతనముగా పలికెను. అపుడు పైగంబరులవారు "నా మెడను నీవు బాధించితివి. దాని బదులిమ్ము. నీకు ధాన్యమిచ్చెదను అని బదులు చెప్పగా నతడు "దేవుని బట్టి నీకు బదులియ్యను అని పలుమారులు పలికెను. తుదకు పైగంబరులవారు వాని యొంటెలపై ధాన్యము యొక్కయు ఖర్జూరమయొక్కయు మోతలుపెట్టించి వాని నేమియు చెప్పక సాగనంపిరి. అట్టి విషయము లనేకములుగలవు. వానిని వ్రాసిన గ్రంథము పెరుగును.

శత్రువులపై శక్తి గలిగియు క్షమించుటయే గదా గొప్ప సుగుణము! ఆసుగుణము పైగంబరులవారి యందుసహజముగానుండెను. మక్కాఖురైషులు గావించిన హింసలకులెక్కయున్నదా! వారికన్న నెక్కుడు విరోధులెవరైన నున్నారా! అట్టివారిని హిజ్రత్ పైగంబరులవారు మక్కాపురమును జయించినపిదప శిక్షింపక క్షమించి వదలిపెట్టిరి.

వహ్షీ అనునతడు పైగంబరులవారి పినతండ్రియగు హిజ్రత్ హంజాను వధించియుండెను. అందుచే నతడు మక్కా విజయమైన సమయమున తాయెఫునకు పాఱిపోయెను. తాయెఫువారుకూడ ఇస్లామ్‌లోచేరినపిదప వహ్షీ తాయెఫులోనుండలేక పైగంబరులవారు రాయబారులను గౌరవింతురు అను

విషయమెఱిగి తాయెఫ్‌సుండివచ్చిన రాయబారులతో చేరి పైగంబరులవారి సన్నిధికి వచ్చి ఇస్లామ్ స్వీకరించెను. పైగంబరులవారు వహ్షీని శిక్షింపక క్షమించి "నిన్నుచూచిన నాపినతండ్రిగారు జ్ఞప్తికివత్తురు. కావున నీవునాకంటఁ బడకుండుము." అని వహ్షీతోఁ జెప్పిరి. అబూసుఫ్యాను భార్యయగు "హిందు" పైగంబరులవారి పినతండ్రిగారి అమ్మును చీల్చి గుండెకాయనమిలియుండెను. అట్టియామె మక్కాపుర విజయుమైన పిదప స్త్రీలతో కలిసి పైగంబరులవారి సన్నిధికి వచ్చినపుడామెను వారు గుర్తించిరి. కాని యామెగావించిన క్రూర కృత్యమును జ్ఞప్తికిఁ గూడ దెచ్చుకొనలేదు. ఆమె పైగంబరులవారి కనికరమును చూచి తన వైరము విడిచి పైగంబరులవారి యందు మహా భక్తిగలదియాయెను.

అబూజెహలు కన్న నెక్కుడు విరోధి ఎవఁడుగలఁడు? అతని కుమారుఁడగు ఇక్రిమా తనతండ్రి వలె పైగంబరులవారి విరోధిగారుండి మక్కాపురము జయింపఁబడిన పిదప మక్కావిడిచి యమను దేశమునకు పాఱిపోయెను. ఇక్రిమాయొక్క భార్య ఇస్లామ్‌లో చేరియుండెను. ఆమె యమను దేశమునకుఁబోయి తన భర్తకుధైర్యము చెప్పి యతనిని ఇస్లామ్‌లోఁ జేర్చి పైగంబరులవారి సన్నిధిని తీసికొని వచ్చెను. ఇక్రిమా వచ్చుటచూచి పైగంబరులవారు మహాసంతోషములో లేచి యతని కెదురుగా పోయి "నీకు శుభము గలుగుఁగాక" అని దీవించిరి. సఫ్‌వాను బిన్ ఉమయ్యా అనునతఁడు ఖురైషుకాఫిర్లకు నాయకుఁడు. ఇస్లామ్‌నకు గొప్ప విరోధి. మక్కావిజయుమైన పిదప తానుగావించియున్న చెడుగుల వలని భీతిచే అతఁడు

జిద్దాదేవునకు పాఱిపోయెను. ఉమైరుబిన్ వహబుఅనువాడు పైగంబరులవారి సన్నిధికివచ్చి సఫ్వాను భయపడి పాఱిపోయినాడు. మీరు అతనికి అభయము నొసంగవలెను". "అనివిన్న వింపఁగా పైగంబరులవారు అభయమొసంగితిని" అనిపలికిరి. ఉమైరు "అభయ చిహ్నముగా నేదైన ఒసంగవలెను". అని విన్నవింపఁగా పైగంబరులవారు తమతలపాగను నొసఁగిరి. ఉమైరుగారు జిద్దాదేవునకుఁ బోయి సఫ్వానును పిలిచికొనిపై గంబరులవారి సన్నిధికి వచ్చిరి. సఫ్వాను "మీరునాకు రెండు నెలల గడువు నొసంగవలెను." అని పైగంబరులవారితో విన్న వింపఁగా "రెండునెలలుగాదు నాలుగు నెలలొసంగుచున్నాను. అని పైగంబరులవారు ఉపదేశించిరి. దాని పిదప సఫ్వాను స్వయముగానే ఇస్లామ్ స్వీరించెను. చూడుఁడు పైగంబరుల వారు లోఁబడిన శత్రువులను గూడ ఇస్లామ్ లోఁ చేరుటకై బల వంతపెట్టక స్వేచ్ఛగా వదలిరి. సఫ్వాను ఎట్టి బలవంతము లేకనే స్వయముగా నాలోచించి ఇస్లామ్‌లో చేరెను. ఇస్లామ్‌లో చేరిన వారందఱు స్వయముగానే చేరిరి. కానిబలవంతముచేగాదు. పైగంబరులవారి కుమార్తె బీబీజైనబుగారు మక్కానగరము నుండి మదీనాపురమునకు పయనమైరి. అప్పుడామె గర్భముతో నుండెను. వచ్చుచుండగా కాఫర్లు అడ్డగించిరి. వారిలో హబా రుబిన్ అస్వదు అనుతఁడు బీబీజైనబు గారిని ఒంటెనుండి పడఁగొట్టెను. ఆబాధచే గర్భస్రావ మాయెను. ఆగర్భ స్రావముచే ఆమెకొన్ని సంవత్సరములవఱకు వ్యాధిగ్రస్తురాలై మృతినొందెను. పైగంబరులవారు మక్కాపురమును జయించిన పిదప హబారు తాను కావించియున్న క్రూరకృత్యముచే భీతిల్లి

''ఈరాను దేశమునకు పాఱిపోవలెనని యుద్దేశించెను. కాని పైగంబరులవారి క్షమాభావము నెఱిఁగి పైగంబరులవారి సన్నిధికి వచ్చి ''ఓమహానుభావా! నేనుఈరాను దేశమునకు పాఱి పోవలెనని తలఁచితిని. కానిమీకినికరమును జ్ఞప్తికిఁదెచ్చుకొని మీరు క్షమింతురని వచ్చినాను. నేను మూఢత్వములో గావించిన క్రూరకృత్యము నొప్పుకొనుచున్నాను. ఇస్లామ్ స్వీకరించుటకై వచ్చియున్నాను అని విన్నవించెను. అప్పుడు పైగంబరులవారు అతని క్షమించిరి. అబూసుఫ్యాను మక్కావిజయమునకు పూర్వము గావించిన ఇస్లామ్ విరోధములు లెక్కలేనివి. కాని అతఁడు మక్కావిజయమునకు ముందే ముసల్మానుల సైనికుల చేత చిక్కినప్పుడు పైగంబరులవారు అతని శిక్షింపక క్షమించిరి గదా! దానిఁగూర్చి వ్రాసియున్నాము. అరబ్బుల కుటుంబములు ఒకటి తరువాత నొకటి ఇస్లామ్‌లో చేరుచుండెను. కానిబనూ హనీఫావంశము చాలకాలమువఱకు ఇస్లామ్‌తో విరోధించుచుండెను. ముసైలమాకజ్జాబు (నేను దేవుని ప్రవక్తయని పలికినవాఁడు. వాఁడు హజ్‌రత్ అబూబకరుగారి ఖిలాఫతు కాలములో ముసల్మానులతో యుద్ధమాడి యోడిపోయి వధింపఁబడెను.) అనునట్టిదుష్టుఁడుఆవంశమువాఁడే. సమామాఁబిన్‌ఆసాల్ అనుతఁడు ఆవంశపునాయకులలోనొకండు. అతఁడు నైవిధిగా ముసల్మానులచేతఁ బట్టువడెను. ముసల్మానులు వానిని మదీనా పురమునకుఁ దీసికొనివచ్చిరి. పైగంబరులవారు అతనిని మసీదు యొక్క స్తంభమునందు బంధించుటకు నాజ్ఞాపించిరి. అతనిని బంధించినపిదప పైగంబరులవారు మసీదునకుఁ బోయి ''ఏమి చెప్పుదువు'' అని సమామాను అడుగఁగా ''మీరు నన్ను వధిం

చినచో అదిన్యాయమే. ఎందుకన నేనుహత్యగావించినవాఁడను. లేక క్షమించినచో మేలుచేసినవారగుదురు. లేక హత్యాపరాధ ముగ ధనము కావలెనన్న ధనమునొసంగుదును" అని బదులు చెప్పెను. అదివిని పైగంబరులవారు ఊరకుండిరి. రెండవ దినము కూడ నట్లే పైగంబరులవారు సంభాషించిరి. సమామా అట్లే జవాబిచ్చెను. మూఁడవ దినము కూడ నట్లేసంభాషణజరిగెను. అపుడు పైగంబరులవారు సమామా బంధనములు విప్పి వదలిపెట్టుటకు నాజ్ఞాపించిరి. సమామా పైగంబరులవారు గావించిన విడుదలను చూచి చాల ఆశ్చర్యపడి మహాభక్తితో పోయి స్నానము చేసివచ్చి ఇస్లామ్‌లోచేరి "ఓమహానుభావా ఇంత కుముందు మీకన్న నెవఁడును ఎక్కువ అప్రియుఁడు లేకుండెను. ఇపుడు మీకన్న నెవఁడును ఎక్కువ ప్రియుందులేఁడు. పూర్వము మీ మతము చాల అనహ్యముగా నుండెను. ఇపుడు దానికన్న ప్రియమైనది కానను. పూర్వము మీ పురము కన్న అనిష్టమైనది ఏ పురమును లేకుండెను. ఇపుడు మీపురము కన్న ఇష్టమైనదివేఱుపురములేదు "అని భక్తిపూర్వకముగ విన్న వించెను. చూచితిరా ఇస్లామ్‌లోఁజేరుటకై యెట్టి బలవంతము చేయఁబడలేదు. అతఁడే పైగంబరులవారి మహిమచూచి స్వయముగ మతములోప్రవేశించెను. హజ్‌రత్ పైగంబరులవారు మక్కాపురములో నున్నపుడు మూఁడు సంవత్సరములవఱకు ఖురైషులు సంఘబహిష్కారముచేసి అన్నపానాదుల విషయమున పెట్టినకష్టములను గూర్చి వ్రాసియున్నాము. ఆఁకలిచే పైగంబరులవారి బంధువులు బిడ్డలుపడ్చుచుండఁగ ఖురైషులువిని నవ్వుచుండిరిగదా! సమామాబిన్ ఆసాల్ ఇస్లామ్‌లో చేరిన పిదప

మక్కా-పురమునకుఁ బోయెను. అది చూచి ఖురైషులు సమా మాను నిందించిరి. సమామాకోపముతో ''మీకుఁయమాయాపుర మునుండివచ్చు ధాన్యమును అడ్డగించెదను. పైగంబరులవారి సెలవు లేనిది ఒక గింజయైన మీపురమునకు రాదు.'' అని శప థముచేసి తనదేశమునకుపోయి అటులే చేసెను. దానిచే మక్కా-వారికి కఱవు గలిగెను. మక్కా-వారుదానిఁగూర్చి పైగంబరు లవారిసన్నిధిని విన్నపముచేసిరి. ఆవిషయము పైగంబరులవారికిఁ దెలిసి కనికరించి ఖురైషులు తమ విషయము గావించియున్న కట్టడను జ్ఞప్తికి తెచ్చుకొనక సమామాను అట్లు చేయవలదు. మామూలు ప్రకారము ధాన్యము పంపవలెను అని యుత్తరువు పంపిరి. దానిపిదప సమామా తాను చేసియున్న కట్టడ వదలి యథాప్రకారము ధాన్యను పంపసాగెను.

—: ప్రాణ శత్రువులను క్షమించుట :—

వధింప వచ్చిన శత్రువులను క్షమించుట పైగంబరులవారి మహిమయే. లేకుంటో ప్రాణముపోయుటకై వచ్చిన శత్రువును ఎవరు మన్నింతురు! ఉమైరుబిన్ వహబు, రహస్యముగా పైగం బరులవారిని వధించెదను అని సఫ్వానుబిన్ ఉమయ్యాతో శప థముచేసి మదీనాపురమునకు వచ్చెను. ఉమైరును ముసల్మానులు చూచి యనుమానించి వానిని పట్టి పైగంబరులవారి సన్నిధికి తీసికొనివచ్చిరి. పైగంబరులవారు వానితో సంభాషించి యు తఁడు సఫ్వానుతో కావించివచ్చిన శపథమును తెలిపిరి. అతఁ డు విని పరవశుఁడై ఇస్లామ్‌లో చేరెను. చూచితిరా పైగంబ రులవారు తమ ప్రాణశత్రువు నైన్ను మన్నించిరి! (చూడు పు ట 106). పైగంబరులవారు ప్రయాణములో నున్నపుడు, రెండు

తూర్లు శత్రువులు పైగంబరులవారు పరుండియుండినపుడు వధించుటకై సిద్ధమైరి. వారు ఆసమయమున మేలుకాంచిరి. శత్రువులు పైగంబరులవారిని వధింపలేక నిశ్చేష్టులైరి. అపుడు పైగంబరులవారు వారిని శక్తిగలిగియు శిక్షింపక క్షమించిరి. దానిఁ గూర్చి వ్రాసియున్నాము. (చూడు పుట 146). హుదైబియా సంధి జరిగిన సమయమున 80 మంది ఖురైషులవీరులు మఱుఁగుగా పైగంబరులవారిని వధించుటకైవచ్చిరి. దైవవిధిగావారు పట్టువడిరి. కాని పైగంబరులవారు ఆ 80 మందిని శిక్షింపక క్షమించి వదలిపెట్టిరి. ఒకడు ఒకదినము పైగంబరులవారిని వధించుటకై యత్నించెను. దైవవిధిగా వాఁడు పట్టువడెను. పైగంబరులవానిని చూచి భీతిచే వణఁకసాగెను. 'భయపడకుము నీవు నన్ను వధింపలేవు. దేవుఁడు నాకు రక్షకుఁడు" అని యుపదేశించి వాని శిక్షింపక వదలి పెట్టిరి. అట్లు వానిపై శక్తిగలిగియు మతములో చేరుము అని ముసల్మానులు వానినిబలవంతము పెట్టలేదు. ఖైబరులోనున్న ఒకయూదురాలు పైగంబరులవారికి విందుచేసి భోజనములో విషము పెట్టెను. పైగంబరులవారు భుజించి యందు విషము కలిపి యున్నారని లెస్సి ఆయూదురాలిని దానిఁగూర్చి యడిగిరి. ఆమె తాను చేసియున్న నేరమును ఒప్పుకొనెను. పైగంబరులవారు ఆమెను శిక్షింపక వదలిపెట్టిరి. కాని పైగంబరులవారి శిష్యులలో నొకరు ఆవిషముచే మృతినొందిరి. ఆహత్యకు బదులుగా నామె వధింపఁబడెను.

—: శత్రువులను దీవించుట :—

శత్రువులను శపించుట మానవులకు సహజమే గదా! కాని దయాస్వరూపులైన పైగంబరులవారు తను

శత్రువులను శపింపక దీవించిరి. మక్కా-ఖురైషులు కావించిన హింసలకు హద్దున్నదా! వారు ముస్లాములకు చేసిన కష్టములు మితము లేనివి గదా! అట్టి ఖురైషులు కఱవుచే పీడింపఁబడిచచ్చి నజంతువులను ఎముకలను తినుకాలమువచ్చెను. మక్కా-పురము లో కఱవుచే సహింపరాని ఆకటిబాధలు ప్రజలకుకలుగసాగెను. అదిచూచి ఖురైషులు అబూసుఫ్యానును పైగంబరులవారి సన్నిధికి పంపిరి. అతఁడు పైగంబరులవారి సన్నిధికి వచ్చి "ఓముహమ్మద్! మక్కా-పురనివాసులు కఱవుచే నశించుచున్నారు. కఱవు లొలఁగునట్లు దేవునిప్రార్థింపుము అని విన్నవింపఁగానే పైగంబరులవారు తనుదివ్యహస్తముల నెత్తి మక్కా-పుర నివాసులకొఱకు దేవునినిప్రార్థించిరి. వారిప్రార్థనచే దేవుఁడు ఆకఱవుబాధను లొలఁగించెను.

ఒకపుడు యుద్ధములో శత్రువులు పైగంబరులవారిపైఁ బడి యనేకగాయములు కావించి పల్లునువిఱుగఁగొట్టిరి గదా! అట్లు విరోధముగావించిన శత్రుసైన్యమును శపింపక పైగంబరులవారు "ఓదేవా! వారినిక్షమించి సన్మార్గయుక్తులనుగాచేయుము. వారు తెలివిలేనివారుగానున్నారు" అని ప్రార్థించిరి. పైగంబరులవారు మక్కాలో నున్నపుడు ప్రచారమునకై తాయెఫునకు పోయినపుడు తాయెఫు పురమువారు పైగంబరులవారి కనేక బాధలు కలిగించిరి. బోధ వినక పైగంబరులవారిపైరాళ్లురువ్విరి. దానిచే వారి దేహమంతయు గాయములై నెత్తురుకాఁజాలసాగెను. అట్టి సమయమున దేవదూతవచ్చి ఓరసూలుల్లాహ్! మీరు పిలిచినచో కొండనెత్తి తాయెఫు పట్టణమువారిపై వేసి నాశము చేయుదును" అని విన్నవింపఁగా "వలదు వలదు

బహుశః వీరి సంతానమువారు ఇస్లామ్‌లో చేరుదురేమో" అని పైగంబరులవారు పలికిరి. పైగంబరులవారు తాయెఫ్‌పురమును ముట్టడించి నపుడు శత్రువులు బాణములువేయునపుడు వారిని శపింపక "ఓదేవా! సఖీఫు (తాయెఫ్)వారిని సన్మార్గము నను సరించునట్లు చేయుము. వారు మదీనా పురమునకు వచ్చునట్లు చేయుము" అని ప్రార్థించిరి. ఆసమయమున తాయెఫ్ పురము జయింపబడలేదు. పైగంబరులవారు మరలి మదీనాపురమునకు వచ్చిరి. దానిపిదప తాయెఫ్‌వారే స్వయముగ ఇస్లామ్‌లో చేరుటకై తమరాయబారము నంపి ఇస్లామ్‌లోచేరిరి. దానిం గూర్చి ముందువ్రాసియున్నాను. (చూడుపుట 189.)? దౌసువంశ మువారు యమనుదేశములో నుండుచుండిరి. వారి సర్దారుడగు తుఫైలు ఇస్లామ్‌లోచేరి తమవంశమువారిని ఇస్లామ్‌లోచేరుటకై బోధించెను. కాని వారు చేరలేదు. తుఫైలు పైగంబరుల వారి సన్నిధికివచ్చి తమవంశమువారి విషయము దెలిపి దౌసు వంశమువారిని శపించుటకై పైగంబరులవారితో విన్నవించెను. కానిపైగంబరులవారు దౌసువంశమువారినిశపించుటకుబదులుగ "ఓదేవా! దౌసువంశమువారికి సన్మార్గముచూపుము. వారుఇస్లా మ్‌లో చేరునట్లుచేయుము. వారిని ఇచ్చటికి రప్పింపుము" అని ప్రార్థించిరి. పైగంబరులవారు ప్రార్థించినట్లే దౌసువంశము వారు ఇస్లామ్‌లో చేరి తమరాయబారము పైగంబరులవారి సన్నిధికి పంపిరి.

—: సౌకర్యము. :—

హజ్‌రత్ పైగంబరులవారు ప్రజలను ధర్మాచరణము నందు లొందఁజెట్టిరి. వారిసౌకర్యములను పాటింతురు. ఇబ్బం

దులను తొలగించుకు. హజ్రత్ ముఆజుగారు పైగంబరుల వారి శిష్యులలో ముఖ్యులు. వారు ఒకపిడి మసీదులో నమాజు చేయుచుండిరి. నమాజులో పెద్దపెద్దసూరాలను పఠించుచుండిరి. ఆవిషయము పైగంబరులవారికిఁ దెలిసి చిన్నచిన్న సూరాలు చదువుఁడు! ప్రజలసౌకర్యములను చూడుఁడు. నమాజుచేయు వారిలో వృద్ధులు (బలహీనులు) అక్కడగలవారు నుండుదురు. కావున ప్రజల సౌకర్యములను చూడవలెను అని ముఆజుగారిని ముసల్మానులను హెచ్చరించిరి. అట్టివిషయములు పెక్కుగలవు. గ్రంథవిస్తరభీతిచే వదలుచున్నాను.

—: వైరాగ్యమునుండి యసమ్మతము :—

గృహస్థధర్మములను వీడి కొందఱు తమదేహసౌఖ్యములు విడనాడుటకు యత్నించుచుండిరి. అట్టివారిని పైగంబరులవారు అడ్డగించుచు శక్తిగలిగినవారు వివాహమాడవలెను. శక్తిలేనివారు ఉపవాసముండవచ్చును అని బోధించుచుండిరి. కొందఱు ముసల్మానులు పూర్తినెలలు ఉపవాసముండుచుండిరి. అందుచే బలహీను లగుచుండిరి. అది చూచి పైగంబరులవారు నెలనెలలో కొన్నిదినములుఉపవసించిన చాలును. సంవత్సరము పొడుగు నుపవసించి శరీరమును బాధించుట యుక్తముకాదు. అట్టివైరాగ్యము ఉచితముకాదు. సంసారసౌఖ్యము లనుభవించుచు దైవభక్తియుసలుపవలెను. లారుహ్బానియతఫిల్ ఇస్లామ్! ఇస్లామ్‌మతములో వైరాగ్యము అనునది ధర్మకాదు అని పైగంబరులవారుపదేశించిరి. కొందఱు శిష్యులు పైగంబరుల వారి ధర్మపత్నుల సన్నిధికివచ్చి పైగంబరులవారి యాచారములనుగూర్చి ప్రశ్నించిరి. పైగంబరులవారు రాత్రింబవళ్లుసలుపు

నాచారములువిని వైగంబరులవారికిని మనకు నేమిసరిసమానము? వారిని దేవుడు క్షమించియున్నాడు అనిపలికివారిలో నొకరు నేను రాత్రియంతయు నమాజు సలుపుదును. మఱొకరు నేను సంవత్సరము పొడుగునఉపవాసముండుదును. మఱొకరు నేను పెండ్లిచేసికొనను అని చెప్పికొనిరి. వారి మాటలు వైగంబరుల వాకువిని ''నేను మీకన్న నెక్కుడు దేవుని యందు భయభక్తి గలిగియు ఉపవాసము లుండుచున్నాను. ఉపవాసములు వదలు చున్నాను. నమాజు చేయుచున్నాను. మరి పరుండుచున్నాను. వివాహమాడుచున్నాను. ఎవరు నాపద్ధతిని విడనాడుదురో వారు నావారు కారు'' అని వారికి బుద్ధి చెప్పిరి.

—: లోపముల నెంచుటను ముఖస్తుతిని ఒప్పమి :—

ముఖస్తుతి వాస్తవముగా నున్నను వైగంబరులవారు దానిని సమ్మతింపరు. అటులే లోపముల నెంచుటను కూడసమ్మతింపరు. వైగంబరులవారి సన్నిధిని ఒకడు ఒకని చాల పొగడెను. పొగడబడిన నతడును అచ్చటనుండెను. అదివిని మీరు మీసోదరుని గొంతు కోసితిరి గదా! అని పలుమారు పలికిరి. ఎందుకన ముఖస్తుతి చేయుటవలన అహంకారము గలుగును. దాని వలన చాలనష్టము గలుగును.

—: సాధారణత్వము :—

హుజ్రత్ వైగంబరువారు భోజనమందును దుస్తులందును సాధారణత్వము వహించియుండిరి. ఎట్టి డంబమును సమ్మతింపరు. సాధారణమైన దుస్తులు ధరింతురు. సామాన్యమైన భోజనము భుజింతురు. సింగారమును ఇష్టపడరు. ప్రతి విషయములో సాధారణముగా నుండుటకు సమ్మతింతురు.

—: సమానత్వము :—

పైగంబరులవారు నిజుపేదలు, భాగ్యవంతులు, పెద్ద వారు, చిన్నవారు, యజమానులు, బానిసలు, మొదలైనవారి యందు సమాన దృష్టిగలిగి యుండిరి. వారియొద్ద హెచ్చు తగ్గులు లేకుండెను. పైగంబరులవారి సభలో నేదైన వస్తువు పంచఁబడినను కుడి ప్రక్క నుండి పంచఁబడును. చిన్న పెద్ద మొదలైన భేదములు లేకుండ సమానముగ వరుసగ పంచఁ బడును. ఒకదినము పైగంబరులవారి సభలో శిష్యులు సమా వేశమై యుండిరి. అప్పుడు అబ్దుల్లాబిన్ అబ్బాసుగారు పైగంబ రులవారి కుడి ప్రక్కన కూర్చుండియుండిరి. వారు పిన్నవయ స్సులో నుండిరి. పెద్దపెద్ద వయస్సుగల శిష్యులు ఎడమ ప్రక్కన కూర్చుండియుండిరి. ఆసమయమున ఒకరు పైగంబరులవారి కొఱకు పాలు తెచ్చిరి. పైగంబరులవారు త్రాగి "ఓయి అబ్దు ల్లాఁ మీరు సెలవిచ్చినచో ఎడమప్రక్క నున్నవారికి ముందు ఇచ్చెదను" అని పైగంబరులవారడిగిరి. అందుకు సతఁడు "అట్లు వలదు. మీ ప్రసాదము పొందుటకు ముందునాకు, హక్కున్నది నేను నాహక్కును విడువను" అని విన్నవించెను. అప్పుడు సభా పద్ధతి ననుసరించి అబ్దుల్లాబిన్ అబ్బాసుగారికి పాలునొసంగిరి ఏదైన యిస్లామ్ పని పడినపుడు శిష్యులతోఁగూడి పైగంబ రులవారు కూడ పని చేయుచుండిరి. పైగంబరులవారు మదీనా పురమునకు వచ్చినప్పుడు మసీదు కట్టవలసివచ్చెను. వారును శిష్యు లతో పాటుగ మసీదుకట్టుటలో పాలు పుచ్చుకొని యిటికెలు నెత్తుకొని వచ్చుచుండిరి. శిష్యులు భక్తిపూర్వకముగా మీర పనిచేయవలదు. మేమే చేసికొనుదుమని విన్నవించినను పైగం

రులవారు అందఱితో పాటు పనిచేయుచుండిరి. ఖన్దకు (అగడ్త) యుద్ధసమయములో మదీనాపురమునకు చుట్టు అగడ్త త్రవ్వు నపుడు పైగంబరులవారు శిష్యులతో కలిసి పనిచేయుచుండిరి. శరీరమంతయు మట్టితో నిండిపోవుచుండెను.

ఒక ప్రయాణములో అన్నము వండుటకు నందఱు శిష్యులుచేరి యొక్కొక్క పనిచేయసాగిరి. పైగంబరులవారును పొలమునుండి కట్టెలు తెచ్చుటకై పూనిరి. శిష్యులందఱు భక్తిపూర్వకముగా అపని గూడ మేమే చేసికొనెదము. మీరు కష్టపడనక్కఱలేదు అని విన్నవింపఁగా పైగంబరులవారు మీరు చెప్పినది వాస్తవము. అయినను నేనుకూడ మీతో కలిసి పనిచేసెదను. మీకోనేను ప్రత్యేకముగ నుండుటకై సమ్మతింపను. ఎవ్వఁడు తనవారిలో గొప్పగానుండవలెనని తలఁచునో వానిని దేవుఁడు ద్వేషింపఁడు అని యుపదేశించి కట్టెలు తెచ్చుటకై పోయిరి. బదరు యుద్ధములో నవారి కొఱకు ఒంటెలు చాలతక్కువగా నుండెను. అందుచే ముగ్గురి మధ్యఁబకయొంటె నవారి కొఱకు నేర్పడెను. వారు వరుసగ వంతుప్రకారము ఒంటె నెక్కి ప్రయాణము సాగించుచుండిరి. పైగంపరులవారు నందఱితో పాటు కలిసి వంతుప్రకారము ఒంటె నెక్కుచుండిరి. పైగంబరులవారి తోనున్న యిద్దఱు తమ తమ వంతులను పైగంబరులవారికి నొసఁగుదుము అని విన్నవించినను దానికి సమ్మతింపక పైగంబరులవారు తమ వంతుప్రకారము ఒంటె నెక్కి మిగిలిన సమయమున నడచుచుండిరి. చూడుఁడు పైగంబరులవారి యందున్న సమానభావము. —: ఆశీర్వచన :—

హజ్రత్ పైగంబరులవారి యందు అహంకారమునను

నది లేకుండెను. అడకువన వారిసహజ సుగుణము. వారి దివ్యచరిత్రమే దానికి సాక్షి. షైగంబరులవారు నిఱుపేదలతో కలిసి మెలసికూర్చుందురు. ఎవరైనషైగంబరులవారిని ఓమహాప్రభూ! అని సంబోధించిన వాని సమ్మతింపక దేవుడు సర్వాధికారియైన ప్రభువు అని పలుకుదురు. మక్కా-పురమును జయించి దానిలో ప్రవేశించు నపుడు మహా వినయముతో తలను వంచుకొనిరి. అట్టి విజయ సమయములలోనే గదా మానవుడు అహంకారము పూనును. నిఱుపేదలైన వారితో నిలిచి చాలకాలము మాటలాడుదురు. అట్టి విషయములు ముందు వ్రాసినాము.

—: లజ్జ :—

హజ్రత్ షైగంబరులవారి యందు లజ్జ కన్యలందుండు లజ్జ కన్న హెచ్చుగానుండెను. అది వారియందు సహజముగ బాల్యమునుండి యుండెను. అందుచేవారు దుర్భాషలాడి యెఱుగరు బజారులలో నుండి పోవునపుడు తలవంచుకొని పోవుదురు. పూర్వము అరేబియాలోను ఇతర దేశములోను ప్రజలు దిగంబరులై స్నానముచేయుఆచారముండెను. లజ్జఅనునది లేలియదు. ప్రజలు మల మూత్ర విసర్జనమునకై మైదానములలోకిని పోయి లజ్జలేక ఒకరి కొకరు ఎదురుగా కూర్చుండి మాట్లాడుచుందురు. అట్టి లజ్జలేని యాచారములను షైగంబరులవారు రద్దుచేసి లజ్జ గలిగి యుండవలెనని బోధించిరి. పూర్వముఇండ్లలో కక్కసులు లేకుండెను. షైగంబరులవారు మలమూత్రవిసర్జనములకై యూరి బయట చాలదూరము ప్రజలకంటఁ బడకుండ పోవుచుండిరి. మక్కా-పురములో నున్నపుడు మక్కా-పురమునుండి దాదాపు రెండుమూఁడు మైళ్లుదూరమువఱకు మలమూత్ర విసర్జనములకై

పోవుచుండిరి. పైగంబరులవారు బాల్యమందును దిగంబరులై ఎఱుఁగరు. మక్కావారు కాబామసీదు కట్టునపుడు పైగంబరుల వారు బాల్యదశలోనుండి నపుడు కాబామసీదు కొఱకు తాళ్ళ నెత్తుకొని వచ్చుచుండిరి. తాళ్లు రాచుకొని భుజములు ఎఱ్ఱ పాఱెను. అది చూచి వారిపినతండ్రి పైగంబరులవారు కట్టు కొని యున్న లుంగీదీసి భుజములపై వేసెను. తక్షణమే పైగంబ రులవారు లజ్జచే సొమ్మసిల్లిరి. అదిచూచివారి పినతండ్రి మరల లుంగీ కట్టిరి. అప్పుడు పైగంబరులవారు తెలివినొందిరి. దానిఁ గూర్చి ముందు వ్రాసియున్నాము.

—: నిఱుపేదలయందలి ప్రేమ :—

హుజ్రత్ పైగంబరులవారు నిఱుపేదలను చాలఁ బే మించి వారిని గౌరవించుచుండిరి. వారితో కలిసి, మెలసి కూ ర్చుండుచుండిరి. పైగంబరులవారి సన్నిధిని ధనవంతుల మధ్యను నిఱుపేదల మధ్యను ఎట్టి వ్యత్యాసము లేకుండెను. నిఱుపేదల స్థితిని జూచి పైగంబరులవారు కనికరించి వారికి తోడుపడుచుం డిరి. ఒకదినము పైగంబరులవారు శిష్యులతోఁగూడి యుండఁగా నొకవంశమువారు చాల బీదస్థితిలో పైగంబరులవారి సన్నిధికి వచ్చిరి. వారివస్త్రములు చినిఁగిపోయి దేహములకు సరిగ దుస్తులులేక యుండెను. అది చూచి పైగంబరులవారి మనస్సు కరఁగిపోయెను. నమాజు కొఱకు అజాను ఇచ్చుటకు హుజ్ రత్ బిలాల్ గారికి ఆజ్ఞనిచ్చిరి. ముసల్మానులందఱు సమావేశమై నమాజు ముగిసిన పిదప పైగంబరులవారు నిఱుపేదలుగా వచ్చిన వంశమువారికి సహాయము చేయుటకై గొప్ప యుప న్యాసము గావించిరి. ఆయుపన్యాసము విని ముసల్మానులందఱు

గొప్పగొప్ప చందాలు చెల్లించి యీనిఱుపేదలకు తోడుపడిరి. ఒకదినము పైగంబరులవారు సాదుబిన్ అబీవఖాసుతో ''మీకు లభించు సంపద నిఱుపేదల భాగ్యమువలననే లభించుచున్నది'' అని పలికిరి. ఒకదినము హజ్‌రత్ అబూబకరుగారు ఏదో యొక విషయమునందు హజ్‌రత్ బిలాలును హజ్‌రత్ సల్మానును గద్దించిరి. వారిద్దఱు నిఱుపేదలు. భాగ్యవంతులుగారు. గొప్ప భక్తి గలవారు. ఆవిషయము పైగంబరులవారికిఁ దెలిసి హజ్‌రత్ అబూబకరుగారితో ''మీరువారిద్దఱిని దుఃఖపెట్టినారు కాబోలు!'' అని పలికిరి. అబూబకరుగారు తక్షణమే వారిద్దఱి యొద్దకు పోయి నన్ను క్షమింపుఁడు'' అని క్షమాపణ కోరిరి. అప్పుడు వారిద్దఱు మేముక్షమించితిమి అని బదులుచెప్పిరి. హజ్‌రత్ పైగంబరులవారు ''నిఱుపేదలను ప్రేమించుట దేవునికి ప్రీతి'' అని యుపదేశించిరి. పైగంబరులవారికి నిఱుపేదలయందు గల ప్రేమ యితరులకుమార్గదర్శకము.

—: బాలురయందలి ప్రేమ :—

హజ్‌రత్ పైగంబరులవారు బాలురను చాలప్రేమించుచుండిరి. వారు బాలకులనుచూచి తామేముందుగా సలామ్ చేయుచుండిరి. ప్రయాణము నుండి మరలి వచ్చునపుడు మార్గమందు కంటఁబడిన బాలకుని తమ సవారిపై నెక్కించుకొనుచుండిరి. బాలురకు ముద్దు చేయుచుండిరి. మఱియు కౌగిలించుకొనుచుండిరి. ఒకదినము పైగంబరులవారి సన్నిధికి ఖాలిదుబిన్ సయీదుగారువచ్చిరి. వారివెంట చిన్నకుమార్తెకూడ నుండెను. ఆబిడ్డపసుపురంగుగల అంగీధరించియుండెను. నీఅంగీబాగున్నది బాగున్నది అని ప్రేమతో పలికిరి. ఆమె పైగంబరులవారి

మూఁపుపై నుండిన మొహరెనబువ్వతును పట్టి యాడసాగెను. అదిచూచి యామెతండ్రియగు ఖాలిదు ఆమెను గద్దించెను. అపుడు పైగంబరులవారు గద్దింపవలదు. ఆడనిమ్ము అని పలికిరి. ఏదైన క్రొత్త వస్తువు వచ్చిన ముందు బాలురకు పంచిపెట్టు దురు. పైగంబరులవారు బాలురతో కుతూహలముగ మాట లాడుదురు. పైగంబరులవారు ముసల్మానుల బిడ్డలను మాత్రమే పోషించక కాఫర్ల బిడ్డలను గూడ పోషించుచుండిరి. అందుచే యుద్ధసమయములలో కాఫర్లయొక్క బిడ్డలను వధించుటకు నిషేధించిరి. ఒకదినము బీబీఆయిషాగారి యొద్దకు నొక స్త్రీ యిద్దఱు కుమార్తెలను వెంట తీసికొనివచ్చి బిచ్చము అడిగెను. ఆసమయమున బీబీ ఆయిషాగారి గృహములో నెద్దియు లేకుండెను. ఒకఖర్జూరపండు మాత్రముండెను. వారుఆపండు నామెకు నొసంగిరి. ఆమె దానిని రెండుతునకలుగా చీల్చి తనబిడ్డలకు నొసంగెను. ఆమె పోయిన పిదప హజ్రత్ పైగంబరులవారు బీబీఆయిషాగారి యొద్దకువచ్చిరి. బీబీఆయిషాగారు ఆస్త్రీ వృత్తాంతము పైగంబరులవారికిఁ దెలిపిరి. అపుడు పైగంబరుల వారు "దేవుఁడు ఎవరికి ఆడుబిడ్డలనొసంగెనో వారు తమ కూఁతులను పోషించి వారి హక్కులను పూర్తి చేసినచో అట్టి వారు ముక్తి పొందుదురు. ఆబిడ్డలు వారిని నరకమునుండి ఉద్ధరింతురు" అనియుపదేశించిరి. (కొందఱు ఆడుబిడ్డలను తక్కువ చూపుతో చూచెదరు. అట్టివారికినిందు హెచ్చరికగలదు)

ఒకదినము ఒకబాలుఁడు ఖర్జూరపు వృక్షములపై రాళ్లు ఱువ్వి ఖర్జూరములు తినుచుండెను. ఆతోఁటకాఁపు అతనిని పట్టుకొని పైగంబరులవారి సన్నిధిని తీసికొనిరాఁగా "ఎందుకు చెట్ల

పై రాళ్లుకొట్టుదువు. చెట్ల నుండి పడిన ఖర్జూరములు తినుము. రాళ్లుకొట్టవద్దు'' అని పైగంబరులవారు పలికి యతని తలపై ప్రేమతో చెయ్యినుంచి యతని దీవించిరి.

—: బానిసలయందలి దయ :—

పూర్వము అరేబియాదేశములోను ఇతరదేశములలోను బానిసలు పశువుల కన్న హీనస్థితిలో నుండిరి. హుజ్రత్ పైగంబరులవారు పరివక్తపదవి లభింపక పూర్వమే బానిసల దుస్థితిని చూచి కనికరించుచుండిరి. హుజ్రత్ పైగంబరులవారు బానిసలను స్వేచ్ఛాపరులుగఁ జేయుటకై చాలపాటుపడుచు బానిసలను తమ బిడ్డలవలె పోషించుచుండిరి. వారు జైదుబిన్‌హారిసు బానిసఁగా నుండఁగ నతని స్వేచ్ఛాపరునిగఁ జేసి తమ దత్తుకుమారునిగఁ జేసికొనియుండిరి. ఆవిషయము జైదుగారి తండ్రి విని పైగంబరులవారిసన్నిధికివచ్చి తనకుమారుని గూర్చి విన్నవించెను. జైదు పైగంబరులవారి వాత్సల్యమును చూచి తండ్రివెంటఁబోక పైగంబరులవారి యొద్దనే యుండెను. పైగంబరులవారు ఎంత ప్రేమ గలిగి యుండినచో జైదు తనతండ్రి వెంటఁబోక పైగంబరులవారి యొద్దనే యుండుటకు సమ్మతించెనో చదువరులే యూహింపవచ్చును. జైదుయొక్క కుమారుండగు ఉసామాను పైగంబరులవారు ప్రేమించుచు స్వయముగ నతని ముక్కును శుద్ధిచేయుచుండిరి. పైగంబరులవారి యొద్దకు బానిసలుగా వచ్చినవారి నందఱిని విడువల చేయుచు బిడ్డలవలె పోషించుచుండిరి. వారు తమ శిష్యులను గూడ బానిసలను గూర్చి ''వీరు మీసహోదరులు. మీరుభుజించునదే వీరికిఁబెట్టుఁడు. మీరు ధరించునట్టి దుస్తులే వీరికి ధరిం

చుటకు నొసంగుఁడు'' అని యుపదేశించుచుండిరి. బానిసల ను దాసులు అని పిలుచుటయు పైగంబరులవారికి సమ్మతము లేదు. అందుచే నాబిడ్డ అని పిలువవలెను అని యుపదేశించిరి. పైగంబరులవారు తమ అవసాన కాలమున గూడ బానిసలను మఱువక ''బానిసల విషయమున దేవుని శిక్షకు భయపడుఁడు'' అని యుపదేశించిరి. ఒక దినముఅబూమస్ఊదుఅన్సారీ అను వారు తను బానిసను కొట్టుచుండఁగ వెనుకటి నుండి ''ఓయి అబూమస్ఊదు మీకు ఈబానిసపై నెంత అధికారమున్నదో దానికన్న హెచ్చుగ దేవునికిమిపైనధికారమున్నది''అనుశబ్దము వినబడఁగా వారు వెనుకకు తిరిగిచూడఁగా పైగంబరులవారు నిలిచియుండిరి. అది చూచి అబూమస్ ఊదు'' ఓరసూలల్లాహి (దేవుని ప్రవక్త) నేను ఈ బానిసను దేవుని కొఱకు విడుదల చేసితిని'' అని పైగంబరులవారితోవిన్నవించిరి. అపుడు పైగం బరులవారు ''మీరట్లు చేయకుండినచో మీకు నరకాగ్ని తాఁకి యుండును'' అని యుపదేశించిరి. ఒకని యొద్ద ఇద్దఱు బానిస లుండిరి. అతఁడు వారిని కొట్టుచు తిట్టుచుండెను. ఆబానిసలు అతని మాట సరిగ వినుటలేదు. అందుచే వారిని గూర్చి పైగం బరులవారి సన్నిధిని విన్నవించిఏమిచేయవలెను అని యడుగఁగా పైగంబరులవారు '' మీరు మీబానిసల నేరమునకుఁ దగినట్లు శిక్షించుచుండిన సరే లేక వారినేరములకు మించిన శిక్షచేయు చుండినచో దానికి బదులుగ దేవుఁడు మిమ్ముశిక్షించును అని యుపదేశించిరి. పైగంబరులవారి బోధ విని దేవుని శిక్షకుభయ పడి యతఁడు తన బానిసలను వదలిపెట్టెను. పైగంబరులవారు బానిసలను స్వేచ్ఛాపరులుగఁ చేయుటకై చాల పాటుపడుచు

తమశిష్యులకు బోధించుచుండిరి. పైగంబరులవారి యనుగ్రహ మువలననే బౌనిసలు ఉన్నతస్థితికి వచ్చిరి.

—: స్త్రీ ల ను గౌ ర వి ం చు ట :—

పూర్వము లోకమంతటను పురుషులు స్త్రీలను చాల అగౌరవించుచుండిరి. కొన్ని దేశములలో వారిని పశువులకన్న హీనముగా తలంచుచుండిరి. కాని హజ్‌రత్ పైగంబరులవారు స్త్రీలవిషయమున చాల గౌరవముచూపి తమశిష్యులతో ''మా లోనెవరు స్త్రీల విషయము గౌరవముగలిగి సత్ప్రవర్తకులై యుండుదురో వారుమాలో శ్రేష్ఠులు అనిపలికిరి. స్త్రీలును పురుషులును సమాన గౌరవము గలిగి యుండవలెను అని పైగంబరులవారి యుద్దేశము. పైగంబరులవారి సభలో పురు షులే వచ్చిబోధ వినుదురు. స్త్రీలకు అవకాశము లేకుండెను. అది చూచి కొందఱు స్త్రీలు పైగంబరులవారి సన్నిధిని ''మా యుపదేశములు వినుటకు మాకు అవకాశము లభించుట లేదు. కావున మాకొఱకు ప్రత్యేకముగా నొకదినము సభచేయవలెను'' అని విన్నవించిరి. పైగంబరులవారు స్త్రీలవిన్నపమును అంగీ కరించి స్త్రీలకు బోధించుటకై ప్రత్యేకముగ నొకదినము సభ గావించుచుండిరి.పూర్వము స్త్రీలకు నెట్టిహక్కు లేకుండెను. తం డ్రిభర్త మొదలైనవారి యాస్తిలో కూడ హక్కు లేకుండెను. ఇ స్లామ్‌లో వారిహక్కులునియమింపఁబడెను. తల్లితండ్రులు అన్న దమ్ములు కుమార్తె కుమారులు మొదలైన బంధువుల యా స్తిలో స్త్రీలకుఁ గూడ భాగములు నియమింపఁబడెను. పైగం బరులవారి యనుగ్రహముచే స్త్రీలోకము గౌరవింపఁబడి యున్నత స్థితి పొందెను.

—: జంతువులపై కనికరము. :—

జంతువులపై పైగంబరులవారు చాల కనికరము గలిగి యుండిరి. పూర్వము పలువిధములుగ జంతువులను హింసించు చున్న దురాచారములను రద్దుచేసిరి. ప్రజలు జంతువు ప్రాణ ముతో నుండగనే కండ కోసి భక్షించుచుండిరి. దాని నిషే ధించిరి. జంతువుల తోఁకలను వాని జూలులను కోయుటను రద్దు చేసిరి. జంతువులను కలహింపఁజేసి పందెముల నాడుటను నిషే ధించిరి. ఒక జంతువును గుఱిపెట్టి బాణములు వేసి బాణవిద్య నభ్యసించునట్టి దురాచారముండెను. దానిని పైగంబరులవారు రద్దుచేసిరి. జంతువులను కారణము లేకయే వాఁతలు పెట్టుటను రద్దుచేసిరి. ఒకతూరి పైగంబరులవారు ప్రయాణము చేయుచు నొకచోటున ముఖాముచేసిరి. అచట ఒక పక్షి గ్రుడ్లుపెట్టియుం డఁగా నొకరు దానినెత్తికొనిరి. అదిచూచి పక్షి దుఃఖముచే రెక్కలు కొట్టసాగెను. పైగంబరులవారు అది చూచి ఎవరు దాని గ్రుడ్లు తీసి దానిని హింసించిరి?అని అడుగఁగ తీసినవారు నేను దీసితిని అని విన్నవింపఁగా ఆగ్రుడ్లును ఆచోటనే యుం చుఁడు అని యుపదేశించిరి. ఒకదినము ఒకరు పొలమునుండి పక్షిపిల్లలు పట్టుకొని పైగంబరులవారి సన్నిధికి వచ్చిరి. దానిఁ గూర్చి పైగంబరులవారు విచారింపఁగా నేను పొలములో పోఁగా నొకచెట్టునుండి శబ్దము వచ్చెను. అచటపోయి చూ డఁగా పక్షిపిల్లలు కనఁబడెను. వానిని తీసికొని వచ్చితిని. వచ్చు నపుడు పిల్లలతల్లి చూచి నాతలపై వాలుచుండెను అని విన్న వించెను. అప్పుడు "శీఘ్రముగా పోయి మరల పక్షిపిల్లలున్న చోటున నదలిరండు" అని వారుపదేశించిరి.

ఒకతూరి పైగంబరులవారికి మార్గమందు ఒకయొంటె ఆఁకటి బాధచే కష్టపడుచు కంటఁబడెను. దాని బాధను చూచి 'నోరులేని ఈపశువుల విషయము దేవుని శిక్షకు భయపడుఁడు.' అని యుపదేశించిరి.

ఒకతూరి పైగంబరులవారు ఒకతోఁటలో ప్రవేశించిరి. అచట ఒకయొంటె ఆఁకటిబాధచే కష్టపడుచు పైగంబరుల వారిని చూచి పలవించెను. అపుడు పైగంబరులవారు దయతో తమ చేతిని దానిపై పెట్టి ఎవఁడుదీని యజమానుఁడు? అని ప్రజల నడిగిరి. అపుడు ఆయొంటె ఒకఅన్సారీగారిదియని తెలిసివారితో ''ఏమి మీరు ఈపశువు విషయము దేవుని శిక్షకు భయపడరా'' అని పైగంబరులవారు పలికిరి. పైగంబరులవారు తమయొద్దనున్న పశువులకు తమచేతులార మేత వేయుచుండిరి. పశువుల విషయమున చాల శ్రద్ధ పుచ్చుకొనుచుండిరి.

—: జగత్ ప్రేమ :—

పైగంబరులవారి ప్రేమ కనికరము జగత్తున కంతయు చేరియుండెను. వారి శిష్యులకు మాత్రమే కాక వారివిరోధులపై నున్న కనికరము గూడ వారి దివ్యచరిత్రమువల్ల విశదమగుచున్నది. వారి ప్రేమ మానవులకేకాక నోరులేని జంతువులకును పక్షులకును చేరియుండెను. ఒకతూరి ఒకరు ఒకని శపించుటకై పైగంబరులవారితో విన్నవింపఁగా వారు కుపితులై నేనుశపించుటకుఁగాను లోకమునకు రాలేదు. దేవుఁడు నన్ను సర్వలోకమునకు దయజూపుటకు పంపియున్నాఁడు అని యుపదేశించిరి. పైగంబరులవారు జగత్తున కంతయు నిట్లుపదేశించిరి. ''ఒరికొరరు అసూయ గలిగి ద్వేషము పెట్టుకొనఁగూడదు.

ఓ దేవుని భక్తులారా! మీరందఱు సహోదరులుగా నుండుడు.'' మఱొక యుపదేశమిట్లున్నది. ''నీయాత్మకొఱ కెద్దికోరుదువో యదియే ఇతరుల కొఱకు కోరుము. అపుడు నీవు (నిజమైన) ముసల్మాను అగుదువు.'' ఎవనికి ప్రజలపై దయకలుగదో యట్టి వానిపై దేవుడు దయఁజూపడు అని పైగంబరులవారు బోధించియున్నారు.

—: హృదయమృదుత్వము :—

పైగంబరులవారి హృదయముచాల మృదువైనది. దుఃఖకరమైన విషయములు చూచిన లేక విన వారిహృదయము కరిఁగి కన్నీరు వెలువడును. గుజ్‌రత్ పైగంబరులవారి కుమార్తె బీబీ జైనబుగారి బిడ్డ అవసాన కాలమందున్నపుడు పైగంబరులవారు పోయి యాబిడ్డను తమ యొడిలో పెట్టు కొనిరి. ఆబిడ్డ ప్రాణము విడుచుట చూచి పైగంబరులవారు కన్నీరు విడువసాగిరి. పైగంబరులవారి వెంబడిసాదుగారుకూడ నుండిరి. సాదుగారు పైగంబరులవారు కన్నీరు విడుచుటను చూచి యాశ్చర్యముతో ''ఓరసూలుల్లాహ్ ఇదేమి'' అని యడుగఁగా ''ఇది దేవుడు తన భక్తుల హృదయములలో నుంచిన కనికరము. దేవుడు కనికరించువారినే ప్రేమించును.'' అని యుపదేశించిరి. ఒకదినము పైగంబరులవారి సన్నిధిని ఒకఁడు ఇస్లామ్‌లో చేరక పూర్వము తన ఆఁడుబిడ్డను ప్రాణముతో పూడ్చిన వృత్తాంత మిట్లు చెప్పసాగెను:- ''నాకు ఒకచిన్న ఆఁడుబిడ్డ యుండెను. కొందఱు అరబ్బులు తమ కుమార్తెలను వధించు చుండిరి. నేను కూడ నాకూతును గుంత త్రవ్వి దానిలో ప్రాణ ముతో పూడ్చుచుండఁగ ఓనాయనా! ఓనాయనా! అనివిహ్వా

లించి మొఱపెట్టు చుండినను ఆమెపై మట్టి గడ్డలు వేసి పూడ్చితిని'' ఆదుఃఖకరమైన వృత్తాంతము వినఁగానే పైగంబరుల వారి హృదయము కరఁగి కన్నీరు వెలువడెను. చాలసేపు పైగంబరులవారు ఆదుఃఖముచే నేడ్చిరి.

—: వ్యాధిగ్రస్తులను ఊఱడించుట :—

హాజ్‌రత్ పైగంబరులవారు వ్యాధిగ్రస్తుల యొద్దకుఁ బోయి వారిని ఊఱడించుచుండిరి. అందు స్నేహితులు, విరోధులు, ముసల్మానులు, కాఫిర్లు అను భేదము లేకుండెను. ప్రతి వ్యాధిగ్రస్తుని యొద్దకుఁ బోయి వాని నోదార్చుచుండిరి. ఒక దినము ఒకయూదుఁడు (బానిస) జబ్బుపడెను. పైగంబరులవారు అతని యొద్దకుఁ బోయి వానిని విచారించిరి. ఆయూదుఁడు పైగంబరులవారి దయను జూచి యిస్లామ్‌లో చేరెను.

ఒకతూరి హాజ్‌రత్ జాబిరుగారు జబ్బుపడిరి. వారి యిల్లు చాల దూరములో నుండెను. అయినను పైగంబరుల వారు జాబిరుగారిని విచారించుటకై నడచిపోవుచుండిరి. రోగుల యొద్దకు పోయి వారినెమ్మది కొఱకు దువా చేయుచుండిరి. వ్యాధిగ్రస్తులు పైగంబరులవారి దర్శనముచే చాల ధైర్యముపొందుచుండిరి. వ్యాధిగ్రస్తులు మృతి నొందినచో పైగంబరులవారు శవమును సమాధి చేయునంతవఱకు వెంబడియుండుచుండిరి. వారి ననుసరించియే యిప్పటికిని ముసల్మానులు వ్యాధిగ్రస్తులను విచారింతురు. మృతినొందిన అందఱు కలిసి సమాధిగావింతురు.

—: కుతూహలము ;—

హాజ్‌రత్ పైగంబరులవారు అపుడపుడు కుతూహల

మైన మాటలు పలుకుచుండిరి. హుజ్‌రత్ అనస్ గారు పైగంబరులవారి సేవ చేయువారు. వారు బాల్యమునుండియు పైగంబరులవారిని సేవించిరి. ఒకతూరి హుజ్‌రత్ పైగంబరులవారు ''ఓ రెండు చెవులు గలవాఁడా'' అని అనస్‌ను పిలిచిరి. దానిలో కూడ నొక అర్థము గలదు. అనసుగారు ఎల్లప్పుడు పైగంబరుల వారి యాజ్ఞను చెవియొగ్గి వినుచుండిరి. అందుచే నట్లు పిలిచిరి. ఒకదినము పైగంబరులవారి సన్నిధికి ఒకరు వచ్చి నాకు నొక సవారి కావలెను అని విన్నంపఁగా ''మిమ్ము ఒంటెపిల్లపై నెక్కించెదను'' అని పైగంబరులవారు పలికిరి. అపుడు వారు ''ఓ రసూలుల్లాహ్ నేనుఒంటెపిల్లను తీసికొని యేమిచేయుదును'' అని విన్నంపఁగా ''సరే ఏదైన యొంటె యొంటెపిల్లగా లేకనే యుండునా!'' (అనఁగా పిల్లయేగదా పెద్దదియగును) అని పైగంబరులవారు పలికిఁ యొక యొంటె నొసంగిరి. ఒకదినము పైగంబరులవారి సన్నిధికి ఒక ముసలమ్మ వచ్చి ''ఓ రసూలుల్లాహ్ నేను స్వర్గము (జన్నత్) నకు పోవునట్లు దీవించుఁడు'' అని విన్నవింపఁగా ముసలమ్మలు స్వర్గములో ప్రవేశింపరు అని పలికిరి. అదివిని ఆముసలమ్మ ఏడ్చుచు మరలెను. అపుడు పైగంబరులవారు స్వర్గములో ముసలివాండ్రుండరు. ముసలివారందఱును యౌవనులై స్వర్గములో ప్రవేశింతురు అని యుపదేశించి యా ముసలమ్మకు తెలుపుఁడు అని శిష్యులతో పలికిరి. అట్టిపుతూహలపు మాటలనే (మిజాహ్) అనుదురు.

—: వాత్సల్యము :—

హుజ్‌రత్ పైగంబరులవారికి తమ బిడ్డలయందు చాల ప్రేమయుండెను. ప్రియాణమునకుఁ బోవునపుడు బీబీఫాతిమా

గారి యొద్దకుఁబోయి యచటనుండియే పయనమగుదురు. మరల ప్రయాణము నుండి మదీనాపురమునకు వచ్చునపుడు ముందు బీబీఫాతిమాగారి గృహమునకుఁబోయి దర్శనమిచ్చుచుందురు. బీబీఫాతిమాగారు పైగంబరులవారిని దర్శించుటకు వచ్చునపుడు పైగంబరులవారు ఎదురుగఁ బోయి నొసటిని ముద్దుచేసి తమ స్థానములో కూర్చుండఁబెట్టుదురు.

ఒకదినము బీబీజైనబుగారి కుమార్తెయగు ఉమామా (పైగంబరులవారి మనుమరాలు) ను పైగంబరులవారు తమ భుజముపై నెత్తికొని మసీదులో వచ్చి నమాజు చేసిరి. పైగంబరులవారు రుకూ సిజ్దా చేయునపుడు ఆబిడ్డపైగంబరులవారిపై నెక్కుచుండెను. పైగంబరులవారు అటులే నమాజు పూర్తి చేసిరి. హజ్రత్ పైగంబరులవారి కుమారుఁడగు ఇబ్రాహీము తన దాదియొద్ద నుండెను. దాది యుండుచోటు మదీనాపురము నుండి 3, 4 మైళ్లదూరమున నుండెను. పైగంబరులవారు ఇబ్రాహీమును చూచుటకై నడచి పోయి బిడ్డను ముద్దుచేసి కొంత సేపుండి మరల మదీనాపురమునకు వచ్చుచుండిరి. ఒకతూరి అఖ్రా అనువారు పైగంబరులవారి సన్నిధికి వచ్చిరి. అపుడు పైగంబరులవారు తమ మనుమలగు హజ్రత్ హసనుగారికి ముద్దు పెట్టిరి. అదిచూచి "నాకుపదుగురు బిడ్డలున్నారు. నేనెప్పుడును బిడ్డలను ముద్దుపెట్టి యెఱుఁగను" అని అఖ్రా పలుకఁగా "ఎవరు కనికరింపరో వారు గూడ దేవునిచే కనికరింపఁబడరు" అని పైగంబరులవారుపదేశించిరి. హజ్రత్ పైగంబరులవారు తమమనుమలగు హజ్రత్ హసనుగారిని హజ్రత్ హుసైనుగారిని చాల ప్రేమించుచుండిరి. వారిని ఒడిలో నుంచు

కొని కొంగిలించుకొనుచు ముద్దుపెట్టుచుండిరి. ఒకతూరి పైగంబరులవారు విందుకుఁ బోవు చుండిరి. మార్గమందు హజ్రత్ హుసైనుగారు ఆడుకొనుచుండిరి. పైగంబరులవారు తమచేతులను వారివైపుచాఁచిరి. హుసైనుగారు నవ్వుచు వచ్చుచు పోవు చుండిరి. తుదకు పైగంబరులవారు హుసైనుగారిని పట్టుకొని కొంగిలించుకొనిరి. పైగంబరులవారి వాత్సల్యమును గూర్చి యనేకవిషయములు గలవు. కాని గ్రంథవిస్తార భీతిచే వదలు చున్నాము.

—: హజ్రత్ పైగంబరులవారి ధర్మ పత్నులు :—

హజ్రత్ పైగంబరులవారి ధర్మపత్నులను గూర్చి ముందు అచ్చటచ్చట వ్రాసియున్నాము. అయినను అందఱిని గూర్చి సంగ్రహముగా నిచట వ్రాయుదుము, హజ్రత్ పైగంబరులవారి భార్యలలో బీబీఆయిషా దప్ప మిగిలిన వారందఱు వితంతువులు. పైగంబరులవారు పదునొకండు మంది 1. బీబీ ఖదీజా 2. బీబీసౌదా 3. బీబీఆయిషా 4. బీబీహఫ్సా 5. బీబీ జైనబు బిన్తెఖుజైమా 6. ఉమ్మెసల్మా 7. జైనబు బిన్తెజహష్ 8. జువైరియా 9. ఉమ్మెహబీబా 10. సఫియ్యా బిన్తె హుయి 11. మైమూనా అను స్త్రీలను వివాహమాడిరి. వారిలోబీబీఖదీజా, బీబీజైనబు బిన్తెఖుజైమా అను నిద్దఱు పైగంబరులవారి జీవితకాలములోనే మరణించిరి. పైగంబరులవారు దైవసన్నిధికి చేరునపుడు తొమ్మండ్రుభార్యలుండిరి. హజ్రత్ పైగంబరులవారి దివ్యజీవిత చరిత్రమును పఠించినవారు పైగంబరులవారి వివాహకారణములు తెలిసికొనఁగలరు. వీరు తమ యాత్మ భోగములకై యన్ని వివాహములాడిరి అను సంశ

యము కలుగనేరదు. పైగంబరులవారు మక్కాపురములో నున్నపుడు ఖురైషులనాయకులు వచ్చి "ఇస్లామ్ ప్రచారము వదలుడు. మీకు మేము సుందరవంతులైన స్త్రీలను, రాజ్యమును, ధనమును నొసంగుదుము." అని పేరాస చూపినపుడు పైగంబరులవారు "ఇహలోక భోగములయాశ ఎంతులకు చూపుదురు. నాకుడిచేతిలో సూర్యుని నాయెడమచేతిలో చందుని దెచ్చిపెట్టినను ధర్మప్రచారము వదలను." అని పైగంబరులవారు పలికిరి గదా! మఱియు పైగంబరులవారు తమ 25 సంవత్సరముల వయస్సును మహాపవిత్రముగాఁ గడిపి 25 వ ఏట వయస్సు చెల్లి నలువది సం॥ వయస్సు పొంది గుణవతియైన బీబీఖదీజాను వివాహమూడిరి. పైగంబరులవారు బీబీఖదీజాగారు బ్రతికియున్నంత కాలము రెండవ వివాహమాడలేదు. 25 సం॥ వఱకు బీబీఖదీజాగారితోనే సంసారము గడిపిరి. వారు బీబీఖదీజాగారి మరణాంతరమే మిగిలిన వివాహములాడిరి. అరబ్బుల కుటుంబములు వివాహబంధుత్వమును చాలగౌరవించును. ఆ బంధుత్వముచే విరోధులుగా నున్నకుటుంబములవారును ప్రాణస్నేహితులగుదురు. పైగంబరులవారు ఇస్లామ్ధర్మములు ప్రచారము చేయుటలో వివాహబంధుత్వముల చాల సౌకర్యములు గలిగించెను. దానివలన ఇస్లామ్నకు గొప్ప ఫలితము లభించెను. వివాహసంబంధముచే పైగంబరులవారి ధర్మపత్నులవంశములవారు పైగంబరులవారి యిటిసంగతులను భార్యా భర్తలు ఏలాగుననుండవలెనో యాధర్మములను స్పష్టముగా గ్రహింపఁగలిగిరి. పైగంబరులవారి స్త్రీలచే భార్యాభర్తలధర్మములు ప్రజలకుఁ దెలియనాయెను. పైగంబ

రులవారిపిదప గొప్పగొప్ప శిష్యులు ఇస్లాంధర్మములను గూర్చి పైగంబరులవారి భార్యలతో విచారించి వానిని తెలిసి కొను చుండిరి. ఆ వివాహ బంధుత్వము వలన అనేక లాభములు ప్రజలకుఁగలిగెను. చూడుఁడు యుద్ధములో పట్టువడిన బనీ ముస్తలఖ్ వారి ఖైదీలందఱును అవంశనాయకుఁడైన హారీసు యొక్క కుమార్తె బీబీజువైరియా పైగంబరులవారి ధర్మపత్ని యగుటచే విడుదలగావింపఁబడిరి. హజ్‌రత్ పైగంబరులవారి పూర్వముగడచిన ప్రవక్తలుగూడ నొకతెకన్న నెక్కుండను వివాహమాడి యున్నారు. అట్టిధర్మము పూర్వము నుండియు లోకములో నాచరింపఁబడుచున్నది. బైబిలులో చూచిన ప్రవక్తలు అనేకభార్యలను వివాహమాడినట్లు కనఁబడు చున్నది. ఇచ్చట మేము ఒకటి రెండుదాహరణములు మాత్రము వ్రాయుదుము.

హజ్‌రత్ దావూదు (దావీదు) ప్రవక్తగారు వంద స్త్రీలను వివాహమాడిరి. హజ్‌రత్ సులైమాను (సొలొమోను) ప్రవక్తగారి భార్యలసంఖ్యను గూర్చి 1. రాజులు 2. అధ్యాయము 3 వ వాక్యము:—ఆతనికి ఏడునూఱుమంది రాజు కుమార్తెలైన భార్యలును మున్నూరు మంది ఉపపత్నులు (బానిస స్త్రీలు) ను ఉండిరి. మనల్నానులు శక్తిగలిగి న్యాయము చేయఁగలిగి యిష్టపడినచో నలుగురు భార్యలవఱకు వివాహము చేసికొనవచ్చును. లేనిచో నొక భార్యచాలును అను ధర్మము గలదు. ఇద్దఱు సవతుల మధ్యన్యాయము నెలకొలుపుట చాల కష్టకరమైనది గదా! అయినను పైగంబరులవారు తమ స్త్రీల విషయమై న్యాయముగా వర్తించుట వారి మహిమయే గదా!

పైగంబరులవారి ధర్మపత్నులను ఉమ్మహాతుల్ మూమినీన్ (ముసల్మానుల తల్లులు) అనుదురు. ముసల్మాను లందఱును వారియందు మాతృభావము గలిగి గౌరవింతురు. ఇక వారిని గూర్చి సంగ్రహించి వ్రాయుదుము.

—: (1) బీబీ ఖదీజా గారు. :—

బీబీఖదీజా ఖురైషువంశస్థురాలు. ఆమె తండ్రిపేరు ఖువైలదు. తల్లిపేరు ఫాతిమాబిన్తె జాయిదా. వారికి వివాహ వయస్సురాఁగానే అబూహాలా అను నతనితో వివాహమాయెను. అతనివలన వారికి నిద్దఱు బిడ్డలు గలిగిరి. అబూహాలా మృతినొందెను. దానిపిదప వారుఅతీఖు అునతనిని వివాహమాడిరి. అతనిచే వారికి నొకబిడ్డ గలిగెను. అతీఖుకూడ చనిపోయెను. దాని పిదప అనేకమంది వివాహము కొఱకు వర్తమానములు పంపిరి. కాని వారు సమ్మతింపకుండిరి. తుదకు హజ్రత్ ముహమ్మదువారి సుగుణములను మెచ్చుకొని వారిని వివాహమాడిరి. పైగంబరుల వారితో వివాహమైన విషయము ముందు వ్రాసియున్నాము. బీబీ ఖదీజాగారు ఇస్లామ్‌నకు పూర్వము తాహిరా (పవిత్రురాలు) అను బిరుదు తమ సుగుణములను బట్టి వహించి యుండిరి. హజ్రత్ పైగంబరులవారికి బీబీ ఖదీజాగారి యందు ఇద్దఱు పుత్రులును నలుగురు కుమార్తెలును గలిగిరి. ఇద్దఱు పుత్రులు (హజ్రత్ ఖాసిమ్ హజ్రత్ అబ్దుల్లాహ్) బాల్యమనందే కాలధర్మము నొందిరి. నలుగురుకుమార్తెలు (బీబీజైనబు, బీబీరుఖయ్యా, బీబీఫాతిమా, బీబీ ఉమ్మెకుల్సూమ్.) పెద్దవారై వివాహమైన కొన్నిసంవత్సరముల పిదప స్వర్గలోకముచేరిరి. వారినిగూర్చి ముందు వ్రాయుదుము.

ప్రైగంబరులవారు బీబీఖదీజా గారున్నంతకాలమున రెండవ వివాహమాడలేదు. బీబీఖదీజాగారు ఇస్లామ్‌లో చేరిన స్త్రీల లో మొదటివారు. వారు ప్రైగంబరులవారికి కష్టకాలములందు చాల తోడుపడుచుండిరి. ప్రైగంబరులవారికి బీబీ ఖదీజాగారి యందు చాలప్రేమ యుండెను. వారు మృతినొందిన పిదపకూడ వారి సుగుణములను జ్ఞప్తికిదెచ్చుకొని ప్రైగంబరులవారు పొగడుచుండిరి. ప్రైగంబరులవారికి ప్రవక్తపదవి లభించిన పదియవయేట బీబీఖదీజాగారు దైవసన్నిధి చేరిరి. అపుడు వారి వయస్సు 65 సంపత్సరములుండెను. వారు ప్రైగంబరులవారితో 25 సంవత్సరములు గడపిరి.

—: (2) బీబీసౌదాగారు. :—

ప్రైగంబరులవారు బీబీఖదీజాగారు మరణించిన పిదప బీబీసౌదాగారిని పెండ్లాడిరి. బీబీసౌదాగారు ముందు సకార్రాను బిన్ అమ్రిను వివాహమాడి యుండిరి. భార్యా భర్తలు ఇస్లామ్ లోచేరి మక్కాపురము విడిచి అబిసీనియాకు పోయియుండి మరల మక్కాపురమునకు వచ్చిరి. దానిపిదప వారి భర్తయగు సక్రాను కొన్నిదినములు జబ్బుపడి మరణించెను. అపుడు బీబీసౌదాగారికి నొక బిడ్డ యుండెను. ప్రైగంబరులవారి ధర్మపత్నియగు బీబీఖదీజా మరణించిన పిదప సంసారము చూచువారు లేకుండిరి. అందుచే వారు బీబీసౌదాగారిని వివాహమాడిరి. అపుడు బీబీసౌదాగారి వయస్సు 40, 50, సంవత్సరముల మధ్యనుండెను బీబీసౌదాగారు నిఱుపేదలకు దానము చేయుటలో ప్రసిద్ధికెక్కినవారు. వారు ప్రైగంబరుల వారియందు చాలభక్తి వినయములుగలిగి యుండిరి. బీబీసౌదాగారు 5 హదీసు

(పైగంబరులవారి యుపదేశము)లను శిష్యులకు బోధించిరి. బీబీ సాదాగారు హిజ్రీ 22 వ యేఁట స్వర్గలోకము పొందిరి.

—: (3) బీబీ ఆయిషాగారు :—

బీబీ ఆయిషాగారి తండ్రి హజ్రత్ అబూబకరుగారు. వారితల్లిపేరుజైనబు ఉమ్మెరూమాను. ప్రవక్తపదవి లభించిన పదియవయేఁట షవ్వాలు నెలలో బీబీ ఆయిషాగారిని పైగంబరులవారు వివాహమాడిరి. అపుడు బీబీఆయిషాగారికి ఆఱుసంవత్సరముల వయస్సు. పెండ్లియైన మూఁడు సంవత్సరములవఱకు మక్కాపురములోనే యుండిరి. పైగంబరులవారు మదీనాపుర మునకు పోయిన పిదప బీబీఆయిషాగారు మదీనాపురము చేరిరి. అపుడే వారు సంసారమునకు వచ్చిరి. అపుడు వారికి తొమ్మిదేండ్లు వయస్సు. పైగంబరులవారితోఁగూడి పది సంవత్సరములు సంసారము చేసిరి. దాని పిదప పైగంబరులవారు దైవసన్నిధి చేరిరి. బీబీఆయిషాగారు 19 సం॥ వయస్సులో వితంతువులైరి. పైగంబరులవారి నుండి బోధనలను విద్యను గ్రహించుటలోవారు ప్రముఖులు. పైగంబరులవారి పిదప గొప్పగొప్ప శిష్యులు పెక్కుధర్మములను గూర్చి బీబీఆయిషాగారితో విచారించుచుండిరి. వారు భార్యాభర్తల సంబంధమైన ధర్మములను బోధించుట యందేగాక ఖురానెషరీఫు యొక్క వాఖ్యానము చెప్పుటలో చాల ప్రవీణత గలిగియుండిరి. వారు విద్యావిషయమునగావించిన ఇస్లామ్ సేవ చాలగొప్పది. వారి దివ్య చరిత్రము ప్రత్యేకముగ వ్రాయఁదగినది. వారు శిష్యకోటికి నుపదేశించిన పైగంబరులవారి హదీసులు 2210 వఱకు హదీసు గ్రంథములలోఁగలవు. వారుతెలివియందును నీతిభక్తులయందును

గొప్పయున్నత స్థానము పొందినవారు. వారి పరమ పవిత్రతను దేవుడే ఖురానెషరీఫులో పొగడియున్నాడు. వారియందు పైగంబరులవారికి చాలప్రేమయుండెను. సహజముగ తెలివి గలిగి విద్యను గ్రహించునట్టి శిష్యులయందు గురువునకు ప్రేమ యుండునుగదా! బీబీఆయిషాగారు పైగంబరులవారి నుండి ఇస్లామ్ ధర్మములు గ్రహించుచుండిరి. సందేహము గలిగిన విషయములను పైగంబరులవారితో చర్చించి తమ సందేహములను నివారించుకొనుచుండిరి. పైగంబరులవారిపిదపదాదాపు 48 సం॥ శిష్యకోటికి ఉపదేశములు గావించి 66 సం॥ వయస్సులో హిజ్రీ 57 సంవత్సరమున దైవసన్నిధి చేరిరి. జన్నతుల్ బఖీ అను చోటున వారి సమాధి గావింపబడెను. వారిని గూర్చి యచటచట ముందు వ్రాసియున్నాము.

—: 4. బీబీ హఫ్సాగారు :—

బీబీహఫ్సాగారు హజ్రత్ ఉమరుగారి కుమార్తెలు. వారితల్లిపేరు జైనబుబిన్తెమజ్ఊను. ముందు బీబీహఫ్సాగారి వివాహము ఖునైసుబిన్హుజాఫా గారితో నాయెను. వారి ద్దఱు మక్కాపురము విడిచి మదీనాపురమునకు వచ్చిరి. ఖునైసుగారు బదరు యుద్ధమైన పిదప స్వర్గలోకము పొందిరి. అందుచే బీబీహఫ్సాగారు వితంతువులైరి. వితంతువులైన పిదప పైగంబరులవారు బీబీహఫ్సాగారిని పెండ్లాడిరి. బీబీహఫ్సాగారు బోధించిన హదీసులు 60 వఱకు గ్రంథములలో నున్నవి. వారు 60 సం॥ వయస్సులో హిజ్రీ 45 వ యేఁట మరణించిరి.

—: (5) బీబీ జైనబు బిన్తెఖుజైమాగారు :—

బీబీజైనబుగారి తండ్రిపేరు ఖుజైమా. వారు నిఱుపేద

లను చాల కనికరించి దానముచేయుచుండిరి. అందుచే వారికి ఉమ్మల్ మనాకీ (నిఱుపేదలతల్లి) అను బిరుదు కలిగెను. బీబీ జైనబుగారి వివాహము మొదట అబ్దుల్లాఖిబ్ జహిమ్ గారి తోనై యుండెను. అబ్దుల్లాఖిగారు హిజ్రీమూడవయేట ఒహుదు యుద్ధములో వధింపబడిరి. అందుచే బీబీజైనబుగారు వితంతువులైరి. దానిపిదప పైగంబరులవారు బీబీజైనబు గారిని వివాహమాడిన రెండుమూడు నెలలలోనే బీబీజైనబుబిన్తె ఖుజైమూగారు మరణించిరి. పైగంబరులవారు బీబీజైనబు గారిని జన్నతుల్ బఖీ అనుచోటున సమాధిగావించిరి. బీబీజైన బుగారు మృతినొందునపుడు వారికి ముప్పది సంవత్సరముల వయస్సుండెను.

—: 6. బీబీ ఉమ్మెసల్మానుగారు :—

బీబీఉమ్మెసల్మాగారి పేరు హింద. వారి తండ్రిపేరు సుహైలు. వారి తల్లిపేరు ఆతికా. మొట్టమొదట ఆమెకుఅబూసల్మా(అబ్దుల్లాఖి)గారితో వివాహ మాయెను. భార్యాభర్తలు ఇస్లామ్‌లోచేరిరి. వారిద్దఱు మక్కాఖురైషులు పెట్టిన కష్టములు సహించుచు మక్కాపురముసుండి అబిసీనియాకుఁ బోయిరి అచ్చట వారికి ఒకబిడ్డ కలిగెను. ఆబిడ్డకు సల్మాఅని పేరుపెట్టిరి. వారు తిరిగి మక్కాపురము వచ్చిరి. వారు మదీనాపురమునకుఁ బోవునపుడు దుష్టులు పెట్టిన కష్టములు ముందు వ్రాసియున్నాము. తుదకు బీబీఉమ్మెసల్మాగారు కూడ మదీనాపురము చేరిరి. అబూసల్మా గారు గొప్ప యుద్ధవీరులు. వారుబదర ఒహుదుయుద్ధములలోచాల శౌర్యము చూపిరి. తుదకు ఒహుద యుద్ధములో తగిలిన గాయములచే హిజ్రీనాలుగవయేట స్వర్గ

లోకము పొందిరి. బీబీఉమ్మెసల్మాగారు వితంతువులైరి. వారి సంరక్షణార్థమై కొన్ని నెలలపిదప సైగంబరులవారు బీబీఉమ్మె సల్మాగారితో వివాహమాడిరి. దానిగూర్చి ముందు వ్రాసి యున్నాము. బీబీఉమ్మెసల్మాగారు చాల జ్ఞానము గలవారు. వారివలన అనేక ధర్మములు ప్రజలకు బోధింపబడెను. వారు బోధించిన సైగంబరులవారి హదీసులు (బోధనలు) 378 వఱకు హదీసుగ్రంథములలోఁ గలవు. హజ్రత్ సైగంబరులవారి భార్యలలో నందఱికన్న వెనుక బీబీసల్మాగారు మరణించిరి. వారు 84 యేండ్ల వయస్సు పొంది హిజ్రీ 62 వ సంవత్సరమున పరలోకమ్ము చేరిరి. జన్నతుల్ బఖీ అను చోటున వారి సమాధి గావింపఁబడెను. వారికిసైగంబరులవారిచేసంతానముకలుగలేదు.

—: (7) బీబీజైనబు బిన్తెజహిషుగారు :—

బీబీజైనబుగారి తండ్రిపేరు జహిషు. వారితల్లి పేరు ఉమైమా. బీబీజైనబుగారి తల్లి అబ్దుల్ ముత్తలబుగారి కుమార్తె. అందుచే బీబీజైనబు సైగంబరులవారి మేనత్త కుమార్తె. మొట్టమొదట బీబీ జైనబుగారు హజ్రత్ జైదుగారిని వివాహమాడిరి. వారిద్దఱికి సరిపడక యుండుటచే జైదుగారు విడియాకు (తలాఖు) నిచ్చిరి. దానిపిదప బీబీజైనబుగారిని సైగంబరులవారు వివాహమాడిరి. బీబీ జైనబుగారు చాల దానము చేయువారు. నిఱుపేదలను సంరక్షించువారు. తమ విషయమున తృప్తి గలిగినవారు. ఒకతూరి హజ్రత్ ఉమరుగారు సంవత్సరమునకు సరియగు ఖర్చులు బీబీజైనబుగారికి నంపిరి. బీబీ జైనబుగారు తత్క్షణమే దానిని నిఱుపేదలకు దానము చేసిరి. బీబీజైనబుగారు 53 సంవత్సరముల వయస్సు గలిగి హిజ్రీ

20 వ యేట పరలోకముచేరిరి. పైగంబరులవారి పిదపబీబీజైన బుగారే యందఱు స్త్రీలకన్న ముందు కాల ధర్మము నొందిన వారు. జన్నతుల్ బఖీ అనుచోటున వారి సమాధి గావింపఁ బడెను. వారు పైగంబరులవారి పదునొకండు హదీసులను చెప్పి యున్నట్లు గ్రంథములలో నున్నది. వారికిఁగూడ పైగంబరుల వారి వలన సంతానము గలుగలేదు.

—: (8) బీబీ జువైరియాగారు. :—

బీబీజువైరియాగారు బనీముస్తలఖ్ సర్దారుఁడగు హారిసు యొక్కకుమార్తెలు. మొట్టమొదట ముసాఫీ అనునతనితో వారికివివాహమై యుండెను. ముసాఫీ ఒకయుద్ధములో మరణించెను. దానిపిదప వారు ఇస్లామ్‌లో చేరిరి. హిజ్రత్ పైగంబరులవారు బీబీజువైరియాగారిని వివాహమాడిరి. వారి వివాహమువలన పట్టువడిన బనీముస్తలఖ్ యుద్ధవీరులందఱు విడుదల గావింపఁబడిరి. దానిఁగూర్చిముందువ్రాసియున్నాము. బీబీజువైరియాగారు 65 యేండ్లవయస్సుపొందిహిజ్రీ 50వ యేఁట పరలోకముచేరిరి. జన్నతుల్ బఖీఅనుచోటున వారిసమాధి గావింపఁబడెను. వారికిపైగంబరులవారివలనసంతానముగలుగలేదు. వారుబోధించిన పైగంబరులవారిహదీసులుహదీసుగ్రంథములలోనున్నవి.

—: (9) బీబీ ఉమ్మెహబీబా. :—

బీబీ ఉమ్మెహబీబాగారి పేరు రమ్లా. వారితఁడ్రి ఖురైషులకు నాయకుఁడగుఅబూసుఫ్యాను. వారితల్లిపేరుసఫియ్యా బిన్తెఅబిల్ ఆసు. వారి వివాహము మొట్టమొదట ఉబైదుల్లాహ్ బిన్‌జహిషుతో నాయెను. పైగంబరులవారు ఇస్లామ్‌నుగూర్చి బోధించినపుడు భార్యాభర్తలిద్దఱును ఇస్లామ్‌లోచేరిరి. మక్కా

పురమునుండి అబిసీనియాకు వెడలిరి. అచటనే వారికి హబీబా అనుబిడ్డగలిగెను. వారిభర్తయగు ఉబైదుల్లాహ్ అబిసీనియాలో మతభ్రష్టుడై నస్రానీ మతములో చేరెను. బీబీఉమ్మెహబీబా గారు ఇస్లామ్ నందు స్థిరముగా నుండిరి. ఆవిషయము పైగంబరులవారికిఁ దెలిసి బీబీ ఉమ్మెహబీబాగారిని వివాహమాడిరి. అపుడు వారు అబిసీనియాలో నుండిరి. అచటిరాజగు నజాషీ ఆవివాహము కావించెను. దానిఁగూర్చిముందువ్రాసియున్నాము. బీబీఉమ్మెహబీబాగారుకూడ చాల దానము చేయువారు. నిఱు పేదలను కనికరించువారు. పైగంబరులవారియందు గొప్పభక్తి గలవారు. హుదైబియా సంధియైనపిదప అబూసుఫ్యాను మదీనాపురమునకు వచ్చి తన కుమార్తెయగు బీబీ ఉమ్మెహబీబా యొక్క గృహములోఁబోయి పైగంబరులవారి పడకపైకూర్చుండఁబోయెను.అపుడు బీబీ ఉమ్మెహబీబాగారు "ఓతండ్రీ! నీవు పైగంబరులవారి పడకపైకూర్చుండఁ దగవు. నీవు ఇస్లామ్‌లో చేరనివాఁడవు." అని పలుకుచు పైగంబరులవారి పడ నెత్తిరి. వారి భక్తినిచూచి అబూసుఫ్యాను చాల ఆశ్చర్యపడెను. పైగంబరులవారి మహిమయే ఆభక్తికి కారణము అని అబూసుఫ్యాను తలఁచి పైగంబరులవారి విషయమున మంచి యభిప్రాయము గలిగి తుదకుమక్కాపురమువిజయమైనసమయమున ఇస్లామ్‌లోచేరెను. బీబీఉమ్మెహబీబాగారు 64 యేండ్ల వయస్సుపొంది హిజ్రీ 44 వయేఁట మదీనాపురములో కీర్తిశేషులైరి. వారు బోధించిన పైగంబరులవారి బోధనలు 65 వఱకు హదీసు గ్రంథములలోనున్నవి. వారియందు పైగంబరులవారికి సంతానముగలుగలేదు.

—: 10 బీబీమైమూనా గారు :—

బీబీమైమూనాగారి తండ్రిపేరు హారిసు. వారి తల్లిగారిపేరు హిందు. మొట్టమొదట బీబీమైమూనాగారి పెండ్లిమస్ ఉదుబిన్ అమ్రితోనాయెను. అతడు విడియాకు (తలాఖు) నిచ్చినపిదప అబూరహము అనునతడు వివాహమాడెను. అబూరహము మరణించిన పిదప బీబీ మైమూనాగారు వితంతువులుగా నుండిరి. తరువాత హిజ్రత్ పైగంబరులవారు బీబీ మైమూనాగారిని పెండ్లాడిరి. దాని విషయము ముందు వ్రాసియున్నాము. బీబీమైమూనాగారు సరిఫు అనుచోటున హిజ్రీ 51 వయేఁట మృతినొందిరి. వారు పైగంబరులవారి 76 బోధనలను ఉపదేశించియున్నారు. అవి హదీసు గ్రంథములలో నున్నవి.

—: 11 బీబీ సఫియ్యాగారు. :—

బీబీసఫియ్యాగారి తండ్రిపేరు హుయీ. తల్లిపేరుజర్రా. వారి తల్లిదండ్రులు గొప్పవంశస్థులు. వారి తండ్రి బనీనజీరునకు సర్దారుగానుండెను. వారితల్లి ఖురైజా సర్దారుయొక్క కుమార్తె. మొట్టమొదట బీబీసఫియ్యాగారి వివాహము సలామువిన్ ముష్కముతో నాయెను. అతడు విడియాకు (తలాఖు) నియ్యగా కనానా అనునతనితో పెండ్లాయెను. అతడుకూడ ఖైబరు యుద్ధములో వధింపఁబడెను. దానిపిదప పైగంబరులవారు బీబీసఫియ్యాగారిని వివాహమాడిరి. పైగంబరులవారికి వారియందు చాల ప్రేమ యుండెను. బీబీసఫియ్యాగారు హజ్రత్ హారూనుగారి వంశమువారు. బీబీసఫియ్యాగారు హిజ్రీ 50 వయేఁట పరలోకమ చేరిరి. జన్నతుల్ బఖీ అనుచోటున వారి సమాధి గావింపఁబడెను. వారుపదేశించిన పైగంబరులవారి

బోధనలు (హదీసులు) వదిగలవు.

—: హజ్‌రత్ పైగంబరులవారి సంతానము. :—

హజ్‌రత్ పైగంబరులవారికి పుట్టిన బిడ్డలందఱును బీబీ ఖదీజా గారియందు గలిగిరి. కాని ఒకబిడ్డమాత్రము బీబీమారియా గారి యందు పుట్టెను. బీబీఖదీజాగారియందు పుట్టినబిడ్డలు హజ్‌రత్ ఖాసిము, బీబీజైనబు, బీబీరుఖయ్యా, బీబీఫాతిమా, బీబీఉమ్మెకుల్సూమ్, హజ్‌రత్ అబ్దుల్లాఅనువారు. బీబీమారియాగారి యందు పుట్టిన బిడ్డపేరు హజ్‌రత్ ఇబ్రాహీము.

—: (1) హజ్‌రత్ ఖాసిముగారు :—

హజ్‌రత్ ఖాసిముగారు పైగంబరులవారికి జ్యేష్ఠపుత్రులు. వారు పైగంబరులవారికి ప్రవక్తపదవి లభింపకముందే పుట్టిరి. వారు రెండేండ్లవయస్సులోనే మృతినొందిరి. హజ్‌రత్ ఖాసిముగారి పేరు సంబంధముతోనే పైగంబరులవారు అబుల్ ఖాసిము (ఖాసిముతండ్రి) అని పిలువబడు చుండిరి.

—: (2) బీబీ జైనబుగారు. :—

బీబీజైనబుగారు పైగంబరులవారి కుమార్తెలలో పెద్దవారు. పైగంబరులవారికి ప్రవక్తపదవిలభింపక పూర్వమే వారు జన్మించిరి. వారికి వివాహవయస్సురాగా అబుల్ ఆసుతో వారి పెండ్లి యైను. అబుల్ ఆసు బదరుయుద్ధములో పట్టువడెను. అతడు విడువబడిన పిదప మక్కాపురములోనేయున్న బీబీజైనబుగారిని మదీనాపురమునకు పంపెదను అని పైగంబరులవారితో వాగ్దానముచేసి వెళ్లెను. అబుల్ ఆసు మక్కాపురముచేరి బీబీజైనబుగారికి తనతమ్ముని తోడుచేసి మదీనాపురమునకు సాగనంపెను. బీబీజైనబుగారు పయనమై పోవునపుడు ఖురైషులు అడ్డ

గించిరి. హబారుబిన్ అస్వదు అనునతఁడు బీబీజైనబుగారిని ఒం
టెనుండి క్రిందపడఁదోసెను. ఆబాధచే బీబీజైనబుగారి గర్భ
స్రావమాయెను. తుదకు బీబీజైనబుగారు మదీనాపురముచేరిరి.
వారి భర్తఇంకను ఇస్లామ్‌లో చేరలేదు. మఱొకపుడు అబుల్
ఆసు ముసల్మానులచేత పట్టువడెను. బీబీ జైనబుగారు అతనికి
అభయమునొసంగిరి. దాని పిదప అబుల్ ఆసు మక్కాపురము
చేరి తన యొద్దనున్న పరులసొత్తు నప్పగించి ఇస్లామ్‌లో చే
రెను. దానిపిదప వారుమక్కాపురము విడిచి మదీనాపురమునకు
వచ్చిరి. బీబీజైనబుగారు హిజ్రీయెనిమిదవయేట మరణించిరి.
బీబీజైనబుగారికి ఇద్దరు బిడ్డలుగలిగిరి. ఒకబిడ్డపేరు ఉమామా.
రెండవ బిడ్డపేరుఅలీ.

—: (3) బీబీ రుఖయ్యాగారు :—

బీబీ రుఖయ్యాగారు బీబీజైనబునకు వెనుకటివారు.
ప్రవక్తపదవి లభింపక పూర్వమే పైగంబరులవారు బీబీరుఖ
య్యాగారిని అబూలహబు యొక్క కుమారుఁడగు ఉత్బాలో
వివాహముచేసియుండిరి. ప్రవక్తపదవి లభించిన పిదప పైగంబ
రులవారు ఇస్లామ్ ప్రచారము చేసిరి. అబూలహబు పైగంబ
రులవారికి విరోధి యాయెను. వాని కుమారుఁడును ఇస్లామ్‌లో
చేరలేదు. పైగంబరులవారి కుమార్తెను విడనాడుము అని
అబూలహబు తనకుమారుఁడగు ఉత్బాలోచెప్పెను. అందుచే
నతఁడు బీబీరుఖ్యయాగారికి విడియాకు నిచ్చెను. దాని పిదప
బీబీరుఖయ్యాగారి వివాహము హజ్రత్ ఉస్మానుగారితో
నాయెను. వారిద్దఱు మక్కాపురము నుండి అబీసీనియాకు వెడ
లిరి. అబిసీనియాకు పోయియున్నపుడుబీబీరుఖయ్యాగారికినొక

బిడ్డగలిగెను. కాని యాబిడ్డ ఆఱు సంవత్సరముల వయస్సు లోనే మృతినొందెను. హజ్‌రత్ ఉస్మానుగారును బీబీరుఖయ్యాగారును అబిసీనియా నుండి మక్కా-పురమునకు తిరిగి వచ్చి మరల మదీనాపురము చేరిరి. బీబీరుఖయ్యాగారు మదీనాపురమునకు వచ్చిన పిదప వ్యాధిగ్రస్తులై మృతినొందిరి. ఆసమయమున బదరుయుద్ధము జరుగుచుండెను. బదరుయుద్ధములో విజయము గలిగెను అనువార్త మదీనాపురమునకు చేరునప్పటికి బీబీరుఖయ్యాగారు సమాధిగావింపఁబడి యుండిరి.

—: (4) బీబీఉమ్మెకుల్సూమ్‌గారు :—

బీబీఉమ్మెకుల్సూమ్‌గారు బీబీరుఖయ్యాగారికన్న చిన్నవారు. మొదట వారి వివాహము అబూలహబుయొక్క రెండవకుమారుఁడగు ఉతైబాఅనువానితోనైయుండెను. కాని ఇస్లామ్ విరోధియగు అబూలహబు మాటప్రకారము ఉతైబా బీబీఉమ్మెకుల్సూమ్‌గారిని విడనాడెను. హజ్‌రత్ ఉస్మానుగారు తమ భార్య మరణించిన పిదప బీబీఉమ్మెకుల్సూమును వివాహమాడిరి. పెండ్లియైన పిదప ఆఱుసంవత్సరముల వఱకు హజ్‌రత్ ఉస్మానుగారితో సంసారముచేసి హిజ్రీ 9 వ యేట బీబీఉమ్మెకుల్సూమ్‌గారు మృతినొందిరి. హజ్‌రత్ ఉస్మానుగారు పైగంబరులవారి యిద్దఱు కుమార్తెలను ఒకతె తరువాత మఱొకతెను పెండ్లాడుటఁబట్టి జున్-నూరైన్ (రెండుజ్యోతులు గలవారు) అను బిరుదులో బిలువఁబడుచుండిరి.

—: (5) బీబీఫాతిమాగారు :—

బీబీఫాతిమాగారు బీబీఉమ్మెకుల్సూమ్‌గారికన్న చిన్నవారు. బీబీఫాతిమాగారి వివాహము హజ్‌రత్ అలీగారితో

నాయెను. దానిఁ గూర్చి ముందు వ్రాసియున్నాము. బీబీఫాతిమాగారికి ఆఱుగురు బిడ్డలు కలిగిరి. వారిపేర్లు హసను, హుసైను, ముహసిను, ఉమ్మెకుల్సూమ్, జైనబు, రుఖయ్యా. ముహసిను రుఖయ్యా అనువారు బాల్యమునందే మృతినొందిరి. హాజ్‌రత్ హసను, హుసైనువారలయొక్క సంతానము మాత్రము వృద్ధిపొందెను. వారిసంతానము ఇప్పటికిఁగూడ నున్నది. హాజ్‌రత్ హసను హుసైనుగారు పైగంబరులవారికి చాలప్రియులైన మనుమలు. బీబీఫాతిమాగారు పైగంబరుల వారుపరలోకముచేరిన ఆఱునెలలపిదప కాల ధర్మమునొందిరి.

—: (6) హాజ్‌రత్ అబ్దుల్లాఃగారు :—

హాజ్‌రత్ అబ్దుల్లాఃగారు పైగంబరులవారికి ప్రవక్త పదవి లభించిన పిదప పుట్టిరి. వారికి తయ్యిబ్ తాహిరు అను బిరుదుగలదు. అబ్దుల్లాఃగారు మక్కాపురములోనే పిన్నతనమునందు మరణించిరి. వారికి పూర్వము హాజ్‌రత్ ఖాసిముగారు మరణించి యుండిరి. పైగంబరులవారి ఇద్దఱు కుమారులును మరణించుటను చూచి ఖురైషులలో సర్దారుఁడగు ఆసుబిన్ వాయిలు ''ముహమ్మదు అబ్‌తరు(మగబిడ్డలేనివారు) అని పలికి నిందించెను. అపుడు దేవుఁడు వానిఁగూర్చి ''ఇన్నషానిఅక హువల్ అబ్‌తరు'' నిన్ను నిందించునట్టి నీవిరోధియే (అబ్‌తరు) సంతానహీనుఁడు అను సందేశము (వహీ) పంపెను. ఆవాక్యము ఖురానెషరీఫులోనిసూరయేకౌసరులోఁగలదు. దేవుఁడు పలవిచ్చినటులే పైగంబరులవారి విరోధియగు ఆసు సంతానహీనుఁడై వాని పేరు తీసికొను వారు కూడలేకుండ వానివంశము నశించెను. పైగంబరులవారి ప్రైహిక సంతానము వారిమను

మలగు హజ్‌రత్ హసను హజ్‌రత్ హుసైనుగార్లచే లోక ములో వేలకొలఁది యిప్పటికిఁ గలదు. దేవుని యనుగ్రహ ముచే ఖియామతు (ప్రళయకాలము) వఱకు నుండును. అసం తానమే కాక పైగంబరులవారిని తలఁచునట్టి కోట్లకొలఁది ఆత్మిక సంతానము గలదు. అది వారియుపదేశము పొందిఇస్లా మ్‌లో చేరిన మానవుల సంఖ్య. పైగంబరులవారు పరలోకము చేరి యిప్పటికి 1343 సంవత్సరములాయెను. అప్పటినుండి యిప్ప టివఱకు గడచిన ముసల్మానుల సంఖ్య కోట్లకొలఁదిగదా! మఱియు లోకముఅంతము వఱకు నెన్నికోట్లు ముసల్మానులగు దురో చదువరులేయూహింపవలెను. ప్రతి ముసల్మానుభక్తుఁడు ను పైగంబరులవారిని తలఁపని గడియుగలదా! అట్టిసంతానము కన్నగొప్ప సంతానము వేఱుగలదా!

హజ్‌రత్ ఇబ్రాహీముగారు పైగంబరులవారికిఁ గలి గిన బిడ్డలలో నందఱికన్న వెనుకటి వారు. వారు హాజ్రా యెని మిదవయేఁట జననమొందిరి. వారితల్లి పేరు బీబీమారియా. బీబీ మారియాగారిని గూర్చి ముందు వ్రాసియున్నాము. హజ్‌రత్ ఇబ్రాహీముగారుండు చోటు మదీనాపురమునుండి కొన్నిమైళ్ళ దూరమున నుండెను. పైగంబరులవారు అచటికి పోయి తమ బిడ్డను చూచుచుండిరి. హజ్‌రత్ ఇబ్రాహీముగారు 18 నె లల వయస్సులోనే మరణించిరి. వారు మరణించిన దినము సూ ర్య గ్రహణమాయెను అని చెప్పుకొనసాగిరి. పైగంబరులవారు దానిఁగూర్చి బోధచేసిరి. ఆవిషయము ముందువ్రాసియున్నాము.

అమానుషములు (మోజిజే)

అరబీ భాషలో అమానుషమును మూజిజా అనుదురు. మూజిజా అనఁగా లొంగఁజేయునది. ఎదురుపక్షమువార్లు చేయులేక పోవునది. తెనుఁగులో దానిని అమానుషము అని చెప్పుదురు. మానవులు చేయలేనిది. మానవుల శక్తికి మించినది. సర్వశక్తిగల దేవుఁడు తనప్రవక్తలచే చేయించునది. దేవుని ప్రవక్త దేవునాజ్ఞచే నెట్టిసాధనములులేక గొప్పగొప్ప కార్యములుచేసి చూపునది. అమానుషములు చూపు ప్రవక్తనిజముగ దేవునిప్రవక్తయని ప్రజలకు తెలియనగును. ఎట్లు దేవుఁడు తన శక్తిచే సృజించినట్టి భూమ్యాకాశములను సూర్యచంద్రాదుల ను సర్వజగత్తునుమానవులు చేయలేరోయటులే దేవుఁడుతన ప్రవక్తలచే చూపుఅమానుషములను మానవులుచేయలేరు. ప్రవక్త కూడ తానుస్వయముగ దేవు నాజ్ఞలేనిదిఅమానుషములు చూపలేఁడు. ఎందుకన అవి దేవుని సర్వశక్తిచే సంభవించునవి. అమానుషము రెండు విధములు. ఒకటి విద్యా సంబంధమైనది. రెండవదిక్రియాసంబంధమైనది. వానినే ఇల్మీఅమలీమూజిజా అనుదురు. దేవుఁడు పూర్వమునుండిపంపిన సమస్తప్రవక్తలకుఆయా కాలమున కునుచితమైన (మూజిజా) అమానుషము లొసంగెను. క్రియా సంబంధమైన అమానుషములు ఆయా సమయములలో సంభవించి పోవును. కాని విద్యా సంబంధమైన అమానుషములు ప్రవక్తయనంతరముకూడ నుండును. ప్రవక్తల దివ్యజీవ చరిత్రమే గొప్ప అమానుషమైనది. వారి చరిత్రము, వారి సుగుణములు, వారిప్రతివిషయము అమానుషమే. అట్టి చరిత్రము ఇతర మానవులది కానేరదు. దేవుఁడు హజ్రత్ ముహమ్మద్

రసూలు వారికి నసేక అమానుషముల నొసంగెను. హజ్రత్ పైగంబరులవారి దివ్యజీవిత చరిత్రము వారి సుగుణములు వారి మహిమము పరికిది గొప్ప యమానుషము. దేవుడు పైగంబరులవారికి నొసంగిన అమానుషములలో 'ఖురానెషరీఫు' ముఖ్యమైనది. ఖురానెషరీఫు విద్యా సంబంధమైన అమానుషము నిత్యముగా నుండునది. పరిళయమువఱకు నుండునది. దేవునిచే ఖురానెషరీఫు హజ్రత్ పైగంబరులవారికి లభించి యిప్పటికి 1367 సంవత్సరము లాయెను. దాని అమానుషము స్పష్టమైనది. అయిన దాని అమానుషమును మహిమను దెలుపు కొన్ని హేతువులను వ్రాయుదుము.

ఖురానెషరీఫు దేవదత్తగ్రంథము. హజ్రత్ పైగంబరులవారు స్వయముగ పలికినది కాదు. ఖురానెషరీఫు దేవుని వాక్కు. దేవుడు దానిని జిబ్రీయీలుదూతమూలమున పైగంబరులవారికి నొసంగెను. ఎట్లు దేవుడు అనాదియో అటులే దేవుని వాక్కు కూడ అనాది. ఖురానెషరీఫు అరబీభాషలో నున్నది. హజ్రత్ పైగంబరులవారు అరబ్బులు. పైగంబరులవారు "ఉమ్మా" అను విషయము వారి దివ్యజీవితచరిత్రము చదివిన వారికి స్పష్టమగును. ఉమ్మా అనగా చదువను వ్రాయను తెలియనివాడు. పైగంబరులవారు బాల్యమునుండియు నలువదియేండ్ల వయస్సువఱకు విద్య నేర్చియెఱుంగరు. ఏ యుపాధ్యాయునియొద్దను వారు విద్యాభ్యాసముచేసినవారుకారు. అందుచే పైగంబరులవారికి ఉమ్మా అను బిరుదుగలిగెను. నలువది సంవత్సరములైన పిదప దేవుని సన్నిధినుండి వారికి పరిపక్వపదవి లభించెను. దేవునిచే పైగంబరులవారికి ఖురానెషరీఫు

నొసంగఁబడు చుండెను. ఆదైవసందేశము విని మక్కా-ఖురైషులు పైగంబరులవారికి విరోధులైరి. ఖురానెషరీఫు శైలి అమానుషమైనది. అరబ్బులలో గొప్పగొప్పకవులుండి అరబీభాషయందు ప్రవీణులైయుండిరి. మక్కా-ఖురైషులును ఇతరఅరబ్బులును తమ అరబీభాషయందుఁగల పాండిత్యముచే అరబ్బులు కానివారిని అజమీ (మూఁగలు) అని చెప్పుచుండిరి. అట్టి అరబ్బులు పైగంబరులవారిని గూర్చి సందేహించినపుడు ''మేము మా సేవకునికి నొసంగిన గ్రంథమునుగూర్చి మీకు సందేహమున్నచో మీరు దానివంటి యొక సూరా (కొన్నివాక్యముల సమూహము) ను కల్పించి తీసికొనిరండు. మఱి దేవుని నప్ప మిగిలిన మీసమస్త సహాయులను పిలిచికొనుఁడు. మీరు సత్యవంతులైనచో మీరు చేయలేక పోతిరా, మఱెన్నఁడును మీరు చేయలేరు. కావున నరులును, రాళ్లును, ఇంధనములుగా నుండు నరకాగ్ని నుండి భయపడుఁడు'' ''మానవులును జిన్నాతులును కలిసి యిటువంటి ఖురాను తెచ్చుటకు యత్నించి ఒకరికొకరు తోడుపడినను ఖురాను వంటిది చేసి తీసికొనిరాలేరు అని పలుకుము.'' మీరుకూడ ఖురానువంటి పదిసూరాలను కల్పించి తీసికొనిరండు అని పలుకుము'' అను ఖురానువాక్యములచే అరబ్బులకును సమస్త మానవులకును చాలెంజు ఒసంగఁబడెను. ఆవాక్యములువిని ఇస్లామ్ విరోధులకెంతరోషమువచ్చెనో చదువరులే యూహింపవలెను. అరబీభాషలో పాండిత్యముగల విరోధులు ఖురానును మాఱొనలేక పైగంబరులవారి ప్రాణవిరోధులై తుదకు యుద్ధముకూడ చేసిరి. కాని ఖురానెషరీఫు వంటి యొక వాక్యమును కల్పింప లేకపోయిరి. అందుకు

సైగంబరులవారి దివ్యజీవితచరిత్రమేసాక్షి. కావున ఖురానెషరీఫులోని శైలినిబట్టియుదాని తీరునుబట్టియు అదిదేవుని గ్రంథమును అమానుషమును అని విశదమగుచున్నది. ఖురానెషరీఫులోని ధర్మములను దానిభావములను చూచిన అదియమానుషమనియు దేవదత్త గ్రంథమనియు విశదమగును. అది యెట్లన దేవ, ఆత్మ దేహ, ఇహలోక, గృహస్థరాజకీయ పరలోక సంబంధమైన విషయములును ధర్మములును, చట్టములును, ఖురానెషరీఫులోఁ గలవు. ఆ ధర్మములు, చట్టములు, విషయములు మానవశక్తిజ్ఞానములకు మించినవి. మానవులలో మేధాశక్తిగలవారు నిర్మించిన చట్టములు కాలము ననుసరించి మారుట మనము చూచుచున్నామగదా! కాని ఖురానెషరీఫులోని ధర్మములు చట్టములు ఇప్పటికి 1367 యేండ్లు అయినను మార్పుచెందక అమలులోనున్నవి. ప్రళయమువఱకును అనుసరింపఁదగినవి. అట్టి చట్టములు ధర్మములు చదువను వ్రాయను తెలియని ఉమ్మి బిరుదుగల హజ్రత్ ముహమ్మద్ సైగంబరులవారు తామె స్వయముగా కల్పింపఁగలరా! దేవుఁడే యట్టిచట్టములను ధర్మములను నిర్మింపవలెను కాని మానవునిచేత కానేరదు. కావున అట్టిధర్మములును చట్టములును భావములును గల ఖురానెషరీఫు దేవుని గ్రంథమే అని తేట తెల్లమగుచున్నది. ఖురానెషరీఫులోనున్న ధర్మములను చట్టములను విషయములను వివరించి వ్రాయుటకు నిచట వీలులేదు. దానికిఁగాను ఖురానెషరీఫు యొక్క తర్జుమా వ్యాఖ్యాన గ్రంథములు తగినవి. కావునేమేము వదలుదుము. ఖురానెషరీఫులోపూర్వము గడచిన ప్రవక్తలయొక్కయు వంశములయొక్కయు నిజమైన వృత్తాంతములు వివరింపఁబడినవి.

అట్టివృత్తాంతములు నిజమైనరూపముగ తెలుపుట సర్వజ్ఞుడగు దేవునిచేనగును. కాని చదువను వ్రాయను తెలియని పైగంబరులవారు స్వయముగాఁజెప్పలేరు. కావున ఖురానెషరీఫు దేవుని గ్రంథమనియు అమానుషమనియు నిశ్చయమగుచున్నది. ఖురానెషరీఫులో రాఁబోవువిషయములనుగూర్చి సంభవింపకపూర్వమే ప్రకటింపఁబడెను. ఆవిషయములు ఖురానెషరీఫులో ప్రకటింపఁబడినట్లే సంభవించినవి. కావున ఖురానెషరీఫు దేవుఁడొసంగిన గ్రంథము అని రుజువగుచున్నది. వానిలో కొన్నిటిని మాత్రము ఇచ్చట వ్రాయుదుము. హిజ్రత్ పైగంబరులవారు మక్కాపురములోనుండి ఇస్లామ్ ప్రచారముచేయుచుండిన కాలమున రోమనులకును పారసీకులకును మధ్య యుద్ధము జరిగి రోమనులుఓడిపోయిరి. రోమనులు క్రైస్తవులు. పారసీకులు అగ్నినిపూజించువారు. ఇస్లామ్‌నకువిరోధులైన మక్కాఖురైషులు రోమనులు ఓడిపోయిరి అను వృత్తాంతమువిని చాలసంతసించిరి. రోమనులు ఏసుక్రీస్తు ప్రవక్త గారిని విశ్వసించువారు. అందుచే ముసల్మానులకు దుఃఖము గలిగెను. ఖురైషులు ముసల్మానులను నిందింపసాగిరి. అపుడు దేవుఁడు ఖురానెషరీఫులో రోమనులు తిరిగిజయింతురు అను ప్రకటన నిట్లుకావించెను. 'సమీపములోనున్న దేశములో రోమనులు పారసీకులచే ఓడింపఁబడిరి. కాని కొన్ని సంవత్సరములలోనే పరాజితులైన రోమనులు తిరిగి పారసీకులపై విజయము పొందుదురు.'' ఆ ప్రకటన ననుసరించియే తొమ్మిది సంవత్సరములలోనే తిరిగి రోమనులు పారసీకులను జయించిరి.

పైగంబరులవారును ముసల్మానులును మదీనాపురము

చేరిన పిదప ముసల్మానులు ఎట్టి భయములేకుండ మక్కాపుర ములోమరల ప్రవేశింతురు అని దేవుడు ఖురానెషరీఫులో సెలవిచ్చెను. దేవసందేశము వచ్చినపుడు మక్కాఖురైషుల బలమును బట్టి చూడ ముసల్మానులు తిరిగి మక్కాపురము ప్రవేశింతురను ఆశ లేకుండెను. అయిన దేవుడు సెలవిచ్చినట్లే సైగంబరులవారునుముసల్మానులునుమక్కాపురవిజయమునాడు ఎట్టిభయములేకుండ ప్రవేశించిరి. ఖురాను వాక్యమిట్లున్నది. ''దేవుడు కోరినచో మీరు తప్పక నెట్టిభయము లేకుండ శాంతితో మస్‌జిదెహరామ్ (మక్కా)లో ప్రవేశించెదరు.''

సైగంబరులవారును ముసల్మానులును విరోధులచే హింసింపఁ బడుచున్న కాలమున దేవుడు ముసల్మాను భక్తులకు లోక రాజ్యమొసంగుదును అని ఖురానెషరీఫులో సెలవిచ్చెను. ఆదేవోక్తి ప్రకారమే ముసల్మాను భక్తులు కొన్ని సంవత్సరముల లోపలనే ఆఫ్రికా ఆసియా యూరోపు దేశములను పాలింపసాగిరి. అట్లు దేవుడు ఖురానెషరీఫులోఁ గావించిన ప్రకటనలు నిజమగుటచే ఖురానెషరీఫు దేవుని గ్రంథమనియు అమానుషమనియు రుజువగుచున్నది. లోక రాజ్యమొసంగుదును అని సెలవిచ్చిన దేవుని వాక్కు ఖురానెషరీఫులో నిట్లున్నది. ''ముసల్మానులై సత్కార్యములు చేయునట్టి వారికి లోకరాజ్యము (ఖలాఫత్) నిచ్చెదను అని దేవుడు వాగ్దానము చేయుచున్నాఁడు.'' ముసల్మానులకును మక్కాఖురైషులకును బదరు అనుచోటున యుద్ధము సంభవింపకముందే ''ఖురైషుల సైన్యము ఓడిపోయి వీఁపుచూపి పాఱిపోవును'' అని ఖురానెషరీఫులో దేవసందేశము (వహీ) వచ్చెను. ఆశమయమున

మక్కా-ఖురైషుల సైన్యము సమస్త యుద్ధ ఆయుధములతో నలంకరింపఁబడి విజృంభించుచుండెను. ఖురైషుల సైన్యము వేయి మంది వఱకుండెను. పైగంబరులవారి సైన్యము 313 మంది మాత్రమే. ముసల్మానుల యొద్ద యుద్ధ ఆయుధములు సరిగా లేకుండెను. అట్టి స్థితిలో ముసల్మానులకు విజయము గలుగును అనునమ్మిక యుండఁగలదా! అట్టిసమయమున ఖురానెషరీఫులో ప్రకటింపఁబడిన దేవోక్తి పూర్తియై, ఖురైషులు ఓడిపోయి ముసల్మానులకు విజయము గలిగెను. అందుచే ఖురానెషరీఫు దేవుని గ్రంథమనియు అమానుషమనియు రుజువగుచున్నది. అట్టిఅమానుషగ్రంథము హజ్‌రత్ ముహమ్మద్ వారికి దేవుఁడు ఒసంగుటచే వారు ప్రవక్తలు అయిరి. ఇస్లామునకు పూర్వము అనేక మతగ్రంథములుండెను. వానిలో తారతమ్యములు గలిగెను. అందుచే ఖురానెషరీఫును గూర్చి దేవుఁడు తారతమ్యములుగలుగకుండ సంరక్షింతుననిసెలవిచ్చెను. అది యిట్లున్నది. 'మేమే ఖురానెషరీఫు నొసంగితిమి. మఱియు మేముదానిని సంరక్షింతుము' దేవుఁడు సెలవిచ్చినటులే ఖురానెషరీఫులో ఒకఅక్షరభేదము లేక ఎట్టి తారతమ్యములు గలుగక హజ్‌రత్ పైగంబరులవారికి నొసంగినట్లులే బద్రముగానున్నది. లిఖిత రూపమునే గాక ఖురానెషరీఫు లక్షలకొలఁది ముసల్మానుల హృదయములలో కంఠపాఠముగ బద్రముగనున్నది. ముసల్మానులలో బాలురేమి వృద్ధులేమి స్త్రీపురుషులేమి అందఱును ఖురానెషరీఫును పూర్తిగ తమ తమ హృదయములలో బద్రముగానుంచియున్నారు. అట్లు ప్రతివారికి కంఠపాఠమగుట ఖురానెషరీఫుయొక్క మహిమయే. అట్లు ఇతర మతగ్రంథములు పూ

ర్శిగ కంతోక్తియగుట మేము విని యెఱుంగము. కావున పై నుదహరింపఁబడిన హేతువులచే ఖురానెషరీఫు దేవుని గ్రంథ మనియు అమానుషమనియు రుజువగుచున్నది. ఇఁక ఖురానె షరీఫులో నుండిన పైగంబరులవారి యమానుషములను కొన్ని టిని వ్రాయుదుము.

—: చంద్రుఁడు చీలిపోవుట :—

హజ్రత్ పైగంబరులవారు మక్కాపురములో నున్న కాలమున ఒకరాత్రి అబూఖుబైసు అనుకొండయొద్ద కూర్చుం డియుండిరి. అపుడు అబూజెహలు అబూలహబు మొదలైన మక్కాఖురైషులు పైగంబరులవారి సన్నిధికివచ్చి "ఓ ముహ మ్మద్ నీవు నిజముగ దేవుని ప్రవక్తవైనచో పూర్ణచందుని రెండుభాగములగా చీల్చివేయుము." అని పలికిరి. అపుడు పై గంబరులవారు దేవుని సాన్నిధ్యమున ప్రార్థించి దేవునాజ్ఞచే పూ ర్ణచందునివైపు చూపుడు వ్రేలిచే సైగచేసిరి. తత్క్షణమే చం దుఁడు రెండుభాగములుగా చీలి తిరిగి కలిసిపోయెను. అది చూచి ఖురైషులు ఓహో యిది గొప్ప జాలవిద్యగానున్నదే యని చెప్పసాగిరి. రెండవదినము చుట్టుపట్లున్న గ్రామములవా రును, ఇతర ప్రయాణికులును 'చంద్రుఁడు రెండుభాగములుగ చీలిపోవుట మేముచూచితిమి' అని ఖురైషులయొద్ద సాక్ష్యము పలికిరి. ఆయమానుషమునుగూర్చి ఖురానెషరీఫులో నిట్లున్నది. "ఖియామతు సమీపించెను. చంద్రుఁడు చీలిపోయెను. కాఫర్లు అమానుషమగు సూచన చూచినను తిరస్కరింతురు. సదాగా వచ్చుచున్న జాలవిద్య యని వారు పలుకుదురు." (సూరయే ఖమరు) ఆకాలమున మలాబారు ప్రాంతమునపలుచున్న చీరా

మలు పీదోమలు అను రాజు తన జ్యోతిషశాలలో ఆరాత్రి చం
ద్రుడు చీలిపోవుట చూచి దాని లిఖించెను. ఆవిషయము తా
రీఖె ఫరిష్తాలోను బ్రిటిషువారిచే లిఖింపబడిన మలేబారుమ్యా
నులులోను వివరముగానున్నది.

ఒహుదుయుద్ధము ఘోరముగా జరుగుచున్నపుడు పై
గంబరులవారు ఒకపిడికెడు మను తీసికొని శత్రుసైన్యముపై
విసరివేసిరి. ఆమన్ను ఖురైషుసైనికుల కన్నులలో పడి వారు
ఆబాధచే యుద్ధభూమి విడువవలసివచ్చెను. దాని విషయము ఖు
రానెషరీఫులో సిట్లున్నది. 'వమారమైత-ఇజ్-రమైత-వలాకిన్న
ల్లాహరమా-''ఓ ప్రవక్త! నీవు తడికెడుమన్నును విసరివే
సినపుడు, నీవు వేయలేదు. కాని దేవుడు విసరివేసెను. ఒకపిడి
కెడుమన్ను సహస్రసైనికుల కండ్లలో పడుట దేవుని మహిమ
గాక మానవునిచేతనగునా! అట్టిదియేగదా అమానుషము. ఇక
హదీసు గ్రంథములలోనున్న యమానుషములనువార్యుదుము.

హిజ్రత్ పైగంబరులవారు తమకుపవిత్రపదవిలభింపక
పూర్వమును, లభించిన తరువాతను రాళ్లుతమకు చేయు సలా
మ్‌ను వినుచుండిరి.

—: స్తంభము ఏడ్చుట :—

హిజ్రత్ పైగంబరులవారు మదీనాపురమువచ్చినపిదప
మసీదుకట్టిరి. దానిలో ''మింబరు'' లేకుండెను. మసీదులో నొక
ఖర్జూరపుకొయ్య స్తంభముండెను. పైగంబరులవారు బోధించు
నపుడు దానిని ఆనుకొనుచుండిరి. తరువాత మింబరు (మెట్లుగ
లపీఠము) చేయబడెను. ఒక శుక్రవారమునాడు పైగంబరుల
వారు దానిపై నిలిచి బోధచేయసాగిరి. తత్క్షణము ఖర్జూరపు

స్తంభమునుండియేడ్చుశబ్దము వినబడెను. అదివిని పైగంబరుల వారు మింబరు(పీఠము)నుండి దిగివచ్చి యాస్తంభముపై చెయ్యి నుంచి దానిని ఓదార్చి కౌగిలించుకొనిరి. అపుడు ఆస్తంభము శాంతిపడెను. దానిపిదప పైగంబరులవారు తమశిష్యులతో అది యేడ్చుటకు కారణమిట్లుపదేశించిరి "ముందు అదిదేవుని స్తుతి వినుచుండెను. నేనుదానిని ఆనుకొనుటను వదలి మింబరుపై నెక్కి బోధించుచుండుటవలన దానికిగాను దుఃఖించి యేడ్చెను." ఒకతూరి పైగంబరులవారు మింబరుపై నిలిచి బోధించుచు దేవునిమహిమనుగూర్చి యుపదేశించుచుండిరి. దాని మహిమచే మింబరు వణకసాగెను. పైగంబరులవారుకూడ కదలుచుండిరి.

ఖన్దకు (అగడ్త) యుద్ధములో అగడ్తత్రవ్వునపుడు ఒక రాతిబండ పడెను. ముసల్మానులందఱు కలిసి దానిని పగులగొట్టుటకు యత్నించిరి. కాని సాధ్యముకాకుండెను. తుదకు వారు పైగంబరులవారితో విన్నవించిరి. పైగంబరులవారు యాబండ పైస్తుతితో నొక దెబ్బకొట్టగానే ఆబండపగిలి యిసుకవలె నాయెను.

ఒకతూరి హజ్రత్ పైగంబరులవారును హజ్రత్ అలీ గారునుపోవుచుండిరి. మార్గమందున్న చెట్లును రాళ్లును "అస్సలాము అలైకుమ్ యారసూలల్లాహ్" అని సలామ్ చేయసాగెను. ఆశబ్దము హజ్రత్ అలీగారికికూడ వినబడుచుండెను.

ఒకతూరి హజ్రత్ పైగంబరులవారును హజ్రత్ అబూబగరుగారును హజ్రత్ ఉమరుగారును హజ్రత్ ఉస్మానుగారును ఒహుదుకొండపై నిలిచియుండిరి. అపుడు కొండకదలసాగెను. పైగంబరులవారు అది చూచి తమ పాదమును కొం

డపై పెట్టి శాంతింపుము. నీపైన నిలిచియున్నవారిలో దేవుని ప్రవక్త, సిద్దీఖు(సత్యవాది), ఇద్దఱుషహీదులు (వధింపఁబడువారు) ఉన్నారు అని పలుకఁగానే కొండకదలక నిలిచెను. (హజ్‌రత్ అబూబకరువారికి సిద్దీఖు అనుబిరుదుగలదు. పైగంబరులవారు ఉపదేశించినట్లే హజ్‌రత్ ఉమరుగారును ఉస్మానుగారును దుష్టులచే వధింపబడిరి.)

—: వృక్షములు నడచుట :—

ఒకతొరి పైగంబరులవారు ప్రయాణములోనున్నపుడు మలమూత్ర విసర్జనమునకై యత్నించిరి. మైదానములో నెచటను మఱుఁగు చోటు కనఁబడలేదు. కాని దూరమున రెండుచెట్లు కనఁబడెను. పైగంబరులవారు ఒకచెట్టును సమీపించి దానికొమ్మను పట్టుకొని దేవునాజ్ఞచే నావెంబడి రమ్ము అని పలుకఁగా ఆవృక్షము పైగంబరులవారివెంట నడవసాగెను. మరల పైగంబరులవారు రెండవ చెట్టుదగ్గఱ పోయి దానిని పిలిచిరి. ఆ వృక్షముకూడ పైగంబరులవారిని వెంబడిండెను. మరల ఆరెండు చెట్లను చేర్చి దేవునాజ్ఞచే కలిసికొనుఁడు అని పలుకఁగానే యారెండు వృక్షములు కలిసికొనెను. అపుడు పైగంబరురవారు ఆచెట్టు మఱుఁగున తమ కార్యము నిర్వర్తించుకొని తిరిగి యావృక్షములను దాని దానిచోటునకు పంపివేసిరి. అట్లు అనేకప్రయాణ సమయములలో పెక్కుసారులు సంభవించెను. పైగంబరులవారు, ఒకతూరి మక్కాకాఫిర్లు చేయుచున్న బాధలచే దుఃఖించుచు కూర్చుండియుండిరి. అపుడు జిబ్రయీలుదూతవచ్చి విచారించెను, పైగంబరులవారు తను చింతను బోఁగొట్టుకొనుటకై యేదైన మహిమచూపుము

అని దేవుని ప్రార్థించిరి. మైదానములోనున్న యొక చెట్టును పిలువుము అని దేవునాజ్ఞయాయెను. పైగంబరులవారు వృక్ష మును రమ్మని పిలువఁగానే యావృక్షము తనస్థలముపీఁడి పైగం బరులవారి యెదుటవచ్చి నిలిచెను. తిరిగి దానిపొమ్మని పైగం బరులవారు ఉపదేశింపఁగా అది పోయి తనస్థలములోనిలిచెను.

ఒకతూరి పైగంబరులవారు ప్రయాణములో నుండిరి. ఒకపల్లెటూరివాఁడు పైగంబరులవారి కంటఁబడెను. పైగంబ రులవారు వానికి బోధించిరి. అపుడతఁడు మీరు దేవునిప్రవక్త లని ఎవరు సాక్ష్యమిచ్చెదరు అనియడుగఁగా ఎదుట నున్న వృ క్షము సాక్ష్యమిచ్చును అనియుపదేశించి పైగంబరులవారు దూరమున నున్న వృక్షమును పిలిచిరి. తక్షణమే యావృక్షము పరుగెత్తుచు పైగంబరులవారిని గూర్చిమూఁడుమార్లు సాక్ష్య మిచ్చి తిరిగి తనచోటునకు పోయినిలిచెను. ఆమహిమనుచూచి యతఁడు ఇస్లామ్‌లో చేరెను.

—: ఖర్జూరపువృక్షము నుండి పండ్లగుచ్ఛము దిగివచ్చుట :—

ఒకదినము పైగంబరులవారి సన్నిధికి ఒక పల్లెటూరి వాఁడు వచ్చి మీరు ప్రవక్తలని నేను ఎట్లు నమ్మవలెను అని విన్నవింపఁగా చెట్లపైనున్న ఖర్జూరపు పండ్లగుచ్ఛముదిగి వచ్చి నచో నీవు నమ్ముదువా అని అడిగిరి. అవును నమ్ముదును అని విన్నవింపఁగా నెదుటనున్న వృక్షములోని గుచ్ఛమును పిలిచిరి. తక్షణమే యాపండ్ల గుచ్ఛము చెట్టునుండి దిగివచ్చెను. మరల పొమ్మని చెప్పఁగా ఆగుచ్ఛము తిరిగి చెట్టులోఁబోయి చేరుకొ నెను. అతఁడు ఆయమానుషమైన మహిమనుచూచి తక్షణము ఇస్లామ్‌లో చేరెను.

—: పాలులేని మేకనుండి పాలుపిదుకుట.

అబ్దుల్లాబిన్ మస్ఊదు ఇస్లామ్‌లో చేరకముందు తన మేకలను మేపుచుండెను. ఒకతూరి పైగంబరులవారతని యొద్దకుబోయి పాలున్నదా అని అడుగగగ, లేదు అని అబ్దుల్లాబిన్ మస్ఊదు చెప్పెను. సరే అనిపలికి పైగంబరులవారు ఒకమేకను పట్టుకొనిపితుకసాగిరి. తక్షణమే పాలురాసాగెను. ఆపాలు పైగంబరులవారు తాగిగి మిగిలినదిఅబ్దుల్లాబిన్ మస్ఊదునకు నిచ్చిరి. ఆయమానుషమును చూచి అబ్దుల్లాబిన్ మస్ఊదు ఇస్లామ్‌లో చేరెను.

ఒకతూరి యొకబంటు పిచ్చిదిగాపజిలను తొందఱ పెట్టసాగెను. ఆవిషయము పైగంబరులవారికిదెలిసి దాని దగ్గఱకుబోవ యత్నింపగా ప్రజలుఓరసూల్లాహి ఆబంటు కుక్కవలె కఱచును అని విన్నవించిరి. అప్పుడు పైగంబరులవారు నాకు దానిభయము లేదు అనిపలికి దానిమీపింపగా ఆయొంటు పైగంబరులవారి నెదుటవచ్చి తన మెడను పైగంబరుల వారి పాదముల వైపున చూచి నిలిచెను. అప్పుడు పైగంబరుల వారు దానిపైతమచెయ్యినుంచిదాని యజమానునికి దాని నప్పగించిరి. పజిలు ఆమహిమనుచూచి చాల ఆశ్చర్యమునొందిరి.

ఖైబరు యుద్ధసమయమున హజ్‌రత్ అలీగారి కన్నుల లో చాల బాధకలిగెను. కన్నులు తెఱచి చూచుటకుగూడ వీలులేకుండెను. అట్టి స్థితిలో పైగంబరులవారు అలీగారి కన్నులలో తమ ఉమ్మినికాటుకగా తగిలించిరి. తక్షణమే కంటి బాధ తొలగి నెమ్మదియాయెను.

హజ్‌రత్ అబ్దుల్లాబిన్ అతీకుగారు అబూరాఫేయూ

దునివధించి మేడదిగి వచ్చునపుడు మెట్లుజారి కిందపడిపోగా వారి కాలు విఱిగెను. అపుడు వారివెంటనున్నవారు వారినెత్తుకొని పైగంబరులవారి సన్నిధికి తీసికొనివచ్చిరి. అపుడు పైగంబరులవారు తమ దివ్యహస్తమును గాయము తగిలియున్న కాలిపై లిప్పిరి. తక్షణమే వారి గాయము స్వస్థతనొంది పూర్వము కంటె నెక్కుడు బలము కాలియందుఁ గలిగెను.

ఒకతూరి పైగంబరులవారిసన్నిధికి ఒకగుడ్డివాఁడువచ్చి తనకు గలుగుకష్టములు విన్నవించెను. అపుడుపైగంబరులవారు అతనితో నీవు వజూచేసి ప్రార్థన సలుపుము. నెమ్మదిపొందుదువు అని పలుకఁగా నతఁడు అటులే చేసెను. తక్షణమే యతని గుడ్డితనమపాయి బాగుగ చూడగలిగెను.

ఒకపుడు యుద్ధములో ఖితాదాబిన్‌నోమానుగారి కంటిగుడ్లుబయటికివచ్చి వారికి చాల బాధ కలుగుచుండెను. హాజ్‌రత్ పైగంబరులవారు కంటిగుడ్లను తమ దివ్యహస్తములచే నెత్తికంటిలో సరిగానుంచగానే పూర్వమువలె కన్నులు బాగుపడిబాధ లొలఁగెను.

—: దయ్యము తొలఁగుట :—

ఒకతూరి పైగంబరులవారు ప్రయాణము చేయుచుండఁగ నొకస్త్రీ తనబిడ్డనుతీసికొనివచ్చి "ఓరసూలల్లాహ్ నాబిడ్డకు దినమునకు రెక్కుతూర్లు దయ్యము పట్టుచుండును"అని విన్నవింపఁగా "ఓ దేవుని శత్రువా వదలిపొమ్ము. నేను దేవుని ప్రవక్తను" అనిమూఁడుతూర్లు పలుగఁగానే యాదయ్యముబిడ్డను వదలిపోయెను. బిడ్డ స్వస్థత నొందెను.

హాజ్‌రత్ పైగంబరులవారుమదీనాపురమునుండికాబా

యాత్ర (హజ్) కొఱకు పోయి యుండినపుడు, ఒక స్త్రీ తనమూఁగ బిడ్డను పైగంబరులవారి సన్నిధికి తీసికొనివచ్చెను. అపుడు పైగంబరులవారు నీళ్లుతెప్పించి తమ దివ్యహస్తములు కడిగి పుక్కిళ్లుచేసి యానీళ్ళను బిడ్డకు త్రాపి కొంచెము బిడ్డపై చల్లుటకై సెలవిచ్చిరి. ఆ స్త్రీ యటులే చేయఁగా బిడ్డ పలుక సాగెను.

ఒకతూరి హజ్రత్ అలీగారు చాల జబ్బుపడిరి. చావు వచ్చిన మేలు అని అలీగారు దుఆచేసిరి. ఆవిషయము పైగంబరులవారికిఁ దెలిసి అట్లు చేయవలదు అని వారిస్వస్థత కొఱకు దుఆచేసిరి. అపుడు అలీగారు నెమ్మది పొందిరి.

ముహమ్మద్ బిన్ హాతిబు బాల్యమందు అగ్నిలోఁబడి కాలిపోఁగా నతనితల్లి యాతనిని హజ్రత్ పైగంబరులవారి సన్నిధికి తీసికొనివచ్చెను. అపుడు పైగంబరులవారు తనుయుమ్మిని దీసి యాబిడ్డదేహమునకు రాచిరి. తక్షణమే గాయములు మాని బిడ్డస్వస్థత నొందెను.

ఒకతూరి పైగంబరులవారి సన్నిధిని ఒకరువచ్చి "ఓ ప్రవక్తల్లాహి నాసహోదరునికిపిచ్చిపట్టినది.మీరుదుఆచేయుఁడు" అని విన్నవింపఁగా మీ సహోదరుని నాయొద్దకు తీసికొనిరండు అని పలికిరి. అతఁడుపోయి పిచ్చివానిని తీసికొనిరాఁగా పైగంబరులవారు ఖురానెషరీఫును పఠించి వానిపైనూదిరి. తక్షణమే వాని పిచ్చి కుదిరి నెమ్మదిపొందెను.

—: ఆహారములో వృద్ధిగలుగుట :—

ఒకదినము హజ్రత్ అబూతల్హాగారు, హజ్రత్ పైగంబరులవారు ఆఁకలిగొని యుండుట చూచి తమయింటి

నుండి కొన్ని రొట్టెలు అనసుగారిచేత పైగంబరులవారి సన్నిధికి పంపిరి. పైగంబరులవారు ఒకరిద్దఱికి చాలునన్నియూ రొట్టెలను డెబ్బది యెనుబది శిష్యులు తృప్తి చెందునట్లుగ భుజింపఁజేసిరి.

ఖన్దఖు (అగడ్త) యుద్ధ సమయములో హజ్రత్ జాబిరుగారు పైగంబరులవారికి విందు చేసిరి. విందుఆహారములో నొకమేక కొంతరొట్టెపిండి మాత్రముండెను. అది కొందఱికి మాత్రముచాలునది. విందువిషయము తెలిసి అగడ్తత్రవ్వుచున్న ముసల్మానులందఱిని పైగంబరులవారు జాబిరుగారి గృహమునకు విందుకుఁగాను పిలిచికొనిపోయిరి. పైగంబరులవారు తమ దివ్యహస్తములతో రొట్టెపిండిని కూరనుతాకి ముసల్మానులందఱికి విందుచేయుటకు సెలవిచ్చిరి. కొందఱికి చాలునంత యాహారమును వేలకొలఁది ముసల్మానులు భుజించి తృప్తిచెందిరి. తుదకు ఆ రొట్టెపిండి యాకూర తగ్గక యట్లే యుండెను.

తబూకుయుద్ధములో ముసల్మానులు ఆఁకటిబాధచే తమ సవారియొంటెలను జబాచేసి తినుటకు సిద్ధమైరి. అపుడు పైగంబరులవారు అందఱిదొద్ద నున్నఆహారము తీసికొని వచ్చుటకు నాజ్ఞాపించిరి. అందఱి యొద్దనున్న ఆహారము ఒకచోట చేర్చి పైగంబరులవారు దుఆచేసిరి. వారి దుఆచే ఆయాహారములో వృద్ధిగలిగి వేలకొలఁది సైనికులకు చాలినంతయాయెను.

పైగంబరులవారు ఒకతూరి ప్రయాణములో నుండిరి. ముసల్మానులు ఆఁకటిబాధచే నొంటెలను జబాచేసి తినుటకు యత్నించిరి. కాని పైగంబరులవారు ముసల్మానుల యొద్దనున్న ఆహారమును ఒకదుప్పటిపఱచి దానిలో కూర్చుటకు సెలవి

చ్చిరి. అందఱు చేర్చిన యాహారము కొందఱికి చాలునంత యుండెను. కాని పైగంబరులవారిదుఆచే 14 వందలమంది భుజించి తృప్తినొందిరి. అపుడు ఒకరు ఒకగిన్నెలో నీళ్లు తీసికొని రాఁగా దానిని పైగంబరులవారు ఒకపాత్రలో వేసిరి. ఆకొద్ది నీళ్లలో 14 నూర్గురమంది వజూ చేసిరి.

ఒకతూరి పైగంబరులవారు ప్రయాణములో నుండిరి. 130 మంది శిష్యులు వెంబడియుండిరి. పైగంబరులవారు తమ శిష్యులతో మీయొద్ద నేమైననున్నదా అని యడిగిరి. అపుడు ఒకరు అరసేరు పిండి యున్నది అని తీసికొనివచ్చిరి. పైగంబరులవారు ఆ పిండినిపిసికి రొట్టెచేసిరి. అచట ఒక కాఫిరు నొద్ద ఒకమేకను కొని దాని జబాచేసిరి. ఆయరసేరు పిండితోను ఆయొక్క మేకమాంసముతోను 130 మందిభుజించి తృప్తి చెందిరి.

ఒకతూరి హజ్రత్ అనసుగారి తల్లి వంటకము చేసి హజ్రత్ పైగంబరులవారిని పిలిచికొనివచ్చుటకై అనసుగారి నంపెను. పైగంబరులవారు అనసుగారియింటికి పోయిరి అచట కొద్దియాహార ముండినను పదుగురు పదుగురు వచ్చి భుజింపుఁడు అని తమవెంట నున్నశిష్యులకు సెలవిచ్చిరి. అట్లు నలువది మంది వచ్చి తృప్తికరముగా భుజించినను ఆయాహారము తగ్గక యట్లేయుండెను.

హజ్రత్ పైగంబరులవారి వివాహము బీబీజైనబు గారితో నైన సమయమున హజ్రత్ అనసుగారి తల్లి హైసుఅను వంటకము చేసి యొక పాత్రనిండ పైగంబరుల వారి సన్నిధికి పంపెను. అపుడు పైగంబరులవారు పదుగురు

పదుగురుగా వచ్చి యీపాత్రలోని ఆహారమును భుజించునట్లు తమశిష్యులకు సెలవిచ్చిరి. అట్లు 300 మంది శిష్యులు వచ్చి తృప్తికరముగా భుజించినను ఆపాత్రలోని ఆహారము తగ్గక యుండెయుండెను.

ఒకదినము పైగంబరులవారి సన్నిధిని ఒకపాత్రలోని ఆహారమును పదుగురు పదుగురుగా సుదయమునుండి ప్రొద్దు క్రుంకు వఱకు తృప్తికరముగా ముసల్మానులు భుజించుచుండిరి. కాని దానిలోని ఆహారము తగ్గకుండెను. అదిచూచి ఆహారము ఎచటనుండి వచ్చుచున్నది అని కొందఱు అడుగగా దేవుని యొద్దనుండి అని పైగంబరులవారు పలికిరి. హజ్రత్ జాబిరుగారి తండ్రిగారు మరణించునపుడు వారు యూదులకు అప్పుండిరి. అప్పులవారు వచ్చి హజ్రత్ జాబిరుగారిని తొందఱ పెట్టిరి. జాబిరుగారు పైగంబరులవారి సన్నిధికి వచ్చి తమతండ్రిగారు ఇయ్యవలసిన బాకీవిషయము యూదులు తొందఱ పెట్టుచున్నారు. నాకు తీర్చుటకు శక్తిలేదు అని విన్నవించిరి. అపుడు పైగంబరులవారు జాబిరుగారి వెంట ఖర్జూరపు తోటకు పోయిరి. అచట ఖర్జూరపుకుప్ప యుండెను. అది చాల తక్కువగానుండెను. అపుడు పైగంబరులవారు దానిచుట్టుతిరిగి దుఆ చేసి యూదులకు బాకీకిగాను ఇచ్చుటకు సెలవిచ్చిరి. పైగంబరులవారి మహిమచే అప్పులవాళ్ల బాకీతీరి యాఖర్జూరపుకుప్ప తగ్గక యట్లేయుండెను.

ఒకదినము హజ్రత్ అబూహురైరాగారు అడవిబాధచే దారిలో కూర్చుండిరి. అచట నుండి హజ్రత్ అబూబకరుగారును హజ్రత్ ఉమరుగారును ఒకరి తరువాత నొకరు

పోయిరి. అబూహురైరాగారు వారిద్దఱితో ఖురానెషరీఫు యొక్క వాక్యములను గూర్చి ప్రశ్నించిరి. వారిద్దఱు సమాధానము పలికి తమదారిన పోయిరి. కాని అబూహురైరాగారి ఆకలి విషయము తెలిసికొన లేకపోయిరి. వారిద్దఱు పోయిన పిదప హజ్రత్ పైగంబరులవారు వచ్చిరి. అబూహురైరాగారి ముఖము చూచి యాకలితో నున్నారు అనువిషయము గుర్తించి పైగంబరులవారు అబూహురైరాగారిని పిలిచికొని తమగృహమునకు పోయిరి. ఇంటిలో నొకపాత్రలో పాలుండెను. అపుడు పైగంబరులవారు అబూహురైరాతో నందఱు శిష్యులను పిలుచుటకు నాజ్ఞనిచ్చిరి. అందఱు వచ్చిన పిదప అబూహురైరాతో "మీరు అందఱికి పాలుత్రాగుటకు నొసంగుడు" అని పైగంబరులవారుపదేశించిరి. అబూహురైరాగారికి ఆకలి బాధయున్నను అందఱికినొసంగిరి. అందఱు తృప్తికరముగా త్రాగిన పిదప ఆపాత్రలోని పాలు అటులేయుండెను. దానిపిదప అబూహురైరాగారికి పాలుత్రాగుడని పైగంబరులవారు సెలవిచ్చిరి. అపుడు అబూహురైరాగారు తృప్తికరముగ పాలుత్రాగిరి. దాని పిదప పైగంబగలవారు మిగిలిన పాలు త్రాగిరి.

ఒకదినము 414 మంది శిష్యులు పైగంబరులవారిసన్నిధికివచ్చి యాహారము పెట్టుడు అని పైగంబరులవారితో విన్నవించిరి. అపుడు పైగంబరులవారు ఆ 414 మందికి ఆహారము పెట్టుకై హజ్రత్ ఉమరుగారి నాజ్ఞాపించిరి. అపుడు "ఓరసూలుల్లాహి నాయొద్ద ఆలుబిడ్డలకుమాత్రము చాలునంతఆహారమున్నదే యని విన్నవింపఁగా పొండు వారికి ఆహారము పెట్టుడు

అని పైగంబరులవారు పలుకఁగా హజ్రత్ ఉమరుగారు 414 మందిని పిలిచికొనిపోయి తమయింటిలోనున్న కొన్నిఖర్జూరపు పండ్లను దెచ్చి వారికి ఆతిథ్యము సలిపిరి. పైగంబరులవారి మహిమచే ఆకొన్ని ఖర్జూరపుపండ్లు 414 మంది తృప్తికరముగా భుజించినను తగ్గక యట్లే యుండినవి.

—: జలము ప్రవహించుట :—

ఒకతూరి హజ్రత్ పైగంబరులవారు ప్రయాణములో నుండఁగ నీళ్ళులేక ముసల్మానులకు చాల బాధకలుగసాగెను. ఎచటచూచినను మైదానములో చావులు కనఁబడలేదు. కొందఱు శిష్యులు నీళ్ళకొఱకు వెతకుచు పోవుచుండఁగ ఒకస్త్రీ రెండు తిత్తులలో నీళ్ళు తీసికొని పోవుచు వారికంటఁబడెను. వారు నీళ్ళను గూర్చి యామెతో విచారింపఁగా నిచట నీళ్ళు లేవు. మేముండుచోటునకును నీళ్ళుండు చోటునకును ఒకదినము ప్రయాణమున్నది అని పలికెను. అప్పుడు వారు ఆమెనుపిలుచుకొని పైగంబరులవారి సన్నిధికి వచ్చిరి. పైగంబరులవారు తమ దివ్యహస్తములతో నీళ్ళతిత్తులను తాఁకిరి. తత్క్షణము నీళ్లు ప్రొంగసాగెను. నలువదిమందివఱకు దాహము తీఱుత్రాగి తమ తమ నీళ్ళతిత్తులునిండుగ పోసికొనిరి. కాని యానీళ్లు తగ్గకుండెను. దానిపిదప పైగంబరులవారు కొన్ని రొట్టెలను ఖర్జూరములను ఆస్త్రీకి నొసంగిరి. ఆమె అమితమైన ఆశ్చర్యములో తనగృహమునకుఁబోయి సంభవించిన వృత్తాంతము నామె బంధువులకు తెలుపఁగా నందఱును ఇస్లామ్‌లో చేరిరి. ఒకదినము పైగంబరులవారు మదీనాపురములో నుండు జొరా అను చోటునకుఁ బోయియుండిరి. అసరు నమాజువేళ యాయెను. వజూ

కొఱకు నీళ్లులేకుండెను. అందఱు నీళ్ళకొఱకు వెతకిరి. కాని ఎచ్చటను నీళ్లు దొరకలేదు. అరేబియా దేశములో నీళ్లు చిక్కుట చాలకష్టము. అయిన పైగంబరులవారికి చాలునంత నీళ్ళు లభించెను. అపుడుపైగంబరులవారు ఆకొద్ది నీళ్లుండు పాత్రలో తమ దివ్యమైన వేళ్ళనుంచిరి. తత్క్షణమే పైగంబరులవారి వేళ్ళనుండి నీళ్ళయూటలు ప్రవహింపసాగెను. పైగంబరులవారి తోనున్న మున్నూఱుమంది శిష్యులును వజూ చేసికొనిరి.

ఒకతూరి పైగంబరులవారు ప్రయాణములోనుండిరి. నమాజువేళయాయెను. వజూకొఱకు నీళ్ళు లేకుండెను. ఎచట చూచినను నీళ్లు చిక్కలేదు. ఒకరు ఒకపాత్రలో కొద్దినీళ్ళను తీసికొని వచ్చి పైగంబరులవారి సన్నిధిని పెట్టిరి. పైగంబరులవారు వజూచేసి యాపాత్రపై తమవ్రేళ్ళనుంచిరి. తత్క్షణమే యాపాత్రలో నీళ్లు పెంచ్చి డెబ్బదిమంది వఱకు దానితో వజూచేసికొనిరి.

ఒకతూరి నమాజువేళ యాయెను. మసీదునకు సమీపములోనున్నవారు వజూ చేయుటకైగృహములకుఁబోయి వజూ చేసికొనివచ్చిరి. ఎనుబదిమందివఱకు వజూచేయకుండిరి. అపుడు పైగంబరులవారు ఒకపాత్రలో తమ వేళ్లనుంచిరి. తత్క్షణమే యాపాత్రలోనీళ్లుపొంగఁగా ఆయెనుబదిమంది వజూచేసికొనిరి.

హజ్రత్ పైగంబరులవారు హుదైబియా సంధిగావించిన దినమున ముసల్మానులు చాలదప్పిగొనిరి. నీళ్ళులేక చాల బాధగలిగెను. ఒకతిత్తిలో మాత్రము కొంతనీళ్ళుండెను. పైగంబరులవారు దానినుండి వజూచేయసాగిరి. తొందరపాటుతో శిష్యులువచ్చి 'ఓరసూల్లాహ్! యీనీళ్ళుతప్ప వేఱునీళ్ళులేవు.

అందఱు దప్పిచేచాలబాధపడుచున్నారు" అనివిన్నవించిరి. అది విని పైగంబరులవారు తమ దివ్యమైన వ్రేళ్లను ఆనీళ్ళతొట్టిలో నుంచిరి. తత్ క్షణమే పైగంబరులవారి వ్రేళ్లనుండి జలము ప్రవహింపసాగెను. దానిచే పదునాలుగు పదియేనువందల మంది దాహమతీఱఁగా త్రాగి వజూచేసికొనిరి.

నీళ్ళు లేనిసమయమున పైగంబరులవారి మహిమచే నీళ్లు ప్రవహించుట గొప్పయమానుషము. రక్తము మాంసము గల వ్రేళ్లనుండి జలము ప్రవహించుట గొప్ప మహిమగదా! అట్లు అనేక సమయములలోఁ గలిగెను. కాని మేము యుదాహరణముగా కొన్నిటిని మాత్రము వ్రాసితిమి. దానిపై చదువరులే పైగంబరులవారి మహిమ నూహించుకు!

—: మఱిఁగు వృత్తాంతములఁ దెలుపుట :—

పైనుదహరింపఁబడిన పలువిధములైన యమానుషములచే హజ్‌రత్ ముహమ్మద్ వారు నిజముగ దేవునిప్రవక్తలని రుజువగుచున్నది. అయినను హజ్‌రత్ ముహమ్మద్ రసూలువారు దేవుని ప్రవక్తలని రుజువు పఱచుటకు నితర హేతువులు కూడఁగలవు. వారు పెక్కు-సాక్ష్యములు దేవునాజ్ఞచే మఱిఁగు వ్యంత్తాంతములను దెలిపిరి. రహస్య విషయములనుగూర్చి తెలుపుట సాధ్యము కానిదిగదా! ఒకరు తెలిపిన లేక తాము చూచినచో మఱిఁగు విషయములను చెప్పఁగలరు. కాని యెట్టి సాధనములులేక చూడని తెలియని రహస్య విషయములను గూర్చి తెలుపుట సర్వజ్ఞుఁడగు దేవుఁడు తెలిపినగాని వేఱుదారిన మానవులకుసాధ్యముకానిది. అట్టియనేక విషయములను హజ్‌రత్ పైగంబరులవారు ప్రజలకుఁ దెలిపిరి. వారుతెలిపినట్లు ఆవిషయ

ములసంభవించి యుండినవి. అట్టివిషయములు కొన్నిటిని ముందు అచటచట వ్రాసియున్నాము. మఱి కొన్నిటి నిచట వ్రాయుదుము. అబిసీనియా రాజగు నజాషీ మక్కా-పురమునుండి అచటికి పోయియుండిన ముసల్మానులకు అభయమొసఁగియుండిన విషయము ముందు వ్రాసియున్నాము. నజాషీరాజు జబ్బుపడి మరణించెను. అబిసీనియాకును మదీనాపురమునకును వందలమైళ్ళదూరము. అబిసీనియానుండి వార్తరావలయునన్న అనేక దినములుపట్టును. అయినను పైగంబరులవారు నజాషీరాజు మరణించిన క్షణమునందే మదీనాపురములో దానిఁగూర్చి ముసల్మానులకుఁ దెలిపి యిట్లుపదేశించిరి. ''మీమత సహోదరుఁడగు నజాషీ ఈదినము మరణించెను.'' దానిపిదప పైగంబరులవారు నజాషీకొఱకు దేవుని సన్నిధిని ప్రార్థన(నమాజెజనాజా)చేసిరి.

హిజ్రీ యెనిమిదవయేఁట మదీనాపురమునుండి చాలదూరమున సిరియాదేశపు సరిహద్దులలో మూతా అనుచోటున ముసల్మానులకును రోమనులకును ఘోరయుద్ధము సంభవించెను. యుద్ధము జరుగుసమయమున హజ్రత్ పైగంబరులవారు మదీనాపురములోనున్న మసీదులో కూర్చుండి మూతా యుద్ధభూమిలో సంభవించుచున్న విషయము తమశిష్యులకుఁ దెలుపుచుండిరి. దానిఁగూర్చి మూతాయుద్ధము పుట 174. చూడుఁడు.

ఒక యుద్ధములో నొకఁడు గొప్పశౌర్యము చూపుచు యుద్ధము చేయుచుండెను. ముసల్మానులు వానినిపొగడిరి. కాని హజ్రత్ పైగంబరులవారు 'అతఁడు నరకములోపడ్రవేశించును అని యుపదేశించిరి. అది విని శిష్యులకు ఆశ్చర్యమాయెను. దాని పిదప ఒకరు అతని వెంబడించి వానివిషయమునుచూచిరి.

అతఁడు గొప్పవీర్యముతో యుద్ధముచేయుచు తుదకు నొక గాయము తగిలి దానికి సహింపలేక ఆత్మహత్య చేసికొనెను. అతని వెంబడించినవారు పరుగెత్తుచు పైగంబరులవారి సన్నిధికి వచ్చి "మీరు నిజముగ దేవుని ప్రవక్తలని నేను సాక్ష్యమిచ్చుచున్నాను" అనివిన్నవించెను. పైగంబరులవారు ఏమివిషయము అని ప్రశ్నింపఁగా "ఓరసూల్‌ల్లాఁ మీరు పలాని మనుష్యుని గూర్చి యతఁడు నరకనివాసి యనియుపదేశించితిరి. కానియంద ఱికి ఆశ్చర్యమాయెను. నేను అతని విషయము చూచుటకై వెంబడించితిని. అతఁడు ఒక గాయమునకు సహింపలేక ప్రాణ హత్య గావించుకొనెను." అని విన్నవించెను. (ప్రాణహత్యగా వించుకొనుట ఘోరపాపముగదా!)

ఉమైరు బిన్‌వహబును సఫ్వాను బిన్‌ఉమయ్యాయును పైగంబరులవారిని వధించుటకుఁగాను రహస్యముగా కుట్రగా వించిరి. దానిఁగాను ఉమైరు మదీనాపురమునకు వచ్చెను. ముసల్మానులు అతని పట్టుకొని పైగంబరులవారిసన్నిధికిఁదెచ్చిరి. ఉమైరు తాను గావించివచ్చిన కుట్రనుదాఁచెను. కాని పైగంబరులవారు, ఆకుట్రనుగూర్చి తెలిపిరి. ఉమైరుఆశ్చర్యపడి తన నేరము ఒప్పుకొని ఇస్లామ్‌లోచేరెను. దానిఁగూర్చి ముందు వ్రాసియున్నాము. (చూడు పుట 106)

ఒకదినము హజ్‌రత్ వాబసాగారు పాపములను పుణ్యములనుగూర్చి హజ్‌రత్ పైగంబరులవారిని అడుగవలెనని యుద్దేశించి పైగంబరులవారి సన్నిధికి వచ్చిరి. వాబసాగారు తమయుద్దేశము తెలుపకముందే "ఓవాబసా! మీరుఏవిషయము ప్రశ్నించుటకై యుదేశించి వచ్చితిరో యదితెలుపుదునా" అని

యడుగగగా ''సరే తెలుపుడు'' అని విన్నవించిరి. అపుడు ''మీరు పాపపుణ్యములను గూర్చి ప్రశ్నించుటకు వచ్చినారు అని పలుకగగా ''ఓరసూలుల్లారా మీరుపదేశించినది నిజము. దాని కొఱకే వచ్చితిని'' అని విన్నవించిరి. అపుడు పైగంబరులవారు ''ఒకపని చేయునపుడు మనస్సునకు శాంతము గలిగి సంతసము గలిగినచో యదిపుణ్యమైనసత్కార్యము. ఒకపనిచేయునపుడు మనస్సులో సంకటముగా నుండునది పాపమైన కార్యము'' అని యుపదేశించిరి.

హజ్రత్ హుజైఫాగారికి కొన్నిదినములవఱకు పైగంబరులవారి సన్నిధికి వచ్చుటకు వీలులేకుండెను. అది చూచి వారితల్లి ''నీవెందులకు పైగంబరులవారి సన్నిధికి పోవుటలేదు. ఈదినమపోయి నీకొఱకును నాకొఱకును దుఆచేయునట్లు పైగంబరులవారిలో విన్నవింపుము'' అని మందలించెను. హుజైఫాగారు తల్లిచెప్పిన ప్రకారము మసీదునకుపోయిమగ్రిబ్ నమాజు చేసిన పిదప పైగంబరులవారి వెంటపోయిరి. హుజైఫాగారు తమయుద్దేశము విన్నవింపక ముందే హజ్రత్ పైగంబరులవారు ''ఓహుజైఫా మిమ్మును మీతల్లిని దేవుడు రక్షించుగాత' అని దుఆచేసిరి.

హజ్రత్ పైగంబరులవారు ఖైబరుకోటను ముట్టడించి యుండిన కాలమున ఒక యూదస్త్రీ పైగంబరులవారికి విందు చేసి మేకమాంసమునందు విషముపెట్టియుండెను. అది పైగంబరులవారికిదెలిసి తమతోవిందుకువచ్చియున్న శిష్యులకు మాంసములో విషమున్నది. భుజింపకూడదు అని పలికి యూదులంద ఱని ఒకచోటకూర్చి నేను అడుగగపోవు ప్రశ్నలకు నిజమైన

జవాబులిండు అని పలికి మీతండ్రుల పేర్లేవి అని పైగంబరుల వారు యూదులను ప్రశ్నింపఁగా వారుపేర్లు మార్చిచెప్పిరి. అపుడు పైగంబరులవారు మీరు చెప్పిన పేర్లు నిజమైనవి కావు. మీతండ్రుల పేర్లు ఫలానివి అని వారితండ్రులనిజమైనపేర్లు యూదులకుఁ దెలిపిరి. దానిపిదప పైగంబరులవారు యూదులను మీరు మాంసములో విషముపెట్టినారు అని పలికిరి. దానికి యూదులు ఒప్పుకొనిరి. దానిఁగూర్చి ముందు వ్రాసియున్నాము. (చూడు పుట 171)

—: రాఁబోవు విషయములనుగూర్చి ప్రకటనలు: :—

హజ్రత్ ముహమ్మద్ రసూలువారు నిజముగ దేవుని ప్రవక్తలని రుజువగుటకు గొప్ప హేతువు వారురాఁబోవు అనేక విషయములనుగూర్చి ముందుగానే ప్రకటించుట. వారుప్రకటించినట్లే యావిషయములను సంభవించినవి. రాఁబోవు విషయములనుగూర్చి చెప్పినట్లగుట మనుష్యుని సామర్థ్యమువలన కానేరదుగదా! అది సర్వజ్ఞుఁడైన దేవుఁడు తాను కోరినవారికిఁ దెలిపినగాని కానేరదు. హజ్రత్ ముహమ్మద్ రసూలువారు ప్రకటించినట్లు సంభవించెను. కావున వారు దేవుని ప్రవక్తలని దృఢమగుచున్నది. అట్టి ప్రకటనలు పెక్కులుగలవు. కాని కొన్నిటిని మాత్రమిచట వ్రాయుదుము.

—: గొప్పరాజ్యము స్థాపించుటను గూర్చి ప్రకటన :—

ప్రథమమున ముసల్మానులు విరోధులచే పీడింపఁబడుచు నానేకావస్థలుపడుట మేము ముందు వ్రాసియున్నాము. అట్టి బలహీనకాలమున పైగంబరులవారు రాఁబోవు కాలమున ముసల్మానులకు సంభవించు స్థితి నిట్లు ప్రకటించిరి. " ఓముసల్మాను

లారా ! శీఘ్రికాలములోనే మీరు ఖుస్‌తున్ తున్యా (కాక్ స్టాంటా నోపిల్) నుజయింతురు. మదాయను దేశము మీవశ మగును. ఖైసరు కిసార్రాజుల బొక్కసములు మీ యధీనమ గును. మిసరు (ఈజిప్టు) దేశము మీరాజ్యములో చేరును. చిన్నకన్నులును వెడల్పైన ముఖములును గల (తుర్కిస్తానీ మంగోలియా) తురుష్కుల తో మీరు యుద్ధమాడుదురు. ఆ భవిష్యత్ ప్రకటనలు ఎట్టివ్యత్యాసములేకుండ పూర్తియైనవి. హుజ్రత్ పైగంబరులవారిపిదప అవి సంభవించినవి.

శత్రుసైన్యము మదీనాపురమును ముట్టడించినపుడు ముస ల్మానులు అగడ్త త్రవ్వుచుండిరి. అపుడు ఒక కఠినమైన బండ పడెను. దానిని పగులఁగొట్టుటకై పైగంబరుల వారుద్దేశించి యాబండపై మూఁడు దెబ్బలు కొట్టఁగా నది పగులునపుడు మూఁడు మార్గను కాంతి గలిగెను. ఆకాంతిలో పైగంబరుల వారు కిస్రారాజుయొక్క దేశమును ఖైసరు రాజ్యమును అబి సీనియా దేశమునుచూచి "వానిని ముసల్మానులు జయింతురు గాక" యని యుపదేశించిరి. వారుపదేశించినట్లే యాదేశములు ముసల్మానులకు వశమాయెను.

ఖైసరు కిసార్రాజులరాజ్యము చాలబలములో నుండి వానినాశములకు నెట్టికారణములునులేనిసమయమునందుహుజ్ రత్ పైగంబరులవారు వానిఁగూర్చి యిట్లు భవిష్యత్ ప్రకటన గావించిరి. "ఇజో హలక కిస్రా లాకిస్రాబ ఓద్ధహు వయిజో హలక ఖైసేరు ఫలా ఖైసేర బఓదహు" కిసార్ నశించిన పిదప మరల ఎవరును కిసార్ కాఁబోరు. ఖైసరు నశించినపిదప మరల ఎవరును ఖైసరు కాఁబోరు" హుత్ రత్ పైగంబరులవారి ప్రక

టన ప్రకారము క్రిస్తారాజును ఖైసరురాజును నశించిన పిదప వారిరాజ్యము నశించినది.

ఒకదినము హుజ్రత్ పైగంబరులవారు జాబిరుగారి గృహమునకుఁబోయి మీయొద్ద "ఖాలీను" (విలువైనపఱపు) ఉన్నదా అని ప్రశ్నింపఁగా మాయొద్ద ఖాలీను ఎక్కడిది అని జాబిరుగారు విన్నవించిరి. అపుడు పైగంబరులవారు "మీరు శీఘ్రకాలములో నేఖాలీనువిలువైనపఱపులపై కూర్చుండుదురు అని యుపదేశించిరి. ఆప్రకారమే కొంతకాలముపిదప ముసల్మానులగృహములలో విలువైనపఱపులు(ఖాలీనులు)పఱపఁబడెను.

—: దేశములో శాంతము గలుగును. :—

హాతిముతాయి కుమారుఁడగు అదీ పైగంబరులవారి సన్నిధిని కూర్చుండియుండెను. అపుడు ఇద్దఱువచ్చి వారిలో నొకరు ఆఁకలి (బీదతనము) గూర్చియు మఱొకరు దొంగల పోరునుగూర్చియు విన్నవించిరి. అపుడు పైగంబరులవారు అదీ గారితో 'ఓఅదీమీరు హీరా అనుపురమును చూచియున్నారా' అని ప్రశ్నింపఁగా "చూడలేదు గాని దానిఁగూర్చి వినియున్నాను." అని అదీ విన్నవింపఁగా "ఓ అదీమీరుబ్రతికియున్నచో ఒకస్త్రీ యొంటరిగా నెట్టిచోరభయము లేకుండఁగ హీరా అనుపురమునుండి మక్కాపురమునకు వచ్చి కాబాయాత్రచేసి మరల నిర్భయముగా హీరాచేరును. ఆమెకు దేవునిభయముతప్ప నితరభయముండదు. ఓఅదీ మీరు బ్రతికియున్నచో కిస్రారాజు యొక్కబొక్కసము వశమగుట చూతురు. మీరు సజీవులుగా నున్నచో నొకఁడు దానముచేయుటకు పిడికెఁడు వెండి బంగారు లీసిగొని ప్రగములలో తిరుగును. కాని యీదానము పుచ్చు

కొనువారు దొరకరు. అందఱకు అమితమైన ధనము లభించును. కావున బీదవాఁడుండరు. దానము పుచ్చుకొనువారుండరు.'' అదీ గారు హెజ్‌రత్ పైగంబరులవారి పిదప దేశములో శాంతము గలిగి హీరా దేశమునుండి యొక స్త్రీ యొంటరిగా మక్కాపురము నకువచ్చి కాబాయాత్ర సలిపి నిర్భయముగా మరలుట కన్ను లారచూచితిని. కిసారాజు యొక్క బొక్క సములను జయించు టలో నేనుకూడనుంటిని అనిసాక్ష్యమిచ్చిరి. మూఁడవవిషయము బనూఉమ్యారాజ్యములో సంభవించెను.

—: అబూసఫ్వాను చచ్చును. :—

హెజ్‌రత్ పైగంబరులవారు మదీనాపురముచేరిరి. మక్కా ఖురైషులు మదీనాపురము పై దాడి వెడలుటకు నుద్దేశించుచుం డిరి. అట్టిసమయమున సాదుగారు మదీనాపురమునుండి మక్కా పురమునకుపోయి అబూసఫ్వాను గృహములో బసచేసిరి. ఒక దినము సాదుగారు అబూసఫ్వానుతోకూడి కాబా మసీదునకు వచ్చి ప్రదక్షిణించుచుండిరి. అపుడు అబూజెహలువచ్చి 'ఏమి నీవు నిర్భయముగావచ్చి ప్రదక్షిణము చేయుచున్నావే'' అని సాదుగారిని గద్దించెను. అపుడు ''నీవు మమ్ములనడ్డగించినచో మదీనామార్గమునుండి మీవర్తకుల బిడారుపోవుటకు మేమా టంక పఱచెదము'' అనిసాదుగారుఅబూజెహలును గద్దింపఁగా అబూసఫ్వాను ''ఓసాదు! అట్లుగద్దింపకుము. ఈతఁడు (అబూ జెహలు)ఇచ్చటి సర్దారుఁడు'' అనిపలుకఁగా ''ఓయి సఫ్వాను నీపక్షపాతము నుండనిమ్ము. శీఘ్రకాలములోనే నీవు మనల్మా నులచేత చిక్కి వధింపఁబడుదువు అని పైగంబరులవారుపదేశిం చుచుండఁగ నేను వింటిని'' అనిఅబూసఫ్వానుతో చెప్పఁగా

అతఁడువిని భీతిచే వణఁకసాగెను. అతఁడు కాఫరు అయియుండినను పైగంబరులవారుచెప్పినదిఅబద్ధముకాదు అనునమ్మకము అలనికిఁగలదు. కావున కొద్దిదినములపిదప బదరుయుద్ధము సంభవించెను. దానికొఱకు అబూసఫ్వాను రాను అని చెప్పినను అబూజెహలు బలవంతముగాపిలిచికొనిపోయెను.తుదకుఅబూసఫ్వాను బదరుయుద్ధములోముసల్మానులచే వధింపఁబడెను. పైగంబరులవారి భవిష్యత్ప్రకటన పూర్తియాయెను.

బదరుయుద్ధము ప్రారంభింపకపూర్వము హజ్రత్ పైగంబరులవారు, జరుగఁబోవు యుద్ధములో మక్కాఖురైషుల సర్దార్లగు ఫలానివారు ఫలానిచోటున వధింపఁబడుదురు. అని తమశిష్యులకు ఆచోట్లు చూపిరి. పైగంబరులవారుపదేశించిన ప్రకారమే యుద్ధము ముగిసిన పిదప చూడఁగా యుద్ధభూమియందు అబూజెహలు మొదలైన సర్దార్లు ఆయాచోట్లలో వధింపఁబడియుండిరి. చూడుఁడు శత్రుసైన్యము ముసల్మానులసైన్యముకన్న మూఁడింతలు హెచ్చుగానుండెను. ముసల్మానులకు విజయము గలిగి కాఫర్ల నాయకులు వధింపఁబడుదురు అని పలుకులకు నెట్టిసూచనలేకుండెను. అట్టిసమయములలో రాఁబోవు విషయము వక్కాణించిపలుకుట మానవులకు సాధ్యమాకానిదిగదా! ఆవిషయములు దేవునివలననే తెలియఁబడును. కాని వేఱుమార్గమున తెలియనగునా!

ఖైబరుకోటవిజయము హజ్రత్ అలీగారిచేత నగును అని ముందుగానే పైగంబరులవారుపదేశించిరి. అటులే ఖైబరుకోట హజ్రత్ అలీగారిచేత జయింపఁబడెను.(చూడుపుట. 167

యమను దేశము, ఇరాకు సిరియా దేశములు జయింపఁ బడును అని పైగంబరులవారు ముందుగానే పత్రికటించిరి. అటులే అవి జయింపఁబడినవి.

హజ్రత్ పైగంబరులవారు ప్రకటించిన భవిష్యత్ పత్రికటనలో హిందూదేశముపై ముసల్మానులు దాడివెడలుదురు. అచట ఇస్లామ్ ప్రబలును అను పత్రికటనయున్నది. ఆ ప్రకటన హదీసుగ్రంథములలో 'నసాయీ' అను గ్రంథములో నున్నది. ఆపత్రికటన పూర్తియాయెను. హిందూదేశములో ముసల్మానుల రాజ్యము ప్రబలెను. కోట్లకొలఁది పజలు ఇస్లామ్‌స్వీకరించిరి.

హజ్రత్ పైగంబరులవారు హిజ్రీపదియవయేఁట సలిపినకాబాయాత్రలో తాముపచ్చేయేఁడు ముసల్మానులతోకూడి కాబాయాత్ర చేయలేరు. అనఁగా పరలోకము చేరుదురు అని ప్రకటించిరి. అటులే పైగంబరులహరు కాబాయాత్ర నుండి మరలివచ్చిన కొన్ని నెలలపిదప పరలోకము చేరిరి.

హజ్రత్ పైగంబరులవారు తను యవసానకాలమున బీబీఫాతిమాగారితో 'నేను ఈవ్యాధిలోనే పరలోకముచేరుదును నావెనుక బంధువులలో నందఱికన్న ముందు మీరు నాయొద్దకు వచ్చెదరు (అనఁగా మరణింతురు) అనిపలికిరి. అటులే బీబీఫాతిమాగారు పైగంబరులవారిపిదప ఆఱు నెలలలోగానేమరణించిరి.

హజ్రత్ పైగంబరులవారు తమధర్మపత్నులతో "మీలోనెవ్వరిచేయి పొడవుగా నున్నదో యామె నాపిదప శీఘ్రముగా నాయొద్దకు వచ్చిచేరును" (అనఁగా మరణించును) అని పలికిరి. చాల దానముచేయువారిని అరబీభాషలో చెయ్యిపొడవుగలవారు అని చెప్పుదురు. దానిననుసరించి హజ్రత్ పైగం

బరులవారి భార్యలలో బీబీజైనబుగారు చాల దానముచేయు వారు గావున పైగంబరులవారి పిదప వారి భార్యలలో నంద ఱికన్న ముందుగా బీబీజైనబుగారే మరణించిరి.

—: ముప్పదిమంది అబద్ధ ప్రవక్తలు. :—

హజ్‌రత్ పైగంబరులవారు ''నేను ఆఖరు ప్రవక్తను. నాపిదప నిజమైన ప్రవక్తరాడు. కాని ప్రళయ (ఖయామత్) కాలమునకు ముందుగ ముప్పదిమంది మేముప్రవక్తలమని అబద్ధముగా చెప్పువారు పుట్టుదురు. వారందఱు మోసగాండ్రు అబద్ధవాదులు'' అని యుపదేశించిరి. హజ్‌రత్ పైగంబరులవారుపదేశించినట్లు ఇప్పటివఱకు ''మేము ప్రవక్తలము'' అని అబద్ధముగా పలికిన వారు ముప్పదిమందివఱకు గడచిరి. వారిలోనిటీవలగడచిన ఇద్దఱు అబద్ధప్రవక్తలు కూడఁగలరు. వారిలోనొకఁడు ఈరానుదేశములోను మఱొకఁడు హిందూదేశము (కాదియాను) లోనుపుట్టి గిట్టెను. హజ్‌రత్ పైగంబరులవారు ఆఖరు ప్రవక్తలు అనువిషయము ఖురానేషరీఫులోను హదీసు గ్రంథములలోను నున్నది.

హజ్‌రత్ పైగంబరులవారు నిజముగ దేవునిప్రవక్తలని విశ్వసించుటకు పైనుదహరింపఁబడిన హేతువులేకాక మఱొక హేతువు గలదు. అది హజ్‌రత్ పైగంబరులవారు దేవుని వేఁడుకొన్న ప్రార్థనలు అంగీకరింపఁబడుట. పైగంబరులవారు పలుమారు దేవునిని కొన్ని విషయములఁగూర్చి ప్రార్థించిరి. వారు వేఁడుకొన్నట్లు దేవుఁడొసంగెను. అట్టివిషయములను ముందు వ్రాసియున్నాము. అయిన నిచ్చట కొన్ని విషయములను గూర్చి వ్రాయుదుము.

మక్కా-ఖురైషులు ఇస్లామ్‌నకు విరోధులై ముసల్మా
నులకు చాల కష్టములు చేయసాగిరి. అందుచే దేవుఁడు వారికి
కఱవు బాధ కలిగించెను. ఖురైషులు కఱవు బాధచే పీడింపఁబడి
తుదకు హుజ్‌రత్ పైగంబరులవారి సన్నిధికి వచ్చికఱవు తొలఁ
గునట్లు ప్రార్థించుఁడని వేఁడుకొనిరి. అపుడు పైగంబరులవారు
కఱవు తొలఁగుటకై దేవుని ప్రార్థింపఁగా కఱవుపోయి సౌఖ్య
ము కలిగెను. ఖురైషులలో నాయకులగు అబూజెహలును
ఉమరును ప్రప్రథమమున ఇస్లామ్‌నకు విరోధులై హుజ్‌రత్
పైగంబరులవారికి చాల బాధలు కలిగించుచుండిరి. అందుచే
ఒకదినము పైగంబరులవారు "ఓదేవా! అబూజెహలు ఉమ
రులను ఇద్దఱిలో నెవ్వనికైన సన్మార్గము చూపి ఇస్లామ్‌లో
చేరునట్లు చేసి వారిచే ఇస్లామ్‌ను బలపఱచుము" అని దేవుని
ప్రార్థించిరి. దానికి మఱునాఁడే ఉమర్ గారుఇస్లామ్‌లోచేరిరి.
వారు ఇస్లామ్‌లో చేరిన విషయము ముందు వ్రాసియున్నాము.
వారు ఇస్లామ్‌లో చేరిన పిదప ముసల్మానులకు చాల బలము
కలిగెను. హుజ్‌రత్ ఉమరుగారు ఇస్లామ్‌లో చాల సేవచేసిరి.

—: జ్వరము పోవుట :—

హుజ్‌రత్ పైగంబరులవారు మదీనాపురమునకు రాక
ముందు అచటి యారోగ్యస్థితి చెడియుండెను. ప్రజలకు జ్వర
ముబాధ చాలనుండెను. మక్కా-పురమునుండిపోయిన ముసల్మా
నులుకూడ జబ్బుపడిరి. అపుడు హుజ్‌రత్ పైగంబరులవారు
"ఓదేవా! ఇచ్చటినుండి జ్వరము తొలఁగింపుము. మదీనాపుర
మును మక్కా-పురమువలె మాకు ప్రీతికరముగాఁజేయుము. మా
కాలతలో శుభము కలిగింపుము" అని ప్రార్థించిరి. వారి ప్రా

ర్థన ననుసరించి మదీనాపురమునుండి జ్వరము పోయెను. అచటి వారికి మంచి యారోగ్యము కలిగెను.

—: వర్షము కురియుట :—

హాజ్‌రత్ పైగంబరులవారు మదీనాపురమునకు రాక పూర్వము మక్కాపురములో వర్షములేనందున కఱువువచ్చెను. కాఫర్లు పైగంబరులవారి సన్నిధికి వచ్చి వర్షము కురియునట్లు దేవుని వేఁడుఁడు అని పైగంబరులవారితో విన్నవింపఁగా పైగంబరులవారు వర్షము కొఱకు దేవుని ప్రార్థింపఁగా తత్క్షణమే వర్షముకురిసి కఱువుతొలఁగెను.

ఒకతూరి మదీనాపురములో వర్షములేనందున చాలకష్ట ముగలిగెను. హాజ్‌రత్ పైగంబరులవారు ముసల్మానులతోఁగూడి పురమునకు బయటపోయి వర్షముకొఱకు దేవునివేఁడి నమాజుచేసిరి. తత్క్షణమే మేఘములు క్రమ్ముకొని గొప్పవానకురిసెను. ప్రజలు సంతసించిరి.

ఒకతూరి హాజ్‌రత్ పైగంబరులవారు శుక్రవారము నాఁడు మసీదులో (ఖుత్బా) బోధనిచ్చుచుండఁగ ఒకరు లేచి "ఓరసూలుల్లాహ్ వర్షములేక పశువులు నశించినవి. ప్రజలుఱక టిబాధచే చచ్చుచున్నారు. దేవుఁడు మమ్ము సుఖపెట్టునట్లు ప్రార్థన చేయుఁడు" అని పైగంబరులవారితో విన్నవింపఁగా వారు తమదివ్యహస్తముల నెత్తి వర్షముకొఱకు దేవుని ప్రార్థించిరి. తత్క్షణమే మేఘములు కమ్ముకొని గొప్పవర్షము కురియసాగెను. ముసల్మానులు నమాజుచేసి మసీదునుండి వెలుపలికి వచ్చువఱకు మదీనాపురమునందు నీళ్లకాలువలు ప్రవహింప సాగెను. అట్లు ఒకవారము వఱకు గొప్పవర్షము కురియుచుండెను.

మరల రెండవశుక్రవారమునాఁడు ఒకరులేచి ''ఓరసూలుల్లాఁ వర్షమువలన ఇండ్లు పడిపోవుచున్నవి. వర్షము నిలిచిపోవునట్లు దేవుని ప్రార్థింపుఁడు'' అనివిన్నవింపగాపైగంబరులవారు చిఱునవ్వు నవ్వి ''ఓదేవా వర్షము మదీనాపురముపిడిచి చుట్టుపట్లు పోవునట్లు చేయుము'' అని ప్రార్థింపఁగా తత్క్షణమేఘములు తొలఁగిపోయి వాన నిలిచెను.

—: అనసుగారిని దీవించుట :—

హజ్రత్ పైగంబరులవారి దీవనచే ననేకులకు సంపద సంతానవృద్ధికలిగెను. దీవింపఁబడినవారిలో హజ్రత్ అనసుగారు ఒకరు. ఒకతూరి పైగంబరులవారి సన్నిధికి అనసుగారితల్లి తన కుమారుని తీసికొనివచ్చి దీవింపుఁడు అని విన్నవింపఁగా పైగంబరులవారు అనసుగారినిదీవించిరి. ఆదీవనచే అనసుగారు దీర్ఘాయుస్సు పొంది గొప్ప ధనవంతుఁడై నూఱుగురు వఱకు కుమారులను మనుమలను తమజీవితకాలములోనే చూచిరి.

—: ఒకయూపనుఁడు సత్పువర్తకుఁడగుట :—

ఒకతూరిహజ్రత్ పైగంబరులవారు శిష్యులతోఁగూడి కూర్చుండియుండఁగా నొక యూపనుఁడువచ్చి 'ఓరసూలుల్లాఁ నేను వ్యభిచారము చేయునట్లు నాకు సెలవు నొసంగవలెను'' అని పైగంబరులవారి నడిగెను. అదివిని శిష్యులందఱు వాని నిందించిరి. కాని పైగంబరులవారు వానిని తమ చేరువకు పిలిచి కూర్చుండఁబెట్టి మంచిమాటలతో ''ఓయి నీవు నీతల్లివిషయము వ్యభిచారము సమ్మతింతువా' అని యడుగఁగా 'ఓరసూలుల్లాఁ నేను సమ్మతింపను'' అని బదులుచెప్పఁగా, అట్టులైన ఇతర ప్రజలుకూడ తమతల్లులవిషయము అదిసమ్మతింపరు. 'ఓయినీవు

ఆపని నీకుమాత్ర విషయము ఒప్పుకొనుదువా" అని యడుగఁగా "ఓరసూలుల్లాఁ ఒప్పుకొనను" అనిబదులు చెప్పఁగా "అటులైన ఇతర ప్రజలుకూడ తమకూతుల విషయము అట్టి పని సమ్మతింపరు" అని పైగంబరులవారు పలికిరి. అటులే వాని అక్కచెల్లెండ్లను మేనత్తలను పిన్నమ్మలనుగూర్చి పైగంబరులవారు ప్రశ్నింపఁగా అతఁడు అసమ్మతము తెలిపెను. అపుడు పైగంబరులవారు "నీవెట్లు నీబంధువులతో నితరులు వ్యభిచారము చేసిన సమ్మతింపవో యటులే నీవు ఇతరుల బంధువులతో వ్యభిచరించిన ప్రజలు సమ్మతింపరు" అని యా యీవనునకు బుద్ధిచెప్పిరి. దానికిపిదప పైగంబరులవారు తమదివ్యహస్తమును వాని తలపైనుంచి "ఓదేవా! ఇతని పాపములను క్షమింపుము. ఇతనికి మనఃశుద్ధినొసంగుము.ఇతనిని సత్ప్రవర్తకునిగాఁజేయుము" అని ప్రార్థించిరి. అప్పటినుండి అతఁడు సత్ప్రవర్తకుఁడై గొప్పభక్తుఁడాయె.

హుజ్రత్ పైగంబరులవారితో సాదుబిన్ వఖాసుగారు మక్కాపురమునకు పోయియుండిరి. అచట హుజ్రత్ సాదుబిన్ వఖాసుగారు వ్యాధిగ్రస్తులై యవసానదశలో నుండిరి. అపుడు పైగంబరులవారు సాదు గారిని విచారించుటకై పోఁగా "ఓరసూలుల్లాఁ నేను విడిచిన మక్కాపురములోనే మరణించుచున్నానే" యని విన్నవింపఁగా "దేవుని దయవలన నట్లుకాదు అని పలికి ఓదేవా! సాదును స్వస్థపఱుచుము" అని మూఁడుతూర్లు ప్రార్థించిరి. దానిపిదప అవసానదశలోనున్న సాదుగారు స్వస్థతనొందిరి. పైగంబరులవారిమరణాంతరముగూడ 15 సంవత్సరములవఱకు సాదుగారు బ్రతికి యుండిరి.

హజ్‌రత్ పైగంబరులవారి దీవనలనుబట్టి శుభము పొందినవారనేకులు గలరు. వారినందఱిని గూర్చి వ్రాసిన గ్రంథము పెరుగును. కావున వదలుచున్నారము.

హజ్‌రత్ పైగంబరులవారిని గూర్చి పూర్వగ్రంథములలోని దేవోక్తులు (ప్రకటనలు.)

హజ్‌రత్ పైగంబరులవారికి పూర్వము అనేకులు ప్రవక్తలు గడచియున్నారు. ఆయాప్రవక్తలు తమతమ కాలములలో కాబోవు విషయములనుగూర్చి ప్రకటించియున్నారు. అట్టివి పెక్కులుగలవు. వానినే దేవోక్తులనుదురు. అందఱు ప్రవక్తలును అరేబియాదేశములో పుట్టఁబోవు ఆఖరు ప్రవక్తను గూర్చి ముందుగానే ప్రకటించియున్నారు. అందుచేయూదులును క్రైస్తవులును ఆ రాఁబోవు ప్రవక్తను ఎదురుచూచుచుండిరి. హజ్‌రత్ ఇబ్రాహీము ప్రవక్తగారును హజ్‌రత్ ఇస్మాయీలు ప్రవక్తగారును మక్కాపురమునందు కాబామసీదు పునాదులెత్తుచు ''ఓ దేవా మాసంతానమునుండి యీ ప్రాంతమునందొక ప్రవక్తను పుట్టింపుము'' అని ప్రార్థించియుండిరి. హజ్‌రత్ ఈసా ప్రవక్త (ఏసుక్రీస్తు) గారు నావెనుక ఒక ప్రవక్తవచ్చును. అతని పేరు అహమదు (ఫారఖలీతు'')అగును అని ప్రకటించియుండిరి. హజ్‌రత్ ఇబ్రాహీముగారి ప్రార్థనకును ఏసుక్రీస్తుగారి ప్రకటనకు ననుసరించి హజ్‌రత్ ముహమ్మద్ రసూలువారు ప్రవక్తలుగావచ్చి లోకమునుద్ధరింపఁజేసిరి.

హజ్రత్ ఇబ్రాహీము ప్రవక్తగారును హజ్రత్ ఇస్మాయీలు ప్రవక్తగారును దేవునివేఁడినవిషయము ఖురానెషరీఫు లోనిసూరయేబఖెర్రాలోనున్నది. ఆవిషయమునుగూర్చినసంజ్ఞలు

ప్రస్తుత పాత నిబంధనములోని ఆదికాండములో నిట్లున్నవి. తరువాత హాగరు(హాజరా)అబ్రాహాముచలనకుమారునికనెను. అబ్రాహాము(ఇబ్రాహీము)హాగరు కనిన తనకుమారునికి ఇష్మాయేలను పేరు పెట్టెను. (ఆ, 15: 16) ఆదిఅధ్య 17;19 వాక్యములు "అబ్రాహాము తొంబది తొమ్మిది యేండ్లు వాడైనపుడు యెహోవా (దేవుడు) అతనికిప్రత్యక్షమై నేను సర్వశక్తిగల దేవుడను; నాసన్నిధిలో నడచుచు నిందారహితుడవైయుండుము. నాకును నీకును మధ్య నానిబంధనను నియమించి నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదనని యతనితో చెప్పెను. అబ్రాహాముసాగిలపడియుండగా దేవుడతనితో మాటలాడి ఇదిగో నేను నియమించిన నానిబంధన నీతో చేసియున్నాను. నీవు అనేక జనముల జనకుడవగుదువు" (9 వాక్యమువఱకు)

దేవుడు హాజరత్ ఇబ్రాహీము ప్రవక్తగారితోడగాపించిన పైనిబంధనవాగ్దానము ఇష్మాయీలు జననము తరువాత కాపున అది హాజరత్ ఇష్మాయీలుగారి సంతానమునకు చెల్లునది. హాజరత్ ఇస్‌హాఖుగారి సంతానమును గూర్చికాదు. ఎందుకన దేవుడు హాజరత్ ఇబ్రాహీముగారిని బీబీసారాయందు ఇస్‌హాఖు (ఇస్సాకు) పుట్టును అని తెలుపగా, తమ ముద్దుల కుమారుడగు ఇష్మాయీలు బ్రతుకడేమో అనితలచి హాజరత్ ఇబ్రాహీముగారు "ఇష్మాయీలునీసన్నిధిని బ్రదుకునుగాక" అని దేవునితో చెప్పగా (ఆది 17 : 18) "ఇష్మాయేలునుగూర్చి నీవుచేసిన మనవి నేను వింటిని. ఇదిగో నేనతని నాశీర్వదించి అతనికి సంతానాభివృద్ధి కలుగజేసి అత్యధికముగా ఆతని విస్తరింప చేసెదను. అతడు పన్నెండు మందిరాజు

లను కనును. అతని గొప్పజనముగా చేసెదను." (ఆది17 : 20)

బీబీహాజరాగారు గర్భము దాల్చినపిదప బీబీసారాగారి తో కోపపడి బీరెసబాఅను చోటునకుఁ బోగా దేవుని దూత యిట్లుపలికెను. "యెహోవాదూత నీసంతానమును నిశ్చయముగా విస్తరింపచేసెదను; అది లెక్కింప వీలులేనంతఁగా విస్తారమవును. ఇదిగో యెహోవా నీమొఱను వినెను. నీవుగర్భవతివైయున్నావు. నీవుకుమారుని కని యతని ఇస్మాయేలు అను పేరు పెట్టుదువు." (ఆది 16 : 10, 11.)

హజ్రత్ ఇబ్రాహీము పైవక్తగారు తమభార్యయగు హాజరాను తమబిడ్డయగు ఇస్మాయీలు (ఇష్మాయేలు) గారిని పారాను (మక్కా) మైదానము నందు వదలిపోయిరి. ఆతల్లి బిడ్డకొఱకు ఒకతిత్తినీళ్లు మాత్రముండెను. ఆనీళ్లుఅయిపోయిన పిదప బీబీహాజరాగారు చింతించి బిడ్డదాహమెట్లు తీరును అని విలపించిరి. దానిఁగూర్చి ఆదికాండములో నిట్లున్నది. "దేవుఁడు ఆచిన్నవాని (ఇస్మాయీలుయొక్క) మొఱను వినినపుడు దేవునిదూత ఆకాశము నుండి హాగరునుపిలిచి హాగరూ నీకేమి వచ్చినది భయపడకుము. ఆచిన్నవాఁడున్నచోటు దేవుఁడు వాని స్వరము వినియున్నాఁడు. నీవు లేచి ఆచిన్నవాని లేవనెత్తి నీ చేత పట్టుకొనుము. వాని గొప్పజనముగా చేసెదనని ఆమెతో చెప్పెను. మరియు దేవుఁడు ఆమెకన్నులు తెరచినందున ఆమె నీళ్లఊట (బీరెజమ్‌జమ్) చూచి వెళ్లి ఆతిత్తిని నీళ్లతో నింపి చిన్నవానికి త్రాగించెను. దేవుఁడు ఆచిన్నవానికి తోడైయుండెను. అతఁడు (ఇస్మాయీలు) పెరిగి పెద్దవాడై ఆ ఆరణ్యము (అరేబియా)లో కాపురముండి విలుకాఁడాయెను. అతఁడు (ఇ

స్మాయీలు) పారాను (మక్కా) అరణ్యములో నుండెను."

పై నుదహరింపఁబడిన వాక్యము లనుసరించి చూచిన హజ్‌రత్ ఇబ్రాహీముగారి జ్యేష్ఠకుమారుఁడగు హజ్‌రత్ ఇస్మాయీలు సంతానము అభివృద్ధిపొంది గొప్ప జనమగును. వారిలో పండ్రెండుగురు రాజులగుదురు అని విశదమగుచున్నది. హజ్‌రత్ ముహమ్మద్ పైగంబరులవారు హజ్‌రత్ ఇస్మాయీలుగారి సంతానములోనే పుట్టినవారు.(దానిగూర్చి వంశావళిలో వ్రాసియున్నాము.) కావున దేవుఁడు హజ్‌రత్ ఇబ్రాహీముగారితోను బీబీహాజరాతోను గావించిన వాగ్దానము హజ్‌రత్ ముహమ్మద్ రసూలువారియందు పూర్తియాయెను.

ఏసుక్రీస్తు ప్రవక్తగారు తమవెనుక రాఁబోవు ప్రవక్తను గూర్చి యిట్లు ప్రకటించియున్నారు. యోహాను అ. 14, 16: నేను తండ్రిని వేఁడుకొందును. మీయొద్ద నెల్లప్పుడు నుండుటకై వేరొక ఆదరణకర్త (పారకలీతు) అనఁగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును. యోహాను అ. 14, 26. ఆదరణకర్త (పారకలీతు) అనఁగా తండ్రి నానామమున పంపఁబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకుబోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకుజ్ఞాపకము చేయును. యోహాను 15 26. తండ్రియొద్దనుండి మీయొద్దకు నేనుపంపఁబోవు ఆదరణకర్త (పారకలీతు) అనఁగా తండ్రి (దేవుని) యొద్దనుండి బయలుదేరు సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినపుడు ఆయన నన్నుగూర్చి సాక్ష్యమిచ్చును.

యోహాను 16 : 7:—"అయితే నేను మీతో సత్యము చెప్పుచున్నాను. నేను వెళ్లిపోవుట మీకు ప్రయోజనకరము;

నేను వెళ్లనియెడల ఆదరణకర్త (పారకలీతు) మీయొద్దకురాడు నేను వెళ్లిన యెడల అయననుమీయొద్దకు పంపుదును. ఆయన వచ్చి పాపమును గూర్చియు నీతినిగూర్చియు తీర్పును గూర్చి యు లోకమొప్పుకొనచేయును. లోకులు నాయందు విశ్వాస ముంచ లేదు గనుక పాపమును గూర్చియు నేను తండ్రియొద్ద వెళ్లుటవలన మీరికను నన్ను చూడరు. గనుక నీతిని గూర్చియు యీలోకాధికారి తీర్పుపొందియున్నాడు. గనుక తీర్పును గూర్చియు ఒప్పుకొనచేయును నేను మీతో చెప్పవలసినవి ఇంకనేక సంగతులు కలవు. కాని యిప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే ఆయన అనగా సత్యస్వరూపియైనఆత్మ వచ్చినపుడు మీరు సత్యమంతయు గ్రహించునట్లు ఆయన మిమ్మును నడిపించును. ఆయనతనంతటతానే యేమియుబోధిం పక వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతు లనుమీకుతెలియజేయును. ఆయననాదానోటిలోనివి తీసికొని మీకు తెలియజేయును. గనుకనన్ను మహిమపరచును. తండ్రికికలిగిన వన్నియు నావి. అందుచేత ఆయన నాదానోటిలోనివి తీసికొని మీకు తెలియజేయునని నేనుచెప్పితిని.'' పైనుదహరింపబడిన యేసుక్రీస్తుగారి వాక్యములలో రాబోవు ఆదరణకర్త (పార కలీతు) ముహమ్మద్ పైగాంబరులవారని విశదమగుచున్నది. ఆవాక్యముల మూలభాషయగు హిబ్రూలో అహమదు ముహ మ్మద్ అనుపేరుండెను. హిబ్రూ బైబిలును గ్రీకు భాషలో తర్జుమా చేసినపుడు అహమదు అను పేరును గ్రీకు భాషలో తర్జుమా చేయబడగా యది పేరక్‌లూతూసు అయెను.అహ మద్ మహమ్మద్ అనగా స్తుతింపదగిననాడు. పేరక్‌లూ

తూసునకు కూడ నదే యర్థముగలదు. దానిని అరబీ భాషలో వ్రాసినపుడు అది ఫారఖలీతు అని ఆయెను. క్రీస్తుశకము 1821, 1831, 1844, లో లండను దేశములో ముద్రింపబడిన అరబీ బైబిలులో ఫాలఖలీతు అని యున్నది. ప్రస్తుతమున్న బైబిలు ఆదిమ హిబ్రూ భాషనుండి తర్జుమాచేయబడక గ్రీకు తర్జుమా బైబిలునుండి యితర భాషలలో తర్జుమాచేయబడినది. అందు చే హజ్రత్ పైగంబరు ముహమ్మద్ వారి పేరునకు బదులుగ తర్జుమా మాత్రముండెను. ఆగ్రీకు భాషలోనున్న పేర్క్లూ తూసును కొంతగా మార్చి పారఖలీతూసుగా జేయబడెను. దాని యర్థము సహాయకుడు ఆదరణకర్త. దాని ననుసరించియే యిప్పుడు మేము తెలుగు బైబిలులో "ఆదరణకర్త" అనిచూచుచున్నాము. ఏపదమున్నను సరే ఆరాబోవుప్రవక్త విషయము యోహాను వాక్యములలో వివరింపబడిన గుణములను బట్టి పరిశోధించినచో ఏసుక్రీస్తుగారి ప్రకటన తరువాత ఆ గుణములు గలిగినవారు హజ్రత్ ముహమ్మద్ పైగంబరులవారు తప్ప నితరులెవరును కానేరరు. పైనుదహరింపబడిన వాక్యములలో రాబోవు ప్రవక్తగుణములిట్లు పేర్కొనబడినవి.

(1) లోకులు ఏసుక్రీస్తుగారి నిజమైన బోధను మఱచి పోవుదురు. అపుడు రాబోవు ప్రవక్త యాబోధ ప్రజలకు జ్ఞప్తికిదెచ్చును. (2) ఏసుక్రీస్తుగారు బోధింపవలసి యుండియు బోధింపని అనేక సత్యధర్మములను రాబోవు (ఆదరణకర్త) పరిశుద్ధాత్మయగు ప్రవక్త బోధించును. మఱియు సంభవింపబోవు విషయములను గూర్చి ప్రకటించును. (3) రాబోవు ప్రవక్త ఏసుక్రీస్తుగారి మహిమను గౌరవమును లోకములో నెల

కొలుపును. ఏసుక్రీస్తుగారిని గూర్చి అతఁడు సాక్ష్యమిచ్చును. ఏసుక్రీస్తుగారిని విశ్వసించని లోకముపై నేరము మోపును.లోకము ఒప్పుకొనునట్లు చేయును. (4) రాఁబోవు ప్రవక్త (ఆదరణకర్త) తాను స్వయముగా నేమియు పలుకక దేవుఁడేమి సందేశము (వహీ) పంపునో దాని ననుసరించి పలుకును. హజ్రత్ ముహమ్మద్ వారికి ప్రవక్తపదవి లభించినకాలమున లోకములో ఏసుక్రీస్తుగారి బోధను క్రైస్తవులుమఱచిపోయి దేవుని ఏకత్వమునకు బదులుగ త్రిత్వమును, కుమారత్వమును, ఏసుక్రీస్తుదేవుఁడే అనియు విశ్వసింపసాగిరి. ఆసమయమున హజ్రత్ పైగంబరులవారే దేవునిఏకత్వమును బోధించి ఏసుక్రీస్తు దేవునిసేవకుఁడు దేవునిప్రవక్త మాత్రముకాని దేవుఁడుకాఁడు అని ప్రకటించి, ఏసుక్రీస్తుగారు బోధింపకవదలిపెట్టిన ధర్మములను లోకమునకు బోధించిరి. అందు ఖురానెషరీఫులోని ధర్మములే సాక్షులు.

యూదులు ఏసుక్రీస్తుగారిపైనను వారితల్లిగారిపైనను అనేక అపనిందలు మోపియుండిరి. హజ్రత్ పైగంబరులవారే యా యపనిందలను రద్దుచేసి యేసుక్రీస్తుగారి మహిమను వెల్లడించి వారితల్లిగారి పవిత్రతనుగూర్చియు సాక్ష్యమిచ్చిరి. ఇప్పటికి కూడ కోట్లకొలఁది ముసల్మానులు ఏసుక్రీస్తుగారి మహిమను గూర్చియు వారితల్లిగారి పవిత్రతను గూర్చియు సాక్ష్యమిచ్చుచు వారిని విశ్వసించియున్నారు.

హజ్రత్ పైగంబరులవారు స్వయముగా తామేమియు పలుకలేదు. అన్ని ధర్మములును దేవుని సందేశము (వహీ)నను సరించి పలికిరి. దానిఁగూర్చి ఖురానెషరీఫులో నిట్లున్నది:-

"ముహమ్మదు ప్రవక్త స్వయముగ నెద్దియును పలుకడు. ఆతడు దేవుని సందేశము (వహీ) ననుసరించియే పలుకును." హజ్రత్ పైగంబరులవారుతమ జీవితకాలములోనేసంభవింపఁ బోవు అనేక విషయములను పలికిరి. అవిఅటులే సంభవించినవి. దానిఁగూర్చి ముందు వ్రాసియున్నాము. సత్యస్వరూపిగా సత్యమును దీసికొని పైగంబరులవారు వచ్చినారు అని ఖురానెషరీఫులో ననేక వాక్యములలో చెప్పఁబడియున్నది .కావున పైను దహరింపఁబడిన హేతువులచే ఏసుక్రీస్తు గారి పిదప రాఁబోవు ప్రవక్త (ఆదరణకర్త పరిశుద్ధాత్మ) హజ్రత్ ముహమ్మద్ వారే అని నిశ్చయమగుచున్నది.

పూర్వము నుండియు యూదులు రాఁబోవు ఒక ప్రవక్తను ఎదురుచూచుచుండిరి. అందుచేతనే హజ్రత్ పైగంబరులవారు మక్కా-పురమునుండి మదీనాపురమునకు వచ్చినప్పుడు యూదులలో గొప్ప పండితుఁడైన అబ్దుల్లాఁబిన్ సలాము పైగంబరులవారి సన్నిధికివచ్చి కొన్నివిషయములు అడిగి రాఁబోవు ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ వారే యని నిశ్చయించి పైగంబరులవారి శిష్యుఁడాయెను. ఆరాఁబోవు ప్రవక్తను గూర్చి యోహాను గ్రంథములో నిట్లున్నది.

యోహాను అ 1: 19:—"నీవెవఁడవని అడుగుటకు యూదులు యెరూషలేము నుండి యాజకులను లేవీయులను యోహాను (యహయాప్రవక్త) నొద్దకు పంపినపుడు అతడిచ్చిన సాక్ష్యమిదే! అతఁడు ఎరుఁగను అనక ఒప్పుకొనెను. క్రీస్తువు కానని యొప్పుకొనెను: 21, కాగావారు మరి నీవెవఁడవు? నీవు యేలియావా(ఇల్ యాస్)అని అడుగఁగా అతఁడు కాననెను.

22 నీవు ఆప్రవక్తవా అని అడుగగా కానని యుత్తరమిచ్చెను. 25 వారు నీవు క్రీస్తువైనను యేలియావైనను, ఆప్రవక్తవైనను కాకుండిన యెడల ఎందుకు బాప్తిస్మమిచ్చుచున్నావు' అని అడిగిరి. ఈవాక్యములనుబట్టి చూచిన యూదులు తొలిరాతు (పాతనిబంధన) గ్రంథము ననుసరించి ముగ్గురు ప్రవక్తలు రాబోవుదురు అని వేచియుండిరి. ఆముగ్గురిలో ఏసుక్రీస్తు ఏలియా గారి పేర్లు చెప్పబడియె. కాని "ఆప్రవక్త" యొక్క పేరు చెప్పబడలేదు. ఆరాబోవు ప్రవక్త మాత్రము "ఆప్రవక్త" అని పిలువబడెను. ఆప్రవక్తఅను పదముగౌరవమైనది. ఆరాబోవు ప్రవక్త తన ప్రఖ్యాతిచే ఆప్రవక్తయని పిలువబడును. హజ్రత్ ముహమ్మద్ సైగంబరులవారుతప్ప ఆప్రవక్తఎవరును లేరు. ఇప్పటికిని హజ్రత్ ముహమ్మద్ వారిని గౌరవార్థముగా ఆ హజ్రత్ (ఆప్రవక్త) అని ముసల్మానులు పిలుతురు. క్రైస్తవులు కూడ The Prophet. (ఆప్రవక్త) అని ముహమ్మద్ వారిని పిలుతురు. కావున యోహాను వాక్యములలోని ఆప్రవక్త ముహమ్మద్ వారే అనినిశ్చయమగుచున్నది. ఇంక పాతనిబంధనములోని గ్రంథములలో రాబోవు "ఆప్రవక్త" ను గూర్చి యున్న వాక్యములను వ్రాయుదుము.

యెషయా 42 అధ్యాయము:—"ఇదిగో నేనుఆదుకొను నాసేవకుడు. నేను ఏర్పరచుకొనినవాడు. నా ప్రాణమునకు ప్రియుడు. అతనియందు నాయాత్మనుఉంచియున్నాను. అతడు అన్యజనులకు న్యాయము కనపరచును. 2 అతడు కేకలు వేయడు. అరువడు. తన కంఠస్వరము వీధిలోవినబడనీయడు. 3 నలిగిన రెల్లును అతడు విరువడు. మకమకలాడుచున్న

జనుపనార వత్తిని ఆర్పడు! ఆతడు సత్యము ననుసరించిన్యాయ
ము కనపరచును. 4 భూలోకమున న్యాయము స్థాపించువరకు
అతడు మందగిలడు. సలుగడు పడడు. ద్వీపములు అతని బో
ధకొరకు కనిపెట్టును. 5 ఆకాశమును సృజించి వాటిని విశాల
పరచి భూమిని అందులో పుట్టిన సమస్తమునుపరచి దాని మీద
నున్న జనులకు ప్రాణమును దానిలో నడుచువారికి జీవాత్మ
నిచ్చుచున్న దేవుడైన యెహోవా ఈలాగున సెలవిచ్చుచు
న్నాడు. 6 గ్రుడ్డివారికన్నులు తెరచుటకును. 7 బంధింపబడిన
వారిని చెరసాలలోనుండి వెలుపలికి తెచ్చుటకును, చీకటిలో
నివసించువారిని బందీగృహములో నుండి వెలుపలికి తెచ్చుట
కును, యెహోవానగు నేను నీతివిషయములో నిన్ను పిలిచి
నీచేయి పట్టుకొని యున్నాను. నిన్ను కాపాడి ప్రజల కొరకు
నిబంధనగాను అన్యజనులకు వెలుగుగాను నిన్ను నియమించి
యున్నాను. 8 యెహోవాను నేనే ఇదే నానామము. మరియె
వనికిని నామహిమను నేనిచ్చువాడను కాను. నాకు రావలసిన
స్తోత్రమును విగ్రహములకు చెందనియ్యను. 9 మునుపు చెప్పిన
సంగతులు సంభవించెను గదా క్రొత్త సంగతులు తెలియజేయు
చున్నాను. పుట్టక మునుపే వాటిని మీకు తెలుపుచున్నాను.
10 సముద్ర ప్రయాణముచేయువారలారా! సముద్రములోని సమ
స్తమా! ద్వీపములారా! ద్వీపనివాసులారా! యెహోవాకు క్రొ
త్తగీతము పాడుడి. భూదిగంతరములనుండి ఆయనను స్తోత్రిం
చుడి. 11 అరణ్యము(అరేబియా)ను దాని పురములును కేదా
రునివాసగ్రామములు బిగ్గరగా పాడవలెను. సెలనివాసులు సం
తోషింతురు గాక! పర్వతముల శిఖరములనుండి వారు కేకలు

వేయుదురుగాక.12ప్రభావముగలవాఁడని మనుష్యులు యెహోవాను కొనియాడుదురుగాక! ద్వీపములలో ఆయన స్తోత్రము ప్రచురము చేయుదురుగాక! 13 యెహోవా శూరునివలె బయలుదేరును. యోధునివలె ఆయన తనయాసక్తి రేపుకొనును. ఆయన హుంకరించుచు తనశత్రువులను యెదిరించును. వారియెదుట తన పరాక్రమము కనపరచుకొనును. 14. చిరకాలమునుండి నేను మౌనముగా నుంటిని ఊరకొని నన్ను ఆఁచుకొంటిని. ప్రసవ వేదనపడు స్త్రీవలె విడువకుండ నేను బలవంతముగా ఊపిరితీయుచు ఒగర్చుచు కోజుచునున్నాను.15 పర్వతములను కొండలను పాడుచేయుదును. వాటి మీఁదిచెట్లుచేమలన్నిటిని ఎండిపోఁజేయుదును. నదులను ద్వీపములుగాఁజేయుదును. మడుగులను ఆరిపోఁ జేయుదును. 16 వారెరుఁగని మార్గమున గ్రుడ్డివారిని తీసికొని వచ్చెదను. వారెరుఁగని త్రోవలలో వారిని నడిపింతును. వారియెదుట చీఁకటిని వెలుఁగుగాను వంకరత్రోవలను చక్కగాను చేయుదును. నేను వారిని విడువక ఈకార్యములను చేయుదును. 17 చెక్కిన విగ్రహములమీఁద ఆశ్రయించి పోతపుగ్రహములనుచూచి మీరే మాకుదేవతలని చెప్పువారు వెనుకకు తొలఁగి కేవలము సిగ్గుపడుచున్నారు. 18 చెవిటివారలారా! వినుడి గ్రుడ్డివారలారా మీరుగ్రహించునట్లు ఆలోచించుఁడి. 19 నాసేవకుఁడు తప్పమరియెవఁడు గ్రుడ్డివాఁడు? నేను పంపు నాదూతతప్ప మరియెవఁడు చెవిటివాఁడు నాభక్తుఁడుతప్ప మరియెవఁడు గ్రుడ్డివాఁడు? యెహోవా సేవకుఁడు తప్పమరియెవఁడు గ్రుడ్డివాఁడు. 20 నీవు అనేక సంగతులను చూచుచున్నావు గాని గ్రహింపకున్నావు. వారు చెవి యొగ్గి వినకు

న్నారు. 21 యెహోవా తన నీతిని బట్టి సంతోషముగల వాడై యుపదేశ క్రమమొకటి ఘనపరచి. గొప్పజేసెను.

హజ్‌రత్ పైగంబరులవారి జీవితచరిత్రమును చూచిన చో పైనుదహరింపబడిన యెషయాప్రవక్తగారి వాక్యములు పూర్తిగా పైగంబరులవారికి నన్వయించుచున్నవి. కాని యవి ఏసుక్రీస్తుగారి కన్వయించుట లేదు. ఎందుకన ఏసుక్రీస్తుగారు యుద్ధశూరులు కారు. శత్రువులతో యుద్ధమాడలేదు. 13 వ వాక్యములో యెహోవా శూరునివలె బయలుదేరును. యోధునివలె ఆయన తన యాశక్తి రేపుకొనును అనియున్నది. కావున హజ్‌రత్ పైగంబరులవారి చరిత్రము దాని ననుసరించి యున్నది. దానికి బదరు, ఒహుదు మొదలైన యుద్ధములు సాక్షి.

ఏసుక్రీస్తుగారు 8 వ వాక్యములోని భావమును పూర్తి చేయలేదు. వారువిగ్రహములను విగ్రహారాధనసుసంపదజేయ లేదు. రాబోవు దేవునిసేవకుడు కైదారు వంశములో పుట్టును. కైదారు ఇస్మాయీలు ప్రవక్తగారి కుమారుడు. వారి వాసగ్రామము మక్కాపురము. ఏసుక్రీస్తుగారు ఇస్మాయీలు ప్రవక్తగారి వంశములో పుట్టినవారు కారు. హజ్‌రత్ పైగంబరులవారు హజ్‌రత్ ఇస్మాయీలుగారి కుమారుడగు కైదారు వంశములో పుట్టినవారు. 11 వ వాక్యములో సెలనివాసులు సంతోషింతురు గాక అని యున్నది. సెల మదీనాపుర మయొక్క పర్వతములలో నొక పర్వతమయొక్క పేరు. అచటి నివాసులును మదీనాపురవాసులగు అన్సారు భక్తులు. వారు ఇస్లామ్ మతములో చేరి చాలసంతోషించిరి. కావున

ఆవాక్యము కూడ హజ్రత్ ముహమ్మద్ రసూలు వారికి నన్వయించు చున్నది. రాఁబోవు ప్రవక్త దేవుని సేవకుఁడని పిలువఁబడును. ఏసుక్రీస్తుగారిని క్రైస్తవులు దేవుని సేవకునిగా భావింపరు. హజ్రత్ పైగంబరులవారు అబ్దుల్లాహ్ (దేవుని సేవకుఁడు) అను బిరుదుతో పిలువఁబడుచున్నారు. కావున పైనుదహరింపఁబడిన హేతువులచే యెషయా ప్రవక్తగారి వాక్యములు హజ్రత్ పైగంబరులవారికే చెల్లును. కాని ఏసు క్రీస్తుగారికి చెల్లవు. నుఱీయు యెషయాప్రవక్తగారి వాక్యములలో రాఁబోవు దేవుని ప్రవక్తను గూర్చి చెప్పఁబడిన గుణములును అంశములును పూర్తిగా హజ్రత్ ముహమ్మదు వారిలోనున్నవి.

1, 2, 3, 4, వాక్యములలో పేర్కొనఁబడిన గుణములు సంపూర్ణముగ పైగంబరులవారి యందు కనఁబడు చున్నవి. హజ్రత్ ముహమ్మద్ వారు దేవునిసేవకులు. దేవుఁడు వారిని ఏర్పఱుచుకొనెను. అందుచే వారికి ముస్తఫా (ఏర్పఱుచుకొనఁబడినవాఁడు) అని బిరుదు గలిగెను. వారు దేవునికి ప్రియులు. వారివలన వారి శిష్యులును దేవునికి ప్రియులైరి. దేవుఁడు తన యాత్మను పైగంబరులవారిపై నుంచెను. అనగా తన సందేశము పంపి పైగంబరులవారిని అనుగ్రహించెను. పైగంబరుల వారు జనులకందఱికి న్యాయధర్మములు తెలిపిరి. ఇప్పటి వఱకును వారుపదేశించిన ధర్మములు జగత్తులో ననుసరింపఁబడు చున్నవి. హజ్రత్ పైగంబరులవారి సుగుణములను పూర్వము వ్రాసియున్నాము. వారు కేకలు వేయువారుకారు. వీధులలో పోవునపుడు శాంతముగా పోవువారు. వారు వీధులలో కేకలు

వేయువారుకారు. హుజ్రత్ పైగంబరునవారు నిఱుపేదల కును బలహీనులకును తోడుపడుచుండిరి. వారు దయాస్వరూపులు. హృదయమృదుత్వమందు సాటిలేనివారు. ఆభావమునే "నలిగిన తెల్లను అతఁడువిఱువఁడు"అనువాక్యములో చెప్పఁబడినది. పైగంబరులవారు ధర్మముల స్థాపించి తమయుద్యమమును నెఱవేర్చి మతధర్మములు పూర్తియైన పిదపనే ఇహలోకమువిడిచి దైవసాన్నిధ్యము చేరిరి. కాని ఏసుక్రీస్తుగారు చెప్పవలసిన అనేక విషయములను చెప్పక రాఁబోవు ప్రవక్త (ఆదరణకర్త) తెలుపును అని ప్రకటించిరి. దాని ననుసరించియే హుజ్రత్ పైగంబరులవారు మతధర్మములన్నిటిని పూర్తిగా తెలిపి కొదువలేకుండఁగ ధర్మోపదేశము గావించి పరలోకము చేరిరి. హుజ్రత్ పైగంబరులవారి మతోపదేశమును బోధను ద్వీపముల నివాసులు అంగీకరించిరి. వారిమతము సముద్రము దాఁటి దేశమంతట వ్యాపించెను. అట్లు "ద్వీపములు అతని బోధ కొఱకు కనిపెట్టెను"-అను యెషయా ప్రవక్తగారి ప్రకటన పూర్తియాయెను. 6, 7. వాక్యములను చూడుడు. అందు రాఁబోవు ప్రవక్త గ్రుడ్డివారిని అనఁగా మత ధర్మములు తెలియనివారికి తమ దివ్యమైన బోధవెలుఁగుచే సన్మార్గము కనుపఱచును అని యున్నది. పైగంబరులవారికిపూర్వము అరబ్బులు మతము లేకుండ గ్రుడ్డివారై అధర్మమను చీఁకటిలో పడియుండిరి. అట్టి వారిని హుజ్రత్ పైగంబరులవారు తమ దివ్యమైన మతబోధ వెలుఁగుచే వారికి సన్మార్గముచూపిరి. దానికి వారి దివ్యజీవిత చరిత్రమే సాక్షి. హుజ్రత్ పైగంబరులవారు మత ప్రచారము చేయునపుడు అనేక ప్రాణవిరోధులు అనేక సమ

యములలో వధించుటకు యత్నించిరి. కాని దేవుడు పైగం బగులవారిని కాపాడెను. ఆవిషయమే ''నీచేయి పట్టుకొని యున్నాను'' అను వాక్యములో చెప్పబడినది. మిగిలిన వాక్య భావములుగూడ పైగంబగులవారియందు సంపూర్ణముగా కన బడుచున్నవి. కావున నిశ్చయముగా యెషయా ప్రవక్తగారి ప్రకటన హఱజత్ పైగంబగులవారికి చెల్లుచున్నది.

హఱజత్ మూసా (మోషే) ప్రవక్తగారుతమఅవసాన కాలమందు తౌరాతు గ్రంథమునందు రాబోవు జగత్ ప్రవక్త ను గూర్చి యిట్లు ప్రకటించియున్నారు.

ద్వితీయోప దేశకాండము, 33 వ అధ్యాయము. 1. దైవజనుడైన మోషే(మూసా)మృతినొందకమునుపేఅతడు ఇస్రాయేలీయులను దీవించిన విధము ఇది. అతడు ఇట్లనెను. 2. యెహోవా సీనాయినుండి వచ్చెను. శేయీరులో నుండి వారికి ఉదయించెను. ఆయన పారానుకొండ నుండి ప్రకాశించెను. వేవేల పరిశుద్ధ సమూహముల మధ్యనుండి ఆయన వచ్చెను. ఆయన కుడిపార్శ్వమున అగ్నిజ్వాలలు మెఱయుచుండెను. 3. ఆయన జనములను ప్రేమించును. ఆయన పరిశుద్ధులందఱు నీవశమున నుందురు. వారు నీపాదములయొద్ద సాగిలపడుదురు. నీయుపదేశమును అంగీకరింతురు.'' పైవాక్యములలో దేవుడు సీనాయినుండి వచ్చెను. అనగా మోషే (మూసా) ప్రవక్తగారికి సీనాయిఅనుచోట ప్రవక్తపదవి లభించి తౌరాతు గ్రంథమొసంగబడెను. శేయీరులో నుండు వారికి ఉదయించెను. అనగా ఏసుక్రీస్తుప్రవక్తగారికి దేవుడు ఇన్జీలు అనుగ్రంథమొసంగెను. ఆయన పారానుకొండ నుండి

ప్రకాశించెను అను వాక్యములో హుజ్ రత్ పైగంబరులవారిని గూర్చిచెప్పబడినది. పారానుకొండమక్కాపురములోని కొండలలోనొకకొండ. ఆవాక్కు- పైగంబరులవారు మక్కాపురమును జయించి పారానుకొండ యొద్ద నిలిచి వేవేల పరిశుద్ధ శిష్యుల మధ్య దేవసందేశము దెలిపినపుడు పూర్తియాయెను. కొన్ని బైబిలులో వేవేలకు బదులుగ పదివేలు అనియున్నది. మక్కాపుర విజయమునందు పైగంబరులవారితో నున్న శిష్యులసంఖ్య పదివేలు. కావున మోషేగారివాక్కు- పూర్తిగా పైగంబరుల వారికి నన్వయించుచున్నది. ఆయన కుడి పార్శ్వమున అగ్ని జ్వాలలు మెఱయుచుండెను" అను వాక్యములో నేరముల విషయమున్న శిక్షలను గూర్చిచెప్పబడినది. నేరస్థులకు శిక్ష అగ్నిజ్వాలల వంటిదే గదా! అట్టి ధర్మములుపదేశించినవారు హుజ్రత్ పైగంబరులవారే. ఆయనజనములను ప్రేమించును." పైగంబరులవారు తమ శిష్యులను జనులను ప్రేమించినట్లు ఇతరులు ప్రేమించలేదు. దానికిఁగాను వారిదివ్యజీవిత చరిత్రమే సాక్షి. అటులే వారి శిష్యులునుఒకరితోనొకరు సోదరభావము గలిగి ప్రేమతో వర్తించిరి. "వారు నీపాదములయొద్దకు సాగిలపడుదురు." అనఁగా దేవుని పార్థింతురు. సాష్టాంగ నమస్కారము (సిజ్దా)లు దేవునికి చేయుదురు. పైగంబరులవారి శిష్యులును వారి మతమును స్వీకరించినవారును దేవునికి సాగిలపడిరి. కావున ఈవాక్యము కూడవారికి నన్వయించుచున్నది. "నీయుపదేశమును అంగీకరింతురు" అనువాక్యములో రాఁబోవు ప్రవక్తయొక్క జనులు (శిష్యులు) దేవుని యాజ్ఞలనుఅంగీకరింతురు అని తెలుపఁబడినది. పైగంబరులవారి జనులు దేవుని యుప

దేశములను అంగీకరించి వానిననుసరించిరి. కావున పైనుదహరింపఁబడిన ప్రమాణములచే హగ్రజత్ మోషే ప్రవక్తగారి ప్రకటన హగ్జ్రత్ పైగంబరులవారికి నన్వయించుచున్నది.

హగ్జ్రత్ పైగంబరులవారిని గూర్చి ద్వితీయోపదేశకాండము 18వ అధ్యాయము నిట్లున్నది. 17."మరియెహోవా నాతో అనఁగా (మోషేగారితో)నిట్లనెను. వారు చెప్పినమాట మంచిది.; 18. వారి సహోదరులలోనుండి నీవంటిప్రవక్తను వారికొఱకు పుట్టించెదను. ఆతనినోట నామాటల నుంతును. నేను అతని కాజ్ఞాపించునది యావత్తును వారితో నతఁడు చెప్పును. 19. అతఁడు నానామమున చెప్పునామాటలను వినని వానినిదానిఁగూర్చి విచారణచేసెదను. 20. అంతేకాదు ఏప్రవక్తయు అహంకారము పూని నేను చెప్పుమని తనకాజ్ఞాపించని మాటను నానామమున చెప్పునో, ఇతరదేవతల నామమున చెప్పునో ఆప్రవక్తయును చావవలెను. 21. మరియు ఏదో ఒకమాట యెహోవా చెప్పినదికాదని మీమేమ్లు తెలిసికొనఁగలమని మీరనుకొనినయెడల 22. ప్రవక్తయెహోవానామమునచెప్పినపుడు ఆమాట జరుఁగక పోయిన పక్షమునను ఎన్నఁడును నెరవేరక పోయిన పక్షమునను అది యెహోవా చెప్పిన మాట కాదు. ఆప్రవక్త అహంకారముచేతనే దానిచెప్పెను. గనుక దానికి భయపడవద్దు". పైవాక్యములు ఏసుక్రీస్తు ప్రవక్తగారికి చెల్లును అని క్రైస్తవులు పలుకుదురు. కాని ఏసుక్రీస్తుగారికి చెల్లక హగ్జ్రత్ పైగంబరులవారికి నన్వయించుచున్నవి. దానికి కొన్ని హేతువులుగలవు. ఆవాక్యములలో మోషేప్రవక్తగారి తరువాతరాఁబోవుప్రవక్త మోషేగారిని పోలియుండును. ఇస్రాయీలు

యొక్క సహోదరులవంశములో జన్మించును అనిచెప్పఁబడినది. ఇస్మాయీలు యొక్కసహోదరులు ఇస్మాయీలు ప్రవక్తవారి వంశము. ఇస్రాయీలుయాకూబు ప్రవక్తగారిపేరు. యాకూబు ఇస్‌హాఖు(యిస్సాకు)ప్రవక్తగారికుమారుఁడు. ఇస్‌హాఖు హజ్‌రత్ ఇబ్రాహీముప్రవక్తగారిపుత్రుఁడు. హజ్‌రత్ ఇస్మాయీలు గారును హజ్‌రత్ ఇస్‌హాఖుగారును అన్నదమ్ములు. తల్లులు వేఱు. తండ్రి ఒకరు. అందుచే ఇస్మాయీలుగారి సంతతివారు ఇస్మాయీలు సంతతివారికి సహోదరులు అనఁబడుచున్నారు. దానికిఁగాను ఆది: 13 వ అ: 16 వ వాక్యములో ''అతఁడు (ఇస్మాయీలు) తన సహోదరులందఱి యెదుట నివసించును'అని యుండుట ప్రమాణము. ఇస్సాకు ప్రవక్తగారు ఇస్మాయీలు ప్రవక్తగారి సహోదరులు. ఏసుక్రీస్తుగారు ఇస్మాయీలు ప్రవక్తగారి సంతతివారుకారు. హజ్‌రత్ముహమ్మద్ పైగంబరులవారు ఇస్మాయీలు ప్రవక్తగారిసంతతివారు. కావున ''వారి (ఇస్రాయీలు)సహోదరులలోనుండి ఆప్రవక్త వచ్చును'' అను వాక్యము హజ్‌రత్ పైగంబరులవారికి చెల్లుచున్నది. ''నీవంటిప్రవక్త'' అనుపదము ఏసుక్రీస్తుగారికి చెల్లదు. అదిపూర్తిగా హజ్‌రత్ పైగంబరులవారికి చెల్లుచున్నది. హజ్‌రత్ మోషేగారుధర్మశాస్త్రము (షరీఅత్) గలవారు. హజ్‌రత్ యీసాగారు అట్లు ధర్మశాస్త్రము పొందక మోషేగారి ధర్మశాస్త్రమునే యనుసరించిరి. హజ్‌రత్ పైగంబరులవారికి దేవుఁడు ధర్మశాస్త్రము (షరీఅత్) నొసంగెను. మోషే ప్రవక్తగారు శత్రువులతో యుద్ధమాడిరి. అట్లు ఏసుక్రీస్తుగారు యుద్ధమాడలేదు. పైగంబరులవారు మోషేగారివలె

శత్రువులతో యుద్ధమాడిరి. మోషేగారు తమజనుల బానిస తనమును తొలగించి వారికిరాజ్యము లభింపఁజేసిరి. అట్లు ఏసుక్రీస్తుగారు చేయలేదు. హజ్రత్ పైగంబరులవారి జీవిత కాలములోనే అరేబియా దేశమంతయు వారికి వశమాయెను. వారి పిదప వారి శిష్యులుగొప్ప రాజ్యము స్థాపించిరి. మోషే ప్రవక్తగారు అనేకదేశములను జయించిరి. ఏసుక్రీస్తుగారు ఒక జేనెడు నేలనైనసుజయింపలేదు. పైగంబరులవారు అరేబియా దేశమంతయు జయించిరి. కావున మోషేగారి వంటి ప్రవక్త ఏసుక్రీస్తు కాదు. మోషే ప్రవక్తగారి వంటిప్రవక్త హజ్రత్ ముహమ్మద్ పైగంబరులవారే అని నిశ్చయమగుచున్నది. మఱి యు అతనినోట నామాటల సంతును అను భావము హజ్రత్ పైగంబరులవారికి చెల్లుచున్నది. పైగంబరులవారిని గూర్చి ఖురానెషరీఫులో నిట్లున్నది' 'అతఁడుస్వయముగా నెద్దియును పలుకఁడు. ఎద్దిదేవుఁడుతెలుపునో యదియే చెప్పును." 19 వ వాక్యములోని భావము కూడ పైగంబరులవారికి నన్వయించు చున్నది. పైగంబరులవారు బోధించిన దేవుని వాక్యములను వినినికాఫర్లను దేవుఁడు శిక్షించును అని ఖురానెషరీఫులో కూడ చెప్పఁబడినది. 20వ వాక్యములోని భావముకూడ ఖురా నెషరీఫులో ప్రకటింపఁబడినది. "దేవుఁడు పంపని సందేశమును (వహీ) దేవుఁడుపంపెను అనిప్రవక్త (ముహమ్మద్) చెప్పినచో నాతని చెయ్యిని పట్టుదుము. ఆతనికంఠనాళమును కోసివేయు దుము. అపుడు మీరెవరును ఆతని రక్షింపలేరు." అనఁగా దే వునిపై నబద్ధము పలికిన ప్రవక్త నాశమగును అని భావము. అట్లు సంభవించలేదు. కావున హజ్రత్ పైగంబరులవారు తెలి

పినది యంతయు దేవునివాక్కు అని రుజువగుచున్నది.

21,22, వ వాక్యములలో సత్యప్రవక్త యొక్క గుర్తులు చెప్పబడినవి. నిజమైన ప్రవక్త సంభవింపక ముందే ఏవిషయములనుగూర్చి ప్రకటించునో యవి తప్పక సంభవించును. సత్య ప్రవక్త కానిచో అవి సంభవింపవు అనితెలుపబడినది. హజ్రత్ పైగంబరులవారు పెక్కు విషయములను సంభవింపక పూర్వమే ప్రకటించిరి. ఆవిషయములు రవంత వ్యత్యాసము లేకుండ సంభవించినవి. వానిగూర్చి ముందువ్రాసియున్నాము.

—: హబక్కూకు 3 వ అధ్యాయము :—

3:'దేవుడు తేమానులోనుండి బయలుదేఱుచున్నాడు. పరిశుద్ధదేవుడు పారానులోనుండి వేంచేయుచున్నాడు. ఆయన మహిమ ఆకాశమండల మంతటను కనబడుచున్నది. భూమి ఆయన ప్రభావముతో నిండియున్నది.'' ''పరిశుద్ధ దేవుడు పారానులో నుండి వేంచేయుచున్నాడు'' పైవాక్యములో హజ్రత్ ముహమ్మద్ పైగంబరులవారిని గూర్చి చెప్పబడినది. పారాను మక్కా-పురములోని కొండలకు పేరు. పైగంబరుల వారి జన్మభూమి మక్కా-పురము. వారికి ప్రవక్తపదవి లభించిన పిదప పారాను కొండలయొద్ద మతబోధగావించిరి. ఆవిషయము ముందు వ్రాసియున్నాము. ''ఆయన మహిమ ఆకాశమండల మంతటను కనబడుచున్నది'' అనువాక్యములో పైగంబరుల వారి గగనప్రయాణమును 'మేరాజును' గూర్చి చెప్పబడినది. పైగంబరులవారు ఆకాశములకుబోయిన విషయము ముందు వ్రాసియున్నాము.

భూమి ఆయన ప్రభావముతో నిండియున్నది'' అనువా

క్యములో హజ్రత్ పైగంబరులవారి ప్రభావము కీర్తిభూమి యంతటను నిండి పోవును అని చెప్పబడినది. పైగంబరులవారి ప్రభావము కీర్తి లోకమంతటను వ్యాపించెను. వారికీర్తి ప్రభావము కొనియాడబడనిచోటు లేదు. ఈవిషయము స్పష్టమైనది గదా! హజ్రత్ పైగంబరులవారినిగూర్చి ప్రాతక్రొత్త నిబంధన గ్రంథములలో పెక్కు ప్రటనలుగలవు. వానినన్నిటిని వ్రాసి వివరింపవలెనన్న గ్రంథము పెరుగును. కావున వారిహవాలా మాత్రము వ్రాయుదుము. చదువరులే వాని నూహించుకొనవలెను. ద్వితీయోపదేశకాండము 32 వ అధ్యాయము 21 వ వాక్యము. ఆదికాండము 49 వ అధ్యాయము 19 వ వాక్యము. 45, 149 వ కీర్తనలు. యెషయా 54, 65 వ అధ్యాయములు దానియేలు 2 వ అధ్యాయము 31 వ వాక్యము. మత్తయి 20 వ అధ్యాయము.

—: ఇస్లామ్ మతధర్మములు: :—

ఇస్లామ్ అనుపదమునకు, విధేయత, ముక్తి, రక్షణ, శాంతము సంధి అను అర్థములుగలవు. ఇస్లామ్‌ను స్వీకరించిన వారు ముస్లిములు. ఇస్లామ్ అర్థమునుబట్టి ముస్లిములు దేవునాజ్ఞలందువిధేయతగలిగి యుండవలెను. దానిచేఇహపరమునందును రక్షణ ముక్తిలభించును. ఇస్లామ్ లోకమునందు శాంతము సంధి కూర్చునది. ఇస్లామ్ యొక్క ప్రతిధర్మమునుజూచిన దానియందున్న అర్థభావము తెలియనగును. ఇస్లామ్ మత ధర్మములకు దేవదత్తగ్రంథమగు ఖురానెషరీఫు మూలఆధారము. మఱియు హజ్రత్ ముహమ్మద్ పైగంబరులవారి యుపదేశములును వారియాచారము (సున్నత్)లును ఇస్లామ్ ధర్మములకు మూలాధారములును ప్రమాణములును, ఖురానెషరీఫును పైగంబరుల

వారి యుపదేశములు(సున్నత్)ను అనుసరించి ఇజ్మా ఏర్పడును ఆమూఁటినుండి ఖియాసు ఏర్పడును.

ఇస్లామ్ మతమునకు అయిదు ధర్మములు పునాదివంటివి. మొదటిది విశ్వాసము. దానినే యీమాన్ అనుదురు. అది కలి మా అనువాక్యమును మనఃపూర్వకముగా విశ్వసించి దాని భావ మును గ్రహించి దానిని వాక్కు-తో నుచ్చరించి ఖరారుచేయుట. రెండవది ప్రతిదినము అయిదుపూఁటలు నమాజు (ప్రార్థన) చే యుట. మూఁడవది జకాతు (విధిదానము)నొసంగుట. నాలుగ వది రమజానునెల పూర్తిగ ఉపవాసములు (రోజా) ఉండుట. అయిదవది కాబామసీదుయాత్రి (హజ్) చేయుట. ఇఁక ప్రతి ధర్మమునుగూర్చి వివరముగా వ్రాయుదుము.

—: 1. ఈమాన్ (విశ్వాసము) :—

1. లాఇలాహ-ఇల్-లల్లాహు-ముహమ్మదుర్-రసూలు ల్లాహి. అర్థము. అల్లాహ్ తప్ప వేఱుపూజ్యుఁడు లేఁడు. హజ్రత్ ముహమ్మద్ వారు దేవునిచే పంపఁబడిన ప్రవక్తలు. దీనినే కలి మయే తయ్యిబా అనుదురు. 2. అష్‌హదు-అన్-లాఇలాహ-ఇల్-లల్లాహు-వ-అష్‌హదు-అన్న-ముహమ్మదన్-అబ్దుహు-వ రసూలుహు.అర్థము:-అల్లాహ్‌తప్పవేఱుపూజ్యుఁడులేడు అనినేను సాక్ష్యమిచ్చుచున్నాను. హజ్రత్ ముహమ్మద్ వారు దేవుని భక్తు(సేవకు)లనియు దేవుని ప్రవక్తలనియు నేనుసాక్ష్యమిచ్చు చున్నాను. దీనినే కలిమయేషహాదత్ అనుదురు. 3. (కలిమయే తన్జీద్) సుబ్‌హా-నల్లా. హివల్-హమ్‌దు-లిల్లాహి-వలాఇ లాహ-ఇల్లల్లాహువల్లాహు-అక్బరు-వలా హౌల-వలాఖువ్వత ఇల్లాబిల్లాహిల్-అలీయిల్-అజీమ్. 4. (కలిమయేతౌహీద్)

లాఇలాహఇల్లల్లాహు-వహ్దహు-లాషరీక-లహూ-లహుల్ ముల్కు-వలహుల్-హందు-యుహ్యీ-వయుమీతు-బియదిహిల్-ఖైర్-వహువ-అలాకుల్లి-ష్షైయిన్-ఖదీర్. 5. (కలిమ యేరద్దెకుఫ్) అల్లాహుమ్మఇన్నీ-అఊజు-బిక-మిన్-అన్ ఉష్రిక బిక-షైఅన్ - వఅనా-అఅ్లము బిహీ-తుబ్తుఅీన్హు-వతబర్రాతు-మినల్ కుఫ్రి-వష్షిర్కి-వల్-మఆసీ-కుల్లిహీ-అస్లమ్తు వఆమన్తు-అవఖూలు- లాఇలాహ-ఇల్లల్లాహు-ముహమ్మదుర్-రసూలుల్లాహి.

ఆమన్తు-బిల్లాహి-కమాహు - వ-బి-అస్మాయిహి-వసిఫాతిహి-వ-ఖబిల్తు-జమీ-ఆ-తీహ్కి-మిహీ:అర్థము దేవుడుతననామములతోను గుణము(సిఫాతు)లతోనుండి నట్లు నేను విశ్వసించి యతని సమస్తయూజ్ఞలను ధర్మములనుసమ్మతించితిని. దీనినే ఈమానె ముజ్మల్ అనుదురు.

ఆమన్తు-బిల్లాహి-వ మలాఇ-కతిహీ- వకుతుబిహీ-వరుసులిహీ-వల్-యూమిల్-ఆఖిరి-వల్-ఖద్రి-ఖైరిహీ-వ-షర్రిహీ మినల్లాహి-తఆలా-వల్-బఅ్సీ-బఅ్దల్ మౌతి- అర్థము:అల్లాహ్ యందును అతని దూతలయందును, అతనిగ్రంథములయందును, అతని పైవక్తల (పైగంబర్ల) యందును, నేను విశ్వాసముంచితిని. మఱియు, తుదిదినము (ఖయామత్)ను, మేలుకీడు దేవుని నియామకము (తఖ్దీర్) వలననే గలుగుననియు, మరణించినపిదప తిరిగి సజీవులగుదురనియు నేను విశ్వసించితిని. దీనినే ఈమానెముఫస్సల్ అనుదురు.

పైఁజెప్పఁబడిన వానిన్నటిని మనఃపూర్వకముగానమ్మి విశ్వసింప వలయును. వానిలో నేదైన నొక దానియందు అవి

శ్వాసముంచినవారుఅవిశ్వాసులు(కాఫిర్లు)అగుదురు. ఇమానెము ఫస్సలులో చెప్పఁబడిన వానిని వివరముగా నిఁకవ్రాయుదుము.

దేవునియందు నిట్లు విశ్వాసముంచవలెను. దేవుఁడుఒ ఒక్కఁడు. అతఁడు అద్వితీయుఁడు. అతనికిసాటిలేదు. అతనినే యారాధింపవలెను. అతఁడే పూజ్యుఁడు. అతఁడు సర్వజ్ఞుఁడు. అతఁడు సమస్తము ఎఱుఁగును. అతని కెద్దియును మఱుఁగులేదు. అతఁడు సర్వశక్తుఁడు. ఆతనికి మించినదిలేదు. సమస్తము అతని శక్తివలననే గలిగినది. అతఁడు కోరినది చేయును. అతఁడే సృష్టికర్త. అతఁడే భూమ్యాకాశములను సూర్య చంద్రాదులను నక్షత్రములను దూతలను జిన్నాతులను భూమ్యాకాశములలోని సమస్తమును సృజించెను. సమస్తమునకు అతఁడే పరిభువును పోషకుఁడును. అతఁడే ప్రాణమునిచ్చుచున్నాఁడు. మఱియు నతఁడే చావునిచ్చుచున్నాఁడు. సృష్టినంతటికిని అతఁడే ఆహారమిచ్చుచున్నాఁడు. అతఁడు లేనఁడు తాగఁడు. నిద్రపోఁడు. మృతినొందఁడు. అతఁడు స్వయముగా నున్నాఁడు. ఆదిమధ్యాంతములు లేనివాఁడు. సదానుండువాఁడు. సమస్తము అతనిపైనాధారపడియున్నది. అతఁడు నిరాధారుఁడు. అతనికి తల్లితండ్రులు లేరు. అతనికి భార్యబిడ్డలులేరు. ఎట్టిబంధుత్వమునులేదు. అతఁడు నిరాకారుఁడు. ఎట్టిరూపమును ఆకారమును లేనివాఁడు అతనికి పోలినది ఎద్దియునులేదు. అతఁడు పరమ పవిత్రుఁడు. ఎట్టిలోపములును లేనివాఁడు. మానవులవలె కాళ్లుచేతులు ముక్కునోరు మొదలైన అంగములు లేనివాఁడు. అతఁడే దూతలను సృష్టించి వారిని వారికిఁదగిన కార్యములందు నియమించి

యున్నాఁడు. అతఁడు మానవులకు సన్మార్గము చూపుటకై అ నేక ప్రవక్తలను పంపెను. ఆప్రవక్తలు సన్మార్గమును బోధిం చిరి. దుర్మార్గములను నిషేధించిరి.

—: దేవదూతలు (ఫరిష్తే.) :—

దేవదూతలను అరబీభాషలో 'మలాయికా' అనుదురు. వారిని దేవుఁడు జ్యోతి (నూర్) తో సృజించెను. వారు మన చూపులకు కానరారు. వారుపురుషులును స్త్రీలునుకారు, వా రియందు సంసారసంబంధములులేవు. తినుట త్రాగుట నిద్రిపో వుట మలమూత్ర విసర్జనము మొదలైన మానవుల గుణములు వారియందులేవు. అసూయ, క్రోధము, ఇచ్ఛ, గర్వము మొద లైన గుణములు వారియందులేవు. ఎల్లపుడు దేవునికి విధేయు లై యుందురు. దేవుని యుత్తరువు ప్రకారము చేయుచుందు రు. వారియందు అవిధేయత లేదు. దేవుఁడు వారికి నియమిం చిన కార్యములందు నిమగ్నులై యుండుదురు. వారిసంఖ్య దేవు నికే తెలియును. అయిన వారిసంఖ్య అనేకము. వారిలో నలు గురు చాలముఖ్యులు. అందు (1)జిబ్రయీలుఅనుదూత దేవుని గ్రంథములను దేవునాజ్ఞలను దేవుని ప్రవక్తలకు నందఁ జేయు చుండెను. (2) ఇస్రాఫీలు అనుదూత తుదిదినము (ఖియామతు) నందు సూరుఅను శంఖమునూదును.(3)మేకాయీలుఅనుదూత వర్షమునుర్పించుటకును లోకమునకుఆహారము నందఁజేయుటకును దేవునిచే నియమింపఁబడి యున్నాఁడు.(4) ఇజ్రాయీలు అను దూత జీవులప్రాణము తీయుటకై నియమింపఁబడియున్నాఁడు.

—: దేవుని గ్రంథములు :—

దేవుఁడు ప్రజలకు ధర్మమార్గము చూపుటకై తనప్రవ

క్ష లకు గ్రంథములొసంగెను. దేవుడు పంపిన గ్రంథములన్నియు సత్యము. అందు గలధర్మములు సత్యము. దేవుడుపంపిన చిన్న పెద్దగ్రంథములు అనేకములు గలవు. వానిని కితాబ్ అనుదురు. అందు నాలుగు గ్రంథములు ప్రసిద్ధమైనవి. అవి తౌరాతు, జబూరు, ఇన్జీలు, ఖురానెషరీఫు అనునవి. తౌరాతు గ్రంథము దేవునిచే హజ్రత్ మూసా ప్రవక్తగారికి నొసంగబడెను. జబూరుగ్రంథము హజ్రత్ దావూదు ప్రవక్తగారికి నొసంగబడినది. ఇన్జీలుగ్రంథము హజ్రత్ ఈసా ప్రవక్తగారికినియ్యబడినది. ఖురానెషరీఫుగ్రంథము హజ్రత్ ముహమ్మద్ పైగంబరులవారికి నొసంగబడినది. ఖురానెషరీఫునుగూర్చి ముందువివరముగా వ్రాసియున్నాము (చూడుపుట 314) కొందఱు ప్రవక్తలకు కొన్నిచిన్నగ్రంథములు దేవుడు ఒసంగెను. వానిని సహీఫా అనుదురు. వానిలో కొన్ని హజ్రత్ ఆదము ప్రవక్తగారికిని నొసంగబడినవి. మఱికొన్ని సహీఫాలు ఇతర ప్రవక్తలకుగూడ నొసంగబడినవి.

—: దేవుని ప్రవక్తలు (పైగంబరులు) :—

దేవుడు మానవులకు ధర్మమార్గము చూపుటకై అనేకప్రవక్తలనునియమించెను. వారు కూడ మానవులే. వారుసత్యవంతులు. అబద్ధముపలుకరు. వారుపాపములుచేయరు. వారిజీవితము పవిత్రము. ప్రజలకు మార్గదర్శకును. వారు దేవునిసెలవుచే మానవశక్తికి మించిన అద్భుతకార్యములుచేసి చూపుదురు. అట్టివే మోజిజాలు అనబడును. దేవుడు పంపిన ధర్మములను వెచ్చుతకువలేకుండ లోకులకు నుపదేశింతురు. ప్రవక్తపదవి మానవయత్నము వలన లభించునది కాదు. అది దేవుడు కోరి

అగు ననిమాత్రము తెలియును. అది రాఁబోవు కాలమునకుఁ బూర్వము కొన్నివిషయములు సంభవించును. అవి దానిరాఁబోవుగుర్తులు అని హజ్‌రత్ పైగంబరులవారు ఉపదేశించి యున్నారు. అప్పుడు లోకములో పాపములు విపరీతముగా నగును. కుమారులు తమ తల్లిదండ్రుల యాజ్ఞలను మీఱి వారికి చాల కష్టములు పెట్టుదురు. నమ్మికద్రోహము చెలరేఁగును! గానము నృత్యము' వాద్యములు విపరీతములగును. పూర్వికులైన గొప్ప వారిని వెనుకటివారు దూషిఁతురు. మూఢులును విద్యాహీనులును మతగురువు లగుదురు. అధములు పెద్దపెద్దమేడలు కట్టుదురు. నీచులు ఉన్నతపదవి పొందుదురు. ఈవిషయములు సంభవించునపుడు తుదిదినము సమీపించినది యని తెలియనగును

—: దేవుని నియామకము (తఖ్‌దీర్) :—

దేవుఁడు ప్రతిదానిఁగూర్చి ఒకనియామకము నియమించియున్నాఁడు. దాని ననుసరించి ప్రతిది సంభవించును. మేలు కీడు మొదలైనవి ఆనియామకము ననుసరించియే గలుగును. అవియన్నియు సంభవింపకపూర్వమే దేవునికిఁ దెలియును. ఎద్దియును దేవుని నియామకమునకు మించిపోదు. మానవుఁడు తాను చేయవలసిన యత్నముచేసి తీరవలెను. యత్నము వీడరాదు. దానినే తఖ్‌దీర్ అనుదురు.

—: పునరుత్థానదినము (యౌమల్ హషర్) :—

తుదిదినమై లోకమునశించినపిదప ఇస్రాఫీలుదూత రెండవతూరి సూరుఅను శంఖము నూదును. అపుడు సమస్తమానవులును సజీవులగుదురు. తమతమ కర్మలతీర్పుకై దేవుని సమ్ముఖమున నిలుతురు. ఆదినమున ప్రజలకర్మల తీర్పుఅగును. వారి

అగు ననిమాత్రము తెలియును. అది రాఁబోవు కాలమునకుఁ బూర్వము కొన్నివిషయములు సంభవించును. అవి దానిరాఁబోవుగుర్తులు అని హుజ్‌రత్ పైగంబరులవారు ఉపదేశించి యున్నారు. అప్పుడు లోకములో పాపములు విపరీతముగా నగును. కుమారులు తమ తల్లిదండ్రుల యాజ్ఞలను మీఱి వారికి చాల కష్టములు పెట్టుదురు. నమ్మికద్రోహము చెలరేఁగును! గానము నృత్యము' వాద్యములు విపరీతములగును. పూర్వికులైన గొప్ప వారిని వెనుకటివారు దూషిఁతురు. మూఢులును విద్యాహీనులును మతగురువు లగుదురు. అధములు పెద్దపెద్దమేడలు కట్టుదురు. నీచులు ఉన్నతపదవి పొందుదురు. ఈవిషయములు సంభవించునపుడు తుదిదినము సమీపించినది యని తెలియనగును

—: దేవుని నియామకము (తఖ్‌దీర్) :—

దేవుఁడు ప్రతిదానిఁగూర్చి ఒకనియామకము నియమించియున్నాఁడు. దాని ననుసరించి ప్రతిది సంభవించును. మేలు కీడు మొదలైనవి ఆనియామకము ననుసరించియే గలుగును. అవియన్నియు సంభవింపకపూర్వమే దేవునికిఁదెలియును. ఎద్దియును దేవుని నియామకమునకు మించిపోదు. మానవుఁడు తాను చేయవలసిన యత్నముచేసి తీరవలెను. యత్నము వీడరాదు. దానినే తఖ్‌దీర్ అనుదురు.

—: పునరుత్థానదినము (యామ్‌ముల్ హషర్) :—

తుదిదినమై లోకమునశించినపిదప ఇస్రాఫీలుదూత రెండవతూరి సూరుఅను శంఖము నూదును. అపుడు సమస్తమానవులును సజీవులగుదురు. తమతమ కర్మలతీర్పుకై దేవుని సమ్ముఖమున నిలుతురు. ఆదినమున ప్రజలకర్మల తీర్పుఅగును. వారి

వారి పాపపుణ్యముల ఫలితము లభించును. ఆ దినమునే యూముల్ హషర్ (తిరిగిసజీవులై దేవుని సమ్ముఖముననిలుచుదినము) యూముల్ హిసాబ్ (తీర్పుచేయబడు దినము) యూముల్ జజా (ఫలితము లభించుదినము) అని యనుదురు. పుణ్యాత్ములు తమ పుణ్యముల ఫలిత సౌఖ్యములుపొంది వసించుచోటును జన్నత్ (స్వర్గము) అనుదురు. పాపాత్ములు తమ పాపఫలితము ననుభవించి దుఃఖములు పొందుస్థలమును దోజఖ్ (నరకము)అనుదురు.

—: షిర్క్ :—

ఈమాను(విశ్వాసము)ను సంరంక్షించుటకై షిర్క్అను దానిని వదలవలెను. షిర్క్అనఁగా దేవునికి సాటికల్పించుట. ఇతరులను దేవునితో సమానముగాఁ జేయుట. అది రెండువిధములు. ఒకటి షిర్క్జోర్క్ఫిత్. రెండవది షిర్క్ఫిస్సిఫాత్ షిర్క్ఫిజ్జాత్ అనఁగా దేవునివలెవేఱు దైవమునుకల్పించుట. అట్లుకల్పించువాఁడు ముష్రిక్ అనఁబడును. అట్టివానికి మోక్ష మేలేదు. వాఁడునదా నరకనివాసియగును. షిర్క్ఫిస్సిఫాత్ అనఁగా దేవునికిఁగల శక్తిగుణము(సిఫాతు)లను ఇతరులయందు కల్పించుట. దేవుఁడు సర్వము తెలిసినవాఁడు. అతనికి తెలియనిది యెద్దియును లేదు. అటులే ఇతరులుకూడ సర్వము ఎఱుఁగుదురని విశ్వసించినచో అది షిర్క్ఫిల్ ఇల్మి అనఁబడును. దేవుఁడు సర్వశక్తిగలవాఁడు. అతనిశక్తికి మించినదిలేదు. సర్వము అతనిశక్తివలననే గలుగుచున్నది. లాభములు నష్టములు సుఖములు, దుఃఖములు సమస్తము దేవునిశక్తి వలననే గలుగుచున్నది. అటులే ఇతరులును శక్తిగలిగియున్నారని విశ్వసించినచో అది షిర్క్ఫిత్ ఖుద్రత్ అనఁబడును. దేవుఁడు

సమస్తము దగ్గరనున్నను దూరమున్నను వినుచున్నాఁడు. అటులే ఇతరులు వినుదురని విశ్వసించిన అదిషిర్క్-ఫిస్సమ్ఇ-అనఁ బడును. దేవుఁడు సర్వము చూచుచున్నాఁడు. ఎద్దియును అతని చూపులకు మఱుఁగులేదు. అటులే ఇతరులు కూడ చూచెదరు అనినమ్మిన అది షిర్క్-ఫిల్ బసేర్ అనఁబడును. దేవుఁడు పూజ్యుఁడు. అతనినే యారాధింపవలెను. అతనివలె ఇతరులను ఆరాధించినచో అది షిర్క్-ఫిల్ ఇబాదత్ అనఁ బడును. కావున భక్తులు అన్నివిధముల షిర్క్‌తో పవిత్రులై యుండవలెను. తమ ప్రతిస్థితిలో దేవునినే ధ్యానించి దేవుని సాహాయ్యము వేఁడవలెను. అతని యొద్దనే మొఱలిడవలెను. అతనినే పూజింపవలెను.

—: బిద్అత్ :—

బిద్అత్ అనఁగా ఇస్లామ్ మతములో లేనిదానినికొత్తగా కల్పించుకొని దానిని ధర్మముగా నెంచిచేయునాచారము. దానికి శాస్త్రప్రమాణముండదు. అది ఇస్లామ్ మతమునకు చేరినదికాదు. కావున అది ఘోరపాతకము. అదిచాల దుష్కర్మము. దానివలన పాపము లభించును. పూర్వపు పైగంబరుల వారు బిద్అతును రద్దుచేసినారు. బిద్అతును ప్రచురించువారును కనిపెట్టువారును మతధర్మ వినాశకులు. బిద్అత్ దుర్మార్గము. అది నరకమునకుఁ గొనిపోవుమార్గము. కావున అట్టి దురాచారములను భక్తులు మానుకొనవలెను.

—: (మహాపాపములు) :—

ఘోరపాతకము (గునాహెకబీరా) లను విశ్వాసులు (ముస్లిములు) వదలవలెను. పాతకములు వదలుటవలన విశ్వాస

తేజస్సు పరిజ్వలించును. అట్లుగాకపాతకములు చేసినచో విశ్వా
సము నుండగిల్లును. అట్టివానిని ఘాసిఖ్ అనుదురు. అన్యాయ
ముగా నరహత్యచేయుట. పరులను హింసించుట. వ్యభిచా
రము చేయుట. దొంగిలించుట. నిందలేని స్త్రీపురుషులపై అప
నింద మోపుట. యుద్ధములో వీపునిచ్చి పాఱిపోవుట. జూల
విద్య (జాదూ) చేయుట. అన్యాయముగా తండ్రిలేని బిడ్డల
సొమ్ము తినివేయుట. కల్లుసారాయి త్రాగుట. పందిమాంసము
తినుట. వడ్డివ్యాపారము చేయుట. జూదమాడుట. మగవానితో
సంభోగించుట. తూనిక కొలతలలో మోసగించుట. పరాయి
సొమ్ము బలవంతముగా అపహరించుట. దారి కొట్టుట. అబద్ధ
మాడుట. చాడీలు చెప్పుట. తిట్టుట. నమ్మిక ద్రోహము చే
యుట. సాక్ష్యమును దాచుట. తల్లిదండ్రులను హింసించుట.
వారిమాటవినకపోవుట, బంధుత్వమును తెంపుట భార్య భర్త
మాట వినపోవుట. ముస్లిములపై అనుమాన పడుట గుమానీ
చేయుట. వంశగోత్రములపై డంబాలు కొట్టుకొనుట. పరుల
గోత్రవంశములను నిందించుట. కష్టములు పడినప్రుడు కేకలు
వేసియేడ్చుట, తలకొట్టుకొనుట. గుడ్డలు చింపుకొనుట, వా
క్యములు వాయించుట. ఆడినమాటతప్పుట. పరులకు చూపు
టకై ప్రార్థనచేయుట. ఖురానెషరీపు నేర్చుకొనిన పిదప
మరచిపోవుట. నమాజును విడిచిపెట్టుట. రమజానునెల యుప
వాసములు వదలుట. శక్తిగలిగియు జకాతుదానము ఇయ్య
కుండుట. శక్తిగలిగియు కాబాయాత్ర (హజ్) చేయకుండుట.
గర్వము గొఱుగుట. వృథా ఖర్చుచేయుట. నాటకములు మొ
దలైన ఆటలు చూచుట. అనునవి ఘోరపాతకములు పాప

ములు చేసినవారు పశ్చాత్తాప పడి దేవునిని క్షమించుమని వేఁడుకొన్నచో పాపములు హరించును. పరుల హక్కుల విషయము పాపముచేసిన పరుల హక్కుపూర్తిచేయవలెను. లేక హక్కుదారులతో క్షమాపణవేఁడి మన్నన పొందవలెను.

—: నమాజు :—

నమాజుఅనఁగా దేవునిప్రార్థన. దానినే అరబీభాషలో సలాత్ అనుదురు. ఇది ఇస్లాం ముఖ్యధర్మములలో నొకటి దానిపద్ధతి నియమములు దేవుఁడు తనభక్తులకుఁ దెలిపెను. ప్రవక్త పైగంబరులవారు నమాజుచేరి దానిపద్ధతిని సంపూర్ణముగాఁ దెలిపిరి. నమాజును గూర్చి దేవుఁడు ఖురానేషరీఫులో చాలతాకీదు చేసియున్నాఁడు. ఇది దేవునికిచాల ప్రియమైనది. ప్రతిదినము అయిదు పూఁటలు సలుపవలెను. ఇదిస్త్రీలకుపురుషులకు తప్పనిధర్మము. దానినివదలువారు పాపాత్ములగుదురు. నమాజు ధర్మము కాదు అనితిరస్కరించువారు విశ్వాసహీను (కాఫరు)లు అగుదురు. ముస్లిములకును ఇతరులకు వేఱుచేయునట్టి గుర్తు నమాజు. నమాజు చేయని ముస్లిములు తమ మత ధర్మమును విడిచిన వారగుదురు. నమాజుఈమానునకు గుర్తు. కావున ప్రతిముసల్మానుఁడును నమాజు చేయుటయందు శ్రద్ధ గలిగి యుండవలెను. నమాజు సలుపుటచేభక్తుల పాపములు పోవును. ఆత్మశుద్ధి లభించును. దీనిచే మోక్షము చేకూరును.

—: నమాజు పరతులు :—

నమాజు చేయుటకు ముందు కొన్నివిషయములు కావలెను. అవిలేనిది నమాజు పూర్తికాదు. అట్టివి ఏఁడు గలవు.

వానినే షరతులు అనుదురు. మొదటిది నమాజు చేయువారి దేహము పరిశుభ్రముగా నుండవలెను. రెండవది ధరించిన వస్త్రములు పరిశుభ్రముగా నుండవలెను. మూడవది నమాజు చేయుస్థలము పరిశుభ్రముగా నుండవలెను. నాలుగవది దేహమును కప్పుట. అయిదవది నమాజువేళ. ఆఱవది ఖిబ్లా (కాబా మసీదు నుండు దిక్కు) వైపున ముఖము చేయుట. ఏడవది నమాజు కొఱకు సంకల్పము (నియ్యత్) చేయుట.

దేహము మలమూత్రములు నెత్తురు చీము మొదలైన మలినముల నుండి పరిశుభ్రముగా నుండవలెను. వస్త్రములు కూడ అట్టి మలినమునుండి పరిశుభ్రముగా నుండవలెను. స్థలము కూడ మలినము లేకుండ శుద్ధిగా నుండవలెను. ధరించు వస్త్రము పురుషులకు నాభి నుండి మోకాళ్లక్రిందు వఱకుండవలెను. అంతభాగము పురుషులు తప్పక కప్పుకొన వలసినది. అందలి దేహము కనబడిన నమాజుకాదు. దానినే సతరె ఔరత్ అనుదురు. స్త్రీలు ముఖము మనికట్టు చేతులు పాదములు తప్ప మిగిలిన పూర్తి దేహము దుస్తులతో కప్పుకొనవలెను. పురుషులు కూడ నమాజులో మిగిలిన దేహమునందు వస్త్రము ధరించుట శ్రేష్ఠమైనది.

—: వజూ :—

దేహశుద్ధికొఱకు నమాజునకు పూర్వము వజూ చేయవలెను. వజూ చేయుటకై పరిశుభ్రమైన ఎత్తు స్థలముపై కూర్చుండి పరిశుభ్రమైననీళ్లుతీసికొనిబిస్మిల్లాహిరహ్మా-నిర్రహీమ్ అనిపలికి చేతులు మనికట్టువఱకు మూడు తూర్లుకడుగవలెను. పిదప మూడుతూర్లు నీళ్లు పుక్కిలించి నోరు శుద్ధిచేయవలెను.

తరువాత మూడుపర్యాయములు ముక్కులో నీళ్లుపీల్చి ముక్కు శుద్ధిచేయవలెను. ఆ పిదప నొసటివెండ్రుకలనుండి గడ్డమువఱకు ముఖము మూడుతూర్లు కడుగవలెను. దానితరువాత కుడిచేతిని ఎడమచేతిని వరుసగా మోచేతులవఱకు మూడుతూర్లు కడుగవలెను. పిదప తలను మెడను చెవులను నీళ్లతో తుడుచుకొనవలెను. దానినే మసాఅనుదురు. దానితరువాత కుడిపాదమును ఎడమపాదమును వరుసగా చీలమండలవఱకు మూడుతూర్లు కడుగవలెను. అవసరమున్నచో వజూచేయుటకుముందే మల మూత్ర విసర్జనము కావించి శుద్ధిచేసికొనవలెను. వానితోందఱు గలిగియు నమాజులో ప్రవేశించుట మంచిదికాదు.

—: శౌచము (ఇస్తింజా) :—

ఒంటికి రెంటికిగాను మఱుగు చోటునకు పోవలెను. దొడ్డికి పోవుటకు ముందుగా అల్లాహుమ్మ ఇన్నీ అఊజుబిక మినల్-ఖుబ్సీవల్ ఖబాఇసీ అని చదువవలెను. ఒంటికిరెంటికి కూర్చుండునపుడు ఖిబ్లావైపున ముఖముగాని వీపుగాని చేయకూడదు. మలమూత్ర శుద్ధికిగాను శుభ్రమైన మట్టిబెడ్డలతోగాని రాళ్లతోగాని ముందు శుద్ధిచేసిన పిదప నీళ్ళతో శుద్ధిచేయవలెను. శుద్ధికిగాను ఎడమచేతిని ఉపయోగించవలెను. శుద్ధిచేసికొనిన పిదప ఎడమచేతిని మట్టితో రుద్దికడగవలెను. శుద్ధిముగించి బయటికివచ్చిన పిదపఅల్ హమ్దు-లిల్లాహిల్లజీఅజ్ హబ అన్నిల్ అజా వఆఫానీ అని చదువవలెను. శుద్ధిచేయుటకుగాను ఎముకలు గాజుముక్కలు లద్ది పేడ బొగ్గు గుడ్డలు కాగితములు తినుపదార్థములు మొదలైనవి యుపయోగించకూడదు. ఒంటికిరెంటికి కూర్చుండునపుడు నెవరితోను మాట

లాడకూడదు. మైదానములలో కూర్చుండి ఒకరితోనొకరు మాటలాడుట చాల అసహ్యము. దానిచే దేవుని కోపమునకు అట్టివారు పాత్రులగుదురు.

వజూచేసికొన్న పిదప మలమూత్ర విసర్జనము గాని పిత్తు గాని నిద్రపోయినగాని దేహమునుండి నెత్తురుచీము ప్రవహించిన గాని మూర్ఛ పిచ్చి చెందినగాని సమాజులో పకపకమనినవ్విన గాని క్రక్కుకొన్నగాని తిరిగి వజూచేయవలెను. వానినే నవాఖి జెవజూ (వజూవలన శుద్ధినిపోగొట్టునవి) అనుదురు.

—: గుసులు :—

అవసరమన్నచో సమాజునకు పూర్వము గుసులు (స్నానము) చేసికొనవలెను. స్త్రీపురుషులు కలిసినపుడును, ఋతుకాలము పూర్తియైన పిదపను స్వప్నమందు రేతస్ఖలనము(ఇహ్తిలామ్) అయినపుడును పురుడు తీరినపుడును తప్పక గుసులు చేసితీరవలెను. గుసులు చేయుటకు ముందు మనికట్టు వఱకు చేతులుకడుగుకొనవలెను. పిదప మలమూత్రశుద్ధి గావించుకొని దేహమందున్న మలినము రుద్ది కడుగవలెను. దాని పిదప అగ్ తసిలు-లిరఫ్ ఇల్ హదసీ (అశుద్ధిని తొలగించుటకై స్నానము చేయుచున్నాను) అని పలికి పైని వ్రాసిన పద్ధతిగా వజూ చేయవలెను. దానిపిదప దేహమంతటను రుద్ది నీళ్లతో కడుగవలెను. దేహమంతటను బాగుగ తడిపినపిదప తలపై మూడు చెంబుల నీళ్లను కుడి ఎడమ భుజములపై వరుసగా పోసికొనవలెను. స్నానము చేయుస్థలము ఎత్తుగానుండి ముఱికి నీళ్ళు దూరముగా పోవునట్లుగ నుండవలెను.

దేహములో గాయము పుండ్లుండినచో వజూ గుసులు

నీళ్ళతో చేసిన అపాయము గలుగునను భయముండినచో గా యముల మీఁదికట్టులేక పట్టిపైన తడిచేతితోతుడిచిన చాలును. కట్టు లేకుండి గాయమునకు తడిచేతితో తుడిచిన అపాయము లేనిచో గాయము పుండు మీఁదనే తడిచేతితో తుడువవలెను. ఆపాయము లేనిచో నీళ్లతో కడిగి తీరవలెను.

—: నీళ్ళు :—

వజూ గుసులు చేయుటకై పరిశుభ్రమైన నీళ్ళు ఉప యోగింపవలెను. ప్రవహించునీళ్ళు పరిశుభ్రమైనది. చెఱువులు, సముద్రములు, నదులు, గుంటలు, బావులు మొదలైనవానినీళ్ళు పరిశుభ్రమైనది. వాని నీళ్ళు ఉపయోగింపఁదగినవి.

—: బావి శుద్ధి :—

బావులలో మలమూత్రములు మొదలైన మలినములు పడిన లేక ఏదైన పాణి దానిలో పడిచచ్చినచో బావులనీళ్లు అపవిత్రమగును. బావిశుద్ధిచేసినపిదప దానినీళ్ళు ఉపయోగింప వలెను. బావి శుద్ధిచేయుటకై మలినములు పడినచో దాని లోని నీళ్లంతయు తీసివేయువలెను. మనుష్యుడుగాని పంది గాని కుక్క-గాని మేకగాని ఏదైన ఇతర జంతువుపై వాని వంటిది గాని వానికన్న పెద్దదిగాని బావిలో పడిచచ్చినచో బావి నీళ్లంతయు తీసివేయవలెను. అపుడు బావి శుద్ధియగును. దా ని తరువాత వచ్చు నీళ్ళు ఉపయోగింపవచ్చును. ఏదైన జంతు వు చిన్నదిగాని పెద్దదిగాని బావిలో పడిచచ్చి ఉబ్బిన లేక పగిలిన బావి నీళ్ళంతయు తీసివేయవలెను. అపుడు బావి శుద్ధి యగును. పావురముగాని కోడిగాని పిల్లిగాని ఏదైన ఇతర జంతువు పై వానివంటిదిగాని బావిలో పడిచచ్చి ఉబ్బకున్నచో

నలువది లేక అఱువది చేఁదలనీళ్లు తీసివేయవలెను. ఎలుకగాని పిట్టగాని లేక వానివంటిది ఇతర జంతువుగాని బావిలో పడి చచ్చి ఉబ్బుకున్నచో ఇరువది ముప్పది చేఁదల నీళ్ళుతీసివేసిన బావినీళ్ళు శుద్ధియగును. ధానిపిదప వజూగుసులు త్రాగుట మొదలైన పనులకు నీళ్ళుపయోగింపవచ్చును. నీళ్లలో పుట్టి పెరుఁగు చేఁపలు కప్పలు వంటివి బావులలో చనిపోయిన నీళ్లు అశుద్ధికాదు. బావిశుద్ధి చేయకనే నీళ్లుపయోగింప వచ్చును. నీళ్లకొఱకు హౌజు నిర్మించినచో అది అయిదున్నర గజముల పొడువును అయిదున్నరగజముల వెడల్పును ఉండవలెను. అందు వజూ చేయవచ్చును.

—: తయమ్ముమ్ :—

వజూగుసులు చేయుటకై నీళ్లు ఉపయోగించుటకు వీలు లేని స్థితిగతులలో నీళ్ళకు బదులుగ పరిశుభ్రమైన మట్టితో శాస్త్రపద్ధతిగా శుద్ధిచేసికొనుటను తయమ్ముమ్ అనుదురు. రోగపీడితుఁడు నీళ్ళుపయోగించిన రోగము హెచ్చును. లేకనష్ట ము గలుగునను భీతియున్నచో తయమ్ముమ్ చేసికొని నమాజుచేయవచ్చును. ప్రయాణములో నున్నపుడులేక ఊరికిబయట ఒకమైలు దూరమున నున్నపుడు నీళ్ళు దొరకనిచో నమాజు వేళకు ప్రార్థన చేసికొనుటకై తయమ్ముమ్ చేసికొనవచ్చును. తయమ్ముమ్ చేయుటకు ప్రారంభించునపుడు అతయమ్ముము లిరఫ్ఇల్ హృదసి అనిచెప్పి అశుద్ధినిపోఁగొట్టుటకై యుద్దే శించి పరిశుభ్రమైన నేలపై రెండు చేతులుతట్టి వానిని జాడించి ముఖముపై తుడుచుకొనవలెను. మరల రెండవతూరి చేతులను నేలపైతట్టి వానినిజాడించి మోఁచేతుల వఱకు రెండు

చేతులపై తుడుచుకొనవలయును. ఇసుక, రాళ్ళు, సున్నము మొదలైన భూసంబంధమైన వస్తువులతో తయమ్ముమ్ చేసి కొనవచ్చును. వజూ ఏవిషయములచే పోవునో ఆవిషయముల తోను నీళ్ళు ఉపయోగించుటకు శక్తిగలుగుట చేతను తయమ్ముమ్ పోవును.

నమాజెజనాజా బకరీదు రమ్‌జాను పండుగల నమాజుల కొఱకు వజూచేయుటకు నుద్దేశించిన నమాజులు తప్పి పోవు నను భీతియున్నచో వజూకు బదులుగా తయమ్ముమ్ చేసికొని ఆయానమాజులు చేయవచ్చును.

—: నమాజు వేళలు :—

ఫజర్, జొహర్, అసర్, మగ్‌రిబ్, ఇషా, అనునవి అయిదుపూటల నమాజులు. ఫజర్ నమాజువేళ తెల్లవాఱు నుండి సూర్యోదయము వఱకు. తెల్లవాఱునకు సుబ్హెసాదిఖ్ అనిపేరు. ఫజర్ నమాజులో ముందు రెండురకాతులు సున్నత్ నమాజుజేసినపిదప రెండురకాతులు ఫరజ్ నమాజుచేయవలెను. ఫరజ్ నమాజు పిదప సున్నత్ నఫిల్ నమాజు చేయరాదు. జొహర్ నమాజువేళ సూర్యుడుమాలినప్పటినుండి ప్రతివస్తువు నీడ రెండింతలు అగువఱకు. జొహర్ నమాజులో నాలుగు రకాతులు సున్నత్ నమాజుచేసిన పిదప నాలుగు రకాతులు ఫరజ్ నమాజు చేసి దానిపిదప రెండు రకాతులు సున్నత్ నమాజు చేయవలెను. సున్నత్ నమాజు పిదప నఫిల్ నమాజు రెండు రకాతులు చేయవచ్చును. జొహర్ నమాజువేళ ముగిసినపిదప అసర్ నమాజువేళ ఆరంభమై సూర్యుడు అస్తమించు వఱకుండును. అసర్ నమాజులో నాలుగు రకాతులు ఫరజ్

నమాజు చేయవలెను. కోరినవారు ఫరజ్ నమాజునకు ముందు నాలుగురకాతులు సున్నత్ నమాజు చేయవచ్చును. అసర్‌లో ఫరజ్ నమాజు చేసినపిదప సున్నత్ నఫిల్ నమాజు చేయకూడదు. మగ్‌రిబ్ నమాజు వేళ సూర్యుడు అస్తమించిన తరువాత ఎఱ్ఱ తెల్లనికాంతులు పోయి చీఁకటి క్రమ్మకొను వఱకుండును. మగ్‌రిబ్ నమాజులో మూఁడురకాతులు ఫరజ్ నమాజు చేసినపిదప రెండురకాతులు సున్నత్ నమాజు చేయవలెను. కోరినవారు ఎన్నిరకాతులైన నఫిల్ నమాజు చేయవచ్చును. మగ్‌రిబ్ నమాజువేళ ముగిసి చీఁకటి క్రమ్మకొని నప్పటినుండి తెల్లవాఱువఱకు ఇషానమాజువేళ యుండును. ఇషా నమాజులో కోరినవారు ముందు నాలుగు రకాతులు సున్నత్ నమాజుచేసి నాలుగురకాతులు ఫరజ్ నమాజు చేయవలెను. దాని పిదప రెండు రకాతులు సున్నత్ నమాజుచేసి ఇష్టపడినవారు రెండురకాతులు నఫిల్ నమాజుచేసి మూఁడురకాతులు వాజిబ్ వితరునమాజు సలుపవలెను. వితరు నమాజు చేసిన తరువాతకూడ నఫిల్ నమాజు చేయవచ్చును. సూర్యుడు ఉదయించునప్పుడును సూర్యుడు తలమీద (మిట్టమధ్యాహ్నమున) నున్నప్పుడును సూర్యుడుఅస్తమించు నప్పుడును నమాజు చేయరాదు.

—: అజాను :—

అయిదు పూఁటలు ఫరజ్ నమాజు కొఱకును శుక్రవారపు నమాజుకొఱకును ''అజాను'' ఇయ్యవలెను. అజాను అనఁగా నమాజుకొఱకు పిలుచుట. అల్లాహుఅక్బరు, అల్లాహు అక్బర్. అల్లాహుఅక్బరు అల్లాహుఅక్బరు. అష్‌హదు-అల్ లాఇలాహ-ఇల్-లల్లాహు. అష్‌హదు-అల్-లాఇలాహ-ఇల్

లల్లాహు. అష్‌హదుఅన్న-ముహమ్మదర్ రసూలుల్లాహి. అష్‌హదుఅన్న ముహమ్మదర్ రసూలుల్లాహి. హయ్య - తలస్-సేలాత్. హయ్యతలస్-సేలాత్-ఇది చెప్పునపుడు ముఖము కుడి ప్రక్క-కు త్రిప్పవలెను. హయ్యతలల్-ఫలాహ్-హయ్యతలల్ ఫలాహ్- ఇది చెప్పునపుడు ముఖము ఎడమ ప్రక్క-కు త్రిప్పవలెను. అల్లాహుఅక్బర్ - అల్లాహుఅక్బరు. లాఇలాహ-ఇల్-లల్లాహ్. ఈవాక్యములు ప్రతినమాజువేళలలో ఎత్తుస్థలమున నిలిచిచెపులలో చూపుడు వ్రేలుదూర్చి బిగ్గరగా చెప్పవలెను. నమాజెఫజరులో మాత్రము హయ్యతలల్ ఫలాహ్ చెప్పిన తరువాత అస్‌సేలాతు-ఖైరుమ్-మినన్ - నౌమ్. అస్‌సేలాతు-ఖైరుమ్ మినన్-నౌమ్- అనిచెప్పవలెను. దానిఅర్థము నిద్రకన్న నమాజుమేలైనది. మిగిలినవానినర్థమునకుఁగానుచూడుపుట 83

అజాను వినువారు కూడనిశ్శబ్దముగా అజానువాక్యములను పఠింపవలెను. హయ్యతలస్‌సేలాత్-మఱియుహయ్యతలల్ ఫలాహ్ వినునపుడు లాహౌల-వలా-ఖువ్వత - ఇల్లాబిల్లాహి అని చెప్పవలెను. ఫజరునమాజులో అస్‌సేలాతు-ఖైరుమ్ మినన్-నౌమ్-వినునపుడు సేదఖ్‌త-వబరిర్త అని చెప్పవలెను. అజాను ముగిసిన పిదప ఈదుఆ చేయవలెను. అల్లాహుమ్మ అబ్బహాజేయిద్-దఅ్‌వతిత్ తామ్మతి వస్‌సేలాతిల్ ఖాయిమతి-ఆతి-ముహమ్మదనిల్-వసీలత-వల్-ఫజీలత-వబ్-అస్‌హు మఖామమ్ మహ్‌మూదనిల్లజీ-వఅత్తహూ.

ఇఖామత్:-ఫరజ్ నమాజు చేయుటకై సిద్ధమై నిలుచునపుడు అజానువాక్యములు తిరిగిపలుకవలెను. అయితే హయ్యఅలల్ ఫలాహ్ తరువాత ఖద్-ఖామతిస్-సేలాత్. ఖద్-ఖామ

తిస్-సేలాత్ అని వలుకవలెను. ఇఖామత్ చెప్పునపుడు చెవులలో వ్రేళ్ళుంచుకొన కూడదు.

నమాజుచేయు పద్ధతి వ్రాయుటకు ముందు అందుపఠిం పఁబడువిషయముల నిచట వ్రాయుదుము.

తక్బీరు:=అల్లాహు అక్బరు.

సనా:=సుబ్-హానక-కల్లాహుమ్మా-వబిహందిక-వతబార-కస్ముక వతఆలా-జద్దుక-వలా-ఇలాహ-గైరుక్.

తఅవ్వుజ్:=అఊజు-బిల్లాహి-మినష్-షైతాన-నిర్ రజీమ్.

తస్మియా:=బిస్మిల్లా-హిర్ రహ్మా-నిర్ రహీమ్.

సూరయేఫాతిహా:= అల్ హందు-లిల్లాహి-రబ్బిల్-ఆలమీన్. అర్ రహ్మా-నిర్ రహీమ్. మాలికి-యౌమిద్దీన్.ఇయ్యాక నఅ్బుదు వఇయ్యాక-నస్తఈన్-ఇహ్-దినస్-సిరాతల్-ముస్తఖీమ్ సిరాతల్-లజీన-అన్-ఆమ్త-అలై-హిమ్-గైరిల్-మగ్జూబి-అలైహిమ్-వలజ్ జాల్లీన్-(ఆమీన్.)

సూరయేఫీల్:= బిస్మిల్లా హిర్ రహ్మానిర్ రహీమ్. అలమ్ తర-కైఫ-ఫఅల-అబ్బుక-బిఅస్-హాబిల్-ఫీల్.అలమ్-యజ్-అల్-కైదహుమ్-ఫీతజ్లీల్. వఅర్సల-అలైహిమ్-తైరన్ అబాబీల్. తర్మీహిమ్-బిహిజా-అతిమ్ మిన్-సిజ్జీల్. ఫజ-అలహుమ్-కఅస్ఫిమ్-మాకూల్.

సూరయేఖుైరైష్:= బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్. లిఈ-లాఫి-ఖుైరైషిన్-ఈలా-ఫిహిమ్-రిహ్లతష్-సితాఇవస్ సైఫ్-ఫల్ యఅ్బుదూ-అబ్బ-హాజల్-బైతిల్-లజీ-అత్-అమహుమ్ మిన్ జూఇన్ వఆమన-హుమ్-మిన్ ఖౌఫ్.

సూరతుల్ మాఊన్:= బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్. అరఐ

తల్ -లజీ-యుకజ్జిబుబిద్దీన్ - ఫజోలి-కల్లజీ-యదుతో- ఉల్ యతీమ-వలాయహుజ్ జు-తిలాతేఈమిల్ -మిస్ కీ ఫ్ వైలుల్ లిల్ ముస్లీల్లీ-నల్లజీన-హుమ్-తీక్-సేలాతిహిమ్-సాహూక్. అ ల్లజీన-హుమ్ -యురాఉన-వయమ్ న-ఉనల్ -మాఉక్.

సూరయేకౌసర్:= బిస్మిల్లాహిఇర్రహ్మా నిర్రహీమ్.ఇన్నా అతీ న్నేనాకల్ -కౌసర్ -ఫసల్లి-లిఅబ్బిక-వన్ హర్ -ఇన్న- షానిఅక హువల్ -అబ్ తర్.

సూరయేకాఫిరూన్:= బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీమ్.ఖుల్ యా-అయ్యు-హల్ -కాఫిరూన-లా-అతీ బుదు- మాతఁతీ బు దూన-వలాఅన్తుమ్ -ఆబిదూన-మా అతీ బుద్ -వలా-అన-ఆబి దుమ్మా-తబత్ తుమ్ -వలాఅన్తుమ్ -ఆబిదూన-మాఅతీ బుద్ లకుమ్ -దీనుకుమ్ -వలియ దీని.

సూరయేనస్ర్:= బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్. ఇజా-జాఅ నస్ రుల్లాహి-వల్ -ఫత్ హు-వఱుఐతన్ -నాస-యద్ ఖులూన-ఫీ-దీనిల్లాహి-అఫ్ వాజన్ ఫసబ్బిహ్ -బిహమ్ది-ఱబ్బిక-వస్ తగ్ ఫిర్ హు-ఇన్న హూ- కాన తవ్వాబా.

సూరయేలహబ్:= బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీమ్. తబ్బత్ యదా-అబీ-లహబిన్ -వతబ్ బ-మాఅగ్నా-తన్ హు-మాలుహూ వమాకసబ. సయస్ లా-నారన్ -జాత-లహబిన్- వమ్ -రఅ-తు హూహమ్మా-లతల్ -హతేబి-ఫీజీదిహా- హబ్ -లుమ్ - మిమ్ మసద్.

సూరయే ఇఖ్ లాస్:= బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్, ఖుల్ హువల్లాహు-అహద్. అల్లాహుస్- సమద్. లమ్ - యలిద్. వలమ్ యూలద్. వలమ్ -యకుల్ -లహూ-కుఫువన్-అహద్.

సూరయ్ఫెలఖ్:= బిస్మిల్లాహిఅల్హమ్దులిల్లాహిమ్.ఖుల్-అఊజు బి-ఱబ్బిల్-ఫలఖి-మిన్-షరిమా-ఖలఖ్.వమిన్-షరిగాసిఖిన్ ఇజా-వఖబ్. వమిన్--షర్రిక్-నఫ్ఫా-సాతి-ఫిల్-ఉఖది-వమిక్ షరి-హాసిదిక్-ఇజా హసద్.

సూరయేనాస్:=బిస్మిల్లాహిఅల్హమ్దులిల్లాహిమ్.ఖుల్-అఊజు బిఱబ్, బిన్నాసి-మలి-కిన్నాసి-ఇలా-హిన్నాసి-మిన్-షరిల్-వస్-వాసిల్ ఖన్నా-సిల్లజీ-యువస్-విసు-ఫీసుదూ-రిన్నాసి-మినల్-జిన్నతి-వన్నాస్-

తస్బీహారుకూ:=సుబ్హాన అబ్బియల్ అజీమ్.

తస్మీ:= సమి-అల్లాహు-లిమిక్-హామిదహ్.

తహ్మీద్:= అబ్బనా లకల్ హమ్దు.

తస్బీహసిజ్దా:= సుబ్హాన అబ్బియల్ అఅ్లా.

అత్తహియ్యాత్:= అత్-తహియ్యాతు-లిల్లాహి-వస్-సలవాతు-పత్-తయ్యిబాతు-అస్సలాము-అలైక-అయ్యుహన్ నబియ్యు-వరహ్మతుల్లాహి-వబరకాతుహు-అస్సలాము-అలైనా-వ-అలా-ఇబాదిల్లాహిస్-సాలిహీన్-అష్-హదు-అల్-లాఇలాహ-ఇల్-లల్లాహు-వ-అష్-హదు-అన్న-ముహమ్మదన్-అబ్దుహూ-వ-రసూలుహూ.

దరూదెఇబ్రాహీమ్:= అల్లాహుమ్మసల్లి-అలా-ముహమ్మదిన్-వఅలా-ఆలి-ముహమ్మదిన్-కమా-సల్-లైత-అలా-ఇబ్రాహీమ-వఅలా-ఆలి-ఇబ్రాహీమ-ఇన్నక-హమీదుమ్-మజీద్-అల్లాహుమ్మ-బారిక్-అలా-ముహమ్మదిన్-వ-అలా-ఆలి-ముహమ్మదిన్-కమా-బారక్-అలా-ఇబ్రాహీమ-వ-అలా-ఆలి-ఇబ్రాహీమ-ఇన్నక-హమీదుమ్-మజీద్.

దుఆయెమాసూరా:= అల్లాహుమ్మ ఇన్నీ-జలమ్తు-నఫ్సీ-జుల్మన్-కసీరన్-వఇన్నహూ-లాయగ్ - ఫిరుజ్-జునూబ-ఇల్లా-అన్త-ఫగ్-ఫిర్-లీ-మగ్ఫిరతమ్-మిన్-ఇన్-దిక-వర్-హమ్నీ ఇన్నక-అన్తల్-గఫూరుర్-రహీము.

సలాము:= అస్-సలాము అలైకుమ్-వరహ్మతుల్లాహ్.
సమాజుతరువాత చేయుబడుదుఆ:=అల్లాహుమ్మ-అన్తస్-సలాము-వమిన్-కన్-సలాము-తబారక్త-యాజల్-జలాలి - వల్-ఇక్రామ్.

దుఆయెఖేనూత్ := అల్లాహుమ్మ-ఇన్నా-నస్తఈనుక-వనస్తగ్-ఫిరుక-వనూమిను-బిక-వనత-వక్కలు-అలైక -వనస్నీ-అలైకల్-ఖైర-వనష్-కురుక-వలా-నక్-ఫురుక-వనఖ్ - లఉ-వనత్-రుకు-మైయఫ్-జురుక-అల్లాహుమ్మ-ఇయ్యాక-నఅ్బుదు-వలక-నుసల్లీ-వనస్-జుదు-వఇలైక-నస్ఆవనహ్-ఫిదు-వనర్జూ-రహ్మతక-వనఖ్ షా-అజాబక-ఇన్న-అజాబక - బిల్-కుఫ్-ఫారి-ముల్-హిఖ్.

ఆయతుల్ కుర్సీ-= అల్లాహు-లాఇలాహ-ఇల్లా-హువల్ -హయ్యుల్-ఖయ్యూమ్-లాతాఖుజుహు-సిన-తున్-వలానౌమున్ లహూ-మాఫిస్-సమావాతి-వమాఫిల్-అర్జి-మన్-జల్ - లజీ ముష్-ఫఉ-ఇన్దహూ-ఇల్లా-బిఇజ్నిహీ-యఅ్లము - మాబైన-ఐదీహిమ్-వమా-ఖల్-ఫహుమ్-వలా-యుహీతూన-బిషైయిమ్-మిన్-ఇల్మిహీ-ఇల్లా-బిమా-షాఅ-వసిఅ-కుర్-సీయుహున్ సమా-వాతి-వల్-అర్జి-వలా-యఊదుహూ- హిఫ్జుహుమా-వహువల్-అలీ-యుల్-అజీమ్.

ఖురానెషరీఫులోని దుఆ:= రబ్బనా-ఆతినా-ఫిద్-దున్యా హసనతన్-వఫిల్-ఆఖరతి-హసనతన్-వఖినా-అజాబన్నార్.

—: నమాజుచేయు పద్ధతి (తర్కీబు) :—

నమాజుచేయుటకు పూర్వము దేహము వస్త్రము స్థలము పరిశుభ్రముగా నుంచుకొనవలెను. అవసరమున్నచో స్నానము (గుసులు) చేయవలెను. లేకయథాప్రకారముగా వజూ చేసి కాబామసీదుండుదిక్కు ముఖముచేసి భయభక్తులతోనిలిచి ఏనమాజుచేయవలసియుండునో దాని నుద్దేశించి (నియ్యత్ చేసి) అల్లాహుఅక్బరు అని చెప్పుచు చేతులు చెవులవఱకు నెత్తి నాభిక్రింద ఎడమచేతినుంచి దానిపై కుడిచేతి నుంచవలెను. (స్త్రీలు చేతులను ఱొమ్ముపై కట్టుకొనవలెను.) దానిపిదప సనా,తవ్వుజు,బిస్మిల్లాహిచదివిసూరయేఫాతిహాతో ఇంకొకసూరా చేర్చిపఠింపవలెను. ప్రతిసూరాకు మునుపు బిస్మిల్లాహిచదువుట మంచిది. ఇట్లు నిలిచి పఠించుటను ఖియాము అనుదురు. సూరాలు పఠించినపిదప అల్లాహు అక్బరు అనిపలుకుచు చేతులువిడిచి వంగి చేతులను మోకాటి చిప్పలపై నుంచి 3 లేక 5 తూర్లు సుబ్ హానఅబ్బియల్ అజీమ్ అని చదువవలెను. (దీని నేరుకూ అనుదురు.) ఆపిదపసమితల్లాహులిమ్ హామిదహుఅనిపలుకుచు తలనెత్తి నిలిచిన పిదప అబ్బనాలకల్ హామ్దు అనిపలుకవలెను. (దీనినే ఖోమాఅనుదురు) దానిపిదప అల్లాహుఅక్బరు అనిపలుకుచు ముందునేలపై మోకాళ్లనుంచి దానిపిదప చేతులనుంచి నొసటిని ముక్కును నేలపైనుంచి 3 లేక 4 తూర్లు సుబ్ హాన అబ్బియల్ అత్తేలా అని పఠించవలెను. (దీనినే సిజ్దాఅనుదురు.) దానిపిదప అల్లాహుఅక్బరు అని చెప్పుచు సిజ్దానుండిలేచి

కూర్చుండవలెను. (దీనినే జల్సాఅనుదురు.) మరల అల్లాహు అక్బరు అనుచు మొదటివలె రెండవసిజ్దాచేసి అల్లాహు అక్బరు అనుచు తలను, మోచేతులను, మోకాళ్లను, వరుసగ నెత్తుచు నిలువవలెను. ఇదియంతయు ఒకరకాతు అనబడును. మరల బిస్మిల్లాహిచదివి సూరెఫాతిహాలో మఱొక సూరాచేర్చి చదివి అల్లాహుఅక్బరు అనిచెప్పుచు వంగిరుకూచేసి యందు 3 లేక 5 తూర్లు సుబ్‌హానఅబ్బియల్‌అజీమ్ చదివి, సమిఅల్లాహులి మన్‌హమిదహు అని చెప్పుచు సరిగా నిలిచి అబ్బనాలకల్ హమ్దు అనిచెప్పవలెను. దానిపిదప అల్లాహుఅక్బరు అని చెప్పుచు మొదటిరకాతులో చేసినట్లు రెండుసిజ్దాలు చేసి కూర్చుండి అత్తహియ్యాతు చదువవలెను. అందు లాఇలాహఇల్లల్లాహు పఠించునపుడు, చూపుడు వ్రేలునెత్తిసైగ చేయవలెను. పిదప దరూదెఇబ్రాహీము మఱియు దుఆయె మాసూరా చదువవలెను. దీనినే ఆఖరీ ఖాదాఅనుదురు. పిదప అస్సలాముఅలైకుమ్ – వరహ్మతుల్లాహి అనిచెప్పుచు కుడిప్రక్కకు ముఖముత్రిప్పి తిరిగి అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి అనుచు ఎడమ వైపునకు ముఖముత్రిప్పి నమాజు ముగింపవలెను. ఇంతవఱకు జరిగినది రెండు రకాతుల పద్ధతి. నమాజు పిదప ఆయతుల్‌కుర్సీ చదివి సుబ్‌హానల్లాహి, అల్‌హమ్దులిల్లాహి 33 తూర్లును అల్లాహుఅక్బరు 34 సార్లు చదివి రెండుచేతులెత్తి దుఆచేయవలెను.

—: మూడు నాలుగు రకాతులు నమాజు చేయు పద్ధతి :—

మూడు, నాలుగు రకాతులు నమాజు చేయవలెనన్న పైని వివరించిన రెండు రకాతుల నమాజు వద్ధతి ప్రకారము

చేసి అత్తహియ్యాతులో "అల్బుహువరసూలుహు" వఅకు చదివిన పిదప అల్లాహుఅక్బరు అని పలుకుచు లేచి నిలిచి బిస్మిల్లాహి, సూరెఫాతిహాతో, మఱియొక సూరాచేర్చి చదివి అల్లాహుఅక్బరు అని పలుకుచు రుకూచేసి 3 లేక 5 తూర్లుసుబ్ హాన అబ్బియల్ ఆజీమ్ అని పఠించుచు, సమి అల్లాహులిమ్ హమిదహు అని పలుకుచు లేచి నిలిచి రబ్బనాలకల్ హమ్దు అనిచెప్పి అల్లాహుఅక్బరు అనుచు యథాప్రకారముగా రెండు సిజ్దూలుచేసితిరిగి అల్లాహుఅక్బరు అనుచు లేచి నిలిచి బిస్మిల్లాహిసూరెఫాతిహాతో మఱొక సూరాను చేర్చి పఠించి యథాప్రకారముగా రుకూచేసి రెండు సిజ్దాలు చేసి కూర్చుండి అత్తహియ్యాతు దరూదె ఇబ్రాహీమ్ దుఆయె మాసూరా పఠించి అస్ సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి అని పలుకుచు కుడియెడమప్రక్కలకు ముఖమునుతిప్పి నమాజు ముగింపవలెను. సున్నత్, నఫిల్, నమాజులలో మాత్రము నాలుగు రకాతులలోను సూరెఫాతిహాతో మఱొక సూరా చేర్చి చదువవలెను. ఫరజ్ నమాజులలో మొదటిరెండు రకాతులలో మాత్రము సూరెఫాతిహాతో మఱొకసూరాచేర్చి చదువవలెను. మిగిలిన మూడవ నాలుగవ రకాతులలో సూరెఫాతిహా మాత్రము చదివి రుకూ చేయవలయును. సున్నత్ నఫిల్, నమాజులలో సూరెఫాతిహా మఱి యితర సూరాలు నిశ్శబ్దముగా చదువవలెను. ఫరజ్ నమాజులలో జొహరు, అసరు, నాలుగు రకాతులలోకూడ సూరాలు, నిశ్శబ్దముగా చదువవలెను. ఫజరు, మగ్రిబ్, ఇషా నమాజుల మొదటి రెండు రకాతులలో సూరాలు శబ్దముతో పఠించువారు విను

నట్లు చదువవలెను. మిగిలిన మూడవ నాలుగవ రకాతులో సూరెఫాతిహా నిశ్శబ్దముగా చదువవలెను.

—: వితరు నమాజు :—

ఇషా నమాజుపిదప "వాజిబెవితరు" అను మూ రకాతులు నమాజు చేయవలెను. యథాప్రకారము రె రకాతులు నమాజుచేసి, మూడవ రకాతు నమాజు చే టకు నిలిచి సూరెఫాతిహాతో మఱొక సూరానుచేర్చి చ అల్లాహుఅక్బరు అని పలుకుచు చేతులు చెవుల వఱకు రె తిరిగి చేతులు కట్టుకొని దుఆయెఖునూత్ చదివి యథాప్ర రముగా రుకూ రెండు సిజ్దాలు చేసి, అత్తహియ్యాతు దరు ఇబ్రాహీమ్ దుఆయెమాసూరా చదివి సలాముచేసి నమ ముగింపవలెను. ఆ మూడు రకాతులలో సూరాలను నిశ్ శబ్దముగా చదువవలెను. కాని రమజాను నెలలలో మాత్ర నమాజు చేయించు ఇమామ్ (గురువు) చదువు నపుడు సూ లను శబ్దముగా చదువవలెను. దుఆయెఖునూతు శబ్దమ చదువకూడదు.

—: నమాజె మసాఫిర్ :—

ఎవరు తమపురమునుండి 48 మైళ్లదూరమునకు ప్రయా ణముగుదురో వారు ముసాఫిర్ అనబడుదురు. వారు ఏ పురములో పదియేను దినముల వఱకులేక దానికన్న నెకు దినము లుండదలచినచో వారు ముఖీము అనబడుదురు. యేను దినముల కన్నతక్కువ దినము లుండదలచిన వా తిరిగి తమ పురమునకు వచ్చిచేరునంతవఱకు నాలుగు రకా లుగల ఫరజ్ నమాజులు రెండు రకాతులుగ నమాజు చే

వలెను. అవి జొహరు అసరు ఇషా నమాజులు. ఒకవేళ ప్రయాణములో నున్నపుడు అచ్చటివారి (ముఖీము) వెనుక నమాజు చేసిన యథాప్రకారము నాలుగు రకాతులు నమాజు చేయవలెను. ముసాఫిరు నమాజు చేయించినచో వెనుకనున్న ముఖీమువారు మిగిలిన రెండు రకాతులు సూరాలు చదువకుండ స్వయముగా చేసికొనవలెను. ముసాఫిరు రెండు రకాతులు నమాజుచేసి ముగింపవలెను.

—: నమాజె బీమార్ :—

దేవుడు తనభక్తులపైచాల దయగలవాడు. అతడు తనభక్తుల కష్ట సమయములలో అనేక సౌకర్యములు గలిగించెను.అందుచే రోగపీడితులై నిలిచి నమాజు చేయలేని వారు కూర్చుండి నమాజు చేసికొనవచ్చును. మఱికూర్చుండుటకు శక్తిలేనపుడు వెల్లకిల పరుండి నమాజుచేసికొన వచ్చును. పరుండునపుడు ముఖము ఖిబ్లావైపునకు నుండుటకై కాళ్ళు ఖిబ్లావైపున చాచవలెను. పరుండి నమాజుచేయునపుడుతలతో సైగచేసి నమాజు చేయవలెను. తలతో సైగచేయుటకు శక్తిలేనపుడు కన్నులతోసైగచేసి నమాజు చేయకూడదు. అట్టి స్థితిలోనమాజు నిలిపి వేయవలెను. శక్తిగలిగినపుడు తిరిగి యానమాజులు పూర్తిచేసికొనవలెను. సొమ్మసిల్లి అయిదు పూటలు లేక వాని కన్న తక్కువ పూటల నమాజులుతప్పిపోయినచో తిరిగి తెలివి వచ్చిన పిదప ఆనమాజులను చేసి తీరవలెను. సొమ్మసిల్లిన పిదప అయిదుపూటల నమాజుకన్న ఎక్కువ పూటల నమాజు తప్పిపోయినచో వానిని తిరిగి చేయనక్కఱలేదు.

—: సిజ్దయే సహూ :—

నమాజులో హెచ్చుతగ్గులైనచో దాని సవరించుకొను టకు అత్తహియ్యాతు చదివిన పిదప కుడిప్రక్కకు సలామ్ చేసి రెండు సిజ్దాలుచేసి తిరిగి అత్తహియ్యాతు మొదలైనవి పఠించి నమాజు పూర్తిచేసికొనవలెను. అట్టి సిజ్దాలనే సిజ్దయే సహూ అనుదురు. హెచ్చుతగ్గులు పొరపాటుతో కావలెను. అపుడు పై విధిగా సిజ్దాలు చేసిన నమాజు పూర్తియగును. కాని కావ లెనని హెచ్చుతగ్గులు చేసినచో నమాజు భంగమగును. తిరిగి నమాజు చేయవలెను. మఱచి ఏదైన వాజిబు వదలిన గాని వా జిబును ఆలస్యముజేసినగాని ఫరజును ఆలస్యములోజేసినగాని ఫరజును ముందుగానే చేసినగాని ఒక ఫరజును రెండుసార్లుచేసి నగాని సహూసిజ్దాచేయవలెను. దానిఉదాహరణములు మఱచి ఒకరకాతులో రెండురుకూలుచేసిన లేక మూడు సిజ్దాలుచేసిన లేక అత్తహియ్యాతు వదలిన నాలుగు లేకమూడురకాతులు గల నమాజులో మొదటి ఖాదా (రెండు రకాతుల పిదప కూ ర్చుండుట)లో అత్తహియ్యాతుచదివి దరూదులో అల్లాహుమ్మ సల్లిఅలాముహమ్మదిన్ వఅలు చదివిన లేక అంతసేపు కూరక కూర్చుండిన ఇమాము నమాజులో సూరాలు శబ్దముతో చదు వవలసినపుడు నిశ్శబ్దముగాను, నిశ్శబ్దముగా చదువవలసినపుడు శబ్దముతో చదివిన సహూసిజ్దా చేయవలెను. ఫరజ్ నమాజుల లోని మొదటిరకాతులో లేక రెండవరకాతులో మఱియువాజి బ్‌సున్నత్ నఫిల్ యొక్క ఏరకాతులోనైనను సూరెఫాతిహా చదువకవదలిన లేక ఒకరకాతులోనేసూరయేఫాతిహా రెండుసార్లు పఠించినలేక సూరెఫాతిహాకుముందుగానే ఇతరసూరా పఠించిన

లేక ఫరజ్ నమాజులోని మూడవ నాలుగవ రకాతులలోతప్ప మిగిలిన ప్రతి నమాజు రకాతులోని సూరావదలిన సహూసిజ్దా చేయవలెను. ముదటి ఖాదాలో మఱచి కూర్చుండక లేచునపుడు జ్ఞప్తికి వచ్చి పూర్తిగా నిలువనిస్థితిలోనున్నపుడు కూర్చుండి అత్తహియ్యాతు చదువవలెను. సహూసిజ్దా చేయనక్కఱలేదు. పూర్తిగా నిలుచునట్టి స్థితిలో నున్నపుడు ఖాదావదలి సహూసిజ్దాచేసికొనవలెను. తిరిగి కూర్చుండఁగూడదు. ఇమాము సహూసిజ్దాచేసినచో వెనుకనున్న ముఖ్తదీలుకూడ సహూసిజ్దా చేయవలెను. ముఖ్తదీ హెచ్చుతగ్గులుచేసిన సహూసిజ్దా చేయకూడదు. మస్‌బూఖ్ తనమిగిలిన నమాజు పూర్తిచేసికొనునపుడు మఱచి హెచ్చుతగ్గులు చేసిన సహూసిజ్దా చేయవలెను

నమాజులో తహ్రీమా (నమాజు ప్రారంభించునపుడు అల్లాహు అక్బరు అని చెప్పుట) ఖియాము (నిలుచుట) ఖిరాఅత్ (ఖురానువాక్యములు పఠించుట. అది చిన్న మూడుఆయతులు లేక ఆయతుల్ కుర్సీవంటి పెద్ద ఆయతుకన్న తక్కువగ నుండకూడదు) రుకూ, సిజ్దా, ఆఖరు ఖాదా, అను వానిలో నేదైన మఱచి లేక కావలెనని వదలినచో నమాజు భంగము (బాతిల్) అగును. తిరిగి నమాజు చేసికొనవలెను.

—: ముఫ్సిదాతె నమాజ్ :—

కొన్నివిషయముల వలన నమాజు తిరిగి చేయవలసి వచ్చును. వానిని ముఫ్సిదాతె నమాజ్ అనుదురు. అది నమాజులో మాటలాడుట, తినుట, త్రాగుట, ఇతరులకు సలామ్ చేయుట, సలామ్‌నకు జవాబిచ్చుట, దుఃఖములో ఏడ్చుట, పకపకమని నవ్వుట, ఏదైన నమాజునకు సంబంధము కాని కార్యము

చేయుట, ఖిబ్లాపైనుండి రొమ్మును త్రిప్పుట, ఇమామునకు ముందుగా నిలుచుట, సూరాలుచదువులలో తప్పులు చేయుట మొదలైనవి.

—: మక్రూహాతెనమాజ్ :—

నమాజులో చేయఁదగనివి కొన్ని విషయములు గలవు. వానివలన నమాజులో లోపము గలుగును. వానినే మక్రూహాతెనమాజ్ అనుదురు. అవి నమాజులో అటుయిటుచూచుట, వస్త్రము వ్రేలాడవిడుచుట, వస్త్రములకు మట్టితగులునని వానిని ఎత్తి పట్టుట. శరీరముతోఁగాని వస్త్రములతోఁగాని ఆడుట, నోటిలో నేదైన వస్తువు నుంచుకొనుట, లక్ష్యములేక సోమరితనముచే తలపై గుడ్డలేకుండ నమాజుచేయుట, తల వెండ్రుకల కొప్పుకట్టుకొనుట, ఒంటికిరెంటికి లొందఱనున్న స్థితిలో నమాజుచేయుట, వేళ్లు విఱుచుట, సిద్దాస్థలమునుండి గులకరాళ్లు నమాజులోనుండియు లొలఁగించుట, (కాని సిద్దా చేయుటకై వీలులేనప్పుడు ఒకతూరి చేయవచ్చును.) కుక్కవలె కూర్చుండుట, పురుషులు సిద్దాలో మోఁచేతులు నేలపై ఆనించుట, ఇతరులముఖమునకు నెదురుగానిలిచి నమాజుచేయుట, తల చేతి సైగలతో సలామ్‌నకు జవాబిచ్చుట, కారణము లేకనే బాసికపట్టు (ఆల్తీపాల్తీ) చేసి కూర్చుండుట, కావలెనని ఆవలించుట, శక్తిగలిగియు దానికి ఆపకపోవుట, కన్నులను మూసికొనుట,(కాని మనస్సును నమాజులో నిలుపుటకై కన్నులను మూసికొనిన మక్రూకాదు.) ఇమాము గూటి (మెహ్రాబు) లో నిలుచుట, (కాని పాదములు గూటికి బయటనున్నచో నిలువవచ్చును.) మొదటి పంక్తి (సఫ్) లో జాగా

యుండియు వెనుకటి పంక్తిలో నిలుచుట, జీవుల చిత్రములుగల వస్త్రములు ధరించి నమాజుచేయుట, సలుప్రక్కలు జీవుల పటములున్న చోటున నిలిచి నమాజుచేయుట, నమాజులో దేహము విఱుచుట, తలపాగ పట్టిపై సిద్దాచేయుట, పురుషులు పట్టువస్త్రములు ధరించి నమాజు చేయుట, పురుషులు బంగారు నగలు ఉంగరము ధరించి నమాజు చేయుట అనునవి.

—: సిజ్దయే తిలావత్ :—

ఖురానెషరీఫులో పదునాలుగు చోటులలో నచటి వాక్యములు పఠించిన లేక యితరులు పఠించుచుండఁగా వినిన ఒకసిజ్దా చేయవలెను. దానిషరతులు నమాజులోని సిజ్దాల వంటివియే. నిలిచి అల్లాహుఅక్బరు అనుచు ఒకసిజ్దాచేసి తిరిగి అల్లాహుఅక్బరు అనిచెప్పుచు నిలువవలెను. కూర్చుండిచేసినను చేయవచ్చును. సిజ్దాగల ఖురానెషరీఫువాక్యములు నమాజులో పఠించినచో దానికొఱకు ఒకసిజ్దా నమాజులోనే చేయవలెను.

—: ముద్రిక్ మస్బూఖ్ లాహిఖ్ :—

జమాఅతులో నమాజుసలుపువారు ముద్రిక్, మస్బూఖ్, లాహిఖ్ అనఁబడుదురు. ముద్రిక్ అనఁగా ప్రారంభమునుండి అంత్యము వఱకు జమాఅతులో కలిసి నమాజుచేసినవాఁడు. మస్బూఖ్ అనఁగా జమాఅతులో ప్రారంభమునుండియే ఒకటిగాని దానికన్న నెక్కువగాని రకాతులనమాజుతప్పిపోఁగా వచ్చి జమాఅతులోకలిసి నమాజుచేసినవాఁడు. ఇట్టివాఁడు తప్పిపోయిన రకాతులను ఇమామ్ సలాముచేసి నమాజుముగించిన పిదప సలామ్‌చేయకుండ లేచి స్వయముగా నమాజు చేసికొనవలెను. తప్పిపోయిన నమాజు చేయునపుడు

యథాప్రకారముగా నిశ్శబ్దముగా సనా మఱియు సూరాలు చదువవలెను. లాహిఖ్ అనఁగా జమాఅతులో కలిసిన పిదప ఒకటిగాని దానికన్న నెక్కువ రకాతులుగాని తప్పిపోయిన వాఁడు. అట్టివాఁడు తనతప్పిపోయిన నమాజు వేఱుగా పూర్తి చేసికొని ఇమాముతో కలిసి నమాజుచేయవలెను. లాహిఖ్ వేఱుగా నమాజుచేయునపుడు సూరాలు చదువకూడదు. ఒక వేళ లాహిఖ్ తనతప్పిపోయిన రకాతులు పూర్తిచేసికొనక పూర్వమే నమాజుముగిసినచో తననమాజు పూర్తిచేసికొన వలెను. అపుడుకూడ సూరాలు పఠింపకూడదు.

—: నమాజె ఖజా :—

నమాజు దానివేళలో చేసిన దానిని అదా అనుదురు. నమాజువేళ తప్పిపోయిన పిదప ఇతరవేళలో నమాజు చేయు దానిని నమాజె ఖజా అనుదురు. కారణము లేనిది నమాజువేళ తప్పించుట చాలపాపము. ఫరజ్ నమాజులు వాజిబ్ నమాజులు వేళతప్పినచో వానితిరిగి చేయవలెను. ఫజరు నమాజులోని ఫరజ్ సున్నత్ నమాజులు తప్పిపోయినచో సూర్యోదయ మైనపిదప ప్రొద్దువాలు లోపలతిరిగి సున్నత్ ఫరజ్ నమాజులు చేయవలెను. ప్రొద్దువాలిన పిదప ఫరజ్ నమాజు మాత్రము చేయవలెను. ఖజానమాజు చేయునపుడు ఫలానిదినము నందలి ఫలాని పూట నమాజు ఖజాపూర్తి చేయుచున్నానని యుద్దేశింపవలెను. దానినే నియ్యతెఖజా అనుదురు. జొహరు, జుమా నమాజుల ఫరజులకు ముందున్న సున్నతులు తప్పి పోయినచో వానిని ఫరజ్ నమాజు పిదపనుండు సున్నతుల తరువాత చేసికొనవలెను.

—: నమాజె జుమా :—

శుక్రవారము నాఁడుచేయు నమాజును నమాజెజుమా
ఁదురు. సూర్యుఁడు వాలి నప్పటినుండి దానివేళ ఆరంభ
అసరువేళ వచ్చువఱకు నుండును. ఈనమాజుచేసినవారు
హరు నమాజు చేయరాదు. ఈనమాజు కొఱకు స్నానము
ు పరిశుభ్రమైన దుస్తులు ధరించి అత్తరు సుర్మా వేసికొని
సీదునకు పోవుట సున్నత్ ఉన్నది. వేళకు సరిగా మొదటి
ారిఅజాను ఇయ్యవలెను. మొదటి నాలుగు రకాతులుసున్న
నమాజు ముందు వ్రాసిన పద్ధతిగా ఒంటరిగా చేయవలెను.
న్నత్ నమాజు ముగిసిన పిదప ఖతీబు మింబరుపై కూర్చుం
వలెను. అపుడు ఖతీబునకు ఎదురుగా నిలిచి రెండవఅజా
కాను ఇయ్యవలెను. అజాను ముగిసిన పిదప ఖతీబు రెండు
త్బాలు చదువవలెను. మొదటి ఖుత్బా (మతబోధ) ముగి
ి పిదప ఖతీబు కొంతసేపు కూర్చుండి తిరిగిలేచి నిలిచి
ండవ ఖుత్బా చదువవలెను. ముసల్మాను లందఱు ఖుత్బా
నుభక్తులతో వినవలెను. ఖుత్బా జరుగు సమయములో అం
ఱు నిశ్శబ్దముగా నుండవలెను. ఏలాటి చప్పుడు చేయరాదు.
ండు ఖుత్బాలు ముగిసినపిదప ఖుత్బా చదివినవాఁడు రెండు
కాతులు నమాజు చేయించవలెను. ముందుగా నిలిచి నమాజు
యించువానిని ఇమామ్ అనుదురు. అందఱు జమాఅతుగా
మాజు సలుపవలెను. నమాజు చేయించు ఇమామ్ నమాజు
ో సూరెఫాతిహా మఱియు నొకసూరాచేర్చి శబ్దముతో చదువ
లెను. అట్లు రెండు రకాతులు ఫరజ్ నమాజు చేయవలెను.
మామునకు వెనుకనున్నవారు (ముఖ్తదీలు) నమాజులో పఠిం

పఁబడు ఖురానెషరీఫును వినయభక్తులతో వినుచుండవలెను. ముఖ్తదీలు ఇమామ్ వెనుక సూరాలు పఠింపఁగూడదు. నమాజులోని యాచారములు ఇమామ్ ననుసరించి ముఖ్తదీలు చేయవలెను. ఇమామ్‌నకు ముందుగా ఏ యాచారము చేయకూడదు. ఇమామ్ తక్బీరు చెప్పిన పిదప ముఖ్తదీలు నిశ్శబ్దముగా చెప్పవలెను. ఇమామ్ సూరెఫాతిహా చదివి వలజ్ జాల్లీన్ అనిన పిదప ముఖ్తదీలు నిశ్శబ్దముగా ఆమీన్ అనిచెప్పవలెను. ఇమామ్ రుకూలోపోయిన తరువాత ముఖ్తదీలు రుకూలో పోవలెను. ఇమామ్ రుకూనుండి లేచుచు సమిఅల్లాహు-లిమన్ హామిదహు అనిచెప్పిన పిదప ముఖ్తదీలు నిశ్శబ్దముగా అబ్బనాలకల్‌హమ్దు అనిచెప్పవలెను. ఇమామ్ సిజ్దాలో పోయిన పిదప ముఖ్తదీలు పోవలెను, రుకూ సిజ్దాల నుండి ఇమామ్‌నకు ముందుగానే ముఖ్తదీలు తలలు ఎత్తకూడదు. (ఇటులేజమాఅతులో జరుగు ప్రతినమాజులోను ముఖ్తదీలు వర్తింపవలెను.) ఇమామ్ రెండు రకాతులు నమాజుచేసిన పిదప అందఱును ఒంటరిగా నాలుగురకాతులు సున్నత్ నమాజుచేసితిరిగి రెండు రకాతులు సున్నత్ నమాజుచేయవలెను. దాని పిదప రెండేసి రకాతులుగా నఫిల్ నమాజు చేయవచ్చును. నమాజెజుమా జమాఅత్‌తో చేయవలసినది. అట్లు చేయఁబడు నమాజు సామాజిక ప్రార్థన అనఁబడును. అయిదు పూటలలోని ఫరజ్ నమాజులు జమాఅతుగాచేయవలెను. ఒకవేళ ఎవరికైన జమాఅతుతో నమాజు దొరకనిచో ఒంటరిగా నమాజు చేయవలెను. నమాజెజుమా జమాఅతు తప్పిపోయినచో నమాజెజుమా ఒంటరిగా చేయకూడదు. జొహరు నమాజు చేసికొనవలెను.

—: నమాజెకుసూఫ్ :—

సూర్యగ్రహణము చంద్రగ్రహణము గలుగునపుడు దే వునియందు భయభక్తులు చూపుచు రెండు రకాతులు నమాజు చేయవలెను. సూర్యగ్రహణము గలుగు నపుడు జమాఅతుతో రెండురకాతులు నమాజుచేయవలెను. గ్రహణము వదలువఱకు నమాజు, దుఆ చేయుచుండవలెను. చంద్రగ్రహణమునందు ఒం టరిగా రెండురకాతులు నమాజుచేయవలెను. అందు జమాఅతు లేదు. ఈనమాజులనే నమాజెకుసూఫ్ అనుదురు.

—: నమాజెఇస్తిస్ఖా :—

వర్షములేక కష్టము గలిగి నపుడు వర్షము కురియుటకై దేవుని ప్రార్థింప వలెను. దానిని నమాజె ఇస్తిస్ఖా అనుదురు. ఈదుగామసీదునకుఁబోయి రెండురకాతులునమాజుచేయవలెను. నమాజు జమాఅతుతోకలిసి చేయవలెను. అందుసూరాలు శబ్ద ములో చదువవలెను. నమాజుపిదపఇమామ్ ఖుత్బాచదువవలెను. దానిపిదప దేవునిసమ్ముఖమునభయభక్తులతోదుఆచేయవలెను. దుఆ:-అల్లాహుమ్మ-అస్ఖినా - గైసన్ - ముగీసన్-హనీఅన్ మరీఅన్-మురీఅన్-నాఫిఅన్ గైరజ్జారిన్.

అట్లుమూఁడుదినములవఱకుపోయి నమాజుచేయవలెను. నమాజునకు పోవుటకు పూర్వము నిఱుపేదలకు దానమొసంగ వలెను. తమ తమ పాపముల క్షమాపణ కోరుకొనవలెను. బా లురు ముసలివారు కూడ పోవలెను. పశువులను కూడ వెంట తీసికొనిపోవుట మంచిది.

—: నమాజెతరావీహి :—

రమజానునెలలో ఇషానమాజు పిదప ఇరువదిరకాతులు

నమాజు రెండు రెండు రకాతులుగ చేయవలెను. నాలుగు రకాతుల పిదప కొంతసేపు విరామము తీసికొనవలెను. ఆవిరామ కాలములో దైవనామస్మరణము (తస్బీహ్) లేక ఖురానెషరీపు లేక నఫిల్ నమాజు నిశ్శబ్దముగా చేయవచ్చును. లేక యూగక కూర్చుండవచ్చును. ఈనమాజునే తరావీహ్ అనుదురు. ఈన మాజునందు నెలలోపల కనీసము పూర్తిగ ఒకతూరి ఖురానెషరీపు పఠించి ముగించుట చాల యుత్తమము (సున్నతు). అట్లు పఠించు(హాఫిజు)వారు దొరకనిచో ముందు వ్రాసియున్న చిన్న చిన్న సూరాలు చదువుకొనవచ్చును. ఈ నమాజులోకూడ ఇమామ్ సూరాలను శబ్దములో చదువవలెను.

—: ఏతికాఫ్ :—

పైగంబరులవారు రమజానునెల ఆఖరు పదిదినములలో మసీదులోనే దైవధ్యానమునకై నసించుచుండిరి. దానినే ఏతికాఫ్ అనుదురు. పైగంబరులవారు పరలోకముచేరిన సంవత్సరము రమజానునెలలో పూర్తిగ 20 దినములు మసీదులోనే వసించి ఏతికాపు నలిపిరి. పైగంబరులవారు ఆదినములలో జిబ్రీలుదూతకు ఖురానెషరీపు వినిపించుచుండిరి. అట్లు ఏతికాపుచేయుట ముసల్మానుల కొఱకు సున్నతుగా నున్నది. (సున్నతు అనగా పైగంబరులవారు ఉపదేశించిన, ఆచరించిన ధర్మము.) ఏతికాపు కొఱకు మసీదులలో నివసించు నపుడు మలమూత్ర విసర్జనము మొదలైన వాని కొఱకు మసీదునుండి బయటికి పోవచ్చును. మిగిలిన సమయములలో దైవధ్యానములో నుండవలెను.

—: రమజాను బకరీదు పండుగల నమాజు (నమాజెఈద్దైన్) :—

హిజ్రత్ పైగంబరులవారు రమజానునెల ముగిసినపిదప

షవ్వాలునెల మొదటితేదిన రెండు రకాతులు నమాజు సలుపు చుండిరి. మఱియు జుల్‌హజ్ నెల పదియవతేదిన రెండురకా తులు నమాజు సలుపుచుండిరి. ఆనమాజులను నమాజెయిద్రైను (రమజాను బకరీదు పండుగల నమాజు) అనుదురు. అవి కొం చెము ప్రొద్దెక్కిన పిదప ప్రొద్దు వాలు వఱకు సలుపఁబడును. దానికొఱకు స్నానము, వజూచేసి మంచి వస్త్రములు ధరించి సు ర్మా అత్తరు పూసికొని ఈదుగా మసీదునకు వెడలవలెను. అ చట నందఱు ముసల్మానులు కూడిన పిదప నమాజు కొఱకు పంక్తి (సఫ్) లుగా నిలిచినపిదప ఇమామ్ నమాజు చేయించ వలెను. నమాజుకొఱకు సంకల్పించి (నియ్యత్ చేసి) అల్లాహుఅ క్బరు అనుచు చేతులు కట్టుకొనవలెను. పిదపసనా చదువవలెను. మరల అల్లాహుఅక్బరు అనుచు చేతులు చెవులవఱకు నెత్తివిడిచి పెట్టవలెను. మరల అల్లాహుఅక్బరు అనుచు చేతులు చెవుల వఱకు నెత్తివిడువవలెను. పిదప అల్లాహుఅక్బరు అని చెప్పుచు చేతులెత్తి యథాప్రకారముగా కట్టుకొనవలెను. దాని పిదప అఊజుబిల్లాహి, బిస్మిల్లాహి, సూరెఫాతిహాతో మఱొక సూ రా చేర్చి చదివి యథాప్రకారముగా ఒకరుకూ రెండుసిజ్దాలు చేసి లేచినిలువ వలెను. దానిపిదప బిస్మిల్లాహి సూరాఫాతిహా తో మఱొకసూరాను చేర్చి పఠించి అల్లాహు అక్బరు అనుచు చేతులు చెవులవఱకు నెత్తివిడిచి పెట్టవలెను. మరల అల్లాహు అక్బరు అనిపలుకుచు చేతులుచెవులవఱకు నెత్తివిడిచిపెట్టవలెను. మరల అల్లాహుఅక్బరు అనిచెప్పుచు చేతులు చెవులవఱకు నెత్తివిడిచిపెట్టవలెను. దానిపిదప అల్లాహుఅక్బరు అనుచు రు కూ యథాప్రకారముచేయవలెను. దానిపిదపయథాప్రకారము

రుకూనుండి లేచి రెండుసిజ్దాలుచేసి అత్తహియ్యాతు దూరా దె ఇబ్రాహీము దుఆ యెమాసూరా చదివి సలామ్ చేసి నమాజు ముగింపవలెను. ఇమామ్ వెనుకనున్న ముఖ్తదీలు ఇమామ్‌వలె అన్నియాచారములు చేయవలెను. ఇమామ్ నమాజులో ఖురానెషరీఫు సూరాలు ఫఠించునప్పుడు నిశ్శబ్దముగా వినవలెను. ఈనమాజులుకూడ జమాఅతుతో చేయవలసినది. జమాఅతు తప్పిపోయిన ఒంటరిగా నమాజుచేయకూడదు. దానిపిదప ఇమామ్ రెండు ఖుత్బాలు చదివి యితరులకు బోధించవలెను. దానిపిదప నందఱు తమతమ ఇండ్లకు పోవచ్చును. రమజాను పండుగ దినమున సదఖయే ఫితర్ అను దానము చేయవలెను. దానిగూర్చి ముందు జకాతువిషయములో వ్రాయుదుము.

బకరీదుపండుగ బకరీదు(జిల్ హజ్)నెల పదియవతేదిన అగును. బకరీదునెల తొమ్మిదవతేది ఫజరు నమాజు మొదలు బకరీదు నెల పదుమూడవతేది అసరు నమాజువఱకు ప్రతిఫరజు నమాజుపిదప ఒకతూరి "అల్లాహుఅక్బర్ అల్లాహుక్బర్ ఇలాహ-ఇల్-లల్లాహు-వల్లాహు అక్బర్ అల్లాహుఅక్బర్-వలిల్లాహిల్-హమ్దు" అని శబ్దముతో పఠింపవలెను. దీనినే తక్బీరె-తష్రీఖ్ అనుదురు.

—: ఖుర్బానీ :—

బకరీదు పండుగ దినమునందును దానిపిదప రెండుదినములందును ఖుర్బానీ చేయవచ్చును. ఈదినములలో ధనవంతులు దేవునిప్రీతికొఱకు భక్తివినయములతో ఖుర్బానీ చేయవలెను. ధనము గలిగియు ఖుర్బానీ చేయనివారు పాపము చేసినవారగుదురు. స్త్రీలు, పురుషులు, శక్తిగలవారుప్రతివారును ఖుర్బానీ

చేయవలెను. ఖుర్బానీకొఱకు మేఁక, గొఱ్ఱె ఒక్కొక్కటి ఒక రితరపున చాలును. ఒక్కొక్క-ఒంటెను ఆవును గేదెను ఏడే సిమంది కలిసిఖుర్బానీచేయవచ్చును. వారు సమభాగములుగా వానిమాంసము పంచుకొనవలెను. ఖుర్బానీమాంసము మూఁడు భాగములుగఁజేసి యింటివారి కొఱకు ఒకభాగము బంధువుల కొఱకు నొకభాగము బీదలకొఱకు నొకభాగము పంచవలెను. దాని చర్మము సొంతపనికి నుపయోగింపవచ్చును. దాని అమ్మి నచో ఆసైకమును ఖర్చు చేసికొనఁగూడదు. ఖుర్బానీ జంతువు బక్క-చిక్క-నది గాని గుర్రిడ్డిదిగాని చెవులుతోఁక లెగినిది గాని యుండఁగూడదు. బీజములు కొట్టఁబడినదానిని ఖుర్బానీచేయ వచ్చును.

ఖుర్బానీచేయువారు స్వయముగా తమ చేతులార జబా చేయుట శ్రేష్ఠమైనది. లేక ఇతరులుకూడ జబాచేయవచ్చును. ఖుర్బానీకొఱకు మేఁక, గొఱ్ఱె ఒకసంవత్సరముగలది యుండవలెను. ఆవు రెండు సంవత్సరములు గలది యుండవలెను. ఒంటె అయిదు ఏండ్లుగలది యుండవలెను. ఖుర్బానీచేయుటకు ముందు ఇన్నీ-వజ్జహ్తు-వజ్ హియ-లిల్లజీ-ఫతరన్-సమావాతి-వల్ అర్ జ-హనీఫన్-వమాఅనా-మినల్-ముష్రికీన్. ఇన్న-సలాతీ-వనుసుకీ-వమహ్యాయ-వమమాతీ-లిల్లాహి-అబ్బిల్-ఆలమీన్-వలాషరీక-లహు-వబిజాలిక-ఉమిర్తు-వఅనా-అవ్వలుల్-ముసిలిమీన్. అని చదివి చెప్పఁబోవు పద్ధతి ప్రకారము జబా చేయవలెను.

—: జబా చేయు పద్ధతి :—

జబాచేయుటకై కత్తి పదును గలదిగా నుండవలెను.

ఏజంతువునైనను జబాచేయునపుడు "బిస్మిల్లాహిఅల్లాహుఅక్బరు" అని చెప్పవలెను. జబాచేయుటలో నాలుగు నరములు తెగవలెను. అవి కుత్తుక, (ఊపిరినాళము, ఆహారనాళము) రెండు రక్తనాళములుఅనునవి. జబాచేయునపుడు బిస్మిల్లాహిఅల్లాహు అక్బరుఅనిచెప్పనిచో జంతువుముర్దారుఅగును. దానిమాంసము భక్షింపకూడదు. బాణములతో వేటాడునపుడు బిస్మిల్లాహిఅల్లాహుఅక్బరు అనిచెప్పి బాణము విడిచినచో దానిగాయముతగిలి జంతువు ప్రాణము విడిచినచో దాని మాంసము తినవచ్చును. టుపాకితో బిస్మిల్లాహి అని కాల్చినచో తిరిగి జంతువును ప్రాణముతోనున్నపుడుయథాప్రకారము జబాచేయవలెను. అట్లుగాక టుపాకిదెబ్బతోనే జంతువు ప్రాణము విడిచిన అది ముర్దారు అగును. దానిని తినగూడదు.

జంతువులలో క్రూరజంతువులను పక్షులలో క్రూరపక్షులను తినరాదు. క్రూరజంతువులు సింహము, పులి, ఏనుగు, చిఱుత, గండు, తోడేలు, నక్క, కుక్క, ఫిల్లి, కోతి, ఎలుగుగొడ్డు మొదలైనవి. గాడిద, కంచరగాడిద మాంసములు తినకూడదు. పురుగులు, విషపురుగులు, ఎలుకలు, పందికొక్కులు తొండ, ఈగలు, దోమలు, ఉసుళ్లు, పాములు, కప్పలు, తేళ్ళు మొదలైనవి తినకూడదు. పంది మాంసను తినకూడదు. మాంసము భక్షింపదగిన జంతువులను జబాచేయునపుడు ప్రవహించు రక్తమును తినకూడదు. అట్టిరక్తముకూడ పంది మాంసముతో సమానము. చచ్చినజంతువుల మాంసము తినకూడదు. క్రూరపక్షులు, డేగ, గద్ద, కాకి, మొదలైనవి. అవి వేటాడుపక్షులు. వీనిమాంసము భక్షింపగూడదు.

—: భక్షింపఁగలమాంసములు :—

ఒంటె, ఆవు, గేదె, మేక, గొఱ్ఱె, కుందేలు, జింక, మొదలైన గిట్టలుచీలియున్న సాధుజంతువుల మాంసము ధర్మ పరికారముగా జబాచేసి భక్షింపవచ్చును. పక్షులలో సాధు పక్షులుఅనఁగా వేటాఁడనివి. పావురము, పిట్ట, బాతు, కొంగ, నెమిలి, కోడి మొదలైనవానిమాంసము భక్షింపవచ్చును. నీళ్లలో వసించువానిలో చేపజాతిని మాత్రము తినవచ్చును. నీళ్లలో నుండు మిగిలిన జంతువులు తాఁబేలు ఎండ్రకాయలు మొసళ్లు మొదలైనవానిని భక్షింపరాదు. స్వయముగా నీళ్లలో చచ్చిన చేపలను తినరాదు. రొయ్యలు చేపజాతిలో చేరినవిగావు అని కొందఱు మతవిద్వాంసులు చెప్పుదురు. కావున వానిని తినకుండుట మంచిది.

—: అవసాన కాలము. (సక్ రాత్) :—

ఎవ్వనికైనను మరణకాలము సమీపించినచో నతనిని వెల్లకిల పరుండఁబెట్టి వాని కాళ్లు ఖిబ్లా వైపునకుచాఁచి ముఖము ఖిబ్లా దిక్కునకు నుండునట్లు చేయవలెను. అపుడు కలిమ యేషహాదత్ అతనికి వినిపించునట్లుఅతనియొద్ద పఠించవలెను. దానినే తల్ఖీను అనుచురు. అప్పుడుఇహలోక సంబంధమైన విషయములు ముచ్చటింపఁగూడదు. పరలోకసంబంధమైన భక్తివిషయములు ముచ్చటింపవచ్చును. ప్రాణము పోయిన పిదప అంగములు సరిగా చేయవలెను. నోరు తెఱువకుండుటకై గడ్డము క్రిందుగా తలపైగుడ్డకట్టవలెను. కన్నులుమూయవలెను. అపుడు బిస్మిల్లాహి-వతీలా-మిల్లతి-రసూ-లిల్లాహి అనిపఠింపవలెను.

—: గుసులె మయ్యిత్ :—

మయ్యితు(శవము)నకు స్నానము (గుసులు) చేయింపవలెను. స్నానముచేయించుటకై పరిశుభ్రమైన పలకపై శవమును పరుండబెట్టవలెను. శవము ధరించి యున్న దుస్తులను తీసివేసి పరిశుభ్రమైన గుడ్డతో అంగములను కప్పవలెను. స్నానమునకై రేగాకు వేసి నీళ్లు కాచవలెను. అది లేనిచో స్వచ్ఛమైన నీళ్లు కూడచాలును. శవమునుపరుండబెట్టిన పలకనుసాంబ్రాణిపొగ ఇయ్యవలెను. శవమును వజూ చేయింపవలెను. కాని పుక్కిలించుటగాని ముక్కులో నీళ్లువేయుటగాని చేయరాదు. పిదప శవముపై నీళ్లుపోయవలెను. తలను గడ్డమును బాగుగా కుంకుడు కాయలనీళ్లతో రుద్దికడుగవలెను. దానిపిదప శవమును ఎడమ ప్రక్కపై పరుండబెట్టి నీళ్లుపోయవలెను. క్రిందిభాగము వఱకు నీళ్లుచేరవలెను. తరువాత అటులే కుడిప్రక్కపై పరుండబెట్టి నీళ్ళు పోయవలెను. దానిపిదప శవమును కూర్చుండబెట్టి తిన్నగా కడుపును అదుమవలెను. ఏదైన మలినము బయటికివచ్చిన దాని కడుగవలెను. దాని పిదప పరిశుభ్రమైన గుడ్డతో శవమును తుడువవలెను. అబీరు అను సువాసన వస్తువును తలపై గడ్డముపై నుంచవలెను. కర్పూరమును నొసటిపైనను ముక్కుపైనను రెండుచేతులలోను రెండు మోకాళ్లపైనను రెండు పాదముల పైనను ఉంచవలెను. వెండ్రుకలు గోళ్లు కత్తిరింపగూడదు. గడ్డము తల దువ్వకూడదు.

—: కఫన్ :—

శవమును స్నానము చేయించిన పిదప పురుషుల శవమును మూడు వస్త్రములలోను స్త్రీల శవమును అయిదు

వస్త్రములలోను చుట్టవలెను. దానినే కఫన్ అనుదురు. కఫన్ తెల్లనిదిగానుండుట శ్రేష్ఠము. పురుషులకు మూడు వస్త్రములు ఖమీసు ఇజారు లిఫాఫా అనునవి. ఖమీసు మెడనుండి పాదముల వఱకుండవలెను. అందుచేతులు గాని కుట్టుగాని కల్లీగాని ఉండకూడదు. ఇజారు శవమునకు తలనుండిపాదము కడవఱకుండవలెను. లిఫాఫాఇజారుకన్న మూరెడు ఎక్కువగానుండవలెను. వస్త్రములు చుట్టునపుడు ఎడమవైపునుండి ప్రారంభింపవలెను. దానికిగాను మొదట లిఫాఫా పఱచవలెను. దానిపైని ఇజారు పఱచవలెను. దానిపైన ఖమీసునుంచి శవమునకు తొడిగింపవలెను. ఖమీసు తొడిగించిన పిదప ఇజారు ఎడమ ప్రక్కనుండి మడువవలెను. తరువాత కుడిప్రక్క మడువవలెను. దాని పిదప లిఫాఫానుగూడ అట్లేమడువవలెను. వస్త్రములు చుట్టిన పిదప పేలికలతో కట్టవలెను. స్త్రీలకు పైన వాసిన మూడు వస్త్రములకు తోడుగ తలకప్పటకుగాను ఒక వస్త్రమును ఓమ్మును బంధించుటకుగాను ఒకవస్త్రమును ఉండవలెను. తలగుడ్డ (ఖమార్) రెండుమూరల పొడవును జేనెడు వెడల్పును గలదిగా నుండవలెను. ఓమ్మగుడ్డ(ఖిర్కా) మూడు మూరల పొడవును వెడల్పు చంకల క్రింద నుండి మోకాళ్ల వఱకు చాలునంతటిదిగా నుండవలెను. స్త్రీలకు కఫను చుట్టునపుడు ఖమీసునకు పైన తలవెండ్రికలు రెండుభాగములు గజేసి ఓమ్మపై నుంచవలెను. పిదప దానిపైన తలగుడ్డ (ఖమారు) నుంచవలెను. ఖమారునకుపైన ఓమ్మగుడ్డ(ఖిర్కా) నుండవలెను. లిఫాఫాఓమ్మ గుడ్డపైనుండవలెను. కఫను శవమునకు చుట్టకముందే దానికి సాంబ్రాణి పొగపట్టవలెను.

మగబిడ్డకు పురుషులకువలెను. ఆడుబిడ్డకు స్త్రీలవలెను. కఫను చుట్టవలెను. స్త్రీలశవములకు స్త్రీలును, పురుషుల శవములకు పురుషులును స్నానము చేయించి కఫను చుట్టవలెను.

బిడ్డప్రాణముతోఁబుట్టి తత్ క్షణమే చచ్చినచోపేరుపెట్టి స్నానము చేయించి యథాప్రకారముగా కఫన్ దఫన్ నమాజు చేయవలెను. బిడ్డకడుపులోనేచచ్చి పుట్టినచో గుడ్డలోచుట్టి పూడ్చివేయవలయును. నమాజు చేయకూడదు.

పైవిధముగా స్నానముచేయించి కఫను చుట్టిన పిదప మంచముపై నుంచవలెను. దానిపిదప నమాజుకొఱకు దాని ఎదుట పంక్తులుగా ఖిబ్లాపైపునకు ముఖముచేసి ముసల్మానులు నిలువవలెను. ఈ నమాజుకొఱకు కూడ వజూచేయవలెను. ఇమామ్ ముఖ్తదీలు నమాజు దేవునికొఱకును దుఆ మయ్యిత్ కొఱకును అని నుద్దేశించి అల్లాహుఅక్బరు అని చెప్పుచు చేతులు చెవులవఱకునెత్తినాభిక్రిందుగ నుంచుకొనవలెను. దాని పిదప "సుబ్‌హానక-ల్లాహుమ్మ-వబిహందిక-వతబారక-కస్ముక-వతఆలా-జద్దుక-వజల్ల-సనావుక-వలా-ఇలాహ - గైరుక్" అని చదివి అల్లాహు అక్బరు అనిచెప్పి దరూదె ఇబ్రాహీము చదువవలెను. తరువాత అల్లాహు అక్బరు అనిచెప్పి "అల్లాహుమ్మగ్ ఫిర్-లిహయ్యినా-వ-మయ్యితినా-వషాహిదినా-వగాయిబినా వ-సగీరినా-వ-కబీరినా-వ-జకరినా-వ-వున్ సానా - అల్లాహు మ్మ-మన్ అహ్‌యైతనా-మిన్నా-ఫఅహ్-యిహీ - తేలల్ - ఇస్లామి-వమన్ తవఫ్-తైతహూ-మిన్నా-ఫతవఫ్ ఫహూ-తేలల్-ఈమాన్" అని చదివి అల్లాహు అక్బరు అని చెప్పవలెను. దానిపిదప కుడి ఎడను పక్కలకు ముఖముత్రిప్పుచు "అస్

సలాము తేలైకుమ్-వరహ్మతుల్లాహి'' అని పలుకుచు నమాజు ముగింపవలెను! ఇమామ్ అల్లాహుఅక్బరు శబ్దముతో పలుకవలెను. అతనికి వెనుకనున్నవారు నిశ్శబ్దముగా పలుకవలెను. మగబిడ్డకుకుఁగాను ''అల్లాహుమ్మగ్ఫిర్ తేల్ హు-లనా - ఫర్ తేన్-వజ్ తేల్ హు-లనాఅజ్ రన్-వజుఖ్ రన్-వజ్ తేల్ హు - లనా-షాఫిఅన్-వ-ముషఫ్ ఫఅన్'' అని చదువవలెను.

ఆఁడుబిడ్డలకుఁగాను ''అల్లాహుమ్మగ్ఫిర్-తేల్ హా-లనా ఫర్ తేన్-వజ్ తేల్ హా-లనా-అజ్ రన్-వజుఖ్-రన్-వజ్-తేల్ హా-లనాషాఫిఅతన్-ముషఫ్ ఫఅతన్'' అనిచదువవలెను. నమాజు ముగిసిన పిదప మంచమును నెత్తుకొని సమాధిచేయుటకై తీసికొనిపోవలెను. ఎత్తుకొనిపోవువారు, కలిమయేషహాదత్ చదివినచో నిశ్శబ్దముగా చదువవలెను. ఏలాటిశబ్దము చేయకూడదు.

—: సమాధి (దఫన్) :—

గోరీ నాభివఱకుఁగాని లోమ్మువఱకుఁగాని లోతుగా త్రవ్వవలెను. గోరీకి ఖిబ్లాదిక్కునకు శవముపట్టునంత గూఁడు త్రవ్వవలెను. దానినే లహదు అనుదురు. శవమును గోరీలో నుంచునపుడు ఖిబ్లాదిక్కునుండి గోరీలో దింపవలెను. గోరీలో నుంచునపుడు బిస్మిల్లాహివతేలామిల్లతి రసూలిల్లాహి అని గోరీలో నుంచువారు చెప్పవలెను. గోరీలో శవముయొక్కముఖము ఖిబ్లావైపుననుండుటకై దానిని కుడిప్రక్కపైపరుండఁబెట్టవలెను. గూఁటిలో నుంచినపిదప పచ్చియిటికలనుగూఁటిపైనుంచవలెను. దానిపిదపగోరీలో మట్టివేయవలెను. శవమును గోరీలో నుంచిన పిదప కఫనుయొక్క బంధనములు విప్పవలెను. గోరీలో మట్టి

వేయువారు ''మిన్ హా ఖలఖ్ నాకుమ్ వ-ఫీహాను - ఈదుకుమ్ వమిన్ హా నుఖ్రిజుమ్ తారతన్ ఉఖ్రా'' అని చదువవలెను. సమాధియైన పిదప మయ్యిత్ కొఱకు దుఆచేయవలెను. స్త్రీ శవములను సమాధి చేయునపుడు పర్దాపట్టవలెను.

—: ఫాతిహా :—

ఖురానెషరీఫు చదివి దానిపుణ్యము పెద్దలకు అర్పింప వచ్చును. ధనము ధాన్యము, వస్త్రములు, అన్నదానముచేసి వానిపుణ్యము పెద్దలకు అర్పింపవచ్చును. నఫిల్ నమాజుచేసి నఫిల్ రోజా ఉండివాని పుణ్యము పెద్దలకు అర్పించిన చేరును. పుణ్యము పెద్దలకుచేరునట్లుగ దేవుని ప్రార్థించినచో పుణ్యము (సవాబు) వారికి చేరును. దానినే ఫాతిహా అనుదురు.

—: గోరీలను దర్శించుట (జియారతెఖుబూర్) :—

పురుషులు గోరీలను దర్శింపవచ్చును. దర్శనమునకై పోయినపుడు ''అస్సలాము అలైకుమ్ దారఖోమిన్ మూమి నీన వయిన్నా ఇన్షా అల్లాహు బికుమ్ లాహిఖోన''అనిచెప్ప వలెను. సూరయే యాసీన్ చదివిన చాలపుణ్యము లభించును. పదునొకండుతూర్లు సూరయే ఇఖ్లాస్ (ఖుల్ హువల్లహు) చదివివాని పుణ్యము చనిపోయినవారికి నర్పింపవలెను. దానినే ఫాతిహా అనుదురు. గోరీలను దర్శించునపుడు పరలోకమును ధ్యానింపవలెను. మేముకూడ ఒకదినము మరణింపవలసియున్నదని యూహింపవలెను. గోరీలయొద్దకు ఎట్టిభోజన పదార్థములు తీసికొనిపోకూడదు. అచట అగ్గి కాల్చకూడదు. గోరీల చుట్టు ప్రదక్షిణముగాని సాష్టాంగ నమస్కారముగాని చేయఁగూడదు. అట్లుచేయుట పాపకరము.

—: జకాత్ (విధిదానము) :—

జకాతుధర్మము ఇస్లామ్ యొక్క ముఖ్య ధర్మములలో నొకటి. దానిఁగూర్చి ఖురానెషరీఫులో చాల తాకీదున్నది. ఈధర్మమనందు పరోపకార భావము ముఖ్యము. ఇది భాగ్యవంతులకు తప్పని విధి. ఇది ఆచరింపనివారు పాపమును ఒడికట్టుకొనుదురు. అట్టివారి సొమ్మేవారికి బాధకరమగును. ధనమును నరకములో తపింపఁజేసి వారిదేహములకు వాఁతలు వేయఁబడును. అట్టిశిక్షనుండి రక్షణపొందుటకై భాగ్యవంతులు నియమముగ జకాతు ప్రతి సంవత్సరము చెల్లింపవలెను. జకాతు చెల్లించుటకై కొన్నిషరతులు గలవు. ఎవరియొద్ద అన్ని ఖర్చులు పోయి ఏలాటి అప్పులేకుండఁగనుండి ఒకసంవత్సరము పూర్తిగ గడచి ఏబదిరెండున్నర తులములెత్తువెండిగాని ఏడున్నరతులములెత్తు బంగారుగాని నిలువయున్నచో వారుజకాతు చెల్లింపవలెను. ఆ హద్దునే నిసాబ్ అనుదురు. అంతకన్న తక్కువ నిలువయున్నచో జకాతు చెల్లింపనక్కఅలేదు. లేక నిలువయున్నంత అప్పుకూడ నుండినచో జకాతుఇయ్యనక్కఅలేదు. పైని వివరించినంతగానిదానికన్న నెక్కువ ధనముగాని యుండినచో సంవత్సరమునకు ఒకతూరి యున్నధనములో నలువదింట నొకపాలు జకాతు చెల్లింపవలెను. బాలురు పిచ్చివారు భాగ్యవంతులైనను వారిబాల్యము పిచ్చితనము పోవునంతవఱకు వారు జకాతుఇయ్యనక్కఅలేదు. నగలలోకూడజకాతుఉన్నది. పైని వివరించినంతధనములేని పేదలకు జకాతునొసంగవలెను. పేదలలో బంధువులకు ముందుగానియ్యవలెను. తల్లిదండ్రులకును కుమారులకును మాత్రము జకాతుడబ్బు నొసంగకూడదు. అన్న

దమ్మిలకు అక్క-చెల్లెండ్రకు చిన్నాయన మొదలైన దాయాదులకు వరుసగ జకాతునొసంగవలెను. దాని పిదప ఇతరులకు వేదలకునొసంగవలెను. వ్యాపారముచేయు అన్నివస్తువులలోను జకాతున్నది. డబ్బులో జకాతున్నట్లు ఒంటె, ఆవు, గేదె, మేక, గొఱ్ఱెలలోను జకాతున్నది. అవి ఒక సంవత్సరములో నెక్కువకాలము పొలములలోఁ గాని అడవులలోఁ గాని మేత మేసినవిగానుండవలెను. ఇంటిమేఁతమేయుపశువులలోను, బండి, మోట మొదలైన పనులలోనుపయోగింపఁబడు పశువులలోను జకాతులేదు. ఒంటెలు అయిదుకన్న తక్కువనున్నచో జకాతులేదు. అయిదుగాని వానికన్న నెక్కువగాని నున్నచో అందు జకాతున్నది. దానివివరము చాలగలదు. ఇచ్చట గ్రంథవిస్తార భీతిచే వదలుచున్నాము. ఆవులు ముప్పదికన్న తక్కువగా నున్నచో జకాతులేదు. ముప్పదిగాని వానికన్న నెక్కువగానియుండి అడవిపొలము మేఁతమేసి ఒకయేఁడుగడచినచో ఒకఏఁడుగల ఆవుదూడను ఇయ్యవలెను. ఆవులు నలువది యున్నచో రెండు ఏండ్లదూడనుఇయ్యవలెను. అఱువదియున్నచో ఒకఏఁడుగల రెండుదూడలనొసంగవలెను. ఎనుబదియున్నచో రెండుఏండ్లు గల రెండు దూడలనొసంగవలెను. అటులే ప్రతిముప్పదికి ఒక ఏఁడుగలదూడను ప్రతినలుబదికి రెండుఏండ్లుగలదూడనుఇయ్యవలెను. గేదెజకాతుకూడ ఆవులజకాతువలెనూహింపవలెను. మేఁకలు నలుబదికన్న తక్కువ యున్నచో జకాతులేదు. అవి నలుబదిగాని వానికన్న నెక్కువగాని యుండి ఒకఏఁడుగడచి పొలము అడవిమేఁతమేసినవిగా నుండినచో ఒకమేఁకనియ్యవలెను. నూటఇరువదివఱకు ఒకమేఁక దానికిపైన ఒకటి

హెచ్చినచో రెండువందల మేకలవఱకు రెండుమేకలనొసంగవలెను. దానిపై నొకటిహెచ్చిన మూడువందలవఱకు మూడుమేకల నొసంగవలెను. మేకలు నాలుగువందలున్నచో నాలుగుయిచ్చవలెను. దానిపైన ప్రతి వందకు ఒకమేక హెచ్చుగానియ్యవలెను. మేకలవలె గొఱ్ఱెల జకాతు ఊహింపవలెను.

—: సదఖుయే ఫితర్ :—

రమజాను పండుగ దినమున నొసంగబడు దానమును సదఖుయేఫితర్ అనుదురు. జకాతునకువలె దీనికిగూడ ధనము హద్దు (నిసాబ్) గలదు. జకాతు నొసంగ దగినవారు దానిని ఇయ్యవలెను. మఱియు వృథాగా విలువగల వస్తువులు గల వారును సదఖుయేఫితర్ బీదలకు నియ్యవలెను. వ్యాపారము చేయవలెనను షరతులేదు. దీనినియ్యగల భాగ్యవంతులు తమ తరఫున తమబిడ్డల తరఫున సదఖుయేఫితర్ ఇయ్యవలెను. నమాజునకు ముందుగానే యిచ్చిన చాలశ్రేష్ఠము. తరువాతకూడ దానముచేయవచ్చును. గోధుమలుగాని దానిపిండిగాని నూటనలువది తులములయెత్తును ఇతరధాన్యములైనచో ఇన్నూటయెనుబది(280)తులములెత్తు బీదలకు ఇయ్యవలెను. ఇష్టపడినచో దానివెలనైన ఇయ్యవచ్చును. పైనవ్రాసినట్లు ఒక తలకుగాను నొసంగదగినది.

—: నజర్ :—

ఏదైన మొక్కుబడి(నజర్)చేసినచో దేవునికొఱకు చేయవలెను. దానిప్రకారము మొక్కుబడి చెల్లింపవలెను. దేవునికివదలి ఇతరులకు మొక్కుబడిచేయరాదు. అట్లుచేసినచో

మహాపాపమగును. అట్లుచేయువారు దేవునికిప్రియులుకారు. కావున ఎట్టికష్టములు గలిగినను దేవునినే ప్రార్థించి యతని సాహాయ్యమే కోరవలెను. అతనికే మొక్కుబడి చేయవలెను.

—: ఉపవాసము (రోజా) :—

రమజానునెల పూర్తిగ ఉపవాస ముండుట ఇస్లామ్ ముఖ్యధర్మములలో నొకటి. దానినే రోజా అనుదురు. దానిం గూర్చి ఖురానెషరీఫులో చాలతాకీదున్నది. ఇదిదేవునికిచాల ప్రియమైనది. దీనిచే భక్తులకు భక్తికుదురును. మనశ్శుద్ధి యగును. దీనిచే మహాపుణ్యము లభించును. స్త్రీలు పురుషులు ఉండవలసినది. వదలువారు మహాపాపము చేయువారగుదురు. దానిని తిరస్కరించువారు కాఫిర్లగుదురు. ఉపవాసముండు నపుడు వేకువజామున(సుబ్‌హెసాదిఖ్) నుండి సూర్యుడు అస్తమించువఱకు తినకూడదు. త్రాగకూడదు. స్త్రీపురుషులుకలియరాదు. ఉపవాసము కొఱకు "బిసోమిగదిక్-నవైతు-మిక్-షహ్రిరమజాన్", అని నియ్యత్ (సంకల్పము) చేయవలెను. బాలురుకూడ ఉపవాస ముండవచ్చును. స్త్రీలు ఋతు(హైజ్) కాలములోను ప్రసూతి (నఫాస్) దినములలోను ఉపవాసముండకూడదు. రమజానునెలలోని ఎన్నిదినములు తప్పిపోవునో అన్నిదినములు రమజానునెల తరువాత ఉపవాసములుండి తీరవలెను. రోగపీడితులైన వారును గర్భిణీస్త్రీలును, పాలుత్రాపించు స్త్రీలును ప్రయాణములో నుండువారును కష్టపడుదురు అనుభీతియున్నచో ఉపవాసములుండక పోవచ్చును. కాని ఎన్నిదినములు తప్పిపోవునో వానిని రమజాను తరువాత పూర్తిచేసికొనవలెను. దీనినే ఖజా అనుదురు. వేకువజామునకు ముందు భోజనము చేయుట

చాలమంచిది. దానినే సహరీ అనుదురు. తిరిగి సూర్యుడు క్రుంకిన తరువాత 'అల్లాహుమ్మలకసుమ్తు -వఅలారిజ్ఖిక-అఫ్తర్తు అని చెప్పుచు భుజింపవలెను. దీనినే ఇఫ్తారీఅనుదురు. ఉపవాస దినములలో అబద్ధములాడుట, తిట్టుట, చాడీలుచెప్పుట మొదలైనవి వదలవలెను. ఉపవాసముండునప్పుడు సుర్మాపేసికొనవచ్చును. తలలోను, దేహములోను ఆముదము, నూనె అంటుకొనవచ్చును. స్నానము చేయవచ్చును. ఫుల్ల(మిస్వాక్)తో పల్లుతోముకొనవచ్చును. బొగ్గుతోగాని పల్లుపొడితోగాని నోరు శుద్ధిచేయగూడదు. అత్తరు పూసికొనవచ్చును. సువాసనచూడవచ్చును. మఱచి తినినగాని, త్రాగినగాని, వాంతి తనంతట అదే వచ్చినగాని, పొగ తనంతట అదే నోటిలో దూరినగాని ఉపవాసము భంగముకాదు. ఎట్టిలోపము కలుగదు.

—: ముఫ్సిదాతెరోజా :—

ఏవిషయములచే ఉపవాసము భంగమగునో వానిని ముఫ్సిదాతెరోజా అనుదురు. అవి రెండువిధములు. ఒకటి ఉపవాస భంగము గలిగించునది. తిరిగి దానికి బదులు ఉపవాసముండినచో తీరునది. రెండవది బదులుగ ఉపవాసముండి దానికి ప్రాయశ్చిత్తము(కఫ్ఫారా)చేసిన తీరునది. (1) ఎవరైన బలవంతముగా ఉపవాసముండిన వానినోటిలో నేదైన వస్తువు వేసిన అది కడుపులోనికి పోవుట, ఉపవాసమున్న విషయము జ్ఞప్తియుండియు నీళ్లుపుక్కిలించునపుడు నీళ్లు కడుపులోనికి పోవుట వాంతివచ్చినపుడు కావలెనని తిరిగి లోపలికి పోవునట్లుచేయుట, కావలెనని నోటినిండుగ వాంతిచేసికొనుట, ఔషధ మునుకగాని, మట్టిబెడ్డగాని, విత్తనముగాని, కాగితపుముక్కగాని, కావలెనని

మింగుట, దంతములలోనున్న వస్తువును మింగుట, (కనీసము అది సెనగగింజంత ఉండవలెను.) చెవులలో ఆముదముగాని నూనెగాని పోసికొనుట, నస్యము వేసికొనుట, మఱచి తిని త్రాగి ఉపవాసము పోయెననితలఁచి తిరిగి కావలెనని తినుట త్రాగుట తెల్లవాఱి యుండి నప్పుడు ఇంకను తెల్లవాఱలేదు అని తలఁచి తినుట, మోడము (మేఘము) వలన సూర్యుఁడు కుంకెను అని తలఁచి తినిన తరువాత సూర్యుఁడు ఇంకను అస్తమించకయుండుట, రమజాను నెలలోని ఉపవాసములుతప్ప ఇతర ఉపవాసములను కావలెననిభంగముచేసికొనుట, అను పై విషయములచే రోజా భంగమగును. దానికి బదులుగ మఱొక ఉపవాసముండవలెను. అందు కఫ్ఫారాలేదు.

రమజాను రోజా ఉండియు కావలెనని భోజనపదార్థములుతినుట, త్రాగుట, కావలెనని స్త్రీపురుషులు కలియుట, కన్నులలో సుర్మావేసికొని ఉపవాసము భంగమైనదని అనుకొని కావలెనని భుజించుట, త్రాగుట, ఈ విషయముల వలన ఉపవాసముభంగమగును. దానికిఁ గాను తిరిగి బదులుగ ఉపవాసముండి కఫ్ఫారా అను ప్రాయశ్చిత్తముచేసి తీరవలెను.

—: కఫ్ఫారా :—

వరుసగ రెండునెలలు పూర్తిగ ఉపవాసముండవలెను. దానికి శక్తిలేనప్పుడు అఱువదిమంది పేదలకు రెండుపూటలు భోజనము పెట్టవలెను. లేక ఒక్కొక్క బీదకు నూట నలువది తులములెత్తు గోధుమలుగాని దానిపిండిగాని దాని వెలగాని ఇయ్యవలెను. అట్లు అఱువదిమంది బీదలకు సంగవలెను. గోధుమల వెలకువచ్చు ఇతర ధాన్యములుకూడ నియ్యవచ్చును.

ఒక్కొక్క బీదకు 140 తులములకు తక్కువ ఇయ్యకూడదు. ఒక రమజాను నెలలోని ఒకటిగాని ఎక్కువదినములు ఉపవాసములుగాని భంగపఱచుకొన్నచో ఒక్క "కఫ్ఫారా" మాత్రము ఇచ్చినచాలును. ఉపవాసములు ఎన్నిపోవునోఅన్నియుండి తీరవలసినదే.

రమజానునెల తప్ప మిగిలినదినములలో ఉపవాసముండెదనని వ్రతము(నజర్)చేసికొన్నచో వాని పూర్తిచేయవలెను. వానినే వాజిబ్‌రోజా అనుదురు. ఇష్టపడినవారు నఫిల్‌రోజా యుండవచ్చును. అయితే ముహర్రిమునెల 9,10 వతేదులందును బకరీదునెల 9 వ తేదినందును, ప్రతినెల 13, 14, 15, వ తేదులందును ఉపవాసముండుట, సున్నత్ ఉన్నది. ఈ దినములలో హజ్‌రత్‌పై గంబరులవారు ఉపవాసముండుచుండిరి. షవ్వాలు నెలలో ఆఱుదినములును షాబానునెల 15-వతేదినందును ప్రతి శుక్రవారము, సోమవారము, గురువారములలోను ఉపవాసముండుట మంచిది. వానినే ముస్తహబ్ రోజా అనుదురు. రమజానును, బకరీదు, పండుగల రెండు దినములందును, బకరీదునెల,11 12, 13. వ తేదులందును ఉపవాసముండకూడదు. ఈ దినములలో ఉపవాసముండుట ధర్మవిరుద్ధము. వీనినే హరామ్ రోజాలు అనుదురు.

—: హజ్ (కాబాయాత్ర) :—

కాబాయాత్ర(హజ్)చేయుట ఇస్లామ్ ముఖ్యధర్మములలో నొకటి. శక్తిగల ప్రతి ముస్లిము తన జీవితకాలములో నొకతూరి కాబాయాత్రచేసి తీరవలెను. స్త్రీలుకూడ తమవెంట భర్తలేక బంధువు (మహరము) లలో నెవ్వరైన ఉండినచో

హజ్ చేయవలెను. హిందూదేశము నుండిపోవువారు "యలమ్ లమ్" అనుచోటున ఇహ్రాము కట్టుకొనవలెను. ఇహ్రామునకుఁ గాను ముందు స్నానము (గుసులు) చేసి పరిశుభ్రమైన లుంగీ దుప్పటి ధరించి అత్తరు పూసికొని రెండురకాతులు నమాజు చేసి "అల్లాహుమ్మ-ఇన్నీ-ఉరీదుల్-హజ్జ-ఫ-యస్సిర్-హు-లీ వతఖబ్బల్-హు-మిన్నీ" అని హజ్ కొఱకు సంకల్పము (నియ్యత్) చేసికొనవలెను. ఆ పిదప "లబ్బైక్-అల్లాహుమ్మ-లబ్బైక్-లబ్బైక్-లాషరీక-లక-లబ్బైక్-ఇన్నల్-హమ్ద-వన్ నిఅ్మత-లక్-వల్-ముల్కు-లాషరీక-లక్" అని పలుకవలెను. ధరించువస్త్రములు కుట్టులేనివిగానుండవలెను. తలపైగుడ్డ ఉండకూడదు. జగడములుగాని దుర్భాషలుగాని ఆడకూడదు. షికారు చేయకూడదు. ఇహ్రామ్ చేసిన పిదప సూజ్ పూర్తి యగువఱకు క్షౌరము చేయించ కూడదు. శరీరములోని వెండ్రుకలను గోరులను కత్తరించకూడదు. స్త్రీలలో కలియ కూడదు. స్నానము చేయవచ్చును. మక్కాపురము చేరిన పిదప కాబామసీదును దర్శించి దాని ప్రదక్షిణించవలెను. అచ్చటి యాచారములు చేయవలెను. మర్వా సఫా కొండల మధ్య చేయు ఆచారములు చేయవలెను. బకరీదునెల ఏడవ తేది జొహరు నమాజు తరువాత ఇమామ్ హజ్ ధర్మములను గూర్చి ఖుత్బా(ఉపన్యాసము)ఇచ్చును. బకరీదునెల ఎనిమిదవ తేది ఫజరునమాజుచేసికొనినపిదప మినాఅను చోటునకుపోయి ఱొమ్మిదవతేది ఫజరు నమాజు చేసికొను వఱకు నచట నుండ వలెను. ఫజరు నమాజుచేసికొనిన పిదపఅరఫాతు అనుమైదాన మునకు పోయి అందు నిలువవలెను. సూర్యుఁడువాలిన పిదప

జొహరు అసరు నమాజులు ఇమాము చేయించును. నమాజు చేయుటకు ముందు ఇమాము హజ్ ధర్మములు తెలుపుచు రెండుఖుత్బాలు ఇచ్చును. జొహరు, అసరు నమాజులు ఒకేతూరి చేసికొనవలెను. అరఫాతులో నిలుచుటకు ముందు స్నానము(గుసులు)చేయవలెను. అరఫాతులో నిలుచుట ఫరజ్ ఉన్నది. ఇది తప్పిపోయినచో హజ్ కూడ తప్పిపోవును. సూర్యుడు క్రుంకువఱకు అరఫాతు మైదానములో నిలిచియుండి దేవునిని భయభక్తులతో ప్రార్థించుచుండవలెను. అనగా దుఆ చేయవలెను. సూర్యుడు క్రుంకిన పిదప అరఫాతు నుండి మరలి ముజ్దలఫా అనుచోటునకు రావలెను. అచ్చట మగ్రిబ్ ఇషా నమాజులు చేయవలెను. అచ్చట రాత్రి బసచేసి తెల్ల వాఱిన పిదపఫజరు నమాజుచేసి సూర్యోదయము కాకమునుపే ముజ్దలఫానుండి బయలుదేరి మినాచేరవలెను. మినాచేరిన పిదప అచ్చటి యాచారములుచేసి ఖుర్బానీచేయవలెను. దాని పిదప క్షౌరము చేయించుకొనవలెను. ఇపుడు స్త్రీసంభోగము తప్పమిగిలిన నిర్బంధములుండవు. దానిపిదప ఆదినము (బకరీదు పదియవతేది) న గాని బకరీదునెల 11, 12, తేదులలోగాని మినా నుండి మక్కాపురముచేరి కాబామసీదుచుట్టును ప్రదక్షిణము చేయవలెను. ఈ ప్రదక్షిణము (తవ్వాఫు) ఫరజ్ ఉన్నది. దీనిపిదప స్త్రీలతో కూడ కలియవచ్చును. ఎట్టి నిర్బంధములుండవు. ప్రదక్షిణము చేసిన పిదప తిరిగి మినాచోటునకు పోవలెను. మినాలో చేయవలసిన యాచారములు చేయుటకై నాలుగు దినములు అచ్చట బసచేయవలెను. అనగా బకరీదు నెల 13 వ తేది వఱకు. దాని పిదప మక్కాపురము

వచ్చి కాబామసీదును ప్రదక్షిణింపవలెను. ఈప్రదక్షిణము వాజిబ్ ఉన్నది. దీనిపిదప తమ తమ ఇండ్లకు పోవచ్చును.

కాబా యాత్రచేయువారు మదీనాపురమునకుఁబోయి అచ్చట హజ్‌రత్ ముహమ్మదు పైగంబరులవారి సమాధిని దర్శింపవలెను. హజ్‌రత్‌వారి సమాధిదర్శనము గొప్పభాగ్యము. దేవుఁడు ముసల్మానులకు ఆభాగ్యము నొసంగుగాక. కాబాయాత్రను గూర్చిన యాచారములను వివరముగాఁ దెలియఁజేయుటకుఁగాను మఱియు యాత్రికుల సౌఖ్యముల అనుకూలమునకుఁగాను అచ్చట ముఅల్లిమ్ అను వారుందురు. వారు అన్ని విషయములను తెలియఁజేయుదురు. కావున మేము ఆ వివరము వదలితిమి.

—: వ్యాపారము :—

ధర్మమైన వ్యాపారము చేసి లాభము పొందవచ్చును. వ్యాపారములో మోసము చేయరాదు. వస్తువులలోనున్న లోపములను దాఁచిపెట్టరాదు. కొలతలలోను, తూనికలలోను మోసముచేయరాదు. వడ్డివ్యాపారము చేయరాదు. వడ్డికిఅప్పు కూడ తీయరాదు. సారాయి మొదలైన మత్తుపదార్థముల వ్యాపారము ముసల్మానులు చేయరాదు. ముద్దారును నెత్తురును పందులను అమ్మరాదు. మఱియు కొనరాదు. చేఁపలు నీళ్లలోనే యుండఁగ కొనరాదు. పట్టిన చేఁపలను అమ్మవచ్చును. కొనవచ్చును. లాటరీ మొదలైన జూద వ్యాపారములు చేయకూడదు. చెట్లు కాయలుగాక మునుపే పూఁతలోనున్నపుడు వ్యాపారముచేయరాదు. ధనమును వృథా అధర్మకార్యముల లో ఖర్చుచేయకూడదు. సంతోష కార్యములలోను దుఃఖ

కార్యములలోను ధర్మముగ ఖర్చుచేయవలెను. శక్తికొలఁది ఖర్చు చేయవలెను. శక్తికి మించి వడ్డికి అప్పుదీసి ఏకార్యమును చేయరాదు. అది మతమునకు విరుద్ధమును, నష్టకరమును, తుదకు ఆస్తి ధన, వినాశమును అగును.

శక్తిగలవారు పెండ్లియాడుట ధర్మము. శక్తిలేనివారు ఉపవసింపవలెను. శక్తిగలిగియు పెండ్లిచేసికొనకయుండుట ధర్మ విరుద్ధము. వివాహము చేయఁదగని స్త్రీలను మహారిమ్ అనుదురు. ఒక పురుషుడు తనతల్లినిగాని తన సవతితల్లినిగాని తన అవ్వనుగాని తనకూతునుగాని తనమనమరాలినిగాని తనతోఁ బుట్టులగు అక్కచెల్లెండ్రగాని తనతండ్రి కుమార్తెలఁ (మైదర్ బహెన్) గాని తన అక్కచెల్లెండ్రి కుమార్తెలఁగాని తనతండ్రి వలన గలిగిన సవతితల్లి కుమార్తెల కూతులఁగాని తన మేన త్తనుగాని తనత్తల్లి అక్కచెల్లెండ్రఁగాని తన అన్నదమ్ముల కూతులఁగాని తనభార్యతల్లినిగాని తాను పెండ్లాడిన వితంతువునకు ముందు భర్తవలన గలిగిన కూతునుగాని తన కోడలినిగాని తన మనుమల భార్యలఁగాని పాలుత్రాగించిన దాదినిగాని దాదికుమార్తెలఁగాని ఒకేతూరి ఇద్దఱు అక్కచెల్లెండ్రిను అనఁగా భార్యయుండఁగా తిరిగి తనభార్యతోఁ బుట్టువులను గాని తన భార్యయుండఁగా నామె మేనత్తనుగాని తనభార్య పిన్నమ్మ (ఖాలా) నుగాని తనభార్య చెల్లెలకూతునుగాని తన భార్య అన్నదమ్ముల కూతులనుగాని పెండ్లిచేసికొనఁగూడదు.

ఒక బిడ్డ రెండున్నర యేండ్లవయస్సులోపల ఒక స్త్రీ పాలు త్రాగినచో ఆబిడ్డయామెకు వివాహసంబంధములో మా

త్రిను సొంతబిడ్డవలెనగును. ఒకబిడ్డ తనతల్లిదండ్రుల ఏబంధువులతో వివాహమాడుట అధర్మ (హరాము) మో అటులే పాలుత్రాగినబిడ్డ ఆబంధువులతో పెండ్లాడకూడదు. పాలుత్రాగుటలో కొంచెము ఎక్కువ అనునియమము లేదు. ఒక గుటి కెండు పాలు త్రాగినచాలును. పైబంధుత్వముగల స్త్రీలను పెండ్లియాడకూడదు. ఎవరైన అది ధర్మముగానెంచి చేసికొని నచో మతభ్రష్టుడు (కాఫిరు) అగును. నరకనివాసియగును.

పెండ్లిధర్మముగా అగుటకై కనీసము ఇద్దఱు సాక్షులుండవలెను. భార్యాభర్తలు వివాహసంబంధమునొప్పుకొనవలెను. దానినే ఈజాబ్ ఖబూలు అనుదురు. పెండ్లికొడుకునకు సేరాగాని కంకణముగాని కట్టగూడదు. స్త్రీకిగాను మహరు కట్టవలెను. ఈజాబ్ ఖబూలునకు ముందుగా ఖుత్బా(ఉపన్యాసము) ఇయ్యవలెను. అందు వివాహధర్మములు బోధింపబడును. ఖుత్బాపిదప ఈజాబ్ ఖబూలు జరుగవలెను. ఆ పిదప అందఱు "బారకల్లాహు-వబారక-తలైక-వజమతే-బైనకుమా-ఫీఖైరిన్" అని పెండ్లికొడుకును దీవింపవలెను. ఖర్జూరము మొదలైనవి ఎగురవేయుటమంచిది. పెండ్లిఅయిన మఱునాటిదినము శక్తికొలంది విందుచేయవలెను. దీనినే వలీమా అనుదురు. శక్తిలేనపుడు వడ్డికి అప్పుదీసి విందుచేయరాదు. భార్యాభర్తలు కలియునపుడు "బిస్మిల్లాహి-అల్లాహుమ్మ-జన్నిబ్-నష్ షైతాన-వజన్ని-బిష్ షైతాన-మారజఖ్ తనా" అనిచదువవలెను. దీనిచే సంతానము షైతానువలన నష్టముచే రక్షింపబడును.

—: పెండ్లాడదగినస్త్రీలు :—

ఒకపురుషుడు తనమేనత్త తనపిన్నతల్లి తనమేనమామ

తన పినతండ్రి కుమార్తెలను వివాహమాడ వచ్చును. ఎట్టిదోష ములేదు. మఱియు బంధుత్వములేని ఇతర ముస్లిముల కూతుల నుకూడ వివాహమాడవచ్చును. ఒకేతూరి నలుగురి కన్న నెక్కువమంది భార్యలుండకూడదు. ఒకతెకన్న నెక్కువభార్యలు గలవారు తమభార్యల విషయమున న్యాయముపాటించవలెను. పక్షపాతముచేసి అన్యాయము చేసినచో పాపులగుదురు. న్యాయముచేసి భార్యలను కాపాడలేనివారు ఒక భార్యయందే తృప్తి చెందియుండవలెను.

బిడ్డపుట్టినపుడు కుడిచెవిలో అజాను ఎడమ చెవిలో ఇఖామతు చెప్పవలెను. ఏడవదినమునమగబిడ్డకుఁగాను శక్తియున్నచో రెండుమేఁకలును ఆఁడుబిడ్డకుఁగాను ఒకమేఁకను జబాచేయవలయును. బిడ్డతల గొఱిగించి మంచి వేరుంచ వలెను. శక్తియున్నచోఆ వెండ్రుకలయెత్తు వెండిగాని బంగారుగాని బీదలకు దానము చేయవలెను. యుక్తవయస్సు రాకమునుపే ఖతనా చేయవలయును.

దుఆయెఖతమ్:—అల్ హమ్దు-లిల్లాహి-అబ్బిల్-ఆలమీన్-వల్-ఆఖిబతు-లిల్-ముత్తఖీన్-వస్సలాతు-వస్సలాము తేలా-రసూలిహిల్-కరీమ్-వ-తేలా-ఆలిహీ-వ-అస్-హాబిహీ అజ్-మఈన్-అబ్బనా-తఖొబ్బల్-మిన్నా-ఇన్నక-అన్తస్-సమీఉల్-తేలీమ్. వతుబ్-తేలైనా-ఇన్నక-అన్తత్-తవ్వాబుర్ రహీమ్-వసిల్-లల్లాహు-తఆలా-తేలాఖైరి-ఖల్ఖిహీ-సయ్యిదినాముహమ్మదిన్-వతేలాఆలిహీ-వఅస్హాబిహీ-అజ్-మఈన్.సుబ్హాన-రరబ్బిక రబ్బిల్-ఇజ్జతి-తేమ్మాయసిఫూన్ వసలామున్-తేలల్-ముర్సలీన్-వల్హమ్దు-లిల్లాహి-రబ్బిల్-ఆలమీన్.

ఖురానెషరీఫ్.

తెనుఁగు తర్జును వ్యాఖ్యాన సహితము 30 కాండములు

రెండు సంపుటములుగ ముద్రింపఁబడినది.

ఇది ఇస్లామ్ మతమునకు మూలగ్రంథము. హజ్రత్ ముహమ్మదు రసూలువారికి దేవుడొసంగిన యుత్తమోత్తమ గ్రంథము. ఇది అరబీ భాషలోనున్నది. దీని మహిమనుగూర్చి ఎంతవ్రాసినను తక్కువయే. (దీనిగూర్చి మేము జగత్ప్రవక్త రెండవభాగములో వ్రాసియున్నారము. చూడుఁడు పేజి 314) ఇది సర్వజగత్తునకును తుది దినము (ఖయామతు) వఱకును సన్మార్గమును చూపునది. ఇందలి ధర్మముల ననుసరించు మానవకోటి యుభయలోకములలో నుత్తమస్థానమును పొందును. దేవుని యేకత్వము (తౌహీదు) రాజకీయము, గార్హస్థ్యము, మానసికము, బోధనార్థమై పూర్వము గడచిన ప్రవక్తలయొక్కయు వారి సంఘములయొక్కయు వృత్తాంతములు, పరలోకము, మొదలగు సమస్తవిషయములనుగూర్చిన ధర్మములిందుఁగలవు. గ్రంథమిట్టిది కావునసే సర్వజనాదరణీయమై అన్ని భాషలలోనికి తర్జుమాచేయబడియున్నది. తెనుఁగునను ఒకరిద్దఱు దీనికి తర్జుమాచేసియున్నారు. కాని అవి సమంజసముగా లేక పలుదోషముల కెడమిచ్చుచున్నవి. ఆతర్జుమాలచే ఖురానెషరీపు యొక్క అర్థము సరిగా బోధపడక పోవుటచే చదువరులు ఇస్లామ్‌నుగూర్చి వాస్తవము తెలిసికొన లేక తప్పుఅభిప్రాయము పడుచున్నారు. కావునఅరబీతెనుఁగుభాషజ్ఞానముగల మౌల్వీ ముహమ్మద్ అబ్దుల్‌గఫూర్ (వైస్ ప్రిన్సి